# శ్రీ ఆంజనేయస్వామి జన్మస్థలం
## అంజనాద్రి - తిరుమల

పౌరాణిక - వాఙ్మయ - శాసన - చారిత్రకాధారాలతో నిరూపణ



తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
2022

**SRI ANJANEYASWAMY JANMASTHALAM, ANJANADRI - TIRUMALA**


Editor - **Prof. V. Muralidhara Sharma**
Vice-Chancellor, National Sanskrit University, Tirupati &
President, Pandita Parishad


**శ్రీ ఆంజనేయస్వామి జన్మస్థలం, అంజనాద్రి – తిరుమల**


**సంపాదకులు - ఆచార్య విరివెంటి మురళీధరశర్మ**
అధ్యక్షులు, పండితపరిషత్తు
కులపతి, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి.



కాపీలు : **500**

వెల : అమూల్యం

***First Print :*** **2022**
***Revised Edition :*** **2022**

Published by
**A.V. Dharma Reddy,** I.D.E.S.,
Executive Officer
Tirumala Tirupati Devasthanams
TIRUPATI - 517 507.

Printed at
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati - 517 507.

# తిరుమల తిరుపతి దేవస్థానములు

## శ్రీ ఆంజనేయస్వామి జన్మస్థల నిర్ధారణకై నియోగింపబడిన పండిత పరిషత్తు

| | | | |
|---|---|---|---|
| 1. | **అధ్యక్షులు** | **ఆచార్య విరివెంటి మురళీధరశర్మ**<br>కులపతి, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం<br>తిరుపతి. | శిక్షా–వ్యాకరణ–మనోవిజ్ఞాన–ఇతిహాస పరిశోధన పద్ధతులలో నిపుణులు |
| | **సభ్యులు** | | |
| 1. | | **ఆచార్య జానమద్ది రామకృష్ణ**<br>విశ్రాంత వ్యాకరణాచార్యులు,<br>రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం<br>తిరుపతి. | బహుశాస్త్రగ్రంథరచయితలు,<br>పురాణవాఙ్మయ పరిశోధకులు |
| 2. | | **ఆచార్య రాణి సదాశివమూర్తి**<br>డీన్, అకడమిక్ అఫైర్స్,<br>రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం<br>తిరుపతి. | సంస్కృతసాహిత్యవిజ్ఞానశాస్త్ర నిపుణులు |
| 3. | | **ఆచార్య శంకరనారాయణన్**<br>సాహిత్య శాస్త్రాధ్యాపకులు<br>రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం<br>తిరుపతి. | 'తామ్రశాసననాయకుడు' అవార్డు గ్రహీతలు<br>చోళ హిస్టారికల్ రిసెర్చ్ సెంటర్, తంజావూర్ |
| 4. | | **శ్రీ విజయకుమార్ జాదవ్**<br>విశ్రాంత ఉపసంచాలకులు | ఆం.ప్ర. రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనలశాఖలో విశ్రాంత కార్యదర్శి. |
| 5. | | **డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ**<br>ప్రత్యేక అధికారి, ఉన్నత వేదాధ్యయన సంస్థ<br>డైరెక్టర్, అన్నమాచార్య ప్రాజెక్టు<br>తి.తి.దే, తిరుపతి | సంస్కృతసాహిత్య శాస్త్ర విద్వాంసులు<br>ప్రసిద్ధ ప్రవచనకర్త, బహు గ్రంథకర్త |

# విషయసూచిక


| | | |
|---|---|---|
| నివేదన | – శ్రీ వై.వి. సుబ్బారెడ్డి గారు | vii |
| ముందుమాట | – డా॥ కె.యస్. జవహర్ రెడ్డి గారు | viii |
| అంజనానందనం వందే | – శ్రీ ఎ.వి. ధర్మారెడ్డి గారు | xi |
| జగద్గురు శ్రీశ్రీశ్రీ రామభద్రాచార్య స్వామి, చిత్రకూట్ వారి దివ్యసందేశం | | xiii |
| శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామి, కుర్తాళం పీఠాధిపతులు వారి దివ్యసందేశం | | xvii |
| మాతాజీ శ్రీశ్రీశ్రీ రమ్యానందభారతీస్వామి, శ్రీ శక్తిపీఠాధిపతులు వారి దివ్యసందేశం | | xxi |
| శ్రీశ్రీశ్రీ విద్యాస్వరూపానందస్వామి, శ్రీ శుకబ్రహ్మాశ్రమము వారి దివ్యసందేశం | | xxv |
| శ్రీశ్రీశ్రీ శఠగోపరామానుజ పెద్ద జీయ్యంగారుస్వామి, తి.తి.దేవస్థానములు వారి దివ్యసందేశం | | xxvii |
| శ్రీశ్రీశ్రీ గోవిందరామానుజ చిన్న జీయ్యంగారుస్వామి, తి.తి.దేవస్థానములు వారి దివ్యసందేశం | | xix |
| శ్రీశ్రీశ్రీ అదివన్ శఠగోప రంగనాథయతీంద్ర మహాదేశికన్స్వామి, అహోబిలమఠం వారి దివ్యసందేశం | | xxx |
| శ్రీశ్రీశ్రీ రామానుజ యతిరాజజీయర్స్వామి, శ్రీ యదుగిరి యతిరాజమఠం వారి దివ్యసందేశం | | xxxi |
| శ్రీశ్రీశ్రీ సుబుదేంద్రతీర్థ శ్రీపాదులు, మంత్రాలయ శ్రీరాఘవేంద్రస్వామిమఠం వారి దివ్యసందేశం | | xxxii |
| శ్రీశ్రీశ్రీ విద్యాశ్రీశతీర్థ శ్రీపాదులు, శ్రీ వ్యాసరాజమఠం వారి దివ్యసందేశం | | xxxiv |
| శ్రీశ్రీశ్రీ సత్యాత్మతీర్థ శ్రీపాదులు, శ్రీమత్ ఉత్తరాదిమఠం వారి దివ్యసందేశం | | xxxv |
| శ్రీశ్రీశ్రీ విద్యేశతీర్థ శ్రీపాదులు, శ్రీ భండారకేరి మఠం వారి దివ్యసందేశం | | xxxix |
| శ్రీశ్రీశ్రీ సుజయనిధితీర్థ శ్రీపాదులు, శ్రీ శ్రీపాదరాజమఠం వారి దివ్యసందేశం | | xl |


**భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన మహనీయుల సందేశాలు**


| | | |
|---|---|---|
| శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామి, విశాఖ శ్రీ శారదాపీఠం వారి దివ్యసందేశం | | xli |
| శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్రస్వామి, ఉత్తరాధికారులు, విశాఖ శ్రీ శారదాపీఠం వారి దివ్యసందేశం | | xliii |
| శ్రీశ్రీశ్రీ రామభద్రాచార్య మహరాజ్ వారి దివ్యసందేశం | | xliv |
| శ్రీశ్రీశ్రీ గోవిందదేవ్‌జీ మహరాజ్‌స్వామి, అయోధ్య వారి దివ్యసందేశం | | lii |
| మాన్యశ్రీ కోటేశ్వరశర్మ, కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి, విశ్వహిందూ పరిషత్ వారి సందేశం | | lvii |
| ఉపోద్ఘాతం | | lxi |
| 1. పురాణముల ప్రాచీనత మరియు ప్రామాణికత | – ఆచార్య విరివెంటి మురళీధర శర్మ | 3 |
| 2. శ్రీ శాంకరభాష్యంలో పురాణేతిహాసవచనాలు | – ఆచార్య జానమద్ది రామకృష్ణ | 23 |
| 3. శ్రీ వేంకటాచలమాహాత్మ్యం – ప్రామాణికత | – డా॥ సముద్రాల వేంకటరంగ రామానుజాచార్యులు | 47 |

| | | |
|---|---|---|
| 4. శ్రీ వేంకటాచలమాహాత్మ్యం - మరికొన్ని విశేషాలు | - ఆచార్య విరివెంటి మురళీధర శర్మ | 57 |
| 5. శ్రీ వేంకటాచలేతిహాసమాల - శ్రీ వేంకటేశ్వరతత్త్వం | - శ్రీ ఈ. ఎ. సింగరాచార్యులు | 63 |
| 6. పౌరాణిక ప్రమాణాలు | - ఆచార్య విరివెంటి మురళీధర శర్మ<br>- ఆచార్య రాణి సదాశివమూర్తి | 69 |
| 7. హనుమంతుని జన్మస్థలం తిరుమల (భూగోళప్రమాణాలతో) | - ఆచార్య రాణి సదాశివమూర్తి | 103 |
| 8. తిరుమల కొండలు - అంజనాద్రి - ఒక పురావస్తు పరిశోధన | - శ్రీ విజయ్ కుమార్ జాదవ్ | 117 |
| 9. శ్రీవారి భక్తి రచనలలో అంజనాద్రి | - డా॥ ఆకెళ్ళ విభీషణశర్మ | 129 |
| 10. వాఙ్మయప్రమాణాలు | - ఆచార్య శంకరనారాయణన్ | 139 |
| 11. వైష్ణవసాహిత్యంలో తిరుమల - అంజనాద్రి | - ఆచార్య చక్రవర్తి రంగనాథన్ | 153 |
| 12. సప్తగిరులలో అంజనాద్రి ప్రాముఖ్యం | - అర్చకం రామకృష్ణ దీక్షితులు | 165 |
| 13. హనుమంతుని జన్మస్థలవిషయంలో భిన్న భిన్న జనశ్రుతులు | | 175 |
| 14. ఆంజనేయ చరితంలో కొన్ని అతిముఖ్యమైన క్షేత్రాలు | - ఆచార్య రాణి సదాశివమూర్తి | 179 |
| 15. సందేహాలు - సమాధానాలు | | 197 |
| 16. (i) సవాల్ - ఎ - జవాబ్ అనుబంధం - 1 | | 201 |
| (ii) అనుబంధం - 2 | | 207 |
| 17. పరిశీలితగ్రంథసూచి | | 229 |
| కార్యక్రమ చిత్రమాలిక | | 238 |

**Y.V. SUBBA REDDY**
**Ex-M.P.**
**CHAIRMAN**
T.T.DEVASTHANAMS BOARD

Cell : 98490 00916
Office : 0877-2263640
P.A. : 95055 59559 / 94911 94916
Res : 0864511111
e-mail : yvsubbareddymp@gmail.com
Office : Swarna Tirumala Rest House, T.T.D., Tirumala.
Res. : House # 12, Rainbow Villas, Navodaya Colony, Tadepalli, AMARAVATHI - 522 501.

# తిరుమల తిరుపతి దేవస్థానముల పాలకమండలి అధ్యక్షుల వారి సందేశం

## నివేదన

కలియుగంలో శ్రీ మహావిష్ణువు యొక్క ప్రత్యక్ష స్వరూపం శ్రీ వేంకటేశ్వర స్వామివారు. శ్రీవారు తన కోవెలకు వచ్చే భక్తులను తారతమ్యం లేకుండా రక్షించే కరుణాంతరంగుడు. ఎందరో మహనీయులజన్మలకు, అవతారాలకు కారణమైనది తిరుమల దివ్యక్షేత్రం.

త్రేతాయుగంలో తిరుమల దివ్యక్షేత్రంలో ఆకాశగంగ ప్రవహిస్తున్న పుణ్య ప్రదేశంలో అంజన తపస్సువల్ల శ్రీ ఆంజనేయస్వామివారు జన్మించారని, ఈ కారణం చేత ఈ ప్రదేశానికి అంజనాద్రియనే పేరు కలిగిందనే సత్యాన్ని వేదవ్యాసులవారందించిన పురాణాలలో పేర్కొనబడగా అట్టి పురాణాల సంకలనంతో కూడిన **"శ్రీ వేంకటాచల మాహాత్మ్యం"** అనే గ్రంథం యొక్క ప్రామాణికతను భగవద్రామానుజాచార్యులవారు ధ్రువీకరించారు.

అంజనాద్రియే హనుమ జన్మస్థానమని శ్రీవారి భక్తులందరికీ పౌరాణిక – వాఙ్మయ – శాసన – చారిత్రక ఆధారాలతో నిరూపణచేస్తున్న నివేదిక ఈ **"శ్రీ ఆంజనేయస్వామి జన్మస్థలం, అంజనాద్రి – తిరుమల"**. తిరుమల తిరుపతి దేవస్థానములు గొప్ప పండితుల, పీఠాధిపతుల అభిప్రాయాలతో, వ్యాసాలతో ఈ పుస్తకం ప్రచురిస్తున్నది. ఇందులోని పరిశోధనాంశాలన్నీ శ్రీహనుమ క్షేత్రం పట్ల, శ్రీవేంకటేశ్వరస్వామి పై విశ్వాసం, శ్రద్ధాశక్తులను, శరణాగతి భావాలను పెంపొందిస్తుందని ఆకాంక్షిస్తున్నాను.

సదా శ్రీవారి సేవలో,

వై.వి. సుబ్బారెడ్డి

**డా॥ కె.ఎస్. జవహర్ రెడ్డి, ఐ.ఏ.ఎస్.,**
**కార్యనిర్వహణాధికారి**

**తిరుమల తిరుపతి దేవస్థానములు,**
**కె.టి.రోడ్డు, తిరుపతి – 517 507**
**ఆంధ్రప్రదేశ్.**

# ముందుమాట

**బుద్ధిర్బలం యశోధైర్యం నిర్భయత్వమ్ అరోగతా ।**
**అజాడ్యం వాక్పటుత్వం చ హనుమత్ స్మరణాత్ భవేత్ ॥**

హనుమంతుని స్మరిస్తే బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, చురుకుదనం, వాక్పటుత్వం కలుగుతాయని వేదాలు చెబుతున్నాయి.

"వేదములే శిలలై వెలసినదీ కొండ" అని అన్నమాచార్యులవారు కీర్తించిన విధంగా తిరుమల పరమ పవిత్రమైన కొండ. ఇక్కడున్న ప్రతిచెట్టు, ప్రతిపుట్ట, ప్రతిరాయి, ప్రతిరప్పా అణువణువూ భగవత్ స్వరూపాలే.

తిరుమల సప్తగిరులకు కృత–త్రేత–ద్వాపర–కలియుగాలలో వివిధనామాంతరాలు ఉన్నట్లు వేంకటాచలమాహాత్మ్యం ద్వారా తెలుస్తున్నది. కృతయుగంలో వృషాద్రి అని, త్రేతాయగంలో అంజనాద్రి అని, ద్వాపరయుగంలో శేషశైలమని, కలియుగంలో వేంకటాద్రి అని పేర్లు ఉన్నట్లు భవిష్యోత్తర పురాణం ఉట్టంకిస్తున్నది. త్రేతాయుగంలో ఆంజనేయస్వామివారు ఈ కొండల్లోనే జన్మించినందున ఈ కొండకు అంజనాద్రి అనే పేరు వచ్చింది.

2021లో నేను భగవంతుని అనుగ్రహంతో తి.తి.దే. కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్ళలో నాకు ఫోన్ ద్వారా ఒక సమాచారం వచ్చింది. అందులో ఒక అజ్ఞాత వ్యక్తి హనుమంతుని అసలైన జన్మస్థలం అంజనాద్రి అనీ, ఈ విషయాన్ని ప్రపంచానికి తెలియజేయవలసిన బాధ్యత కార్యనిర్వహణాధికారిగా తమపై ఉన్నదని ఆ సమాచార సారాంశం. అది భగవత్సంకల్పం కావచ్చు. అప్పటికే అయోధ్య శ్రీరామజన్మభూమి ఆలయ నిర్మాణం కొనసాగుతున్నది. శ్రీ హనుమత్ జన్మభూమిని ప్రపంచానికి తెలియజేసే బాధ్యతను పరమాత్ముడు నాకు అప్పగించాడని భావించాను. మరునాడు ఈ విషయాన్ని తి.తి.దే. అదనపు కార్యనిర్వహణాధికారి శ్రీ A.V. ధర్మారెడ్డి గారితోను, నాటి అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ గారితోను ప్రస్తావించడం జరిగింది. అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ గారు ఈ విషయం తాను కూడా కొన్ని పురాణాలలో విన్నానని దీనిని నిరూపితం చేయడానికి కొంతమంది పండితులతో ఒక పండిత పరిశోధక మండలిని వేద్దామని సలహా ఇచ్చారు.

ఆ తరువాత ప్రముఖ ఉపన్యాసకులు శ్రీ ఆకెళ్ళ విభీషణ శర్మ గారి సహకారంతో నాటి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ఉపకులపతి ఆచార్య విరివెంటి మురళీధరశర్మ గారి అధ్యక్షతన, రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ఆచార్యులు డా॥ జానమద్ది రామకృష్ణ, డా॥ రాణి సదాశివమూర్తి, ఆచార్య శంకరనారాయణన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాల విశ్రాంత ఉపసంచాలకులు, శ్రీ విజయకుమార్ జాదవ్, తి.తి.దే ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రత్యేకాధికారి డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ గార్లతో కూడిన ఒక పండిత మండలిని ఏర్పాటుచేసి హనుమజ్జన్మభూమి నిర్ధారణ చేసే బాధ్యతను అప్పగించడం జరిగింది.

పండిత పరిశోధక మండలి సభ్యులు మూడు నెలల కాలం పౌరాణిక, చారిత్రక, భౌగోళిక, శాసన ఆధారాలను పరిశీలించి తిరుమలలోని ఆకాశగంగ తీర్థం నెలకొన్న ప్రాంతం అంజనాద్రి హనుమంతుని జన్మస్థలంగా నిర్ధారిస్తూ తమ అభిప్రాయాలు, అందుకు గల ఆధారాలతో నివేదికను సమర్పించారు.

ఈ విషయాన్ని ప్రపంచానికి తెలియజేసే ప్రతిపాదనను శ్రీ ప్లవనామసంవత్సర ఉగాది నాడు చేస్తే బాగుంటుందని భావించి హనుమజ్జన్మభూమి నిర్ధారణ ఆధారాలతో కూడిన ఒక చిన్న కరదీపికను ముద్రించాము.

మన సంకల్పం ఒకటైతే భగవత్సంకల్పం వేరుగా ఉంటుంది. ఈ హనమజ్జన్మభూమి ప్రతిపాదన ఉగాది నాటి నుండి హనుమంతుని స్వామియైన శ్రీరామచంద్రుని జన్మదినోత్సవం అయిన శ్రీరామనవమి నాడు తిరుమల నాదనీరాజనం వేదికపై ప్రకటించేందుకు ఏర్పాట్లు జరిగాయి. అనుకోకుండా తిరుమల శ్రీవారి దర్శనానికి తమిళనాడు గవర్నర్ మాన్యశ్రీ బన్వర్‌లాల్ పురోహిత్ గారు విచ్చేశారు. వారితో ఈ ప్రకటన విషయం తెలుపగానే తాము ఈ కార్యక్రమంలో పాల్గొంటామని మాకు ఉత్సాహాన్ని అందించారు.

21-04-2021న శ్రీరామనవమినాడు తమిళనాడు గవర్నర్ మాన్యశ్రీ బన్వర్‌లాల్ పురోహిత్, హనుమజ్జన్మభూమి నిర్ధారణ పండిత పరిశోధక మండలి సభ్యులతో కలిసి, తిరుమల శ్రీవారిసన్నిధిలోని నాదనీరాజన మండపం వేదికగా వేలాది మంది భక్తుల, వివిధ పాత్రికేయుల, ప్రసారమాధ్యమాల సమక్షంలో “హనుమజ్జన్మభూమి తిరుమలలోని ఆకాశగంగ నెలకొన్న ప్రాంతమైన అంజనాద్రియే” అని వివిధ ఆధారాలతో సహా ప్రతిపాదించడం జరిగింది. ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలుంటే సమయం ఇచ్చి తెలియజేయాలని కూడా విన్నవించడం జరిగింది.

అయితే హనుమజ్జన్మభూమి తిరుమల ఆకాశగంగ ప్రతిపాదన ఇప్పుడే ఎందుకు వచ్చిందని కొందరు వాదించారు. దానికి సమాధానం భగవత్సంకల్పం. చరవాణి సమాచార రూపంలో నన్ను ప్రేరేపించడం. బహుశా హనుమంతుడు తన ప్రభువైన శ్రీరామచంద్రుని జన్మభూమి నిర్ధారణ అయ్యాకే తన జన్మభూమి నిర్ధారణ కావాలని సంకల్పించుకున్నట్లున్నది.

2021 జూలై 30, 31వ తేదీలలో తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం వారి ఆధ్వర్యంలో “హనుమజ్జన్మభూమి నిజనిర్ధారణ” అంశంపై ఒక అంతర్జాల సదస్సు (వెబ్‌నార్)ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సదస్సులో ప్రపంచం నలుమూలల నుండి అనేకమంది పండితులు, పీఠాధిపతులు పాల్గొన్నారు. చిత్రకూట

జగద్గురు శ్రీ రామభద్రాచార్యస్వామి ఈ సదస్సునుద్దేశించి మంగళాశాసనాలను పలుకుతూ..” నేను మాత్రం పూర్తి నమ్మకంతో తిరుమల కొండే ఆంజనేయుడు పుట్టిన స్థలమని ఒప్పుకుంటున్నాను. వాయుపురాణం మొదలైన పురాణాలలో ఈ విషయం చాలా స్పష్టంగా చెప్పబడింది” అని అన్నారు. కొందరి నుంచి అభ్యంతరాలు వచ్చినా అవి సహేతుకంగా లేనందున వాదనకు నిలువలేకపోయాయి. తిరుమల ఆకాశగంగాతీర్థం నెలకొని ఉన్న అంజనాద్రియే హనుమజ్జన్మస్థలమని నిర్ధారితమయింది.

నాదనీరాజనం వేదికగా ఆనాడు ప్రకటించిన విధంగా తిరుమల ఆకాశగంగాతీర్థం నెలకొని ఉన్న అంజనాద్రియే హనుమజ్జన్మ స్థలమని నిర్ధారిస్తూ ఇప్పుడు ఈ పుస్తకాన్ని సహేతుకంగా వివిధ ఆధారాలతో తి.తి.దే. ముద్రిస్తున్నది. ఇందులో వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు తమ మంగళాశాసనాల రూపంలో హనుమజ్జన్మస్థలం ఆకాశగంగాతీర్థం నెలకొని ఉన్న అంజనాద్రిగా బలపరచడం జరిగింది.

హనుమజ్జన్మస్థలమైన ఆకాశగంగా తీర్థం నెలకొని ఉన్న అంజనాద్రిలో ఆలయ నిర్మాణ అభివృద్ధి పనులకు గాను 16 ఫిబ్రవరి 2022 తేదీన వేదవిదులు నిర్ణయించిన ప్రకారం శిలాన్యాస కార్యక్రమం భూమిపూజ జరుగనున్నాయి.

హనుమజ్జన్మస్థలం నిర్ధారణ కార్యక్రమంలో భాగం వహించిన పండిత పరిశోధక మండలి సభ్యులకు, తి.తి.దే. అదనపు కార్యనిర్వహణాధికారి శ్రీ A.V. ధర్మారెడ్డిగారికి, సహకారాన్ని అందించిన సిబ్బందికి, ఆధారాలు అందించడంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, అందరికీ శ్రీ వేంకటేశ్వర నిర్హేతుక కృపాకటాక్షవీక్షణలు కలగాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

శ్రీ వేంకటేశ్వర పాదపద్మారాధకుడు

**డా॥ కె.ఎస్.జవహర్ రెడ్డి**

కార్యనిర్వహణాధికారి.

**ఎ.వి. ధర్మారెడ్డి,** ఐ.డి.ఇ.ఎస్.
అదనపు కార్యనిర్వహణాధికారి

**తిరుమల తిరుపతి దేవస్థానములు**
**గోకులం కార్యాలయం**
**తిరుమల – 517 507, ఆంధ్రప్రదేశ్.**

# అంజనానందనం వందే

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీవేంకటేశ్వరస్వామివారి నిలయమైన తిరుమలగిరుల్లోని అంజనాద్రే ఆంజనేయస్వామివారి జన్మస్థలమని పలు పురాణాల్లో ఎప్పుడో పేర్కొనబడినప్పటికీ, వారి జన్మస్థాన విషయాన్ని గూర్చి జనబాహుళ్యంలో ఇప్పటివరకూ ప్రాచుర్యంలేకపోవడం, ఇప్పుడే ఆ విషయం తెరపైకిరావడం వెనుక ఆంజనేయస్వామి వారి సంకల్పమే కారణమని ఇటీవల జరిగిన పరిణామాల ద్వారా స్పష్టంగా గోచరిస్తోంది.

ఈ విషయమై సింహావలోకనం చేసుకుంటే, పండితపరిషత్తుచే సమర్పింపబడిన నివేదికద్వారా హనుమంతుని జన్మస్థాన విషయాన్ని గురించి పురాణకాలంలోనే ప్రస్తావింపబడియున్నదని తెలుస్తోంది. అయినప్పటికీ, తనప్రభువైన రామచంద్రమూర్తి యొక్క ఆలయ నిర్మాణానికి సన్నాహాలు జరిపిన తర్వాతే తన జన్మస్థాన రహస్యాన్ని లోకానికి వెలిబుచ్చాలన్నదే ఆంజనేయస్వామివారి సంకల్పమే కాబోలు. రామ జన్మభూమిపై భారత సర్వోన్నత న్యాయస్థానము యొక్క తీర్పు వెలువడడం, తదనుగుణంగా గౌరవ భారత ప్రధానమంత్రివర్యులచే అయోధ్యలో శ్రీరామాలయ నిర్మాణానికి 2020 ఆగస్టు 5వ తారీఖున శంకుస్థాపన కావింపబడిన తర్వాతే, ఆంజనేయస్వామి వారి జన్మస్థాన పరిష్కరణకు సంకల్పం జరిగింది.

ఇదిలావుండగా, తిరుమల చరిత్రలో మొట్టమొదటసారి శ్రీవారిసమక్షంలో తిరుమల నాదనీరాజన మండపంలో 11.06.2020 నుండి సుందరకాండలోని ప్రతి శ్లోకము యొక్క పారాయణం, అర్థ తాత్పర్యాలతో ప్రవచన కార్యక్రమం నిరవధికంగా చేపట్టడం జరిగింది. శ్రీమద్రామాయణంలోని కాండల్లో సుందరకాండకున్న విశిష్ట స్థానము గురించి, హనుమంతుని వైశిష్ట్యాన్ని తెలియజెప్పేది సుందరకాండే అన్న విషయమూ అందరికీ సుపరిచితమే. ఈ పారాయణం ప్రారంభించిన కొద్ది రోజులకే శ్రీ కార్యనిర్వహణాధికారి డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డి గారికి ఆంజనేయుని జన్మస్థలాన్ని గురించి తెలుసుకోవాలనే స్ఫురణ కలగడం, నిష్ణాతులైన పండిత పరిషత్తును ఏర్పాటుచేసి తగు ఆధారాలను సేకరించే బాధ్యత నాకు అప్పగించడం, వారి ఆదేశానుసారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయపు కులపతుల వారిని నేను సంప్రదించినపుడు ఈ బృహత్కార్యక్రమాన్ని చేపట్టడానికి వెంటనే వారు ఒప్పుకోవడం, కులపతుల వారి అధ్యక్షతన కమిటీని ఏర్పాటుచేయటం, తిరుమలే ఆంజనేయస్వామి వారి జన్మస్థలమని సదరు కమిటీ ఆధారాలతో నిర్ధారించి తమ ప్రాథమిక నివేదికను శ్రీరామనవమినాడు (21.04.2021) నాదనీరాజన వేదికపై సభాముఖంగా తమిళనాడు గవర్నరు శ్రీ భన్వరీలాల్ పురోహిత్ గారి సమక్షంలో ప్రకటించడం, ఈ అభిప్రాయంపై అభ్యంతరాలుంటే సాక్ష్యాధారాలతో తెలుపవచ్చని పత్రికాముఖంగా ప్రకటించడం, ఇవన్నీ చకచకా జరిగిపోయాయి. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఇది కేవలం శ్రీ ఆంజనేయ స్వామివారి సంకల్పం మరియు అనుగ్రహంవల్లే సాధ్యపడిందని నా ప్రగాఢ విశ్వాసం. సుందరకాండ ప్రవచనం నిర్వహించిన డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మగారు, ఆంజనేయోపాసకులైన ఆచార్య మురళీధర శర్మగారు, ఇలా ఆంజనేయస్వామివారి అనుగ్రహ పాత్రకు ఏదోరకంగా నోచుకున్నవాళ్లే ఈ కమిటీకి సభ్యులుగా ఉండటం, వారిద్వారా హనుమంతుని

జన్మస్థాన నిర్ధారణ జరిపించడమనేది ఆంజనేయస్వామి తమకార్యాన్ని తామే స్వయంగా పరిపూర్తి చేసుకున్నారనడానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

అదేవిధంగా తి.తి.దే. షోడశదిన సుందరకాండ పారాయణ కార్యక్రమాన్ని "రాఘవో విజయం దద్యాత్ మమ సీతాపతిః ప్రభుః", "రాఘవస్య పదద్వంద్వం దద్యాదమితవైభవమ్" అను మంత్రరూప వాక్యాలను అనుసరించి కటపయాది సంఖ్యాశాస్త్రానుసారం రెండు పర్యాయాలు నిర్వహించడం జరిగింది. ఎలాగైతే ఆంజనేయస్వామి వారు నిర్విఘ్నంగా లంకకు పయనించి, సీతమ్మ జాడను తెలుసుకొని శ్రీరాములవారికి నివేదించారని సుందరకాండ తెలియజేస్తోందో, అదేక్రమంలో పండిత పరిషత్తు ఆధ్వర్యంలో ధర్మగిరిలో తేదీ 31.05.2021 నాడు సుమారు 18 గంటలపాటు సంపూర్ణ సుందరకాండ పారాయణాన్ని కూడా తితిదే నిర్వహించింది. కరోనా కారణంగా యావత్ప్రపంచం అల్లకల్లోల పరిస్థితుల్లో వున్నప్పటికీ ఈ కార్యక్రమలన్నీ నిర్విఘ్నంగా సాగాయంటే దానికి కారణం ఆంజనేయస్వామి యొక్క పరిపూర్ణ అనుగ్రహమేయని నిస్సందేహంగా చెప్పగలం.

భగవద్రామానుజుల వారు పురాణ భాగాలను స్వీకరించి ఒక క్రమపద్ధతిలో యాదవరాజసభలో ఉట్టంకించారని, ఈ పురాణ భాగాలన్నీ "శ్రీ వేంకటాచల మాహాత్మ్యం"గా ప్రసిద్ధిచెందాయని అనంతాచార్యులవారు ఇతిహాసమాల గ్రంథంలో నిర్దేశించినట్లు ఈ పుస్తకంలో ప్రస్తావింపబడియున్నది. అలాగే పురాణాల ప్రామాణికతను గురించి ఈ పుస్తకంలో పలుచోట్ల విరివిగా ప్రస్తావించబడినది కనుక, భారతీయ సంస్కృతికి ఆధారభూతమైన పురాణాలను విశ్వసించి, తిరుమలక్షేత్రమే హనుమంతుని జన్మస్థానమని ఉద్ఘోషింపబడిన పురాణవచనాలను అంగీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అభిప్రాయంతో వెబినార్లో పాల్గొన్న పీఠాధిపతులు, మఠాధిపతులు, పండితులు, విశ్లేషకులు, మొదలుగువారుకూడా ఏకీభవించడం విశేషం.

కమిటీ నిర్వహించిన ప్రతి సమావేశంలో నేను పాల్గొని దిశానిర్దేశాలివ్వడం ద్వారా, సభ్యులడిగిన సౌకర్యాలన్నీ కల్పించడంద్వారా, శ్రీ కార్యనిర్వహణాధికారి వారిచే నాకు అప్పగింపబడిన ఈబృహత్తర బాధ్యతను నిర్వహించడంలో సఫలీకృతుడైనానని చెప్పుకోవడానికి చాలా సంతోషంగా వుంది. నిష్ణాతులైన పండితుల బృందంలో భాగస్వామిని కావడం, ఈ బృహద్యజ్ఞంలో సమిధనై నావంతు కృషిచేయడమనేది నాయొక్క పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ నాకు ఈ మహదవకాశం కల్పించిన శ్రీ వేంకటాద్రి రాముడికి, శ్రీమదాంజనేయ స్వామివారికి అనేకసాష్టాంగ ప్రణామాలు సమర్పించుకుంటున్నాను. ఈ విస్తృత పుస్తకం రూపుదిద్దుకోవడానికి తోడ్పడిన పండితపరిషత్తు అధ్యక్షులకు, సభ్యులకు, సహాయకులకు, వెబినార్లో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరచిన పూజ్యులకు, పండితులకు మరియు ప్రముఖులకు, ప్రసిద్ధ చిత్రకారులైన శ్రీ కూచి గారికి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సిబ్బందికి, పేరుపేరునా కృతజ్ఞతలు. నాకు ఈ మహదావకాశాన్ని కల్పించిన శ్రీకార్యనిర్వహణాధికారి వర్యులు డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి గారికి నాయొక్క ప్రత్యేక ధన్యవాదాలు సమర్పించుకుంటున్నాను.

ఈ కార్యక్రమానికి అహోరాత్రం పరిశ్రమించి, ఎంతో సమయాన్ని వెచ్చించి, ఆద్యంతం తమ స్వీయ పర్యవేక్షణలో పలు గ్రంథాలను సమగ్రంగా పరిశీలించి, ఈ పుస్తకాన్ని ఇంత సుందరంగా తీర్చిదిద్దిన ఆచార్య విరివింటి మురళీధర శర్మగారు పుస్తకావిష్కరణ సమయానికి లేకపోవడం నామనసును ఎంతగానో కలచివేస్తోంది. అయినప్పటికీ వారు పుణ్యలోకాల నుండే పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని అనుగ్రహించాలని భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నాను.

శ్రీవారి సేవలో,

**ఆళ్ళ వెంకట ధర్మారెడ్డి**

जगद्गुरुरामभद्राचार्यदिव्याङ्गविश्वविद्यालय:

चित्रकूट: - २१० २०४

उत्तरप्रदेश:

दूरवाणी 91-05198-224413





श्रीश्रीश्री जगद्गुरु

रामभद्राचार्य:

व्यवस्थापक: कुलाधिपति:

पद्मविभूषणभूषितश्च


## श्रीमतां जगद्गुरूणां रामभद्राचार्याणां दिव्यसन्देश:

अञ्जनानन्दनं वीरं जानकीशोकनाशनम् ।
कपीशमक्षहन्तारं वन्दे लङ्काभयङ्करम् ।।
आञ्जनेयमतिपाटलाननं काञ्चनाद्रिकमनीयविग्रहम् ।
पारिजाततरुमूलवासिनं भावयामि पवमाननन्दनम् ।।

धन्यं तत् स्थानं यत्र स्वयं वेङ्कटेश: श्रीनिवासो विराजते तत्र तस्य पर्वतस्य नाम **अञ्जनाद्रि:** इति सामान्यत: तु जना: विवदन्ते को नाम अञ्जनाद्रिरिति ? केचन हनूमतो जन्म कर्णाटके स्वीकुर्वन्ति, केचन गन्धमादने स्वीकुर्वन्ति। वस्तुतस्तु तिरुपतिस्थाने एव स पर्वतो वर्तते । स एव **अञ्जनाद्रि:** इत्यत्र केनापि संशीति: न कार्या। अस्मिन्नेव पर्वते तपस्यामाचचार भगवती हनूमतो माता अञ्जनादेवी। तस्यां तपस्यायां पूर्णायां स्वयमेव भगवान् शिव: निजतेजसा अञ्जनागर्भे आत्मानं सन्निवेशयामास । अत्रापि अञ्जना तु वायुतो हनूमन्तं लेभे । इदं तु सत्यम्। किन्तु किं मिथुनधर्मेण ? नैव । कदापि नैव । सप्तर्षय: अञ्जनाया: कर्णे राममन्त्रमुपदेष्टुम् आगता: । यदा ऋषीणां मुखात् फूत्काररूपेण वायु: अञ्जनाया: कर्णं गच्छन् आसीत् तस्मिन्नेव समये तत्र भगवान् शिव: आत्मानं स्थापितवान्। अर्थात् ऋषीणां मुखारविन्दनिर्गतवायुमाध्यमेन शिव एव तस्या: गर्भं प्राविशत् इति मदीया धी:। अत एव वाल्मीकि: अपि "अञ्जनासुप्रजा येन'' इति वारं वारं हनूमन्तम् आञ्जनेयं कथयति । वाल्मीकिरामायणे कुशलवमङ्गलाचरणे अपि ...

उल्लङ्घ्य सिन्धोस्सलिलं सलीलं यश्शोकवह्निं जनकात्मजाया: ।
आदाय तेनैव ददाह लङ्कां नमामि तं प्राञ्जलिराञ्जनेयम् ।।

''अञ्जना सुप्रजा येन मातरिश्वा च सुव्रत'' - इति वाल्मीकिरामायणे
हनुमान् चालीसायां रामदूत अतुलित बलधामा अञ्जनीपुत्र पवनसुत
नामा हनुमान ... एवं भगवत: आञ्जनेयस्य स्तुति: वर्तते ।

एवं हनूमत: जन्मस्थलरूपेण प्रसिद्धानि बहूनि स्थानानि सन्ति, किन्तु यत्र अञ्जना तपस्यां कृतवती स: पर्वत: क: इत्यत्र विवदन्ते विद्वांस: । किन्तु अहं तु पूर्णतया निश्चितवानस्मि अयमेव पर्वतो यत् तिरुमलक्षेत्रे विराजमान:

वर्तते यत्र भगवती अञ्जना तपस्यां कृतवती, स एव पर्वत इति **अञ्जनाद्रिरिति** । वाय्वादिपुराणेषु एतस्य चर्चा वर्तते । स्वयं वाल्मीकिरामायणस्य प्रसिद्धटीकायां मङ्गलाचरणमुखेन भूषणाख्यायां गोविन्दराजो ब्रवीति -

**श्रीमत्यञ्जनभूधरस्य शिखरे श्रीमारुतेस्सन्निधौ**
**अग्रे वेङ्कटनायकस्य सदनद्वारे यतिक्ष्माभृतः।**
**नानादेशसमागतैर्बुधगणैः रामायणव्याक्रियां**
**विस्तीर्णां रचयेति सादरमहं स्वप्नेऽस्मि सञ्चोदितः ।।**

(अञ्जनाचलस्य शिखरे मारुतेः सन्निधौ भगवतः श्रीवेङ्कटेश्वरस्य आलयस्य समीपे नानादेशेभ्यः समागतैः विद्वत्तल्लजैः सह संचर्च्य रामायणकाव्यस्य विपुलव्याख्यानं रचयेति स्वप्नेऽहं भगवता समादिष्टः ।)

अर्थात् अस्मिन्नेव अञ्जनापर्वते हनूमान् जन्म लेभे । अत्रैव तत्रभवान् गोविन्दराजो भूषणटीकारचनायाः प्रारम्भं कृतवान्। निष्कर्षतः अस्मिन् विषये केनापि नैव संशीतिः कार्या, न विचिकित्सा कार्या । एक एव निश्चयः यत् तिरुमलक्षेत्रे यः पर्वतो वर्तते स एव अञ्जनापर्वतः इति, तस्मिन्नेव पर्वते अञ्जना हनूमन्तं प्रसूतवती इति च निश्चयेन निगद्य अहं विरमामि ।

''जय हनुमान्''

జగద్గురు రామభద్రాచార్య దివ్యాంగవిశ్వవిద్యాలయం
చిత్రకూట్ – 210 204
ఉత్తరప్రదేశ్
ఫోన్ – 91-05198-224413



శ్రీశ్రీ జగద్గురు రామభద్రాచార్యస్వామి
వ్యవస్థాపకులు, కులాధిపతులు
'పద్మవిభూషణ' పురస్కారగ్రహీత

# శ్రీశ్రీశ్రీ జగద్గురు రామభద్రాచార్యస్వామి వారి దివ్యసందేశం

శ్రీవేంకటేశ్వరస్వామి వెలసియున్న శ్రీవేంకటాద్రి పరమపవిత్రమైన భూమి. అక్కడ ఉన్న కొండకు అంజనాద్రి అని పేరు. సామాన్యంగా ప్రజలంతా అంజనాద్రి ఎక్కడ ఉందనే విషయంలో వాద వివాదాలు చేస్తారు. కొందరు అంజనాద్రి కర్ణాటకలో ఉందంటారు. మరి కొందరు గంధమాదనంలో ఉందంటారు. సత్యమేమిటంటే అది తిరుమలలో ఉంది. ఈ విషయంలో ఎవ్వరికీ సందేహం ఉండనవసరం లేదు. ఆంజనేయస్వామి వారి తల్లియైన అంజనాదేవి అక్కడే తపస్సు చేసింది. ఆవిడ తపస్సు ఫలించే సమయాన భూతపావనుడైన పరమేశ్వరుడు అంజనాదేవి గర్భంలో ప్రవేశించారు. వాయుదేవుని వలనే అంజనాదేవికి పుత్రుడు జన్మించాడని జనులు భావిస్తారు. కానీ అది శరీరసంబంధం వలన కాదు. సప్తర్షులు అంజనాదేవికి రామనామ మంత్రాన్ని ఉపదేశించటానికి వచ్చారు. అప్పుడు వారి ఫూత్కారశబ్దము వాయువుద్వారా వెళుతుండగా ఆ వాయువు ద్వారా పరమేశ్వరుడే ఆమె గర్భాన ప్రవేశించాడు. అందువలన సప్తర్షుల నోటినుండి పరమేశ్వరుడే అంజనాదేవి గర్భాన ప్రవేశించాడనేది నా అభిప్రాయం. వాల్మీకి రామాయణంలో కూడా హనుమంతుడు ఆంజనేయుడని, ఆయన అంజనాదేవి పుత్రుడు అనీ చెప్పబడింది.

**ఉల్లంఘ్య సింధోస్సలిలం సలీలం యశ్శోకవహ్నిం జనకాత్మజాయాః,**
**ఆదాయ తేనైవ దదాహ లంకాం నమామి తం ప్రాంజలిరాంజనేయమ్.**

వాల్మీకి రామాయణంలో కూడా **"అంజనా సుప్రజా యేన మాతరిశ్వా చ సువ్రత"** అని చెప్పబడింది. హనుమాన్ చాలీసాలో కూడా **రామదూత అతులిత బలధామా అంజనీపుత్ర పవనసుతనామా** అని ఆంజనేయస్తుతి ఉంది. అందువలన ఆంజనేయుడు అంజనాదేవికి పుట్టిన విషయంలో ఎలాంటి సందేహం లేదు. అయితే అంజనాదేవి తపస్సు చేసిన కొండ ఎక్కడ ఉంది అనే ఈ విషయాన్ని గురించే ఎన్నో శషభిషలున్నాయి. నేను మాత్రం పూర్తి నమ్మకంతో తిరుమల కొండే ఆంజనేయుడు పుట్టిన స్థలమని ఒప్పుకుంటున్నాను. వాయుపురాణం మొదలైన పురాణాలలో ఈ విషయం చాలా స్పష్టంగా చెప్పబడింది. శ్రీమద్వాల్మీకిరామాయణవ్యాఖ్యానమైన 'భూషణ వ్యాఖ్యానం'లో వ్యాఖ్యాత గోవిందరాజు –

**శ్రీమత్యంజనభూధరస్య శిఖరే శ్రీమారుతేస్సన్నిధౌ**
**అగ్రే వేంకటనాయకస్య సదనద్వారే యతిక్ష్మాభృతః,**
**నానాదేశసమాగతైర్బుధగణైః రామాయణవ్యాక్రియాం**
**విస్తీర్ణాం రచయేతి సాదరమహం స్వప్నేఽస్మి సంచోదితః.**

(అంజనాద్రిశిఖరంలో ఆంజనేయుని సన్నిధిలో శ్రీవేంకటేశ్వరుని ఆలయద్వారంలో అనేకదేశాలనుండి వచ్చిన పండితులతో కలసి రామాయణానికి విపులమైన వ్యాఖ్యానం రచించమని శ్రీరామచంద్రుడు నన్ను కలలో ఆదేశించాడు.) అని గోవిందరాజు తిరుమల నుండే ఆ వ్యాఖ్యానాన్ని రచియించినట్లు తెలియజేశారు. ఈ ప్రమాణాల వలన నేను తిరుమల కొండే అంజనాద్రియని, అక్కడే ఆంజనేయుడు పుట్టాడని ప్రమాణపూర్వకంగా నివేదిస్తున్నాను.

జై హనుమాన్



# శ్రీ సిద్ధేశ్వరీపీఠం

కుర్తాళం - 627 802, తెన్‌కాశి తాలూకా,
తెన్‌కాశి జిల్లా, తమిళనాడు

---

మంత్రస్వరూపులు, పరమహంస పరివ్రాజకాచార్యులు,
కుర్తాళ శ్రీ సిద్ధేశ్వరీపీఠాధిపతులు,
జగద్గురువులు, నడిచే దైవం

## శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామి వారి దివ్యసందేశం

**నారాయణసమారంభాం శంకరాచార్యమధ్యమాం,**
**అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరామ్.**

సిద్ధాశ్రమగురువులకు ప్రణామాలు సమర్పిస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానముల వారు ఆంజనేయుని జన్మస్థానం గురించి పండిత చర్చాగోష్ఠిని, పండిత సమావేశాలని ఏర్పాటు చేశారు, చేస్తున్నారు. తిరుమలలో అంజనాచలం ఉండటం, అక్కడ ఆంజనేయస్వామి గుడి ఉండటం అక్కడ పూజలు చేయడం, వీటితో పాటు ఇటీవల వచ్చినటువంటి కొందరి విమర్శలని దృష్టిలో పెట్టుకొని తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇది అపూర్వమైన, సమయసముచితమైన అంశం.

యోగవాసిష్ఠంలో రాముడు ప్రతికల్పంలోనూ వస్తూంటాడు, ప్రతికల్పంలోనూ రామావతారం జరుగుతూ ఉంటుందని, ఇప్పటికి పన్నెండుసార్లు రామాయణం వ్రాయబడిందని చెప్పారు. ఏదేమైనప్పటికీ ఇటీవల కాలంలో జరిగిన రామకథ మనకు ప్రమాణం. దానికి వాల్మీకి రచన ఆధారం. వాల్మీకి రచనతో పాటుగా పురాణ వాఙ్మయంలో చాలాచోట్ల రామకథ చెప్పబడింది. అందువల్ల మనకు హనుమంతుని జన్మస్థల నిర్ధారణలో పురాణాలు ప్రమాణం. వ్యాసమహర్షి సాక్షాత్తు నారాయణాంశ సంభూతుడైనటువంటి మహాపురుషుడు.

**"వివిధ వేదతత్త్వవేది వేదవ్యాసుడాదిముని పరాశరాత్మజుండు"**

(ఆంధ్రమహాభారతం, ఆదిపర్వం, 1-32)

ఆదిముని వ్యాసమహర్షి. "మునీనామప్యహం వ్యాసః" - మునులలో నేను వ్యాసుణ్ణి అన్నాడు కృష్ణుడు. అపాంతరతముడిగా ఉండేటటువంటి ఋషి వ్యాసుడిగా ఉదయించాడని పురాణాలు చెప్తున్నాయి. అలాంటి జ్ఞానం కలిగిన మహాతపస్వి వ్యాసుడు. వ్యాసమహర్షి రచించిన పురాణాలు అత్యంత ప్రమాణాలు. సాక్షాత్తు హనుమంతుడే రామాయణం వ్రాశాడనే మరొక కథ కూడా ఉన్నది. భోజ-కాళిదాసు కథలలో హనుమంతుడు వ్రాసినటువంటి ఒక శ్లోకం దొరికిందని చెప్పబడుతున్నది. కాళిదాసు హనుమంతుణ్ణి ఆవాహన చేస్తే ఆయన వచ్చి "ఈ శ్లోకాన్ని నేనే వ్రాశాను" అని చెప్పాడని ఒక ప్రసిద్ధమైన కథ ఉన్నది.

**శివశిరసి శిరాంసి యాని రేజుః శివ! శివ! తాని లుఠంతి గృధ్రపాదే,**

**అయి ఖలు విషమః పురాకృతానాం భవతి హి జంతుషు కర్మణాం విపాకః.**

రాముడిచేత వధించబడిన తరువాత, శివుడి శిరస్సులో ప్రతిఫలించినటువంటి శిరస్సులు కలిగిన రావణాసురుడి ఆ తలలు ఇవ్వాళ్ళ గ్రద్ధ కాళ్ళచేత తన్నబడుతున్నాయి కదా! అని చెప్పే శ్లోకం హనుమంతుడి రామాయణం-లోనిదని చెప్తూ ఉన్నారు. హనుమద్రచన అయిన రామాయణం మనకి దొరకలేదు.

తరువాత రామకథకి ప్రధానమైన ఆధారం పురాణకథలు. పురాణ కథలన్నీ ప్రమాణాలే. అష్టాదశపురాణాలలో చాలా చోట్ల రాముని కథ, వేంకటేశ్వరుని కథలు ఉన్నాయి. వేంకటేశ్వరుడి కథలోని అనేక విశేషాలు పురాణాలలో కనిపిస్తాయి. తెలుగువాళ్ళకు బ్రహ్మాండపురాణమంటే చాలా ఇష్టం. ఆదికవియైన నన్నయ్య గురించి చెప్పే సందర్భంలో **'బ్రహ్మాండాది నానా పురాణ విజ్ఞాననిరతు'** (ఆంధ్రమహాభారతం, ఆదిపర్వం, 1-9) అని చెప్పారు.

**బ్రాహ్మీదత్త వర ప్రసాదుఁడవురు ప్రజ్ఞా విశేషోదయా-**
**జిహ్మస్వాంతుఁడవీశ్వరార్చన కళాశీలుండవభ్యర్థిత-**
**బ్రహ్మాండాది మహాపురాణచయతాత్పర్యార్థనిర్ధారిత-**
**బ్రహ్మ జ్ఞానకళానిధానమవు నీ భాగ్యంబు సామాన్యమే** (శృంగారనైషధం, 1-13) )

అని శ్రీనాథుణ్ణి గురించి చెప్పేప్పుడు కూడా ఆయన బ్రహ్మాండపురాణవేత్త అని చెప్పారు. ఇలా బ్రహ్మాండపురాణమంటే తెలుగువారికి చాలా ఇష్టమని తెలుస్తోంది. దానిలో వేంకటేశ్వర కథావిశేషాలున్నవి. భవిష్యోత్తరపురాణంలో ఉన్న వేంకటేశ్వరచరిత్రలో వేంకటాచలాన్ని గురించి చక్కగా వివరించారు.

**కృతే వృషాద్రిం వక్ష్యంతి త్రేతాయాం అంజనాచలమ్,**
**ద్వాపరే శేషశైలేతి కలౌ శ్రీవేంకటాచలమ్.** (భవిష్యోత్తరపురాణం, వేంకటాచలమాహాత్మ్యం - 1-36)

కృతయుగంలో ఈ తిరుమల పర్వతాన్ని వృషాద్రి అని పిలిచేవారు. త్రేతాయుగంలో అక్కడ అంజనాదేవి తపస్సు చేయటం వల్ల ఆ పర్వతానికి అంజనాచలమనే పేరు వచ్చింది. అలాగే ఈ పర్వతానికి ద్వాపరయుగంలో శేషశైలమనే పేరు, కలియుగంలో వేంకటాచలమనే పేరు వచ్చింది. అలాంటి దివ్యమైన, భవ్యమైన పర్వతంమీద అంజనాదేవి తపస్సు చేసి హనుమంతుణ్ణి ప్రసవించిందని మనకు పురాణవాఙ్మయం చెప్తున్నది.

**అంజనే! త్వం హి శేషాద్రౌ తపస్తప్త్వా సుదారుణం,**
**పుత్రం సూతవతీ తస్మాత్ లోకత్రయహితాయ వై.**

(బ్రహ్మాండపురాణం, వేంకటాచలమాహాత్మ్యం, తీర్థఖండం - 5-64)

అంజనా! నీవు ఈ పర్వతం మీద కఠినమైన తపస్సు చేసి లోకహితం కోసం పుత్రుణ్ణి ఉదయింపచేశావు.

**ప్రసిద్ధిం యాతు శైలో౽యం అంజనే ! నామతస్తవ,**
**అంజనాచల ఇత్యేవ నాత్ర కార్యా విచారణా.**

(బ్రహ్మాండపురాణం, వేంకటాచలమాహాత్మ్యం, తీర్థఖండం - 5-65)

అంజనా! నీ పేరుతో ఇక ఈ పర్వతం ప్రకాశిస్తుంది, ఈ విషయంలో ఎలాంటి చర్చ చేయవలసిన అవసరం లేదు.

ఈ విధంగా బ్రహ్మాండాదిపురాణాలలో ఈ తిరుమల పర్వతాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పబడి ఉన్నది.

ఇటీవల కిష్కింధలోని ఒక కొండకు అంజనాద్రి అనే పేరున్నదని అక్కడ, హనుమంతుడు పుట్టాడని కొందరు వాదిస్తూ వచ్చారు. దానికి శాస్త్రప్రమాణాలు గాని పురాణప్రమాణాలు గాని లేవు. అన్ని పురాణములలో కూడాను తిరుమలలోనే ఆంజనేయస్వామి ఉదయించినట్లుగా చాలా స్పష్టంగా కనిపిస్తోంది. అంతే కాకుండా రామకార్యం కోసం సుగ్రీవుడు ప్రపంచంలో నలుమూలలా ఉన్నటువంటి వానరుల్ని పిలిపించేటప్పుడు అంజనాచలం మీద ఉన్నటువంటి వాళ్ళను కూడా పిలుచుకురండి! అన్నాడు. కిష్కింధలో మాట్లాడుతూ ఈ మాటలు అన్నాడంటే అంజనాచలం వేరే ఉన్నదనే కదా అర్థం. అలా అంజనాచలం తిరుమలలో ఉన్న పర్వతమే. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు.

మహనీయుడైనటువంటి ఆంజనేయస్వామి ఇవాళ హిమాలయాలలో ఉన్నారు. హిమవత్పర్వతాలలో కైలాసపర్వతంలో ఒక గుహకి హనుమద్గుహ అనే పేరున్నది. ఆనాడు ఇక్కడ వేంకటాచలంలో ఉదయించిన ఆ మహాపురుషుడు కిష్కింధకి వెళ్ళి సుగ్రీవుడికి మంత్రిగా ఉండి రాముని దాసుడై, భయంకరమైన యుద్ధం చేసినటువంటివాడు. అటువంటి ఆ మహనీయుడు, అవతారపురుషుడు, రుద్రాంశసంభూతుడు ఆంజనేయుడు.

**మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం,**
**వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి.**

పరమేశ్వరుడు, నారాయణ స్వరూపుడు, నారాయణ భక్తుడు, రామభక్తుడు, రామదాసు అయినటువంటి ఆ ఆంజనేయస్వామి తిరుమలలోని అంజనాచలంలో ఉదయించాడు అనటానికి ఎటువంటి సందేహమూ లేదు. దాని గురించిన వివాదాలు అసలు అవసరం లేదు. తరువాత ఒక ప్రధానమైన అంశం ఏమిటంటే – ఒక విషయాన్ని గురించి సత్యాసత్యాలు నిర్ణయం చేయాలంటే ఆ వ్యక్తి పండితుడు కావాలి, అతడికి సంస్కృతం రావాలి, అతడు పురాణవేత్త, శాస్త్రవేత్త అయ్యుండాలి. అటువంటి పురాణవేత్త మహాపండితుడుగా ప్రసిద్ధి చెందితే ఇంకా దానికి ప్రశస్తి వస్తుంది. అదే వ్యక్తి ఒక పీఠాధిపతి అయితే మరింత ప్రామాణికత సంతరించుకుంటుంది. ప్రధానంగా శాస్త్రపురాణపరిజ్ఞానం ఉన్నవాడికి మాత్రమే ఈ విషయాలను గురించి మాట్లాడే అర్హత ఉంటుంది. సంస్కృతం సరిగ్గా రాని వారు, పురాణపరిజ్ఞానం లేనివారు వారికిష్టమొచ్చినట్లు మాట్లాడుతుంటే వాటికి ఎట్టి ప్రామాణ్యమూ

లేదు. అవి ఒట్టి కేకలు తప్ప వాటికి ఏ రకమైనటువంటి ప్రామాణ్యమూ, ప్రయోజనమూ లేదు. కనుక తిరుమలలోని అంజనాచలంలోనే ఆంజనేయుడు పుట్టాడు అనుటలో ఎటువంటి సందేహమూ లేదు.

వివిధ శాస్త్రాలనుండి, పురాణాల నుండి, శాసనాల నుండి ప్రామాణికమైన ఆధారాలను ఉట్టంకిస్తూ అంజనాచలమే ఆంజనేయస్వామి జన్మించిన ప్రదేశమని నిరూపిస్తూ సంస్కృతశాస్త్రపురాణేతిహాస పండితులు రచించిన ప్రామాణిక పరిశోధన వ్యాససమాహారమైన ఈ గ్రంథం విశ్వమంతా విస్తరించిన భక్తుల అభిమానాన్ని పొందుతుందని అలాగే హనుమజన్మస్థల విషయకమైన ప్రామాణిక పరిశోధనాగ్రంథంగా నిలుస్తుందని విశ్వసిస్తున్నాను.

**శుభం భూయాత్**

**నారాయణ నారాయణ**



# శ్రీ శక్తిపీఠం

రాయల చెఱువు దగ్గర, తిరుపతి - 517 561
చిత్తూరు జిల్లా, ఆం.ప్ర. - ఫోన్ 091604 55255

మంత్రమాహేశ్వరి, శ్రీశక్తి పీఠాధీశ్వరి

## మాతాజీ శ్రీశ్రీశ్రీ రమ్యానంద భారతీస్వామి వారి దివ్య సందేశం

**నారాయణసమారంభాం శంకరాచార్యమధ్యమాం,**
**శ్రీసిద్ధేశ్వరపర్యంతాం వందే గురుపరంపరామ్.**

పరమపూజ్యులు, పరమహంస పరివ్రాజకాచార్యులు కుర్తాళం శంకరాచార్యులు, శ్రీ శక్తి పీఠం వ్యవస్థాపకులైనటువంటి జగద్గురువులు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామి వారి పాదపద్మములకు ప్రణమిల్లుతూ.....

**ఆరక్త జిహ్వాం వికటాగ్రదంష్ట్రాం**
**శూన్యాంబరాం సుందరభీషణాంగీమ్,**
**కరత్రిశూలాం గళముండనాళాం**
**కాళీం కరాళీం సతతం భజామి.**

శ్రీశక్తి పీఠమూలదేవత, అనంతశక్తి స్వరూపిణి మహాకాళ స్వరూపిణి అయినవటువంటి కాళీదేవి పాదపద్మములకు ప్రణమిల్లుతూ, కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరుని పాదపద్మములకు ప్రణామాలను సమర్పిస్తున్నాను.

ఇవ్వాళ కలియుగ వైకుంఠంగా భక్తులందరిచేత పూజింపబడుతున్న వేంకటాచలం గురించి వ్యాసమహర్షి అనేక విశేషాలను చెప్పారు. ఆది కాలములనుండి, ఆదియుగముల నుండి కూడాను ఈ క్షేత్రం ఎంత పరమపవిత్రమైనదో, ఎంత శక్తిమంతమైనదో వ్యాసుడి మాటలలో మనకు కనిపిస్తూ ఉన్నది.

**కృతే వృషాద్రిం వక్ష్యంతి త్రేతాయాం అంజనాచలం.**
**ద్వాపరే శేషశైలేతి కలౌ శ్రీవేంకటాచలమ్,**

కృతయుగం నుండి ఈ మహాక్షేత్రం ఎటువంటి పేర్లతో పిలవబడిందో మనకి కనిపిస్తోంది. ఇవాళ కలియుగవైకుంఠంగా ప్రకాశిస్తూ దేవాధిదేవుడైనటువంటి వేంకటేశ్వరుడిక్కడ కొలువైయుండి ప్రపంచం నలుమూలల నుంచి వస్తున్నటువంటి భక్తులను అనుగ్రహిస్తూ ఉన్నాడు. అందుకు కారణమేమిటంటే రుద్రాంశసంభూతుడుగా ఆంజనేయుడు అంజనాదేవికి ఉదయించినటువంటి చోటు ఇదే! అందుకే ఈ పర్వతాన్ని అంజనాచలమని పిలిచారు. హరిహరులు ఇద్దరికీ సంబంధించినటువంటి అవతార విశేషాలు ఇక్కడ మనకు కనిపిస్తున్నాయి. వీరిద్దరి అవతార విశేషాల వెనుక ఒక మహత్తరమైనటువంటి శక్తి కనిపిస్తూ ఉన్నది. ఏమిటి ఆ శక్తి? ఆ మహాశక్తి ఏమిటి? ఎక్కడ నుండి వచ్చింది? వాత్సల్యం నుండి ఉద్భవించినటువంటి దివ్యశక్తి ఆ మాతృశక్తి.

ఇవ్వాళ మన పూజలు అందుకుంటున్న వేంకటేశ్వరుడు ద్వాపరయుగంలో కృష్ణుడిగా ఉన్నప్పుడు యశోదాదేవి కోరిన కోరిక తీర్చటం కోసం ఆమెకు వరాన్ని అనుగ్రహించాడు. తత్ఫలితంగా ఆ యశోదాదేవి వకుళాదేవిగా అవతరించింది. ఆ వైకుంఠనాథుడైన నారాయణుడు వేంకటేశ్వరుడిగా అవతరించి ఇవ్వాళ ఇక్కడ శాశ్వతంగా కొలువై ఉన్నాడు.

హనుమంతుడి విషయంలో కూడా మనం చూస్తే తల్లి ప్రేమ ఆయన్ని ఈ భూమండలం మీద అవతరించేటట్లు చేసింది. అంజనాదేవి చేసినటువంటి తీవ్రాతితీవ్రమైన తపఃఫలంగా వాత్సల్యపూరితమైన అంజనాదేవి యొక్క ప్రేమఫలంగా, మాతృత్వశక్తి ఫలంగా, రుద్రాంశసంభూతుడైన హనుమంతుడు ఉదయించాడు. అంటే అంజనాచలమైనా వేంకటాచలమైనా ఏ పేరుతో కొలవబతుడున్నా ఈ మహాక్షేత్రం యొక్క ప్రాశస్త్యంలో మాతృశక్తికి, అత్యంత మహనీయ స్థానమున్నదనే అంశం అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ శాశ్వతంగా నిలిచిపోతుంది. ఆ మాతృశక్తి వల్లే ఇవ్వాళ వేంకటేశ్వరుడిక్కడ ఉన్నాడు. ఆనాడు త్రేతాయుగంలో అవతరించినటువంటి హనుమంతుడు చిరంజీవిగా హిమాలయాలలో ప్రకాశిస్తూ భక్తులను రక్షిస్తూ ఉన్నాడు.

**యా దేవీ సర్వభూతేషు మాతృరూపేణ సంస్థితా,**
**నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః.**

అని చెప్తున్న మంత్రతుల్యమైన శ్లోకానికి లక్ష్యప్రాయంగా నిలిచి స్ఫూర్తిని కలిగించే క్షేత్రం ఈ వేంకటాచలం. అటువంటి వేంకటాచలంలో త్రేతాయుగంలో అంజనాద్రిమీద హనుమంతుడు ఉదయించాడు.

వాల్మీకి మహర్షి రచించిన రామాయణం హనుమంతుడికి సంబంధించిన విశేషాలకి, రాముడికి సంబంధించిన విశేషాలకి అత్యంత ప్రామాణికంగా పరిగణించే గ్రంథం. ఇందులో రామ, హనుమంతులకు సంబంధించిన విశేషాలు మనకు కనిపిస్తోన్నాయి. హనుమంతుడు ఇక్కడే అంజనాద్రిలో ఉదయించాడు. హనుమంతుడు, రాముడు వీళ్ళకు సంబంధించినటువంటి విశేషాలు చూస్తే రాముడు, హనుమంతుడు త్రేతాయుగానికి మాత్రమే పరిమితం కాలేదని తెలుస్తోంది. రాముడు, హనుమంతుడు పురాణపురుషులుగా మాత్రమే కాకుండా పురాణాలకి, చరిత్రకి అతీతంగా నేడు భారతదేశంలో ప్రతిఒక్క హిందువు మనస్సులో కొలువై ఉన్నారు. మన భారతదేశంలో రామాలయం, హనుమదాలయం లేని గ్రామం ఉండదు. వాళ్ళ చిత్రపటం లేని హిందువు ఇల్లు ఉండదని చెప్పటం ఎటువంటి అతిశయోక్తి కాదు. కనుక అటువంటి దేవతలకు సంబంధించిన విశేషాలని వ్యాసభగవానుడు అందించిన పురాణాల ఆధారంగా చూస్తే హనుమంతుడి జన్మస్థలానికి సంబంధించిన అంశం మనకి సుస్పష్టంగా కనిపిస్తుంది. స్కాంద–వరాహ–బ్రహ్మాండ–భవిష్యోత్తర పురాణాలలో వేదవ్యాసమహర్షి సుస్పష్టంగా హనుమంతుడికి సంబంధించిన జన్మవృత్తాంతాన్ని, ఈ అంజనాద్రి స్థలమాహాత్మ్యాన్ని, వేంకటాచలం యొక్క విశేషాలను ప్రస్తావించారు.

రామకథ అన్ని ప్రాంతాల వారికి, అన్ని భాషలవారికి సంబంధించింది. ప్రతిభాషలోనూ రామాయణానికి సంబంధించిన గ్రంథాలు వచ్చాయి. హనుమంతుడి జన్మవృత్తాంతానికి సంబంధించిన విశేషాలు రామకథలలో

మనకు కనిపిస్తున్నాయి. మన దక్షిణ భారతదేశంలోని వివిధ భాషల్లో విశేషాలను గమనిస్తే తమిళంలో ప్రసిద్ధమైనటువంటి కంబరామాయణం ఇదే అంశాన్ని తెలియజేస్తోంది. పురందరదాసు కూడా తన కృతులలో హనుమంతుడి జన్మస్థానమైన అంజనాద్రి ఈ వేంకటాచలం మీదనే ఉన్నదని చెప్పాడు. ఇలా భాషకు, ప్రాంతానికి అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ అంజనాద్రికి సంబంధించిన విశేషాలను తెలియచేసారు. ఆదికాలం నుంచి ఉన్న మహర్షులు, ఆ తరువాత వచ్చిన మహనీయులు చెప్పటం వల్లనే కాకుండా అనేక శాసనాల ద్వారా, భౌగోళికమైన పరిశోధనల ద్వారా అంజనాద్రి వేంకటాచలం మీదనే ఉన్నదనే విషయం సుస్పష్టంగా నిరూపితమయ్యింది. దక్షిణ భారతదేశంలోని హంపీక్షేత్రంలోనే కాకుండా ఉత్తర భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో హనుమంతుడు జన్మించాడనే జనవాణి మనకి వినిపిస్తోంది. ఇది సహజమే! స్థలప్రఖ్యాతికి సంబంధించిన అంశాలలో అలాగే స్థలపురాణాలకి సంబంధించిన కథల్లో ఇటువంటి భిన్నాభిప్రాయాలు కనిపిస్తుంటాయి. కేవలం హనుమంతుడి జన్మవృత్తాంతానికి సంబంధించినవి మాత్రమే కాదు. సాధారణంగా స్థలపురాణాలలో ఇలాంటి అనేక అభిప్రాయాలు కనిపిస్తుంటాయి.

అయితే వాటికి ప్రామాణికత ఏమిటి? ఎంత ఉన్నది? ఇది వాస్తవమా కాదా? జనవాణి, వాళ్ళ భక్తికి సంబంధించింది మాత్రమేనా? అనే కోణాలలో పరిశోధన జరగాలి. హనుమంతుడు కోట్లాది మంది భారతీయుల హృదయాలలో ప్రపంచవ్యాప్తంగా కొలువై ఉన్నాడు. అటువంటి హనుమంతుడికి సంబంధించినటువంటి ఏ అంశమైనా సరే చాలా జాగ్రత్తగా ఎవరి భావనలూ దెబ్బతినకుండా సత్యాసత్యాలను జాగ్రత్తగా పరిశోధించి నిరూపితం చేయవలసిన అవసరం ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ బాధ్యతని స్వీకరించారు. శ్రీప్లవనామ సంవత్సర శ్రీరామనవమి సందర్భంగా ఈ విశేషాలన్నింటినీ ప్రామాణికంగా లఘుపుస్తకంగా అందించారు. ఆ తరువాత వివిధ శాస్త్రాలలో, పురాణాలలో, ఇతిహాసాలలో, పురాతత్త్వ శాస్త్రవిషయాలలో పండితులైన వారిని ఆహ్వానించి పండితసదస్సుని నిర్వహించారు. ఆ పండితసదస్సులో సమర్పించిన ప్రామాణికమైన పరిశోధనావ్యాసాలను కూర్చి ఒక సమగ్రగ్రంథంగా రూపొందించారు. ఈ విశేష గ్రంథంలో హనుమంతుడి జన్మస్థలానికి సంబంధించిన ఎన్నో అంశాలు, ఎన్నో ఆధారాలు ఉన్నాయి. ఈ మహిమాన్వితమైన గ్రంథాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే హనుమంతుడి జన్మస్థలం గురించి ఇక ఎవరికీ ఎటువంటి అనుమానాలు ఉండే ఆస్కారం లేదు.

కొంతమంది వ్యక్తులు, తమ వ్యక్తిగతమైన స్వార్థం కోసం లేదా తిరుమల క్షేత్రంపై ద్వేషంతోనో, ఇక్కడ కొలువైయున్న మాతృశక్తిమీద నమ్మకం లేకనో, హనుమంతుడి జన్మస్థలవిషయంలో పండిత పరిశోధకులు పరిశోధించి పురాణ–ఇతిహాస–శాసన ఆధారాలతో సహా నిరూపించినా కూడా అనవసరమైన ప్రేలాపనలను, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ఇది నిస్సందేహంగా ధర్మద్రోహంగా, దైవద్రోహంగా భావించవచ్చు. హనుమంతుడు కూడా ఇటువంటి వాటిని సమర్థించడు. ధార్మిక, పౌరాణిక విషయాలలో అనుమానాలు వస్తే వాటిని నివృత్తి చేసుకోవడానికి, ఒక శాస్త్రీయమైన పద్ధతి ఉంటుంది. అంతేకాని "నాకు నోరుంది కదా!" అని, "నేను ఏదైనా మాట్లాడగలను" అనే భావనతో మహావ్యవస్థని దూషిస్తే భక్తులెవ్వరూ సహించరు. ఇవ్వాళ తిరుమల తిరుపతి

దేవస్థానం అనే ధార్మికసంస్థ భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా హిందూధర్మాన్ని వ్యాప్తి చేయటంలో ఎంతగానో కృషి చేస్తోంది. హిందూ ధర్మానికి వెన్నెముకగా నిలబడి ఉన్నది. అటువంటి మహాక్షేత్రానికి, ఆ క్షేత్రానికి సంబంధించిన వ్యక్తులు, వ్యవస్థ, విద్వాంసులు, పండితులు సమగ్రంగా పరిశీలించి ఒక పరిశోధనా ఫలవిశేషాన్ని అందిస్తున్నప్పుడు దాన్ని మనం ఖచ్చితంగా స్వీకరించాలి. తిరుమల తిరుపతి దేవస్థానం వారు, పండిత మండలి జాగ్రత్తగా పరిశీలించి, పరిశోధించి వాస్తవాలను ప్రజలకు అందించే బాధ్యతలో భాగంగా ఈ కర్తవ్యాన్ని స్వీకరించారు. ఇందులో వారికి ఎటువంటి వ్యక్తిగత ప్రయోజనం లేదు. “నాకు ఇష్టమొచ్చినట్లుగా నేను మాట్లాడతాను మీరు చెప్పింది స్వీకరించలేను, నేననుకున్నదే నిజం కావాలి” అని భావించే వారు మీరు స్వీకరించలేకపోతే ఒదిలేసేయండి.

అంతేకాని అసత్యాలను ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దు. ఈ మాటను మనసులో ఉంచుకొని ప్రవర్తించటమనేది అవసరమని భావిస్తున్నాము. మహిమాన్వితులైన మహర్షులు అందించిన వాక్కే జగమెరిగిన సత్యంగా విశ్వసిస్తూ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారు వెలసిన అంజనాచలమే హనుమంతుని జన్మస్థలంగా బలంగా విశ్వసిస్తున్నాము. నిస్సందేహంగా అంజనాద్రి తిరుమల క్షేత్రంలోనే ఉంది. అందులో ఎటువంటి సందేహమూ లేదు. హనుమజన్మస్థల పరిశోధనాయజ్ఞమనే మహత్కార్యంలో పాలుపంచుకున్న వారందరికీ ఆ హనుమంతుని ఆశీస్సులు, ఆ అంజనాదేవి ఆశీస్సులు పుష్కలంగా లభించాలని ఆశిస్తున్నాము.

స్వస్తి.

ఫోను - 95057 18452

# శ్రీ శుకబ్రహ్మాశ్రమము

స్వామి విద్యాప్రకాశానంద నగర్,
శ్రీ శుకబ్రహ్మాశ్రమము (పోస్టు), శ్రీకాళహస్తి - 517 640.
చిత్తూరు జిల్లా.

---

**శ్రీశ్రీశ్రీ విద్యాస్వరూపానందస్వాములవారు** శ్రీకాళహస్తి
పీఠాధిపతులు, 06.02.2022
శ్రీశుకబ్రహ్మాశ్రమం,
శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా.

తిరుమల తిరుపతి దేవస్థానం – శ్రీ కార్యనిర్వాహణాధికారి శ్రీ కె.యస్.జవహర్ రెడ్డి గారికి – నారాయణస్మరణతో

పవిత్రాత్మస్వరూప!

05.02.2022 నాటి మీ లేఖ అందినది. కలియుగదైవంగా ప్రసిద్ధమైన తిరుమలలోని సప్తగిరులలో ఒక్కటైన అంజనాచలంలో అంజనాతనయుడు జన్మించినట్లు పలు పురాణాలు ప్రబోధిస్తున్నాయి.

శ్రీరాముని జన్మస్థలానికి వలెనే రామకార్యసిద్ధికై అవతరించిన హనుమంతుని జన్మస్థలానికి కూడా ప్రాశస్త్యం కల్గించడానికై మీరు సత్సంకల్పం కావించి ధన్యులైనారు. సుప్రసిద్ధ విద్వాంసులకృషిచే నానా ప్రాచీన గ్రంథాలను పరిశోధించి ఆంజనేయుని జన్మస్థలనిర్ణయం చేసి మీరు కృతకృత్యులైనారు. ఈ సందర్భంలో మీరు ప్రకటించిన గ్రంథం విస్తృత వ్యాప్తి పొందగలదు. ఈ విషయమై మా శుభాశీర్వచనాలను నారాయణస్మరణపూర్వకంగా ఈ లేఖద్వారా మీకు అందజేయుచున్నాను.

అంజనాద్రిలో భక్తుల సందర్శనకవసరమైన నిర్మాణాలు ఏర్పాటు చేయడం ఎంతైనా సమంజసం. ఇది భగవత్ప్రీతికరమైన కార్యం.

**"దుష్టానాం శిక్షణార్థాయ శిష్టానాం రక్షణయా చ ।**
**రామకార్యార్థసిద్ధ్యర్థం జాతః శ్రీహనుమాన్ కపిః ॥"**

దుష్టశిక్షణకు, శిష్టరక్షణకు, శ్రీరాముని కార్యం నెరవేర్చడానికి శ్రీహనుమంతుడు అంజనాద్రిపైన అవతరించాడని ఆర్షవాఙ్మయం చెబుతున్నది.

ఈ శుభప్రదమైన నిర్మాణాత్మక కార్యక్రమం నిర్విఘ్నంగా త్వరలో నెరవేరునట్లు కలియుగదైవం శ్రీనివాసుడనుగ్రహించుగాక! తద్ద్వారా హనుమద్భక్తుల అభీష్టాలు నెరవేరుగాక!

లోకాస్సమస్తాస్సుఖినోభవన్తు.

ఓమ్

భగవంతుని సేవలో

**శ్రీశ్రీశ్రీ విద్యాస్వరూపానందగిరి స్వాములవారు**

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ మద్వేద మార్గ ప్రతిష్ఠాపనాచార్యోభయ వేదాంత ప్రవర్తకులైన
శ్రీమత్పరమహంస పరివ్రాజికా చార్యులైన తిరుమల తిరుపతి తిన్ననూరు
దేవస్థానములకు ధర్మకర్తలైన పెరియ కోవిల్ కేళ్వి అప్పన్

**శ్రీశ్రీశ్రీ శఠగోపరామానుజ పెద్ద జియ్యంగార్ స్వామి**



(శ్రీ పెద్ద జియ్యంగార్ మఠం, 227, జి.ఎన్.మాడ వీధి, తిరుపతి - 517 501)

## నారాయణ స్మరణపూర్వముగా వ్రాయించి పంపిన పత్రిక

తేది : 19-02-2022

నమో నారాయణాయ!

- భగవత్ రామానుజుల వారు 120 సం॥లలో 3 సార్లు తిరుమలకు వచ్చి, అనేక శిష్టాచారములను, కైంకర్యములను స్థాపన చేసి, ఈనాడు మనకు శ్రీనివాసుడను కొంగు బంగారాన్ని అందించారు.
- రామానుజులవారు తిరుమల, తిరుపతి ఆలయములలో జరిగే కైంకర్యములు, ఉత్సవాలు, సంప్రదాయబద్ధంగా శ్రీ వైఖానసాగమ పూజావిధానం, శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం జరిగేలా పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆనాటినుండి ఇప్పటివరకు వారి ఆజ్ఞానుసారమే తిరుమల తిరుపతి ఆలయాలలో కైంకర్యాలు తూచా తప్పకుండా నిర్వహింపబడుతున్నాయి.
- పూర్వం తిరువేంకటంలో వేంచేసియున్న మూర్తి విషయంలో మత భేదాలు ఏర్పడిన సందర్భములో భగవత్ రామానుజులు, యాదవరాజు సభలో ఇతర మతస్థులతో తిరుమలలో వేంచేసి ఉన్నది సాక్షాత్తు శ్రీవిష్ణువైన శ్రీనివాసుడేనని అనేక వేద, పురాణ, ఇతిహాస, దివ్యప్రబంధములను వివరించి, వారితో వాదించి, నిర్ధారణ చేసి, శ్రీనివాసునికి వారి యొక్క యోగతపోబలంతో శంఖచక్రాలను అలంకరించి, ఈ ప్రపంచమునకు ఆ మూర్తి శ్రీనివాసుడేనని స్థాపన చేసి, శ్రీవారికి ఆచార్యులనే అత్యున్నతమైన స్థానమును పొందిరి.
- ఈ విషయములు శ్రీరామానుజుల శిష్యులైన అనంతాళ్వార్ 11వ శతాబ్దంలో సంస్కృతంలో రచించిన 'శ్రీవేంకటాచల ఇతిహాసమాల' అను గ్రంథము ద్వారా మనకు గోచరించినది.
- ఈ గ్రంథమున రామానుజులు యాదవరాజు సభలో బ్రహ్మ, వామన, గరుడ, వాయు, పద్మ, వరాహ, బ్రహ్మాండ, మార్కండేయ, భవిష్యోత్తర పురాణములు, ఋగ్వేదంలోని 8వ అష్టకం, హరివంశాంతర్గత శేషధర్మ పురాణం, పాంచరాత్ర వైఖనసాది భగవత్ శాస్త్రములు, ఆళ్వార్ల అనుగ్రహ దివ్యప్రబంధములు, అందున ముఖ్యముగా నమ్మాళ్వార్ అనుగ్రహించిన "తిరువాయ్‌మొళి" లోని వేంకటాచలము, వేంకటేశ్వరస్వామి గురించి చెప్పబడిన విషయమును విశదీకరించారని చెప్పబడియున్నది.
- ఈ గ్రంథమునందే రామానుజులు ఏర్పరచిన జియ్యంగార్ వ్యవస్థ, వారి ప్రాతినిధ్యంలో జరుగు సమస్త కైంకర్యములన్నియూ చెప్పబడియున్నవి.

- శ్రీరామానుజులు చెప్పిన వేంకటేశ్వర తత్త్వాన్ని ఈ గ్రంథం మనకు అనుగ్రహించుట వలన, ఈ గ్రంథమును మనము పరమ ప్రామాణికముగా పరిగణించెదము. "సత్యం సత్యం పునః సత్యం, యతిరాజో జగద్గురు:" అను శ్లోకానుసారం జగదాచార్యులైన శ్రీరామానుజుల వాక్కే మాకు తలమానికం, వేదవాక్కు.
- "తిరుమలై ఒలుగు" అను గ్రంథము ద్వారా శ్రీరామానుజులు తిరుమలలో స్థాపించిన విశిష్టాద్వైత సామ్రాజ్యం, తిరుమల వేంకటేశ్వరస్వామికి ఏర్పరచిన కైంకర్యములు మొదలగు సమస్త విషయములను మనము తెలుసుకోవచ్చు.
- తిరుమలకు సంబంధించిన వైభవాన్ని ఆవిష్కరించే గ్రంథములు : వేంకటాచల ఇతిహాసమాల, తిరుమలై ఒలుగు, వేంకటాచల మాహాత్మ్యం. ఇందులో వేంకటాచల మాహాత్మ్యం పురాణ భాగ సంకలనము.
- రామానుజ అనుగ్రహీత వేంకటాచల ఇతిహాసమాలను ఆధారముగా చేసుకుని క్రీ.శ.1491లో వేంకటత్తురైవర్ (రామానుజయ్యన్) 12 పురాణాలలో ఉన్న శ్రీ వేంకటాచల క్షేత్ర మహాత్మ్యాలను వర్ణించే భాగాలను, వేంకటాచల మాహాత్మ్యంగా సంకలనం చేశారు.
- వేంకటాచల మాహాత్మ్యం, క్రీడాచల ఆవిర్భావాది వేంకటేశ్వర అవతార పర్యంతం అనేక గాథలను తెలియచేస్తుంది. అందున వేంకటాచం ఏడు పర్వత శిఖరములతో కూడినదని తెలిపియున్నది. అందున శ్రీరామాయణకాలంలో వానర సమూహమునకు సంబంధించిన అంజనాదేవి పుత్రుని కొరకు ఈ పర్వతమునందు తపస్సు చేసినట్లుగా ప్రస్తావించబడినది. అందుచే ఈ పర్వతమునకు అంజనాద్రి అను నామధేయము వచ్చినదని మనము గ్రహించవచ్చు. ఈ తపఃఫలము వలన, వాయుదేవుని అనుగ్రహముతో అంజనాదేవికి హనుమంతుడు జన్మించెను.
- శ్రీరామానుజులు, శ్రీవేంకటేశ్వరస్వామికి జియ్యంగార్లు, రామునికి హనుమంతుడు వలె కైంకర్యములు చేయవలెనని కట్టడి చేసిరని మనము స్మరించవలసినది. అందుకోసం జియ్యంగారు మఠములో సీతారామ లక్ష్మణులను ప్రతిష్ఠించి, హనుమధ్వజం, హనుమంతుని ముద్రను (సీల్) ఇచ్చి, వేంకటాచలంలో హనుమంతుని విశిష్టతను చాటి చెప్పిరి.
- మనకు శ్రీ వేంకటేశ్వర సహస్రనామములలో "వాయు సూనుకృత సేవాయ నమః", "అంజనాకృత పూజావతే నమః", "అంజనా గోత్రవతే శ్రీ వేంకటేశాయ నమః" అను నామావళిని తెలిపియున్నారు.
- శ్రీమత్ వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యులై, ఉభయ వేదాంత ప్రవక్తాచార్యులు, శ్రీరామానుజుల పునరవతారమైన శ్రీ మణవాళ మహామునుల ఆజ్ఞానుసారం ప్రతివాదిభయంకరం అణ్ణన్‌స్వామి వేంకటేశ సుప్రభాతం, ప్రపత్తి, మంగళం, గోవిందరాజ సుప్రభాతం, ప్రపత్తి, మంగళం మొదలగు స్తోత్రరాజములను రచించిరి. వారు కూడా "అంజనాశైలనాథ స్తోత్రం"లో శ్రీ వేంకటేశ్వరస్వామిని స్తుతించినారు. అట్టి అంజనాద్రినాథుడైన శ్రీ వేంకటేశ్వరుని వైభవమును మనమందరము సదా స్మరించి, తరించెదము.

**మంగళాశాసనములతో...**

**శ్రీశ్రీశ్రీ పెద్ద జియ్యంగార్ వారు**
**శ్రీ హెచ్.హెచ్. పెద్ద జియ్యంగార్ మఠం**
**తిరుపతి**

శ్రీమతే రామానుజాయ నమః



**తిరుమల తిరుపతి శింగరాయకొండ వగైరా దేవస్థానముల ధర్మకర్తలైన**
**ఇళయకోవిల్ కేళ్వి అప్పన్**
**శ్రీశ్రీశ్రీ గోవిందరామానుజ చిన్నజియ్యంగార్ స్వామి**
**(డో.నెం. 161, గోవిందరాజస్వామి వారి సన్నిధి వీధి, తిరుపతి – 517 501)**

భగవద్ రామానుజుల వారు తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే కైంకర్యాలు, ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా శ్రీ వైఖానసాగమ నియమానుసారం జరిగేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆనాటి నుండి ఇప్పటి వరకు వారి ఆజ్ఞానుసారమే తిరుమలలో కైంకర్యాలు సంప్రదాయబద్ధంగా నిర్వహింపబడుతున్నాయి.

అలాగే పూర్వం తిరుమల క్షేత్రంలో వేంచేసియున్న మూర్తి విషయంలో సందేహాలు కలిగినప్పుడు భగవద్ రామానుజులు ఎంతో శ్రమకోర్చి, తిరుమల శ్రీనివాస మాహాత్మ్యాన్ని నిరూపించే పురాణ భాగాలను స్వీకరించి, ఒక క్రమ పద్ధతిలో యాదవరాజ సభలో ఉటంకిస్తూ, కొండమీద వేంచేసి ఉన్న స్వామి శ్రీనివాసుడేనని నిర్ధారించడానికి కావలసిన ఎన్నో విశేషాలను పురాణాల నుండే ఆవిష్కరించారు. శ్రీ వేంకటాచల ఇతిహాసమాలలో అనంతాచార్యులు ఈ క్రింది విధంగా నిర్దేశించారు.

"అథ శ్రీ వేంకటాచల మాహాత్మ్య పరిశీలన – తత్పరతః – సాధారణకతిపయ – ధర్మవిశేష – వ్యవస్థాపన – వృత్తాంతః ఉచ్యతే, శ్రీ వేంకటాచల మాహాత్మ్య విషయ పురాణభాగాన్ సమంతతః పరిశీలయన్, భగవాన్ రామానుజ మునిః" అంటూ ఈ వృత్తాంతాన్ని ఉటంకించారు.

రామానుజులు శ్రీనివాసుని నిరూపించుటకై యాదవరాజు సభలో ప్రస్తావించిన విషయములను అనంతాళ్వార్ వేంకటాచల ఇతిహాసమాల అని గ్రంథీకరించారు.

300 సంవత్సరముల తరువాత వివిధ పురాణాలను పరిశీలించి ఆనాటి పండితులు ఆ పురాణ భాగాలను వేంకటాచల మాహాత్మ్యం అని సంకలనం చేశారు.

వేంకటాచల మాహాత్మ్యంలో తిరుమల గిరిలోని వివిధ పర్వతముల ఔన్నత్యమును వివరించినారు. అందులో అంజనాద్రి గురించి ప్రస్థావనలో అంజనాదేవి తిరుమలగిరిలో తపమాచరించినట్లు ఉన్నది.

అంజనాదేవి తపోబలంతో వాయుదేవుని అనుగ్రహం వలన లోకకళ్యాణార్థం శ్రీరాముని బంటుగా ఆంజనేయస్వామి అవతరించినట్లు పురాణేతిహాసాల ద్వారా తెలియుచున్నది.


**మంగళాశాసనములతో...**

**శ్రీశ్రీశ్రీ చిన్న జియ్యంగార్ వారు**
**శ్రీ చిన్న జియ్యంగార్ మఠం, తిరుపతి.**

xxx



॥ श्रीः ॥



Sri Sri Sri Adivan Satagopa Ranganatha Yathindra Mahadesikan Swamy

**Sri Karyam**

**SRI AHOBILA MUTT**

॥ श्रीमते श्रीलक्ष्मीनृसिंह परब्रह्मणे नमः ॥

**The Excecutive Officer**
TT Devasthanam
Tirupati.

Mangalani Bhavantu

15th March, 2022

We are in receipt of your letter dated 05.05.2022 addressed to HH 46th Jeeyar of Sri Ahobila Mutt. HH the 46th Jeeyar felt very happy to know the initiatives taken by TTD to determine the birth place Sri Hanuman who is one of the icons of Hindu mythological tradition. Anjanadri being one of the sacred hills among Saptagiri's is believed to be the birth palce, according to TTD findings makes the Tirumula hills a more added sacredness to the already sanctified place by the presence of supreme Lord Srinivasa. There are Puranic references too in this regard and that strengthens the claim as well.

Differences of opinion may be here and there that cannot minimise the efforts of the TTD on the subject. HH 46th Jeeyar requests that the TTD may bring out more evidences regarding many such mythological references and beliefs in support of our glorious Dharmic tradition.

**By the order of 46th Jeeyar of Ahobila Mutt**
**Dr. S. Padmanabhacharyar, Srikaryam, Sri Ahobila Mutt**

**Sri Jagadguru Ramanujacharya Mahasamstanam**

## SRI YADUGIRI YATIRAJA MUTT

**(Moola samsthanam : Tirunarayanapuram - Melukote - 571 431)**

**Founder Acharya : Sri Ramanujacharya**

---

**Excecutive Officer**
Tirumala Tirupati Devasthanam
Tirupati.


Dear Sir,

We are immensely happy to receive your letter dated 05.02.2022. We are pleased to note that you are publishing a booklet of research articles contributed by reputed research scholars and eminent vidwans with regard to the birth place of Sri Hanuman(Sri Anjaneya). It is really a yeoman's service of collecting the information from various Puranas and sacred scriptures.

Based on various puranas as referred by you, it is concluded that the Anjanadri which is of the seven hills of Lord Sri Venkateshwara is referred as birth place of Sri Hanuman. The TTD is taking all the steps to develop existing Hanuman temple with facilities to the pilgrims. It is really sacred work which will be remembered by generations to come. There is a proverb in Kannada 'There is no village without a Hanuman temple' Whatever project TTD will take, no doubt it will be a grand success because of blessings of Lord Srinivasa. Anjanadri will become a divine centre.

We would like to congratulate TTD for this wonderful initiative and pray Lord Srinivasa for the success of this project.

*In the service of*
**Acharya Ramanuja Yatiraj Jeeyar Swamy**





శ్రీమన్మూలరామో విజయతే
శ్రీగురురాజో విజయతే
శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య పదవాక్యప్రమాణపారావారపారంగత సర్వతంత్రస్వతంత్ర
శ్రీమద్వైష్ణవసిద్ధాంత ప్రతిష్ఠాపనాచార్య శ్రీమన్మూలరఘుపతి వేదవ్యాసదేవదివ్య శ్రీపాదపద్మారాధక
జగద్గురు శ్రీమన్మధ్వాచార్య మూలమహాసంస్థానాధీశులైన శ్రీ రాఘవేంద్రస్వామివారి మఠం వేదాంతసామ్రాజ్య
దిగ్విజయ విద్యాసింహాసనాధీశ్వరులైన
శ్రీమత్ సుశమీంద్రతీర్థ శ్రీపాదులవారి కరకమలసంజ్ఞాతులైన
శ్రీమత్ సుయతీంద్రతీర్థ శ్రీపాదులవారి వరకుమారులైన

## 1008 శ్రీశ్రీశ్రీమత్సుబుదేంద్రతీర్థ శ్రీపాదులవారి అనుగ్రహసందేశం

**శ్రీ ప్లవనామ సంవత్సర మాఘబహుళ చతుర్దశి, మంగళవారము, తేది 01.03.2022**
**తిరుమల తిరుపతి దేవస్థానముల సమస్త అధికార వర్గమునకు శుభాశీస్సులు.**

తిరుమల తిరుపతి దేవస్థానము వారు శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయమును తిరుమల కొండలలో నిర్మించుచున్న విషయము తెలిసి సంతసించినాము.

భవిష్యోత్తర పురాణాంతర్గతమైన శ్రీవేంకటాచల మహాత్మ్యమునందలి మొదటి అధ్యాయమునందు ఈ పర్వతమునకు "అంజనాచల"మను నామము ఏ విధముగా వచ్చినదో వివరించు సందర్భమున, "కేసరి" యను కపిశ్రేష్ఠుని పత్నియైన "అంజనాదేవి" తనకు సంతతి లేని కారణముగా, మతంగ మునిని ప్రార్థించగా, ఈ పర్వతముపై గల ఆకాశగంగ తీర్థమునందు స్నానము చేసి, పన్నెండు సంవత్సరముల కాలము తపమాచరించమని, తద్వారా పుత్రసంతానము కలుగునని ముని సెలవిచ్చెను.

ఇచ్చట "పన్నెండు సంవత్సరములు" అనుటకు "ద్వాదశాబ్దం" అను పదము ఉపయోగించబడినది.

**"స్వామితీర్థసరఃస్నానం అశ్వత్థస్య ప్రదక్షిణం ।**
**వరాహదేవ మననం తత్తీర్థ ప్రాశనం తథా ॥**
**చతుర్విధానాం ఏతేషాం లబ్ధసంఖ్యాం ప్రకల్పయేత్ ॥**

అను ప్రమాణమునను సరించి అంజనాదేవి ప్రతి నిత్యమూ స్వామి పుష్కరిణి స్నానము, అశ్వత్థవృక్ష ప్రదక్షిణ, వరాహస్వామి దర్శనము, తీర్థప్రాశనము, ఈ విధముగా చతుర్విధములైన కార్యములను త్రికాలములయందు, పన్నెండు సంవత్సరముల కాలము ఆచరించిన ఫలముగా

**పూర్ణేసంవత్సరే జాతే వాయుదేవో మహాబలః ।**
**ఫలమాదాయ భక్ష్యార్థం ప్రత్యహం దాపయన్మరుత్ ॥**
**అథకించిద్దినే వాయుః ఫలే వీర్యం ప్రపూరయత్ ।**
**వీర్యగర్భఫలం తస్యాః ప్రాక్షిపత్ కరసంపుటే ॥**

వాయుదేవుడు ఒక ఫలమునందు తన శక్తిని నింపి, అంజనాదేవికి ఇచ్చెను. ఆ ఫలమును సేవించుటవలన అంజనాదేవి వాయుదేవుని మూలకముగా గర్భము ధరించి, నవమాసములు నిండిన పిదప సుందరమైన ఒక మగ శిశువుకు జన్మనిచ్చినది. ఆ శిశువుకు "హనుమంతుడు" అని నామకరణము చేసిరి.

**అంజనావృతమాస్థాయ పుత్రం ప్రాప గిరీశ్వరే ।**
**సత్మాదంజన శైలోయం లోకేవిఖ్యాత కీర్తిమాన్ ॥**

ఈ విధముగా అంజనాదేవి ఈ పర్వతమునందు తపమాచరించి "హనుమంతు"డను పుత్రుని పొందినందువలన ఈ పర్వతమునకు "అంజనాచల"మని పేరు వచ్చినదని శ్రీవేంకటాచల మహాత్మ్యమునందలి మొదటి అధ్యాయమునందలి ఏడవ శ్లోకము ద్వారా తెలియవచ్చుచున్నది. ఈ విధముగా కల్పభేదముచే, అంజనాదేవి ఇచ్చట పుత్రుని పొందినదని తెలియవచ్చుచున్నది.

ఈ విధముగా అత్యంత మహిమాన్వితమైన, ముక్కోటి తీర్థములకు జన్మస్థానమైన, వైకుంఠాధిపతియైన శ్రీ శ్రీనివాసుని దివ్యస్థానమైన తిరుమల క్షేత్రము, సేవాతత్పరులైన తమవంటి అధికారుల కృషితో దినే దినే అభివృద్ధి చెందుచున్నదనుటలో అతిశయోక్తి లేదు.

ప్రస్తుతము తిరుమలలో ఆకాశగంగ తీర్థ సమీపమున వెలసియున్న శ్రీ బాలాంజనేయస్వామి వారి దేవాలయము భక్తులకు అత్యంత ప్రీతిపాత్రముగా ఉన్నది. భక్తులు విశేష సంఖ్యలో మాతా అంజనీదేవి సమేత బాలాంజనేయస్వామి వారిని దర్శించుకుని వారి విశేష అనుగ్రహమునకు పాత్రులగుచున్నారు. కనుక భక్తుల సౌకర్యార్థం అక్కడి ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి, భక్తులకు సకల సౌకర్యాలను కల్పించవలెనని ఆకాంక్షిస్తున్నాము. ఈ పవిత్ర కార్యక్రమమునందు పాలుపంచుకొనుచున్న అధికారులకు, సిబ్బందికి సమస్త సన్మంగళములు చేకూరవలెనని అస్మద్గుర్వంతర్గత శ్రీరాఘవేంద్రతీర్థ గుర్వంతర్గత భారతీరమణ ముఖ్యప్రాణాంతర్గత శ్రీమన్మూలరఘుపతి వేదవ్యాసదేవులయందు ప్రార్థించుచున్నాము.


* * *



*Sri Moolagopalakrishna Vijayate*



*Sri*



*Sri Vyasarajo Vijyate*

# SRI SRI SRI VYASARAJA MUTT (SOSALE)

**Executive Officer**
Tirumala Tirupathi Devastanams
Tirupati.

We feel immensely happy to learn that TTD is going to bring out a book containing research articles contributed by eminent scholars about the birth place of Lord Hanuman. We also learnt that the contributors having gone through various Puranas came to the conclusion that it was Anjandri of Tirumala Hills where Anjana the mother of Hanuman, gave birth to him. Since, only the Puranas are to be considered as the authentic evidence about the birth place of Hanuman. We are of the view that the conclusion arrived by the eminent scholars has to be accepted by all.

We heartily congratulate The Executive Officer Sri K. Jawahar Reddy garu, Additional Executive Officer, Sri Dharma Reddy garu and other officials for undertaking a sincere endeavor to establish the matter decisively.


We hope that the TTD will take suitable steps to develop a magnificent temple of Hanuman in Anjanadri.

With Narayana smaranas

**Sri Sri Sri Vidyashreesha Teertha Swamiji**
**Peethadhipathi, Sri Vyasarama Matha (Sosale)**

శ్రీ దిగ్విజయరామో విజయతే





# జగద్గురు శ్రీమన్మధ్వాచార్య మూలమహాసంస్థానం

# శ్రీమత్ ఉత్తరాదిమఠం

**Administrative Office:**

**Sri Satyapramoda Teertha Road, (5th Cross) , Shankarapuram, Basavanagudi, Bangalore - 560 004.**

**Date : 04-03-2022**

శ్రీయుత జవహర్‌రెడ్డి, ఐ.ఏ.యస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తి.తి.దేవస్థానము, తిరుపతి
శ్రీయుత ఏ.వి. ధర్మారెడ్డి, అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తి.తి.దేవస్థానము, తిరుమల వారికి,
శ్రీసత్యాత్మతీర్థశ్రీపాదులవారి అనేక నారాయణస్మరణములు.

విషయం : ఆంజనేయుని అవతారస్థలం గురించిన ఓ వివరణ.

విషయోపక్షేపం : ఆంజనేయుని అవతారం ఆంజనాద్రిలో అంటే తిరుమలలో జరిగింది. ఈ విషయంలో పెక్కు ప్రమాణాలున్నాయి. అలాగే మేరుపర్వతంలో ఆంజనేయుని జన్మ జరిగిందని వాల్మీకి రామాయణం మరియు సంగ్రహరామాయణం చెబుతాయి.

కొందరు హంపీ క్షేత్రంలో ఆంజనేయుని అవతారం జరిగిందని చెబుతారు. ఈ విషయం గురించిన ఓ వివరణ.

బ్రహ్మాండభవిష్యోత్తరపురాణములను అవలోకించినవారికి హనుమంతుని అవతారం ఆంజనాద్రిలో అంటే తిరుమలలో జరిగిందని సిద్ధమవుతుంది. ఆ పురాణముల వచనములు ఇక్కడ ఉదాహరించబడ్డాయి.

మొదట బ్రహ్మాండపురాణం వేంకటేశమహాత్మ్యం ఐదవ అధ్యాయంలోని శ్లోకాలు ఇలా ఉన్నాయి.

ఉదయాచలసంరూఢం దదర్శ రవిమండలమ్ ।
నితాంతరక్తవర్ణేన ఫలబుద్ధిరభూత్తదా ॥46॥

**ఫలమిత్యేవ మన్వానో రవిం భక్షితుముద్యతః ।**
**గ్రహిష్యామీతి నిశ్చిత్య శ్రీవేంకటగిరేస్తటాత్**
**ఉదతిష్ఠన్మ హావేగాదుదయాచలశేఖరమ్ ॥47॥**

సూర్యున్ని పీడించడానికి ఉద్యుక్తుడయ్యాడు రాహువు. ఆ రాహువుని ఎదురించడానికి వేంకటపర్వతం నుండి హనుమంతుడు ఆకాశానికి ఎగిరాడు. అంటే హనుమంతుని జననం వేంకటపర్వతంలో జరిగిందని ఈ వచనం ద్వారా స్పష్టంగా తెలుసుకోవచ్చు.

అదే పురాణంలో, అదే ప్రసంగంలో మరో అవాంతరవిషయం. శేషాచలంలో తపస్సు చేసి, ఈ పర్వతంలో కొడుకును కన్నందువలన ఆ పర్వతం అంజనాచలం అనే పేరుతో వన్నెకెక్కాలని బ్రహ్మదేవులవారు అంజనాదేవికి ఆశీర్వాదపూర్వకంగా వరమిచ్చారు. అలా వరప్రదానం చేస్తూ చెప్పిన మాటలివి.

**అంజనే త్వం హి శేషాద్రౌ తపస్తప్త్వా సుదారుణమ్ ।**
**పుత్రం సూతవతీ యస్మాత్ లోకత్రయ హితాయ వై ॥ ॥64॥**

ప్రసిద్ధి యాతు శైలోయమంజనే నామతస్తవ అంజనాచల ఇత్యేవ నాత్ర కార్యా విచారణా ॥65॥

భవిష్యోత్తరపురాణంలోని వేంకటేశమాహాత్మ్యం కూడా హనుమంతుని అవతారం వేంకటాచలంలో జరిగిందని స్పష్టంగా చెబుతుంది. అక్కడి ప్రమాణవచనాలు ఇలా ఉన్నాయి.

**అంజనా వ్రతమాస్థాయ పుత్రం ప్రాప గిరీశ్వరే ।**
**తస్మాదంజనశైలోయం లోకే విఖ్యాతకీర్తిమాన్ ॥1.81॥**

**పాఠాంతరం ప్రాప్తపుత్రాభవద్గిరౌ**

అంజనాదేవి ఈ వేంకటాచలంలో వ్రతమాచరించి కొడుకును కన్నందువలన ఈ పర్వతానికి అంజనాచలం అనే పేరు ప్రసిద్ధమయ్యింది. ఈ విధంగా ఈ పురాణం వక్కాణిస్తుంది. ఈ ప్రసంగంలో ప్రాప్తపుత్రాధభవద్గిరౌ అనే పాఠభేదం కూడా హనుమంతుని అవతారం వేంకటాచలమని చెబుతుంది. ఈ వచనములను గమనించినట్లయితే హనుమంతుని అవతారం వేంకటాచలంలో, తిరుమలలో జరిగిందని స్పష్టమవుతుంది.

వాల్మీకిరామాయణం సంగ్రహరామాయణంలో చెప్పబడిన హనుమంతుని అవతారం.

వాల్మీకిరామాయణం ఉత్తరాకాండలోని 35వ సర్గంలో అంజనా – కేసరి దంపతుల ఆవాసస్థానం మేరుపర్వతమని చెప్పబడింది. అవతార ప్రసంగం కూడా అక్కడే ఉల్లేఖించబడింది.

**సూర్యదత్తవరస్వర్ణః సుమేరుర్నామ పర్వతః ।**
**యత్ర రాజ్యం ప్రశాస్త్యస్య కేసరీ నామ వై పితా ॥19॥**

**తస్య భార్యా బభూవైషా హ్యంజనేతి పరిశ్రుతా!**
**జనయామాస తస్యాం వై వాయురాత్మజముత్తమమ్ ॥20॥**

సూర్యుని వరంవల్ల స్వర్ణవర్ణవిభూషితమయ్యింది మేరుపర్వతం. ఈ మేరుపర్వతంపై కేసరీ అనే కపి సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్నాడు. తన భార్య అంజనా. ఆ అంజనాదేవి హనుమంతునికి జన్మనిచ్చింది.

ఈ వచనం ద్వారా హనుమంతుని అవతారం మేరుపర్వతంలో జరిగిందని అర్థమవుతుంది.

నారాయణ పండితాచార్యులవారు రచించిన సంగ్రహరామాయణం కిష్కంధాకాండలోని మొదటి సర్గం. వాల్మీకి రామాయణాన్ని అనుకరిస్తూ ఈ విషయాన్ని తెలుపుతుంది. ఆ వచనాన్ని కూడా గమనించాలి.

**ప్లవంగమానాం గత ఆధిరాజ్యం ప్లవంగమః కేసరినామధేయః ।**
**మేరావువాసాంజనయా సుగాత్ర్యా శచ్యా శచీకాంత ఇవ ద్యులోకే ॥1॥**

**అసూత సూనుం తమసాం వినాశం తమంజనా సజ్జనకంజబంధుమ్ ।**
**అనర్ఘ్యమాణిక్య మణిప్రకాశం ప్రాచీనదేవం జగదీశదీపమ్ ॥7॥**

ఈ వచనములు ఆధారంతో హనుమంతుని అవతారం మేరుపర్వతంలో జరిగిందని కొందరు చెబుతారు.

## హంపీక్షేత్ర విశేషత

హంపీక్షేత్రం హనుమంతుని కార్యక్షేత్రం అని సుప్రసిద్ధమయినది.

స్కాందపురాణాంతర్గతమైన పంపామాహత్యంలో హంపీక్షేత్రం యొక్క మహిమ వర్ణితమయ్యింది. ఆ క్షేత్రాన్ని వర్ణించే సందర్భంలో మతంగాశ్రమం హంపీక్షేత్రంలో ఉన్నదని చెప్పబడింది. ఆ మతంగఋషుల సలహాతో, ఆశీర్వాదంతో అంజనాదేవి శేషాచలంలో తపస్సు చేసిందనే విషయం సుప్రసిద్ధమయినది. ఈ ప్రమాణం ద్వారా అలాగే స్థలీయ అనేక ఆఖ్యానముల ఆధారంతో హంపీక్షేత్రం హనుమంతుని కార్యక్షేత్రమని అవగతమవుతుంది.

## యంత్రోద్ధారకహనుమంతుని ప్రతిస్థాపనకు నాంది

శ్రీ వ్యాసరాజులవారు హంపీక్షేత్రంలో యంత్రోద్ధారకహనుమంతుని ప్రతిష్ఠాపన చేసారు. ఆ స్థానంలో ప్రతిష్ఠాపన ఎందుకు చేసారనే విషయంలో ఓ ఇతిహాసాన్ని చెబుతారు. వ్యాసరాజులవారి స్వప్నంలో హనుమంతదేవులవారు ఇలా చేప్పారట. "ఈ స్థలంలోనే నాకు మొట్టమొదట శ్రీరాముని సందర్శనం జరిగింది. కనుక ఇక్కడ నా ప్రతిమను ప్రతిష్ఠాపన చేయాలి" అని చాలామంది ఈ ఇతిహాసాన్ని చెబుతారు. ఇలాంటి ఆఖ్యానోపాఖ్యానాలతో హంపీక్షేత్రం హనుమంతుని కార్యక్షేత్రమని అర్థమవుతుంది.

కొందరు హనుమంతుని అవతారం కూడా హంపీలోనే జరిగిందని చెబుతారు. ఈ విషయంలో ప్రమాణాలు ఉన్నట్లయితే అలా అంగీకరించడంలో తప్పు లేదు.

హనుమంతుడు అవతరించిన స్థలం గురించిన ప్రమాణాలు ఇలా విభిన్నంగా ఉన్నప్పుడు సామాన్యభక్తుడు అవతారస్థలం ఏదని ఏలా తెలుసుకోవాలి. ఎలా తీర్మానించుకోవాలి. అనే సమస్య ఎదురవుతుంది. ఇలాంటి సందర్భంలో కల్పభేదాన్ని ఆశ్రయించాలి. భిన్నవిభిన్నమైన ప్రమాణాలు గౌరవించాలి.

**కల్పభేదమంటే ఏంటి?**

పదినాలుగు మన్వంతరాల అతిసుదీర్ఘమైన సమయమే కల్పం. సామాన్యంగా దేవుని, దేవతల చర్యలు ప్రతకల్పంలో సామాన్యంగా ఒకే విధంగా ఉంటాయి. అయినా కొన్ని చర్యలు తారుమారవుతాయి. ఉదాహరణకు ఓ చర్యను మనం తెలుసుకోవాలంటే,

శ్రీవారి వరాహస్వామిగా అవతరించిన హిరణ్యాక్ష అనే దైత్యున్ని సంహరించాడు. ఈ విషయం సామాన్యమైనది. అందరికీ తెలిసినది.

కానీ, కొన్ని పురాణాలు కోరపళ్ళతో హిరణ్యాక్షున్ని సంహరించాడని చెబుతాయి. కొన్ని పురాణాలు తన చేతితో చెవిపైన కొట్టి హిరణ్యాక్షున్ని చంపాడని చెబుతాయి. రెంటిలో రెండూ నిజం కావడం సాధ్యం కాదు. కనుక ఓ కల్పంలో కోరపళ్ళతో ఆదిహిరణ్యాక్షున్ని వరాహస్వామి చంపాడు. మరో కల్పంలో కశ్యప-దితిదేవి పుత్రుడైన హిరణ్యాక్షున్ని చేతితో చెవిపైన కొట్టి చంపాడని అర్థం చేసుకోవాలి. ప్రమాణాలను గౌరవించాలి.

ఇలాగే ఓ కల్పంలో తిరుమలలో, మరో కల్పంలో మేరు పర్వతంలో హనుమంతుని అవతారం అని తీర్మానించుకుని బ్రహ్మాండ-భవిష్యోత్తర మరియు రామాయణం యొక్క ప్రమాణాలను గౌరవించాలి. అలాగే హంపీక్షేత్రంలో హనుమంతుని అవతారం అనే విషయంలో ప్రమాణం దొరికనట్లయితే మరో కల్పంలో హంపీ క్షేత్రంలో హనుమంతుని అవతారం జరిగిందని తీర్మానించుకోవచ్చు. ఇలా కల్పభేదాన్ని ఆశ్రయించి తీర్మానించుకున్న ఘటనలు ఎన్నెన్నో ఉన్నాయి. అందుకు ఓ ఉదాహరణను ఇవ్వడం జరిగింది. అలా ప్రమాణాలకు తగిన విధంగా తీర్మానించుకోవడం శాస్త్రీయమైనది.

ప్రస్తుతం తిరుమలలో హనుమంతుని అవతారం జరిగిందనే విషయంలో ప్రమాణాలు ఉన్నాయి కాబట్టి అంజనాచలం, తిరుమల ఆంజనేయుని జన్మస్థానం అనే విషయంలో సందేహం లేదు.

**ఇతి నారాయణ స్మరణములు**
**శ్రీశ్రీశ్రీ సత్యాత్మతీర్థశ్రీపాదులవారు**
**శ్రీ ఉత్తరాదిమఠము.**

* * *

శ్రీ కోదండరామో విజయతే

శ్రీ అచ్యుతప్రజ్ఞ - జగద్గురు శ్రీపూర్ణప్రజ్ఞ శ్రీసత్యతీర్థ మహాసంస్థాన
శ్రీ భండారకేరిమఠం శ్రీ భాగవతాశ్రమ ప్రతిష్ఠానం
గిరినగర, బెంగళూరు - 560 085.



**Additional Executive Officer,**
TTD, Tirupati (AP).

We are in receipt of your letter dated 16-02-2022 and are happy to learn about the work done by TTD on ascertaining the birthplace of Sri Hanuman. We are also glad to know that you are bringing out a compilation of research articles in this regard in the form of booklet.

Evaluating the Puranic references that we have come across, it appears that Anjanadri in Tirumala is indeed the birth place of Sri Hanuman. Two referenced in the Puranas are of great relevance in this aspect. First, the Tirumala hill came to be known as Anjanadri as Anjana performed penance and was blessed with Sri Hanuman as her son at that place. Second, Sri Hanuman's early childhood activities such as his famous flight towards Surya happened from the Venkatadri Hill.

We also recognize that the Hampi kshetra in Karnataka is also of great significance for the devotees of Sri Rama and Sri Hanuman for being the place where Sri Hanuman met Lord Sri Rama and did most important activites.

Therefore, unless encountered with stronger counter evidence, we believe that Anjandri in Tirumala is in fact Sri Hanuman's birth place (Janma-Kshetra) : Hampi in Karnataka is the place of his major activities (Karya-kshetra) : and the both these places are sacred and important in their own rights.

We wish that TTD undertakes further activities to continue fostering devotion towards Lord Sri Rama and Sri Hanuman.

With many reminiscences of the glory of Sriman Narayan.

**Sri Sri Sri Vidyesha Teertha Swamiji,**
Sri Bhandarkeri Matha,
Jagadguru Sri Madhwacharya
Maha Vedanta Peetham,
Udupi-Bengaluru, Karnataka





*Sri Gopinatho Vijayate*

**Srimathaparamahamsa parivrajakacharyadyaneka Guna sampanna padavakyuapramana Paravaraparina sarvathantra swathantra Srimadvaishnava siddhantha prathisthapanacharya Jagaduguru Sriman Madhvacharya Moola Maha Samsthana Sri Padmanabha Theertha Parampara Sri Hayavadana Rangavitalathamaka Sri Sri Gopinathadivya Sripadapadmaradhaka Sri Sripadaraja Varavidyasimahasanadeesha Sri Sri Sri Vijnananidhitheertha Sripadangala Karakamala sanjatha Sri Sri Sri Keshavanidhi Theertha Sripadangalavara vara kumararada SRI SRI SRI SUJAYANIDHI THEERTHA SRIPADANGALAVARU**

**The Addl Executive Officer,**
Tirumala Tirupathi Devastanams,
Tirumala.

We are filled with pleasure to note that TTD will be releasing a booklet comprising of research articles contributed by renowned scholars about the contention of the birth place of Lord Hanuman. We also grasp that the contributors, after going through various Puranas, came to the conclusion that Hanuman's birth place is Anjanadri on Tirumala hills where Anjana, the mother of Hanuman, gave birth to him. Since only the Puranas can be weighed as authentic evidence about the birth place of Hanuman and as per our perspective, the conclusion arrived at by the reputed scholars has to be accepted by one and all.

We heartily congratulate Sri Dharmareddy along with other officials on their efforts to resolve the issue of Hanuman's birthplace decisively.

**Sri Sri Sri SUJAYANIDHI THEERTHA SRIPADANGALAVARU**
**SRIPADARAJA MUTT, MULABAGILU**

# భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన మహనీయుల సందేశాలు



## విశాఖ శారదాపీఠాధిపతులు
## శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామి వారి దివ్యసందేశం

శృతి స్మృతి పురాణానామాలయం కరుణాలయమ్ ।
నమామి భగవత్పాదం శంకరం లోకశంకరమ్ ॥

శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణమ్ ।
సూత్రభాష్యకృతం వందే భగవంతౌ పునఃపునః ॥

వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనమ్ ।
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

శ్రీకృష్ణపరబ్రహ్మణే నమః

ఈ రోజు తిరుమల వెంకన్న సాక్షిగా హనుమజ్జన్మస్థల అంజనాద్రి అభివృద్ధి పనులకు భూమిపూజ జరిగింది. భారతదేశం సనాతన ధర్మంతో కూడిన అష్టాదశ శక్తిపీఠాలకు, ద్వాదశ జ్యోతిర్లింగాలకు అనేకానేక వైష్ణవ క్షేత్రాలకు నెలవైన పుణ్యభూమి, పవిత్రభూమి ఆసేతుహిమాచలంలో వ్యాపించిన ఈ పుణ్యభూమి ఉత్కృష్టమైన క్షేత్రాలతో, దేవాలయాలతో, తీర్థాలతో, నదులతో కళకళలాడుతూ ఉంది.

పరమ పవిత్రమైన ఈ భారతావనిలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ ప్రాంతాలను త్రిలింగ దేశమని వ్యవహరిస్తారు. రాయలసీమలోని శ్రీశైలం ఆంధ్రప్రాంతంలోని ద్రాక్షారామం, తెలంగాణ ప్రాంతంలోని కాళేశ్వరం నడుమ ప్రాంతం త్రిలింగదేశం. మహాలక్ష్మి వియోగంతో శ్రీ వైకుంఠవిరక్తుడైన శ్రీమహావిష్ణువు భక్తులకు అనుగ్రహించే నిమిత్తం ఆంధ్రరాష్ట్రంలోని ఈ తిరుమల కొండపై శ్రీ వేంకటేశ్వరుడనే పేరుతో శ్రీనివాసునిగా వెలిశాడు. ఈ క్షేత్రం కలియుగ వైకుంఠం. ఆంధ్రరాష్ట్రానికి తరగని పెద్ద ఆస్తి ఏది అంటే అది తిరుమల వేంకటేశ్వరస్వామి. స్వామివారి దర్శనానికి నేల నాలుగుచెరుగుల నుండి అశేషంగా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించి వారి జన్మ ధన్యం చేసుకుంటుంటారు. కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆయన అనుమతి, అనుగ్రహం, ప్రేరణ లేకుండా ఏ చిన్నకార్యమైనా జరుగుతుందా? ఆయనను కాదని మనమేమైనా చేయగలమా? ఇది ప్రతి ఒక్కరూ ఆలోచించవలసిన విషయం.

విజ్ఞులకు, మేధావులకు ముఖ్యంగా మీడియా ప్రతినిధులకు మేము తెలియజేసేదేమంటే స్వామివారి మహిమ తెలియనివారెవరూ లేరు. ఆయన ప్రేరణతోనే ఈరోజు ఇక్కడ హనుమంతుని జన్మస్థలమైన అంజనాద్రి అభివృద్ధికై భూమిపూజ చేశాము. అంజనాద్రే ఆంజనేయస్వామివారి జన్మస్థలమని పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు

నిరూపిస్తున్నాయి. అంతేకాక శ్రీహరి నందక ఖడ్గఅంశతో జన్మించిన పదకవితాపితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు, త్రిలోకసంచారి బ్రహ్మమానస పుత్రుడైన నారదుని అంశగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబాదులు కూడా హనుమంతుని జన్మస్థలం అంజనాద్రే అని తమ కీర్తనల ద్వారా లోకానికి చాటారు. ఇన్ని ఆధారాలు మనకు లభిస్తుంటే మనం ఇంకా సంశయించడం అవసరమా!

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి అనుగ్రహంచేత తిరుమల తిరుపతి దేవస్థానముల పాలకమండలి అధ్యక్షులు శ్రీ వై.వి.సుబ్బారెడ్డి గారు, కార్యనిర్వహణాధికారి శ్రీ కె.ఎస్.జవహర్ రెడ్డి గారు, అదనపు కార్యనిర్వహణాధికారి శ్రీ ధర్మారెడ్డి గారు, వారి సిబ్బంది మహాపండితులతోను, పరిశోధకులతోను పండిత పరిషత్‌ను ఏర్పాటుచేసి అంజనాద్రే ఆంజనేయుని జన్మస్థలమని నిరూపించే పౌరాణిక, చారిత్రక, భౌగోళిక ఆధారాలను సేకరించారు. ఇది సామాన్య విషయం కాదు. వ్యక్తిగతాభిప్రాయం అంతకన్నా కాదు. ఇది ఒక సార్వత్రికమైన విషయం. అందుకే రామజన్మ భూమికై పోరాడి సాధించిన మహానుభావుడు జగద్గురు రామభద్రాచార్య మహరాజ్ కూడా చిత్రకూట్ నుంచి వచ్చి ఈ కార్యక్రమంలో భాగం వహించారు. రామజన్మ భూమి నిరూపణకు తోడ్పడిన వీరినే హనుమజ్జన్మభూమి నిరూపణకు ఆ శ్రీనివాసుడే పిలిపించుకున్నాడు. ఈ నిర్ణయం మనది కాదు. మనమందరం నిమిత్తమాత్రులమే. ఇది పరమాత్ముని నిర్ణయం. అలాగే అయోధ్య గోవిందదేవ్ గిరిస్వామివారు కూడా శ్రీరామచంద్రుని దూత అయిన హనుమంతుని జన్మస్థలమైన అంజనాద్రి నిరూపణకు ఇక్కడకు వేంచేశారు. ఇక విశ్వహిందూ పరిషత్ పక్షాన శ్రీ కోటేశ్వరశర్మ గారు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు. శ్రీ కోటేశ్వరశర్మ గారు ధర్మంకోసం, దేశంకోసం తమ జీవితాన్ని అంకితం చేస్తూ ఈ కార్యక్రమంలో భాగం వహించారు.

మరో విశేషమేమంటే నాడు రామజన్మభూమిని నిర్ధారణ చేసిన చిత్రకూట్ స్వామివారే నేడు హనుమజ్జన్మభూమి, అంజనాద్రి అని నిర్ధారణ చేసేందుకు విచ్చేశారు. ఇంతకన్నా ప్రమాణం ఏం కావాలి మనకు.

హనుమజ్జన్మభూమి అయిన అంజనాద్రి అత్యంత సుందరవనంగా, అద్భుతమైన, శక్తివంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోవాలని శ్రీ వేంకటేశ్వరస్వామివారిని మనఃపూర్వకంగా ప్రార్థిస్తూ స్వామివారి అనుగ్రహం మనందరిపైన ఉండాలని ఆశీర్వదిస్తూ ముగిస్తున్నాను.

**నారాయణ! నారాయణ!**



# విశాఖ శారదాపీఠ ఉత్తరాధికారులు
# శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్రస్వామి వారి దివ్యసందేశం

**మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం**
**వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి...**
**అస్మద్గురుచరణారవిందాభ్యాం నమః**

కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామివారు సప్తగిరులలో కొలువుంటూ భక్తులకు అనుగ్రహిస్తున్న పరమపావన క్షేత్రం తిరుమల ఈ సప్తగిరులు వేదాలే శిలలుగా మారిన కొండ. వేదవేద్యుడైన వేంకటేశ్వరుడు వెలసిన ఈ సప్తగిరులలోని అంజనాద్రే హనుమంతుడు జన్మస్థలం కావడం వివిధ పౌరాణిక, చారిత్రక, భౌగోళిక ఆధారాల ద్వారా నిర్ధారణ కావడం మరో విశేషం.

ఈ రోజు హనుమజ్జన్మస్థలమైన అంజనాద్రిలో అభివృద్ధి కార్యక్రమాలకు గాను భూమిపూజాకార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మా గురువర్యులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామివారితోపాటు రామభద్రాచార్యస్వామి, గోవిందదేవ్‌జీ స్వామి, శ్రీ కోటేశ్వరరావు గారు వంటి ఎందరో మహానుభావులు పాల్గొనడం ఆనందదాయకమైన విషయం.

త్రేతాయుగంలో శ్రీహరి దుష్టశిక్షణ, శిష్టరక్షణ కొరకు ధర్మావతారుడైన శ్రీరామచంద్రునిగా అవతరించగా ఆయన సేవకై ఆంజనేయస్వామి ఈ తిరుమల గిరులలోని అంజనాద్రిపై అవతరించాడు. ఈ విషయాన్ని పురాణ ఇతిహాసాలతోపాటు అన్నమాచార్యాది వాగ్గేయకారులు కీర్తించారు. ఈ ఆధారలన్నిటిని తి.తి.దే. అధికారులు పండిత పరిషత్‌ను ఏర్పాటుచేసి పరిశోధనలు జరిపి “ఒక పుస్తకాన్ని భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. ఇది చాలా అభినందించదగిన విషయం.

శ్రీనివాసుని అనుగ్రహం లేనిదే ఈ క్షేత్రంలో ఏ చిన్నపనీ జరుగదు. ఈరోజు ఇంతమంది భక్తులు హనుమజ్జన్మస్థల భూమి పూజాకార్యక్రమానికి విచ్చేయగలిగారంటే అది శ్రీనివాసుని అనుగ్రహమే తప్ప మరొకటి కాదు. తిరుమలగిరిపై శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రతి ఒక్కరు ఆతని నిజభక్తుడైన ఆంజనేయుడు వెలిసిన అంజనాద్రిని కూడా సందర్శించి ఆంజనేయస్వామి అనుగ్రహానికి తద్వారా శ్రీ వేంకటేశ్వరస్వామివారి అనుగ్రహానికి పాత్రలు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**నారాయణ! నారాయణ! నారాయణ!**



श्री श्री श्री रामभद्राचार्य महाराज

जय श्री राम

मेरा सत्य बोलने का अभ्यास है।

एक बात आप जानते हैं। जब विवाद होने हैं तो निर्णय कौन करता है, विवाद होने पर निर्णय करते हैं शास्त्र, गीता अध्याय सोलह के चैबीसवें श्लोक को देखे क्या करना चाहिए क्या नहीं करना चाहिए, इसमे शास्त्र प्रमाण है और कोई प्रमाण नही है, शास्त्र प्रमाण! हमारे यहाँ दो प्रकार के प्रमाणों की चार्चा है स्वतप प्रमाण और परतप प्रमाण। स्वतप प्रमाण वह होता है जाहाँ किसी दूसरे प्रमाण की चर्चा नहीं होती, जैसे वेद एवं वाल्मीकी रामायण। परतप प्रमाण वे हैं जो हनुमानजी के जन्म के संबंध में एक विवाद उठा कि हनुमानजी का जन्म स्थान कर्नाटव मे माना जाए या तिरुमला में माना जाए। मैने भी कर्नाटक मे हनुमानजी के जन्म स्थान का दर्शन किया, आज यहाँ रुक गया। माना क्या जाए? शास्त्र क्या है, आप माने चाहे जो, हम नही जानते, आप ये माने या वो माने हम नही जानते कि आप ये माने या वो माने, शास्त्र कह क्या रहे हैं, इस पर तो चर्चा होनी चाहिए, यदि नही होगी तो हमारा आचार्यत्व कैसा। मै हूँ जगदगुरु रामानंदाचार्य। जब जगद्गुरू रामानंदाचार्य हूँ मै, तो मुझे शास्त्र पर कहना चाहिए, चाहे कुछ भी, मुझे इसकी बलि चढ़ानी पड़े, बलि देने के लिए मै दूँगा। पर कहूँगा शास्त्र, जो लिखा है वो कहूँगा

मै । मै झूठ नहीं बोलूंगा, No, I will never speak a lie, always I will speak true, शास्त्र क्या कह रहे हैं, इस पर आप विचार करें सबको विचार करना होगा । शास्त्र क्या कह रहे हैं पहले इस पर हमें विचार करना ही चाहिए कर्नाटक मे भी हनुमानजी का जन्म स्थान है, यहाँ भी, हम कुछ नही कह सकते कल एक व्यक्ति ने कह दिया किसीको मारीच । एक गुरु गोविदानंद सरस्वती हैं,बताइए ! हमको ही स्वयं बार बार रोका गया आप मत जाइए, आप मत जाइए, मैने कहा भई, मै किसीके शासन में नहीं हूँ ,मै आचार्य हूँ, मूझ पर कोई शासन नहीं कर सकता, कोई मुझे डायरेक्शन नही दे सकता, कोई मुझ पर डिक्टेटरशिप नहीं कर सकता,जहाँ मेरा विवेक हो वहाँ जाऊँगा।

देखीए मित्रों, मै बहुत विनम्रता के साथ कहूँगा, कोई मेरा पक्षपात नहीं होगा, यहाँ न कोई पक्षपात होगा, कोई मेरा पक्षपात नहीं, शास्त्र क्या कह रहे हैं । शास्त्र ये कह रहे हैं, जैसे कि पुस्तक में भी लिखा है, मैने देखा, सारे पुराण ये कह रहे हैं बहुत से, स्कंद पुराण कह रहा है, ब्रह्मांड पुराण कह रहा है और भी पुराण कह रहे हैं कि अंजनाजी ने यहाँ तप किया था, ये सब कह रहे हैं, अंजनाजी ने तिरुमला मे तप किया था। अंजना ने तपस्या करके यहाँ हनुमानजी को जन्म दिया, इसके बाद देवता लोगों ने आकर, क्योंकि अंजनाजी ने इसी पर्वत पर पुत्र को जन्म दिया, इसलिए इस पर्वत को देवताओं ने कहा इसको अंजनाद्री कहा और वराहद्री भी कहा, इसलिए निश्चय हो जाता है, इसमें चिंता नहीं करनी चाहिए गोविंदानंद सरस्वती को । यदि कर्नाटक ही मानना हो तो मानलो। कल्प भेद से भगवान के चरित्रों मे भिन्नता हो जाती है।

जैसे स्वयं रामचरित मानसकार गोस्वामीजी ने रामचरित मानस मे कहा कि धनुषयज्ञ के बाद परशुराम जी आए, मिथिला मे और 'जानकी मंगल' में कहा कि परशुरामजी मार्ग मे मिले, ते दोनो बाते सत्य हो सकती हैं कल्पभेद की दृष्टि से यदिं आप को बहुत चिंता है तो कर्नाटक में मान लीजिए, पर शास्त्रों के प्रमाण की बहुलता तिरूमला मे ही है, मै कह रहा हूँ। जिसको जो दंड देना हो, मुझे दे ले, मै कह रहा हूँ, मै तो कह ही रहा हूँ, शास्त्र प्रमाण की बहुलता यही कह रही है वहाँ भी मानो, यहाँ भी मानो मुझे कोई आपत्ति नहीं है। अब एक बात और सुनिए, पुराणों की बात, इन लोगों ने कही भी थी, जब विबिनार हुआ था तो मैं उसमें जुड़ा था, मुझे इन विवादों का कोई पता नहीं था परंतु मैने अपने वक्तव्य में कहा था कि पुराणों मे तो कहा ही गया कि तिरूमला मे अंजनाजी ने तपस्या की थी पर एक वाल्मीकी रामायण की रामानुज संप्रदाय मे प्रभावित टीका है 'भूषण टीका', उसके रचयिता हैं गोविंदराज उन्होंने यहीं तिरूपति बालाजी में जब ब्रह्मोत्सव हुआ था उसी समय प्रेरणा पाकर 'भूषणटीका' की रचना की थी और 'भूषण टीका'के बाल कांड के मंगलाचरण के द्वितीय श्लोक में वे कहते हैं अर्थात भूषणकार गोविंदराज कहते है. कि 'अंजन' नाम का जो पर्वत है, जहाँ अंजनाजी ने तप किया इसलिए इसका नाम 'अंजन' पड़ा।

अंजनाजी ने जहाँ तप किया था उस समय भी लोग ये कह रहे हैं कि मंदिर अर्वाचीन होगा ये भी गलत है,भूषणकार के समय में भी यहाँ मंदिर था। हनुमानजी का, अब गोविंदा नंद सरस्वती की शक्ति हो तो भूषणकार को जाकर गोली मार दें। भूषणकार तो वैकुंठ गए और उनके कर्म में तो वैकुंठ जाना लिखा नहीं है। स्पष्ट कहा है कि मै वहाँ रामायण लिख रहा हूँ जहाँ अंजनाजी ने तप करके हनुमान जी को प्राप्त किया था। आज भी हनुमान जी का, बाल अंजनाजी का, बाल आंजनेय का आज भी वहाँ मंदिर है। उनकी सन्निधि में और वेंकटनायक वेंकटेश भगवान के द्वार पर नाना देश से आए हुए विद्वानों के द्वारा प्रेरित होकर मैने रामायण की व्याख्या का प्रारंभ किया। तो मै ये कहने जा रहा हूँ कि पुराणों ने भी कहा, इतिहास ने भी, अब एक और आपको रोचक प्रमाण बताऊँ, मैं जानता था मुझे राष्ट्रभाषा में बोलना पडता था और मै ये भी जानता था कि मुझे तुष्टीकरण की नीति नहीं अपनानी है, जो सत्य है वो कहूँगा मै बिलकुल कहूँगा । देखें, स्वयं भूषणकार ने कह दिया, अब क्या चाहते हैं आप, और भूषणकार की टीका का जो समय है वो बारहवीं शताब्दी का है। इसका अर्थ है कि बाल आंजनेय का मंदिर,बाल आंज नेय का विग्रह, बारहवीं शताब्दी से भी पहले का है, अब क्या करोगे आप?और सबसे रोचक बात, मैं अब वाल्मीकी की ओर चलूँ , वाल्मीकी रामायण के किष्किंधा कांड के छासठवें सर्ग के चौबीसवें श्लोक में वाल्मीकी कहते हैं वो, शैलाग्र शिखरे कह रहे हैं, श्रेष्ठ पर्वत, अंजन पर्वत के शिखर पर, ये सातवां शिखर है जहाँ हम, आप बैठे हैं।

इस शिखर पर जब हनुमानजी का प्राकट्य हुआ और सूर्यनारायण को जब वो निगलने के लिए दौड़े, इंद्र ने वज्र का प्रयोग कर दिया और वज्र का प्रयोग करने पर हनुमानजी की ठोड़ी टूटी नहीं, गलत बात, यदि ठोड़ी टूटी होती तो उन्हें हनुमान क्यों कहा जाता, क्या किसी निर्धन को कोई धनवान कहता है? यहाँ मुतुप प्रत्यय प्रशस्त्य में है। आचार्य शास्त्र प्रमाण देता है, रात दिन जो पढ़ता है, वो आचार्य होता है, तथाकथित गुरुजनों की कृपा से कोई आचार्य नहीं हो सकता और जगदगुरू वही हो सकता है जो तीनों ग्रंथों पर भाष्य कर दे। प्रस्थानत्रयी पर भाष्य करे तीनों पर, गीता पर, उपनिषद् पर और ब्रह्मसूत्र पर, आप सब के सहयोग से मै इस शताब्दी का पहला वह आचार्य हूँ जिसने बयालीस सौ पृष्ठों पर प्रस्थानत्रयी पर भाष्य लिखा, देखिए, स्वयं वाल्मीकी कह रहे हैं कि शैलाग्र शिखरे श्रेष्ठ पर्वत के सातवें शिखर पर इंद्र ने जब वज्र मारा तो वज्र ने केवल हनुमानजी की थोड़ी सी सेवा की  प्रत्यय के बिना भी पूर्वोत्तर पद का लोप हो जाता है, इसलिए शास्त्र तो यही कह रहे है कि अंजनाजी ने यहाँ तप किया था और यहीं हनुमानजी का प्राकट्य हुआ - इसके पश्चात जब हनुमानजी ने सूर्यनारायण से विद्या प्राप्त की तो सूर्यनारायण ने हनुमानजी से दक्षिणा माँगी कि तुमने मुझसे एक दिन में पूरी व्याकरण पढ़ी, मुझे दक्षिणा दो, क्या दूँ दक्षिणा आपको? तब सूर्यनारायण ने कहा, ये भी वर्णन है अनर्घराघवम में, सूर्यनारायण ने कहा कि किष्किंधा में मेरा पुत्र सुग्रीव, बाली से त्रस्त हो रहा है, अब तुम आंध्र को छोडकर कर्नाटक किष्किंधा जाओ और वहाँ सूग्रीव की सेवा करो। देखिए,

थोडी देर, हमारे यहाँ प्रमाणों की दो व्याख्याएं हैं, एक स्वतप प्रमाणं और परतप प्रमाणं, जो शंकराचार्य, शांकर दिग्विजय का वाक्य है, गोविंद देवजी तो स्वतप प्रमाण से मैने आप को प्रमाणित कर दिया, अब सुनिए, गौतम का सूत्र है न्याय में चार प्रमाण हैं न्याय में - प्रत्यक्ष, अनुमान, उपमान और शब्द, यहाँ शब्द प्रमाण होगा, शब्द प्रमाण कहते किसे हैं, आप्त वाक्य को शब्द कहते हैं, किसे आप्त वाक्य कहते हैं, चरक में चरकाचार्य अर्थात पतंजलि ने कहा जिनके जीवन में रजो गुण नहीं है, तमो गुण नहीं है जो ज्ञान वर्षित त्रिकाल दर्शी हो चुके हैं, उन्हीं का वाक्य, आप्त वाक्य है, वाल्मीकीजी आप्त वाक्य के व्यक्ति हैं। आप बालांजनेय की चर्चा कर रहे हैं मेरा एक आपसे एक अनुरोध है कि बालांजनेय की चर्चा तब करूँ जब हनुमानचालीसा का अधिक से अधिक प्रचार किया जाए, जन-जन में हनुमान चालीसा का प्रचार होना चाहिए। हनुमानजी ही कह रहे हैं, हनुमान चालीसा में कहते हैं गोस्वामी तुलसीदासजी - रामदूत अतुलित बलधामा, अंजनीपुत्र पवन सुत नामा - हनुमानजी की माताजी को अंजनी भी कहते हैं और अंजना भी कहते हैं और उस व्याख्यान से एक सबसे बडी बात आ जाती है, स्कंध पुराण में, ब्रह्मांड पुराण में, महाभारत में, और वाल्मीकी रामायण में स्पष्ट कहा गया कि पवन देव के शारीरिक संपर्क से हनुमानजी का जन्म नहीं हुआ था।

अंजनाजी ने तपस्या की थी, भगवान ने उन्हें पुत्र होने का, श्रेष्ठ पुत्र होने का आदेश दिया था और शंकरजी ने अत्रि को माध्यम, सात्वऋषियों को माध्यम बनाया, अंजना के कान में राम मंत्र दिया, उसी की माध्यम से, वायु के माध्यम से, शंकरजी स्वयं अंजनाजी के गर्भ में गए, शंकर सुवन केसरी नंदन नहीं, शंकर स्वयं केसरी नंदन । शास्त्र की यही आवश्यकता है, वह विवादों को निपटाता है। जैसे जब हमारे यहाँ विवाद होता है उच्च न्यायालय निपटाता है, न्यायालय दो होते हैं बल्कि तीन, सिविल, उच्च और परमोच्च। जिलावाला न्यायालय तो मान लो स्मृतियाँ हैं, उच्च न्यायालय, हाईकोर्ट जो है, वो है पुराण और सर्वोच्च न्यायालय, सुप्रीमकोर्ट, वेद और वाल्मीकी रामायण। ये तीनों निपटा रहे हैं। सिविल से भी डिक्री हुई, यहीं जन्म हुआ था, हाईकोर्ट से डिक्री हुई, पुराण से, यही जन्म हुआ था और सुप्रीम कोर्ट से भी डिक्री हुई, यही जन्म हुआ था। अब क्या करेंगे, इसलिए मैं बहुत विनम्रता से कह रहा हूँ, कोई झगडा मत करो जैसे सुप्रीम कोर्ट ने कहा, राम जन्मभूमि का जब प्रकरण आया गोविंद देवजी जानते हैं, ये तो कोषाध्यक्ष हैं, पर जब न्यायालय का प्रकरण आया तो सब संतों ने मना कर दिया कि हमारे ठाकुर हमको मना कर रहे हैं - मैं नहीं जाऊँगा। मेरे पास आयी बात, मैने कहा, देखो मैं वशिष्ठ गोत्रीय ब्राह्मण हूँ, रामजी का नमक हमारे पूर्वजों ने खाया, मैने भी खाया, इस वाद में रामजी नाबालिग हैं, नाबालिग होने पर पिता, माता या गुरू पक्ष लेते हैं, मैं पक्ष ले रहा हूँ। जब जजों ने पूछा था कि राम जन्मभूमि का क्या प्रमाण है, वैदिक, मैंने बता दिया था कि अथर्व वेद के दशम कांड के इकतीसवें अनुवाद के द्वितीय मंत्र में स्पष्ट प्रमाण है ।

ठीक उसी प्रकार दोनों पक्ष रहें, दोनों जगह हनुमानजी की पूजा हो, कर्नाटका में भी पूजा हों, यहाँ पर भी पूजा करो, सम्मान दोनों का है। परन्तु शास्त्रों की बहुलता यहीं के पक्ष में है, अब मै क्या करूँ। अब जाकर वेदव्यास को थप्पड मार दें वो, वाल्मीकी को थप्पड़ मारें या वेद को थप्पड़ मार दें और मुझको मारने लगें तो मेरे पास तो गनर्स हैं। तो ये तो संभव नहीं और फिर मैं पद्मविभूषण भी हूँ, मेरी सुरक्षा। इसलिए आज मै बहुत विनम्रता से कहने जा रहा हूँ कि दोनों स्थानों पर मान लिया जाय, कोई आपत्ति नहीं पर शास्त्र की, प्रमाणों की, शास्त्रों के प्रमाणों की बहुलता इधर ही है, थोडा शास्त्रीय पलडा तिरूमला का भारी पड़ रहा है, उसका सम्मान करना चाहिए और वहाँ भी जायें, दोनों जायें। इस उत्सव में आपने मुझे बुलाया बहुत लोगों ने मुझे रोका, पर मैं आ गया और कोई मेरा स्वार्थ नहीं, मैने कहा कि मेरा क्या स्वार्थ है, पर जहाँ भी विवाद होगा वहाँ शास्त्रीय निर्णय देने के लिए मैं जगद्गुरू के रूप में त्रिदंड लेकर उपस्थित रहूँगा, ये त्रिदंड साधा रण नहीं हैं। इसलिए मैं इन्हीं उद्गारों के साथ आप सब को बहुत बहुत धन्यवाद ज्ञापन करता हुआ वक्तव्य से विराम लूँ।

श्रीराम जय राम

जय जय राम

जय हनुमान।

# HH Sri Govind Devji Maharaj

**Ayodhya**



वर्णानामर्थसङ्घानां रसानां छन्दसामपि।
मङ्गलानाञ्च कर्त्तारौ वन्दे वाणीविनायकौ।
नमामि सद्गुरूं शान्तं सच्चिदान्दविग्रहम्.
पूर्णब्रह्मपरानन्दमीशमानन्दिवल्लभम् ।
यस्य वेदमयी वाणी यस्य देवमयी तनुः ।
यस्य ब्रह्ममयी दृष्टिः स गुरुः पातु मां सदा ।।

भगवान् वेङ्कटश्वेर प्रभु की इस पुण्य नगरी में कुछ लोग प्रान्त भाषा में बोले, कुछ लोग देवभाषा में बोले, मैं राष्ट्रभाषा में बोलना चाहता हूँ। क्योंकि यह सन्देश सर्वत्र पहुँचना चाहिए। सबसे पहले मैंT.T.Dयानि तिरुपति देवस्थानं का मेरे ऊपर अनुग्रह मानता हूँ कि उन्होंने मुझे आमन्त्रित किया। भगवान् वेङ्कटेश्वर प्रभु के दर्शन के लिये कितने वर्ष हो गए और इस कोविड ने तो आने ही नहीं दिया। आपके निमित्त से आकर के भगवान् वेङ्कटश्वेर प्रभु के इतने सुन्दर दर्शन आज प्राप्त हुवे, मैं आपका ऋणी हूँ। मैं धन्य हो गया इतने वर्षों के पश्चात्, इतने वियोग के पश्चात् । भगवान् का आज सान्निध्य पाकरके मैं धन्य हो गया। हम लोग जिस पवित्र कार्य के लिए यहाँ पर एकत्रित हैं, उस पवित्र कार्य की मैं भूरि भूरि सराहना करता हूँ। इस विषये में मुझे क्या करना चाहिए इसकी बात मेरे अन्तःकरण मे पक्की है और वही सन्देश मैं आप तक पहुँचाना चाहता हूँ। जिस समय मुझे तिरुपति देवस्थानम् से यह निमन्त्रण मिला कि मैं यहाँ आकर के हनुमान जी की जन्मभूमि के इस मन्दिर निर्माण के कार्य में भूमि पूजन में सहभागी हो जाऊँ तो मेरे साथियों ने मुझ से पूछा कि वहाँ पर कैसे जन्मस्थान हो गया, हम तो अब तक, मै स्वयं भी किष्किन्धा के जन्मस्थान का दर्शन करके आया हूँ। मैं स्वयं स्फटिक शिला का दर्शन करके आया हूँ। क्योंकि हम हमारी तीर्थ यात्रा में इस प्रकार का काम करते ही रहे हैं। यह विषय हमारे लिये एकदम नया था और कोई भी एकदम नयी बात अपने भीतर घुस जाए, उसके लिए थोडा सा अवकाश भी आवश्यक होता हैं। जब सारी बातो का विचार मैंने किया, मन में द्वन्द्व भी चला । येद्वन्द्व मैंने मन में भी अनुभव किया बाहर से भी सुना और ऐसाध्यान मैं आया कि जिसके दर्शन के लिये  हम हनुमान जी के जन्मभूमि के रूप में गए किस्किन्धा  और जहाँ

पर आज हम इस सौन्दर्यीकरण के मन्दिर के निर्माण के कारण आए हैं वह स्थान ऐसे सब स्थानों में हनुमान जी का जन्म वास्तव में कहाँ हुआ, सच्ची बात मेरे मन की आपको बताता हूँ सत्यं वद– सत्यं वदये जैसे है वैसे सत्यं वद, सत्य को बोलना चाहिए और जब बोलना चाहिए तो मेरे मन में जो विचार आते हैं कि हम इसका निर्णय कैसे कर सकते हैं। मुझ जैसा अल्पमति तो यह करने में वहाँ अपने को असमर्थ पाता है। मै आपको दो तीन बातें बतलाता हूं। आप लोगों के सामने कितना क्षेत्र है मुझे पता नहीं। मेरे सामने आसेतु हिमाचल भारत माता है, मेरे सामने भारतीय राष्ट्र है और हम ये देख रहे हैं, किस हम छोटी – छोटी बातो का निर्णय करने में भी असमर्थ हैं। मैं आरम्भ करता महाराष्ट्र से जहाँ से मैं आया हूँ। वैसे तो अब मैं अयोध्या का निवासी हूँ इसलिए भगवान श्रीराम जी ने भेजा है आपकी सेवा के लिए। हनुमान जी की सेवा के लिए भेजा है। लेकिन महाराष्ट्र मे आप देखेगें पूरा महाराष्ट्र श्री ज्ञानेश्वर महाराज को अपने गुरु स्थान में मानता है। 700 वर्ष पहले उनका जन्म हुआ। अब 700 वर्ष पहले उनका जन्म हुआ वो आलन्दि में हुआ कि आपे गाँव में हुआ इसका निर्णय महाराष्ट्र के विद्वान् आज तक नहीं कर पाए। Only seven hundred years before he was born and today the highestScholars of Maharashtra they are unable to decide which is the birth place of Gnyaneshwar Maharaj, one thing. ये हो गई ७०० वर्ष की बात। १०० वर्ष पहले के साईबाबा है, साईबाबा का जन्मस्थान कहाँ पर है इसके बारे में विवाद चल ही रहा है। १०० वर्ष पहले की बात है ज्यादा पुरानी नहीं है। हम ज्योतिर्लिङ्गो की बात करते हैं। ज्योतिर्लिङ्गों में नागेश्वरलिङ्ग कहाँ पर है? एक तोद्वारिका के पास में है नागेश, दूसरे महाराष्ट्र में है नागेश्वरलिङ्ग और औन्ढानागनाथ में।

वैद्यनाथ धाम कहाँ पर है? महाराष्ट्र में भी है, और आप जानते है आजकल के छत्तीसगढ में भी है। तो इन विवादों को हम सुलझा नहीं पाते है ।तो हनुमान जी तो स्वयं जो हजारों-हजारों वर्ष पूर्व। अरे नहीं नहीं कितने लक्ष हुए होंगे महाराज बतला सकते हैं। लेकिन यह त्रेतायुग की बात हम लोग कलियुग में है। कैसे निर्णयकर पाएँगे? बहुत कठिन है। मित्रों! मैं एक बात कहना चाहता हूँ, जहाँ भी जाओ हनुमानजी का जो मन्दिर बने, उस मन्दिर में सह भागी हो जाओ उसका जय-जय का ररो, आज हमें हनुमान जी की आवश्यकता है। आज हमारे भी तो हनुमत्शक्ति के जागरण की आवश्यकता है। राष्ट्र के एकात्मता की आवश्यकता है। इन छोटी-मोटी बातों को लेकर के हम लोगों में विवाद नहीं होना चाहिए। जिसकी जहाँ श्रद्धा है वो वहाँ पूजा करे। लेकिन हनुमान जी की पूजा सर्वत्र होनी चाहिए। मैं जिधर देखूँ उधर मुझे हनुमान जी के मन्दिर दिखने चाहिए।

दूरी कृत सीतार्तिः प्रकटीकृरामवैभवस्फूर्तिः ।

दारितदशमुखकीर्तिः पुरतोममभातुहनुमतोमूर्त्तिः ॥

भगवान आदि शङ्कराचार्य महाराज कहते हैं मैं जिधर देखूँ उधर मुझे हनुमानजी दिखने चाहिए। क्यों कि यदि भारतमाता का जागरण करना है, इस राष्ट्र को खडा करना है और जगत का माङ्गल्य करना है तो हमारे भीतर हनुमत्शक्ति का जागरण करने की आवश्यकता है। हनुमत्शक्ति का आवाहन करने की आवश्यकता है।

स्वामी विवेकानन्द महाराज कहा करते थे "मैं चाहता हूँ कि मेरे बङ्गाल में" क्यों कि बङ्गाल में उस समय सर्वज्ञ राधा-कृष्ण की पूजा ओंका और काली की पूजाओंका ही सर्वत्र वातावरण था उस समय स्वामीजी ने कहा "मैं चाहता हूँ कि मेरे बङ्गाल में सर्वत्र हनुमान जी की पूजा आरम्भ कीजाए, गाँव गाँव में छोटे छोटे देहात में हनुमानजी स्थापन हो जाने चाहिए। गाँव गाँव समर्थ रामदासजी ने हनुमानजी की स्थापना की इसलिए छत्रपति शिवाजी महाराज की सेना खडी हुई इसको ध्यान में रखना चाहिए वीरों! हम लोगों को। जिस परिवर्त्तन के युग में हम लोग जो रहे है, ऐसे युग में कहीपर भी हमारे देश के किसी भीमत को लेकर के, मन्दिर को लेकर के कलह नहीं होगा ये देखने की आवश्यकता है। जहाँ जाइए, हनुमान जी की आराधना कीजिए।

अरे! हम तो हम आपको बतलाते हैं, हम तो अगले महिने की २० तारीख में २० मार्च के दिन डांग जिले में १०० हनुमान मन्दिरों का निर्माण कर रहे हैं। One hundred Hanuman Temples, I am going there. क्यों? आदिवासियों केलिए वनवासियों केलिए, देहात के लोगों केलिए हनुमान जी की ही आराधना आवश्यक है क्यों कि हनुमान जी की आराधना सेवो सब कुछ प्राप्त है जिससे हमारा देश खडा होता है। भगवान श्री रामप्रभु ने स्वयं हनुमान जी का वर्णन करते करते हुए कहा अगस्त्य मुनि से कहा कि मैं तो देखता नहीं हूँ कि हनुमान जी जैसा कोई है–

शौर्यंदाक्षंबलंतेजःप्राज्ञतानयसाधनम्।
विक्रमश्चप्रभावश्चहनुमतिकृतालयाः॥

ये सारे के सारे गुण हनुमान जी में हैं। हनुमान जी का स्मरण करते ही हमारे भीतर "बुद्धिर्बलं यशो धैर्यं निर्भरत्वमरोगता" हमारे भीतर बल जागृत होता है, बुद्धि का जागरण होता है, हम निर्भय हो जाते हैं, निरोग हो जाते हैं,ये सारा हनुमान जी के प्रभाव के कारण होता है । उस हनुमान जी की शक्ति का जागरण इस देश में हुआ कि इसीलिए ध्यान रखना अयोध्या में खड़ा वो कलंक दूर हुआ

हनुमान जी की शक्ति वहाँ काम कर रही थी । वो हनुमान जी की शक्ति का जागरण था। नहीं तो एक दिन में वह कलंक इस देश से मिटना संभव नहीं था ।सबके भीतर हनुमान जी जागृत हो गए।उसी की आवश्यक्ता है। इसलिए हम तो यही कहेंगें कि आप हनुमान जी के मन्दिर का निर्माण कर रहे हैं ।बाल हनुमान यहाँ पर खेले होंगे, बाल हनुमान ने यहाँ पर लीलाएँ की होंगी, कितने कितने संघटन के मन्त्र यहाँ सिखाए होंगें। उसके कारण, उसी के कारण हमारा राम कार्य हुआ । भगवान श्रीराम ने ये कहा है, स्वयं भगवान श्रीराम ने ये कहा है कि हनुमान जी ने यदि यह कार्य नहीं किया होता तो पता नहीं मुझे भगवती जानकी का पता चलता कि नहीं चलता?

एकैकस्योपकारस्य प्राणान् दास्यामि ते कपे! ।<br>
शेषाणामुपकाराणां भवाम ऋणिनो वयम् ।।

भगवान श्री राम कहते हैं कि हम तुम्हारे ऋण में निरन्तर रहेंगें ।मैं अकेला नहीं मेरा पूरा परिवार तुम्हारे ऋण में रहेगा। ये जब भगवान श्रीराम हनुमान जी से कहते हैं कि मैं मेरे परिवार सहित ऋण में ही रहूँगा क्योकिं तुमने इतने उपकार किए हैं कि एक एक उपकार का बदला चुकाने के लिए मुझे अपने प्राण देने पडेंगें बाकि के उपकार तो वैसे ही रह जाएगें। बन्धुओं ! आज हमें उस शक्ति का जागरण करने की आवश्यक्ता है, जिस शक्ति से दशमुख रावण, जो हमारी भारत माता के ऊपर आक्रमण कर रहे हैं। रावण के दस मुख  थे ऐसा हम सुनते हैं न। अरे! दसों दिशाओ से अनेक शत्रुइस भारत के टुकडे टुकडे करने को तैयार बैठें हैं। इस भारत के टुकडेनहीं होने चाहिए। ये भारत अखण्ड होना चाहिये। इस सम्पूर्ण आसेतु हिमाचल भारत की राष्ट्रिय चेतना एक होनी चाहिए। और यह करना हो-

संगच्छध्वं संवदध्वं सं वो मनांसि जानताम्।

ये करना हो तो हम सभी के भीतर हनुमत्शक्ति का जागरण होना चाहिए ओर हनुमत्शक्ति का जागरण करने के लिये हमे विवादों से परे हो जाना चाहिये। महाराष्ट्र की परम्परा में हनुमान जी की शरणागति दोगुनी होती है। भगवान की शरणागति एकगुनी, हनुमान जी की शरणागति दोगुनी-

शरण शरण हनुमन्ता दिव्यभक्ति  च्यात्या वाटा मन दावाव्या सुभटा।

सन्त तुकाराम महराज कहते हैं कि हनुमान जी महाराज मै आपकी शरण मे वार वार आता हूं क्यो आता हूं भक्ति का मार्ग आप ही दिखा सकते हैं, भक्ति का मार्ग हनुमान जी ने हमको दिखाया है और इसीलिए उसी भक्ति का जागरण जव करना होता है तब नारद जी के भक्ति सूत्र मे एक बात

आती है, बहुत मीठी बात आती है **वादो नावलम्ब्यः** विवाद नही करना किसी के साथ विवाद नहीं करना।

मै सारे हिन्दुओं से एक ही अपिल करुंगा विवाद करना छोड दो। कार्य करना आरम्भ करो, मिलकर के कार्य करो, अहंकार का त्याग करो, अस्मिता का त्याग करो, यदि हम सारे सनातन धर्मी हिन्दु एक दिशा में देखेंगे, एक वाणी बोलेंगे, ध्यान रखना! सारे संसार में हम जैसा अन्य कोई राष्ट्र नहीं, ये बात तुरन्त ही सिद्ध हो जाएगी और इसलिए हमारा शत्रु हमारी फूट है। हमरे भीतर जो यह विवाद होते है, ये विवाद हमारा नाश करते हैं। विवादों को तिलाञ्जलि देकर के एकात्मता के साथ हम लोग भगवान की भक्ति के मार्ग पर चले। यही मार्ग हनुमान जी महाराज ने हम लोगो को दिखाया। ये हमारी दिशा है।

सन्त यहाँ पर पधारे है। महाभारत में एक प्रश्न आया है का दिक् ?कौन सी दिशा यक्ष ने धर्मराज से पूछा – उत्तर, दक्षिण, पुरब, पश्चिम कौन सी दिशा ? धर्मराज ने उत्तर दिया - सन्तो दिक् । एक ही दिशा जो सन्त दिखा दे। हमारे देश के सन्तों ने आसेतु हिमाचलहम लोगों को एकता की शिक्षा दी है । हमारे सन्तों ने निर्विवाद रहने की बात कही है । इसीलिये विवादों को तिलाञ्जलि देकर के हम लोक एकत्व के मार्ग पर आगे बढेगे, तो उसी से भगवान् श्रीराम प्रसन्न होंगे , हनुमान जी का कार्य होगा और भगवान् वेङ्कटेश प्रभु जो सारे विश्व का केन्द्र है **कलौ देवः वेङ्कटेशः** ये जोसम्पूर्ण कलियुग को अनुप्राणित करने वाले श्री भगवान् है वे भी हमारे इस सहृदयता के कारण हम लोगो पर प्रसन्न होकर के हम पर कृपा वृष्टि करेंगे। ऐसा मेरा विश्वास है। सब लोगों को धन्यवाद।

वेङ्कटेश भगवान की जय।

# మాన్యశ్రీ కోటేశ్వరశర్మ గారి సందేశం

## కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి, విశ్వహిందూ పరిషత్

**మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం ।**
**వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి ॥**

వేదికనలంకరించిన పరమపూజ్య రామభద్రాచార్య మహారాజ్ జీ, పరమపూజ్య స్వరూపానందేంద్ర సరస్వతీ మహారాజ్ జీ, వారి యొక్క ఉత్తరాధికారి మహరాజ్ గారు, గురుతుల్యులు పరమపూజ్య శ్రీ గోవిందదేవ్ మహారాజ్ జీ గారి పూజ్యచరణారవిందములకు సాష్టాంగ నమస్కారములు సమర్పించుకుంటూ వేదికనలంకరించిన తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ వై.వి. సుబ్బారెడ్డి గారికి, కార్యనిర్వహణాధికారి మాన్యశ్రీ జవహర్ రెడ్డి గారికి ఇతర ఉన్నతాధికారికార ప్రముఖులకు నా హృదయపూర్వకమైన నమస్కారాలు.

ఈ రోజు హనుమంతుని యొక్క జన్మస్థలమైన అంజనాద్రిని అభివృద్ధి చేయడానికి తలపెట్టిన మహత్తర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న భూమిపూజా కార్యక్రమానికి విచ్చేసినటువంటి మాతృమూర్తులకు, భక్తజనమండలికి నా హృదయపూర్వకమైనటువంటి నమస్కారాలు.

ఇప్పుడే ఆవిష్కరించిన ఆంజనేయస్వామి జన్మస్థలం అంజనాద్రి తిరుతమల అనే ఈ పుస్తకాన్ని. తరువాత ప్రసంగించిన గోవిందదేవ్ గిరి స్వామివారి ప్రసంగం, తరువాత ప్రసంగించిన శ్రీ రాణి సదాశివమూర్తి గారి ప్రసంగం వింటుంటే నాకు మళ్ళీ శ్రీరామజన్మభూమి పోరాటం గుర్తొస్తోంది. శ్రీరాముడు ఇక్కడే జన్మించాడా... అని ఒకాయన, శ్రీరాముడు కాల్పనికమైన పాత్ర అని తమిళనాడు నుంచి ఇంకొకాయన ఇక్కడ కాదు ఫలాన చోట జన్మించారని మరొకాయన... ఇలా శ్రీరామచంద్రుని యొక్క జన్మను గురించి, జన్మస్థలాన్ని గురించి భిన్నాభిప్రాయాలు ఒకప్రక్క వ్యక్తమవుతూ ఉంటే, మరొకపక్క ఇది మాది, ఇది మీది కాదు, అనేటటువంటి ముఖ్యమైన మరొక వాదన. వీటన్నింటి మధ్య రామజన్మభూమి కేసు జిల్లాకోర్టు నుంచి హైకోర్టుకి, హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకి వచ్చినటువంటి సమయంలో ఎక్కడెక్కడి నుంచో వీటికి ఆధారాలు సేకరించి వీళ్ళందరికీ సమాధానాలు చెప్పటం కోసమని శతవిధాల ప్రయత్నాలుచేసి సఫలం కాగలిగాము. ఎప్పుడో బ్రిటీష్ వాళ్ళు రాకముందు, ఒక ఫ్రెంచి యాత్రికుడు,పురాతత్త్వ శాస్త్రవేత్త తన పుస్తకంలో ఎక్కడో ఒక వాక్యం రామజన్మభూమి అయోధ్య గురించి వ్రాశాడని ఒక చారిత్రిక శాస్త్రవేత్త ఫోను చేసి చెప్పాడు. ఆ పుస్తకం కోసం ప్రపంచంలో ఉండే గ్రంథాలయాలన్నీ గూగుల్ లో వెతికి వెతికి, ఫలాన లైబ్రరీలో ఉందంటే అక్కడి వాళ్ళతో మాట్లాడి పుస్తకం తెప్పించి కోర్టు ముందు ఉంచగలిగాము.

రామజన్మభూమి ఇదేనని జర్మన్ భాషలో మరొక యాత్రికుడు ఏదో రాశాడని తెలుసుకొని అది కూడా తెప్పించాము.

పురాతత్త్వ శాస్త్రవేత్తలు రాడార్ పరీక్ష చేసి ఈ భూమి కింద ఒక విశాలమైన కట్టడం కనిపిస్తున్నది అది మందిరమా కాదా అని చెప్పలేము తవ్వి చూడాలని తెలియజేస్తే, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియావారు తవ్వించారు. ఇది మందిరమే.. 86 స్థంబాలున్నటువంటి విశాలమైన మందిరం ఇది అని వారు నిర్ధారణ చేశారు. వేదకాలంలో రాములవారి జన్మభూమి గురించి ఎక్కడ ఎవరు ఏమి చెప్పారనే విషయాలన్నింటిని వెతికించాము. ఆ సంగతులన్నీ నాకు వరుసగా ఈ సందర్భంలో గుర్తుకొస్తున్నాయి.

ఇక ఈ రోజు ఆవిష్కరించిన ఆంజనేయుని జన్మస్థలం అంజనాద్రి గ్రంథాన్ని పరిశీలించాను. ఇందులోని ఒక్కొక్క వ్యాసం, వాటిని రాసినటువంటి వారి పేర్లు చూస్తూ వారి వ్యాసం విషయం చూస్తూంటే మహత్తరమైనటువంటి కృషి జరిగిందని నిష్కర్షగా చెప్పవచ్చు. చాలా బాగుంది. రెండు విషయాలు ఇందులో మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఒకటి మన వాదం కాలజయ్యి కావాలి. తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ప్రాంగణంలో తిరుమలలో అంజనాద్రిలో చిరపరిచితమైన ప్రదేశము కాబట్టి కాలాన్ని జయించడంలోను, ప్రజలు దీన్ని ఆహ్వానిస్తారనడంలో ఏ రకమైన అనుమానము లేదు. తప్పక స్వీకరిస్తారు. అందులో తిరుమల తిరుపతి దేవస్థానము అభివృద్ధి చేసిందనంటే తిరుమల శ్రీవారి ఆలయంలోఎలా క్యూకాంప్లెక్స్ కట్టారో, అలాగే రాబోయే కాలంలో ఇక్కడ కూడా అలాగే అలాంటి వసతులు ఏర్పాటుచేయాల్సివస్తుంది. ఈ విషయంలో నాకు పరిపూర్ణమైన విశ్వాసం ఉంది.

రెండవది ఇందాక "రాముడు ఇక్కడే పుట్టాడా, అసలిది కాల్పనికమైనది, రామసేతువనేదే లేదు, వారధే కట్టలేదు, ఆయన ఇక్కడ పుట్టనప్పుడు వారధి ఎలా కట్టాడు, మున్సిపాలిటీలో ఏమైన బర్త్ సర్టిఫికేట్ ఉందా..." అని ఇల్లా అడిగినటువంటి వారందరికీ మనం సమాధానం చెప్పడం సాధ్యం కాదు. కోర్టు వారు ఈ ప్రశ్నలు అడిగారు మనం కోర్టుకు చూపించాము. న్యాయాలయం రామజన్మభూమికి అయిదుగురు జడ్జీల బెంచి వేశారు. మనం సమర్పించిన ఆధారాలను పరిశీలించి ఐదుగురు ఏకగ్రీవంగా ఇది రామజన్మభూమి అని తీర్మానం చేశారు. అదే విధంగా ఈ హనుమజ్జన్మభూమి వివాదం కూడా న్యాయాలయం యొక్క పరిధిలోకి వెళ్ళాలి. న్యాయాయలం ఏడుగురు జడ్జిల బెంచి వేసినా, సుప్రీంకోర్టుకు వెళ్ళినా, కాన్స్టిట్యూషన్ బెంచి వేసినాకూడా గెలవగలిగినటువంటి సాహిత్యాన్ని సేకరించారు శ్రీరాణి సదాశివమూర్తిగారు, వారి యొక్క బృందమూను. వారందరికీ అభినందనలు.

రాముల వారు ఇక్కడ జన్మించారు అక్కడ జన్మించారు అని వాదించేవారితోపాటు, ఒక సంస్థ ఢిల్లీ కేంద్రంగా రాముల వారు అయోధ్య నుంచి లంకకు వెళ్ళటం, లంక నుంచి అయోధ్యకు రావడం జరిగిందని ఆ దారిని గురించి పరిశోధన చేసి పదమూడు సార్లు కాలినడకన అంతా తిరిగి, వాటినన్నింటినీ అభివృద్ధి చేయాలనే పద్ధతిలో పనిచేస్తున్నది. వారు నాకు ఢిల్లీలో కలిసిన సందర్భంలో వారు గుంటూరు జిలాకు చెందిన వారని , సీతారాముల వనవాస సమయంలో వాళ్ళ ఊరి దగ్గర ఉన్న కొండమీద సీతమ్మ వారు చీరను ఆరేసుకున్నారని, ఆ ప్రాంతానికి ఊరివారంతా ప్రతిసంవత్సరం వెళ్ళి తిరునాళ్ళు జరుపుతారని తెలియజేశారు. మనదేశంలో ఇలాంటి స్థలాలు అనేకం ఉన్నాయి. భగవంతుడు సర్వాంతర్యామి. భక్తులు ఎక్కడ ఏ రూపంలో ఎప్పుడు ఏ రకంగా ఆరాధించదలుచుకుంటే ఆ రకంగానే సాక్షాత్కరించి అనుగ్రహిస్తాడు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో, రెండు రెండుచోట్ల ఉన్నాయి. రెండింటికీ వెళ్తున్నారు రెండింటికీ మాన్యత ఇస్తున్నారు. నేను కూడా ఆ రెండింటినీ దర్శించుకున్నాను.

ద్వాదశజ్యోతర్లింగాలలో ఒకటిగానే పదమూడు లింగాలను దర్శనం చేసుకున్నాను. జ్యోతిర్లింగాలు పన్నెండే కదా వాటిలో అసలైనది ఇదా అదా ఇవన్నీ మనమెందుకు నిర్ణయం చేయడం. భగవంతుడే నిర్ణయం చేస్తాడు. మనకు భక్తి కావాలి. ఇదేవిధంగా చాలా చోట్ల గంధమాదన పర్వతం ఉన్నది. ఏది అసలైనదనేదాని మీద కూడా చాలా గొడవలున్నాయి. మహేంద్రపర్వతం ఏది? ఒరిస్సాలో ఉన్నదా? రామేశ్వరం దగ్గర ఉన్నదా? మధ్యప్రదేశంలో ఉన్నదా? అనే విషయంపైకూడా వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇవన్ని కాకుండా శ్రీలంక ఇది కాదనీ (ఆస్ట్రేలియా అనగా అస్త్రాలయం అదే ఆస్ట్రేలియా అయ్యింది.) భారతదేశ నార్త్ ఈస్ట్ నుంచి సౌత్ ఈస్ట్ ఏషియాలోకి వెళ్తూంటే, ఆస్ట్రేలియా దిశగా వెళ్తూంటే, శ్రీమద్రామాయణంలో హనుమంతుడు సముద్రాన్ని దాటుతున్నపుడు వచ్చే ప్రాంతాలలో ఒకటైన సురభయా అనే ప్రాంతంతోపాటు అనేక ప్రాంతలపేర్లు, భూఖండాలున్నాయి. ఇప్పటికి అట్లాసుల్లో మనకు కనిపిస్తాయి. ఎవరి విశ్వాసం వారిది. మన విశ్వాసాన్ని మనం సంపూర్ణంగా విశ్వసిస్తూ ఇతరుల యొక్క విశ్వాసాన్ని ఖండించకుండా సమ్మానించగలిగిన వాతావరణం ఇవాళ సమాజంలో అవసరవమౌతున్నది.

ఈ విధంగా లోకజెయ్యి అనే స్థితిని హనుమజ్జన్మభూమి తప్పనిసరిగా పొందుతుందని, పొంది తీరాలని, న్యాయస్థానముందు కూడా గెలిచి నిలువగలదనే పరిపూర్ణవిశ్వాసం నాకున్నది. గోవిందగిరి స్వామివారు చెప్పిన విధంగా హనుమంతుని యొక్క ఉపాసన చాలా ముఖ్యం. నేను నిన్న విమానంలో వచ్చేటప్పుడు రామాయణం గురించే ఆలోచిస్తున్నా అందులో అంజనాద్రిగురించి ఉన్నట్లు గుర్తులేదు. ఆంజనేయస్వామి వారి అంజనాద్రి అభివృద్ధి అన్న విషయంలోనే ఏం మాట్లాడాలి అని అలోచిస్తూ ఉండిపోయాను.

ఈవాళ భారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనంతమంది యువకులు భారతదేశంలో ఉన్నారు. మాకు చిన్నప్పుడు పరీక్షలు వస్తున్నాయంటే అమ్మా నాన్న ఆంజనేయస్వామి గుడికి వెళ్ళి నలభై ప్రదక్షిణలు చేయి నలభై రోజులు చేయి, పరీక్షలో మంచి మార్కులు రావాలి, హనుమాన్ చాలీసా చదువు అనిచెప్పి చదివించేవారు. అలాగే యువత వికాసానికి, సమాజ వికాసానికి, సమాజంలో శక్తిని, యువకుల్లో శక్తిని పెంపొందించాలంటే హనుమంతుని అనుగ్రహం అవసరం. ఈ రోజుల్లో యువకులు పెడదారి పడుతున్న అనేక సంఘటనలు చూస్తున్నాము. యువకుల్లో క్రైమ్ రేట్ పెరుగుతోంది. మాదకద్రవ్యాలకు అలవాటు పడిపోతున్నారు. ఇతరత్ర అనేకమైన మౌళిక జీవనమూల్యాలకు సంబంధించిన సంస్కారాల కొరత ఏర్పడింది. ఇంట్లోను లేదు, బళ్ళోను లేదు. సహవాస దోషంతో చెడిపోతున్నటు వంటి స్థితిలో హనుమంతుడే ఆదర్శం కావాలని ఆలోచిస్తున్నప్పుడు నాకీ కరాటే, జూడో వీటికి సంబంధించినటువంటి ఈ విషయాలన్నీ కూడా గుర్తొచ్చాయి. మొట్టమొదటగా కరాటే చేసిన ఆయన హనుమంతుడు. జూడో చేసిన ఆయన హనుమంతుడు. నాన్ చాక్ ఉపయోగించిన ఆయన హనుమంతుడు. ఇట్లాగా హనుమంతుడు ఆ రకంగా యువతకు ఆదర్శంగా, శక్తి సాధనకు ఆదర్శంగా, బలోపాసనకు ఆదర్శంగా నిలిచాడు.

ఈ విధంగా ఆంజనేయుని దేవాలయం యొక్క వికాసం అనే విషయం ఆలోచిస్తూ వచ్చాను. ఈ విషయంలో కూడా ఆ రకంగా కాలజెయ్యి కావాలి. న్యాయస్థానంలో విజయం సాధించాలి, సాధించి తీరుతుందనే పరిపూర్ణ విశ్వాసంతో శెలవు తీసుకుంటున్నాను.

**జై శ్రీరామ్**

మతంగమహర్షి అంజనకు స్వామితో కూడిన వేంకటాద్రిని చూపించి
తపస్సుకు అది తగిన స్థానం అని చెప్పడం



# ఉపోద్ఘాతం

హనుమంతుడు సర్వదేవతాప్రీతిపాత్రుడు. సకల దేవతా వరప్రసాది. అనంత శక్తి సంపన్నుడు. అద్భుతాద్భుతకృత్యములను చూపిన వాడు. పరమరామభక్తి, మహావీరత్వం, జ్ఞానం, బుద్ధికౌశలం, వినయం, యోగం, ధైర్యం, వాగ్వైభవం, సమర్పణభావం – ఈ అద్భుతమైన, అనంతమైన సుగుణాల రాశిగా మనందరి హృదయంలో స్ఫురించే దేవతయే హనుమ. అభయం, ఆనందం, ఈ రెండూ హనుమ మనకందించే వరాలు.

అనుసరణీయమైన వ్యక్తిత్వం, ఆరాధించదగిన దైవత్వం కలబోసిన ఈశ్వరతత్త్వమే శ్రీ ఆంజనేయ స్వామి. భయపడిన సుగ్రీవునికి అభయమిచ్చి శ్రీరామునితో మైత్రిని అందించాడు. మహాదుఃఖంలో ఉన్న సీతమ్మకు శ్రీరామసందేశాన్ని వినిపించి, ఆమె ప్రాణాలను నిలబెట్టి ఆ తల్లిని సంతోషపరిచాడు. లక్ష్మణుని ప్రాణాలను నిలిపి శ్రీరాముని సంతోషపరిచాడు. ఇలా అభయాంజనేయునిగా, ఆనందాంజనేయునిగా సకలాభీష్టప్రదాతగా మనందరికోసం ఇలలో వెలసిన దేవత హనుమ.

హనుమంతుని సంపూర్ణమైన, అత్యద్భుతమైన వ్యక్తిత్వం శ్రీమద్రామాయణంలో చాలా చక్కగా విపులంగా వర్ణించబడింది. శ్రీమద్రామాయణం మంత్రగర్భితమైన ఆదికావ్యం. విష్ణుతేజం శ్రీరామచంద్రునిగా, శక్తితేజం సీతమ్మవారిగా, శివతేజం హనుమంతునిగా అభివ్యక్తమయ్యిందని పురాణాల ద్వారా తెలుస్తోంది.

**హనుమంతుని జన్మవృత్తాంతము**

శ్రీమద్రామాయణంలోని సుందరకాండలో, అనేక పురాణాల్లో, వేంకటాచలమాహాత్మ్యంలో, ఎన్నో కావ్యాల్లో హనుమంతుని జన్మవృత్తాంతం చాలా చక్కగా వర్ణించబడ్డది.

1. సుందరకాండలో తన జన్మవృత్తాంతాన్ని హనుమంతుడే స్వయంగా సీతాదేవికి తెలిపాడు. శంబసాదనుడను రాక్షసుని చంపిన కేసరియను వానరవీరునికి అతని భార్య అయిన అంజన యందు వాయుదేవుని వలన తాను జన్మించినట్లు హనుమంతుడు తెలిపాడు.

**మాల్యవాన్నామ వైదేహి! గిరీణాముత్తమో గిరిః,**<br>**తతో గచ్ఛతి గోకర్ణం పర్వతం కేసరీ హరిః.**<br>**స చ దేవర్షిభిర్దిష్టః పితా మమ మహాకపిః,**<br>**తీర్థే నదీపతేః పుణ్యే శంబసాదనముద్ధరన్.**

మాల్యవంత పర్వతము పర్వతములలో ఉత్తమమైనది. ఈ పర్వతము నుండి దేవర్షులచే నిర్దేశింపబడిన వాడై గోకర్ణమునకు వెళ్ళాడు కేసరి అను కపివీరుడు. ఆ మహా కపివరుడు నా తండ్రి. నదీపతి అయిన ఆ పుణ్య తీర్థమునందు శంబసాదనుడను రాక్షసుని సంహరించాడు.

**యస్యాహం హరిణః క్షేత్రే జాతో వాతేన మైథిలి,**<br>**హనూమానితి విఖ్యాతో లోకే స్వేనైవ కర్మణా.**[1]

1. శ్రీమద్వాల్మీకి రామాయణం, సుందరకాండ 35వ సర్గ – శ్లో. 35-80-82

ఓ మిథిలాత్మజా! ఆ హరి (కపీవరుని) క్షేత్రమైన (పత్ని యగు అంజనకు) పత్నికి వాయు ప్రభావం వల్ల నేను జన్మించాను. నా చేష్టల కారణంగా నాకు హనుమంతుడు అని లోక ప్రసిద్ధి.

2. కిష్కింధాకాండలో జాంబవంతుడు సముద్రం లంఘించడం కోసమై హనుమను ప్రేరేపిస్తూ అతని జన్మ వృత్తాంతాన్ని ఈ విధంగా తెలుపుతాడు.

మీ తల్లి అంజనాదేవి కారణజన్మురాలు –

**అప్సరాऽప్సరసాం శ్రేష్ఠా విఖ్యాతా పుంజికస్థలా,**
**అంజనేతి పరిఖ్యాతా పత్నీ కేసరిణో హరేః.**

అప్సరసలలో శ్రేష్ఠురాలు, లోకప్రసిద్ధురాలు పుంజికస్థల. ఆమె అంజనా అనే పేరున జన్మించి కపీవీరుడైన కేసరికి భార్య అయింది.

**విఖ్యాతా త్రిషు లోకేషు రూపేణాప్రతిమా భువి,**
**అభిశాపాదభూత్తాత ! వానరీ కామరూపిణీ.**

ముల్లోకములలో అసమానమైన రూపము కలిగిన ఆమె శాపము వలన కామరూపిణియగు వానర స్త్రీగా పుట్టినది.

**దుహితా వానరేంద్రస్య కుంజరస్య మహాత్మనః,**
**మానుషం విగ్రహం కృత్వా రూపయౌవనశాలినీ.**
**విచిత్రమాల్యాభరణా కదాచిత్ క్షౌమధారిణీ,**
**అచరత్ పర్వతస్యాగ్రే ప్రావృడంబుదసన్నిభే.**

మహాత్ముడు, కపిరాజూ అయిన కుంజరుడను వానికి పుత్రికగా జన్మించిన ఆమె చక్కని రూపము, యౌవనము కలది అయి పట్టు బట్టలు ధరించి, చిత్ర విచిత్రములైన పుష్పమాలలతో, ఆభరణములతో వర్షాకాలపు మేఘముతో సమానమైన రంగు గల పర్వతముపై విహరించుచున్నది.

**తస్యా వస్త్రం విశాలాక్ష్యాః పీతం రక్తదశం శుభమ్,**
**స్థితాయాః పర్వతస్యాగ్రే మారుతోऽపహరచ్ఛనైః.**

ఆ పర్వతాగ్రమున, విశాలమైన కన్నులు కల ఆమె ధరించిన ఎఱ్ఱంచు పసుపు వస్త్రమును నెమ్మదిగా వాయువు తొలగించాడు.

**స దదర్శ తతస్తస్యా వృత్తావూరూ సుసంహతౌ,**
**స్తనౌ చ పీనౌ సహితౌ సుజాతం చారు చాననమ్,**

ఆమె యొక్క వర్తులాకారపు ఊరువులను, నిబిడ వక్షోజములను, సుందరమైన ముఖమును చూశాడు వాయువు.

**తాం విశాలాయతశ్రోణీం తనుమధ్యాం యశస్వినీమ్.**
**దృష్ట్వైవ శుభసర్వాంగీం పవనః కామమోహితః,**

విశాలమైన కటిభాగముతో, సన్నని నడుముతో, లోక ప్రసిద్ధి చెందిన ఆ సర్వ శుభాంగిని చూసి పవనుడు కామమోహితుడైనాడు.

**స తాం భుజాభ్యాం దీర్ఘాభ్యాం పర్యష్వజత మారుతః,**
**మన్మథావిష్టసర్వాంగో గతాత్మా తామనిందితామ్.**

మన్మథ వికారపీడితుడైన వాయువు తన అతి పొడవైన బాహువులతో విశుద్ధ అయిన ఆమెను ఆలింగనం చేసుకున్నాడు.

**సా తు తత్రైవ సంభ్రాంతా సువ్రతా వాక్యమబ్రవీత్,**
**ఏకపత్నీవ్రతమిదం కో నాశయితుమిచ్ఛతి.**

ఆ సంఘటనకు సంభ్రమమును పొందినది ఆమె. వ్రతదీక్షా పరురాలైన ఒక్కనికి మాత్రమే పత్నినై ఉన్న నా వ్రతమును ఎవడు పాడు చేయ దలచినాడు?

**అంజనాయా వచః శ్రుత్వా మారుతః ప్రత్యభాషత,**
**న త్వాం హింసామి సుశ్రోణి! మా భూత్తే మనసో భయమ్.**

అంజన యొక్క ఆ మాటలను విన్న ఆ మారుతి "సుందరి ! నిన్ను శారీరికముగా చేరి బాధించను. నీకు మనస్సు లో భయమక్కరలేదు.

**మనసాఽస్మి గతో యత్త్వాం పరిష్వజ్య యశస్విని!**
**వీర్యవాన్ బుద్ధిసంపన్నస్తవ పుత్రో భవిష్యతి.**

నిన్ను కేవలం మనసా ఇష్ట పడ్డాను. కారణం నీకు మహా వీర్యవంతుడు, బుద్ధిమంతుడు అయిన కుమారుడు జన్మిస్తాడు.

**మహాసత్త్వో మహాతేజా మహాబలపరాక్రమః,**
**లంఘనే ప్లవనే చైవ భవిష్యతి మయా సమః.**

గొప్ప అంతస్సత్త్వము కలవాడు, గొప్ప తేజస్సు కలవాడు, గొప్ప బల పరాక్రమములు కలవాడు. ఎంత దూరములనైనను దాటుటలో, ఎగురుటలో నాతో సమానమైనవాడవుతాడు.

**ఏవముక్తా తతస్తుష్టా జననీ తే మహాకపే!,**
**గుహాయాం త్వాం మహాబాహో ! ప్రజజ్ఞే ప్లవగర్షభ!.**[1]

అని చెప్పగా ఓ మహా కపి! నీ తల్లి సంతుష్టురాలు అయ్యింది. ఓ కపి శ్రేష్ఠ! ఆ గుహలో నీకు జన్మ నిచ్చింది. అని జాంబవంతుడు హనుమ జన్మవృత్తాంతాన్ని ముగించాడు.

1. శ్రీమద్వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ - 35-14

**హనుమ జన్మవృత్తాంతంలో వాయుదేవ ప్రసక్తిలో రహస్యం**

ఈ హనుమ జన్మ వృత్తాంతములో రామాయణములోనే కాక ఇతర పురాణాది గ్రంథములలో కూడా వాయుదేవుని ప్రస్తావన ఉన్నది. అంజనా కేసరీ దంపతుల తనయుని విషయమున వాయువు యొక్క ప్రమేయము ఆధునికులకు విడ్డూరముగా తోచవచ్చును. కానీ ధర్మశాస్త్రము, వైదిక సంప్రదాయము తెలిసిన వారికి అది అబ్బురమును కలిగించదు.

వైదికక్రమములో జరుగు వివాహమందు ఉన్న మంత్రములను నిశితముగా పరిశీలిస్తే కన్యకగా నున్నప్పుడు వధువును సోముడు, గంధర్వుడు, అగ్ని రక్షిస్తారు. ఆమె రక్షకులు కనుక వారిని ఆ కన్యకకు పతులు అని చెప్పుట ఒప్పినది. రక్షించువాడు పతి అను అర్థమున. అట్లే వివాహ సమయమున ఆ కన్యకను ఆమె భర్తకు ఇచ్చు సమయమున చదువు మంత్రములలో గృహిణిగా ఆమెను రక్షించు బాధ్యతను అగ్నికి, భగునికి , అర్యమునికి, సవితృనికి ఇతర అదిత్యులకు, వాయువునకు, ప్రజాపతికి, విష్ణువునకు, ఇంద్రునకు తదితరులకు అప్పగించెదరు. అలా అప్పగింపబడిన ఆ కన్యక గృహిణీత్వమును, ఆమెను రక్షించు పతులు ఆయా సమయములందు కాపాడుతూంటారు. అలా అప్పగించే వేళలో పాణిగ్రహణసమయాన చదివే మంత్రములలో ఒకటి ..

**“య ఏతి ప్రదిశస్సర్వా దిశోమ పవమానః,**
**హిరణ్య హస్త ఐరమ్మస్సత్వా మన్మనసం కృణోతు.”**

తనను కొలిచే వారికి ఇవ్వటానికి చేతిలో బంగారమును ధరించి అన్ని దిక్కులలో, విదిక్కులలో సంచరించుచూ అగ్నికి స్నేహితుడైన వాయువు నిన్ను నా యందు మనస్సును కలిగిన దానినిగా చేయు గాక! అని వరుడు చదివే మంత్రమిది.

ఈ మంత్రములో చెప్పబడిన విధంగా అంజనా కేసరుల పుత్రుడు సమస్తలోకపూజ్యుడు, సర్వదేవ వంద్యుడు, అనంత శక్తిసంపన్నుడు, అమేయ బలపరాక్రమవంతుడు పుడతాడు అని తెలిసి ఆ శిశువు తన శక్తిని కలిగి ఉండాలి అనే భావనతో వేద ధర్మానుసారమే హనుమజ్జననపర్యంతం వాయువు ఆమెకు రక్షా కవచమై, వలయమై నిలిచాడు. దానినే ఆలింగనముగా వర్ణించుట జరిగింది. దేవతల సమాగమము మానవుల సమాగమము వంటిది కాదు. వారు శరీరము పట్ల ప్రీతి చూపు వారు కారు. వారు తలచుకున్నచో కేవలం చూపుల వలననే సంతానము అనుగ్రహించ గల ప్రభావము కలవారు. వాయువు అటువంటి వాడే. అది భౌతికకామము అనుకొనరాదు. దేవతలకు గర్భధారణము అనేది చెప్పబడలేదు. తలచుకొన్నంతనే సంతానము కలగటం సామాన్య విషయం. అలాగే దేవతలు అనుగ్రహించినప్పుడు సద్యః జననం అనేది కూడా సామాన్య విషయమే. అలాగే క్షేత్రము (జన్మ నిచ్చు స్త్రీ) మానవకాంతాయో లేక జంతువో అయితే గర్భమునూ ధరించవచ్చును.

ఒక కొండ ఉపరితలమునకు వెళ్ళి నిల్చున్నపుడు వీచే గాలికి ఎవరి వస్త్రములైనా ఎగురిపోవుట సహజము. ఆ సమయమున గాలి వారిని చుట్టుముట్టుట, ఆ గాలి శబ్దము చెవిలో ప్రవేశించుట సహజము. అలా చుట్టుముట్టుట ఆలింగనముగా చెప్పుట రూపకాలంకార ప్రీతి. ఆపైన సందేహమును వాయుదేవుడు తీర్చనే తీర్చాడు. అంతర్గత రహస్యమును వేదమంత్రము చెప్పనే చెబుతున్నది.

3. ఇక శ్రీమద్వాల్మీకి రామాయణంలోని ఉత్తరకాండలో శ్రీరామచంద్రప్రభువు అగస్త్యమహర్షిని హనుమ వృత్తాంతం వివరించమని చెప్పినపుడు మహర్షి ఆ వృత్తాంతాన్ని ఇలా వర్ణిస్తాడు.

**రాఘవస్య వచః శ్రుత్వా హేతుయుక్తమృషిస్తతః,**
**హనూమతః సమక్షం తమిదం వచనమబ్రవీత్.**[1]

రాఘవుని యుక్తియుక్తమైన మాట విన్న తర్వాత ఆ అగస్త్య ఋషి హనుమంతుని సమక్షంలోనే ఇలా అన్నాడు.

**సూర్యదత్తవరస్స్వర్ణః సుమేరుర్నామ పర్వతః,**
**యత్ర రాజ్యం ప్రశాస్త్యస్య కేసరీ నామ వై పితా.**
**తస్య భార్యా బభూవేష్టా అంజనేతి పరిశ్రుతా,**
**జనయామాస తస్యాం వై వాయురాత్మజముత్తమమ్.**[2]

సూర్యుని చేత వరాలు పొందిన 'సుమేరు' అనే పర్వతముంది. అక్కడ హనుమ తండ్రి అయిన 'కేసరి' అనే పేరుగల వానరవీరుడు రాజ్యమేలుతుండేవాడు. అతనికి ఇష్టురాలైన 'అంజనా' అని ప్రఖ్యాతి కలిగిన భార్య ఉండేది. ఆమె యందు వాయుదేవుడు తనకనురూపుడూ ఉత్తముడూ అయిన పుత్రుని పొందాడు. అతడే హనుమ.

(శ్రీమద్వాల్మీకిరామాయణంలో వర్ణించబడిన సుమేరు పర్వతం 'వేంకటాచలమే' **"మేరుపుత్రం మహారణ్యం వేంకటాచలసంజ్ఞకమ్"** అని మేరుపర్వత పుత్రుడు వేంకటుడని, సుమేరుడనీ పేర్లు కలవాడు. ఆ సుమేరుడు శేషుని అంశతో పుట్టినవాడు. పర్వతస్వరూపం ఋషులకు, దేవతలకు ముక్తులకు బంగారువర్ణంలో కనిపిస్తుంది అని వేంకటాచలమాహాత్మ్యం వివరిస్తున్నది.)

ఇలా శ్రీమద్వాల్మీకి రామాయణంలో మూడు సందర్భాలలో హనుమ జననీ–జనకుల గురించిన వర్ణన ఉంది. కాని జన్మస్థలం గురించి మాత్రం వర్ణించబడలేదు. ఉత్తరకాండను శ్రీమద్వాల్మీకి రామాయణంలోని అంతర్భాగమే అని ఒప్పుకునేవారికి ఈ పై ప్రమాణం పరమప్రమాణం కాగలదు. అంటే సుమేరు పర్వతం హనుమ జనకుడు అయిన వానరవీరుడు 'కేసరి' పాలించే అతి విశాలమైన వానర రాజ్యంలో భాగంగానే ఉండేది అని పై ప్రమాణాన్ని బట్టి తెలుసుకోవచ్చు. బ్రహ్మాండపురాణం– శ్రీవేంకటాచలమాహాత్మ్యంలో చెప్పబడిన విధంగా కేసరి భార్య అంజనాదేవి ఈ ప్రాంతంలో తపస్సు చేసి అతులితబలధాముడైన హనుమను కన్నది అని చెప్పబడింది. స్కందపురాణం లో అయితే మతంగమహర్షి ఉపదేశానుసారం అంజనాదేవి ఈ తిరుమల గిరులలోని ఆకాశగంగ వద్ద తపస్సు చేసి హనుమంతునికి జన్మనిచ్చింది అని ఉన్నది. ఇతిహాస పురాణములలోని ఈ సందర్భములనన్నింటినీ సమన్వయదృష్టిలో చూడవలెనే కానీ ఖండనదృష్టితో కానీ నిరాకరించే దృష్టితో కానీ చూడరాదు. కారణం వందల వేల సంవత్సరాల ప్రమాణాలను కాదనాలంటే మన నూరుసంవత్సరాల జీవితంలో మాట్లాడటం నేర్చుకున్న పది పదిహేను లేక ఇరవై సంవత్సరాల అనుభవం సరిపోకపోవచ్చు.

ఇక వ్యాసవిరచితమైన మహాభారతంలో భీమునితో సంభాషించే సందర్భంలో

**అహం కేసరిణః క్షేత్రే వాయునా జగదాయుషా,**
**జాతః కమలపత్రాక్ష హనూమాన్నామ వానరః.**[3] అని

తాను వాయుదేవుని అనుగ్రహంతో కేసరి క్షేత్రమందు పుత్రునిగా జన్మించినట్లు హనుమ స్వయంగా తెలుపుతాడు.

ఇలా శ్రీమద్వాల్మీకి రామాయణంలో గాని, వ్యాసమహాభారతంలో కాని హనుమ జననీ–జనకుల గురించిన వర్ణన, వాయుదేవుని ప్రస్తావన కూడా స్పష్టంగా కనబడుతున్నాయి కాని ఆయన జన్మస్థలం గురించి ఎక్కడా లేదు.

కాని ఆంజనేయస్వామి జన్మస్థలం గురించి 'భవిష్యోత్తర' 'వరాహ' 'బ్రహ్మాండ' 'వామన' స్కాందాది అనేక పురాణాల్లో సుస్పష్టమైన వర్ణన ఉంది.

పురాణాల్లో హనుమంతుని జన్మస్థలాన్ని వర్ణించే శ్లోకాలు తి.తి. దేవస్థానం వారు మరియు జియ్యరు ఎడ్యుకేషనల్ ట్రస్టువారు ప్రచురించిన వేంకటాచలమాహాత్మ్యంలో సుస్పష్టంగా కనబడుతున్నాయి. కాని ఆ శ్లోకాలు ఆయా పురాణాల ఇప్పటి ముద్రిత ప్రతులలో కనిపించడం లేదు. ప్రాచీనకాలంలో తాళపత్రాది రూపంలో కొన్ని వేల సంవత్సరాలు భద్రపరచబడిన పురాణసాహిత్యంలో పైన ఉదహరించిన శ్లోకాలు తప్పకుండా ఉండి ఉంటాయి కాబట్టి భగవద్రామానుజులు శ్రీవేంకటాచలమాహాత్మ్యంలో అప్పుడు లభ్యమయిన ఈ పురాణ సాహిత్యాన్ని ప్రమాణంగా తీసుకొని ఏడు కొండలపైన వెలసిన మూర్తి విష్ణుస్వరూపమే కాని మరో రూపం కాదని సుస్పష్టంగా నిర్ధారించారు. ఇదంతా శ్రీ వేంకటాచలమాహాత్మ్యంలో స్పష్టంగా వర్ణించబడ్డది. ఇప్పుడు హనుమజ్జన్మస్థల నిర్ధారణలో అదే గ్రంథం నుండి గ్రహించిన పురాణ శ్లోకాలను ప్రమాణాలుగా స్వీకరించడం జరిగింది. కాబట్టి ఈ శ్లోకాలను హనుమజ్జన్మ నిర్ధారణలో ప్రమాణాలుగా స్వీకరించాలే గాని, ఇప్పుడవి ఆయా పురాణగ్రంథాల్లో లభ్యం కావడంలేదు కాబట్టి పురాణ సాహిత్యంలో లేనివి కేవలం స్వకపోలకల్పితాలు మరియు హనుమజ్జన్మస్థల నిర్ధారణ కోసమే క్రొత్తగా సృష్టించబడ్డవి అని చెప్పడం ఏమాత్రం ఒప్పుకోదగ్గది కాదు.

**పురాణముల ప్రామాణికత –**

కోట వేంకటాచలం లాంటి ప్రసిద్ధులు అయిన చాలామంది భారతీయులు మరియు విదేశీయులూ అయిన చరిత్రకారులు భారతీయేతిహాస రచనలో పురాణాలను ప్రమాణాలుగా తీసుకున్నారు. వాటిలో కొన్నిటిని మాత్రమే ఇక్కడ ఉదహరిస్తున్నాం.

(1) బిమ్లా చరణ్ లా (Bimla Churn Law)

(2) ఆచార్య బలదేవ ఉపాధ్యాయ్ 'పురాణ్ విమర్శ్'

(3) వాసుదేవశరణ్ అగ్రవాల్ – మార్కండేయ పురాణం ఏక్ సాంస్కృతిక్ అధ్యయన్

(4) కోట వేంకటాచలం 'అగ్నివంశపు రాజులు'

(5) ఎమ్.ఎన్. దత్ – The Agni Puranam

(6) డా॥ సావిత్రి సక్సేనా . . . . Geographical Survey of the Puranas.

(7) సి.ఆర్. కృష్ణమాచార్యులు – The cradle of Indian History.

(8) పి.వి. కాణే – Histyory of Dharmashastra

(9) 'కళ్యాణ్' పత్రిక వారి పురాణ్ కథాంక్

(10) బి.బి. లాల్ – Rama

(11) ఎన్.ఎల్. దే – (N.L. Dey)

(12) బి.సి. లా - (B.C. Law)

(14) డి.సి. సిర్కర్ - (D.C. Sircar) Studies in the Geography of Ancient and Medieval India

(15) పుష్కర్ భట్నాగర్ – Dating the era of Lord Rama

(16) సరోజ్ బాలా, అశోక్ భట్నాగర్, కుల్‌భూషణ్‌మిత్ర – वैदिकयुग एवं रामायण काल की ऐतिहासिकता

(17) బి.బి. లాల్ – Excavations at Sringaverapura

(18) డా. ఎచ్.సి. రాయ్‌చౌదరి – Studies of Indian Antiquities.

**విదేశీయులైన చరిత్రకారులు**

(1) కన్నింఘమ్ – (Cunningham, A - Bhilsa Topes. Geography of Ancient India

(2) Fergussion - History of Kashmir

(3) Rapson E.J. - Ancient India

(4) Sunith. V. - Early History of India



**కృతజ్ఞతలు**

ఈ విస్తృత పుస్తకం రూపుదిద్దుకోవడంలో తోడ్పడిన పండితపరిషత్తు సభ్యులకు మరియు శ్రీ జమ్ములమడక లక్ష్మీశ్రీనివాస్, (అసిస్టెంట్, వి.సి. పేషి, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం) డా॥ ఎం. దత్తాత్రేయ శర్మ, (అధ్యాపకులు, శిక్షావిభాగం, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం), డా॥ గంగిశెట్టి లక్ష్మీనారాయణ (తెలుగు అధ్యాపకులు, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం), డా॥ టి. శ్రీ తేజ (ఆగమ అధ్యాపకులు, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం), ప్రసిద్ధ చిత్రకారులైన శ్రీ కూచి గారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ శ్రీహనుమ జన్మస్థలాన్వేషణ మహాయజ్ఞంలో పాలుపంచుకున్న ప్రతివ్యక్తికీ సర్వదేవాత్మకుడైన శ్రీ ఆంజనేయస్వామి వారి కృపాకటాక్షాలు తప్పకుండా ఉంటాయని ఆశిస్తూన్నాము.



తిరుపతి **ఆచార్య విరివెంటి మురళీధర శర్మ**

20-12-2021 ఉప-కులపతులు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం

కపిలతీర్థంలో అంజన, కేసరి దంపతుల పుణ్యస్నానాలు



# 1. పురాణముల ప్రాచీనత మరియు ప్రామాణికత

**- ఆచార్య విరివెంటి మురళీధర శర్మ**

భగవంతుని నిఃశ్వాసరూపాలైన వేదాలు భారతీయుల జీవన స్రవంతికి, ధర్మోద్ధరణకు, తత్త్వార్థదర్శనానికి మూలకందాలు. అవి పరమనిగూఢమైనవై సామాన్యులకు దురవగాహమైనవి. అలాంటి మహత్తరమైన వేదాలు పురాణాల్లో పోషింపబడుతున్నాయి.

అలాంటి వేదముల సారసర్వస్వములుగ అవతరించిన గ్రంథత్రయమే రామాయణ-భారత-భాగవతాలు. ఇవి భారతీయ సనాతన సంస్కృతికి ఆకరాలుగా ఉన్నాయి. **'ఇతిహాస పురాణాభ్యాం వేదం సముపబృంహయేత్'** అని అందుకే అన్నారు. భారతీయుల జనజీవన విధానాన్ని, సంస్కృతి స్వరూప-స్వభావాలను సమగ్రంగా కళాత్మకంగా చిత్రీకరించే మన పురాణాలు భారతీయసంస్కృతికి విశ్వకోశాలు.

ఇలాంటి మహత్తరమైన పురాణాలను ఇతర శాస్త్రాల సహాయంతో అర్థం చేసుకునే విజ్ఞానాన్ని సంపాదించుకున్న అధికారే పురాణాలను చదివి చెప్పడానికి అర్హుడు. అంతే కాని "జ్ఞానలవదుర్విదగ్ధుడు" పురాణపఠనానికి కూడా అర్హుడు కాడు. వేదార్థం తెలుసుకోవాలంటే షట్ఛాస్త్రాల జ్ఞానమెలా అవసరమో అలాగే పురాణాలను అర్థం చేసుకోవడానికి జ్యోతిషాదిశాస్త్రాల జ్ఞానం అవసరం.

పురాణాల ప్రభావం భారతీయ జనజీవన స్రవంతిలో అడుగడుగునా, విడదీయలేనంతగా అల్లుకుపోయింది. భారతీయ సనాతన ధర్మసౌధానికి వేదం పునాది అయితే మన స్మృతి-పురాణ-ఇతిహాసాలు (మూల) ఆధారస్తంభాలు. మూలాధారస్తంభాలుగా స్మృతి- పురాణ-ఇతిహాసాలు లేనట్లయితే సనాతనధర్మభవనం ఇలా సుస్థిరంగా నిలిచేది కాదు.

**"శ్రుతి-స్మృతి పురాణానామాలయం కరుణాలయం"** అంటూ మనం భగవత్పాదశంకరులను ప్రార్థిస్తుంటాం.

**వేదముల ఉపబృంహకములుగా పురాణాలు**

> **ఇతిహాస పురాణాభ్యాం వేదం సముపబృంహయేత్,**
> **బిభేత్యల్పశ్రుతాత్ వేదో మామయం ప్రహరిష్యతి.**[1]

ఇతిహాస-పురాణాల ద్వారా వేదార్థం స్పష్టమై వ్యాపకంగా తెలియబడుతుంది. **పురాణాది జ్ఞానం లేనివాడు వేదానికి అర్థం చెబితే తనను సరిగా అర్థం చేసుకోలేడని వేదమాత భయపడుతుంది.** పురాణం అంటే "ప్రాచీనమైనది" అని అర్థమే కాక "పాతదైనా ఎప్పటికీ క్రొత్తదిగానే ఉండేది" (పురాఽపి నవం పురాణం) అనే భావం కూడా ధ్వనిస్తోంది.

---

1. పద్మపురాణం - సృష్టిఖండం - 2-51

శతపథబ్రాహ్మణం, గోపథబ్రాహ్మణం, బృహదారణ్యకోపనిషత్తు లాంటి వేదభాగాలు పురాణాల మాహాత్మ్యాన్ని ప్రశంసిస్తున్నాయి.

**స యథాఽఽర్ద్రైంధాగ్నేరభ్యాహితాత్ పృథగ్ధూమా**
**వినిశ్చరన్త్యేవం వా అరేఽస్య మహతో భూతస్య నిఃశ్వసిత-**
**మేతద్ యద్ ఋగ్వేదో, యజుర్వేదః, సామవేదోఽథర్వాంగిరస**
**ఇతిహాసః, పురాణం, విద్యా, ఉపనిషదః, శ్లోకాః,**
**సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యాన్యస్యైవైతాని నిఃశ్వసితాని.**[1]

తడిసిన ఇంధనంతో పుట్టిన నిప్పుతో పాటుగా పొగ కూడా వచ్చినట్లుగా, మహాభూతాత్మకమైన పరబ్రహ్మ నిశ్వాసము నుండే అన్నీ ఉద్భవించాయి. ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వాంగిరసం, ఇతిహాసం, పురాణం, విద్య, ఉపనిషత్తులు, శ్లోకాలు, సూత్రాలు, అనువ్యాఖ్యానాలు, వ్యాఖ్యలు - ఇలా అన్నీ ఆ పరమాత్మ నిఃశ్వాసాలే.

### పురాణాలు వేదశాస్త్రాలకంటే ప్రాచీనాలు

వేదశాస్త్రాల కంటే ప్రాచీనమైనది పురాణమని వాయుపురాణం చెబుతోంది.

**ప్రథమం సర్వశాస్త్రాణాం పురాణం బ్రహ్మణా స్మృతం.**
**అనంతరం చ వక్త్రేభ్యో వేదాస్తస్య వినిస్సృతాః,**[2]

(బ్రహ్మ అన్ని శాస్త్రముల కంటే ముందే పురాణాలను స్మరించాడు. తర్వాతనే ఆయన ముఖంనుండి వేదాలు ఆవిర్భవించాయి.) ఇంతేకాదు. **వేదాల్లో కన్పించని ఎన్నో విశేషాలు కూడా పురాణాల్లో ఉన్నాయని 'వాయుపురాణం' నొక్కి చెబుతోంది.**

**యన్న దృష్టం హి వేదేషు తత్సర్వం లక్ష్యతే స్మృతౌ,**
**ఉభయోర్యన్నదృష్టం హి తత్పురాణైః ప్రణీయతే.**
**యో విద్యాచ్చతురో వేదాన్ సాంగోపనిషదో ద్విజః,**
**న చేత్పురాణం సంవిద్యాన్నైవ స స్యాద్విచక్షణః.**[3]

### పురాణనిర్వచనం

**వాయుపురాణంలో**

**యస్మాత్ పురాహ్యనతీదం పురాణం తేన తత్ స్మృతమ్,**
**నిరుక్తమస్య యో వేద సర్వపాపైః ప్రముచ్యతే.**[4]

ప్రాచీనకాలంలో సజీవమైనది కాబట్టి దీన్ని పురాణమని అంటారు. దీని అర్థం తెలిసినవాడు అన్ని పాపాల నుండి విముక్తుడవుతాడు.

---

1. బృహదారణ్యకోపనిషత్తు - 2-4-10
2. వాయుపురాణం - 1-60,61
3. వాయుపురాణం, 1-199-1, పద్మపురాణం, Vol. 2, 50-2, శివపురాణం Vol. 1, 35
4. వాయుపురాణం - 1-1-55

**మహాభారతంలో**

**"పురాణసంహితాః పుణ్యాః కథా ధర్మార్థసంశ్రితాః"**[1]

(పురాణాల్లో వర్ణించబడిన కథలు ధర్మార్థప్రదాలు)

రామాయణ-మహాభారతాలలో ఇతిహాసాలు మరియు విష్ణు, వాయ్వాది అష్టాదశపురాణాలు పంచమవేదంగా పేర్కొనబడ్డాయి.

**"ఇతిహాసపురాణం చ పంచమో వేద ఉచ్యతే"**[2]

**"ఇతిహాసపురాణం పంచమం వేదానాం వేదః"**[3]

**ఇంకొక నిర్వచనం** - "పురా అపి నవం పురాణమ్" పురాతనమైనప్పటికినీ క్రొత్తదైనది పురాణం.

**మహత్త్వం** - "వేదములన్నీ పురాణాల్లోనే సదా ప్రతిష్ఠితములైనవి" అని నారద పురాణం. **"వేదాః ప్రతిష్ఠితాస్సర్వే పురాణేష్వేవ సర్వదా"**[4]

జనసామాన్యానికి వేదాలకంటే సులభమైన విద్య పురాణవిద్య. స్కందపురాణంలో పురాణాన్ని వేదముల ఆత్మగా వర్ణించారు.

**ఆత్మా పురాణం వేదానాం పృథగంగాని తాని షట్,**
**యచ్చ దృష్టం హి వేదేషు తద్దృష్టం స్మృతిభిః కిల. "**[5]
**వేదవన్నిఖిలం మన్యే పురాణార్థం ద్విజోత్తమాః,**
**వేదాః ప్రతిష్ఠితాస్సర్వే పురాణే నాత్ర సంశయః.**[6]

(ఓ బ్రాహ్మణోత్తములారా ! వేదార్థమంతా పురాణాల్లో ఉంది. వేదములన్నీ కూడా పురాణాల్లో పొందుపరచబడి ఉన్నాయి.)

నారదీయపురాణం ప్రకారం పురాణాలు సర్వవేదార్థసారాలు.

**"సర్వవేదార్థ సారాణి పురాణానీతి భూపతే"**[7]

**వేదాలు మరియు పురాణాలు**

వేదపురాణముల పారస్పరికసంబంధం మరియు వాటి ప్రామాణికతకు సంబంధించిన వివేచనం పురాణ గ్రంథాల్లో మరియు దర్శనగ్రంథాల్లో స్పష్టంగా లభ్యమవుతోంది. పురాణాల్లో వేదార్థంయొక్క ఉపబృంహణం

---

1. మహాభారతం, ఆదిపర్వం - 1-16
2. శ్రీమద్భాగవతం - 1-4-20
3. న్యాయదర్శనం, వాత్స్యాయనభాష్యం - 4-1-62
4. నారదపురాణం - ఉ. 24.18
5. స్కందపురాణం, అవంతీఖండం - 1-23
6. స్కందపురాణం, ప్రభాసఖండం - 2-90
7. నారదీయపురాణం - 1-9-97

ఎన్నో చోట్ల ప్రతిపాదించబడింది. ఈ విషయాన్ని సమర్థిస్తూ శ్రీ జీవగోస్వామి **"పూరణాత్ పురాణం" – "వేదార్థాన్ని పూరించేది పురాణ"**మని క్రొంగ్రొత్త నిర్వచనాన్ని చెప్పారు. కాబట్టి వేద-పురాణముల ఏకరసత మరియు అనన్యత దీనిద్వారా స్పష్టమవుతోంది.

వేదార్థోపబృంహణం లేక పూర్తి (పూరణం) అని పేర్కొన్న వ్యుత్పత్తిలభ్యమైన యుక్తివల్ల పురాణాలకు వేదత్వం సిద్ధిస్తోంది.

**"ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్".** ఇతి.

**"పూరణాత్ పురాణమితి చాన్యత్ర. న చావేదేన వేదస్య బృంహణం సంభవతి, న హి అపూర్ణస్య కనకవలయస్య త్రపుణా పూరణం యుజ్యతే.**[1]

**పురాణాలు వేదాలకు సమానములు**

పురాణాలు వేదాలకు సమానవైనవి అనడానికి కూడా ప్రమాణాలు ఉన్నాయి. స్కందపురాణంలోని ప్రభాస ఖండంలో ఇలా ఉంది.

**యదా తపశ్చచారోగ్రమమరాణాం పితామహః,**
**ఆవిర్భూతాస్తతో వేదాః సషడంగపదక్రమాః.**
**తతః పురాణమఖిలం సర్వశాస్త్రమయం ధ్రువమ్,**
**నిత్యం శబ్దమయం పుణ్యం శతకోటి ప్రవిస్తరమ్.**
**నిర్గతం బ్రహ్మణో వక్త్రాత్ – – – – –**[2]

(సృష్ట్యాదిలో బ్రహ్మ ఉగ్రమైన తపస్సు చేశాడు. తపః ఫలంగా షడంగములు, పద-క్రమాదులలో కూడిన వేదాలు ఆవిర్భవించాయి. ఆ తర్వాత సర్వశాస్త్రమయములైనవీ మరియు నిత్యశబ్దమయములు, పుణ్యదాయకములు, ఒక కోటి శ్లోకములతో కూడినవీ అయిన పురాణాలు ఆవిర్భవించాయి. ఈ పురాణాలు కూడా వేదాలతో సమంగా బ్రహ్మముఖాల నుండి ఉద్భవించాయి. )

"ఋగ్యజుస్సామాథర్వణాలను బ్రహ్మ తన చతుర్ముఖాలతో క్రమశః సృజించాడు. పంచమ వేదస్వరూపమైన ఇతిహాసపురాణాలని తన నాలుగు ముఖాలతో సృజించాడు" అని భాగవత పురాణం చెబుతోంది.

**ఇతిహాసపురాణాని పంచమం వేదమీశ్వరః,**
**సర్వేభ్య ఏవ వక్త్రేభ్యః సంసృజే సర్వదర్శనః.**[3]

**వేదాల్లో లభించని విషయాలు పురాణాల్లో లభిస్తాయి**

వేదాల్లో స్పష్టంగా లభించనిది పురాణాల నుండి గ్రహించవలె. వేదాలలో వర్ణించబడని నిజ ఏకాదశీవ్రతం

1. భాగవత సందర్భః - పుట 17
2. స్కందపురాణం, ప్రభాసఖండం - 2-3,4,5
3. భాగవతం - 3-12-39

పురాణోక్తం కాబట్టి గ్రాహ్యమే. అలాగే వేదాల్లో గ్రహసంచారం, కాలశుద్ధి, తిథుల క్షయ-వృద్ధి, పర్వాలు మొదలైన వాటిని నిర్ణయించలేదు. కాని, ఇతిహాస-పురాణాల్లో వీటిని పూర్వమే నిర్ధారించారు. వేదాల్లో లభించని విషయాలు స్మృతులలో లభిస్తాయి. వేద స్మృతులు రెండింటిలో లభించని విషయాల వర్ణన పురాణాల్లో లభ్యమవుతుంది. పరమేశ్వరుడు పార్వతితో "వేదార్థం కంటే పురాణార్థం ఎక్కువ విస్తృతమైందని నేను భావిస్తాను. కాబట్టి పురాణాల్లో వేదాలు చాలా చక్కగా ప్రతిష్ఠితాలయ్యాయి" అని అంటాడు.

**వేదార్థాదధికం మన్యే పురాణార్థం వరాననే,**
**వేదాః ప్రతిష్ఠితాః సర్వే పురాణేష్వేవ సర్వదా.**

**న వేదే గ్రహసంచారో న శుద్ధిః కాలబోధినీ,**
**తిథివృద్ధిక్షయో వాపి పర్వగ్రహవినిర్ణయః.**
**ఇతిహాసపురాణైస్తు నిశ్చయోఽయం కృతః పురా,**
**యన్న దృష్టం హి వేదేషు తత్సర్వం లక్ష్యతే స్మృతౌ,**
**ఉభయోర్యన్న దృష్టం హి తత్పురాణైః ప్రగీయతే.**[1]

ఇంకొక స్థలంలో -

**శ్రుతిస్మృతీ తు నేత్రే ద్వే పురాణం హృదయం స్మృతం,**
**శ్రుతిస్మృతిభ్యాం హీనోఽన్ధః కాణః స్యాదేకయా వినా.**
**పురాణహీనాద్ హృచ్ఛూన్యాత్కాణాంధావపి తౌ వరౌ,**[2]

శ్రుతి-స్మృతులు రెండు నేత్రములైతే పురాణం ఒక హృదయం. ఒక కన్ను లేనివాడు కాణుడైతే రెండు కళ్ళు లేనివాడు అంధుడు. కాని పురాణజ్ఞానం లేనివాడు హృదయం లేని వాడు. హృదయం లేనివాని కంటే ఈ ఇరువురే ఉత్తములు.

మహాభారతం పురాణమెలా వేదోపబృంహకమౌతుందో ఒక చిన్న వాక్యంలోనే చాలా స్పష్టంగా చెబుతోంది. **పురాణరూపియైన పూర్ణచంద్రుడు శ్రుతి యొక్క వెన్నెలను ప్రకాశింపచేస్తున్నాడు.**

**"పురాణపూర్ణచంద్రేణ శ్రుతిజ్యోత్స్నాః ప్రకాశితాః"**[3]

**పురాణాల ప్రామాణికత**

వేదాలు స్వతః ప్రమాణాలు. పురాణాల ప్రామాణికత గురించి దర్శనకారులు ప్రత్యేకంగా వివేచించారు. వాత్స్యాయనరచిత న్యాయభాష్యంలో వాత్స్యాయనుని అభిప్రాయం ఇలా ఉంది.

1. నారదపురాణం - ఉత్తరార్ధః, అధ్యా - 24-8-18
2. స్కందపురాణం - కాశీఖండం - 4-1-2-97
3. మహాభారతం, 1-1-86

**"య ఏవ మంత్రబ్రాహ్మణస్య ద్రష్టారః ప్రవక్తారశ్చ తే ఖల్వితిహాసపురాణస్య ధర్మశాస్త్రస్య చేతి"[1]**

(మంత్ర బ్రాహ్మణద్రష్టలు మరియు ప్రవక్తలూ అయిన ఋషిమునులు ఇతిహాసపురాణాలకు కూడా ద్రష్టలు వ్యాఖ్యాతలూనూ.)

**భగవత్పాదశంకరుల అభిప్రాయం.**

**"సమూలమితిహాసపురాణమ్"[2]** – ఇతిహాసపురాణాలు సమూలాలు, నిర్మూలాలు కావు. అంటే ఆధారాలతో కూడుకున్నవి. ఆచార్య శంకరులు పురాణాల్లోని శ్లోకాలను **'స్మృతిశ్చ భవతి'** అని చెప్పి ఉద్ధరించారు. అంటే ఆచార్యులు పురాణాల ప్రామాణికతను స్మృతికోటిలో చేర్చి ప్రమాణీకరిస్తున్నారు.

## పురాణాలు పెట్టిన పేరు – భారతదేశం

ఈ విషయంలో అన్ని పురాణాల్లో కూడా ఒకే అభిప్రాయం కనబడుతోంది. స్పష్టంగా భరతుని పేరునుండి 'భారతం' అనే పేరు ప్రసిద్ధమయింది. కానీ ఈ భరతుడెవరు ? ప్రాచీననిరుక్తిని అనుసరించి స్వాయంభువ మనువు పుత్రుడు ప్రియవ్రతుడు. అతని పుత్రుడు నాభి. నాభి పుత్రుడు ఋషభుడు. అతనికి కలిగిన వందమంది పుత్రులలో జ్యేష్ఠుడు భరతుడు రాజసింహాసనాన్ని అధిష్ఠించాడు. అజనాభమని పూర్వకాలంనుండి పిలవబడే భారతవర్షం భరతునికాలం నుండి భారతవర్షంగా ప్రసిద్ధి చెందిందని పురాణాలు ఘోషిస్తున్నాయి. దుష్యంతుని పుత్రుడైన భరతుని పేరుతో భారతదేశమని పేరు ప్రసిద్ధి చెందిందని చెప్పడం అప్రామాణికం.

(క) **ఋషభాత్ భరతో జజ్ఞే యో వీరః పుత్రశతాగ్రజః,**
**సోఽభిషిచ్యాథ భరతం పుత్రం ప్రావ్రాజ్యమాస్థితః.**
**హిమాహ్వం దక్షిణం వర్షం భరతాయ న్యవేదయత్,**
**తస్మాత్తద్ భారతం వర్షం తస్య నామ్నా విదుర్బుధాః.[3]**

(ఋషభుని నూరుగురు పుత్రులలో అగ్రజునిగా భరతుడు జన్మించాడు. ఆ ఋషభుడు భరతుని రాజ్యాభిషిక్తుని చేసి పరివ్రాజకుడయ్యాడు. అతడు మంచుతో ఉన్న దక్షిణ భాగాన్ని భరతునికి పాలించమని ఇచ్చాడు. అందువల్ల భరతుని పేరుతో భారతవర్షమయిందని విద్వాంసులు తెలుసుకున్నారు.)

(ఖ) **భరతస్తు మహాభాగవతో యదా**
**భగవతావనితల పరిపాలనాయ సంచింతితస్తదనుశాసనపరః,**
**పంచజనీం విశ్వరూపదుహితరముపయేమే . . . .**
**అజనాభం నామైతద్ వర్షం భారతమితి యత ఆరభ్య వ్యపదిశంతి.[4]**

---

1. పాత్రచయాన్తానుపపత్తేశ్చ ఫలాభావః – న్యాయసూత్రం (4-1-62) పై వాత్స్యాయనభాష్యం
2. ఋషీణామపి మంత్రబ్రాహ్మణదర్శినాం సామర్థ్యం నాస్మదీయేన సామర్థ్యేనోపమాతుం యుక్తమ్. తస్మాత్ సమూలమితిహాస పురాణమ్ ఇతి" – శారీరకభాష్యమ్ 1-3-33
3. మార్కండేయపురాణం – 53-39,40, వాయుపురాణం – 33-51,52
4. భాగవతం 5-7-1-3

(మహాభాగవతుడైన భరతుడు భగవంతునిచేత భూమండలపరిపాలనకోసం నియోగింపబడినవాడై భగవదాజ్ఞాబద్ధుడై విశ్వరూపుని కుమార్తె అయిన పంచజనిని వివాహమాడాడు. అప్పటి నుండి అజనాభమనే పేరున్న ఈ భారతవర్షం భారతమని కీర్తించబడుతోంది.)

## పురాణాల్లో వైజ్ఞానికవిషయాలు

### వాస్తుశాస్త్రం

మత్స్యపురాణంలో (అ.252-253) విష్ణు ధర్మోత్తరపురాణంలో (ద్వితీయభాగం - అ.29, తృతీయభాగం అ. 94-95 అగ్నిపురాణం (అ. 93, 104-106)లో వాస్తుశాస్త్ర విశేషాలు వర్ణించబడ్డాయి.

**శిల్పశాస్త్రం** - పురాణాల్లో అష్టమవసుపుత్రుడైన విశ్వకర్మ సమస్త శిల్పశాస్త్రాలకు మరియు కళలకు ఆచార్యుడు గాబడ్డాడు.

**విశ్వకర్మా ప్రభాసస్య పుత్రః శిల్పీ ప్రజాపతిః,**
**ప్రాసాదభవనోద్యాన ప్రతిమాభూషణాదిషు,**
**తడాగారామకూపేషు స్మృతః సోఽమరవర్ధకః.**[1]

మత్స్య, విష్ణుధర్మోత్తరపురాణాల్లో శిల్పశాస్త్రం విపులంగా వర్ణించబడ్డది.

**చిత్రశాస్త్రం** - పురాణాల్లో చిత్రశాస్త్రానికి సంబంధించిన విషయాలు విస్తృతంగా వర్ణించబడ్డాయి. విష్ణు ధర్మోత్తరపురాణం తృతీయ ఖండంలోని ప్రథమద్వితీయాధ్యాయాల్లో అలాగే 35 అధ్యాయం నుంచి 46 అధ్యాయం వరకు దేవతలు, ఋషులు, గంధర్వులు, పశు-పక్ష్యాది-ఉద్యానాది ప్రాకృతికదృశ్యాలు - వాటి ఆకార-ప్రాకారాలు వాటి రచనావిధి, వివిధ రంగుల (వర్ణాల) ఉపయోగవిధి మొదలగునవి వర్ణించబడ్డాయి.

### స్థాపత్యశాస్త్రం (ప్రతిమాశాస్త్రం)

ఉపాస్యదేవతలు లేక అర్చనీయదేవతల విగ్రహాల లక్షణాలు, ఆకారాలు, కొలతలు మరియు తయారు చేసే పద్ధతులు మొ॥నవి ఈ శాస్త్రంలో వర్ణింపబడతాయి. విష్ణుధర్మోత్తరపురాణంలో (3-అ. 44-85, అ. 96) అగ్నిపురాణంలో (అ. 44-55) మత్స్యపురాణంలో (అ. 285-263) స్థాపత్యశాస్త్రానికి సంబంధించిన ఎన్నో ముఖ్యమైన విషయాలు వర్ణించబడ్డాయి.

### పురాణాల్లో భారతవర్షం (భరతభూమి) యొక్క భౌగోళికవిశేషాలు

భారతవర్షం తొమ్మిది విభాగాలుగా పురాణాల్లో వర్ణింపబడింది. ఈ విభాగాలు నేటికీ ద్వీపాలుగా తెలుసుకోవచ్చు.

---

1. మత్స్యపురాణం - 5-27-28, విష్ణుపురాణం - 1-15-118-25, బ్రహ్మపురాణం-1-153-159. వాయుపురాణం-2-5-28-30

**భారతస్యాస్య వర్షస్య నవ భేదాన్ నిబోధ మే,**
**సముద్రాన్తరితా జ్ఞేయాస్తే త్వగమ్యాః పరస్పరమ్.**
**ఇంద్రద్వీపః కశేరూమాన్ తామ్రపర్ణీ గభస్తిమాన్,**
**నాగద్వీపస్తథా సౌమ్యో గాంధర్వో వారుణస్తథా.**
**అయంతు నవమస్తేషాం ద్వీపః సాగరసంవృతః,**
**యోజనానాం సహస్రం వై ద్వీపోఽయం దక్షిణోత్తరాత్.**[1]

ఈ ద్వీపాల యొక్క సంభావితమైన ఆధునికనామాలు ఇలా ఉన్నాయి.

(1) ఇంద్రద్వీపం - అండమాన్ ద్వీపం

(2) తామ్రపర్ణీ ద్వీపం - శ్రీలంక

(3) నాగద్వీపం - నికోవార్ (నికార్గ్వా)

(4) వారుణద్వీపం - బోనియో

**అయం తు - భారతవర్షం, నవమస్తేషాం** - ఈ ద్వీపాల్లో తొమ్మిదవ ద్వీపం భారతదేశం.

భారతదేశం కుమారద్వీపం పేరుతో రాజశేఖరుని కావ్యమీమాంస (17 అధ్యాయం)లో, వామనపురాణంలో (13-59) స్కందపురాణంలో కుమారీఖండంలో కూడా పేర్కొనబడింది.

**పురాణాల్లో భారతదేశంలోని పర్వతాలు**

**పర్వతాలు** - పురాణాల్లో ఏడు పర్వతాలు చాలా స్థలాల్లో వర్ణించబడ్డాయి. అవి (1) మహేంద్రపర్వతం (2) మలయపర్వతం (3) సహ్యపర్వతం (4) శుక్తిమాన్‌పర్వతం (5) ఋక్షపర్వతం (6) వింధ్యపర్వతం (7) పారియాత్రపర్వతం. ఈ పర్వతాలన్నీ ఇప్పటికీ వేరువేరు పేర్లతో గుర్తింపబడి ఉన్నాయి.[★]

**సప్త చాస్మిన్మహావర్షే విశ్రుతాః కులపర్వతాః,**
**మహేంద్రో మలయః సహ్యః శుక్తిమాన్ ఋక్షవానపి.**
**వింధ్యశ్చ పారియాత్రశ్చ ఇత్యేతే కులపర్వతాః.**[2అ]
**మహేంద్రో మలయః సహ్యః శుక్తిమాన్ ఋక్షపర్వతః,**
**వింధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైవాత్ర కులాచలాః.**[2ఆ]
**మహేంద్రో మలయః సహ్యః శుక్తిమాన్ ఋక్షమాన్ గిరిః,**
**వింధ్యశ్చ పారియాత్రశ్చ గిరయః శాంతిదాస్తు తే.**[2ఇ]

---

1. మార్కండేయపురాణం-54-5-7, మత్స్యపురాణం-114-7-9, వాయుపురాణం-1-45-78-80, అగ్నిపురాణం-219-54-56

★ (i) మార్కండేయపురాణ్ - ఏక్ సాంస్కృతిక్ అధ్యయన్ - వాసుదేవశరణ్ అగ్రవాల్, పుటలు 143-146.
(ii) పురాణవిమర్శ్ - ఆచార్య బలదేవ ఉపాధ్యాయ, పుటలు 341 - 342.

2. అ. మత్స్యపురాణం - 114-17,18 ఆ. మార్కండేయపురాణం - 54-10,11 ఇ. అగ్నిపురాణం - 219-57,58

**మహేంద్రపర్వతం** – ఉడిశా రాష్ట్రం నుంచి ప్రారంభమయ్యే పూర్వీఘూటీ పర్వతశృంఖల యొక్క ప్రాచీననామం. నేటికీ గంజాంలో ఈ పర్వతం "మహేంద్రమలై"గా వాడుకలో ఉంది. పరశురాముడు ఈ పర్వతంపై తపస్సు చేశాడని ప్రతీతి.

**మలయపర్వతం** – దక్షిణ భారతదేశంలోని పర్వతాలకు ప్రాచీనమైన పేరు 'మలయం'. అన్నామలై, ఏలామలై మొదలైనవి. ఇక్కడ తూర్పు–పశ్చిమ కనుమలు పరస్పరం కలుసుకొని ఒక వంకరరేఖగా ఆకారాన్ని సంతరించుకుంటాయి.

**సహ్యాద్రిపర్వతం** – ఉత్తర దిక్కు నుంచి దక్షిణం వరకు వ్యాపించిన పశ్చిమ కనుమ వరకు వ్యాపించిన ప్రసిద్ధమైన పర్వతశృంఖల. నేటికీ ఇది మహారాష్ట్ర – కర్ణాటక రాష్ట్రాల్లో ఇదే పేరుతో పిలవబడుతోంది.

**శుక్తిమాన్‌పర్వతం** – సహ్యాద్రియొక్క ఉత్తర భాగానికి కొంచెం ముందునుంచి తూర్పు దిక్కుకు వ్యాపించిన పర్వతం. ఈ పర్వత భాగంలో భాన దేశం యొక్క చిన్న చిన్న పర్వతాలు, అజంతా ప్రదేశం, హైదరాబాద్‌లోని గోల్కొండ గుట్టలు కలిసి ఉన్నాయి. నేటి భాన్ దేశం యొక్క ప్రాచీన నామం ఋషికం. శుక్తిమాన్ పర్వతం నుండి మొదలుకొని ప్రవహించే నదులల్లో 'ఋషికానది' ముఖ్యమైనది.

**ఋక్షపర్వతం** – ఈ పర్వతం సహ్యాద్రికి ఉత్తరభాగంలో తపతికి దక్షిణమూలలో ఉన్న సాత్‌పురాకు ఆనుకొని మహాదేవపర్వతశ్రేణి వరకున్న మొత్తం పర్వతశృంఖలగా ప్రసిద్ధం. మధ్యప్రాంతంలోని ఈ శ్రేణి నుండి ప్రవహించే నదుల్లో తపతి, వేన గంగా ఈ గుర్తును ప్రమాణీకరిస్తాయి. ఒరిస్సాలోని బ్రాహ్మణి, వైతరణీ నదుల ఉద్గమస్థానం ఈ పర్వతంనుండే ఉండేది. (ఈ పర్వతం ఛోటా నాగపూర్ యొక్క పర్వతశ్రేణుల వరకు వ్యాపించి ఉండేది.)

ఒరిస్సాలోని బ్రాహ్మణి, వైతరణీ నదుల ఉద్గమం ఋక్షపర్వతంనుంచే ఒకప్పుడు ఉండేది. ఛోటా నాగపూర్ నుండి రాంచివరకు వ్యాపించిన పర్వతశ్రేణి ఋక్షపర్వతం లోనిదే.

**వింధ్యపర్వతం** – ఋక్షపర్వతం యొక్క తూర్పుభాగం నుండి ఉత్తర భాగాభిముఖంగా తిరిగి ఉన్నది వింధ్యాచలం. ఇది నర్మదానది ఉత్తరభాగంలో ఉన్న పర్వతశృంఖల. ఈ వింధ్యాచలంనుండే శోణ, నర్మదా మహానది, మధ్యభారతంలోని తమసా, ఘసాన్ (దశార్ణ) మొదలగు నదులు ఉద్గమిస్తున్నాయి.

**పారియాత్రపర్వతం** – ఆరావళీ పర్వతం. భోపాల్ నుండి పశ్చిమ వింధ్యాచలం యొక్క పశ్చిమభాగంనుండి మొదలుకొని రాజస్థానంలోని ఆరావళీ పర్వతం వరకు వ్యాపించిన పర్వత శృంఖల పారియాత్రమనబడేది. ఈ పర్వతం నుండి ఉద్గమించే నదుల ద్వారా ఇది పారియాత్రమని స్పష్టంగా తెలుస్తోందని ప్రసిద్ధ చరిత్రకారుడైన శ్రీ పార్జీటర్ అభిప్రాయం. ఈ పర్వతంనుండే పర్ణాస (పనాస నది), చర్మణ్వతీ (చంబల్), మహీ, పార్వతీ, వేత్రవతీ నదులు నేటికీ వాటి ప్రాచీనమైన పేర్లతోనే ప్రసిద్ధాలు.

**"ఉత్తరో వింధ్యాత్ పారియాత్రః"** వింధ్య పర్వతానికి ఉత్తరంగా ఉన్నది పారియాత్రమని శాకటాయన వ్యాకరణం సూత్రం (2-2-75) యొక్క ఉదాహరణం)

**మరికొన్ని పర్వతాలు**

**కోలాహలపర్వతం –** మహాభారతంలోని ఆదిపర్వంలో ఈ పర్వతం శుక్తిమతీనది సమీపాన ఉంది. ప్రసిద్ధ చరిత్రకారుడు నందలాల్ దే ఈ పర్వతం బుందేల్‌ఖండ్‌లోని భాండేర్ దగ్గర నున్న పర్వతమనీ, దీని నుండే 'శుక్తిమతి' లేక కేన అనే నది ఉద్గమిస్తోందని తెలిపారు.

**మందరపర్వతం –** ఇది భాగల్‌పుర్‌లోని మందారగిరి. హిమాలయంలోని మందరమిది కాదు.

**దర్దురం –** దీని ప్రస్తుత నామం నీలగిరి. నేటికి ప్రసిద్ధమైన ఉదకమండలంలో ఉంది. ఎదురెదురుగా ఉన్న మలయ–దర్దుర పర్వతాలను కాళిదాసు దక్షిణదిక్కుయొక్క రెండు స్తనాలుగా వర్ణించాడు.

**రైవతం (రైతకం)** – నేటి గుజరాత్‌లోని ద్వారకసమీపాన ఉన్న (హాలార్ దగ్గరున్న) వరదా పర్వతమని పార్జిటర్ అభిప్రాయం.

ఈ పైన పేర్కొన్న పర్వతాలే కాకుండా ఎన్నో ప్రసిద్ధమైన పర్వతాలు పురాణాల్లో వర్ణించబడ్డాయి. **శతశోఽన్యే చ పర్వతాః**[1] వాటినన్నింటిని ఇక్కడ వర్ణించడం దుష్కరం.

## పురాణాల్లో తీర్థాలు

**తీర్థనిర్వచనం –** "తరతి పాపాదికం యస్మాత్" – దేనిని సేవించడం వల్ల మానవుడు పాపాదుల నుండి తరిస్తాడో అది తీర్థం.

ధర్మసిద్ధికోసం పూర్వీకులు సేవించిన పుణ్యప్రదాయకమైన ప్రదేశాన్ని సత్పురుషులు తీర్థంగా పేర్కొంటారు.

**యద్ధి పూర్వతమైః సద్భిః సేవితం ధర్మసిద్ధయే,**
**తద్ధి పుణ్యతమం లోకే సన్తస్తీర్థం ప్రచక్షతే.**

**తీర్థసంఖ్య –** "మూడున్నర కోట్ల తీర్థాలు దేవ–భూ–అంతరిక్షాల్లో ఉన్నాయని వాయుదేవుని కథనం.

**తిస్రః కోట్యోఽర్ధకోటీ చ తీర్థానాం వాయురబ్రవీత్,**
**దివి భువ్యంతరిక్షే చ తాని తే సంతి జాహ్నవి!.**[2]

భారతీయసనాతనసంస్కృతి వేలసంవత్సరాలుగా పరిఢవిల్లడానికి తీర్థరూపాలైన నదులు, పుణ్యక్షేత్రాలు, దేవాలయాదులు ప్రధానకారణాలు. వీటన్నిటి మాహాత్మ్యం, వీటిని దర్శించడం వల్ల ఆయా తీర్థస్థలాల్లో ధార్మికకార్యక్రమాలను నిర్వర్తించడంవల్ల కలిగే ప్రభావం, పుణ్యం, ఆయా కార్యక్రమాల నిర్వహణపద్ధతి మొదలగు విషయాలన్నీ విపులంగా సప్రమాణంగా పురాణాల్లో వర్ణించబడ్డాయి. కాబట్టి తీర్థాలు, వాటి భౌగోళిక– చారిత్రిక– ఆధారాలు, మాహాత్మ్యం సమగ్రంగా తెలుసుకోవాలంటే పురాణాలే శరణ్యాలు.

---

1. మార్కండేయపురాణం–57–15
2. భవిష్యపురాణం – ఉత్తరపర్వం – 123–6

ఇక్కడ కొన్ని ప్రసిద్ధమైన పురాణాల్లో వర్ణించబడినవీ ఇప్పటికీ యథాతథంగా సేవింపబడుతున్నవీ అయి ప్రసిద్ధమైన కొన్ని తీర్థస్థలాల గురించి మాత్రమే వివరించబడుతోంది. పురాణాల్లో వేల సంవత్సరాల క్రితమే వర్ణించబడ్డ ఈ తీర్థస్థలాల, నదీనదాల భౌగోళికాధారాలను వివరించడం ద్వారా పురాణాల ప్రామాణికతను నిరూపించడం ఈ వివరణం యొక్క ప్రధానోద్దేశ్యం.

**గంగానది –** అన్ని నదులల్లో అత్యంత శ్రేష్ఠమైన నదియే కాకుండా, కనఖల, హరిద్వారం, హృషీకేశం, ప్రయాగ, కాశీ లాంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఈ నది తీరాన ఉండడం దీని ప్రాశస్త్యం మరింత ప్రసిద్ధి చెందడానికి కారణం.

**పుట్టుక –**

మహాభారతం (అనుశాసనపర్వం 26, 26-103) నారదపురాణం, (ఉత్తరార్థం – అ. 38-45, 51, 1-48, పద్మపురాణం (అ. 60, 1-127) అగ్నిపురాణం (అ. 100) మత్స్యపురాణం (180-185), పద్మపురాణం (ఆదికాండం అ. 33-37) గంగానది ప్రాశస్త్యాన్ని వేనోళ్ళుగా వర్ణించాయి.

టైలర్ అనే వైదేశిక విద్వాంసుడు 'ప్రిమిటివ్ కల్చర్' అనే తన గ్రంథంలో ఇలా రాశాడు –

"మేము అచేతనమని భావించబడే – నదులు, పర్వతాలు, వృక్షాలు, అస్త్రాలు, ఆయుధాలు భారతదేశంలో చైతన్యవంతమైన వాటిగా పూజింపబడటం, వాటిని స్తుతించడం, వాటితో సంభాషించడం వాటి పట్ల దుర్వ్యవహారానికి దండన – ప్రాయశ్చిత్తాలు విధించడం ఆశ్చర్యకరంగా ఉంది" అని అంటాడు.

మహాభారతంలోని వనపర్వంలో గంగామాహాత్మ్యం –

**కురుక్షేత్రసమా గంగా యత్ర-తత్రావగాహితా,**
**విశేషో వై కనఖలే ప్రయాగే పరమం మహత్.**
**యద్యకార్యశతం కృత్వా కృతం గంగాభిషేచనమ్**
**సర్వం తత్తస్య గంగాంభో దహత్యగ్నిరివేంధనమ్.**[1]

పురాణాలు తీర్థాల మహిమను అలాగే వాటి చరిత్రను కూడా తెలియచేస్తాయి. ఆయా తీర్థాల మహిమలతో పాటు అవి ఉన్న భౌగోళిక స్థితులను కూడా పురాణాలు చక్కటి రీతిలో తెలియజేస్తాయి. అటువంటి తీర్థాలలో ముఖ్యమైన తీర్థాలుగా ఏడు మోక్షపురుల గురించి ఈ విధంగా చెప్పబడింది.

**అయోధ్యా మథురా మాయా కాశీ కాంచీ హ్యవంతికా,**
**పురీ ద్వారవతీ చైవ సప్తైతా మోక్షదాయికాః.**[2]

అని గరుడపురాణం మోక్షపురాలను వివరిస్తోంది. ఇటువంటి తీర్థాలు ఈ రోజు కూడా వెలసి పురాణాల ప్రామాణికతను నిరూపిస్తున్నాయి. వీటిలో కొన్ని తీర్థాల గురించి పురాణాలలోని వివరాలు ఇప్పటికీ భౌగోళిక వివరాలకి సరియైన ప్రమాణాలుగా ఉన్నాయి.

---

1. మహాభారతం, వనపర్వం – 85-88,89
2. గరుడపురాణం – 2-38-5, నారదపురాణం– 1-27-35

**కాశీ –** గంగాతీరంలో విశ్వనాథస్వామియొక్క దివ్య సాన్నిధ్యంతో వెలుగుతున్న కాశీ నగరి వారణాసి అనే పేరుతో కూడా ప్రసిద్ధం. ఇక్కడి పవిత్ర దేవాలయం కాశీ విశ్వేశ్వరాలయంగానే పురాణాలలో చెప్పబడింది.

**త్రిభిర్ముహూర్తైః సంప్రాప్తా కాశీం విశ్వేశమందిరం.**[1]

ఈ క్షేత్రం అవిముక్తక్షేత్రంగా వాసికెక్కింది.

**మునే! ప్రలయకాలేఽపి న తత్క్షేత్రం కదాచన,**
**విముక్తం హి శివాభ్యాం యదవిముక్తం తతో విదుః.**[2]

గంగానది కాశీలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తుందని పురాణాలు వివరిస్తున్నాయి.

**తస్మాచ్ఛతగుణా గంగా కాశ్యాముత్తరవాహినీ**[3]

కాశీక్షేత్రం ఐదు క్రోశముల వైశాల్యం గలది అనే విషయం శివపురాణం ద్వారా తెలియవస్తోంది. అందుచేతనే కాశీకి పంచక్రోశీ అనే పేరు కూడా ఉంది.

**పంచక్రోశీతి విఖ్యాతా కాశీ సర్వాతివల్లభా,**
**వ్యాప్తం చ సకలం హ్యేతత్తజ్జలం విశ్వతో గతం.**[4]

స్కాందపురాణంలోని కాశీఖండమనే అధ్యాయం కాశీక్షేత్రమహిమను పూర్తిగా తెలియచేస్తోంది. ఆనందవనం, రుద్రావాసం, మహాశ్మశానం, గోరీకాననం అనే పేర్లు కూడా కాశీక్షేత్రానికి ఉన్నాయనే విషయాన్ని కూడా ఆ పురాణం వివరిస్తోంది. కాశీక్షేత్రంయొక్క మాహాత్మ్యాన్ని పలు పురాణాలు వివరిస్తున్నాయి.

**అయోధ్య –** అయోధ్యానగర విస్తీర్ణం స్కందపురాణంలో విస్తారంగా చెప్పబడింది.

**సహస్రధారామారభ్య యోజనం పూర్వతో దిశి,**
**ప్రతీచీదిశి తథైవ యోజనం సమన్తోవధిః.**
**దక్షిణోత్తరభాగే తు సరయూతమసావధిః,**
**ఏతత్ క్షేత్రస్య సంస్థానం హరేరన్తర్గృహం స్థితం.**
**మత్స్యాకృతిరియం విప్ర! పురీ విష్ణోరుదీరితా,**
**పశ్చిమే తస్య మూర్ధా తు గోప్రతారాసితా ద్విజ.**
**పూర్వతః పృష్ఠభాగే హి దక్షిణోత్తరమధ్యమః,**
**తస్యాం పుర్యాం మహాభాగ నామ్నా విష్ణుర్హరిః స్వయం.**[5]

---

1. నారదపురాణం - 2-29-1
2. స్కాందపురాణం - 4-26-27
3. పద్మపురాణం - 5-127-48
4. శివపురాణం, కోటిరుద్రసంహిత - 42-4, స్కాందపురాణం-4-26-80
5. స్కందపురాణం, వైష్ణవఖండం - 8-1-64-67

స్కందపురాణంతో పాటు శ్రీమద్రామాయణంలో కూడా ఈ నగరం సరయూతీరంలో ఉందని వివరింపబడింది. అయోధ్యానగరం యొక్క సంపూర్ణవివరణం వాల్మీకిరామాయణంలోనూ అలాగే విష్ణుధర్మోత్తర-పురాణం[1]లో లభ్యమవుతోంది. అయోధ్యామాహాత్మ్యం స్కాందపురాణంలోని పదో అధ్యాయంలో చెప్పబడింది.

**ద్వారక** – ద్వారకానగరం శ్రీకృష్ణునిచేత సాగరతీరాన సంస్థాపింపబడింది. ఈ నగరం గోమతీనదీతీరంలో ఉందని స్కాందపురాణంలో ఉన్న ద్వారకామాహాత్మ్య ప్రకరణం ద్వారా తెలియవస్తోంది.

**ద్వారవత్యాం చ తే దృష్ట్వా గోమతీం సాగరంగమాం.**[2]

ద్వారకానగర వివరణం వరాహపురాణంలో కూడా ఉంది.

**ద్వారకేతి చ విఖ్యాతా పురీ తత్ర స్థితాఽభవత్.**
**యా చ దేవపురీ రమ్యా విశ్వకర్మవినిర్మితా.**
**పంచయోజనవిస్తారా దశయోజనమాయతా,**
**వసామ్యత్ర వరారోహే! శతపంచసమాస్తథా.**[3]

ద్వారకను గూర్చి 'ఐదు యోజనల విస్తీర్ణం, పది యోజనల ఆయతం గలది' అని వర్ణింపబడింది. కొన్ని పురాణాలలో ద్వారకానగరవిస్తీర్ణం శతయోజనవిస్తీర్ణమని కూడా చెప్పబడింది. ఈ నగరానికి నాల్గు దిక్కులలో ద్వారాలున్నవి కనుక, ఈ నగరానికి ద్వారకా అని పేరు వచ్చిందని స్కాందపురాణం తెలియపరుస్తోంది.

**చతుర్ణామపి వర్గాణాం యత్ర ద్వారాణి సర్వతః,**
**అతో ద్వారవతీత్యుక్తా విద్వద్భిః తత్త్వవేదిభిః.**[4]

## పురాణాల్లో రాజుల చరిత్ర

### అగ్నివంశపు రాజులు

భారతదేశంలో పురాణేతిహాసాలు సంపూర్ణభారతచరిత్రలై ఉన్నాయి. అందులో సృష్ట్యాదినుండి వచ్చిన ఆరుగురు మనువుల కాలాలలో జరిగిన ప్రముఖ విషయాలలో కొన్ని సంక్షేపంగా ఇవ్వబడ్డాయి. ఇప్పటి ఏడవ మనువు కాలంలో జరిగిన ఇరవై ఎనిమిది మహాయుగాలలో గల ప్రముఖ రాజవంశాలను ఇస్తూ అతి ప్రముఖ విషయాలను వర్ణిస్తూ ఆ కాలంనాటి ప్రజల ఆచారాలు, నడవడిక, రాజుల రాజ్యపాలనాదులు ప్రజానీతి నియమాలు నాగరికత పురాణాల్లో సంక్షిప్తంగా వర్ణించబడ్డాయి. కేవలం రాజుల చరిత్రతో ముగియక వారి కాలంలోని ప్రజల చరిత్ర కూడా పురాణాల్లో చెప్పబడింది.

1. వాల్మీకిరామాయణం - 1-5,6, విష్ణుధర్మోత్తరపురాణం-1-13
2. స్కందపురాణం, ప్రభాసఖండం, ద్వారకామాహాత్మ్యం- 14-45
3. వరాహపురాణం - 149, 7-8
4. స్కందపురాణం, కాశీఖండం - 7-104

**కలియుగ రాజవంశాలు**

మగధసామ్రాజ్యంలో రాజ్యం చేసిన రాజవంశాల చరిత్ర భారతయుద్ధానంతరము నుండి అంటే కలి పూర్వం 36 నుండి (క్రీ॥ పూ॥ 3138) పురాణాల్లో వర్ణించబడింది. భారతయుద్ధం తర్వాత పరిపాలించిన వంశాలు - వారి కాలాలు.

కలిపూర్వం 36 సం॥ (**క్రీ. పూ. 3138 సం॥**) నుండి

కలిపూర్వం 970 సం ॥ (**క్రీ. పూ. 2182 సం॥**) వరకు

**(1) బార్హద్రథ వంశం**

**ద్వావింశతిర్నృపా హ్యేతే భవితారో బృహద్రథాః,**

**పూర్ణం వర్షసహస్రం వై తేషాం రాజ్యం భవిష్యతి.**[1]

బృహద్రథుని వంశం, వారి 22 మంది రాజులు వేయి సం॥లు రాజ్యం చేస్తారని పురాణాల్లో ఉంది. విడిగా ప్రత్యేక రాజుల కాలాలను కలుపగా వచ్చిన మొత్తం 1006.

**(2) ప్రద్యోతవంశం 5 గురు- 138 సం॥**

(కలిశకం 976-1108, **క్రీ.పూ. 2132-1994**)

**"పంచప్రద్యోతనా ఇమే"**

**అష్టత్రింశోత్తరశతం భోక్ష్యన్తి పృథివీం నృపాః**[2].

ఈ ఐదుగురు ప్రద్యోతులు 138 సం॥లు రాజ్యం పాలిస్తారు.

**(3) శిశునాగవంశం - 10 మంది రాజులు - 362 సం॥**

(కలిశకం 1008 - 1468, **క్రీ.పూ. 1994-1634**)

**ఇత్యేతే భవితారో వై శైశునాగా నృపా దశ,**

**శతాని త్రీణి వర్షాణి ద్విషష్ట్యభ్యధికాని తు.**[3]

శిశునాగులు, 10 మంది 362 సం॥లు పాలిస్తారు.

ఇందులో లెక్కకు రెండు తక్కువ వచ్చినందున 360 సంవత్సరాలైంది.

**(4) నందవంశం - 9 మంది రాజులు నూరు సంవత్సరాలు**

(కలిశకం 1468 - 1568, **క్రీ.పూ. 1684 - 2514**)

**మహాపద్మః తత్పుత్రాశ్చ,**

**ఏకం వర్షశతం అవనిపతయో భవిష్యంతి.**

మహాపద్మనందుడు అతని కుమారులు 100 సం॥లు రాజులుగా ఉంటారు.

---

1. వాయుపురాణం - 271-29,30
2. విష్ణుపురాణం - 12-2
3. వాయుపురాణం- 99-321

**(5) మౌర్యవంశం - 12 మంది రాజులు 316 సంవత్సరాలు**

(కలిశకం 1568 - 1884, క్రీ.పూ. **1584 - 1278**)

**ద్వాదశైతే మౌర్యాః చంద్రగుప్తాదయో మహీమ్,**

**శతాని త్రీణి భోక్ష్యన్తి దశాషట్చసమాః కలౌ.★**

చంద్రగుప్తులైన 12 మంది మౌర్యరాజులు 316 సం॥లు రాజ్యం పాలించెదరు.

**ఇత్యేతే దశద్వావేవ చ భోక్ష్యన్తి వసుంధరాం,**

**శతాని త్రీణి వర్షాణి తేభ్యః శుంగాన్ గమిష్యతి.**

డా॥ యం. కృష్ణమాచార్యులుగారి వద్ద ఉన్న మత్స్యపురాణ వ్రాతప్రతి నుండి వారు వ్రాసిన ప్రకారం– "12 మంది మౌర్యరాజులు 300 సం॥లు పాలించిన తరువాత వారినుండి రాజ్యం శుంగరాజులకు పోగలదు".

**(6) శుంగవంశము - 10 మంది రాజులు 300 సంవత్సరాలు**

(కలిశకం 1884 - 2184, క్రీ.పూ. **1218 - 918**)

**దశైతే శుంగరాజానో భోక్ష్యన్తీమాం వసుంధరాం,**

**శతం పూర్ణం శతే ద్వే చ తేభ్యః కణ్వాన్ గమిష్యతి.**

ఈ పదిమంది శుంగరాజులు 300 సం॥లు ఏలిన తర్వాత కణ్వరాజులు పాలిస్తారు.

**(7) కాణ్వవంశము - 4 మంది రాజులు 85 సం॥లు**

(కలిశకం 2184 - 2269, క్రీ.పూ. **918 - 833**)

**చత్వార ఏతే భూపాలాః కణ్వగోత్రసముద్భవాః,**

**ధర్మేణ భోక్ష్యంతి మహీం పంచాశీతిన్తు వత్సరాన్.**

ఈ కణ్వగోత్రీకులు నలుగురు రాజులు 85 సం॥లు ధర్మయుక్తంగా రాజ్యం పాలిస్తారు.

**(8) ఆంధ్రశాతవాహన రాజులు 32 గురు రాజులు 506 సం॥లు**

(కలిశకం 2269 - 2775, క్రీ.పూ. 833 - 327)

**ఏతే ద్వాత్రింశదాంధ్రాస్తు భోక్ష్యంతి వసుధామిమాం,**

**శతాని పంచపూర్ణాని తేషాం రాజ్యం భవిష్యతి.**

ఈ 32 మంది ఆంధ్రరాజులు 500 సం॥లు రాజ్యం పాలిస్తారు. ప్రతిరాజు యొక్క కాలం కలుపుకొంటే 506 సం॥లు వస్తోంది.★★

---

★ (i) కలియుగరాజవృత్తాంత 3 భాగ, 2వ అధ్యాయం.

(ii) డా॥ యం. కృష్ణమాచార్యుల History of Classical Literature మరియు నడింపల్లి జగన్నాథరావుగారి "మహాభారత యుద్ధకాలము" చూడండి.

★★ కలియుగరాజవృత్తాంతం - శ్రీ కోట వెంకటాచలంగారి "కలి శక విజ్ఞానము ద్వితీయ, తృతీయ భాగాలు చూడండి.

**(9) గుప్తరాజులు 8 గురు రాజులు 245 సం॥లు**

(కలిశకం 2775 - 3020, క్రీ.పూ. **327 - 83**)

**భోక్ష్యన్తి ద్వే శతే పంచచత్వారింశచ్చ వై సమాః,**

**మాగధానాం మహారాజ్యం ఛిన్నం భిన్నం చ సర్వశః,**

**సాకమేతైర్మహాగుప్తవశ్యైర్యాస్యతి సంస్థితిః.**

(5+7=12 శాఖలుగా చీలిపోయిన ఆంధ్రుల) మగధ సామ్రాజ్యం చిన్నాభిన్నమై మహాగుప్త రాజులను పొందుతుంది. వారు 245 సం॥లు రాజ్యం పాలిస్తారు.

| | వంశంపేరు | రాజుల సంఖ్య | పరిపాలించిన సంవత్సరం భారతయుద్ధం తర్వాత | కలిశక | సంవత్సరములు |
|---|---|---|---|---|---|
| 1. | బార్హద్రథవంశం | 22 | 1006 | కలిపూ॥ 36 - | కలి 970 |
| 2. | ప్రద్యోతవంశం | 5 | 138 | కలి 970 - | ,, 1108 |
| 3. | శిశునాగవంశం | 10 | 360 | ,, 1108 - | ,, 1468 |
| 4. | నందవంశం (తండ్రి, కుమారులు 8 మంది) | 9 | 100 | ,, 1468 - | ,, 1568 |
| 5. | మౌర్యవంశం | 12 | 316 | ,, 1568 - | ,, 1884 |
| 6. | శుంగవంశం | 10 | 300 | ,, 1884 - | ,, 2184 |
| 7. | కాణ్వవంశం | 4 | 85 | ,, 2184 - | ,, 5569 |
| 8. | ఆంధ్రవంశం | 32 | 506 | ,, 2269 - | ,, 2775 |
| 9. | మహాగుప్తవంశం | 8 | 245 | ,, 2775 - | ,, 3010 |
| | | 105 | 3006 | క.పూ. 36 | కలి 3020 వఱకు |

ఆంధ్రరాజుల మహాసామ్రాజ్యం చిన్నాభిన్నమై విభాజ్యమైన తర్వాత మహాగుప్తరాజులలో మొదటి రాజు చంద్రగుప్తుడు మగధను విడిచి పాటలీపుత్రాన పట్టాభిషిక్తుడై చక్రవర్తి కాలేక అల్పరాజ్యాధిపతి మాత్రంగా ఉన్నాడు. అతని కుమారుడు సముద్రగుప్తుడు దిగ్విజయం చేసి అయోధ్యలో చక్రవర్తి అయ్యాడు. కాని ఆయన జీవితకాలంలోనే తిరిగి సామ్రాజ్యం వీడి సామంతరాజులు స్వతంత్రులయ్యారు. తరువాత రెండవ చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కందగుప్తుడు మొదలైన వారు నామమాత్ర చక్రవర్తులుగా ఉన్నారు. వారి రాజ్యపాలన కాలమంతా శక, హూణాదులతో పోరాడటంతో సరిపోయింది. చివరికి కలి 3020 సంవత్సరంలో గుప్తరాజ్యమే అవతరించింది. ఇట్లుండగా అవంతి రాష్ట్రానికి ముఖ్యపట్టణమైన ఉజ్జయినిలో ఉంటూ రాజ్యం చేస్తూ గుప్తరాజులకు శత్రువులుగా ఉన్న శకరాజును కలి 3020 సం॥రమున “విక్రమార్కుడు” అనే అగ్నివంశపు రాజు ఓడించి శకులను దేశంనుండి

వెడలగొట్టి ఉజ్జయినీలో కలి 3020 సం॥ లో పట్టాభిషిక్తుడయ్యాడు. అందువలన కలి 3020 నుండి అగ్నివంశాలు నాల్గింటిలో ఒకటైన "ప్రమర" వంశానికి చెందిన ఉజ్జయినీలో అధికారాన్ని వహించిన "శకహంత" అయిన విక్రమార్కుని నుండి తర్వాత కాలాన్ని గుర్తించాలి. విక్రమార్కుని కాలాన్ని గురించి ఈ విధంగా చెప్పబడింది.

**పూర్ణే త్రింశచ్ఛతే వర్షే కలౌ ప్రాప్తే భయంకరే.**
**శకానాం చ వినాశార్థమార్యధర్మవివృద్ధయే,**
**జాతః శివాజ్ఞయా సోఽపి కైలాసాద్గుహ్యకాలయాత్.**
**విక్రమాదిత్యనామానం పితా కృత్వా ముమోద హ,**
**స బాలోఽపి మహాప్రాజ్ఞః పితృమాతృప్రియంకరః.**[1]

కలిలో మూడువేల సం॥లు నిండిన తర్వాత (క్రీ.పూ. 101 సం॥) శకులను నాశనం చేసి ఆర్యధర్మాన్ని వృద్ధి పొందించడానికి శివుని ఆజ్ఞవలన గుహ్యకాలయంనుండి ఒక పురుషుడు ప్రమర వంశంలో గంధర్వసేన మహారాజు కుమారుడుగా జన్మించాడు. ఆ పిల్లవానికి "విక్రమాదిత్య" అనే పేరు పెట్టి తండ్రి సంతోషించాడు. అతడు మహాప్రాజ్ఞుడూ, పితృమాతృప్రియంకరుడై ఉండేవాడు.

"విక్రమాదిత్య"దని తండ్రివలన జననకాలంలో పెట్టిన పేరే గాని అతనికి అది బిరుదు కాదు. ఈ విక్రమార్కుడు కలి 3020 (క్రీ.పూ.) సం॥న ఉజ్జయినీలో రాజయ్యాడు. కనుక అతని నుండి తర్వాత రాగల కాలాన్ని గుర్తించాలి.

**(10) ప్రమరవంశం -**

(కలిశకం 3020 - 4295, క్రీ.పూ. 82 - క్రీ.శ. 1193)

కలి 3020 నుండి ఈ వంశంలో విక్రమార్క మహారాజు వరకు రాజ్యం చేసిన రాజులు 24 గురు 1275 సం॥లు.

**(11) మహమ్మదీయులు, మహారాష్ట్రులు, బ్రిటిషు మొదలగు వారు 753 సం॥లు.**

(కలిశకం 4095 - 5048, క్రీ.శ. 1194 - 1917)

1947 సం॥ ఆగష్టు 15వ తేది, కలిశకం 504 సం॥

శాలివాహన శకం 1869 సం॥

సర్వజిత్ నామ సం॥ అధిక శ్రావణ బ. 20 శుక్రవారం - భారత దేశ స్వాతంత్ర్యావతరణం.

కలి ప్రవేశకాలం నుండి "కలిశకం" ప్రారంభింపబడి లెక్కిస్తూ నేటి వరకు ప్రతి సంవత్సరంలోని పంచాంగాలలో ఒకొక్క సంవత్సరాన్ని కలుపుకుంటూ లెక్క చూపటాన్ని మనం చూస్తున్నాం. కలిశకం ప్రారంభించి ఇప్పటికి 5050 సం॥లు అయింది. క్రీస్తుశకం ప్రకారం క్రీస్తుకు పూర్వం 3102 సం॥రం నుండి ప్రారంభించి నేటివరకు వరుసను లెక్కింపబడుతుంది.

---

1. భవిష్యమహాపురాణం- 3-1-7-14,15,16

క్రీస్తుకు పూర్వం జరిగిన సం॥లు 3101

క్రీ.శకమునకు ఇటీవల జరిగిన సం॥లు 2021

**మొత్తం 5122 సం॥లు**

జరిగినవి. కలి ప్రవేశకాలం క్రీ.పూ. 3108 సం॥ ది. 20 ఫిబ్రవరి రాత్రి 3-37-30.

ఈ విధంగా ప్రాచీనాలైన పురాణగ్రంథాల ఆధారంగా మాత్రమే భారతదేశస్వరూపం, వైజ్ఞానిక విషయాలు, పర్వతాలు, పుణ్యనదులు, పవిత్ర తీర్థాలు, మోక్షప్రదాయక క్షేత్రాలు, రాజుల చరిత్ర, రాజవంశాలు మొదలైన అంశాలు తెలుస్తాయి. పురాణాల విషయంలో ప్రామాణ్యబుద్ధి లేకపోతే ఈ విషయాలేవీ అంతుబట్టవు. ఈ చరిత్ర తెలిసికోలేకపోతే చరిత్ర జ్ఞానహీనులవుతాము. గనుక పురాణ నింద తగదు.

★ ★ ★

స్వామి పుష్కరిణిలో అంజనా కేసరుల పుణ్యస్నానాలు - సమీపంలో పుట్ట నుంచి స్వామివారి దర్శనం



# 2. శ్రీశాంకరభాష్యంలో పురాణేతిహాసవచనాలు

- ఆచార్య జానమద్ది రామకృష్ణ

**వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే,**
**నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః.**
**శ్రుతిస్మృతిపురాణానామాలయం కరుణాలయమ్,**
**నమామి భగవత్పాదశంకరం లోకశంకరమ్.**

సనాతనధర్మవాఙ్మయంలో పురాణగ్రంథాలకు మహోన్నతమైన స్థానముంది. భారతీయ సంస్కృతి-సంప్రదాయాలకు దర్పణంలాంటివి పురాణాలు. అనంతాలైన వేదాలయొక్క సారాన్ని తమలో నింపుకున్నాయి పురాణాలు. 18 మహాపురాణాలు మరియు 18 ఉపపురాణాలు మనకున్న మహానిధులు. ఈ మహానిధులు మనకు సొంతమవటం మన భాగ్యవిశేషం.

ఇలా ఉండగా, కొందరు ఈ పురాణగ్రంథాలను చులకనగా చూస్తున్నారు. బహుశ, అవగాహనలోపమే ఇందుకు కారణం కావచ్చు. మరి కొందరైతే మరొక అడుగు ముందుకువేసి **"పురాణమిత్యేవ న సాధు సర్వమ్"** అనే నానుడిని తమకనుకూలంగా చూపిస్తున్నారు. ఇది వారి స్థాయికి నిదర్శనం. ఒక పదాన్ని లేదా వాక్యాన్ని వివరించేటప్పుడు వాటి అర్థాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని వ్యవహరించాలి. లేని పెద్దతికాన్ని ఆపాదించుకొని జీవితం గడపకూడదు. ఇలాంటి ప్రయత్నంచేత వారు లోకవంచన చేయలేరు. సరికదా, ఆత్మవంచకులే అవుతారు. వారు తమకు, తమ వాదానికి ప్రమాణంగా ప్రదర్శిస్తున్న పై వచనాన్ని పరిశీలిద్దాం - మహాకవి కాళిదాసు విరచించిన "మాలవికాగ్నిమిత్రం" అనే నాటకంలోని ఒక శ్లోకపాదమిది. సంపూర్ణశ్లోకం ఈ విధంగా ఉంది.

**పురాణమిత్యేవ న సాధు సర్వం, న చాపి కావ్యం నవమిత్యవద్యమ్,**
**సంతః పరీక్ష్యాన్యతరద్భజంతే, మూఢః పరప్రత్యయనేయబుద్ధిః.**[1]

ఇక్కడ చిన్న వివరణ - పై నాటకంలోని పూర్వరంగంలో ఈ శ్లోకం సూత్రధారుని ముఖంనుండి వెలువడింది. "ఈ వసంతోత్సవసందర్భంగా కాళిదాసప్రణీతమైన 'మాలవికాగ్నిమిత్రం' అనే నాటకాన్ని ప్రదర్శింపవలయునని పెద్దలు కోరి ఉన్నారు. కనుక నాటకాన్ని ఆరంభిద్దాం" అంటాడు సూత్రధారుడు. నాటకంలో సహాయనటుడైన వ్యక్తి ఇలా అంటాడు - "లబ్ధప్రతిష్ఠులైన భాసుడు, సౌమిత్రుడు, కవిపుత్రుడు మొదలైన వారిచే రచింపబడిన నాటకాలను కాదని ఆధునికుడైన కాళిదాసుని నాటకాన్ని ప్రదర్శించటంలో ఔచిత్యం ఏమిటి?" అని. అపుడు ఆ సహాయనటుణ్ణి మందలిస్తూ సూత్రధారుడు చెప్పిన శ్లోకమిది. భావం - **పాతదైన ప్రతివస్తువు ఉత్తమమైందని భావించరాదు. ఇలాగే ఏదేని క్రొత్త వస్తువు విషయంలో తిరస్కారం తగదు. పండితులు ఈ రెండింటిని బాగా పరీక్షించి (ఆలోచించి) మంచిని మాత్రమే గ్రహిస్తారు. ఈ పాత-క్రొత్తల తేడాలను వారు చూపరు.**

---

1. మాలవికాగ్నిమిత్రం - పూర్వరంగం - 2

ఇదియే ఈ శ్లోకంయొక్క భావం - గనుక ఈశ్లోకంలో పురాణమంటే పాతది అనగా ప్రాచీనమైనది అనే అర్థం. **"పురాణే ప్రతన-ప్రత్న-పురాతన-చిరంతనాః"** అని అమరకోశం[1]. ప్రాచీనమైనదనే అర్థంలో (1) పురాణం (2) ప్రతనం (3) ప్రత్నం (4) పురాతనం (5) చిరంతనం - అనే 5 పర్యాయాలు ఉన్నాయి. ఇంతేగాని ఈ శ్లోకంలో 'పురాణం' అంటే వేదవ్యాసభగవత్ప్రణీతాలైన మహాపురాణాలను లేదా ఉపపురాణాలను గ్రహించడమనేది అజ్ఞానానికి పరాకాష్ఠ.

సరే, ప్రకృతనిబంధశీర్షికవిషయానికి వద్దాం. వ్యాసరచితపురాణవచనాలను ఎందరో మహానుభావులు తమ సిద్ధాంతాలకు ప్రమాణాలుగ భావించారు. పురాణాల పట్ల తమకు గల భక్తి-శ్రద్ధలను ప్రదర్శించారు. వీరిలో పరమపూజ్యులు శ్రీశంకరభగవత్పాదులవారు కూడ ఈ కోవలోనికి వస్తారు. శ్రుతిప్రస్థానం, స్మృతిప్రస్థానం, న్యాయప్రస్థానం అనే ఈ మూడింటిని 'ప్రస్థానత్రయం' అంటారు. ఉపనిషత్తులను శ్రుతిప్రస్థానమనీ, భగవద్గీతను స్మృతిప్రస్థానమనీ, వేదాంతసూత్రాలను న్యాయప్రస్థానమనీ వ్యవహరిస్తారు. ఈ మూడు ప్రస్థానాలకు శ్రీశంకరభగవత్పాదులు భాష్యాన్ని రచించారు. శ్రీశాంకరభాష్యములుగ ఇవి ప్రసిద్ధిలో ఉన్నాయి. ఈ మూడు భాష్యాలలో ఆచార్యులవారు తమ సిద్ధాంతాలకు ప్రమాణాలుగా ఎన్నో పురాణవచనాలను ఉట్టంకించారు. ఈ అంశానికి సంబంధించి కొంత వివరించడమే ఈ వ్యాసంయొక్క లక్ష్యం.

**I. ఉపనిషద్భాష్యంలో పురాణవచనాలు -**

➢ **కఠోపనిషత్తు -** ద్వితీయాధ్యాయంలోని ప్రథమవల్లీ భాష్యంలో (పుట-279) **లింగపురాణ**వచనం -

**యచ్చాప్నోతి యదాదత్తే యచ్చాత్తి విషయానిహ,**
**యచ్చాస్య సంతతో భావస్తస్మాదాత్మేతి కీర్త్యతే.**[2]

ఆత్మశబ్దనిష్పత్తిని వర్ణించే శ్లోకమిది. అన్నిటిని వ్యాపించేది, గ్రహించేది, లౌకికవిషయాలను అనుభవించేది మరియు అన్ని వేళలా ఉండేది. కనుకయే దీనిని 'ఆత్మ' అంటారు. ఈ ఉపనిషత్తులో తృతీయవల్లీ భాష్యంలో (పుట-336) **విష్ణుపురాణ**వచనం -

**ఆభూతసంప్లవం స్థానమమృతత్వం విభావ్యతే.**[3]

అమృతత్వమనే శబ్దంయొక్క అర్థాన్ని వివరించే వచనమిది.

➢ **మాండుక్యోపనిషత్తు -** వైతథ్యప్రకరణంలోని భాష్యంలో (పుట-644) **వ్యాసస్మృతి**వచనంగా ఈ శ్లోకం కనిపిస్తోంది -

**తమఃశ్వభ్రనిభం దృష్టం వర్షబుద్బుదసన్నిభమ్,**
**నాశప్రాయం సుఖాద్దీనం నాశోత్తరమభావగమ్.**[4]

---

1. అమరకోశః - విశేష్యనిఘ్నవర్గః - 77
2. లింగపురాణం - 1-70-96
3. విష్ణుపురాణం - 2-8-95
4. వైతథ్యప్రకరణం భాష్యం, పుట-644

ద్వైతంయొక్క అసత్యాన్ని తెలిపే వచనమిది. ఈ జగత్తు రంధ్రంవలె, నీటి బొట్టువలె నాశమయ్యేది. సుఖమయం కానిది మరియు వినాశానంతరం శూన్యతను పొందేదని భావం.

➢ **ఐతరేయోపనిషత్తు –** ద్వితీయాధ్యాయంలోని ప్రథమఖండభాష్యంలో (పుట-875) **హరివంశంలోని** వచనం ఇలాగుంది –

**పతిర్జాయాం ప్రవిశతి**[1]

తండ్రియొక్క ఆత్మయే పుత్రరూపాన్ని పొందుతుందనే సందర్భంలోని వచనమిది.

➢ **తైత్తిరీయోపనిషత్తు –** శీక్షావల్లి ప్రథమానువాకభాష్యంలో (పుట-916) **గరుడపురాణ**వచనం –

**జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః,**
**యథాऽऽదర్శతలే ప్రఖ్యే పశ్యన్త్యాత్మానమాత్మని.**[2]

పాపాలు క్షీణించిన తరువాత మాత్రమే జ్ఞానం కలుగుతుంది. అద్దం స్వచ్ఛంగా ఉన్నప్పుడే మన ముఖం బాగా కనిపిస్తుంది. ఇలాగే శుద్ధమైన అంతఃకరణంలో మాత్రమే ఆత్మసాక్షాత్కారం కలుగుతుందని భావం.

➢ **శ్వేతాశ్వతరోపనిషత్తు –** ప్రథమాధ్యాయభాష్యంలో (పుట 1117-1118) కొన్ని పురాణవచనాలు –

**అనూచానస్తతో యజ్వా కర్మన్యాసీ తతః పరమ్,**
**తతో జ్ఞానిత్వమభ్యేతి యోగీ ముక్తిం క్రమాల్లభేత్.**[3]

**అనేకజన్మసంసారచితే పాపసముచ్చయే,**
**నాక్షీణే జాయతే పుంసాం గోవిందాభిముఖీ గతిః.**[4]

**జన్మాంతరసహస్రేషు తపోజ్ఞానసమాధిభిః,**
**నరాణాం క్షీణపాపానాం కృష్ణే భక్తిః ప్రజాయతే.**[5]

**పాపకర్మాశ్రయో హ్యత్ర మహాముక్తివిరోధకృత్,**
**తస్యైవ శమనే యత్నః కార్యః సంసారభీరుణా.**[6]

**సువర్ణాదిమహాదానపుణ్యతీర్థావగాహనైః,**
**శారీరైశ్చ మహాక్లేశైః శాస్త్రోక్తైస్తచ్ఛమో భవేత్.**[7]

**దేవతాశ్రుతిసచ్ఛాస్త్రశ్రవణైః పుణ్యదర్శనైః,**
**గురుశుశ్రూషణైశ్చైవ పాపబంధః ప్రశామ్యతి.**[8]

---

1. హరివంశం - 3-73-31
2. గరుడపురాణం - 1-237-06
3. విష్ణుధర్మపురాణం - 98-20
4. భవిష్యపురాణం - 01-63-09
5. విష్ణుధర్మపురాణం - 68-112
6. విష్ణుధర్మపురాణం - 97-04
7. విష్ణుధర్మపురాణం - 97-05
8. విష్ణుధర్మపురాణం - 97-06

చిత్తశుద్ధి లేకపోతే మోక్షం ప్రాప్తించదనే అంశాన్ని తెలియజేసే ఈ శ్లోకాల భావమిలా ఉంది – యోగి ముందుగ వేదాధ్యయనం, తరువాత యాగానుష్ఠానం, ఈ రెండు అయ్యాక కర్మలను విడిచిపెడతాడు. తరువాత జ్ఞానం ప్రాప్తిస్తుంది. ఇది మోక్షప్రాప్తికి గల ఒక వరుసక్రమం. అనేక జన్మలలో చేసికొన్న సంసారబంధంచే కలిగిన పాపసమూహం క్షీణించనంతవరకు బుద్ధి భగవంతునివద్దకు వెళ్ళదు. కొన్ని వేల జన్మల క్రితం చేసుకొన్న తపస్సు, జ్ఞానం మరియు సమాధుల ద్వారా పాపం నశించినపుడే శ్రీకృష్ణభక్తి కలుగుతుంది. పాపకర్మలవలన కలిగిన సంస్కారమే ముక్తికి అడ్డుగోడ. గనుక అట్టి సంస్కారాలను దగ్గరకు చేరనీయరాదు. సువర్ణాదిదానాలు, పవిత్రతీర్థాల్లో స్నానాలు మొదలైన పుణ్యకర్మలచేత కష్టాలు తొలగుతాయి. దేవతారాధనం, వేద–శాస్త్రశ్రవణం, గురుసేవ మొదలైన వాటివలన కూడ పాపాలు దూరమౌతాయి – అని భావం.

ఈ ప్రథమాధ్యాయభాష్యంలో (పుట–1123–1124) **లింగపురాణానికి** సంబంధించిన కాలకూటోపాఖ్యానం–లోని శ్లోకాలు ఈ విధంగా ఉన్నాయి.

**జ్ఞానేనైతేన విప్రస్య త్యక్తసంగస్య దేహినః,**
**కర్తవ్యం నాస్తి విప్రేంద్రాః! అస్తి చేత్తత్త్వవిన్న చ.**
**ఇహ లోకే పరే చైవ కర్తవ్యం నాస్తి తస్య వై,**
**జీవన్ముక్తో యతస్తు స్యాద్ బ్రహ్మవిత్పరమార్థతః.**
**జ్ఞానాభ్యాసరతో నిత్యం విరక్తో హ్యర్థవిత్స్వయమ్,**
**కర్తవ్యభావముత్సృజ్య జ్ఞానమేవాధిగచ్ఛతి.**
**వర్ణాశ్రమాభిమానీ యస్త్యక్త్వా జ్ఞానం ద్విజోత్తమాః,**
**అన్యత్ర రమతే మూఢః సోఽజ్ఞానీ నాత్ర సంశయః.**
**క్రోధో భయం తతో లోభో మోహో భేదో మదస్తమః,**
**ధర్మాధర్మౌ చ తేషాం హి తద్వశాచ్చ తనుగ్రహః.**
**శరీరే సతి వై క్లేశః సోఽవిద్యాం సంత్యజేత్తతః,**
**అవిద్యాం విద్యయా హిత్వా స్థితస్త్వైవేహ యోగినః.**
**క్రోధాద్యా నాశమాయాన్తి ధర్మాధర్మౌ చ నశ్యతః,**
**తత్క్షయాచ్చ శరీరేణ న పునః సంప్రయుజ్యతే,**
**స ఏవ ముక్తః సంసారాద్దుఃఖత్రయవివర్జితః.**[1]

మహేశ్వరుని వచనాలివి – ఓ బ్రాహ్మణోత్తములార ! జ్ఞానంచేత జీవుడు సంగరహితుడవుతాడు. అలాంటి సంగరహితునికి కర్తవ్యాలుండవు. ఒకవేళ కర్తవ్యాలున్నట్లయితే అతడు తత్త్వమెరిగినవాడు కాజాలడు. సంగరహితునికి ఇహ–పరములందు కర్తవ్యాలుండవు. వాస్తవానికి బ్రహ్మతత్త్వమెరిగినవాడు జీవన్ముక్తుడు. పరమాత్మతత్త్వం

1. లింగపురాణం – 1-86-105-113

ఎరిగినవాడు విరక్తుడై కర్తవ్యచింతను మానుకొని జ్ఞానంవైపే దృష్టిని మళ్ళిస్తాడు. వర్ణాశ్రమాల పట్ల ఆసక్తి గలవాడు ఇతర విషయాలలో దృష్టిపెట్టినచో వాడు మూర్ఖుడే అవుతాడు. ఇది నిశ్చయం. కామక్రోధాదులనే అరిషడ్వర్గాలకు లోనైనవాడు మరల మరల జన్మిస్తాడు. శరీరమున్నప్పుడు కష్టాలు తప్పవు. గనుక విద్యచేత అవిద్యను పారద్రోలాలి. అలాంటి వాడే యోగి కాగలడు. యోగికి క్రోధాదులు దూరమౌతాయి. అవి నశించినపుడు శరీరసంబంధం లేనివాడై తాపత్రయాన్ని వదులుకొని ముక్తుడు కాగలడని భావం. ఈ శ్లోకాలయిన వెంటనే **శివధర్మోత్తరపురాణం**లోని రెండు శ్లోకాలను ఉదహరించారు శంకరులు (పుట-1124) -

**జ్ఞానామృతేన తృప్తస్య కృతకృత్యస్య యోగినః,**
**నైవాస్తి కించిత్కర్తవ్యమస్తి చేన్న స తత్త్వవిత్.**
**లోకద్వయేఽపి కర్తవ్యం కించిదస్య న విద్యతే,**
**ఇహైవ స విముక్తః స్యాత్ సంపూర్ణః సమదర్శనః.**[1]

ఈ రెండు శ్లోకాలు కూడ పై శ్లోకాలవలె జ్ఞానమహత్త్వబోధకాలు. యోగి జ్ఞానామృతంచేత తృప్తుడై కృతకృత్యుడు కాగలడు. అతనికి కర్తవ్యాలనేవి ఉండవు. ఉన్నట్లయితే తత్త్వవేత్త కాజాలడు. ఇహలోకంలో గాని, పరలోకంలోగాని కర్తవ్యరహితుడై, పరిపూర్ణుడై విముక్తిని పొందగలడని భావం. ఈ అంశాన్నే వక్కాణించే **లింగపురాణ**వచనాలు (పుట-1126) -

**జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా.**
**జ్ఞానినః సర్వకర్మాణి జీర్యన్తే నాత్ర సంశయః,**
**క్రీడన్నపి న లిప్యేత పాపైర్నానావిధైరపి.**[2]

జ్ఞానమనే అగ్ని సకల కర్మలను భస్మం చేస్తుంది. ఏవిధమైన పాపం జ్ఞానికి అంటదు - అని భావం. ఇదే అభిప్రాయసూచకాలైన **శివధర్మోత్తరపురాణం**లోని మరిన్ని వచనాలిక్కడ సాక్షాత్కరిస్తాయి (పుట-1126-1127)- (ప్రస్తుతం లభ్యమవుతున్న పురాణప్రతుల్లో ఈ శ్లోకాలు కనిపించటంలేదు)

**తస్మాద్ జ్ఞానాసినా తూర్ణమశేషం కర్మబంధనమ్,**
**కామాకామకృతం ఛిత్వా శుద్ధశ్చాత్మని తిష్ఠతి.**

**యథా వహ్నిర్మహాన్ దీప్తః శుష్కమార్ద్రం చ నిర్దహేత్,**
**తథా శుభాశుభం కర్మ జ్ఞానాగ్నిర్దహతే క్షణాత్.**

**పద్మపత్రం యథా తోయైః స్వస్థైరపి న లిప్యతే,**
**శబ్దాదివిషయాంభోభిస్తద్వద్ జ్ఞానీ న లిప్యతే.**

1. శివధర్మోత్తరపురాణం - 7-22-11-51, 52
2. లింగపురాణం - 1-86-118, 119

**యద్వన్మంత్రబలోపేతః క్రీడన్ సర్పైర్న దంశ్యతే,**
**క్రీడన్నపి న లిప్యేత తద్వదింద్రియపన్నగైః,**
**మంత్రౌషధిబలైర్యద్వజ్జీర్యతే భక్షితం విషమ్,**
**తద్వత్సర్వాణి పాపాని జీర్యంతే జ్ఞానినః క్షణాత్.**

యోగి కోరి గాని, కోరక గాని చేసిన కర్మబంధాలను జ్ఞానమనే ఖడ్గంతో తునకలు చేసి పరిశుద్ధుడై ఆత్మచింతన చేస్తాడు. ధగధగ మండుతున్న అగ్ని ఎండు కర్రలనే గాక పచ్చి కర్రలను కూడ దహించగలదు. అట్లే జ్ఞానమనెడి అగ్ని శుభకర్మలను మరియు అశుభకర్మలను క్షణకాలంలోనే దహించగలదు. తామరాకులు వాటి మీద ఉండే నీటితో అంటి, అంటనట్లు ఉండే విధంగా జ్ఞానికి లౌకికాలైన ఏ విషయాలు అంటజాలవు. సర్వమంత్రం తెలిసినవాడు అన్నివేళలా పాములతో కలసి ఉన్నా అవి అతనిని కాటువేయవు. అట్లే ఇంద్రియాలనే సర్పాలు జ్ఞానిని ఏమీ చేయజాలవు. విషాన్ని తిన్నవానికి మంత్రబలంచేత గాని, ఓషధుల బలంచేత గాని ఆ విషం దిగిపోతుంది. అట్లే జ్ఞానికి పాపాలన్నీ క్షణంలో హరిస్తాయి - అని తాత్పర్యం.

ఈ శ్వేతాశ్వతరోపనిషత్తులోని ప్రథమాధ్యాయభాష్యంలో (పుట-1133-1135) కొన్ని పురాణశ్లోకాలు -

**ధర్మాధర్మౌ జన్మమృత్యూ సుఖదుఃఖేషు కల్పనా,**
**వర్ణాశ్రమాస్తథా వాసః స్వర్గో నరక ఏవ చ.**

అనే శ్లోకంతో ఆరంభించి -

**కౌమారతారుణ్యజరావియోగసంయోగభోగానశనవ్రతాని,**
**ఇతీదమీదృగ్విదయం నిధాయ తూష్ణీమాసీనః సుమతిం వివిద్ధి.**

**"బ్రహ్మ సత్యం, జగన్మిథ్య"** అనే వేదాంతసిద్ధాంతాన్ని స్థిరీకరించారు శ్రీభగవత్పాదులవారు. ధర్మం-అధర్మం, పుట్టుక-మరణం,సుఖం-దుఃఖం, వర్ణాశ్రమాలు, స్వర్గం-నరకం-అనే అంశాలేవీ యోగికి వర్తించవు. బాల్యం, యౌవనం, వార్ధక్యం, సంయోగం, వియోగం, భోగాలు, ఉపవాసాలు, వ్రతాలు - ఇవన్నీ ప్రకృతివికారాలు అని భావించిన యోగి మౌనంగా ఉంటాడని భావం. (ప్రస్తుతం లభ్యమవుతున్న పురాణప్రతుల్లో ఈ శ్లోకాలు కనిపించటం లేదు)

ఇట్లే ఈ సిద్ధాంతానికి అనుకూలములైన **విష్ణుధర్మపురాణంలోని** -

**అనాదిసంబంధవత్యా క్షేత్రజ్ఞోఽ యమవిద్యయా,**
**యుక్తః పశ్యతి భేదేన బ్రహ్మ తత్త్వాత్మని స్థితమ్.**[1]

అనే శ్లోకంతో ఆరంభించి (పుట- 1136-1137) -

---

1. విష్ణుధర్మపురాణం 96-13

**ఆత్మా క్షేత్రజ్ఞసంజ్ఞో హి సంయుక్తః ప్రాకృతైర్గుణైః,**

**తైరేవ విగతః శుద్ధః పరమాత్మా నిగద్యతే.**[1]

మొదలైన 14 శ్లోకాలనుట్టంకించారు. సంసారి ఎంతో కాలంగా తనలో పేరుకొనిపోయిన అవిద్య కారణంగా జీవ-బ్రహ్మలను భేద దృష్టితో చూస్తాడు. క్షేత్రజ్ఞుడను పేరుగల జీవుడు లౌకిక వాసనలతో ఉంటాడు. అతడు అలాంటి వాసనలకు దూరమైతే పరమాత్మ కాగలడని ఈ శ్లోకాల భావం. ఆ తరువాత ఇదే జగన్మిథ్యతత్త్వానికి ప్రమాణంగా **విష్ణుపురాణం**లోని –

**పరమాత్మా త్వమేవైకో నాన్యోఽస్తి జగతః పతే,**

**తవైష మహిమా యేన వ్యాప్తమేతచ్చరాచరమ్.**[2]

ఈ శ్లోకంతో మొదలుకొని (పుట- 1138-1142) –

**ఇతీరితస్తేన స రాజవర్యస్తత్యాజ పరమార్థదృష్టిః,**

**స చాపి జాతిస్మరణాప్తబోధస్తత్రైవ జన్మన్యపవర్గమాప.**[3]

వరకు 30 శ్లోకాలను ఉదాహరించారు. "ఓ జగద్రక్షకా! నీవొక్కడివే పరమాత్మవు. నీకంటె మహత్తరమైనదేదీ లేదు. ఈ చరాచరజగత్తు నీ మహిమతో నిండియున్నది." ఈ మొదలైన అవధూతయొక్క మాటలచేత సౌవీరదేశంయొక్క రాజు పరమార్థదృష్టిని పొందినవాడై జీవేశ్వరుల భేదబుద్ధిని వదలుకొన్నాడు. అతనితో పాటు పండితుడు కూడ తత్త్వజ్ఞానంతో మోక్షాన్ని పొందాడని భావం. ఇట్లే **లింగపురాణం**లోని 5 శ్లోకాలతో పాటు పరాశర ప్రోక్తాలైన 8 శ్లోకాలను కూడ భగవత్పాదులు ప్రదర్శించారు.(పుట-1142-1144)

అంతటా ఏకత్వాన్ని చూడాలి. భేదబుద్ధి తగదని నిరూపించేందుకు సంసిద్ధులైన శ్రీశంకరులు ఇందుకు ప్రమాణంగా **విష్ణుపురాణం**లోని వచనాలను స్వీకరించారు(పుట-1153). ఈ వచనాలు ఈ విధంగా ఉన్నాయి –

**యదేతద్దృశ్యతే మూర్తమేతద్ జ్ఞానాత్మనస్తవ,**

**భ్రాంతిజ్ఞానేన పశ్యంతి జగద్రూపమయోగినః.**[4]

**యే తు జ్ఞానవిదః శుద్ధచేతసస్తేఽఖిలం జగత్,**

**జ్ఞానాత్మకం ప్రపశ్యంతి త్వద్రూపం పారమేశ్వరమ్.**[5]

**నిదాఘోఽప్యుపదేశేన తేనాద్వైతపరోఽభవత్.**[6]

**సర్వభూతాన్యశేషేణ దదర్శ స తదాత్మనః,**

**తథా బ్రహ్మ తతో ముక్తిమవాప పరమాం ద్విజః.**[7]

---

1. విష్ణుధర్మపురాణం - 100-61
2. విష్ణుపురాణం - 1-4-38
3. విష్ణుపురాణం - 2-16-24
4. విష్ణుపురాణం - 1-4-39
5. విష్ణుపురాణం - 1-4-41
6. విష్ణుపురాణం - 2-16-19
7. విష్ణుపురాణం - 2-16-20

"ఈ జగమంతా జ్ఞానస్వరూపుడవైన నీ రూపమే. అజ్ఞానులు భ్రాంతివలన దీనిని జగత్తుగా భావిస్తున్నారు. జ్ఞానులు మాత్రం జ్ఞానస్వరూపుడవైన నీ స్వరూపంగా భావిస్తున్నారు" ఈ విధమైన ఉపదేశాలచేత నిదాఘుడు సకల ప్రాణులను పరమాత్మగ భావించాడు. ఈ కారణంగా అతనికి బ్రహ్మసాక్షాత్కారం కలిగింది. సమస్తాన్ని ఆత్మ స్వరూపంగా తెలుసుకొని ఆత్మకంటె వేరైనదేదీ లేదు - అనే అద్వైత భావన కలవానిని "బ్రహ్మభూతుడు" అని వేద-శాస్త్రాలు వక్కాణిస్తున్నాయి.

భగవంతుడు ఒక్కడే. ఆయనే బ్రహ్మ-విష్ణు-మహేశ్వరులనే పేర్లతో పిలవబడుతున్నాడు - అని తెలియజేసే **విష్ణుపురాణ**వచనం ఈ శ్వేతాశ్వతరోపనిషద్భాష్యంలో ఈక్రింది విధంగా ఉంది (పుట-1166)-

> **సర్గస్థిత్యంతకరిణీం బ్రహ్మవిష్ణుశివాత్మికామ్,**
> **స సంజ్ఞాం యాతి భగవానేక ఏవ జనార్దనః.**[1]

తృప్తి తొమ్మిది విధాలుగ ఉంటుందనీ, లౌకికాలైన విషయాలు మనిషిని కోరికల వైపు మళ్ళిస్తాయనీ, భోగాలకలవాటు పడితే తృప్తి ఏ మాత్రం ఉండదనీ కోరికలను అణచుకొని తీరాలి - అంటూ ఇదే విషయాన్ని **శ్రీమద్భాగవతం** కూడ తెలియజేస్తున్నదని శ్రీభగవత్పాదులవారి ఆశయం. (పుట-1176) భాగవతవచనం -

> **న జాతు కామః కామానాముపభోగేన శామ్యతి,**
> **హవిషా కృష్ణవర్త్మేవ భూయ ఏవాభివర్ధతే.**[2]

జీవాత్మ-పరమాత్మలు వేరు కాదని తెలియజేసే **విష్ణుధర్మపురాణో**క్తులను చూపెట్టారు శ్రీశంకరులు-(పుట-1184)-

> **పశ్యత్యాత్మానమన్యం తు యావద్వై పరమాత్మనః,**
> **తావత్సంభ్రామ్యతే జంతుర్మోహితో నిజకర్మణా.**[3]
> **సంక్షీణశేషకర్మా తు పరం బ్రహ్మ ప్రపశ్యతి,**
> **అభేదేనాత్మనః శుద్ధం శుద్ధత్వాదక్షయో భవేత్.**[4]

తాను, పరమాత్మ ఒకటి కాదని, వేఱు వేఱనే భేదదృష్టి ఉన్నంతవరకు జీవుడు కర్మలకు వశుడౌతాడు. ఈ కర్మబంధాలు క్షీణించిన నాడు పరబ్రహ్మ స్వరూపుడు కాగలడు. రాజా! జీవాత్మ-పరమాత్మల భేదం అజ్ఞానమూలకం. ఈ అజ్ఞానం తొలగిన నాడు జీవుడు పరమాత్మ కాగలడు - అని ఈ పురాణవచనాల సారం.

ఈ అంశానికి సంబంధించి **విష్ణుపురాణో**క్తులు ఈ విధంగా ఉన్నాయి. (పుట-1184,1192) -

> **విభేదజనకేఽజ్ఞానే నాశమాత్యంతికం గతే,**
> **ఆత్మనో బ్రహ్మణో భేదమసంతం కః కరిష్యతి.**[5]

---

1. విష్ణుపురాణం - 1-2-66
2. శ్రీమద్భాగవతం - 9-19-14
3. విష్ణుధర్మపురాణం - 96-14
4. విష్ణుధర్మపురాణం - 96-15
5. విష్ణుపురాణం - 6-7-96

**జ్ఞానాత్మకస్యామలసత్త్వరాశేరపేతదోషస్య సదా స్ఫుటస్య,**

**కిం వా జగత్యస్తి సమస్తపుంసామజ్ఞాతమస్యాస్తి హృది స్థితస్య.**[1]

జీవాత్మ–పరమాత్మల భేదబుద్ధికి కారణమైన అజ్ఞానం తొలగిన నాడు ఈ భేదబుద్ధికి అవకాశముండదు – అని ఈ వచనాల సారం.

ధ్యానఫలితాన్ని మరియు జ్ఞానఫలితాన్ని వివరించే వేళలో శంకరులు **శివధర్మోత్తరపురాణ** వచనాన్ని ప్రమాణంగా చూపారు (పుట–1204) –

**ధ్యానాదైశ్వర్యమతులమ్, ఐశ్వర్యాత్సుఖముత్తమమ్,**

**జ్ఞానేన తత్పరిత్యజ్య విదేహో ముక్తిమాప్నుయాత్.**

ధ్యానంవల్ల పుష్కలమైన ఐశ్వర్యం, తద్ద్వారా మంచి లౌకిక సుఖం లభిస్తుంది. కాని, జ్ఞానంవల్ల దేహాభిమానం తొలగి మోక్షం ప్రాప్తిస్తుందని భావం. (ప్రస్తుతం లభ్యమవుతున్న పురాణాల్లో ఈ శ్లోకం కనిపించటం లేదు)

యోగి తన స్వరూపాన్ని పూర్తిగా ఎప్పుడు తెలుసుకొంటాడో, నాటి నుంచి అతడు జీవన్ముక్తుడు కాగలడనే భావాన్ని తెలిపే **బ్రహ్మపురాణ**వచనాలను ఆధారంగా చూపారు (పుట–1206) –

**యస్మిన్ కాలే స్వమాత్మానం యోగీ జానాతి కేవలమ్,**

**తస్మాత్కాలాత్ సమారభ్య జీవన్ముక్తో భవేదసౌ.**

**మోక్షస్య నైవ కించిత్ స్యాదన్యత్ర గమనం క్వచిత్,**

**స్థానం పరార్థ్యమపరం యత్ర గచ్ఛంతి యోగినః.**

**అజ్ఞానబంధభేదస్తు మోక్షో బ్రహ్మలయస్త్వితి.**

యోగి ఎప్పుడైతే ఆత్మను పరిశుద్ధమైనదని భావిస్తాడో ఆ వేళనుంచి అతడు జీవన్ముక్తుడు కాగలడు. శ్రేష్ఠమైన స్థానంలో ఉన్న యోగికి మోక్షంకంటె భిన్నమైన ఉత్తమ స్థానం ఏదీ ఉండదు. అజ్ఞానకారణంగా ఏర్పడిన బంధాలను తొలగించుకొని బ్రహ్మలో లీనమవటమే మోక్షం – అని తాత్పర్యం. (ప్రస్తుతం లభ్యమవుతున్న పురాణాల్లో ఈ శ్లోకాలు కనిపించటం లేదు)

జీవన్ముక్తుని స్వరూపాన్ని **లింగపురాణం** ఈ విధంగా నిర్దేశించింది (పుట – 1206) –

**ఇహ లోకే పరే చైవ కర్తవ్యం నాస్తి తస్య వై.**[2]

**జీవన్ముక్తో యతస్తస్మాద్ బ్రహ్మవిత్పరమార్థతః.**[3]

ఈ లోకంలో గాని, ఇతర లోకాల్లో గాని ఎవరికైతే కర్తవ్యమనేది ఉండదో అతడే జీవన్ముక్తుడు. అతడే బ్రహ్మజ్ఞాని. **శివధర్మోత్తరపురాణం** కూడా ఇలా వక్కాణిస్తుంది (పుట–1206) –

---

1. విష్ణుపురాణం - 5-7-32
2. లింగపురాణం -1-86-106
3. లింగపురాణం - 1-86-107

**వాంఛాత్యయేఽపి కర్తవ్యం కించిదస్య న విద్యతే,**
**ఇహైవ స విముక్తః స్యాత్ సంపూర్ణః సమదర్శనః.**

ఏవైనా కోరికలంటూ ఉంటే అవన్నీ నెఱవేఱిన తరువాత యోగికి కర్తవ్యమంటూ ఏదీ ఉండదు. కనుక అతడు పరిపూర్ణుడై మోక్షానికి అర్హుడవుతాడు - అని తాత్పర్యం. (ప్రస్తుతం లభ్యమవుతున్న పురాణాల్లో ఈ శ్లోకం కనపించటం లేదు)

యోగులయొక్క అంతఃస్థితిని వర్ణించిన **శివధర్మోత్తరపురాణ**వచనాలను శ్రీశంకరులు స్మరించారు (పుట-1209)-

**శివమాత్మని పశ్యంతి ప్రతిమాసు న యోగినః,**
**ఆత్మస్థం యః పరిత్యజ్య బహిఃస్థం భజతే శివమ్.**
**హస్తస్థం పిండముత్సృజ్య లిహ్యేత్కూర్పరమాత్మనః,**
**సర్వత్రావస్థితం శాంతం న పశ్యంతీహ శంకరమ్.**
**జ్ఞానచక్షుర్విహీనత్వాదంధః సూర్యం యథోదితమ్,**
**యః పశ్యేత్సర్వగం శాంతం తస్యాధ్యాత్మస్థితః శివః.**
**ఆత్మస్థం యే న పశ్యంతి తీర్థే మార్గన్తి తే శివమ్,**
**ఆత్మస్థం తీర్థముత్సృజ్య బహిస్తీర్థాది యో వ్రజేత్.**
**కరస్థం స మహారత్నం త్యక్త్వా కాచం విమార్గతి.**

యోగులు పరమాత్మను ప్రతిమలలో కాక ఆత్మలో దర్శిస్తారు. తనలో ఉన్న పరమాత్మను కాదని ఎక్కడో దూరంగా ఉన్నదాన్ని పరమాత్మ అని తలచినవాడు మూర్ఖుడే. లేహ్యాన్ని దగ్గరున్న అరచేత్తో తీసుకొంటారే గాని, మోచేతితో కాదు కదా! అంధుడు ఉదయిస్తున్న సూర్యుణ్ణి ఏవిధంగా చూడలేడో, అట్లే మూర్ఖుడు సర్వవ్యాపియైన భగవంతుణ్ణి దర్శింపలేడు. తనలోని పరమాత్మను దర్శించుకొనే భాగ్యం లేనివారు తీర్థక్షేత్రాల్లో ఆ పరమాత్మను అన్వేషిస్తారు. చేతిలో ఉన్న అమూల్యమైన రత్నాన్ని కాదని దూరంగా ఉన్న గాజుముక్కను వెతుక్కుంటారు. ఇది అజ్ఞానుల స్వభావమని ఈ శ్లోకాల ఆశయం. (ప్రస్తుతం లభ్యమవుతున్న పురాణప్రతుల్లో ఈ శ్లోకాలు కనిపించటం లేదు)

సమాధి అంటే ఏమిటి ? ఈ ప్రశ్నకు సమాధానంగా **విష్ణుపురాణం** ఇలా వివరించింది (పుట-1210) -

**తస్యైవ కల్పనాహీనస్వరూపగ్రహణం హి యత్ ।**
**మనసా ధ్యాననిష్పాద్యం సమాధిః సోఽభిధీయతే ॥**[1]

ధ్యానించేవాడు, ధ్యానం, ధ్యానింపబడేది - అనే భేదకల్పన చేయకుండా ఈ మూడింటిలోను ధ్యానింపబడేదనే (ధ్యేయం) ఒకే భావన కలిగితే దానినే 'సమాధి' అంటారు - అని ఈ శ్లోకం యొక్క అభిప్రాయం.

1. విష్ణుపురాణం - 6-7-92

భగవంతుడంటే భగము కలవాడు. భగమంటే 1) సమగ్రమైన ఐశ్వర్యం 2) ధర్మం 3) యశస్సు 4) సంపద 5) జ్ఞానం 6) వైరాగ్యం - అనే ఆరు అంశాల సమూహం. ఈ విషయాన్ని **విష్ణుపురాణం** మనకు బోధిస్తున్నదిలా (పుట-1252) -

**ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసః శ్రియః,**
**జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా.**[1]

**"కపిలోఽగ్రజః"** అనే **పురాణవచనాన్ని** అనుసరించి జ్ఞానయోగులలో ప్రథముడు కపిలుడని భగవత్పాదులవారు కొన్ని శ్లోకాలనుదహరించారు. ఇవి ఏ పురాణములోనివనే విషయమై అన్వేషించాల్సి ఉంది.

ఈ విధంగా శ్వేతాశ్వతరోపనిషత్తులో ఎన్నెన్నో పురాణోక్తులను మనకందించారు శ్రీశంకరులు.

➢ **బృహదారణ్యకోపనిషత్తు** - ప్రథమాధ్యాయం నాలుగవ బ్రాహ్మణంలోని ఆరవ మంత్రభాష్యంలో - **"పురాణే చ - బ్రహ్మవృక్షః సనాతనః"** అనే పంక్తి ఉన్నది. (పుట-189) సంసారవృక్షవర్ణనక్రమంలో ఈ వాక్యం కనిపిస్తోంది. ఇక్కడ పురాణప్రామాణ్యం స్పష్టమవుతోంది.

కర్మస్వరూపం అజ్ఞానమయం, విద్యాస్వరూపం జ్ఞానమయమనే వ్యాసమహర్షుల వచనాన్ని కొందరు విని ఉందరు కాబోలు అంటూ కర్మ-జ్ఞానాల భేదాన్ని కొన్ని శ్లోకాలతో ప్రశ్నోత్తరరూపంగా భాష్యంలో వివరించారు (పుట-539-540) - ఈ శ్లోకాలు **మహాభారతంలో** ఉన్నాయి.

**యదిదం వేదవచనం కురు కర్మ త్యజేతి చ,**
**కాం గతిం విద్యయా యాంతి కాం చ గచ్ఛంతి కర్మణా.**[2]
**ఏతద్వై శ్రోతుమిచ్ఛామి తద్భవాన్ ప్రబ్రవీతు మే,**
**ఏతావన్యోన్యవైరూప్యే వర్తేతే ప్రతికూలతః.**[3]
**కర్మణా బధ్యతే జంతుర్విద్యయా చ విముచ్యతే,**
**తస్మాత్కర్మ న కుర్వంతి యతయః పారదర్శినః.**[4]

"కర్మలు చేయుము" మరియు "కర్మలను విడువుము" అని వేదం చెబుతుంది. విద్యవలన ఏమి ప్రాప్తించును? కర్మవలన ఏమి ప్రాప్తించును? ఈ విషయాన్ని తెలిసికోదలచాను. దయతో చెప్పుము. కర్మ మరియు జ్ఞానం ఈ రెండు పరస్పర విరుద్ధాలు కదా! అందుకే ఈ సందేహం" అని ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం- కర్మలచేత జీవుడు ఈ సంసారంలో బద్ధుడవుతాడు. జ్ఞానంచేత ముక్తుడవుతాడు. కనుకనే దూరదృష్టిగల మహనీయులు కర్మలనాచరించరు - అని తాత్పర్యం.

---

1. విష్ణుపురాణం - 6-5-74
2. The Mahabharata వన - 2-70
3. The Mahabharata శాంతి - 233-2
4. The Mahabharata శాంతి - 233-7

నాలుగవ అధ్యాయం 4 వ బ్రాహ్మణంలోని తొమ్మిదవ మంత్రభాష్యంలో (పుట-1073) **శాంతిపర్వశ్లోకం**-

**అపుణ్యపుణ్యోపరమే యం పునర్భవనిర్భయాః,**
**శాంతాః సన్న్యాసినో యాన్తి తస్మై మోక్షాత్మనే నమః.**[1]

పాప-పుణ్యాలు తొలగిన తరువాత పునర్జన్మకు భయపడని వారై దేనినైతే ప్రశాంతచిత్తులు, సన్న్యాసులు పొందుతారో అదియే మోక్షమని భావం.

నాలుగవ అధ్యాయం 5 వ బ్రాహ్మణంలో (పుట-1153) **శాంతిపర్వ**వచనం -

**త్యాగ ఏవ హి సర్వేషాముక్తానమపి కర్మణామ్,**
**వైరాగ్యం పునరేతస్య మోక్షస్య పరమోఽవధిః.**[2]

శాస్త్రంలో చెప్పబడిన కర్మలన్నిటినీ త్యజించాలి. వైరాగ్యమే మోక్షానికి సోపానమని భావం.

➢ **ఛాందోగ్యోపనిషత్తు** - 5 వ అధ్యాయంలోని 10 వ ఖండం భాష్యంలో (పుట-467) ఒక పంక్తి భావం ఈ విధంగా ఉంది- "**పురాణములు** మరియు స్మృతుల ప్రామాణ్యాన్ని అనుసరించి ఊర్ధ్వరేతస్కులగు నైష్ఠికబ్రహ్మచారులకు సూర్యసంబంధమైన ఉత్తరమార్గం ప్రసిద్ధమైనది." **(పురాణస్మృతిప్రామాణ్యాదూర్ధ్వరేతసాం బ్రహ్మచారిణా-ముత్తరేణార్యమ్ణః పంథాః ప్రసిద్ధః)**

ఇక్కడే కొన్ని పంక్తుల తరువాత భాష్యపంక్తి భావం ఈ విధంగా ఉంది - "**పౌరాణికులు** ఇలా అంటున్నారు" (తథా చ **పౌరాణికాః** - - - - ఇత్యాహుః) -

ఏడవ అధ్యాయంలోని 26 ఖండంలో (పుట-761) - శ్రీశంకరులు భగవంతుడిని నిర్వచిస్తూ **విష్ణుపురాణ**శ్లోకాన్ని ఉదాహరించారు-

**ఉత్పత్తిం ప్రలయం చైవ భూతానామాగతిం గతిమ్ ।**
**వేత్తి విద్యామవిద్యాం చ స వాచ్యో భగవానితి ॥**[3]

భూతాల ఉత్పత్తి, లయ, ఆగమనం, గమనం మరియు విద్య, అవిద్యలను తెలిసినవాడు భగవంతుడు.

ఈ విధంగా కొన్ని ఉపనిషత్తుల భాష్యాన్ని పరిశీలించినప్పుడు తమ సిద్ధాంతాలకు ప్రమాణంగా ఎన్నో పురాణోక్తులను శ్రీశంకరభగవత్పాదులు ప్రతిపాదించినట్లు స్పష్టమవుతోంది.

## II. శ్రీమద్భగవద్గీతాభాష్యంలో పురాణవచనాలు -

**శ్రీమద్భగవద్గీత** - మూడవ అధ్యాయంలో 37 వ శ్లోకభాష్యంలో **విష్ణుపురాణం**లోని 2 శ్లోకాలు సంగ్రహించబడ్డాయి. (పుట-102)

1. The Mahabharata శాంతి - 47-36
2. The Mahabharata శాంతి - 308-29
3. విష్ణుపురాణం - 6-5-78

**ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసః శ్రియః,**
**వైరాగ్యస్యాథ మోక్షస్య షణ్ణాం భగ ఇతీరణా.**[1]

'భగ'శబ్దార్థాన్ని వివరించిన శ్లోకమిది. భగవంతుడంటే భగము కలవాడు. భగమంటే 1) సమగ్రమైన ఐశ్వర్యం 2) ధర్మం 3) యశస్సు 4) సంపద 5) జ్ఞానం 6) వైరాగ్యం – అనెడి 6 అంశాల సమూహమని భావం. ఈ పురాణం ఆధారంగానే 'భగవంతుడు' అనే శబ్దార్థవివరణ ఇలా ఉన్నది –

**ఉత్పత్తిం ప్రలయం చైవ భూతానామాగతిం గతిమ్,**
**వేత్తి విద్యామవిద్యాం చ స వాచ్యో భగవానితి.**[2]

భూతాల ఉత్పత్తి, లయ, ఆగమనం, గమనం మరియు విద్య, అవిద్యలను తెలిసినవాడు భగవంతుడు.

ఈ రెండు శ్లోకాలు శ్వేతాశ్వతరోపనిషద్భాష్యంలో కూడా కనిపిస్తాయి. అయితే మొదటి శ్లోకంలో కొంత పాఠభేదం ఉంది.

15 వ అధ్యాయం ప్రథమశ్లోకభాష్యంలో **పురాణే చ** అంటూ 4 పురాణ శ్లోకాలనుదహరించారు (పుట-365-366) – 3 శ్లోకాలు **బ్రహ్మాండపురాణం**లో సాక్షాత్కరిస్తాయి. 4 వ శ్లోకం చిన్న మార్పుతో **మహాభారతం**లో కనిపిస్తోంది.

**అవ్యక్తమూలప్రభవస్తస్యైవానుగ్రహోత్థితః,**
**బుద్ధిస్కంధమయశ్చైవ ఇంద్రియాంతరకోటరః.**[3]
**మహాభూతవిశాఖశ్చ విషయైః పత్రవాంస్తథా,**
**ధర్మాధర్మసుపుష్పశ్చ సుఖదుఃఖఫలోదయః.**[4]
**ఆజీవ్యః సర్వభూతానాం బ్రహ్మవృక్షః సనాతనః,**
**ఏతద్బ్రహ్మవనం చైవ బ్రహ్మాచరతి నిత్యశః.**[5]
**ఏతచ్ఛిత్త్వా చ భిత్త్వా చ జ్ఞానేన పరమాసినా,**
**తతశ్చాత్మరతిం ప్రాప్య తస్మాన్నావర్తతే పునః.**[6]

సంసారవృక్షాన్ని వర్ణించిన ఈ శ్లోకాల భావం – "అవ్యక్తరూపంగల మూలంనుండి ఉత్పన్నమైనది, ఆ మూలంయొక్క అనుగ్రహం చేతనే పెరిగింది, బుద్ధి అనే కొమ్మలతో కూడింది, ఇంద్రియాలనే తొఱ్ఱలు కలిగినది, మహాభూతాలనే ఉపశాఖలు కలిగినది, ధర్మం – అధర్మం అనే పుష్పాలు కలిగింది, సుఖ-దుఃఖాలనే ఫలాలతో కూడింది, సకల భూతాలను బ్రతికింపగల్గిన సనాతనవృక్షమిది. దీనినే బ్రహ్మవృక్షమంటారు. ఈ వృక్షాన్ని జ్ఞానమనే ఖడ్గంతో ఛేదించే జ్ఞాని ఆత్మానందాన్ని పొందుతూ అక్కడే స్థిరంగా ఉంటాడు.

---

1. విష్ణుపురాణం – 6-5-74
2. విష్ణుపురాణం – 6-5-78
3. బ్రహ్మాండపురాణం – **1-5-100**
4. బ్రహ్మాండపురాణం – **1-5-101**
5. బ్రహ్మాండపురాణం – **1-5-102**
6. The Mahabharata అశ్వమేధ – **47-14**

ఈ విధంగా శ్రీమద్భగవద్గీతాభాష్యంలో మూడు మరియు పదిహేనవ అధ్యాయాల్లో పురాణోక్తులు సాక్షాత్కరిస్తున్నాయి.

### III. బ్రహ్మసూత్రభాష్యంలో పురాణవచనాలు –

**బ్రహ్మసూత్రభాష్యం** – ద్వితీయాధ్యాయం ప్రథమాధికరణంలో ఈ పురాణవచనాన్ని భగవత్పాదులవారు ఉదాహరించారు (పుట–434) **వాయుపురాణం**లోని శ్లోకమిది –

**అతశ్చ సంక్షేపమిమం శృణుధ్వం నారాయణః సర్వమిదం పురాణః,**
**స సర్గకాలే చ కరోతి సర్వం సంహారకాలే చ తదత్తి భూయః.**[1]

సనాతనుడైన శ్రీమన్నారాయణుడు అంతట వ్యాపించి ఉన్నాడు. ఆ మహనీయుడే సృష్టికర్త మరియు లయకర్త– అని ఆశయం.

ఇదే అధికరణంలో – "**పౌరాణికులు** ఈ విధంగా చెప్తున్నారు" – (తథా చాహుః **పౌరాణికాః**) అంటూ ఈ క్రింది శ్లోకాన్ని ప్రదర్శించారు (పుట–444) బ్రహ్మాండపురాణశ్లోకమిది –

**అచింత్యాః ఖలు యే భావాః న తాంస్తర్కేణ యోజయేత్,**
**ప్రకృతిభ్యః పరం యచ్చ తదంచింత్యస్య లక్షణమ్.**[2]

బ్రహ్మపదార్థం శబ్దమూలకమైంది. కుతర్కానికి అందేది కాదు. ఉపదేశాల ద్వారా మాత్రమే తెలియదగింది– అని భావం.

ఈ శ్లోకాన్ని ఈ అధికరణంలో మరొక చోట కూడ ఉదాహరించారు. (పుట – 476) అయితే ఈ వచనాలు ఏ పురాణం నుండి సంగ్రహించారో తెలియడం లేదు.

ఈవిధంగా శ్రీశంకరభగవత్పాదులవారి ప్రస్థానత్రయభాష్యంలో ప్రత్యక్షమవుతున్న అస్మన్నయనగోచరాలైన పురాణోక్తులను ప్రదర్శించడం జరిగింది.

**ఒక చిన్న చర్చ** – శ్రీశంకరులవారు తమ భాష్య గ్రంథాల్లో ఆయా సందర్భాలననుసరించి శ్రుతివచనాలను, స్మృతివచనాలను, పురాణవచనాలను ఉట్టంకించారు. శ్రుతి–స్మృతి–పురాణగ్రంథాలనే కాక ఎన్నో చోట్ల మహాభారతంలోని శ్లోకాలను కూడ ప్రమాణాలుగా చూపించారు. మహాభారతం ఈ మూడింట్లో ఏ కోవకు చెందింది కాదు. ఇతిహాసంగా మాత్రమే వ్యవహారంలో ఉంది. భగవత్పాదులవారిని "శ్రుతి–స్మృతి–పురాణానామాలయమ్" అంటున్నారే గాని, "ఇతిహాసాలయమ్" అనటం లేదు. మహాభారతేతిహాసంలోని ఎన్నో వచనాలను ప్రమాణాలుగా ప్రదర్శిస్తున్న ఆచార్యులవారిని "ఇతిహాసాలయమ్" అని వ్యవహరించకపోవటం ఒక న్యూనత కదా? అనే ప్రశ్న రావచ్చు.

---

1. వాయుపురాణం (పూర్వార్ధం) – 1-185
2. బ్రహ్మాండపురాణం – 15-7

పై ప్రశ్నకు రెండు విధాలుగా సమాధానాలున్నాయి. 1) శ్రీశంకరులు బహుత్ర మహాభారతాన్ని స్మృతిగా అభివర్ణిస్తున్నారు. 2) ఒక శబ్దాన్ని ప్రయోగించినప్పుడు దాని తాలూకు అర్థం మనకు భాసిస్తోంది. ఇది అందరికి అనుభవంలో ఉంది. అయితే ఆ శబ్దంచేత మరొక శబ్దం తాలూకు అర్థం కూడ అభిలషితమైనప్పుడు "ఉపలక్షణ"ను ఆశ్రయిస్తారు. ఇది శాస్త్రసమ్మతం. "ఏకపదేన తదర్థాన్యపదార్థకథనముపలక్షణమ్". చిన్న దృష్టాంతం- "పెరట్లో బియ్యమారబోశాను. పావురాలు తినకుండ చూడు" అని పురమాయించే వారి ఉద్దేశ్యం - పావురాలు మాత్రమే కాదు. ఇతరాలైన పక్షులు, లేదా జంతువులు కూడ. అదే విధంగా ఇక్కడ కూడ 'పురాణ' శబ్దంచేత ఇతిహాసాన్ని కూడ గ్రహింపవచ్చనే విషయంలో ఏ విధమైన సందేహం అవసరం లేదు. పురాణాలకున్న ప్రాధాన్యం వ్యాసాదిప్రణీతాలైన మహాభారతం మొదలైన గ్రంథాలకు కూడ ఉంది. కనుకనే **"ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్"** అని వచనం.

ఈ కారణంగా 'మహాభారతం' ఆధారంగా భగవత్పాదులవారు ప్రదర్శించిన కొన్ని శ్లోకాలనిక్కడ పొందుపరచడమైంది -

## I. ఉపనిషద్భాష్యంలో మహాభారతవచనాలు -

➢ **ఈశావాస్యోపనిషత్తు** - తృతీయమంత్రభాష్యంలో (పుట-30) శాంతిపర్వోక్తి -

**ద్వావిమావథ పంథానౌ యత్ర వేదాః ప్రతిష్ఠితాః,**
**ప్రవృత్తిలక్షణో ధర్మో నివృత్తౌ చ సుభాషితః.**[1]

మానవుల అభ్యున్నతికి వేదం రెండు మార్గాలను చూపించింది. 1) ప్రవృత్తిధర్మం 2) నివృత్తిధర్మం. మనిషి ఎలా ఉండాలి? ఏమి చేయాలి? మొదలగు అంశాలను ప్రవృత్తిధర్మము ఉపదేశిస్తోంది. ఎలా ఉండరాదో, ఏమి చేయరాదో మొదలగు అంశాలను ఉపదేశించేది నివృత్తిధర్మమని భావం. మహాభారతంలోని శాంతిపర్వంలోని వచనమిది.

➢ **కేనోపనిషత్తు** -

**ప్రక్షాళనాద్ధి పంకస్య దూరాదస్పర్శనం వరమ్.**[2]

వనపర్వవచనమిది (పుట-64) -

కర్మలనాచరించి, అయ్యో! ఆచరించకుండ జ్ఞానమార్గాన్నే ఆశ్రయిస్తే బాగుండేదేమో - అనే భావంతో పశ్చాత్తాపపడకుండ ఏకంగా జ్ఞానమార్గాన్నే ఆశ్రయించటం ఉత్తమం. అడుసు తొక్కనేల, కాలు కడగనేల ? అని భావం.

**కర్మణా బధ్యతే జంతుర్విద్యయా చ విముచ్యతే,**
**తస్మాత్కర్మ న కుర్వన్తి యతయః పారదర్శినః.**[3]

---

1. The Mahabharata శాంతి - 233-6
2. The Mahabharata వన - 2-47
3. The Mahabharata శాంతి - 233-7

శాంతిపర్వంలోని ఈ వచనం కేనోపనిషత్తులో సాక్షాత్కరిస్తోంది. (పుట-67) కర్మలచేత జీవుడు ఈ సంసారంలో బద్ధుడవుతాడు. జ్ఞానంచేత ముక్తుడవుతాడు. కనుకనే దూరదృష్టిగల మహనీయులు కర్మలనాచరింపరని తాత్పర్యం.

**జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః.**[1]

శాంతిపర్వోక్తి. (పుట-191) చేసుకొన్న పాపకర్మలన్నీ క్షీణించినప్పుడు జీవుడికి జ్ఞానం కలుగుతుందని భావం.

➢ **ప్రశ్నోపనిషత్తు -**

**త్యజేదేకం కులస్యార్థే.**[2]

ఉద్యోగపర్వప్రోక్తమైన న్యాయమిది. (పుట - 415)

వంశప్రతిష్ఠకోసం అవసరమైతే ఒకరిని వదులుకోవాలి. గ్రామం బాగుకోసం కులాన్ని వదులుకోవాలి. దేశంకోసం గ్రామాన్ని వదులుకోవాలి. తనకోసం అవసరమైతే భూమండలాన్నే వదలుకోవాలి - ఇది ఈ శ్లోకం భావం.

➢ **ముండకోపనిషత్తు -**

**మనసశ్చేంద్రియాణాం చ హ్యైకాగ్ర్యం పరమం తపః.**[3]

శాంతిపర్వశ్లోకం. (పుట-533) మనస్సు మరియు ఇంద్రియాలను వశపరచుకోవడమే ఉత్తమమైన తపస్సు - అని తాత్పర్యం.

**శకునీనామివాకాశే జలే వారిచరస్య చ,**
**పదం యథా న దృశ్యేత తథా జ్ఞానవతాం గతిః.**[4]

ఆకాశంలో విహరించే పక్షులు, నీటిలో తిరిగే జలచరాలయొక్క అడుగులు మనకు కనిపించవు. ఈ విధంగా జ్ఞానులయొక్క గమన ప్రకారాన్ని మనం చూడజాలమనే అర్థాన్ని తెలియజేసే ఈ వచనాన్ని శాంతిపర్వంనుండి గ్రహించారు శంకరులు. (పుట-550)

➢ **మాండుక్యోపనిషత్తు -**

ముండకోపనిషత్తులో సంగ్రహించిన శ్లోకంయొక్క అర్థమే సుమారుగ మాండూక్యోపనిషత్తులోని ఈ క్రింది శ్లోకములోనూ కనిపిస్తోంది. చిన్న మార్పుతో ఉన్న ఈ శ్లోకం కూడ శాంతిపర్వంలోనిదే (పుట-800) -

**సర్వభూతాత్మభూతస్య సర్వభూతహితస్య చ,**
**దేవా అపి మార్గే ముహ్యంత్యపదస్య పదైషిణః,**[5]

---

1. The Mahabharata శాంతి -197-8
2. The Mahabharata ఉద్యోగ - 37-16
3. The Mahabharata శాంతి -242-4
4. The Mahabharata శాంతి - 174-19
5. The Mahabharata శాంతి - 254-32

సమస్తభూతాలకు ఆత్మవంటి వాడు, మరియు ప్రాణులన్నింటికి మంచిని కోరే మహాత్ముని మార్గం కొరకు దేవతలు కూడ అన్వేషిస్తారు. ఆకాశంలో విహరించే పక్షుల మార్గంవలె సులువుగా ఈ మార్గం తెలియదు.

➢ **తైత్తిరీయోపనిషత్తు** – శీక్షావల్లి చతుర్థానువాకభాష్యంలో (పుట–916) శాంతిపర్వంలోని ఈ క్రింది శ్లోకం సంగ్రహింపబడింది. ఇది కేనోపనిషత్తులో కూడ చూపబడింది –

**జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః,**
**యథాఽఽదర్శతలే ప్రఖ్యే పశ్యంత్యాత్మనమాత్మని.**[1]

పాపాలు క్షీణించిన తరువాత మాత్రమే మానవులకు జ్ఞానం కలుగుతుంది. అద్దం స్వచ్ఛంగా ఉన్నపుడే మన ముఖం బాగా కనిపిస్తుంది. ఇట్లే శుద్ధమైన అంతఃకరణంలో మాత్రమే ఆత్మసాక్షాత్కారం కలుగుతుందని భావం.

భృగువల్లిలోని ప్రథమానువాకంలో (పుట–1076) శాంతిపర్వంలోని ఈ వచనం ఈ క్రింది విధంగా కేనోపనిషత్తులో కూడ చూపబడింది –

**మనసశ్చేంద్రియాణాం చ హ్యైకాగ్ర్యం పరమం తపః,**
**తజ్జ్యాయః సర్వధర్మేభ్యః స ధర్మః పర ఉచ్యతే.**[2]

మనస్సు మరియు ఇంద్రియాలను వశపఱచుకోవడమే ఉత్తమమైన తపస్సు. అన్ని ధర్మములకంటె ఈ ఇంద్రియ నిగ్రహమే శ్రేష్ఠమైన ధర్మం – అని భావం.

## II. శ్రీమద్భగవద్గీతాభాష్యంలో మహాభారతవచనాలు –

శ్రీమద్భగవద్గీత – రెండవ అధ్యాయంలో (పుట–45) శాంతిపర్వవచనం –

**ద్వావిమావథ పంథానౌ యత్ర వేదాః ప్రతిష్ఠితాః,**
**ప్రవృత్తిలక్షణో ధర్మో నివృత్తౌ చ సుభాషితః.**[3]

మానవుల అభ్యున్నతికి వేదం రెండు మార్గాలను చూపించింది. 1) ప్రవృత్తి ధర్మం 2) నివృత్తి ధర్మం. మనిషి ఎలా ఉండాలి ? ఏమి చేయాలి ? – మొదలగు అంశాలను ప్రవృత్తిధర్మం ఉపదేశిస్తోంది. ఎలా ఉండకూడదో, ఏమి చేయకూడదో– మొదలగు అంశాలను ఉపదేశించేది నివృత్తి ధర్మమని భావం. 13వ అధ్యాయంలో కూడ ఈ శ్లోకముంది. (పుట–300)

ఈ అధ్యాయంలోనే స్త్రీపర్వవచనం (పుట–51) –

**అదర్శనాదాపతితః పునశ్చాదర్శనం గతః,**
**నాసౌ తవ న తస్య త్వం వృథా కా పరిదేవనా.**[4]

---

1. The Mahabharata శాంతి – 197–8
2. The Mahabharata శాంతి – 242–4
3. The Mahabharata శాంతి – 233–6
4. The Mahabharata స్త్రీ – 2–8

పుత్ర-మిత్రాదులు మన పుట్టుకకు ముందే ఉంటారు. అయితే అగుపించరు. తరవాత కూడ వారగుపించరు. వారు నీవారు కారు. నీవు వారి వాడివి కావు. గనుక దుఃఖం తగదని భావం.

మూడవ అధ్యాయంలో శాంతిపర్వవచనం (పుట-79) -

**కర్మణా బధ్యతే జంతుర్విద్యయా చ విముచ్యతే,**
**తస్మాత్కర్మ న కుర్వన్తి యతయః పారదర్శినః.**[1]

కర్మలచేత జీవుడు ఈ సంసారంలో బద్ధుడవుతాడు. జ్ఞానంచేత ముక్తుడవుతాడు. కనుకనే దూరదృష్టిగల మహనీయులు కర్మలనాచరించరని తాత్పర్యం.

ఈ అధ్యాయంలోనే (పుట-85) శాంతిపర్వంలోని మఱియొక వచనం -

**జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః.**[2]

పాపాలు క్షీణించిన తరువాత మాత్రమే మానవులకు జ్ఞానం కలుగుతుందని భావం.

ఆరవ అధ్యాయంలో (పుట-173) శాంతిపర్వోక్తి -

**నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తమ్**
**యథైకతా సమతా సత్యతా చ,**
**శీలం స్థితిర్దండనిధానమార్జవమ్**
**తతస్తతశ్చోపరమః క్రియాభ్యః.**[3]

సమత, సత్యం, శీలం, స్థితి, అహింస, వంకర స్వభావం లేకుండటం, కర్మలను వదులుకోవటం - ఈ అంశాలే బ్రాహ్మణునికి సంపదలు. ఇంతకు మించిన సంపదలు ఉండవని భావం.

ఆరవ అధ్యాయంలో (పుట-174) మఱియొక శాంతిపర్వవచనం -

**కామ ! జానామి తే మూలం సంకల్పాత్కిల జాయసే,**
**న త్వాం సంకల్పయిష్యామి తేన మే న భవిష్యసి.**[4]

ఓ కోరికలారా! మీ మూలం నాకు తెలుసు. సంకల్పమే కోరికలకు మూలం. నేను అలాంటి సంకల్పమేమీ చేయను. కనుక మీరు నా దగ్గఱకు రాలేరు - అని తాత్పర్యం.

పన్నెండవ అధ్యాయంలో (పుట-296) శాంతిపర్వవచనం -

**యేన కేనచిదాచ్ఛన్నో యేన కేనాచిదాశితః,**
**యత్ర క్వచన శాయీ స్యాత్తం దేవా బ్రాహ్మణం విదుః.**[5]

---

1. The Mahabharata శాంతి - 237-7
2. The Mahabharata శాంతి - 197-8
3. The Mahabharata శాంతి - 169-35
4. The Mahabharata శాంతి - 171-25
5. The Mahabharata శాంతి - 237-12

బ్రాహ్మణుడంటే ఎవరు? అనే ప్రశ్నకు సమాధానం ఈ శ్లోకం భావం - ఎవరో బట్టలిస్తారు. ఎవరో అన్నం ఎక్కడో పెడతారు. ఎక్కడో పడుకొంటారు తనకంటూ ఏదీ ఉండదు - ఈ లక్షణాలున్నవాడే బ్రాహ్మణుడని దేవతలు చెబుతున్నారు.

పదమూడవ అధ్యాయభాష్యంలో (పుట-301) శాంతిపర్వోక్తి -

**సర్పాన్ కుశాగ్రాణి తథోదపానం జ్ఞాత్వా మనుష్యాః పరివర్జయంతి,**
**అజ్ఞానతస్తత్ర పతంతి కేచిద్ జ్ఞానే ఫలం పశ్య తథా విశిష్టమ్.**[1]

పాములు, ముండ్లు, కోనేరు - వీటిని చూచినపుడు మనిషి జాగ్రత్తగ ఉంటాడు, తప్పుకొంటాడు. తెలిసికోలేని వాడు దెబ్బతింటాడు. ఇట్లే జ్ఞానం కలిగినవాడు ముక్తిఫలాన్ని పొందగలడని భావం.

**III. బ్రహ్మసూత్రభాష్యంలో మహాభారతవచనాలు**

1. **"అంతస్తద్ధర్మోపదేశాత్"(1-1-20)** సూత్రభాష్యంలో (పుట-196) శాంతిపర్వంలోని శ్లోకం -

**మాయా హ్యేషా మయా సృష్టా యన్మాం పశ్యసి నారద,**
**సర్వభూతగుణైర్యుక్తం మైవం మాం జ్ఞాతుమర్హసి.**[2]

ఓ నారదా! నేను మాయను సృష్టించాను. నన్ను చూడగలుగుతున్నావు. సకలభూతాలయొక్క గుణాలతో ఉన్న నన్ను నీవు తెలుసుకోలేవని భావం.

ఈ శ్లోకం **"దర్శయతి చాథో అపి స్మర్యతే" (3-2-17)** సూత్రభాష్యంలో (పుట-710) కూడ ఉంది.

2. **"శబ్దాదేవ ప్రమితః" (1-3-24)** సూత్ర భాష్యంలో (పుట-315)వనపర్వశ్లోకం -

**అథ సత్యవతః కాయాత్ పాశబద్ధం వశం గతమ్,**
**అంగుష్ఠమాత్రం పురుషం నిశ్చకర్ష యమో బలాత్.**[3]

సత్యవంతుని దేహంనుండి పాశాన్ని తొలగించి బొటనవేలు ప్రమాణంగల జీవుణ్ణి యముడు లాగాడని భావం.

3. **"విరోధః కర్మణీతి చేత్"** (1-3-27) ఇత్యాది సూత్రభాష్యంలో (పుట-320) శాంతిపర్వవచనం -

**ఆత్మనో వై శరీరాణి బహూని భరతర్షభ.**[4]
**యోగీ కుర్యాద్బలం ప్రాప్య తైశ్చ సర్వైర్మహీం చరేత్,**
**ప్రాప్నుయాద్విషయాన్ కైశ్చిత్ కైశ్చిదుగ్రం తపశ్చరేత్.**[5]

ఓ భరతశ్రేష్ఠా! ఆత్మకు చాలా శరీరాలుంటాయి. యోగి ఆ శరీరాలతో తన శక్తితో ఉగ్రమైన తపస్సు చేయగలడని భావం.

---

1. The Mahabharata శాంతి - 194-14
2. The Mahabharata శాంతి - 326-43
3. The Mahabharata వన - 281-16
4. The Mahabharata శాంతి - 289-26
5. The Mahabharata శాంతి - 289-27

**4.** **"శబ్ద ఇతి చేన్న"** (1-3-28) ఇత్యాది సూత్రభాష్యంలో (పుట-322) శాంతిపర్వవచనం -

**అనాదినిధనా నిత్యా వాగుత్సృష్టా స్వయం భువా.**[1]

వాక్కు ఆద్యంతాలు లేనిది. బ్రహ్మదేవుడు సృష్టించిన ఈ వాక్కు ముందు వేదరూపంగా వెలువడింది. ఈ వేదాన్ని ఆధారంగా చేసుకునే అన్ని ధర్మాలు వచ్చాయని భావం.

**5.** **"స్మృత్యనవకాశదోషప్రసంగ ఇతి చేత్"** (2-1-1) ఇత్యాది సూత్రభాష్యంలో (పుట-435) శాంతిపర్వోక్తి-

**బహూనాం పురుషాణాం హి యథైకా యోనిరుచ్యతే,**
**తథా తం పురుషం విశ్వమాఖ్యాస్యామి గుణాధికమ్.**[2]

మానవులందఱి సృష్టికి మూలమొకటే. గుణాధికుడైన అటువంటి పురుషుణ్ణి వివరిస్తానని భావం.

**6.** **"విపర్యయేణ తు క్రమోఽత ఉపపద్యతే చ"** (2-3-14) సూత్రభాష్యంలో(పుట-597) శాంతిపర్వవచనం-

**జగత్ప్రతిష్ఠా దేవర్షే! పృథివ్యప్సు ప్రలీయతే,**
**జ్యోతిష్యాపః ప్రలీయన్తే జ్యోతిర్వాయౌ ప్రలీయతే.**[3]

ఓ దేవర్షీ! పృథివిలో జలం లీనమవుతుంది. తేజస్సులో జలం, వాయువులో తేజస్సు లీనమౌతాయి. ఇది విపరీతక్రమమని భావం.

**7.** **"తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్"** (2-3-29) ఇత్యాది సూత్రభాష్యంలో (పుట-609) శాంతిపర్వోక్తి-

**ఉపలభ్యాప్సు చేద్గంధం కేచిద్ బ్రూయురనైపుణాః,**
**పృథివ్యామేవ తం విద్యాత్ అపో వాయుం చ సంశ్రితమ్.**[4]

పృథివిలోనే జలం, వాయువు లభ్యమవుతుంటే, జలంలో గంధం పొందటం గొప్ప విషయం కానేరదు- అని ఆశయం.

**8.** **"కృతాత్యయేఽనుశయవాన్"** (3-1-8) ఇత్యాది సూత్రభాష్యంలో (పుట-670) శాంతిపర్వవచనం-

**కదాచిత్సుకృతం కర్మ కూటస్థమిహ తిష్ఠతి,**
**మజ్జమానస్య సంసారే యావద్దుఃఖాద్విముచ్యతే.**[5]

ఒకప్పుడు చేసికొన్న పుణ్యం ఈ సంసార సాగరంనుండి మనల్ని విముక్తులను చేస్తుంది - అని భావం.

---

1. The Mahabharata శాంతి - 224-55
2. The Mahabharata శాంతి - 338-25
3. The Mahabharata శాంతి - 326-28
4. The Mahabharata శాంతి - 224-40
5. The Mahabharata శాంతి - 279-17

**9.** **"అపి చ సంరాధనే ప్రత్యక్షానుమనాభ్యామ్"** (3-2-24) సూత్రభాష్యంలో (పుట-722) శాంతిపర్వవచనం-

**యం వినిద్రా జితశ్వాసాః సంతుష్టాః సంయతేంద్రియాః,**
**జ్యోతిః పశ్యంతి యుంజానాస్తస్మై యోగాత్మనే నమః.**
**యోగినస్తం ప్రపశ్యంతి భగవంతం సనాతనమ్.**[1]

నిద్ర, గాలి, ఇంద్రియాలను జయించిన వారు, మరియు సంతుష్టులు అంతరాత్మను దర్శింపగలరు. అటువంటి యోగాత్మకు నమస్కారము. యోగులు అట్టి సనాతనుడైన భగవంతుణ్ణి దర్శించగలరని భావం.

**10.** **"సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవత్"** (3-4-26) సూత్రభాష్యంలో (పుట-597) శాంతిపర్వోక్తి-

**కషాయపక్తిః కర్మాణి జ్ఞానం తు పరమా గతిః,**
**కషాయే కర్మభిః పక్వే తతో జ్ఞానం ప్రవర్తతే.**[2]

కర్మలన్నీ పూర్తిగా పక్వమైనపుడు జ్ఞానం కలుగుతుందని భావం. ఈవిధంగా ఇంతవఱకు ప్రస్థానత్రయభాష్యంలో ప్రదర్శించిన మహాభారత వచనాలను ప్రస్తుతించడం జరిగింది.

శ్రీశంకరుల ప్రస్థానత్రయభాష్యంలో నాకు దృగ్గోచరాలైన వ్యాసమహర్షులవారి పురాణవచనాలు లేదా మహాభారతవచనాలను మాత్రమే ప్రమాణంగా చూపడం జరిగింది. మఱెన్నో వచనాలున్నాయి. అయితే ఇతోధికంగా వ్యాసవచనాలను సంగ్రహిస్తూ పోతే ఈ వ్యాసకాయం స్థూలమౌతుందనే వెఱపుతో ముగింపు పలకాలని కాంక్ష.

**విజ్ఞాపన** - పురాణమనే శబ్దానికి తమకు తోచిన విధంగా శాస్త్రసమ్మతం కాని అర్థం నిర్వచించడం సమర్థనీయం కాదు. ఇట్లే "వ్యాసమహర్షి విషయంలోగాని, శంకరభగవత్పాదులవారి విషయంలో గాని తమకెంతో పూజ్యభావముంది, కాని వ్యాసవిరచితాలైన పురాణాలు మాకు సమ్మతం కావు" - అనే చెడు భావన అక్షమ్యం, అపరాధార్హం. మిడి మిడి జ్ఞానాన్ని ఊతగ చేసుకొని అన్నీ తమకు తెలుసుననే వారిని బ్రహ్మదేవుడు కూడ ఒప్పించలేదని భర్తృహరి చెప్పిన -

**అజ్ఞః సుఖమారాధ్యః సుఖతరమారాధ్యతే విశేషజ్ఞః,**
**జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి నరం న రంజయతి.**[3]

అనే ఈ శ్లోకం తఱచుగ గుర్తుకు వస్తుంటుంది. కనుక పురాణేతిహాసోక్తులు సర్వదా మనకాదరణీయాలే. ఈ విషయంలో మరియొక ఆలోచన తగదు.

॥ నమో మహద్భ్యః ॥

1. The Mahabharata శాంతి - 47-35
2. The Mahabharata శాంతి - 262-36
3. सुभाषितत्रिशती (नीतिशतकम्) - 3

వేంకటాద్రిపై వరాహస్వామిని అంజనా కేసరులు దర్శించుట



# 3. శ్రీ వేంకటాచలమాహాత్మ్యం - ప్రామాణికత

డా॥ సముద్రాల వేంకటరంగరామానుజాచార్యులు

తిరుమలక్షేత్రానికి శ్రీనివాసునికి సంబంధించిన సమగ్రేతిహాసాన్ని సాంప్రదాయిక వైభవాన్ని ఆవిష్కరించే గ్రంథాలు మూడు. (1) వేంకటాచలమాహాత్మ్యం (2) వేంకటాచలేతిహాసమాల (3) తిరుమల సమయాచారములు అనేవి. వీటిలో మొదటిది స్వతంత్ర గ్రంథం కాదు. ఇది కేవలం పురాణభాగ సంకలనం మాత్రమే. ఈ సంకలనంలో లభిస్తున్న పురాణాల్లోని అన్ని భాగాలు కాకపోయినా, కొన్ని భాగాలను భగవద్రామానుజులే ఉద్ధరించారు. వేయి సంవత్సరాల నాడు తిరుమలక్షేత్రంలో వేంచేసి ఉన్న మూర్తి విషయంలో సందేహాలు కలిగినప్పుడు, కొండపై ఉన్న మూర్తి శ్రీనివాసుడేనని నిర్ధారించడానికి పురాణ ప్రామాణ్యాన్ని ఆశ్రయించారు భగవద్రామానుజులు. వేదవచనాన్ని, స్మృతివచనాలను, పురాణవచనాలను మూడింటినీ ప్రమాణంగా ఉట్టంకించినా, పురాణవచనాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి.

ఇక్కడ పూర్వపక్షులు శైవులు మొదలైనవారు కూడా తమ పక్షాన్ని సమర్థించుకోవడానికి పురాణాలనే ఆశ్రయించారు. ఈ సందర్భంగా రామానుజుల వాదాన్ని, ప్రతివాదుల వాదాన్ని, వారు ఉట్టంకించిన పురాణ వచనాలను 'శ్రీ వేంకటాచల ఇతిహాసమాల' అనే గ్రంథంలో రామానుజుల శిష్యులైన అనంతాచార్యులు విశేషంగా నిర్దేశించారు. ఇంచుమించుగా 5 స్తబకాలలో వర్ణింపబడిన ఈ వాద–ప్రతివాద ప్రక్రియ, రామానుజులు వేంకటాచలం విషయంలో చేసిన నిర్ణయాలు విస్తారంగా వర్ణింపబడ్డాయి. ఇక్కడ రామానుజులుట్టంకిచిన పురాణ వచనాలను అనంతార్యులు గ్రంథస్థం చేశారు. రామానుజులచే ఉదాహరింపబడిన పురాణాలు ఇవి. (1) వామనపురాణం (2) శ్రీవారాహపురాణం (3) పాద్మపురాణం (4) గారుడపురాణం (5) బ్రహ్మాండపురాణం (6) భవిష్యోత్తరపురాణం (7) బ్రహ్మపురాణం (8) స్కందపురాణం (9) మార్కండేయపురాణం (10) హరివంశంలోని శేషధర్మం అనేవి, ఇంచుమించుగా ఇతిహాసమాలలో విస్తారంగా నిర్దేశింపబడ్డాయి. పురాణాలంబనంగానే ఎన్నో విషయాలను రామానుజులు యాదవరాజసభలో నిర్ధారించడమే కాక, కొండమీద వేంచేసి ఉన్న స్వామి శ్రీనివాసుడేనని నిర్ధారించడానికి కావలసిన ఎన్నో విశేషాలను పురాణాలనుండే ఆవిష్కరించారు.

అయితే ఇక్కడ ఒక ప్రశ్న వేయవచ్చు. పురాణప్రామాణ్యం లేకపోతే, తిరుమలకొండపై ఉన్నది శ్రీనివాసుడేనని తెలియదా? 'అరాయికాణే' ఇత్యాది వేదమంత్రమే ఆ విషయాన్ని నిర్ధారిస్తుంది కదా! అని. నిజమే. ఋగ్వేదం దశమమండలంలోని 'అరాయికాణే' అనే మంత్రం శ్రీనివాసవిషయకం అనడంలో సందేహం లేదు. కాని, ఈ మంత్రం శ్రీనివాసవిషయకమే అని నిర్ణయించడంలో ప్రమాణం ఏమిటి? అనే ప్రశ్న ఉంది. దీన్ని నివారించడానికి కూడా మళ్లీ పురాణాలనే ఆశ్రయించక తప్పదు. ఎలాగంటే, ఈ మంత్రాన్ని ఆ యా ఆచార్యులు శ్రీనివాసపరంగా అన్వయించే ముందు, దీన్ని ఇలా అన్వయించి నిర్దేశించింది ముందుగా పురాణమేననడం నిర్ద్వంద్వం.

**'అరాయికాణే వికటే గిరిం గచ్ఛేతి తం విదుః.**
**ఏవం వేదమయః సాక్షాత్ గిరీంద్రః పన్నగాచలః,**[1]

అని **'భవిష్యోత్తరవచనం'** మంత్ర తాత్పర్యాన్ని స్పష్టపరుస్తోంది. వామనాది పురాణాల ప్రామాణ్యాన్ని వేంకటాచలం విషయంలో స్వీకరించకపోతే, ఇక్కడ ఏ ఆగమ సంప్రదాయం ప్రామాణికమై ఉండేదో మనకు తెలియదు. కాని పురాణం నిర్ద్వంద్వంగా వైఖానసాగమ ప్రక్రియ ఇక్కడ ప్రాచీనసిద్ధమని నిర్ధారించింది.

**భవిష్యోత్తరంలో -**

**కన్యామాసంగతే భానౌ ద్వితీయాయాం జగత్పతేః.**
**ధ్వజారోహణమాధాయ సాంకురార్పణమేవ చ,**
**వైఖానసమునిశ్రేష్ఠైః పూజా మంత్రైః ప్రకల్పితా.**[2]

ఇత్యాది శ్లోకాలు వైఖానసాగమం ఇక్కడ ప్రాచీనంగా ఉన్నదని విశదపరుస్తున్నాయి.

ఈ పురాణాలను ప్రమాణంగా అంగీకరించకపోతే, తిరుమలక్షేత్రంలో వేంచేసి ఉన్నది శ్రీనివాసుడేనని నిర్ధారించడంగాని, పద్మావతీదేవితో శ్రీనివాసునికి పరిణయమైన వైనం గాని అవగతం చేసుకొనే మరొక ప్రమాణం లేనే లేదు. కనుక తిరుమలచరితమే నిరాలంబనమై అప్రామాణికం కావలసి వస్తుంది.

భగవద్రామానుజులు ఎంతో శ్రమకోర్చి, తిరుమల శ్రీనివాసమాహాత్మ్యాన్ని నిరూపించే పురాణభాగాలను స్వీకరించి, ఒక క్రమపద్ధతిలో యాదవరాజసభలో ఉట్టంకించడం జరిగింది. ఈ విషయాన్ని ఇతిహాసమాలాగ్రంథంలో అనంతాచార్యులు ఈ క్రింది విధంగా నిర్దేశించారు.

**"అథ శ్రీవేంకటాచలమాహాత్మ్యపరిశీలన - తత్పర్వత-సాధారణకతిపయ-ధర్మవిశేష-వ్యవస్థాపన-వృత్తాంతః ఉచ్యతే. శ్రీవేంకటాచలమాహాత్మ్యవిషయపురాణభాగాన్ సమంతతః పరిశీలయన్, భగవాన్ రామానుజమునిః"**[3] అంటూ ఈ వృత్తాంతాన్ని ఉట్టంకించారు.

శ్రీ వేంకటాచలమాహాత్మ్యమనే శబ్దప్రయోగాన్ని పలుమారులుట్టంకించడం వల్లనే ఈ పురాణభాగాలన్నీ **"శ్రీవేంకటాచలమాహాత్మ్యం"**గా ప్రసిద్ధ వ్యవహారాన్ని పొందాయి. రామానుజులకు ముందే ఆ యా పురాణాల్లో భాగాలుగా ఉన్న విషయాలపై ఎవ్వరూ అంతగా దృష్టిపెట్టలేదు. రామానుజుల తరువాత కూడ ఈ పురాణ భాగాల అనుసంధానం జరిగినా, దాదాపు 5, 6 వందల సంవత్సరాల తరువాతనే వీటిపై విశేష దృష్టి పడి, వీటిని విశేషంగా ఒక సంకలనంగా తీర్చిదిద్దే విశేష ప్రయత్నం సాగింది. ఈ పురాణ భాగాలను ఎందరో ఉట్టంకించిన రీతిని గమనిస్తే, ఇవన్నీ కొన్ని వందల సంవత్సరాలకు పూర్వమే రామానుజుల తరువాత కాలంలో కూడా ప్రచురితాలయ్యాయని స్పష్టమవుతోంది.

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణ తీర్థఖండాంతర్గతం -4-21,22), ద్వితీయభాగం, పుట - 294, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణ తీర్థఖండాంతర్గతం -14-22,23) ద్వితీయభాగం, పుట - 437, తి.తి.దే. ప్రచురణ
3. శ్రీవేంకటాచలేతిహాసమాల - సప్తమస్తబకారంభం పుట 184

వీటికి ప్రామాణ్యం ఏమిటి? అని ఎవరైనా శంకిస్తే ప్రామాణికులైన ఆచార్యులని ఉదాహరించడమేనని నిర్ద్వంద్వంగా చెప్పవలసి ఉంటుంది. **మన పూర్వాచార్యులు తాము వ్రాసిన గ్రంథాల్లో ఎన్నో గ్రంథాల నుండి ప్రమాణాలను చూపారు. ఆ గ్రంథాలు కాలాంతరంలో కనుమరుగైనా అవి అప్రమాణాలని ఎవ్వరూ అనకూడదు.**

ఉదాహరణానికి శంకరభగవత్పాదులు తమ సూత్రభాష్యంలోను, ఇతరత్ర, తమ పూర్వాచార్యుల వాదాలనుట్టంకించారు. వారిలో భర్తృప్రపంచాచార్యులొక్కరు. ఈయన ప్రాచీన బ్రహ్మపరిణామవాదాన్ని ఆవిష్కరించినట్లు శంకరులు చెప్పారు. వీరి వాదాన్ని సురేశ్వరాచార్యులు తమ వార్తికాల్లో విస్తారంగా చూపించారు. భర్తృప్రపంచాచార్యుడు వ్రాసిన గ్రంథాలను పర్యాలోచించకుండా, వారి వాదాన్ని శంకరులు కాని, సురేశ్వరాచార్యులు కాని స్వకపోలకల్పనం చేసి ఉట్టంకించారని ఎవరైనా అంటే అంతకంటే సాహసం, అవిశ్వసనీయం అయిన దుర్వచనం మరొకటి ఉండదు. అలాగే భగవద్రామానుజులు తమ భాష్యంలో టంక–ద్రమిడ–భారుచి, కపర్ది మొదలైన ఆచార్యుల నామాలను, టంక–ద్రమిడుల వచనాలను ఉట్టంకించారు. టంక–ద్రమిడులను శంకరభగవత్పాదులూ ఉట్టంకించారు. కాని, వారి గ్రంథాలేవీ ఈనాడు లభించడం లేదు. ఇలాగే సంకర్షకాండం, దైవతకాండం అని మన ఆచార్యులు శంకర–రామానుజాదులు ఉట్టంకించిన సూత్రాలు, వచనాలు ఈనాటి ప్రతుల్లో కొన్ని కనిపించినా, కొన్ని కనిపించడం లేదు. అయినా వారి వచనాలు, ఉట్టంకణాలు అప్రమాణం అనే సాహసం ఎవ్వరూ చేయలేరు. వారి ఉట్టంకణాల మూలాన్ని శంకించడం అంటే ఆచార్యుల ప్రామాణ్యాన్నే శంకించడం తప్ప మరేమీ కాదు.

అలాగే భగవద్రామానుజులు యాదవరాజసభలో ఉదాహరించిన పురాణవచనాలన్నీ ప్రతుల్లో ఉన్నాయి. ఆ తరువాత కూడా లభించాయి. ఆ పురాణాల్లోని వేంకటాచల సంబంధితాలైన కథలు తరువాతి కాలంలోనూ ఉదాహరింపబడ్డాయి. ముఖ్యంగా పద్మావతీ పరిణయ వృత్తాంతం మొట్టమొదటిగా పురాణాలలోనే ఉట్టంకింపబడగా, తరువాత కాలంలో, దాదాపు వేయి సంవత్సరాల నాడే కాక, ఆ తరువాత 5, 6 వందల సంవత్సరాల నాడు, ఆ తరువాత అన్నమయ్య, తరిగొండ వెంగమాంబ, వేంకటాధ్వరి మొదలైన వారెందరిచేతనో ఉదాహరింపబడ్డాయి. ఈ పురాణకథలను అశేషవిద్వల్లోకం ఆదరిస్తోంది. కనుక శ్రీ వేంకటాచలమాహాత్మ్యపరంగా పెద్దలుట్టంకించిన ఐతిహ్యాలను కేవలం ఆధునికవివేచనాధోరణిలో విచారించి, ఏవైనా కొన్ని అంశాలు ఈనాటి పురాణప్రతుల్లో లభించకపోతే, అవి అమూలకాలని నిర్ధారించడం **'మూలచ్ఛేదీ తవ పాండిత్యప్రకర్షః'** అనే న్యాయాన్ని పర్యవసింపచేస్తుంది.

"శ్రీవేంకటాచలమాహాత్మ్యం" అనే పేరున సంకలితాలైన పురాణభాగాలపై పరిశోధనం సాగింది. డా. కె.వి. రాఘవాచార్యులు అనే వారు విస్తారంగా దీనిపై పరిశోధన చేసి పైన పేర్కొన్న పురాణాలన్నింటిలో మాహాత్మ్యం స్పష్టంగా ఉందని తేల్చి చెప్పారు. అయితే పై పురాణాల క్రమంలో శ్రీమద్భాగవతం కూడా చేరవలసి ఉంది. అయినా దానిని సంకలనకర్త చేర్చకపోవడం ఆ నాటికి వారు గుర్తించకపోవడమే.

భాగవతంలో బలరాముని తీర్థయాత్రాఘట్టాన్ని వర్ణించే సందర్భంలో బలరాముడు వేంకటగిరిని దర్శించినట్లు నిర్దేశం ఉంది.

**స్కందం దృష్ట్వా యయౌ రామః శ్రీశైలం గిరిశాలయం,**
**ద్రవిడేషు మహాపుణ్యం దృష్ట్వాద్రిం వేంకటం ప్రభుః.**[1]

ఇంతేకాక, త్రిమూర్తుల సహనశీలతను సాత్త్వికతను పరీక్షించి లోకానికి వెల్లడించడానికి భృగుమహర్షి ఇతర మహర్షుల ప్రోద్బలంతో చేసిన ప్రయత్నాన్ని శ్రీభాగవతదశమోత్తరంలోని 89వ అధ్యాయం విపులంగా వర్ణించింది. అయినా, ఈ భాగం పురాణసంకలనంలో చేరలేదు. అంతేకాదు. వారాహపురాణంలోని కొన్ని భాగాలు ఈ సంకలనంలో చేరక మిగిలి ఉన్నాయని 2009లో పరిశోధకులు గమనించారు. దాదాపు ఇప్పటి ప్రతుల్లో లభిస్తున్న 5 అధ్యాయాలు సంకలనంలో చేరలేదు. తరువాత కాలంలో వాటిని పరివర్ధితసంస్కరణంలో చేర్చాలని కూడా భావించారు. కాలగతిలో ఉన్నవే కొన్ని మరుగునపడే అవకాశం ఉంది. భగవద్రామానుజులకు ముందు కాలంలోనే ఈ పురాణభాగాల పర్యాలోచనం చేసిన వారుండి ఉండవచ్చు. అలాంటి వారెవరూ మనకు తెలియదు. తిరుమలక్షేత్రంలో వేంచేసిన స్వామి శ్రీనివాసుడేనని నిర్ధారించడానికి కాని, శ్రీనివాసుడు కాడు, స్కందుడు, లేదా మరొక దైవతం, అని భావించిన ఆనాటి కొందరికి, అన్యాన్యవాదులకు కూడా పురాణాలే ప్రమాణాలుగా నిలిచాయి.

తిరుమలక్షేత్రంలోని స్వామి స్కందుడే అనడానికి వారు కొన్ని పురాణవచనాలనుట్టంకించారు. రామానుజులు వాటి తాత్పర్యాన్నే విశదపరచి వారి వాదాన్ని ఖండించారు. దీన్నిబట్టి పూర్వపక్షులు, సిద్ధాన్తులు ఇరువురూ సమానంగా స్వీకరించిన ప్రమాణాలు పురాణాలేనని స్పష్టం. భగవద్రామానుజులు, పైన పేర్కొన్న 11 పురాణాలను, స్మృతులను, ఆగమవచనాలను ప్రదర్శించి వేంకటాచలవైభవాన్ని చాటారు. ఈ సందర్భంగా వారు వామన పురాణాన్ని దాదాపు 30 చోట్ల ఉట్టంకించారు. ఆ తరువాత స్థానం వారాహపురాణానిది. అలాగే భవిషోత్తర – మార్కండేయాదులున్నాయి.

ఇలా సంకలితాలైన పురాణాలను ఎవరు మొట్టమొదటిగా "శ్రీవేంకటాచలమాహాత్మ్యం" అనే పేరున సంకలనం చేశారు? అన్నదానికి సమాధానం పరిశోధకులు, పసిండి వేంకటత్తురైవర్ అనే రామానుజయ్యన్ జీయర్ అనేవారు. ఈయన తాళ్లపాక అన్నమయ్యకు సమకాలికుడని అంటున్నారు.

అన్నమయ్య సంస్కృతభాషలో వేంకటాద్రిమాహాత్మ్యం వ్రాశాడనే ప్రసిద్ధి ఉన్నా అది అన్నమయ్య తన కృతుల్లో భాగవతం-బ్రహ్మాండ-వామన పురాణాల కథలనుట్టంకించాడు.

తరిగొండ వెంగమాంబ ప్రబంధంగా వేంకటాచలమాహాత్మ్యాన్ని వర్ణించారు.

ఈ ప్రక్రియ వేంకటాచలమాహాత్మ్యంగా ప్రసిద్ధాలైన పురాణాల ప్రామాణ్యాన్నే ఉద్ఘోషిస్తున్నాయి.

ఈ సందర్భంగా మొట్టమొదట భగవద్రామానుజులు ఉట్టంకించిన కొన్ని పురాణవిశేషాలను ఇక్కడ ప్రస్తావించుకొందాం.

వివిధ పురాణాల ప్రామాణ్యంచేత ఈ క్రింది విశేషాలు మనం గ్రహింపవచ్చు.

---

1. భాగవతం, దశమస్కంధం, ఉత్తరభాగం -79-13

**1) వారాహమూర్తిగా విష్ణ్వావిర్భావం**

స్వామిపుష్కరిణికి దక్షిణతీరాన శ్రీనివాసమూర్తి రూపాన ఉన్న మహావిష్ణువు మరొక రూపాన్ని గూర్చి పురాణాలన్నీ వివరిస్తూ ఉండగా, ఆయన విష్ణువు కాదన్న ప్రతిపక్షవాదం వారాహపురాణ వచనాలవల్ల నిరాకరింపబడింది. పురాణవచనాలు ఇవి–

**ఏతేషు ప్రవరా దేవి! స్వామిపుష్కరిణీ శుభా,**
**అస్యాస్తు పశ్చిమే తీరే నివసామి త్వయా సహ,**

**ఆస్తేఽస్యా దక్షిణే తీరే శ్రీనివాసో జగత్పతిః,**
**గంగాద్యైః సకలైస్తీర్థైః సమా సా సాగరామ్బరే.**[1]

**2) స్వామిపుష్కరిణీతీరాన స్వామి ఉన్నాడు**

**వందమానాం సముద్వీక్ష్య ప్రీత్యుత్ఫుల్లవిలోచనః,**
**ఉద్ధృత్య ధరణీం దేవీం ఆలింగ్యాఽథ స్వబాహుభిః.**

**ఆఘ్రాయ ధరణీవక్త్రం వామాంకే సన్నివేశ్య చ,**
**ఆరుహ్య గరుడేశానం జగామ వృషభాచలమ్.**

**మునీంద్రైః నారదాద్యైశ్చ స్తూయమానో మహీపతిః,**
**స్వామిపుష్కరిణీతీరే పశ్చిమే లోకపూజితే.**[2]

ఈ పై వారాహపురాణశ్లోకాలనుబట్టి స్వామి పుష్కరిణికి దక్షిణాన, పశ్చిమాన రెండు స్థానాల్లో స్వామి వారాహమూర్తి గాను, పద్మావతీపతిగాను కొలువై ఉన్నాడని స్పష్టపడుతోంది. శ్రీనివాసుడు కల్పాంతం వరకు స్వామిపుష్కరిణీ తీరాన కొలువై ఉంటాడు.

**3) శ్రీనివాసుడు లక్ష్మీ వక్షఃస్థలుడే**

శ్రీవారి వక్షఃస్థలాన లక్ష్మీ దేవతను కూడా వీక్షించిన అరుంధతి కీర్తించిన శ్లోకం గరుడపురాణంలో ఉన్నది.

**అరుంధతీ మహాభాగా లక్ష్మ్యాఽఽలింగితవక్షసమ్,**
**దృష్ట్వా హరిం వేంకటేశం ప్రణనామ ముదాన్వితా.**[3]

**4) శంఖచక్రధారియే స్వామి**

తొండమానుచక్రవర్తికి స్వామి చతుర్భుజుడుగాను, శంఖచక్రధారిగాను సాక్షాత్కరించాడని బ్రహ్మాండపురాణం చెప్పింది.

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ద్వితీయభాగాంతర్గతం -1-47,48) ప్రథమభాగం, పుట - 137, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ద్వితీయభాగాంతర్గతం -1-88-90) ప్రథమభాగం, పుట - 141, తి.తి.దే. ప్రచురణ
3. శ్రీ వేంకటాచలమాహాత్మ్యం (గరుడపురాణాంతర్గతం-63-41) ప్రథమభాగం, పుట - 294, తి.తి.దే. ప్రచురణ

**తన్మధ్యేఽసౌ నీలజీమూతకల్పం పద్మావాసం సంశ్రితత్రాణహేతుమ్,**
**శ్రీవత్సాంకం పుండరీకాయతాక్షం శంఖం చక్రం ధారయన్తం కరాభ్యామ్.**[1]

ఇదే సన్నివేశాన్ని మార్కండేయపురాణం కూడా వర్ణించింది.

**తన్మధ్యస్థం దివ్యమూర్తిం వరేణ్యం శంఖం చక్రం ధారయంతం కరాభ్యామ్.**[2]

అంటూ కుమారస్వామికి కూడా ఇదే రూపంలో సాక్షాత్కరించినట్లు మార్కండేయపురాణం స్పష్టపరిచింది. స్కందుడు శ్రీనివాసభక్తుడని వామనపురాణం స్పష్టపరచింది. కుమారధారికయే స్కందుని తపః స్థానం అని వామనవచనం.

**కుమారధారికా నామ తత్ర నిర్ఝరిణీ శుభా,**
**మయూరవాహకో దేవి! తస్యాస్తీరే వసత్యహో.**[3]

వేంకటాద్రిలో కల్పాంతం వరకు తానుంటానని స్వామి తెలియజేశాడు. ఇంతేకాదు పరమశివునికి కొండ క్రింద ఆగ్నేయాన ప్రస్తుత కపిలతీర్థంలో స్థానం కల్పింపబడిందని వారాహపురాణం చెప్పింది.

**ఆకల్పం చ వసామీహ వేంకటాహ్వాయభూధరే,**
**త్వమప్యత్ర మృడానీశ! మహాదేవ! వస ప్రభో!,**
**ఉపత్యకాయామస్యాద్రేః శోచిష్కేశదిశీశ్వరః.**[4]

**5) ఇప్పుడి అర్చావిగ్రహాన్ని శంఖరాజు నిర్మించాడు.**

**తేనోక్తమార్గేణ విధాయ పుణ్యం విమానవర్యం ప్రతిమాం చ పుణ్యామ్,**
**ప్రఖ్యాప్య శంఖో నరలోకసంఘే జగామ విష్ణోః పదమవ్యయం శుభమ్.**[5]

తొండమానుని పట్ల వాత్సల్యంతో స్వామి తన శంఖచక్రాలు సమర్పించాడు. బ్రహ్మపురాణవచనం దీన్ని స్పష్టం చేస్తోంది.

**ధర్శయన్ భక్తవాత్సల్యం యో దదౌ హస్తగే శుభే,**
**శంఖచక్రే నృపేంద్రాయ చక్రవర్తీతి యం విదుః.**[6]

అర్చాబింబంతో శంఖచక్రాలను ధరింపవద్దని చక్రవర్తి ప్రార్థన.

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం-9-11) ప్రథమభాగం, పుట - 350, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (మార్కండేయపురాణ తీర్థఖండాంతర్గతం-2-15) ప్రథమభాగం, పుట - 383, తి.తి.దే. ప్రచురణ
3. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వామనపురాణ క్షేత్రఖండాంతర్గతం-24-97) ప్రథమభాగం, పుట - 441, తి.తి.దే. ప్రచురణ
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం-49-39,40) ప్రథమభాగం, పుట-70, తి.తి.దే. ప్రచురణ
5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మపురాణాంతర్గతం -3-51) ద్వితీయభాగం, పుట - 16, తి.తి.దే. ప్రచురణ
6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మపురాణాంతర్గతం-7-7) ద్వితీయభాగం, పుట - 24, తి.తి.దే. ప్రచురణ

మమాఽఽ యుధప్రదానస్య ఖ్యాత్యై దేవోత్తమ ప్రభో,
అర్చాబింబే శిలాబింబే చక్రశంఖౌ న ధారయ.
ఇతి సంప్రార్థితో దేవో న దధార పునశ్చ తౌ,
అదృశ్యౌ తిష్ఠతశ్చోభౌ పార్శ్వతః శార్ఙ్గధన్వినః.[1]

**(6) జటాధారణం తగును – నాగభూషణమూ తగును**

పద్మావతీ వివాహానికి ముందు, స్వామి మృగయావిహారియై వెళ్ళినప్పుడు జటాజూటధారణం చేశాడని పురాణాలు వర్ణించాయి.

ధ్యాయేద్వరాశ్వగం తం వై తనుత్రావృతవిగ్రహమ్,
సితోష్ణీషలలాటం చ నాతిదీర్ఘజటాధరమ్.[2]
నిశ్శేషభువనానాం చ ధ్యాతవ్యం చ ధరాస్థితమ్,
అనంతశయనాభూషం కల్పాంతహుతభుక్ప్రభమ్.[3]
కుంకుమాక్తసుగంధేన లిప్తోరోబాహురంజితః,
కబరీకృతకేశేషు రక్తవస్త్రం సువేష్ట్య చ.
లంబితైః పుష్పజాలైశ్చ స్కంధగైః పరిభూషితః,
సువర్ణరత్నసంబద్ధ పాదుకాగూహితాంఘ్రికః.[4]
మూర్ధజైః కుంచితైశ్చాపి నీలైః మృదుతరైస్తథా,
లంబమానైర్వినిష్క్రాంతైః కిరీటాత్ శుభదర్శనాత్.[5]

అశ్వమునధిరోహించినవాడు, కవచంతో పాటు తెల్లని తలపాగా ధరించినవాడు, అంత పొడవుగా లేని జటాజూటం గలవాడు, అనంతశయన భూషితుడు, ప్రళయకాలాగ్నితో సమానమైన తేజస్వి, కుంకుమగంధాలతో కూడిన బాహువులు కలవాడైన స్వామిని సకల భువనాలూ ధ్యానించాలి.

ఎఱ్ఱని వస్త్రాన్ని కేశాలకు చుట్టుకొన్నవాడు, భుజస్కంధాలు పుష్పమాలికలతో అలంకరింపబడినవాడు, స్వర్ణ–రత్నమయమైన పాదుకలతో అలంకరింపబడిన పాదములు కలవాడు.

కుంచితమై, నీలవర్ణంతో కిరీటంనుండి బయటకొచ్చిన కేశాలు కలవాడై, భూలోకంలో నివసించే వాడు. ఈ విధంగా జటాజూటధారణ వర్ణన ఉంది.

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మపురాణాంతర్గతం–7–66,67) ద్వితీయభాగం, పుట – 29, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీసాత్త్వతసంహిత – 12–160
3. శ్రీసాత్త్వతసంహిత – 12–164
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణాంతర్గతం–6–10,11) ద్వితీయభాగం, పుట – 301, తి.తి.దే. ప్రచురణ
5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వామనపురాణం, క్షేత్రఖండాతర్గతం–34–31) ప్రథమభాగం, పుట – 501, తి.తి.దే. ప్రచురణ

**(7) ఆకాశరాజు నాగాభరణములనిచ్చాడు**

ఆకాశరాజు నాగాభరణాలను వివాహంలో సమర్పించినట్లు భవిషోత్తరపురాణం చెప్పింది.

**నాగభూషణయుగ్మం చ బాహుపూరాదికాంస్తథా,**
**ఇంద్రనీలమణిశ్యామ రమణీయాహిభూషణైః.**[1]

**(8) ఊర్ధ్వపుండ్ర నిర్ణయం** – శ్రీనివాసుని ఊర్ధ్వపుండ్రస్వరూపాన్ని పాద్మపురాణం నిరూపించింది.

**ఉద్యద్ద్యుమణిబింబశ్రీః శిఖామణిమహోమహాః,**
**అష్టమీందుకళాకార లలాటస్థోర్ధ్వపుండ్రకః.**[2]

ఇలా శ్రీనివాసునికి చెందిన ఎన్నో విశేషాలను పురాణాలు విస్పష్టపరచాయని మనకు స్పష్టంగా తెలుస్తోంది. ఈ పురాణాల సంకలనమే “వేంకటాచలమాహాత్మ్యం”గా నేడు ప్రసిద్ధి చెందిందని గ్రహించడం వివేకవంతుల లక్షణం.

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణాంతర్గతం-11-336) ద్వితీయభాగం, పుట - 404, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (పాద్మపురాణ క్షేత్రఖండాతర్గతం-27-44) ప్రథమభాగం, పుట - 231, తి.తి.దే. ప్రచురణ

## శ్రీనివాసుని సేవలో అంజనాకేసరులు



# 4. శ్రీ వేంకటాచలమాహాత్మ్యం - మరికొన్ని విశేషాలు

**- ఆచార్య విరివెంటి మురళీధర శర్మ**

(ఈ వ్యాసం తి.తి.దే. వారు 2007 సం॥లో ప్రచురించిన శ్రీవేంకటేశ్వరవైభవం - జాతీయసదస్సు (పరిశోధనపత్ర సంకలనం) అనే పుస్తకంలోని శ్రీ కోరాడ రామకృష్ణ గారి "శాసనాలలో వేంకటేశ్వరుడు", డా॥ కె.వి. రాఘవాచార్య గారి "శ్రీవేంకటాచలమాహాత్మ్య" గ్రంథం - పరిశీలన అనే వ్యాసాల నుండి మరియు తి.తి.దే. వారు 2019లో ప్రచురించిన డా॥ కె.వి. రాఘవాచార్య గారి "ప్రాచీనాంధ్ర సాహిత్యంలో శ్రీ వేంకటేశ్వరుడు" అనే గ్రంథంలోని విషయాల సంగ్రహరూపం.)

భగవద్ రామానుజాచార్యుల కాలంలో (1017-1137) తిరుమలలో ఉన్న శ్రీవేంకటాద్రినాథుడు స్కందుడా, శివుడా, శక్తియా అన్న వివాదం వచ్చింది. యాదవరాజుసభలో భగవద్రామానుజులు తిరుమలలో ఉన్న స్వామి విష్ణుస్వరూపుడే అని వివిధ పురాణాలలో శ్రీవేంకటేశ్వరుడి వైభవాన్ని వర్ణించిన ప్రమాణాలలో నిరూపించారు. ఈ విషయాన్ని భగవద్రామానుజుల శిష్యులైన శ్రీఅనంతార్యులు శ్రీ వేంకటాచలేతిహాసమాలలో గ్రంథస్థం చేశారు. ఆనాటి కాలంలో పురాణాలలో ఉన్న శ్రీవేంకటాచలమాహాత్మ్యం ప్రశస్తంగా ఉండేది. తరువాతికాలంలో ఈ వేంకటాచలమాహాత్మ్యం మరుగున పడింది.

క్రీ.శ. 1491లో పసిండి వేంకటత్తురైవర్ (జీయర్ రామానుజయ్యన్) అను శ్రీవారి అర్చకులు "ఘనుడగు ప్రౌఢమాలకరి కమ్మని పువ్వులు గూర్చి దండగట్టినక్రియ" ఆ 12 పురాణాలలో ఉన్న శ్రీ వేంకటాచలక్షేత్ర, తీర్థ, దైవత మాహాత్మ్యాలను వర్ణించే భాగాలను (అధ్యాయాలను) సంగ్రహించి, **తిరువేంకటమాహాత్మ్యం** అనే పేరుతో సంకలనం చేసారు. స్వయంవ్యక్తమైన శ్రీనివాస అర్చావతారానికి పౌరాణిక మూలాన్ని, ప్రశస్తిని నిరూపించుటయే పసిండి వేంకటత్తురైవర్‌గారి ఉద్దేశ్యంగా ఉంది. అతడే శ్రీవారి సన్నిధిలో దేవతాప్రీతి కోసం తిరువేంకట మాహాత్మ్యాన్ని పారాయణం చేయటానికి ఏర్పాటుచేసి క్రీ.శ. 27-6-1491తేదీన శాసనం వేయించాడు.

పసిండి వేంకటత్తురైవర్ వేయించిన తమిళశాసనంలో చివరి వాక్యం ఈ విధంగా ఉంది - "తిరువేంగడముడైయాన్ ఇంద తిరువోలక్కం కండరుళ కిఱపోదు ఇవర్ విణ్ణప్పంశెయ్‌ద తిరువేంకట మాహాత్మ్యత్తుక్కు అరుళప్పాడిట్టు కేట్టరుళక్కడ వరాహవుం" ఈ తమిళవాక్యానికి ఆంగ్లానువాదం ఈ విధంగా ఉంది - "God Tiruvenkata mudaiyan will, while presiding at the said Tiruvalokkam, be graciously pleased to hear, after honourable announcement made there for, the TIRUVENKATA MAHATMYAM compiled and humbly presented by him" (the Donor).[1] తిరువోలక్కం అనగా ఆస్థానం. ఆనాడు శ్రీవారి కొలువు జరుగుతున్నప్పుడు ఈ తిరువేంకట మాహాత్మ్యగ్రంథాన్ని పారాయణం చేసేవారు. వేంకటత్తురైవర్ ఈ పారాయణసేవ జరిపించటానికి శ్రీవారి బండారానికి 2000 నర్పణాలు మూలధనంగా సమర్పించాడు. దీనిపై వచ్చే ఆదాయంతో శ్రీవేంకటాచలమాహాత్మ్యపారాయణసేవ, ప్రసాద వినియోగం ఏర్పాటుచేయబడ్డాయి.

---

1. T.T.D. Inscriptions, Vol. II No. 95 1998, p : 198.

తిరుమల-తిరుపతి దేవస్థానంలో శాసన పరిశోధకుడిగా పనిచేసిన సాధుసుబ్రహ్మణ్యశాస్త్రిగారు, (1889-1981) తమిళశాసనంలోని 'ఇవర్ విణ్ణప్పం శెయ్‌ద' (వీరు విన్నపం చేసిన) అను విశేషణాన్ని ఆధారంగా చేసుకొని శ్రీవేంకటాచలమాహాత్మ్యగ్రంథాన్ని సంకలనం చేసినవారు పసిండి వేంకటత్తురైవర్ అని నిరూపించారు.

క్రీ.శ. 16 శతాబ్దంలో పెక్కురు శ్రీవారిభక్తులు శ్రీవేంకటాచలమాహాత్మ్య పారాయణసేవకు ఏర్పాటు చేసినట్లుగా వరుసగా క్రీ.శ. 19-1-1545, 5-7-1545, 17-7-1546, 3-6-1547 నాటి శాసనాలు[1] తెలియజేస్తున్నాయి. తిరుపతి నివాసి పెన్‌గొండశెట్టి కుమారుడు కాళత్తిశెట్టి తిరుమల శ్రీవేంకటేశ్వరాలయంలో తైమాసి నెలల్లో నిత్యోత్సవాలను ఏర్పాటు చేసాడు. ఇందులో భాగంగా శ్రీనివాసపురాణ పారాయణాన్ని ఏర్పాటు చేసినట్లు క్రీ.శ. 31-12-1543 నాటి శాసనం[2] వలన తెలుస్తోంది. దీనివలన శ్రీవేంకటాచలమాహాత్మ్యగ్రంథానికి తిరువేంకటమాహాత్మ్యం, శ్రీనివాస పురాణం అనే నామాంతరాలున్నట్లు తెలుస్తోంది.

ఈ వేంకటాచలమాహాత్మ్యానికి సంబంధించిన పౌరాణిక కథాంశాలు వేంకటేశసుప్రభాత రచయిత ప్రతివాదభయంకర అణ్ణన్ (క్రీ.శ. 1361-1453) కాలం నాటికే దేశంలో ప్రచారంలో ఉన్నట్లు సుప్రభాతంలోని కొన్ని శ్లోకాలు సాక్ష్యమిస్తున్నాయి.

**బ్రహ్మాదయస్సురవరాస్సమహర్షయస్తే**
**సంతస్సనందన ముఖాస్త్వథ యోగివర్యాః,**
**ధామాంతికే తవ హి మంగళవస్తుహస్తాః**
**శ్రీవేంకటాచలపతే ! తవ సుప్రభాతమ్.**

ఈ శ్లోకభావం వేంకటాచలమాహాత్మ్య గ్రంథంలోని వరాహపురాణం ప్రథమభాగంలోని 47 అధ్యాయంలోని 'బ్రహ్మాది దేవతల భగవన్మందిర ప్రవేశం' అనే కథాంశాన్ని సూచిస్తోంది.

**శ్రీవైకుంఠవిరక్తాయ స్వామిపుష్కరిణీతటే,**
**రమయా రమమాణాయ వేంకటేశాయ మంగళమ్.**[3]

"శ్రీ వేంకటేశుడు వైకుంఠంపై విరక్తితో స్వామిపుష్కరిణీతీరాన లక్ష్మీసహితుడై విహరిస్తున్నాడు" అనే ఈ శ్లోకభావం శ్రీవేంకటాచలమాహాత్మ్య గ్రంథంలో పలుచోట్ల వర్ణించబడింది.

**మాయావీ పరమానందః త్యక్త్వా వైకుంఠముత్తమం,**
**స్వామిపుష్కరిణీతీరే రమయా సహ మోదతే.**[4]
**వైకుంఠత్పరమో హ్యేష వేంకటాఖ్య నగోత్తమః,**
**అత్రైవ నివసామ్యేవ శ్రీభూమిసహితోహ్యాహమ్.**[5]

1. తి.తి.దేవస్థానశాసన సంపుటి 5-29, 5-51, 5-53, 5-71, 5-92
2. తి.తి.దే. శాసనసంపుటి 5-10, పుట 30
3. శ్రీవేంకటేశ్వర మంగళాశాసనం - 12
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (హరివంశాంతర్గత శేషధర్మః -48-15) ప్రథమభాగం, పుట-298, తి.తి.దే. ప్రచురణ
5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -35-12) ప్రథమభాగం, పుట-9, తి.తి.దే. ప్రచురణ

ఈ వేంకటాచలం వైకుంఠం కంటె ఉత్తమమైంది. నేను శ్రీభూదేవులతో ఇక్కడే ఉంటాను - అని పై శ్లోక భావం.

సుప్రభాతంలో 6,9,14,15 శ్లోకాలలో, స్తోత్రంలోని రెండవ శ్లోకంలో శ్రీవేంకటాచలమాహాత్మ్యానికి సంబంధించిన కథాంశాలు వర్ణించబడి ఉన్నాయి. శ్రీవేంకటేశస్తోత్రంలోని చివరి మూడు శ్లోకాలు -

**వినా వేంకటేశం న నాథో న నాథః, సదా వేంకటేశం స్మరామి స్మరామి,**
**హరే! వేంకటేశ! ప్రసీద ప్రసీద, ప్రియం వేంకటేశ! ప్రయచ్ఛ ప్రయచ్ఛ.**

**అహం దూరతస్తే పదాంభోజయుగ్మప్రణామేచ్ఛయాఽఽగత్య సేవాం కరోమి,**
**సకృత్సేవయా నిత్య సేవాఫలం త్వం, ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో! వేంకటేశ!.**

**అజ్ఞానినా మయా దోషాన్ అశేషాన్ విహితాన్ హరే!,**
**క్షమస్వ త్వం క్షమస్వ త్వం శేషశైలశిఖామణే!.**[1]

శ్రీవేంకటాచలమాహాత్మ్య గ్రంథంలోని మార్కండేయ పురాణభాగంలో మార్కండేయ మహర్షి శ్రీనివాసుని స్తుతించే సందర్భాలు ఉన్నాయి.[2] ఈ పరిశీలన వలన క్రీ.శ. 14 శతాబ్దానికి ముందే అనగా సుప్రభాతరచనకు ముందే వేంకటాచలక్షేత్ర మహిమలని ప్రకటించే పురాణకథలు ప్రచారంలో ఉన్నాయని స్పష్టమవుతోంది.

శ్రీనివాసమంగాపురంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయించి, తాళ్ళపాక చిన తిరుమలాచార్యులు (అన్నమాచార్యుల మనుమడు, పెదతిరుమలాచార్యుల కుమారుడు) వేయించిన క్రీ.శ. 22-3-1540 నాటి తెలుగు శాసనంలో 'స్కాందపురాణోక్తమైన శ్రీవేంకటేశ్వరమాహాత్మ్య' ప్రస్తావన ఉంది.[3]

ఆ శాసన పాఠం ఈవిధంగా ఉంది -

1. స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౬౩ అగునేటి శార్వరి చైత్రశుద్ధ
2. ౧౫లు చిత్తానక్షత్రమందు శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాపనాచార్య శ్రీరామానుజ సి(o)ద్ధాంత(స్థా)పనాచార్య
3. వేదాంతాచార్య కవితార్కికకేసరి శరణాగతవజ్రపంజరులైన శ్రీతాళ్లపాక పెదతిరుమలయ్యంగారి
4. కొమారుండు శ్రీచిన్నతిరుమలయంగారు స్కందపురాణోక్తమైన శ్రీవేంకటేశమాహాత్మ్య(ము)-
5. లో వికల్యనదీతీరమందు శ్రీరంగమాహాత్మ్యంలోను దశాధ్యాయంలోను దేవళతీర్థతీరమందు
6. తమ (కైంకర్యంగాను) సర్వమాన్య అగ్రహారమైన అలమేలుమంగపురమందు జీర్ణోద్ధారణంగాను
7. శ్రీవేంకటేశ్వరులాను నాచ్చియారును అనంతగరుడవిష్వక్సేనాదులాను ............. పెరు.
8. మాళ్లను ఆళ్వారులాను వుడైయవరును పూర్వాచార్యులాను అన్నమాచార్యులైన తమ ఆచార్యు
9. లాను తిరుప్రతిష్ఠ చేశి ఆయాళ్వారుల సన్నిధికి ప్రొద్దుగ్రుంకి అప్పుదు నిత్యానుసంధానాలు
10. మోదలైనది అనుసంధించి ఆచార్యపురుషులు జీయ్యరు....... శ్రీవైష్ణవుల ........... ప్రా.

---

1. శ్రీవేంకటేశ స్తోత్రం - 9,10,11
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, (మార్కండేయపురాణాంతర్గతం -2-20,21,22) ప్రథమభాగం, పుట - 378, తి.తి.దే. ప్రచురణ
3. తి.తి.దేవస్థాన శాసన సంపుటం - 4-144, 1998

13. ద్దుగృంక్కిన అప్పుడు ఆరగింపు....... ఫలం చందనకాపు సమ -
12. ర్పిఁంచి ఇది తను పుత్రపౌత్రపరంపర ఆచంద్రార్కఁంగాను శ్రీ...... శ్రీయతిరాజియ్య-
13. ంగారి చాతను వ్రాయించిన శిలాశాసనం (II*) 265, 266.

**వరాహపురాణంలోని వేంకటాచలక్షేత్రమాహాత్మ్యానికి తెలుగులో ఈ క్రింద ఉదాహరించిన అనువాదాలు వచ్చాయి.**

1. శ్రేష్ఠలూరి వేంకటార్యుడు - శ్రీనివాస విలాస సేవధి (ద్విపద)
2. తరిగొండ వెంగమాంబ - వేంకటాచలమాహాత్మ్యం
3. ములుపాక బుచ్చయ్య శాస్త్రి - వేంకటాచలమాహాత్మ్యం
4. దామెర చిన వెంకటరాయడు - వేంకటాచలమాహాత్మ్యం
5. శిష్టు కృష్ణమూర్తి శాస్త్రి - వేంకటాచలమాహాత్మ్యం
6. కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షితుల (వచనం)
7. పరవస్తు వేంకట రామానుజ స్వామి (వచనం)
8. తూ. వేం. చూడామణి (వచనం).

పసిండి వేంకటత్తురైవర్ శ్రీవేంకటాచలమాహాత్మ్యంలో ఆ యా పురాణ భాగాలుగా పేర్కొని సంకలనం చేసిన అధ్యాయాలు ప్రస్తుతం లభించిన మూల పురాణ గ్రంథాలలో కనిపించటంలేదు. అయితే ప్రస్తుతం లభించి ప్రచారంలో ఉన్న స్కంద మహాపురాణంలో రెండవదైన వైష్ణవఖండంలో శ్రీవేంకటాచలమాహాత్మ్యం 40 అధ్యాయాలలో 2,476 శ్లోకాలలో వర్ణింపబడింది. పసిండి వేంకటత్తురైవర్ సంకలనం చేసిన పురాణభాగాలు గాక ప్రస్తుతం లభించి ప్రచారంలో ఉన్న మహాభాగవత-దశమస్కంధంలోని 89వ అధ్యాయంలో కలియుగంలో శ్రీనివాసావతారానికి కారణమైన భృగుమహర్షి త్రిమూర్తులను పరీక్షించిన వృత్తాంతం ఉంది. మహాభారతంలోనే బలరాముని తీర్థయాత్ర వర్ణనలో బలరాముడు వేంకటాద్రిని, వేంకటేశ్వరుని సందర్శించినట్లు దశమస్కంధంలోని 79వ అధ్యాయంలో 13 శ్లోకంలో చెప్పబడింది. భృగుమహర్షి వృత్తాంతం పద్మపురాణంలో ఉత్తరఖండంలో 60వ అధ్యాయంలో ఉంది.

క్రీ.శ. 1491 నుండి తిరుమల శ్రీవారి ఆలయంలో పారాయణగ్రంథంగా గౌరవింపబడిన శ్రీవేంకటాచలమాహాత్మ్యగ్రంథం తాళపత్ర గ్రంథరూపంలో క్రీ.శ. 1884 వరకు దేశమంతటా ప్రచారంలో ఉండేదని తెలుస్తోంది. ఈ సంస్కృత గ్రంథానికి క్రీ.శ. 16 శతాబ్దం ఉత్తరార్ధంలోనే తెలుగు అనువాదాలు వెలువడ్డాయి.

సంస్కృత వేంకటాచలమాహాత్మ్య (సంకలన) గ్రంథం తెలుగు లిపిలో తి.తి.దేవస్థానాల విచారణకర్త అయిన మహంతు భగవాన్ దాసు (క్రీ.శ. 1880-1890) చేత మొట్టమొదటగా శక సం॥ 1806 శ్రీ తారణ శ్రావణ శుద్ధ ద్వితీయ నాడు (క్రీ.శ. 24-7-1884) ప్రకటించబడింది. ఈ ప్రతి ప్రస్తుతం కనిపించటంలేదు.

ఈ విధంగా వేంకటాచలమాహాత్మ్యానికి సంబంధించిన కథలు వివిధ పురాణాలలో ఉన్నట్లు నిరూపించే సాహిత్య, శాసనాధారాలు ఉన్నాయి.

ఆకాశగంగకు అభిముఖంగా అంజనాదేవి తపస్సు



## 5. శ్రీ వేంకటాచలేతిహాసమాల - శ్రీ వేంకటేశ్వరతత్త్వం

– శ్రీ ఈ. ఎ. సింగరాచార్యులు

ఏ విషయాన్ని అయినా ప్రామాణికంగా నిర్ధారణ చేయడానికి ఆధారాలు మూడు ఉంటాయి. అవి ఏవి? అంటే, సాహిత్యపరమైన ఆధారాలు, చారిత్రక అవశేషాలు, శిలాశాసనాలు–అనేవి. తిరుమలలో నెలకొని ఉన్న శ్రీవేంకటేశ్వరుని తత్త్వాన్ని నిరూపించే ప్రామాణికమైన సాహిత్యాధారాలలో "శ్రీవేంకటాచలేతిహాసమాల" ఒకటి. దీనిని అనంతార్యులు రచించారు. వీరు శ్రీరామానుజుల ముఖ్య శిష్యులలో ఒకరు. శ్రీ వేంకటాచలేతిహాసమాలలో మనకు లభించే ఆధారాలు అన్నీ సుమారు క్రీ.శ. 1050–1150 సంవత్సరాల మధ్య కాలానికి సంబంధించినవి. ఈ కాలంలోని తిరుమల క్షేత్రానికి సంబంధించిన పలు విశేషాలను ఈ గ్రంథం తెలుపుతోంది. శ్రీవేంకటాచలేతి–హాసమాలలో ఏడు భాగాలు ఉన్నాయి. వీటికి స్తబకాలని పేరు. శ్రీరామానుజుల ఆజ్ఞను అనుసరించి తిరుమలకు వచ్చి అక్కడ శ్రీ వేంకటేశ్వరునికి పుష్పమాలికాసమర్పణ సేవను చేసుకొన్న ధన్యులు అనంతాచార్యులు. ఈ సేవ కోసం వీరు తిరుమలలో దక్షిణ మాడవీధి నైరుతి మూలలో ఒక ఉద్యానవనాన్ని, దానిని పెంచడం కోసం ఒక చెరువును నిర్మించారు. వీటిని ఈనాడు కూడా దర్శించవచ్చు.

అనంతార్యులు శ్రీవేంకటాచలేతిహాసమాలను రచించడానికి దోహదం చేసిన చారిత్రక నేపథ్యాన్ని కూడా ప్రస్తుతం స్మరించుకోవాలి. శ్రీ రామానుజులు శ్రీరంగాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా చేసుకొని విశిష్టాద్వైత సిద్ధాంత ప్రచార నిర్వహణను చేస్తున్న సమయంలో, తిరుమల ప్రాంతాన్ని యాదవరాజు పరిపాలించేవాడు. ఆ సమయంలో తిరుమల కొండ మీద ఉండే వేంకటేశ్వరుని విగ్రహతత్త్వం విషయంలో వివాదం ఏర్పడింది. శైవులు కొంతమంది కొండ మీద ఉండే విగ్రహరూపం కుమార స్వామి రూపం కానీ, శివుని రూపం కానీ కావచ్చునని, వైష్ణవులు దానిని విష్ణు స్వరూపంగా మార్చి ప్రచారం చేస్తున్నారని ఆరోపించి, యాదవ రాజు దగ్గరకు వచ్చి న్యాయాన్ని చేయమని అర్థించారు. యాదవరాజు అప్పుడు ఈ విషయంలో శైవులు చేసే వాదనలకు సరైన సమాధానాన్ని చెప్పగలిగినవారు శ్రీరామానుజులే అని భావించి, వారిని తిరుపతికి ఆహ్వానించాడు. ఆ సమయంలో శైవులకు, రామానుజులకు మధ్య జరిగిన వాదంలో, శ్రీ రామానుజులు శైవులు చేసే వాదాలకు అన్నిటికి తగిన యుక్తిసహమైన, ప్రమాణ సహమైన సమాధానాలను పలికి, కొండమీద ఉండే విగ్రహతత్త్వం విష్ణుస్వరూపమే కాని, కుమారస్వామి రూపం గాని శివుని రూపం కాని కాదని నిర్ధారణ చేశారు. ఈ విధంగా జరిగిన వాదంలోని విశేషాలను అనంతార్యులు "వేంకటాచలేతిహాసమాల"లో మొదటి మూడు స్తబకాలలో ప్రస్తావన చేశారు. ఈ వివరాలను ఆధారంగా చేసుకొని "శ్రీవేంకటాచలేతిహాసమాల" ప్రకారం వేంకటేశ్వరతత్త్వాన్ని మనం గమనించవచ్చు. వాటిలో కొన్ని వివరాలు ఈ వ్యాసంలో ప్రస్తావింపబడుతున్నాయి.

1) తారకాసుర సంహారంవల్ల ఏర్పడిన దోషాన్ని తీర్చుకోవడం కోసం కుమారస్వామి శివుని ఆజ్ఞను అనుసరించి వేంకటాచలం పైకి వచ్చి, అక్కడ పుష్కరిణికి దక్షిణ తీరంలో నిలచి తపస్సు చేస్తున్నాడని, అందువల్లనే కొండ మీద ఉండే కోనేరుకు 'స్వామి పుష్కరిణి' అనే పేరు వచ్చిందని శైవులు చేసే ఒక వాదన. ఇందుకు వారు వామనపురాణంలోని **"మమాపి తపసో యోగ్యం క్షేత్రం బ్రూహి శుభాన్వితమ్**[1] **– జగామ శిఖినా తస్మాత్ కుమారో**

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వామనపురాణం క్షేత్రఖండాంతర్గతం -21-2) ప్రథమభాగం, పుట - 408, తి.తి.దే. ప్రచురణ

**వృషభాచలమ్"**[1] ఇత్యాదిగా కొన్ని వాక్యాలను ఉదాహరించారు.[2] భీమసేన శబ్దంలో భీమశబ్దం, సత్యభామశబ్దంలో సత్యశబ్దం వ్యవహారంలో ఉండేటట్లు, కుమారస్వామి శబ్దంలో స్వామిశబ్దం ఇక్కడ కోనేరునామంలో వచ్చి, స్వామి పుష్కరిణి అనే పేరు కలిగింది అని, అందువల్ల తిరుమల క్షేత్రం శివక్షేత్రమే తప్ప విష్ణుక్షేత్రం కాదని వారు వాదించారు.[3]

శ్రీ రామానుజులు ఈ వాదానికి సమాధానం పలుకుతూ, తిరుమలపై ఉండే కోనేరుకు 'స్వామి పుష్కరిణి' అనే పేరు కలగడానికి గల కారణాన్ని వామన పురాణంలోని **"అస్తి వేంకటాచలో నామ ప్రథితః పర్వతోత్తమః, స్వామిపుష్కరిణీ నామ సరసీ సర్వకామదా, త్రైలోక్యవర్తినాం బ్రహ్మన్ తీర్థానాం స్వామినీ హి సా, స్వామిపుష్కరిణీత్యేతత్ నామధేయం చ తత్ కృతమ్"**[4] ఇత్యాది కొన్ని ప్రమాణాలను ఉట్టంకించారు. అన్ని పుష్కరాలలో ఇది 'స్వామిని' వంటిది కనుక దీనికి ఈ పేరు వచ్చిందని పై ప్రమాణంలోని తాత్పర్యం.[5] ఈ సందర్భంలో రామానుజులు ఇంకా వరాహపురాణం, స్కాంద పురాణం మొదలైన పలు పురాణాల నుండి వాక్యాలను ప్రమాణీకరించారు. దీనినిబట్టి కొండమీద కోనేరుకు దక్షిణ తీరంలో ఉండే మూర్తి కుమారస్వామియే అని చెప్పే అవకాశం లేదని వారు నిరూపించారు. ఇక తిరుమల క్షేత్రం విష్ణుక్షేత్రమే అనే విషయానికి పలు ప్రమాణాలను వరాహ, బ్రహ్మాండ, వామనాది పలు పురాణాలనుండి ప్రస్తావించడంతోపాటు, ఋగ్వేదంలోని **"అరాయి కాణే వికటే గిరిం గచ్ఛ సదాన్వే। శిరింబిఠస్య సత్వభిస్తేభిష్ట్వా చాతయామసి"**[6] "అరాయి కాణే" అనే ఒక సూక్తాన్ని కూడా శ్రీరామానుజులు ప్రస్తావించారు.

ఇందులో వేదపురుషుడు ఐహిక ఆముష్మిక సంపద లేని మానవుని చూచి ఉపదేశిస్తూ, "తాపత్రయాలతో బాధపడే నీవు భగవద్భక్తులతో కలసి శ్రీనివాసుని నివాసమైన తిరుమలకు వెళ్లి, అక్కడ నిన్ను ఆ స్వామికి సమర్పించుకొని ప్రార్థించు. నీ అభీష్టం సిద్ధిస్తుంది" అని ఉపదేశిస్తున్నాడు. ఈ సూక్తంలో ముఖ్యంగా గమనించవలసినది "శిరింబిఠస్య" అనే పదం. ఇది "శ్రీపీఠస్య" అనే పదానికి ఛాందసరూపం. "శ్రీనివాసుని యొక్క" అని దీని అర్థం. దీనిని బట్టి వేంకటాచలక్షేత్రం విష్ణుక్షేత్రమే తప్ప శివక్షేత్రం కాదని తెలుస్తున్నది-అని శ్రీరామానుజులు నిరూపించారు. ఈ సూక్తం వేంకటాచలక్షేత్రానికి సంబంధించినది అనే విషయాన్ని భవిష్యోత్తర పురాణంలోని **"అరాయి కాణే వికటే గిరిం గచ్ఛేతి తం విదుః, ఏవం వేదమయః సాక్షాత్ గిరీంద్రః పన్నగాచలః"**[7] అనే శ్లోకం నిరూపిస్తున్నది అని కూడా తెలియజేశారు.[8]

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వామనపురాణ క్షేత్రఖండాంతర్గతం-21-101) ప్రథమభాగం, పుట -418, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 5
3. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 4,5
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వామనపురాణ క్షేత్రఖండాంతర్గతం-44-11,12,17) ప్రథమభాగం, పుట-556,557 తి.తి.దే. ప్రచురణ
5. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 21
6. ఋగ్వేదం - 10-155-1
7. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణ తీర్థఖండాంతర్గతం-4-21,22) ద్వితీయభాగం, పుట - 294, తి.తి.దే. ప్రచురణ
8. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 18

2) తిరుమలలో ఉండే మూర్తి జటలను కలిగి ఉన్నది కనుక, ఈ విధంగా జటలను కలిగి ఉండడం సాధకవేషానికి గుర్తు కనుక, ఈ మూర్తి తపస్సు చేసే కుమారస్వామి రూపమే తప్ప విష్ణురూపం కాదని శైవులు చేసిన ఇంకొక వాదం.[1]

దీనికి సమాధానంగా శ్రీరామానుజులు, పాంచరాత్రంలోని సాత్వతసంహిత నుండి, భాగవతం మొదలైన గ్రంథాలనుండి ప్రమాణాలను ఉదాహరించి, ఈ విధంగా జటలను విష్ణుస్వరూపం కలిగి ఉండే విషయాన్ని నిరూపించారు. పద్మావతీపరిణయగాథలో వేటాడే శ్రీనివాసుని రూపాన్ని వర్ణించే సందర్భంలోని **"సితోష్ణీషలలాటం చ నాతిదీర్ఘజటాధరమ్"**[2] అనే ప్రమాణాన్ని చూపించి ఆ స్వామి జటాధరుడు అనే విషయాన్ని తెలిపారు.[3]

3) వేంకటాచలంలో ఉండే విగ్రహంలో నాగాభరణాలు ఉన్నాయి కనుక అది విష్ణురూపం కాదని శైవుల మరొక వాదన.[4]

దీనినికూడా శ్రీరామానుజులు పద్మపురాణం, భవిష్యోత్తరం మొదలైన పురాణాల నుండి ఆధారాలను చూపి, శ్రీవేంకటేశ్వరుని రూపంలో నాగాభరణాలు ఉండడం సహజమని తెలియజేసి, శైవుల వాదనను నిరాకరించారు. పద్మపురాణంలో పద్మసరోవరతీరంలో శ్రీనివాస భగవానుని ఆవిర్భావాన్ని వర్ణించే ఘట్టంలోని **"శంఖచక్రగదాంభోజరాజత్ కరచతుష్టయః, నాగై(నవై)రభినవాకల్పైః తపనీయమయాంశుకైః"**[5] అనే ప్రమాణాన్ని, భవిష్యోత్తరంలోని శ్రీనివాస పద్మావతీ కళ్యాణసందర్భంలో ఆకాశరాజు శ్రీనివాసునకు నాగాభరణాలను కానుకగా ఇచ్చిన విషయాన్ని తెలిపే **"నాగాభరణయుగ్మం చ బాహుపూరాదికాం స్తథా"**[6] అనే వచనాన్ని రామానుజులు ఉదాహరించారు.[7]

4) కొండ మీద ఉండే రూపంలో చేతులలో శంఖచక్రాలు లేకపోవడం కూడా ఆ మూర్తి విష్ణుస్వరూపం కాదని నిరూపిస్తుంది అని శైవుల వేరొక వాదన.[8]

ఈ వాదనను శ్రీరామానుజులు బ్రహ్మాండ పురాణంలోని తొండమాన్ చక్రవర్తి వృత్తాంతాన్ని ఉదాహరించి శైవుల వాదాన్ని నిరాకరించారు. తొండమాన్ చక్రవర్తి వేంకటేశ్వరస్వామి భక్తుడు. అతడు ఒక పర్యాయం తన శత్రువులతో యుద్ధం చేయవలసి వచ్చింది. అతని శత్రువులు బలవంతులు కనుక వారిని జయించడ కోసం శ్రీవేంటేశ్వరస్వామిని ప్రార్థించి ఆస్వామి దగ్గర నుండి శంఖచక్రాలను సహాయంగా పొందాడు. యుద్ధంలో జయించిన

1. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 9
2. శ్రీసాత్త్వతసంహిత - 12-161
3. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 56
4. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 9
5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (పాద్మపురాణ క్షేత్రఖండాంతర్గతం-26-44,45) ప్రథమభాగం, పుట - 223, తి.తి.దే. ప్రచురణ
6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణ తీర్థఖండాంతర్గతం -11-346) ద్వితీయభాగం, పుట-404, తి.తి.దే. ప్రచురణ
7. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 64, 65
8. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 9

తరువాత కూడా తనకు ఆ స్వామి సహాయం చేసినదానికి గుర్తుగా చేతులలో శంఖచక్రాలను ధరించకుండా స్వామి ఉండాలని ప్రార్థించాడు. అతని ప్రార్థనను మన్నించి వేంకటేశ్వరుడు తన చేతులలో శంఖచక్రాలను ధరించకుండా ఉన్నాడు. అందువల్ల ప్రస్తుతం కొండమీద స్వామిరూపంలో శంఖచక్రాలు లేవు – అని రామానుజులు పలుకుతూ, **"దర్శయన్ భక్తవాత్సల్యం యో దదౌ హస్తగే శుభే, శంఖచక్రే నృపేంద్రాయ చక్రవర్తీతి యం విదుః, అత ఏవారిశంఖాభ్యాం దృశ్యేతే రహితౌ కరౌ"**[1] అనే బ్రహ్మపురాణ వచనాలను ఉదాహరించారు.[2]

ఇంతే కాక, కొండ మీద ఉండే విగ్రహంలో సహజంగా శంఖచక్రాలు ఉన్నాయి అనే విషయానికి ప్రమాణంగా రామానుజులు శఠకోపసూరి రచించిన "సహస్రగాథ"లోని ఒక పాశురాన్ని కూడా ప్రమాణీకరించారు. శఠకోపసూరి తన ప్రబంధంలో(తిరువాయ్ మొళి) కొండ మీద ఉండే భగవంతుని రూపాన్ని వర్ణిస్తూ(6-10-2) **"కూరాయ్ నీఱాయ్ నిలనాకి కొడు వల్లశురర్ కులమెల్లామ్ శీరా వెరియుమ్ తిరునేమి వలవా!"**[3] (క్రూరులైన అసురుల సమూహాన్ని ఖండించి, భస్మం చేసే సుదర్శనచక్రాన్ని కుడిచేతిలో కలిగిన స్వామీ!) అని సంబోధించారు. దీనిని బట్టి కూడా కొండమీద ఉండే మూర్తిలో సహజంగా శంఖచక్రాలు ఉన్నాయని తెలుస్తుందని రామానుజులు అన్నారు. ఆ సందర్భంలోనే ఇంకొక పాశురంలో కొండమీద స్వామి వేంచేసి ఉండే సన్నివేశాన్ని కీర్తిస్తూ శఠకోపసూరి **"అడిక్కీళ్ అమర్ న్దు పుకుందు అడియీర్ వాళ్ మిన్"**[4] ( నా పాదాల చెంత చేరి, ఓ భక్తులారా, తరించండి) అని అనడం కూడా గమనించాలి. ఇది శ్రీనివాసుడు తన చేతితో పాదాలను చూపుతూ **"మత్పాదౌ శరణం వ్రజ"** అని అనడం సూచిస్తుందని, దీనివల్లకూడా కొండ మీద ఉండే రూపం విష్ణు రూపం అని తెలుస్తున్నది అని రామానుజులు తెలిపారు.[5]

ఇలా ఏడుకొండల మీద వెలసిన దేవాధిదేవుడైన శ్రీశ్రీనివాసుడు సాక్షాత్తు విష్ణువే అని నిరూపించడానికి భగవద్రామానుజులు పద్మాది పురాణాల నుండి ఎన్నో ప్రమాణాలను ఉట్టంకించారు. ఆయా పురాణాలనుండి వారు ప్రమాణాలుగా గ్రహించిన కొన్ని శ్లోకాలు, భాగాలు ఇప్పుడు లభించే పురాణప్రతుల్లో దొరకకపోవచ్చు.

మరి భగవద్రామానుజులు ఆనాటి యాదవరాజు సభలో ఈ ప్రమాణాలను ఎలా చూపించగలిగారు ? అప్పటికి అవి లభ్యములు కాబట్టి వారు చూపించగలిగారు.

ఈ సముచితమైన తర్కమే బ్రహ్మాండాది పురాణాల్లోని ఆంజనేయ స్వామి – జన్మస్థలానికి సంబంధించిన ప్రమాణాల విషయంలోనూ అన్వయిస్తుంది.

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మపురాణాంతర్గతం -7-7,8) ద్వితీయభాగం, పుట – 24, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 49
3. తిరువాయిమొళి – 6-10-2
4. తిరువాయిమొళి – 6-10-11
5. శ్రీవేంకటాచలేతిహాసమాల, పుట 47

ఆకాశగంగకు అభిముఖంగా అంజనాదేవి తపస్సు



# 6. పౌరాణికప్రమాణాలు

- ఆచార్య విరివెంటి మురళీధర శర్మ
- ఆచార్య రాణి సదాశివమూర్తి

భారతీయసాహిత్యంలో ఆంజనేయజన్మస్థల నిర్ధారణ చేయడానికి లభించే అన్ని విధాలైన ఆధారాలలో అతి ముఖ్యమైనవి సాహిత్యపరమైన ఆధారాలు. ఇవి పలు విధాలు. ఇతిహాసపురాణాలు, ఉత్తరకాలంలో వచ్చిన భక్తిసాహిత్యం, శిలాశాసనాల్లోని వ్రాతలు వంటివి. వీటిలో ఈ సందర్భంలో ఇతిహాస,పురాణాలలో ఆంజనేయజన్మస్థలనిర్ణయం గురించి ఉన్న సందర్భాలను నిరూపించడానికే ఈ ప్రయత్నం.

శ్రీ వేంకటేశ్వరుడు పురాణపురుషుడు. పురాణప్రియుడు. పురాణసంకీర్తితుడు. కనుక శ్రీనివాసుని గురించి చెప్పాలంటే వేదపురాణాలకన్నా ప్రాచీనాలైన గ్రంథాలు వేరైనవి లేవు. ఈ పురాణాల్లో హనుమంతులవారి పుట్టుకనుంచి ఈ హనుమజ్జన్మస్థలానికి అంటే వేంకటాద్రికి ఉండే సంబంధం గురించి ఎన్నో విశేషాలు లభ్యమౌతున్నాయి. ఈ విశేషాలను 1. కథాపరంగా, 2. భౌగోళికపరంగా రెండు విధాలుగా విభజించుకోవచ్చు.

శ్రీహనుమంతుని జన్మవృత్తాంతం 'వేంకటాచలమాహాత్మ్యం'లో చాలా విస్తృతంగా చెప్పబడింది. ఈ 'వేంకటాచలమాహాత్మ్యం' అనే గ్రంథం వివిధ పురాణాలనుండి శ్రీవేంకటేశ్వర స్వామి మాహాత్మ్యాన్ని తెలిపే సంకలన గ్రంథం. స్కాంద, వరాహ, బ్రహ్మాండాది పురాణాలనుండి వివిధ విషయాలను ఏర్చి-కూర్చిన సంకలనరూపంలోని ఈ గ్రంథం ఆంజనేయస్వామి వారి పుట్టుకను తెలియచేస్తోంది. మతంగమహర్షి చెప్పినమీదట అంజనాదేవి వేంకటాచలానికి విచ్చేయటం, అక్కడ తపస్సు చేసుకోవడం, ఆంజనేయస్వామికి జన్మనివ్వడం, తదనుగుణంగా ఆ కొండకు 'అంజనాద్రి' అని పేరు రావడం, సూర్యదేవుని పట్టుకోవడానికి బాలాంజనేయస్వామి వేంకటాద్రినుండి లంఘించడం, శ్రీరాముని దర్శనానంతరం సీతాన్వేషణలో భాగంగా తిరిగి వేంకటగిరికి రావడం, అక్కడ అంజనాదేవిని మరల చూడడం, వానరవీరులు వైకుంఠగుహలో ప్రవేశించడం- ఇలా అనేక విషయాలు వేంకటాచలమాహాత్మ్యం వలన తెలుస్తున్నాయి. శ్రీమద్వాల్మీకిరామాయణం తెలియజేస్తున్న వివరాలతో ఈ పురాణ వివరాలను సరిపోల్చుకోవడం ద్వారా మనం ఆయన పుట్టిన స్థలం ఏదై ఉంటుందన్నది గ్రహించగలం. అలాగే 'పారమార్థికోపనిషద్భాష్యం'లో ఉట్టంకించబడిన పద్మపురాణ భాగాలు కూడా ఈ విషయాన్ని తెలియపరుస్తున్నాయి. ఈ పురాణ విషయాలన్నింటినీ ఒక క్రమపద్ధతిలో పరిశీలిస్తే ఆయన పుట్టిన స్థలమేదో మనకు సరిగా తెలియవస్తుంది.

శ్రీనివాసుని నివాసమైన వేంకటాచలప్రస్తావన మొత్తం పైన 12 పురాణాల్లో ఉంది.

### శ్రీ వేంకటాచలానికి ఉన్న వివిధములైన పేర్లు

వేంకటాద్రికి వివిధ కారణాలచేత ఎన్నో పేర్లు ఏర్పడ్డాయి. కల్పభేదాలవల్ల ఈ నామభేదాలు ఏర్పడ్డాయి. వరాహపురాణం ఈ కొండకి వివిధ కారణాలచేత కలిగిన 12 పేర్లను నిర్దేశిస్తోంది.

**చింతితస్య చ సిద్ధ్యా తు చింతామణిమిమం విదుః.**
**కేచిద్ జ్ఞానప్రదత్వాచ్చ జ్ఞానాద్రిరితి తం విదుః,**
**సర్వతీర్థమయత్వాచ్చ తీర్థాద్రిం ప్రాహురుత్తమాః.**[1]

చింతించినంతమాత్రాన ఫలం సిద్ధించడం చేత ఈ పర్వతాన్ని చింతామణి అని అంటారు. మరికొందరు ఈ పర్వతాన్ని జ్ఞానం ఇవ్వటంచేత జ్ఞానాద్రి అని అంటున్నారు. సర్వతీర్థాలు ఉండటం వల్ల తీర్థాద్రి అని ఈ పర్వతాన్ని ఉత్తములు వ్యవహరిస్తోన్నారు.

**పుష్కరాణాం చ బాహుళ్యాత్ గిరావస్మిన్ సరస్సు వై,**
**పుష్కరాద్రిం ప్రశంసంతి మునయస్తత్త్వదర్శినః.**[2]

తత్త్వదర్శినులైన మునిపుంగవులు ఈ పర్వత సరస్సులలో తామరపువ్వులు ఎక్కువగా ఉండటం వల్ల ఈ పర్వతాన్ని పుష్కరాద్రి అని పిలుస్తున్నారు.

**గిరావస్మింస్తపస్తేపే ధర్మోఽపి స్వాభివృద్ధయే,**
**తస్మాదాహుర్వృషాద్రిం తం మునయో వేదపారగాః.**[3]

వేదాలను సంపూర్ణంగా తెలుసుకున్న మునీశ్వరులు ఒకానొక సందర్భంలో ధర్ముడు కూడ ఈ పర్వతంలో తపస్సు చేయటం వల్ల వృషాద్రి అని అన్నారు.

**శాతకుంభస్వరూపత్వాత్ కనకాద్రిం చ తం విదుః,**
**ద్విజో నారాయణః కశ్చిత్తపః కృత్వా మహత్పురా.**[4]

బంగారం లాగా ఉండటం వల్ల కనకాద్రి అని చెప్తోన్నారు. పూర్వం నారాయణుడనే ఒక బ్రాహ్మణుడు గొప్ప తపస్సు చేసి

**ఐచ్ఛదస్య స్వనామ్నా చ వ్యపదేశం మురారితః,**
**తస్మాన్నారాయణాద్రిం తం విదురుత్తమపూరుషాః.**[5]

తన పేరుతో ఆ పర్వతం వ్యవహారింపబడాలని కోరడంచేత మురారి సరేనని అనుగ్రహించాడు. అందువల్ల ఈ పర్వతాన్ని నారాయణాద్రి అని పూజ్యులు అంటున్నారు

**వైకుంఠాదాగతత్వేన వైకుంఠాద్రిరితి స్మృతః,**
**హిరణ్యాఖ్యవినాశాయ ప్రహ్లాదానుగ్రహాయ చ.**[6]

వైకుంఠం నుండి తీసుకురాబడటం వల్ల వైకుంఠాద్రిగా, హిరణ్యకశిపుడిని సంహరించి, ప్రహ్లాదుడిని అనుగ్రహించటం కోసం

**నారసింహాకృతిర్జజ్ఞే యస్మాదస్మాత్స్వయం హరిః,**
**సింహాచల ఇతి ప్రాహుస్తస్మాదేనం మునీశ్వరాః.**[7]

---

1-7. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం 36-20-30) ప్రథమభాగం, పుట-13,14, తి.తి.దే. ప్రచురణ

స్వయంగా శ్రీమన్నారాయణుడే ఇక్కడ నరసింహారూపంలో అవతరించటంవల్ల సింహాచలమని మునులు ఈ పర్వతాన్ని పిలుస్తున్నారు.

**అంజనా చ తపః కృత్వా హనూమంతమజీజనత్,**
**తదా దేవాస్సమాగత్య దేవసాహాయ్యకారకమ్.**[1]

ఈ పర్వతంలోనే అంజనాదేవి తపస్సు చేసి హనుమంతుడికి జన్మనిచ్చింది. అప్పుడు దేవతలందరూ దైవికసాహాయ్యాన్ని అందించడానికి వచ్చి

**యస్మాత్పుత్రమసూతా-సౌ జగుస్తస్మాదిమం గిరిమ్,**
**అంజనాద్రిం, వరాహాద్రిం వరాహక్షేత్రలక్ష్మతః.**[2]

ఈ పర్వతంలోనే అంజనాదేవి తపస్సు చేసి హనుమంతుడికి జన్మనివ్వటం వల్ల అంజనాద్రి అని, వరాహక్షేత్రముగా గుర్తింపబడి ఉండటం వల్ల వరాహాద్రి అని అంటారు.

**నీలస్య వానరేంద్రస్య యస్మాన్నిత్యమవస్థితిః,**
**తస్మాన్నీలగిరిం నామ్నా వదంత్యేనం మహర్షయః.**[3]

ఇక్కడ నీలుడనే వానరేంద్రుడు నిత్యనివాసంగా ఉండటం వల్ల నీలగిరిగా దీనిని ఋషులు వ్యవహరిస్తున్నారు.

**వేంకారో-మృతబీజస్తు కటమైశ్వర్యముచ్యతే,**
**అమృతైశ్వర్యసంఘత్వాత్ వేంకటాద్రిరితి స్మృతః.**[4]

"వేం" అనగా అమృత బీజమని. "కట" అనగా ఐశ్వర్యమని అర్థం. కాబట్టి, "వేంకట" అనగా తరగని ఐశ్వర్యరాశి అవటం వల్ల వేంకటాద్రి అని చెప్పబడుతోంది.

**యతః కదాచిద్దేవానాం శ్రీనివాస ఇహాబభౌ,**
**శ్రీనివాసగిరిం ప్రాహుస్తస్మాదేనం దివౌకసః.**[5]

ఒకానొక సమయంలో దేవతలకు శ్రీనివాసుడిచ్చట ప్రత్యక్షమవటంచేత శ్రీనివాసగిరి అని దేవతలు పిలుస్తున్నారు.

**ఆనందాద్రిమిమం ప్రాహుః వైకుంఠపురవాసినః,**
**ప్రాహుర్భగవతః క్రీడా ప్రాచుర్యాత్తు తథా సురాః.**[6]

వైకుంఠ వాసులు భగవంతుని అనేక క్రీడలకావాసమవ్వటం వల్ల ఆనందాద్రి అని ఈ పర్వతాన్ని వ్యవహరిస్తున్నారు.

**శ్రీప్రదత్వాచ్ఛ్రియో వాసాత్ శబ్దశక్త్యా చ యోగతః,**
**రూఢ్యా శ్రీశైల ఇత్యేవం నామ చాస్య గిరేరభూత్.**[7]

ఐశ్వర్యాన్ని ఇవ్వటం వల్ల, లక్ష్మికి నివాసమవటం వల్ల, శబ్దశక్తివల్ల, అర్థశక్తి వల్ల, రూఢశక్తి వల్ల ఈ పర్వతానికి శ్రీశైలం అనే పేరు వచ్చింది.

1-3. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం 36-20-30) ప్రథమభాగం, పుట-13,14, తి.తి.దే. ప్రచురణ
4-7. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం 36-20-30) ప్రథమభాగం, పుట-14,15, తి.తి.దే. ప్రచురణ

**బహూని చాన్యనామాని కల్పభేదాద్భవంతి హి,**
**యావదుక్తా భగవతః కల్యాణగుణరాశయః.**[1]

ఈ విధంగానే కల్పాల భేదం వల్ల ఇతరాలైన ఎన్నో పేర్లు ఉన్నాయి. భగవంతుని కల్యాణగుణాలు ఏవిధంగా అసంఖ్యాకాలో.

**తావన్తోఽస్య గిరేస్సంతి గుణాః పరమపావనాః,**
**అస్య వేంకటశైలస్య మాహాత్మ్యం యావదస్తి హి.**[2]

అలాగే ఈ పర్వతానికీ పరమపవిత్రాలైన ఎన్నో గుణాలు ఉన్నాయి. ఈ వేంకటాచాలనికి ఏదైతే మాహాత్మ్యం ఉన్నదో

**తావద్వక్తుం చ కార్త్స్న్యేన న సమర్థశ్చతుర్ముఖః,**
**షణ్ముఖశ్చ సహస్రాస్యః ఫణీ దేవాః పరే కిము.**[3]

ఈ వేంకటాద్రి యొక్క మాహాత్మ్యాన్ని పూర్తిగా చెప్పటానికి చతుర్ముఖుడైన బ్రహ్మకే అశక్యం అంటే, ఇక ఆరుముఖాలు కలిగిన కుమారస్వామికి, వేయి ముఖాలుగల అనంతుడికి, దేవతలకి శక్యం కాదని వేరుగా చెప్పాలా!

**శ్రుత్వా సూతముఖాచ్చైవం మునయో హృష్టమానసాః,**
**న తృప్తిమాయయుస్తే హి భూయశ్శ్రవణకౌతుకాత్.**[4]

అని ఈ విధంగా సూతుడు చెప్పగా మునులు బాగా సంతోషించిన మనస్సు కలవారై మరియు ఇంకా వినాలనే కుతూహలంతో తృప్తిని పొందని వారయ్యారు.

అలంకారమణిహార గ్రంథంలో చెప్పబడిన 20 నామాలు ఈ విధంగా ఉన్నాయి.

**శ్రీ వేంకటగిరిర్నామ క్షేత్రం పుణ్యం మహీతలే ?**

**ఇత్యుపక్రమ్య –**

**అంజనాద్రిర్వృషాద్రిశ్చ వేదాద్రిర్గరుడాచలః,**
**తీర్థాద్రిః శ్రీనివాసాద్రిశ్చింతామణిగిరిస్తథా.**[5]

దీన్ని బట్టి ఈ శ్రీనివాసక్షేత్రమైన వేంకటాద్రియే అంజనాద్రి, వృషాద్రి, వేదాద్రి, గరుడాచలం, తీర్థాద్రి, శ్రీనివాసాద్రి, చింతామణిగిరి అని అలాగే

**వృషభాద్రిర్వరాహాద్రిర్జ్ఞానాద్రిః కనకాచలః,**
**ఆనందాద్రిశ్చ నీలాద్రిః క్రీడాద్రిః పుష్కరాచలః.**[6]

వృషభాద్రి, వరాహాద్రి, జ్ఞానాద్రి, కనకాచలం, ఆనన్దాద్రి, నీలాద్రి, క్రీడాద్రి, పుష్కరాచలమనీ

---

1-4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం 36-20-30) ప్రథమభాగం, పుట-14,15, తి.తి.దే. ప్రచురణ

5-6. అలంకారమణిహారః, ప్రథమభాగః పుట సం. 25.

**సింహాచలశ్చ శ్రీశైలస్తథా నారాయణాచలః,**
**వైకుంఠాద్రిశ్శేషశైల ఇతి నామాని వింశతిః.[1]**

అలాగే సింహాచలం, శ్రీశైలం, నారాయణాచలం, వైకుంఠాద్రి, శేషశైలం అనే 20 పేర్లు ఈ పర్వతానికి ఉన్నాయి.

**కృతే వృషాద్రిం వక్ష్యంతి త్రేతాయాం అంజనాచలం.**
**ద్వాపరే శేషశైలేతి కలౌ శ్రీ వేంకటాచలం,[2]**

వ్యాసులవారు ఈ పర్వతాన్ని కృతయుగంలో వృషాద్రిగా, త్రేతాయుగంలో అంజనాచలంగా, ద్వాపరంలో శేషశైలంగా, కలియుగంలో వేంకటాచలంగా కొనియాడారు.

**అంజనా చ తపః కృత్వా హనూమంతమజీజనత్,**
**తదా దేవాస్సమాగత్య దేవసాహాయ్య కారకమ్.**
**యస్మాత్ పుత్రమసూతాఽసౌ జగుః తస్మాత్ ఇమం గిరిం ? అంజనాద్రిమ్[3]**

అని పేర్కొంటున్నారు. అంటే అంజన పుత్రుడిని పొందిన కొండ కనుక ఇది అంజనాద్రి అయ్యింది.

**అథ పుత్రార్థమంజనాకృతతపః ప్రకారః - శ్రీసూత ఉవాచ -**

ఇక పుత్రసంతానంకోసమై అంజనాదేవి చేసిన తపోరీతి గురించి వర్ణించబడుతోంది. శ్రీ సూతముని ఇలా అన్నారు-

**పుత్రహీనాఽజనా పూర్వం దుఃఖితా తపసి స్థితా,**
**తాం దృష్ట్వా మునిశార్దూలో మతంగో విష్ణుతత్పరః.**
**అంజనాఖ్యామువాచేదమత్యుగ్రే తపసి స్థితామ్.[4]**

పుత్రులు లేని అంజనాదేవి దుఃఖిస్తూ తపస్సులో మునిగి ఉంది. అలాంటి ఆమెను వీక్షించిన విష్ణుభక్తుడైన మతంగ మహర్షి తీక్షమైన తపస్సులో ఉన్న అంజనాదేవితో ఇలా అన్నాడు -

**సముత్తిష్ఠాంజనే! దేవి! కిమర్థం తపసి స్థితా,**
**వద దేవి! మహాభాగే! కార్యం తవ వరాననే!.[5]**

ఓ అంజనాదేవీ! లే, లెమ్ము. ఏ అభీష్టాన్ని నెరవేర్చుకోవడానికై నీవిలా తపస్సు చేస్తున్నావో చెప్పు. అంజనాదేవి ఇలా అంది -

1. అలంకారమణిహారః, ప్రథమభాగః పుట సం. 25.
(అంజనాద్రిర్వృషాద్రిశ్చ శేషాద్రిర్గరుడాచలః, తీర్థాద్రి: శ్రీనివాసాద్రిశ్చిన్తామణిగిరిస్తథా. 21
వృషభాద్రిర్వరాహాద్రిర్జ్ఞానాద్రిః కనకాచలః, ఆనందాద్రిశ్చ నీలాద్రిః సుమేరుశిఖరాచలః. 22
వైకుంఠాద్రిః పుష్కరాద్రిరితి నామాని వింశతిః) ఈ శ్లోకాలు వేంకటాచలమాహాత్మ్యం చతుర్థ భాగంనుండి తీసుకోబడ్డాయి, వీటిలో 16 నామాలే ఉన్నాయి కాబట్టి ఇది అపపాఠంగా గ్రహించాలి.
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణాంతర్గతం-1-36,37) ద్వితీయభాగం, పుట - 263, తి.తి.దే. ప్రచురణ
3. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -36-28,29) ప్రథమభాగం, పుట - 14, తి.తి.దే. ప్రచురణ.
4. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం -39-1,2
5. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం -39-3

**మతంగ! మునిశార్దూల! వచనం మే శృణుష్వ హ,**
**పితా మే కేసరీ నామ రాక్షసః శివతత్పరః.**[1]

ఓ మునిశ్రేష్ఠ ! మతంగమహర్షీ ! దయచేసి నా విన్నపాన్ని విను. నా తండ్రి కేసరి అనే రాక్షసుడు. ఆయన పరమ శివభక్తుడు.

**శైవం ఘోరం తపశ్చక్రే పుత్రార్థం తు సుదుష్కరమ్,**
**పార్వతీసహితః శంభుర్వృషభోపరి సంస్థితః.**
**ప్రాదురాసీత్తదా దేవో దదౌ తస్మై వరం శుభమ్.**[2]

పుత్రసంతానార్థియై పరమశివుని గూర్చి తీక్ష్ణమైన తపస్సు చేశాడు. ఆయన తపస్సుకు మెచ్చిన పరమశివుడు పార్వతీసమేతుడై వృషభవాహనుడై ఆతనికి ప్రత్యక్షమై మంగళకరమైన వరాన్ని ప్రసాదించాడు.

**శంభురువాచ -**

**శృణు రాజన్! ప్రవక్ష్యామి విధినా నిర్మితం తవ,**
**అస్మింజన్మన్యపుత్రత్వం తథాఽప్యన్యద్దదామి తే.**[3]

పరమశివుడు ఇలా పలికాడు -

ఓ రాక్షసరాజా ! విధి నియమాన్ననుసరించి నీకీ జన్మలో పుత్రప్రాప్తి లేదు. అయినా నేను నీకు వేరే వరమొకటి ప్రసాదిస్తాను.

**విశ్రుతా సర్వలోకేషు పుత్రీ తవ భవిష్యతి,**
**తస్యాః పుత్రో మహాబుద్ధిస్తవ ప్రీతిం కరిష్యతి.**[4]

అన్ని లోకాల్లో ఖ్యాతిని పొందే ఒక కుమార్తెను నీకనుగ్రహిస్తాను. ఆమెయందు జన్మించే పుత్రుడు మహాబుద్ధిమంతుడై నీకు సంతోషాన్ని కలిగిస్తాడు.

**ఇతి తస్మై వరం దత్త్వా తత్రైవాంతర్దధే హరః,**
**మాం లబ్ధ్వా మత్పితా విప్రః కృతకృత్యో బభూవ హ.**[5]

అని వరమిచ్చి పరమేశ్వరుడు అక్కడే అంతర్ధానమైపోయాడు. అలా నన్ను పుత్రికగా పొందిన మా నాన్న కృతకృత్యుడయ్యాడు.

**తతః కాలాంతరే విప్రః కేసర్యాఖ్యో మహాకపిః,**
**యయాచేమాం దదస్వేతి పితరం మే తతః పితా.**[6]

కొంతకాలం తర్వాత కేసరి అనే పేరుగల ఒక వానరవీరుడు నన్ను భార్యగా తనకిమ్మని మానాన్నను కోరాడు.

---

1-2. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం -39-4-6

3-6. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం -39-7-23

**తస్మై మాం దత్తవాంశ్చైవ పారిబర్హం దదౌ చ సః,**
**గవాం లక్షసహస్రాణి గజలక్షం మహామనాః.[1]**

పెద్దమనస్సుకల మానాన్న ఆ కపివరునికి నన్నిచ్చి వివాహం చేసి కానుకగా కోట్ల సంఖ్యలో ఆవులను, ఒక లక్ష ఏనుగులను

**వాజినామర్బుదం చైవ రథానామర్బుదం తథా,**
**వస్త్రరత్నాన్యనేకాని దాసదాసీసహస్రకమ్.[2]**

అర్బుద (పదికోట్ల) సంఖ్యలో గుఱ్ఱాలను, రథాలను, అనేకాలైన వస్త్రాలను, రత్నాలను వేల సంఖ్యలో

**అంతఃపురచరీర్నారీర్నృత్యగీతవిశారదాః,**
**దదౌ వాసఃసహస్రం చ మయా సాకం మహామతే!.[3]**

దాసదాసీజనాలను నృత్యగీతాల్లో ఆరితేరిన అంతఃపురస్త్రీలను, వేయి వస్త్రాలను ఇచ్చాడు.

**పత్యా మే రమమాణాయా భూయాన్ కాలో గతో మునే!,**
**అపుత్రా దుఃఖితా విప్ర! వ్రతాని వివిధాని చ.[4]**

భర్తతో సుఖిస్తున్న నాకు ఎంతోకాలం గడిచిపోయింది. అయినా సంతానం పొందని నేను మహానగరమైన కిష్కింధలో ఎన్నో వ్రతాలను చేశాను.

**కృతాని చ మయా తత్ర కిష్కింధాయాం మహాపురి,**
**మాఘే మాసి చ విప్రేంద్ర! వైశాఖే కార్తికే తథా.[5]**

ఓ మునీ! కిష్కింధామహాపురిలో నేను మాఘ మాసంలో వైశాఖ,కార్తిక మాసాల్లో

**స్నానదానవ్రతాదీని చాతుర్మాస్యవ్రతం తథా,**
**నమస్కారస్తథా విప్ర! ప్రదక్షిణమనుత్తమమ్.[6]**

స్నానాలు, దానాలు, వ్రతాదులు, చాతుర్మాస్యవ్రతాలు, నమస్కారాలు, ప్రదక్షిణాలు,

**శాలగ్రామాన్నదానాని దీపదానం తథైవ చ,**
**గోదానం తిలదానం చ వస్త్రదానం మహామునే!.[7]**

సాలగ్రామదానాలు, అన్నం, దీప–గో–తిల–వస్త్ర దానాలు, శ్రావణాది మాసాల్లో మహాత్ములు ఉపదేశించిన వ్రతాన్ని శ్రీమన్నారాయణుని తృప్తికై చేశాను.

**భూదానం వారిదానం చ దత్త్వా పుష్పాదికం మునే!,**
**యాని యాని చ ముఖ్యాని వైష్ణవాని వ్రతాని చ,[8]**

భూ,జల,పుష్పాది దానాలు ఎన్నెన్నో చేశాను. సత్పుత్రార్థినినై ముఖ్యమైన విష్ణుసంబంధమైన వ్రతాలను చేసాను.

1-8. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం -39-7-23

**మయా కృతాని సర్వాణి సత్పుత్రఫలకాంక్షయా,**
**శ్రవణాదిషు యత్రోక్తం వ్రతం విప్రైర్మహాత్మభిః.[1]**

ఎన్నెన్నో లెక్కలేనన్ని రకరకాల వ్రతాలను అనుష్ఠించాను.

**మయా కృతం చ విప్రేంద్ర! తుష్ట్యర్థం మధువిద్విషః,**
**యాని యాని చ ముఖ్యాని ఫలాని వివిధాని చ.[2]**

ముఖ్యమైన రకరకాల పళ్ళను దానం చేశాను.

**మయా దత్తాని సర్వాణి సత్పుత్రఫలకాంక్షయా,**
**మయా కృతాన్యసంఖ్యాని వ్రతాని వివిధాని చ.[3]**

ఎన్నెన్నో లెక్కలేనన్ని రకరకాల వ్రతాలను అనుష్ఠించాను

**పుత్రం తథాప్యలబ్ధ్వాహం దుఃఖితా తపసి స్థితా,**
**భవిష్యతి కథం విప్ర! పుత్రస్త్రైలోక్యవిశ్రుతః.[4]**

అయినప్పటికీ పుత్రుని పొందక దుఃఖిస్తూ చివరికి తపస్సు చేస్తున్నాను.

**యాచేఽహం తు మునిశ్రేష్ఠ! ప్రణతా చ తవాగ్రతః,**
**వద త్వం మునిశార్దూల! దీనాఽహం తపసి స్థితా.[5]**

ఓ మునిసత్తమా ! నాకు మూడులోకాల్లో ప్రసిద్ధిని పొందే పుత్రుడెలా కలుగుతాడు ? చివరికి తపస్సు చేస్తూ దీనురాలనై నీ ముందు శిరసు వంచి ప్రార్థిస్తున్నాను చెప్పు తండ్రీ !

శ్రీసూత ఉవాచ – (సూతుడిలా అన్నాడు)

**ఏవం వదంతీం తాం ప్రాహ మతంగో మునిసత్తమః,**
**శృణు మద్వచనం దేవి! పుత్రపౌత్రప్రదాయకమ్.[6]**

అలా దీనంగా తనను ప్రార్థిస్తున్న అంజనాదేవితో ఆ మునిశ్రేష్ఠుడిలా అన్నాడు – ఓ దేవి ! పుత్రపౌత్రులను ప్రసాదించే మంచిమాటను చెబుతాను, విను.

**ఇతో దక్షిణదిగ్భాగే దశయోజనదూరతః,**
**ఘనాచల ఇతి ఖ్యాతో నృసింహస్య నివాసభూః.[7]**

ఇక్కడి నుండి దక్షిణ దిక్కులో పదియోజనాల దూరంలో (సుమారు ఎనభై మైళ్ళు) నృసింహదేవుని నివాసమైన “ఘనాచలము” అనే పర్వతముంది.

**తస్యోపరి మహాభాగే బ్రహ్మతీర్థం మనోహరమ్,**
**తస్యాపి పూర్వదిగ్భాగే దశయోజనమాత్రతః.[8]**

---

1–5. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం –39–7–23

6–8. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం –39–24–35

దానిపై సుందరమైన బ్రహ్మతీర్థముంది. ఆ బ్రహ్మతీర్థానికి తూర్పుదిక్కులో పదియోజనాల దూరంలో

**సువర్ణముఖరీ నామ నదీనాం ప్రవరా నదీ,**
**తస్యా ఏవోత్తరే భాగే వృషభాచలనామతః.**[1]

నదుల్లో శ్రేష్ఠమైన "సువర్ణముఖరి" అనే నది ఒకటి ఉంది. ఆ నదికి ఉత్తర దిక్కులో వృషభాద్రి ఉంది.

**తస్యాగ్రే సరసీ నామ్నా స్వామిపుష్కరిణీ శుభా,**
**గత్వా దృష్ట్వా శుభం తోయం మనఃశుద్ధిం గమిష్యసి.**[2]

ఆ పర్వతంపై మంగళకరమైన "స్వామిపుష్కరిణి" అనే పేరుగల సరస్సు ఉంది. అక్కడికి వెళ్ళి ఆ పుష్కరిణీ జలాన్ని చూస్తే చాలు. నీ దుఃఖమంతా నశించి సంతోషాన్ని పొందుతావు.

**తత్ర స్నాత్వా విధానేన వరాహం తం ప్రణమ్య చ,**
**వేంకటేశం నమస్కృత్య తతో గచ్ఛ వరాననే!.**[3]

ఆ పుష్కరిణిలో స్నానం చేసి అక్కడ వెలసియున్న శ్రీవరాహస్వామిని, శ్రీశ్రీనివాసుని శాస్త్రోక్తంగా నమస్కరించి

**ఉత్తరే స్వామితీర్థస్య సింహశార్దూలసంయుతే,**
**చూతపున్నాగపనసైర్బకులామలకైః శుభైః.**[4]

**చందనాగరునింబైశ్చ తాలహింతాలకింశుకైః,**
**కపిత్థాశ్వత్థబిల్వైశ్చ ఇంగుదైశ్చ వరాననే.**[5]

**ఏతాదృశైర్మహాపుణ్యైర్వృక్షైశ్చ వివిధైః శుభైః,**
**వియద్గంగేతి విఖ్యాతం తీర్థమేకం విరాజతే.**[6]

ఆ పుష్కరిణికి ఉత్తరదిక్కులో మామిడి, పున్నాగం, పనస, వేపలాంటి వివిధవృక్షజాతులతో, సింహాది క్రూర-జంతువులతో కూడుకున్నటువంటి "ఆకాశగంగ" అనే ప్రసిద్ధమయిన తీర్థమొకటి విరాజిల్లుతూ ఉంది.

**తస్మింస్తీర్థేఽఞ్జనే దేవి! సంకల్పవిధిపూర్వకమ్,**
**స్నాత్వా పీత్వా శుభం తీర్థం తీర్థస్యాభిముఖీ స్థితా.**[7]

ఓ అంజనాదేవి ! ఆ పుణ్యతీర్థంలో శాస్త్రోక్తంగా సంకల్పం చేసి స్నానం చేసి, ఆ నీటిని సేవించి, దానికి అభిముఖంగా నిలబడి.

**వాయుముద్దిశ్య హే దేవి ! తపః కురు వరాననే,**
**దేవైశ్చ రాక్షసైర్విప్రైర్మనుజైర్మునిసత్తమైః.**[8]

వాయుదేవుని ఉద్దేశించి తపస్సు చేయి. తపఃఫలంగా నీకు దేవ-రాక్షస-బ్రాహ్మణ-మునుల చేతకాని

**భృంగైః పక్షిభిరస్త్రైశ్చ శస్త్రైశ్చ వివిధైః శుభైః,**
**అవధ్యో భవితా పుత్రస్తపస్యాంతే న సంశయః.**[9]

---

1-8. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం -39-24-35

తుమ్మెదలాంటి కీటకాదుల చేతకాని, పక్షుల చేతకాని, వివిధాస్త్ర-శస్త్రాలచేతకాని అవధ్యుడైనటువంటి పుత్రుడు తప్పకుండా కలుగుతాడు. నా మాటలో నీకెలాంటి సందేహమక్కరలేదు

**శ్రీసూత ఉవాచ -**

**ఇతి ప్రోక్తాఽఞ్జనా దేవీ తం ప్రణమ్య పునః పునః,**
**భర్త్రా సాకం యయావాశు వేంకటాచలసంజ్ఞకమ్.**[1]

శ్రీ సూతముని ఇలా అన్నారు -

అలా మతంగమహర్షిచే ఆజ్ఞాపింపబడిన అంజనాదేవి ఆ మహర్షిపుంగవునికి మళ్ళీమళ్ళీ ప్రణమిల్లి వెంటనే భర్తతో కలిసి వేంకటాద్రికి పయనమయింది.

**కాపిలం తీర్థమాసాద్య స్నాత్వా నిర్మలమానసా,**
**వేంకటాద్రిం సమారుహ్య స్వామిపుష్కరిణీం యయౌ.**[2]

ఆమె కపిలతీర్థంలో పరిశుద్ధమనస్కురాలై స్నానమాడి వేంకటాద్రిని అధిరోహించి స్వామి పుష్కరిణికి చేరుకుంది.

**స్నాత్వా వరాహమానమ్య వేంకటేశకృతానతిః,**
**మతంగస్య ఋషేర్వాక్యం స్మరంతీ చ ముహుర్ముహుః.**[3]

అంజన స్వామిపుష్కరిణిలో స్నానం చేసి ముందు వరాహస్వామికి నమస్కరించి శ్రీశ్రీనివాసుని సేవించి మతంగమహర్షి యొక్క వాక్కులను మళ్ళీమళ్ళీ స్మరించుకుంటూ

**వియద్గంగాం యయావాశు చాంజనా మంజుభాషిణీ,**
**స్నాత్వా పీత్వా శుభం తోయం తీరే తస్య తదున్ముఖీ.**[4]

ఆకాశగంగకు చేరుకుంది. ఆకాశగంగలో స్నానం చేసి ఆ నీటిని త్రాగి, దానికి అభిముఖంగా నిలబడి నియమనిష్ఠలతో ప్రారంభంలో ఫలాలను తర్వాత జలాలను ఆహారంగా స్వీకరిస్తూ,

**ప్రాణవాయుం సముద్దిశ్య తపశ్చక్రే యతవ్రతా,**
**ఫలాహారా జలాహారా నిరాహారా తతః పరమ్.**[5]

ఆ తర్వాత ఎలాంటి ఆహారాన్నీ తీసుకోకుండా వాయుదేవుని గూర్చి తపస్సు చేసింది.

**సహస్రాబ్దం తపశ్చక్రే న్యస్తనాసాగ్రదృష్టికా,**
**వయస్యా విపులా నామ శుశ్రూషామకరోచ్ఛుభా.**[6]

నాసాగ్రదృష్టికలదై అంజన వేయిసంవత్సరాలు తపస్సు చేసింది. ఈ సమయంలో 'విపుల' అనే పేరుగల సఖి ఆమెకు సకలసపర్యలు చేసింది.

---

1-6. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం -39-36-50

**వర్షాణాం చ సహస్రాంతే వాయుర్దేవో మహామతిః,**
**ప్రాదురాసీత్తదా తాం వై భాషమాణో మహామతిః.**[1]

వేయిసంవత్సరాల తర్వాత వాయుదేవుడు ప్రత్యక్షమై అంజనాదేవితో మాట్లాడుతూ

**మేషసంక్రమణం భానౌ సంప్రాప్తే మునిసత్తమాః,**
**పూర్ణిమాఖ్యే తిథౌ పుణ్యే చిత్రానక్షత్రసంయుతే.**[2]

సూర్యుడు మేషరాశిలో ప్రవేశించినప్పుడు చిత్రానక్షత్రంతో కూడుకున్న పూర్ణిమనాడు

**తవేప్సితమహం దాస్యే వరం వరయ సువ్రతే!**
**ఇతి తద్వచనం శ్రుత్వా తతః ప్రాహాంజనా సతీ.**[3]

నీవు కోరిన కోరికను తీరుస్తాను' అన్నాడు. అలా వాయుదేవుని మాటను విన్న అంజనాదేవి వాయుదేవునితో ఇలా పలికింది.

**పుత్రం దేహి మహాభాగ ! వాయో ! దేవ ! మహామతే!,**
**తస్యాస్తద్వచనం శ్రుత్వా మాతరిశ్వాబ్రవీత్తతః.**[4]

ఓ వాయుదేవ ! దయచేసి నాకు సుపుత్రుణ్ణి ప్రసాదించు" అని ప్రార్థించింది. ఆమె కోరికనాలకించిన వాయుదేవుడు

**పుత్రస్తేఽహం భవిష్యామి ఖ్యాతిం దాస్యే శుభాననే !**
**ఇతి తస్యై వరం దత్వా తత్రైవాస్త మహాబలః.**[5]

అంజనా 'నేనే నీకు పుత్రుడనై నీకు కీర్తిని కలిగిస్తాను' అని అంతర్హితుడయ్యాడు.

**తదా బ్రహ్మాదయో దేవా ఇంద్రాద్యా లోకపాలకాః,**
**వసిష్ఠాద్యా మహాత్మానః సనకాద్యాశ్చ యోగినః.**[6]

ఆ సమయంలో బ్రహ్మాది దేవతలు, ఇంద్రాది లోకపాలకులు, వసిష్ఠాది మహాత్ములు సనకాదియోగులు తమ తమ భర్తలతో, పుత్రులతో, సేవకులతో తమ తమ వాహనాలను అధిరోహించి తపోనిమగ్నురాలైన ఆ అంజనాదేవిని దర్శించడానికి

**వ్యాసాదయశ్చ విప్రేంద్రా లక్ష్మ్యా సాకం జగత్పతిః,**
**మునిపత్న్యో దేవపత్న్య ఋషిపత్న్యస్తథైవ చ.**[7]

వ్యాసాది మునులు, లక్ష్మీసమేతుడైన శ్రీమహావిష్ణువు, మునుల భార్యలు, దేవతల భార్యలు, ఋషుల భార్యలు

**స్వం స్వం వాహనమారుహ్య దారభృత్యసుతాదిభిః,**
**ఆగతాస్తే మహాత్మానో ద్రష్టుం తాం తపసి స్థితామ్.**[8]

మరియు మహాత్ములు తమ భార్యాపిల్లలతో తమ తమ వాహనాలను అధిరోహించి తపస్సు చేస్తున్న అంజనని చూడటానికి వచ్చారు.

---

1-8. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం -39-36-50

**ఆశ్చర్యమాశ్చర్యమితి బ్రువాణా బ్రహ్మాదయో దేవగణాశ్చ సర్వే,**
**ఆలోకయంతో దివి దూరతస్తే స్థితాస్తదా బ్రహ్మమహేశముఖ్యాః.**[1]

ఆ ఆకాశగంగ దగ్గర ఆమె తపఃస్థానానికి వచ్చిన బ్రహ్మాదులు దేవగణాలు ఘోరతపస్సులో నిమగ్నురాలైన ఆ అంజనాదేవిని చూసిన "ఆశ్చర్యం! ఆశ్చర్యం!" అని పలుకుతూ ఆమెను చూసారు.

బ్రహ్మాండపురాణంలో అంజనాదేవి తిరుమలలో ఏడు వేల సంవత్సరాలు తపస్సు చేసినట్లుగా చెప్పబడింది. (చూడుము పుట 68)

తరిగొండ వెంగమాంబ రచించిన శ్రీ వేంకటాచలమాహాత్మ్యం లో అంజనాదేవి తిరుమలలో 12 సం॥లు తపస్సు చేసినట్లు చెప్పబడింది. (చూడుము పుట 117)★

**శ్రీ సూత ఉవాచ –**

**అంజనాఽపి వరం లబ్ధ్వా భర్త్రా సాకం ముమోద హ,**
**బ్రహ్మాదీనాగతాన్ దృష్ట్వా విస్మయావిష్టమానసా.**[2]

అలా వాయుదేవునివల్ల పుత్రప్రాప్తి వరం పొందిన అంజనాదేవి మరియు ఆమె భర్త కేసరి ఎంతో సంతోషించారు.

**పత్యా సాకం తతః స్వస్థా చాంజనా మంజుభాషిణీ,**
**బ్రహ్మాదిభిరనుజ్ఞాతో వ్యాసో వేదవిదాం వరః.**
**అంజనాం తామువాచేదం మేఘగంభీరయా గిరా.**[3]

ఆ దేవి తపస్సును వీక్షించడానికి వచ్చి తన ముందు ప్రత్యక్షమయిన బ్రహ్మాదిదేవతలను చూసి ఆశ్చర్యానికి లోనయి పుత్రప్రాప్తికలుగుతుందనే సంతోషంతో పరవశించింది. ఆ తరువాత బ్రహ్మాది దేవతల అనుమతితో వ్యాసమహర్షి అంజనాదేవితో మేఘగర్జన వలె గంభీరమైన వాక్కుతో ఇలా అన్నాడు –

వ్యాస ఉవాచ –

**అంజనే! శృణు మద్వాక్యం సర్వలోకోపకారకమ్,**
**మతంగస్య ఋషేర్వాక్యం శ్రుత్వా నిర్మలచేతసా.**
**యస్మాత్తు వేంకటం గత్వా తపః కృత్వా సుదుష్కరమ్,**
**ప్రసూయతే త్వయా పుత్రః శూరస్త్రైలోక్యవిక్రమః.**[4]

---

1. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం –39–36–50

★ మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిమఠం వారు ప్రచురించిన "శ్రీవేంకటేశమాహాత్మ్యం" గ్రంథంలో మతంగుడు అంజనాదేవితో "ద్వాదశాబ్దవ్రతం చర" అంటాడు. ఈ గ్రంథానికి 2 వ్యాఖ్యానాలు ఉన్నాయి. వీటిని కొంతవరకు అధ్యయనం చేయగా అంజనాదేవి 12 సం॥లు తపస్సుచేసినట్లు తెలుస్తోంది. (పుట 77–87)

2–3. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం –40–1–3

4. స్కాందపురాణం, శ్రీవైష్ణవఖండం –40–4,5

ఈ వేంకటాచలానికి వచ్చి ఎవ్వరూ చేయలేని, అతికష్టసాధ్యమయిన తపస్సునాచరించావు. కాబట్టి నీ తపఃఫలంగా మూడులోకాల్లో సాటిలేని అవక్రపరాక్రముడైన పుత్రునికి జన్మనిస్తావు".

**బ్రహ్మాండపురాణంలో తీర్థఖండంలో దేవతలు అంజనాదేవిని స్తుతించిన సందర్భం –**

> **అంజనే ! త్వం హి శేషాద్రౌ తపస్తప్త్వా సుదారుణం,**
> **పుత్రం సూతవతీ యస్మాత్ లోకత్రయహితాయ వై.**[1]

ఓ అంజనాదేవి ! నీవు ఈ శేషపర్వతంలో గొప్ప తపస్సు చేసి పుత్రుడిని పొందావు. కనుక నీ తపస్సు ముల్లోకాలను రక్షించే మహిమ కలది. అందువల్ల –

> **ప్రసిద్ధిం యాతు శైలోయం అంజనే ! నామతస్తవ,**
> **అంజనాచల ఇత్యేవ నాత్ర కార్యా విచారణా.**[2]

ఈ పర్వతమహిమను చెబుతూ – అంజనా ! నువ్వు తపస్సు చేసి ఈ కొండకు మరింత గొప్పదనాన్ని తెచ్చావు. గొప్ప పుత్రుని పొందావు. కనుక ఇక ఈ కొండ నీ పేరుతో ప్రసిద్ధి పొందుతుంది. ఎలాంటి సందేహం పొందవద్దని దేవతలు ప్రస్తుతించారు.

పైన పేర్కొన్న పేర్లలో వేంకటాచలానికి "అంజనాద్రి" అని పేరు రావటానికి సంబంధించిన కథ స్కందపురాణంలో సంగ్రహంగాను, బ్రహ్మాండపురాణంలో బహువిస్తృతంగాను చెప్పబడింది. కథాపరంగా అంజనాదేవి తపస్సు చేసింది, ఆంజనేయుడు పుట్టిందీ, సూర్యుని పట్టుకోవటానికి ఆకాశానికి ఎగిరిన ప్రదేశం వేంకటాద్రియే.

బ్రహ్మాండపురాణంలో చెప్పబడిన వృత్తాంతంలో కొన్ని ముఖ్యమైన విశేషాలు ఇలా ఉన్నాయి –

పూర్వం త్రేతాయుగంలో కేసరి అనే పేరు గల రాక్షసుడు ఉండే వాడు. అతడు శివుని ఉద్దేశించి తపస్సు చేస్తే అనుగ్రహించిన శివుడు – "మహాబలపరాక్రమశాలి అయిన పుత్రుని ప్రసాదించమనగా" "నీకు ఒక పుత్రిక పుడుతుంది" అని అనుగ్రహించాడు. ఆమెయే అంజనాదేవి. ఆమెకు యుక్తవయస్సు వచ్చాక కేసరి అను పేరే గల ఒక వానరవీరుడు అంజన తండ్రి వద్దకు వచ్చి నీ కుమార్తెను నాకు ఇచ్చి వివాహం చేయమని అడిగాడు. బలశాలి, తన పేరే కలిగిన వాడును అయిన ఆ వీరుని చూసి సంతోషించి తన కుమార్తెను అతనికి ఇచ్చి వివాహం జరిపించాడు కేసరి.

వారికి ఎంతకాలమైనా సంతానం కలుగ లేదు. అనేక వ్రతాలను ఆచరించిన అంజన ఒకనాడు తన గృహానికి వచ్చిన సోదమ్మను తనకు సంతానయోగం ఉన్నదా? అని అడిగింది. అప్పుడు ఆ సోదమ్మ ..

> **అభీష్టస్తవ పుత్రో వై భవిష్యతి న సంశయః,**
> **మా శోకం కురు కల్యాణి! ధర్మేణ మమ తే శపే.**[3]

కల్యాణి ! నీవు కోరిన విధంగా పుత్రుని పొందుతావు, దు:ఖించ వలదు. ఇది నా ఒట్టు.

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-64) ప్రథమభాగం, పుట – 333, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-65) ప్రథమభాగం, పుట – 333, తి.తి.దే. ప్రచురణ
3. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-16) ప్రథమభాగం, పుట – 328, తి.తి.దే. ప్రచురణ

**శ్రీ వేంకటగిరౌ సప్తసాహస్రం వత్సరాన్మునేః,**
**తపః కురు తతః పుత్రమవాప్స్యసి సుశోభనమ్.**[1]

శ్రీ వేంకటగిరిపై ఏడు వేల సంవత్సరాలు తపస్సు చెయ్యి. నువ్వు గొప్ప పుత్రుని పొందుతావు – అని చెప్పి ఆమె వెళ్ళిపోయింది.

**ఇత్యుక్త్వా సా నిమిత్తజ్ఞా యథా గతమథో యయౌ,**
**అంజనా చింతయంతీ తద్వాక్యం తస్యా మనోహరమ్.**[2]

ఆ సోది పడతి చెప్పిన విధంగా అంజనాదేవి సోదమ్మ చెప్పిన మనోహరమైన ఆ మాటని స్మరిస్తూ

**ప్రచక్రమే తపశ్చర్తుం శ్రీ వేంకటగిరేస్తటే,**
**ఆకాశగంగానికటే సిద్ధసంఘనిషేవితే.**[3]

శ్రీ వేంకటగిరికి వెళ్ళిన అంజన ఆకాశగంగాతీర్థానికి దగ్గరలో సిద్ధపురుషులచే సేవించబడే ప్రదేశంలో తపస్సు చేయడానికి ఉపక్రమించింది.

**వాయ్వాహారాన్ చ వాయుం వై సముద్దిశ్య సుదారుణమ్,**
**తపశ్చచార దాన్తేయం ప్రీణయన్తీ ప్రతైరిమమ్.**[4]

అంజన కేవలం వాయుభక్షణం చేస్తూ వాయువును ఉద్దేశించి అతి తీవ్రమైన తపస్సును చేసింది.

వాయుదేవుడు ఆమెను అనుగ్రహించి రోజుకొక పండును ఆమెకు ఇవ్వసాగాడు. ఒక నాడు అతడు శివతేజస్సుతో కూడిన ఫలాన్ని ఆమెకు ఇచ్చాడు. ఆ ఫలాన్ని తిన్న ఆమె గర్భాన్ని ధరించింది. దైవప్రసాదం వలన గర్భాన్ని ధరించిన ఆమెతో అశరీరవాణి "శివుని తేజస్సుతో నీకు కలుగబోవు పుత్రుడు లోకోత్తరశక్తిసంపన్నుడు, భవిష్యత్తులో లోకకంటకుడు, లంకాధిపతి అయిన రావణుడను రాక్షస రాజును సంహరించటానికై విష్ణువు శ్రీరామచంద్రునిగా అవతరించినప్పుడు రామసహాయకునిగా నీపుత్రుడు ఖ్యాతిని గడిస్తాడు" అని చెప్పింది.

**తతో వై దశమే మాసి సంప్రాప్తే నళినేక్షణా,**
**అసూత పుత్రం బలినముదయత్యహిమత్విషి.**[5]

అలా వాయుదేవుని నుండి పుత్రసంతానవరం పొందిన పిమ్మట అంజనాదేవి పదవనెలలో బలవంతుడైన పుత్రుడికి జన్మనిచ్చింది.

**శ్రావణే మాసి నక్షత్రే శ్రవణే హరివాసరే,**
**కుండలోద్భాసిగండాన్తముపవీతినముజ్జ్వలమ్.**[6]

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం) -5-17) ప్రథమభాగం, పుట - 329, తి.తి.దే. ప్రచురణ
2-4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-18-20) ప్రథమభాగం, పుట - 329, తి.తి.దే. ప్రచురణ
5-6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-42-45) ప్రథమభాగం, పుట - 331, తి.తి.దే. ప్రచురణ

**కౌపీనోద్భాసితం చైవ దీప్యమానమివ శ్రియా,**
**బిభ్రాణం వానరాణాం వై రూపమత్యద్భుతం మహత్.**
**రక్తాస్యపుచ్ఛమూలం తు సువర్ణసదృశద్యుతిమ్,**[1]

శ్రవణానక్షత్రయుక్త హరివాసరాన సూర్యోదయ ఘడియలలో మహాబలవంతుడైన పుత్రునికి జన్మనిచ్చింది. చక్కని దివ్యకుండలాలతో, ప్రకాశించు చెక్కిళ్ళతో, ఉపవీతాన్ని ధరించినవాడై, చిన్న కౌపీనంతో ప్రకాశిస్తున్న ఆ బాలుడు అద్భుతమైన వానరరూపాన్ని ధరించి ఉన్నాడు. ఎర్రని ముఖం, తోక చివర్లలో బంగారు కాంతితో ప్రకాశిస్తున్నాడు.

వైశాఖబహుళ దశమి రోజు శ్రీహనుమజ్జనన సమయం, అందువల్ల ఆ సమయాన తిరుమలలో హనుమత్ పూజను చేస్తున్నారు. శ్రీ హనుమజ్జననం వైశాఖబహుళ దశమి శనివారం పూర్వాభాద్రనక్షత్రాన అని కొందరు ప్రయోగగ్రంథకారులు అభిప్రాయపడుతున్నారు. మూలానక్షత్రాన అని జ్యోతిశ్శాస్త్రం, అనూరాధ నక్షత్రాన అని పాంచరాత్రాగమశాస్త్రం ప్రబోధిస్తున్నాయి. కాని మాసాదులను వివరించటం లేదు.[2]

ప్రతిసంవత్సరం వైశాఖబహుళ దశమినాడు తిరుమల క్షేత్రంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరుగుతాయి.[3]

బాలహనుమ సూర్యుని మ్రింగడానికి ఆకాశంపైకి ఎగురుట

**అతోఽయం జాతమాత్రోఽపి నితరాం తు బుభుక్షితః.**
**ఉదయాచలసంరూఢం దదర్శ రవిమణ్డలమ్,**
**నితాంతరక్తవర్ణేన ఫలబుద్ధిరభూత్తదా.**[4]
**ఫలమిత్యేవ మన్వానో రవిం భక్షితుముద్యతః,**
**గ్రహీష్యామీతి నిశ్చిత్య శ్రీవేంకటగిరేస్తటాత్.**[5]

పుడుతూనే గొప్ప ఆకలితో ఉదయపర్వతం మీద ఉన్న సూర్యుని ఎర్రని పండుగా భావించి తినడం కోసం ఆయన శ్రీ వేంకటగిరినుంచి

**ఉదతిష్ఠన్మహావేగాదుదయాచలశేఖరమ్,**
**గ్రహీతుముద్యతే తస్మిన్ బింబం సూర్యస్య తద్బలాత్.**[6]

సూర్యుని పట్టుకోవడం కోసం ఉదయగిరి వైపుకు ఎగిరాడు. ఆ సూర్యబింబాన్ని పట్టుకోవడానికి ఉద్యుక్తుడయ్యాడు.

**హాహాకృతమభూత్సర్వం జగత్స్థావరజంగమమ్,**
**తతః చతుర్ముఖో బ్రహ్మా స్వయమాగత్య వేగతః.**[7]

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-42-45) ప్రథమభాగం, పుట - 331, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటేశ్వరవైభవము, పండిత వేదాంతం జగన్నాథాచార్యులు, పుట - 195
3. శ్రీనివాసవైభవం - జూలకంటి బాలసుబ్రహ్మణ్యం, పుట - 225
4,5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-45-49) ప్రథమభాగం, పుట - 331, తి.తి.దే. ప్రచురణ
6,7. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-64-67) ప్రథమభాగం, పుట - 333, తి.తి.దే. ప్రచురణ

అదిచూసి నిఖిలచరాచరజీవలోకం హాహాకారాలు పెట్టింది. చతుర్ముఖుడైన బ్రహ్మ తానే స్వయంగా వేగంగా వచ్చాడు.

అలా వస్తున్న అంజనాసుతుడిని ఒక అసురునిగా భావించి బ్రహ్మ అతనిపై బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించాడు. దానిని ఆ బాలుడు బాలక్రీడగా తన తోకతో పక్కకు నెట్టివేశాడు. అప్పుడు దేవతలందరు నిజం తెలుసుకున్నారు. కేవలం తన తోకకొనతో బ్రహ్మాస్త్రమును నెట్టివేసిన ఆ బాలవానరుని ప్రతీచేష్ట దేవతలకు ఆశ్చర్యంగానే తోచింది. ఆ అంజనా పుత్రునికి తాను చూసినది పండు కాదు సూర్యబింబం అని తెలిసింది. అప్పుడు బ్రహ్మాస్త్రపు నొప్పి తెలిసి, నిరుత్సాహంతో నీరసించి భూమిపై పడిపోయాడు. అటువంటి స్థితిలో ఉన్న తన కుమారుని చూసిన అంజనాదేవి తల్లిమనస్సు దుఃఖించింది.

అపుడు బ్రహ్మదేవుడు ఇలా పలికాడు –

**అంజనే త్వం హి శేషాద్రౌ తపస్తప్త్వా సుదారుణమ్,**
**పుత్రం సూతవతీ యస్మాల్లోకత్రయహితాయ వై.[1]**

"ఓ అంజనా! నీవు ఈ శేషాద్రి పై గొప్ప తపస్సు చేసి ఈ పుత్రుని లోకశ్రేయస్సు కోసం కన్నావు.

**ప్రసిద్ధిం యాతు శైలోఽయమంజనే! నామతస్తవ,**
**అంజనాచల ఇత్యేవ నాత్ర కార్యా విచారణా.[2]**

కనుక ఈ వేంకటగిరి లేక శేషాద్రి ఇక మీదట నీ పేరుపైన అంజనాద్రి అను పేర ప్రసిద్ధిని పొందగలదు. ఈ విషయంలో నువ్వు ఆలోచించవలసింది లేదు.

**ఇతి తస్యై వరం దత్వా దేవా బ్రహ్మపురోగమాః,**
**స్వం స్వం స్థానం సముద్దిశ్య యథాగతమథో యయుః.[3]**

అని వరాన్ని ఇచ్చిన బ్రహ్మ ఇతర దేవతలు తమ తమ లోకాలకు వెళ్ళి పోయారు

**అంజనా పుత్రమాదాయ శ్రీవేంకటగిరేస్తటమ్,**
**పునరాగమ్య సామోదమలంచక్రే నిజాశ్రమమ్.[4]**

తరువాత అంజన ఆనందంతో తన కుమారుడిని తీసుకొని సంతోషంగా శ్రీ వేంకటగిరిలోని తన ఆశ్రమానికి చేరుకుంది.

**చతుర్షు మేరుపార్శ్వేషు, హేమకూటహిమాహ్వయే,**
**నీలే శ్వేతనగే చైవ నిషధే గంధమాదనే.[5]**

బ్రహ్మాండపురాణంలో హనుమ జన్మస్థానం 'సుమేరు' గా ప్రస్తావించబడింది. అలాగే రామాయణంలో శ్రీరాముడు ఆసక్తిగా అగస్త్యుని అడిగి హనుమ జన్మవృత్తాంతాన్ని తెలుసుకొంటాడు.

**సూర్యదత్తవరస్స్వర్ణః సుమేరుర్నామ పర్వతః,**
**యత్ర రాజ్యం ప్రశాస్త్యస్య కేసరీ నామ వై పితా.[6]**

---

1-4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణ తీర్థఖండాంతర్గతం -5-64-67) ప్రథమభాగం, పుట - 333, తి.తి.దే. ప్రచురణ

5. బ్రహ్మాండమహాపురాణం, మధ్యమభాగం - 7-194

6. రామాయణం, ఉత్తరకాండ - 35-19

బ్రహ్మాండపురాణంలో మరియు రామాయణంలో ప్రతిపాదించిన సుమేరుపర్వతం 'వేంకటాచలమే' అని బ్రహ్మపురాణం స్పష్టం చేసింది. **"మేరుపుత్రం మహాపుణ్యం, వేంకటాచలసంజ్ఞకం"**[1] మేరుపర్వతపుత్రుడు వేంకటుడని, సుమేరుడని పేర్లు కలవాడు. ఆ సుమేరు పర్వతుడు, శేషుని అంశతో పుట్టినవాడు. పర్వతస్వరూపం ఋషులకు, దేవతలకు, ముక్తులకు బంగారు వర్ణంలో కనిపిస్తుంది అని బ్రహ్మపురాణాంతర్గత శ్రీవేంకటాచలమహాత్మ్యం వివరిస్తోంది. అన్నమయ్య ఈ సత్యాన్ని ఎన్నో పాటలలో పేర్కొన్నాడు.

**వరాహపురాణం**

**దశరథుడు పుత్రసంతానార్థియై తిరుమలకి రావటం**

చాలాకాలం వరకూ సంతానం లేని దశరథ మహరాజు వసిష్ఠ మహాముని ఉపదేశాన్ననుసరించి వేంకటాద్రికి వచ్చి తపస్సు చేశాడని వరాహపురాణం తెలియజేస్తోంది.

**తస్మిన్ కాలే తు ధర్మాత్మా ! రాజా దశరథః ప్రభుః,**
**శశాస మేదినీం కృత్స్నాం ! అయోధ్యాయాం మహాయశాః.**[2]

ఆ కాలంలో ధర్మాత్ముడైన దశరథమహారాజు అయోధ్యను రాజధానిగా చేసుకొని భూమినంతా పాలించేవాడు.

**వర్ణాశ్రమాచారయుతాః ప్రజా ధర్మేణ పాలయన్,**
**చిరకాలం మహీం రాజా బుభుజే భూరి విక్రమః.**[3]

వర్ణాశ్రమవిధానాన్ని ఆచరిస్తూ ప్రజలని ధర్మబద్ధంగా పరిపాలిస్తూ అమితపరాక్రమాలతో చిరకాలం భూమిని పరిపాలిస్తున్నాడు.

**న చాద్రాక్షీత్ కుమారస్య శుచిస్మేరముఖాంబుజమ్,**
**వసిష్ఠమబ్రవీద్దుఃఖాత్ బ్రహ్మర్షిమమితౌజసమ్.**[4]

పుత్రసంతానం లేకపోవటం వల్ల దుఃఖిస్తూ అత్యంత తేజస్సు కలిగిన బ్రహ్మర్షియైన వసిష్ఠునితో మహామునీ!

**పురోహితోఽస్య వంశస్య విశేషేణ భవాన్మునే!,**
**చిరం లాలప్యమానస్య నాఽఽసీద్వంశకరస్సుతః.**[5]

మావంశానికి నీవే ప్రధాన పురోహితుడివి, మా వంశాన్ని నిలిపే సంతానం నాకు కలగలేదు.

**పాపినో మమ తు బ్రహ్మన్ ! మయా పాపం కృతం బహు,**
**పాపస్య నిష్కృతిః కస్మాత్ కథం పుత్రో భవిష్యతి.**[6]

బ్రహ్మర్షి! నేను పాపాత్ముణ్ణి, నేను చాలా పాపాలను చేశాను. నా పాపానికి పరిహారమేంటి? నాకు పుత్రసంతానం ఎలా కలుగుతుంది? అని అడిగాడు.

---

1. శ్రీ వేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మపురాణాంతర్గతం -1-36) ద్వితీయభాగం, పుట - 5, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -44-33-54) ప్రథమభాగం, పుట-48-50, తి.తి.దే. ప్రచురణ

**ఇతి ప్రోక్తో వసిష్ఠస్తు క్షణం ధ్యాత్వా ప్రసన్నధీః,**
**ప్రాహ చైనం నృపం ధీరం వసిష్ఠో భగవాన్ ఋషిః.**[1]

దశరథుడిచే ప్రార్థించబడిన వసిష్ఠమహర్షి నిర్మలాంతఃకరుణుడై క్షణకాలమాలోచించి ధీరుడైన దశరథామహారాజుతో ఇలా చెప్పాడు.

**పుణ్యశ్లోకస్య భవతః కథం పాపం భవిష్యతి?**
**తథాఽపి తవ రాజేంద్ర ! పుత్రప్రాప్తివిరోధకృత్.**[2]

పుణ్యాత్ముడవైన నీకు పాపం ఎలా వస్తుంది. అయినప్పటికీ రాజా నీకు పుత్రప్రాప్తి కలగకపోవడానికి

**దుష్కృతం కించిదస్తీతి ధ్యానేన ప్రతిభాతి మే,**
**తస్య పాపస్య శాంత్యర్థం పుత్రాణాం ప్రాప్తయే తథా.**[3]

నీవు చేసిన ఒక దుష్కార్యం కారణమని ధ్యానం ద్వారా నాకు తెలిసింది. ఆ పాపపరిహారమునకై పుత్రసంతానానికై

**సేవ్యః శ్రీవేంకటాధీశః క్షీరాబ్ధితనయాపతిః,**
**ఇత్యుక్తః ప్రాహ రాజాఽపి బ్రహ్మన్! కుత్ర శ్రియఃపతిః?,**[4]

వేంకటాద్రీశుడైన లక్ష్మీపతి సేవించదగిన వాడని చెప్పాడు. అందుకు దశరథుడు వసిష్ఠునితో ఇప్పుడు ఆ వేంకటాచలాధీశుడు ఎక్కడున్నాడు ?

**ఇదానీం వర్తతే విష్ణుః కథం దృశ్యో మయా ప్రభుః,**
**ఇతి పృష్టః పునః ప్రాహ వసిష్ఠోఽపి మహామునిః.**[5]

ఇప్పుడు విష్ణువు ఉన్నాడా? ఆయనని నేనెలా దర్శించాలి అని అడుగగా అందుకు మహాముని మళ్ళీ చెప్పాడు

**శృణు రాజన్ ! మహాభాగ ! భాగీరథ్యాశ్చ దక్షిణే,**
**వర్తతే వేంకటః శైలో యోజనానాం శతద్వయే.**[6]

మహాముని వసిష్ఠుడు దశరథుడితో మహానుభావుడవైన ఓ రాజా విను! గంగానదికి దక్షిణదిక్కున రెండువందల యోజనాల దూరంలో వేంకటాచలమనే పర్వతం ఉంది.

**సువర్ణముఖరీతీరాత్ ఉత్తరే క్రోశమాత్రకే,**
**అనేక పుణ్యతోయైశ్చ పుణ్యైశ్చైవ మహాహ్రదైః.**[7]

సువర్ణముఖరీ నదీతీరం నుండి ఉత్తరాన క్రోసు దూరంలో అనేక పుణ్యతీర్థాలతో విలసిల్లుతోందని తిరిగి సమాధానం చెప్పాడు.

**అనేక కిన్నరీభిశ్చ శోభితః పర్వతోత్తమః,**
**దివ్యోఽయం పర్వతేంద్రస్తు న పునః ప్రాకృతో గిరిః.**[8]

ఈ దివ్యమైన వేంకటాచల పర్వతరాజం అనేక కిన్నరులతో శోభిస్తున్న మహాపర్వతం.

1-8. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -44-33-54) ప్రథమభాగం, పుట-48-50, తి.తి.దే. ప్రచురణ

**స్వరూపం తస్య శైలస్య న తు జానంతి మానుషాః,**
**నారాయణస్య దేవస్య వైకుంఠపురవాసినః.**[1]

ఈ పర్వత స్వరూపం మానవమాత్రులకు తెలియదు. శ్రీమహావిష్ణువుకి వైకుంఠపురవాసులకు మాత్రమే ఈ పర్వతస్వరూపం గురించి తెలుసు.

**సూర్యవైకుంఠనాకేభ్యః ప్రియోஉయం వేంకటాచలః,**
**తస్మిన్ హి రమతే నిత్యం శ్రీనివాసః శ్రియా సహ.**[2]

సూర్యవైకుంఠ స్వర్గలోకాలలో నివసించే వారికి ఈ వేంకటాచలమంటే చాలా ఇష్టం. ఆ వేంకటాచలంలో నిత్యమూ శ్రీనివాసుడు లక్ష్మీదేవితో కలసి విహరిస్తుంటాడు.

**దర్శనార్థం హరేస్తత్ర యజంతే మునయోஉమలాః,**
**యోగినస్త్రిదశాశ్చాపి తపః కుర్వంతి సంతతమ్.**[3]

నిరంతరం శ్రీమహావిష్ణువు దర్శనార్థం పవిత్రులైన మునులు యాగాలు చేస్తుంటారు. యోగిపుంగవులు, దేవతలు నిరంతరం ఈ పర్వతంలో తపస్సు చేస్తుంటారు.

**ప్రయయౌ చ వసిష్ఠేన వేంకటాఖ్యం గిరిం ప్రతి,**
**గంగాం గోదావరీం రమ్యాం కృష్ణవేణీమనంతరమ్.**[4]

దశరథమహారాజు వసిష్ఠుడితో కూడి మార్గమధ్యంలో గంగ, గోదావరి, కృష్ణానదులు

**మలాపహారిణీం భద్రాం తుంగాం పంపాం మనోహరామ్,**
**భవనాశీం చ సంప్రాప్య స్నాత్వా స్నాత్వా మహారథః.**[5]

అనంతరం పాపాలు తొలగించే తుంగభద్ర, మనోహరమైన పంపాది భవనాశినులైన పుణ్యనదుల దగ్గరకి వెళ్ళి ఆయా పుణ్యనదులలో స్నానం చేసి

**వేంకటాద్రిం దదర్శాథ తుంగశృంగసమన్వితమ్,**
**ఉద్యానం నందనం చైత్ర రథం సంభూయ తిష్ఠతి.**[6]

మేరు పర్వతంలా ఉన్నతమైన వేంకటాచలాన్ని దశరథుడు దర్శించాడు.

**ఇత్యుత్ప్రేక్ష్య మనోహారి వృక్షగుల్మలతా యుతమ్,**
**యువానంచ మహామేరుమివ చక్షుష్పదం గిరిమ్.**[7]

మనోహరమైన లతాగుల్మాదులతో కళ్ళకి మహామేరు పర్వతంలా ఉన్నటువంటి

**ఆరుహ్య నయనానందం హృదయాహ్లాదకారకమ్,**
**నిర్ఝరేషు తటాకేషు సరస్సు సరసీషు చ.**[8]

---

1-8. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -44-33-54) ప్రథమభాగం, పుట-48-50, తి.తి.దే. ప్రచురణ

హృదయాహ్లాదకరమైన నయనానందకరమైన వేంకటాద్రిని అధిరోహించి

**నదీషు దేవఖాతేషు తథా పుష్కరిణీషు చ,**
**స్నాత్వా నిర్మలసర్వాంగః క్షాళితాఘో మహాబలః.**[1]

అక్కడున్న దేవనదులలో, పుష్కరిణులలో స్నానం చేసి మహాబలుడైన దశరథుడు పాపపరిహారం చేసుకున్నాడు

**వేంకటాచలానికి శ్రీరాముని రాక**

**వేంకటాద్రేస్తు మాహాత్మ్యం జనకర్ణరసాయనమ్,**
**శృణ్వతాం నాస్తి తృప్తిస్తు మునీనాం నో బుధోత్తమ!.**[2]
**భూయః కథయ వృత్తాంతం శ్రుతం కించిత్త్వయా పురా,**
**ఇత్యుక్తః ప్రాహ సూతోఽపి శ్రుతం చ మునిపుంగవాన్.**[3]

మునులు సూతమహర్షితో మాట్లాడుతూ "ఓ సూతమహర్షీ! వేంకటాచలమాహాత్మ్యం జనులకి శ్రవణానాందకరమైనది. వింటున్న మాకు ఇంకా తృప్తి కలగటం లేదు. పూర్వం నువ్వు విన్న దానిని మళ్ళీ మాకు తెలియజేయమని అడిగారు" అందుకు సూతమహర్షి పూర్వం తను విన్న దానిని మునులకు ఈ విధంగా చెప్తున్నాడు.

**శ్రీ సూతః**

**పుత్రో దశరథస్యాఽసీద్రామో రాజీవలోచనః,**
**స సర్వలక్షణోపేతః సర్వశాస్త్రవిశాదరః.**[4]

దశరథుడికి సర్వలక్షణోపేతుడు, సర్వశాస్త్రవిశారదుడు, రాజీవలోచనుడైన రాముడనే పుత్రుడు ఉన్నాడు.

**రావణస్య వధార్థాయ పురా సౌమిత్రిణా సహ,**
**హనూమతా వేగవతా సుగ్రీవేణ మహాత్మనా.**[5]

పూర్వం అతడు రావణుడిని వధించడంకోసం లక్ష్మణ, హనుమ, సుగ్రీవులతో మరియు

**సహ సైన్యైర్యదా పంపాతీరాచ్ఛోభితపాదపాత్,**
**నిర్జగామ తదా రామః శుభే శ్రీవేంకటాచలే.**[6]

సైన్యంతో కూడి శ్రేష్ఠమైన వృక్షాలతో విలసిల్లే పంపాతీరం నుండి శ్రీరాముడు శ్రీ వేంకటాచలానికి వెళ్ళాడు.

**స్వామిపుష్కరణీతీర్థే స్నాత్వా పశ్చాద్రణే రిపుమ్,**
**రావణం సగణం హత్వా జయమాపేతి మే శ్రుతమ్.**[7]

అక్కడ పుష్కరిణిలో స్నానం చేసిన తరువాత యుద్ధంలో రావణుడిని బంధువులతో సహా సంహరించినట్లు విన్నాను.

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -44-33-54) ప్రథమభాగం, పుట-48-50, తి.తి.దే. ప్రచురణ
2,3. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -41-1,2) ప్రథమభాగం, పుట - 33, తి.తి.దే. ప్రచురణ
4,7. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -41-3-8) ప్రథమభాగం, పుట - 33,34 తి.తి.దే. ప్రచురణ

**తత్సర్వం కథయిష్యామి శ్రోతవ్యమవధానతః.**
**ఋశ్యమూకాచలాత్తస్మాత్ వానరైర్బహుభిర్వృతః,**[1]

ఆ వృత్తాంతాన్ని మీకు తెలియజేస్తానని ఏకాగ్రతతో వినమని సూతమహర్షి మునులతో ఈవిధంగా చెప్పాడు

**రావణస్య వధార్థాయ కృతోద్యోగః సకార్ముకః,**
**శేషాచలసమీపే తు యదా రామః సమాగతః.**[2]

ఆ ఋశ్యమూకపర్వతం నుండి రాముడు చాలామంది వానరులతో రావణుడిని చంపటానికి వింటిని, బాణాలని ధరించి శేషాచలం దగ్గరకు వచ్చాడు.

**అంజనాదేవి శ్రీరామచంద్రుడిని తన ఆశ్రమానికి రమ్మని ప్రార్థించుట**

అంజనాదేవి పుత్రసంతానార్థియై మతంగమహర్షి ఆజ్ఞతో కిష్కింధనుండి వేంకటాద్రికి వచ్చి ఆకాశగంగకు అభిముఖంగా తపస్సు చేయడం, తత్ఫలంగా హనుమ జన్మించడం గురించి స్కంద-బ్రహ్మాండపురాణాల్లో ఉంది. ఆ తర్వాత ఆమె ఇక్కడే స్థిరనివాసం ఏర్పరచుకున్నదని ఈ వరాహపురాణంలోని క్రింది ప్రమాణాల వల్ల స్పష్టమవుతోంది.

**తదా సత్యంజనా దేవీ వాయుసూనోర్మహాత్మనః,**
**జననీ పురతో గత్వా రామం రక్తాంతలోచనమ్.**[3]

పూజ్యురాలైన హనుమంతుని తల్లి, పతివ్రతాలలామయైన ఆ అంజనాదేవి ఎర్రని కంటి చివర్లు కలిగిన శ్రీరామచంద్రుడికి

**నమస్కృత్య మహాభాగా వచనం చేదమబ్రవీత్,**
**"ప్రతీక్షంతీ మహాబాహో! త్వదాగమనమద్భుతమ్.**[4]

నమస్కరించి, తండ్రీ! అద్భుతమైన నీ రాకకోసం ఈ పర్వతంలో నిరీక్షిస్తున్నాను అని చెప్పింది.

**తిష్ఠామ్యస్మిన్ గిరౌ రామ! మునయోఽపి చ కాననే,**
**తపః కుర్వంతి సతతం త్వదాగమనకాంక్షయా.**[5]

నీ రాకనే కోరే మునీంద్రులు కూడా ఈ అరణ్యంలో నిత్యమూ తపస్సు చేస్తున్నారు.

**తాన్సర్వాన్సమనుజ్ఞాప్య గంతుమర్హసి సువ్రత!",**
**ఇత్యుక్తః ప్రాహ రామోఽపి హనూమన్మాతరం ప్రతి.**[6]

నువ్వు వారందరినీ ప్రేమతో చూసి వెళ్ళాలని నిన్ను ప్రార్థిస్తున్నానని అంజనాదేవి రాముడితో మనవి చేసింది.

---

1,2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -41-3-8) ప్రథమభాగం, పుట - 33,34 తి.తి.దే. ప్రచురణ
3-5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -41-9-12) ప్రథమభాగం, పుట - 34, తి.తి.దే. ప్రచురణ

శ్రీరామః

**'కాలాత్యయో భవేద్దేవి! మయి తత్ర సమాగతే,**
**మమేదానీం వరారోహే! కార్యస్య మహతీ త్వరా.[1]**

అంజనాదేవి ప్రార్థన విన్న రామచంద్రుడు ఆమెతో అమ్మా! నేను ఇప్పుడు ఇక్కడికి వచ్చినట్లైతే ఆలస్యమవుతుంది. నా కర్తవ్యాన్ని నిర్వర్తించడానికి నేను త్వరపడాల్సి ఉంది.

**పునరాగమనే దేవి! తథా భవతు సుందరి!',**
**ఇత్యుక్తం రాఘవేణైతద్వాక్యం శ్రుత్వా మహామతిః.[2]**

తిరుగు ప్రయాణంలో తప్పకుండా వస్తానన్నాడు. అప్పుడు మహాపండితుడైన

**హనూమాన్ ప్రణతో భూత్వా వాక్యం చేతదువాచ హ,**
**'స్థాతవ్యమత్ర భవతా యత్ర కుత్రాఽపి సర్వదా.[3]**

హనుమంతుడు రాముడికి నమస్కరించి ఇలా చెప్పాడు. "రామా! నువ్విప్పుడు ఎక్కడో ఒకచోట విశ్రమించవలసిందే కదా,

**యస్మాచ్ఛ్రాంతా మహాసేనా వానరాణాం తరస్వినామ్,**
**అయం చ మార్గ ఏవాద్రిః సదా పుష్పఫలద్రుమః.[4]**

వేగంగా రావటం చేత వానరసేన సైతం బడలికతో ఉంది. ఈ పర్వతం మనం వెళ్ళవలసిన మార్గంలోనిదే, ఈ మార్గం ఎల్లప్పుడూ పుష్పఫలాలతో కూడి ఉంటుంది.

**బహుప్రస్రవణోపేతో బహుకందరసానుమాన్,**
**సుస్వాదుకందమూలోఽయమ్ అంజనాఖ్యో మహాగిరిః.[5]**

సెలయేళ్ళతో అనేక గుహలతో కొండ చరియలతో, తియ్యని కందమూలాలతో విలసిల్లే ఈ పర్వతాన్ని అంజనాద్రి అంటారు.

**మధూని సంతి వృక్షేషు బహూని గిరికందరే,**
**వేత్థ సర్వం మహాబాహో! యథేచ్ఛసి తథా కురు'.[6]**

ఈ కొండగుహలలో చెట్లకి తేనె పట్టులున్నాయి. ఇది నివాసయోగ్యమైన ప్రాంతం ఇక మొత్తం నీకు తెలిసిన విషయమే నీకు నచ్చినవిధంగా చెయ్యి అంటాడు.

**ఇత్యుక్తో వాయుపుత్రేణ శ్రీరామః ప్రహసన్నసౌ,**
**జానేఽహమంజనాసూనో ! తథాఽపి వచనం తవ.[7]**

హనుమంతుడు ఇలా అనటంతో రాముడు నవ్వుతూ నాకు తెలుసు. అయినప్పటికీ

**శ్రోతవ్యం హి మహాబాహో! గచ్ఛాగ్రే త్వం హరీశ్వర!,**
**ఇత్యుక్త్వా వాహినీం తాం చ కర్షన్ పర్వతమాయయౌ.[8]**

---

1-8. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -41-13-20) ప్రథమభాగం, పుట-34,35 తి.తి.దే. ప్రచురణ

"హనుమా! నీ మాటలు వినదగినవి. నువ్వు ముందు వెళ్తుండు" అని చెప్పి సేనతో పాటుగా తనూ వేంకటాచలానికి వచ్చాడు.

**అంజనాద్రికి శ్రీరామచంద్రుని రాక**

> **నాగకేసరమాలూరపున్నాగతరుశోభితమ్,**
> **చంపకాశోకవకుళచూతకింశుకరాజితమ్.**[1]

శ్రీరాముడు సేనని నడిపించుకుంటూ మారేడు, పున్నాగ, సంపెంగ, పొగడ, మామిడి మొదలైన చెట్లతో

> **మయూరశారికాలాపైః కోకిలానాం స్వనైరపి,**
> **శుకమంజులనాదైశ్చ కపోతస్వనహుంకృతైః.**[2]

నెమళ్ళు, గోరువంకలు, కోకిలలు, చిలుకలు, పావురాళ్ళు చేస్తోన్న ధ్వనులతో ప్రతిధ్వనిస్తున్న

> **శోభితం ఫలపుష్పైశ్చ వేఙ్కటాఖ్యం నగోత్తమమ్,**
> **నిర్లోమా నామతః కశ్చిద్విప్రో వేదవిదాం వరః.**[3]

ఫలపుష్పాలతో శోభిస్తున్న వేంకటమనే పేరు కలిగిన శ్రేష్ఠమైన పర్వతంలో వేదవిదులలో ఉత్తముడైన నిర్లోముడనే పేరు గల బ్రాహ్మణోత్తముడు

> **స్వయంభువం సముద్దిశ్య బ్రహ్మలోకజిగీషయా,**
> **తపశ్చకార ధర్మాత్మా పర్వతోత్తరదేశతః.**[4]

బ్రహ్మలోకానికి వెళ్ళాలనే ఉద్దేశ్యంతో బహ్మగూర్చి తపస్సు చేస్తున్నాడు.

> **ఆగత్య భగవాన్ బ్రహ్మా తమాహ ద్విజసత్తమమ్,**
> **"రామం దృష్ట్వా ససౌమిత్రం బ్రహ్మలోకమవాప్స్యసి"**
> **ఇత్యుక్తో బ్రహ్మణా పూర్వం దృష్ట్వా రామం పరాత్పరమ్.**[5]

అక్కడకి వచ్చిన బ్రహ్మ ఆ బ్రాహ్మణోత్తమునితో ఇలా అన్నాడు. నువ్వు లక్ష్మణుడితో కూడిన రామచంద్రుణ్ణి దర్శించి బహ్మలోకాన్ని పొందగలవు అన్నాడు. ఇప్పుడు ఆ నిర్లోముడు రామచంద్రుణ్ణి చూసి

> **ఫలమూలాశనైః సమ్యక్ పూజయిత్వా తమబ్రవీత్,**
> **"అద్య మే సఫలం జన్మ త్వన్ముఖాంభోజదర్శనాత్.**[6]

ఫలాలతో కందమూలాలతో రాముడిని అర్చించిన నిర్లోముడు రామచంద్రునితో రామా నీ ముఖపద్మదర్శనంతో నేడు నా జన్మ ధన్యమైంది.

---

1-6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -41-21-32) ప్రథమభాగం, పుట-35,36, తి.తి.దే. ప్రచురణ

**చిరకాలార్జితం స్వామిన్ ! ఫలితం తప ఉత్తమమ్,**
**అనుజ్ఞాపయ మాం రామ! బ్రహ్మలోకం ప్రతీశ్వర!".[1]**

స్వామి చిరకాలం నేను తపస్సు చేసి ఉత్తమఫలాన్ని ఆర్జించాను. రామ బ్రహ్మలోకగమనానికై నాకు అనుజ్ఞ ఇవ్వు

**ఇత్యుక్తః స తు ధర్మాత్మా "తథైవాఽచర భో ద్విజ!,"**
**ఇత్యుక్త్వా తం తు విప్రేంద్రమారురోహ నగోత్తమమ్.[2]**

అని అనగా ధర్మాత్ముడైన రాముడు సరేనని అనుమతి ఇచ్చాడు.

**శాపమోక్షం చ యక్షాణాం కేషాంచిత్ పర్వతోత్తమే,**
**దత్వా రామోఽఞ్జనాదేవ్యా ఆశ్రమం పుణ్యవర్ధనమ్.[3]**

ఆ పర్వతంలోనే శాపగ్రస్థులై ఉన్న కొందరు యక్షులకు రాముడు శాపవిమోచనాన్ని ఇచ్చి పుణ్యవర్ధకమైన అంజనాదేవి ఆశ్రమానికి

**ఆకాశగంగానికటే ప్రతిపేదే మహామనాః,**
**తయా స పూజితః సమ్యక్ తస్యై దత్వా వరోత్తమమ్.[4]**

ఆకాశగంగకి దగ్గర్లో ఉన్న అంజనాదేవి ఆశ్రమానికి వెళ్ళగా అక్కడ అంజనాదేవి పూజలందుకొని రాముడు ఆమెకు వరాలనిచ్చాడు.

**ఆపృచ్ఛ్య తాం మహాభాగాం స్వామిపుష్కరిణీం యయౌ,**
**తత్ర రామో మహాతేజాః సౌమిత్రిర్మారుతాత్మజః.[5]**

**సుగ్రీవశ్చాంగదశ్చైవ జాంబవాన్ నీల ఏవ చ,**
**చక్రుః స్నానం మహాతీర్థే సర్వత్ర విజయప్రదే.[6]**

అధికతేజస్సుతో ప్రకాశిస్తోన్న శ్రీరామచంద్రుడు, లక్ష్మణుడు, హనుమంతుడు, సుగ్రీవుడు, అంగదుడు, జాంబవంతుడు మరియు నీలుడు పుష్కరిణీ తీరాన్ని చేరి అక్కడ అందరూ పవిత్రస్నానాన్ని ఆచరించారు.

**వైకుంఠగుహలో ప్రవేశించిన వానరుల వృత్తాంతం -**

సూతమహర్షి వైకుంఠగుహలోకి వానరులు ప్రవేశించిన వృత్తాంతాన్ని మునులకు ఈవిధంగా వివరించాడు.

శ్రీరామచంద్రుని వానరసైన్యంలోని కొంతమంది గజుడు, గవాక్షుడు మొదలగు వానరవీరులు కుతూహలంతో ఈశాన్యభాగంలో ఉన్న వైకుంఠగుహలోకి ప్రవేశిస్తారు. (ఈ గుహ ఇప్పటికీ నిర్దేశించినచోట ఉంది. చిత్రంలో చూడవచ్చు.)

---

1-6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -41-21-32) ప్రథమభాగం, పుట-35,36, తి.తి.దే. ప్రచురణ

**శ్రీ సూతః**

**స్వామిపుష్కరిణీ యత్ర తత ఈశాన్యభాగతః,**
**గజో గవాక్షో గవయః శరభో గంధమాదనః.**[1]

స్వామిపుష్కరిణికి ఈశాన్యభాగంలో గజుడు, గవాక్షుడు, గవయుడు, శరభుడు, గంధమాదనుడు,

**మైందశ్చ ద్వివిదశ్చైవ సుషేణశ్చ మహామతిః,**
**కాంచిద్గుహాం తమోరుద్ధాం ప్రవిష్టాస్తత్ర వానరాః.**[2]

మైందుడు, ద్వివిదుడు, సుషేణుడు మొదలైన వానరులు కటికచీకట్లతో నిండిన ఒకానొక గుహలోకి ప్రవేశించారు.

**ఉన్నిద్రనేత్రాః సర్వేఽపి సింహతుల్యపరాక్రమాః,**
**జగ్ముస్తే తమసావిష్టాం సుదూరం తాం గుహాం తదా.**[3]

సింహసదృశ పరాక్రమం కలిగిన ఆ వానరులంతా చీకట్లు నిండిన ఆ గుహలో చాలా దూరం వెళ్ళారు.

**దదృశేఽత్ర మహాజ్యోతిః సూర్యకోటిరివోదితా,**
**జ్యోతిర్గణానాం తటితాం మిళితానామివాబభౌ.**[4]

కోటి సూర్యులుదయించిన విధంగా అనేక కాంతుల పుంజమైన విద్యుల్లతల ప్రకాశంతో కూడిన గొప్ప జ్యోతిని చూసారు.

**తత్ర కాచిత్పురీ రమ్యా తప్తహాటకనిర్మితా,**
**కవాటతోరణత్పురీ రమ్యోద్యానశతైర్యుతా.**[5]

అక్కడ పుటం వేసిన బంగారంచే నిర్మింపబడిన కవాటతోరణాలతోనూ రమ్యమైన వంద ఉద్యానాలతో శోభిస్తున్న ఒక నగరం ఉంది.

**స్ఫటికోపలవచ్ఛుద్ధజలనద్యా సమావృతా,**
**రత్న మాణిక్య వైడూర్య ముక్తానిర్మిత గోపురా.**[6]

ఆ నగరం స్ఫటికం వంటి స్వచ్ఛమైన నది కలది. రత్న, మాణిక్య , వైడూర్య, ముత్యాలచే నిర్మింపబడిన గోపురం కలది,

**అనేకమండపైర్యుక్తా ప్రాసాదశతసంకులా,**
**మహావీథీశతోపేతా రథమాతంగసంయుతా.**
**వరనారీగణోపేతా సర్వమంగళశోభితా,**[7]

అనేక మంటపాలు, వందలాది దేవభవనాలు, పెద్దపెద్ద వీథులు రథాలు, ఏనుగులు కలది మరియు చాలామంది స్త్రీ, పురుషులతో కూడి సర్వవిధమంగళసుశోభితమైన పట్టణాన్ని వానరులు చూసారు.

---

1-7. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం-42-1-8) ప్రథమభాగం, పుట - 37,38 తి.తి.దే. ప్రచురణ

**శంఖచక్రధరాస్తత్ర సర్వే చైవ చతుర్భుజాః.**
**సశుక్లమాల్యవసనాః సర్వాభరణభూషితాః,**
**దివ్యచందనలిప్తాంగాః పరమానందపూరితాః.**[1]

అక్కడ ఉన్నవారు అందరూ శంఖచక్రాలను, నాలుగు చేతులను, తెల్లని వస్త్రాలను, తెల్లని మాలలను, సమస్త ఆభరణాలను ధరించినవారు. చందనలేపనంతో పరమానంద భరితులు.

**తన్మధ్యే సుమహద్దివ్యం విమానం సూర్యసన్నిభమ్,**
**అత్యున్నతమహామేరుశృంగతుల్యం మనోహరమ్.**[2]

ఆ నగరం మధ్య భాగంలో సూర్యసమాన కాంతితో, మేరు పర్వతం లాగా ఎత్తుగా ఉండి

**బహుప్రకాశసంపన్నం మణిమండపసంయుతం,**
**భేరీమృదంగపణవమర్దలధ్వనిశోభితమ్.**[3]

బాగా ప్రకాశిస్తున్న మణిమండపంతో కూడి ఉన్నది మరియు భేరీ, మృదంగ, తప్పెట, మద్దెలల ధ్వనులతో శోభిస్తున్న

**నృత్తవాదిత్రసంపన్నం కిన్నరస్వనసంయుతమ్,**
**దదృశుస్తత్ర పురుషం పూర్ణచంద్రనిభాననమ్.**[4]

నృత్యవాద్యాలతో కిన్నరులతో ఉన్న సుందరమైన విచిత్రమైన విమానాన్ని వానరులు చూసారు. ఆ దివ్యవిమానంలో చంద్రుని వంటి ముఖం కలిగిన ఒక మహాపురుషుణ్ణి దర్శించారు.

**చతుర్బాహుముదారాంగం శంఖచక్రధరం పరమ్,**
**పీతాంబరధరం సౌమ్యమాసీనం కాంచనాఽసనే.**[5]

ఆ మహాపురుషుడు నాలుగు భుజాలు కలిగి శంఖచక్రాలను, పట్టువస్త్రాలను ధరించి బంగారు ఆసనంలో ఉన్నాడు.

**ఫణామణిమహాకాంతివిరాజితకిరీటినమ్,**
**భోగిభోగే సమాసీనం సర్వాభరణభూషితమ్.**[6]

మణికాంతులచే విరాజిల్లుతున్న ఆ మహాపురుషుడు ఆదిశేషునిపై సర్వాభరణభూషితుడై ఉన్నాడు.

**ఆసనోపరి విన్యస్తవామేతరకరాంబుజమ్,**
**ప్రసార్య దక్షిణం పాదముద్ధృతే వామజానుని.**[7]

ఆసనంలో కూర్చున్న మహావిష్ణువు కుడి చేయిని చాపి ఎడమ కాలు మోకాలుపై

**ప్రసార్య వామహస్తాబ్జం శ్రీభూమిభ్యాం నిషేవితమ్,**
**సేవితం నీళయా దేవ్యా వైజయంత్యా విరాజితమ్.**[8]

1-8. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -42-8-28) ప్రథమభాగం, పుట-38-40, తి.తి.దే. ప్రచురణ

**శ్రీవత్సకౌస్తుభోరస్కం వనమాలావిభూషితమ్,**
**కృపారసతరంగౌఘపూర్ణ నేత్రాంబుజద్వయమ్.**[1]

శ్రీభూనీళాదేవులచే సేవింపబడుతున్నాడు. ఆ మహాపురుషుని కంఠంలో వైజయంతీమాల, వక్షస్థలంలో శ్రీవత్సమనే పుట్టుమచ్చ, వనమాల ప్రకాశిస్తున్నాయి. కృపారసతరంగసమూహ నేత్రపద్మాలతో ఉన్న ఆ మహాపురుషుణ్ణి వానరులు అందరూ చూసారు.

**శశిప్రభాసమచ్ఛత్రం చామరవ్యజనే శుభే,**
**హస్తాభ్యాం ధారయంతీభిః నారీభిః సేవితం ముదా.**[2]

చంద్రకాంతులతో సమానమైన కాంతి గల గొడుగులని వింజామారని పట్టుకొని స్త్రీలు ఆ మహాపురుషుణ్ణి సంతోషంగా సేవిస్తున్నారు.

**దృష్ట్వా తే వానరాః సర్వే విస్మితాః శుభలోచనాః,**
**అత్రాంతరే మహాభాగః పురుషః పరమాద్భుతః.**[3]

ఈ దృశ్యాన్ని చూసిన వానరులు అందరూ ఆశ్చర్యపోయారు. అప్పుడు అక్కడున్న పరమాద్భుతుడైన మహాపురుషుడు

**చతుర్భుజో దండహస్తో దృష్ట్వా త్వరితవిక్రమః,**
**దండముద్యమ్య తాన్ సర్వాన్ భర్త్సయామాస వై తదా.**[4]

చతుర్భుజుడు, దండహస్తుడు పరాక్రముడైన ఒక వ్యక్తి వీరిని చూసి బెత్తంతో బెదిరించాడు.

**తే సర్వే వానరా భీతా నిర్జగ్ముర్గిరిగహ్వరాత్,**
**నిర్గత్య సహసా తేభ్యః ప్రోచుర్దృష్టం యథా తథా.**[5]

వానరులంతా భయపడి బయటకు వచ్చి జరిగిన విషయాన్నంతా మిగిలిన వానరులకు చెప్పారు

**'రావణస్తు మహామాయీ కామరూపీ చ వంచకః,**
**అన్యో వా రావణో వాఽథ శోధనీయః ప్రయత్నతః'.**[6]

**ఇత్యుక్త్వా వానరాస్తే చ సర్వే సంభూయ సంభ్రమాత్,**
**యత్ర పూర్వం గృహో దృష్టా తత్రాగచ్ఛన్వనౌకసః.**[7]

మిగతా వానరులంతా రావణుడు మహామాయావీ కామరూపి మోసగాడు. అసలు రావణుడా లేదా మరొకరా చూసి కనుక్కోవాలి అని కలిసి చూద్దామని గుహ దగ్గరకి వెళ్ళారు.

**నాపశ్యన్నగరీం తత్ర చిహ్నం వా దృష్టపూర్వకమ్,**
**భ్రమాత్తమంజసా శైలం విచిన్వంతశ్చ పర్వతః.**[8]

అక్కడ వారికి ఏమీ ముందు వెళ్ళిన వానరులు చెప్పినవి ఏమీ కనిపించకపోవటంతో అది భ్రమ అని భావించారు.

---

1-8. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -42-8-28) ప్రథమభాగం, పుట-38-40, తి.తి.దే. ప్రచురణ

'భ్రమ' ఇత్యేవ నిశ్చిత్య తూష్ణీమాసన్ వనౌకసః,
తతః ప్రభాతే విరతే రామో రాజీవలోచనః.[1]

ఇది భ్రమయే అనే నిర్ణయానికొచ్చి మౌనంగా వెనుదిరిగారు. తెల్లవారగానే రాముడు

లక్ష్మణేన సహ భ్రాత్రా వానరేంద్రేణ ధీమతా,
సహ సైన్యైర్మహాతేజాః ప్రతస్థేఽరిజిగీషయా.[2]

సోదరుడైన లక్ష్మణుడితో వానరరాజైన సుగ్రీవులతో మరియు సైన్యంతో కూడి రావణుడిపై యుద్ధానికి బయలుదేరాడు.

జిత్వా చ రావణం యుద్ధే ప్రాప్య సీతాం మహాబలః,
అయోధ్యాం పునరభ్యేత్య భ్రాతృభిః సహితోఽనఘః.[3]

తరువాత మహాబలుడు పుణ్యాత్ముడైన శ్రీరాముడు యుద్ధంలో రావణుడిని జయించి సీతను పొంది తన తమ్ముళ్ళతో అయోధ్యలో ఉన్నాడు.

ప్రాప రాజ్యం స్వయం రామః స్వామితీర్థస్య వైభవాత్,
ఇతి శ్రుతం మయా పూర్వమబ్రువం భవతామహమ్.[4]

స్వామి పుష్కరిణీ మాహాత్మ్యంవల్ల రాముడు విజయాన్ని పొంది రాజ్యానికి చేరాడని గతంలో నేను విన్న దానిని మీకు తెలిపానని సూతమహర్షి శౌనకాదిమునులతో చెప్పాడు.

<u>వైకుంఠగుహ ప్రభావవర్ణనం</u>

**మునయః**

వైకుంఠాద్రౌ గుహా దృష్టా కాచిద్వానరసత్తమైః,
ఇత్యుక్తం భవతా సూత ! వేదవేదాంగపారగ. !
గుహా కా ? వద నో బ్రహ్మన్! శ్రోతుం కౌతూహలం హి నః.[5]

శౌనకాది మునులు సూతమహర్షితో మాట్లాడుతూ "వేదవేదాంతపారంగుడవైన ఓ సూతా ! వానరులు వైకుంఠాద్రిలో ఒక గుహలో ప్రవేశించారని చెప్పావు కదా! ఆ గుహ ఏమిటి? దాని గురించి మాకు వివరించండి" అని అడగటంతో సూతమహర్షి మునులకు ఈ విధంగా చెప్పాడు.

**శ్రీసూతః -**

శ్రూయతామభిధాస్యామి దేవమాయా మయా శ్రుతా,
వైకుంఠాఖ్యా గుహా సా తు దుర్జ్ఞేయా మునియోగిభిః.[6]

అది దేవమాయ అని నేను విన్నాను. ఆ వైకుంఠగుహ మునులు సైతం తెలుసుకోలేనిది.

---

1-4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -42-8-28) ప్రథమభాగం, పుట-38-40, తి.తి.దే. ప్రచురణ
5-6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -42-29-36) ప్రథమభాగం, పుట-40, తి.తి.దే. ప్రచురణ

**దుర్జ్ఞేయా సా తు దేవైశ్చ మాయయా పరమాత్మనః,**
**లీలయా విష్ణునా పూర్వం వానరాణాం ప్రకాశితా.**[1]

తెలుసుకోవడం కష్టమైన ఆ గుహని పరమాత్మని మాయవల్ల విష్ణులీలవల్ల పూర్వం వానరులు చూడగలిగారు.

**తస్యాం గుహాయాం యే దృష్టాః శంఖచక్రధరా అపి,**
**తే తు ముక్తాస్తథా నిత్యాః పరమానందరూపిణః.**[2]

ఆ గుహలో కనిపించిన శంఖచక్రధారులైన వారందరూ నిత్యులు, పరమానంద స్వరూపులైన ముక్తులు.

**భుంజతే బ్రాహ్మమానందమావిర్భూతగుణాశ్చ తే,**
**సంచరన్తః కామరూపా లోకాన్ భగవతా సహ.**[3]

వారు బ్రహ్మానందాన్ని అనుభవిస్తూ కామరూపధారిణులై భగవంతునితో పాటువివిధలోకాలలో సంచరిస్తూ ఉంటారు.

**ఆనందరూపాః కైంకర్యం కుర్వంతో బ్రహ్మణో హితే,**
**వసంతి తత్ర సతతం బ్రహ్మణా పరమేష్ఠినా.**[4]

ఆనందరూపులైన వారు పరమాత్మని నిత్యం సేవిస్తూ బ్రహ్మకి సన్నిహితులై ఆ గుహలో బ్రహ్మతో కలసి నిరతరం నివసిస్తూ ఉంటారు.

**యదా యదా కలిః కాలో యదా వా జనతా గిరౌ,**
**తదా గుహాయాం తస్యాం తు వసిష్యంతీతి నః శ్రుతమ్.**[5]

ఎప్పుడెప్పుడు కలియుగం వస్తుందో అప్పుడు జనబాహుళ్యం ఎక్కువైనప్పుడు వారు ఆ గుహలో నివసిస్తారని మేము విన్నాం

**ఏవం ప్రభావః శేషాద్రిః వసత్యస్మిన్ జగన్మయః,**
**క్రీడతే లీలయా యుక్తో నిత్యైర్ముక్తైశ్చ సూరిభిః.**[6]

శేషాద్రి మాహాత్మ్యం ఇటువంటిది. ఈ పర్వతంలో జగదంతరాత్ముడైన పరమాత్మ లీలా స్వరూపుడై నిత్యసూరులతో క్రీడిస్తుంటాడు.

**నీలమేఘనిభం శ్యామం నీలోత్పలవిలోచనమ్,**
**నీలాద్రిశిఖరస్థం తం భజామ్యత్రైవ సుస్థితమ్.**
**గుహాఖ్యానం శ్రుతం కిం వా ? యుష్మాభిర్వీతకల్మషైః,**
**శృణ్వతామిదమాఖ్యానం కలిదోషమలాపహమ్,**
**ధన్యం యశస్యమాయుష్యం పుత్రపౌత్రాభివర్ధనమ్.**

---

1-6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -42-29-36) ప్రథమభాగం, పుట-40, తి.తి.దే. ప్రచురణ

**ఇతీరితః శేషగిరేః ప్రభావః శ్రుతో మయా యోగినరేభ్య ఆదరాః,**
**సమస్తజీవాత్మసమష్టిరూపిణో హరేః ప్రభావోఽపి కరీంద్రగోప్తుః.**[1]

నీలమేఘాల వంటి రంగు కలవాడు, నల్ల కలువరేకుల లాంటి నేత్రాలు కలవాడు, నీలాద్రిలో నివసించేవాడైన పరమాత్మకు నేను నమస్కరిస్తున్నాను. మునీంద్రులారా! పాపరహితులైన మీరు ఈ గుహగురించి విన్నారు కదా! కలిదోషాన్ని హరించే ఈ వృత్తాంతం విన్న వారు ధన్యులు. ఈ వృత్తాంత శ్రవణం వల్ల కీర్తి, ఆయువు, వంశాభివృద్ధి కలుగుతాయి. ఈ విధంగా శేషాద్రిప్రభావాన్ని నేను భక్తిశ్రద్ధలతో యోగీంద్రులవల్ల విన్నాను. గజేంద్రరక్షకుడైన వేంకటాచలపతి ప్రభావాన్ని ప్రేమతో మీకు చెప్పాను" అని సూతుడు శౌనకాది మునులతో చెప్పాడు.

ఇక తిరుమల శ్రీవారి సేవల్లో పఠించే వేంకటాచలమాహాత్మ్యంలోని శ్లోకాల వల్ల, పురాణాల సత్యాన్ని, సత్యాన్ని మనం గుర్తించవచ్చు.

ఇంక ఆంజనేయుని జన్మస్థలంగా పేర్కొంటున్న భారతదేశంలోని కొన్ని ఇతర క్షేత్రాలను మనం పరిశీలిస్తే వాటిలో ఎక్కడా ప్రమాణాలు చూపించే స్థాయి కనిపించదు.

తిరుమల పుణ్యక్షేత్రం వైష్ణవపుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. పురాణాలు శ్రీ వేంకటేశ్వరుని వైభవాన్ని కీర్తించాయి.

పసిండి వేంకటత్తురైవరుకు సమకాలికుడయిన తాళ్ళపాక అన్నమాచార్యులు (క్రీ.శ. 1408-1503)

**ప్రవిమల ద్విపద ప్రబంధ రూపమున**
**నవముగా రామాయణము, దివ్యభాష**
**నా వేంకటాద్రి మాహాత్మ్యమంతయును**
**గావించి, రుచుల శృంగారమంజరియు**
**శతకముల్ పదిరెండు సకల భాషలను**
**ప్రతి లేని నానా ప్రబంధముల్ చేసి**[2]

సంస్కృతభాషలో వేంకటాద్రి మాహాత్మ్యాన్ని రచించినట్లు అన్నమయ్య మనుమడు చిన్నన్న (చిన తిరువేంగళనాథుడు) "అన్నమాచార్య చరిత్రము" అనే ద్విపద కావ్యంలో చెప్పాడు. అన్నమాచార్యులు రచించిన వేంకటాద్రి మాహాత్మ్యం లభించలేదు. అన్నమాచార్యులు ఒక సంకీర్తనలో భాగవతం, బ్రహ్మాండపురాణం, వామన పురాణాలలో వేంకటాద్రి మాహాత్మ్యానికి సంబంధించిన కథలున్నట్లు తెలిపాడు.

**శ్రీ వేంకటేశుడు శ్రీపతియు నితడే**
**పావనపు వైకుంఠ పతియును నితడే.**
**భాగవతంలో జెప్పె బలరాము తీర్థయాత్ర**

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -42-37,38) ప్రథమభాగం, పుట-41, తి.తి.దే. ప్రచురణ
2. అన్నమాచార్య జీవిత చరిత్రము, పుట 49

నాగమోక్షమైన దైవ మాత డీతడే
బాగుగా బ్రహ్మాండపురాణ పద్ధతి యాతడీతడే
యోగమై వామనపురాణోక్త దైవమీతడే.
వెలయు సప్తఋషులు వెదకి ప్రదక్షిణము
లలర జేసిన దేవుడాతడీతడే
నెలవై కోనేటి పొంత నిత్యము గుమారస్వామి
కలిమి దపము సేసి కన్న దేవుడీతడే.
యెక్కువై బ్రహ్మాదులు నెప్పుడు నింద్రాదులు
తక్కక కొలిచియున్న తత్త్వమీతడే
చక్కనారదాదుల సంకీర్తనకు జొక్కి
నిక్కిన శ్రీ వేంకటాద్రి నిలయుడు నీతడే.[1]

17వ శతాబ్దానికి చెందిన శ్రేష్ఠలూరి వేంకటార్యుడు తను రచించిన "శ్రీనివాసవిలాసశేవధి" కావ్యంలో పురాణాంతర్గతమైన శ్రీవేంకటేశ్వర వైభవాన్ని పేర్కొన్నాడు.

శేషాచలోరు వైభవము
ప్రకటితాలం కృతాలం క్రియాస్పద వర్ణనలను
..........................................
వారాహ వామన బ్రహ్మాండ పాద్మ
గారుడ స్కంద మార్కండేయ ముఖ్య
బహుపురాణోక్తి సంబంధంబు వలన
గాహనమై పెనుగొన్న కథ చిక్కుదీర్చి

శ్రీనివాసుని కథను వేంకటాద్రిమాహాత్మ్య మింపొందునట్లుగా 'శ్రీనివాసవిలాసశేవధి' రచించినట్లు శ్రేష్ఠలూరి వేంకటార్యుడు చెప్పుకున్నాడు.

---

1. తాళ్ళపాకపదసాహిత్యం, సంపుటం-1 సంకీర్తన 425, 1980.

అంజనకు వాయుదేవుడు ఫలమును ప్రసాదించడం



# 7.హనుమంతుని జన్మస్థలం తిరుమల

(భూగోళప్రమాణాలతో)

- ఆచార్య రాణి సదాశివమూర్తి

**విషయసారాంశం**

1. హనుమంతుని జన్మస్థలం తిరుమల లేక అంజనాద్రి అనడానికి పౌరాణిక, భక్తి సాహిత్య, కావ్య, శాసనాధారాలు ఉన్నాయి. ఇలా హనుమంతుని జన్మస్థలంగా చెప్పబడుతున్న మిగిలిన ఏ ప్రదేశాలకు లేవు.
2. ప్రపంచ భౌగోళిక వ్యవస్థలో భారతదేశపు తూరుపు కనుమలు - తిరుమల గిరులు
   తూర్పుకనుమలలో తిరుమల గిరులు : దక్షిణభాగం - మధ్యభాగం - ఉత్తరభాగం
3. ఈ అంజనాద్రి లేక అంజనగిరి గురించి బృహత్సంహితలో విశేషాలు
4. కథాపరంగా, భౌగోళిక విషయ దృష్ట్యా పౌరాణిక ఆధారాల బలం
5. ఆధునిక శాస్త్రవేత్తలననుసరించి ప్రపంచ భౌగోళిక వ్యవస్థలో భారతదేశపు తూరుపు కనుమలు - తిరుమలగిరులు
6. తిరుమలకొండలు తూర్పుకనుమల్లో శేషాచలం - వెలికొండ శ్రేణిలో ఉన్నాయి
7. పురాణ భూగోళంలో తూర్పుకనుములు
8. మహేంద్ర గిరులు → ఆంధ్రవిషయం (విషయమనగా ప్రదేశం) → ఆంధ్ర విషయంలో నదులు, పర్వతాలు→ ఆ నదులలో సువర్ణముఖీ నది, ఆ పర్వతాలలో తిరుమల గిరులు
9. ఆంధ్రలో కృష్ణా గోదావరీనదుల మధ్య ఉన్న ప్రదేశాలు
10. బృహత్సంహితలో కూర్మవిభాగం
    పూర్తి వివరాలను ఈ పత్రంలో చూడగలరు.

**విషయప్రవేశం**

హనుమంతుడు భూగోళమంతటా హిందూమత ప్రియులకు, హిందూమతాన్ని అనుసరించే వారికి అందరికీ ఆరాధ్య దైవం. రాముని బంటుగా ఆయనకు ఎంత పేరు ఉన్నదో మహావీరునిగా, అష్టసిద్ధులనూ తన వశం చేసుకున్న మహామహిమ కలవానిగా మంచి పేరున్న వాడు. పుట్టగానే ఆకలితో పండు అనే భ్రాంతితో ఉదయ సూర్యుని మ్రింగటానికి నింగికి ఎగిరి సూర్యమండలం వైపు దూసుకుని వెళ్ళిన మహా బలశాలి. అటువంటి హనుమంతుడు భారతదేశంలో జన్మించాడు అని శ్రీమద్రామాయణం, అనేక పురాణాలు చెబుతున్న విషయం. అయితే భారతదేశంలో ఎక్కడ పుట్టాడు అన్న విషయంలో ఎవరి నమ్మకాలు వారివి. ఉత్తరభారతదేశంలో అని కొందరు, మధ్యప్రదేశ్‌లో అని కొందరు, కర్ణాటకలో అని కొందరు ఇలా వారి వారి నమ్మకాలను బట్టి ఆయా ప్రాంతాలను హనుమంతుని జన్మభూమిగా ప్రకటించుకుని భక్తి శ్రద్ధలతో ఆలయాదులను నిర్మించుకుని,

యాత్రాస్థలాలుగా వృద్ధి చేసి స్థానికుల, దూర ప్రాంతాలనుంచి వచ్చే పర్యాటకుల భక్తి కేంద్రాలుగా వీటిని తీర్చి దిద్దారు. ఇవన్నీ నమ్మకం మీద మాత్రమే ఆధారపడినవి.

అయితే వీటన్నింటికంటే భిన్నంగా తిరుమలలోని అంజనాద్రి హనుమంతుని జన్మస్థలం అనడానికి పౌరాణిక భక్తి సాహిత్య, కావ్య, శాసనాధారాలు ఉన్నాయి. ఈ ఆధారాలు మరే ఇతర ప్రదేశాలకు లేవు. ప్రస్తుత వ్యాసంలో ఆధునిక శాస్త్రజ్ఞుల సమాచారాన్ని బట్టి, పౌరాణిక సాహిత్య ఆధారాలను బట్టి భౌగోళిక విశేషాలతో తిరుమలలోని అంజనాద్రి ఉనికిని నిర్ధారించడం, అక్కడ హనుమంతుని పుట్టుక సంభవించింది అన్న బ్రహ్మాండపురాణ, స్కాందపురాణ వివరాలను ఇవ్వడం జరిగింది.

**కథాపరంగా, భౌగోళిక విషయ దృష్ట్యా పౌరాణిక ఆధారాల బలం**

భారతీయసాహిత్యంలో ఆంజనేయ జన్మస్థల నిర్ధారణ చేయడానికి లభించే అన్ని విధాలైన ఆధారాలలో అతి ముఖ్యమైనవి సాహిత్యపరమైన ఆధారాలు. ఇవి పలు విధాలు. ఇతిహాసపురాణాలు, ఉత్తరకాలంలో వచ్చిన భక్తి సాహిత్యం, శిలాశాసనాలలోని వ్రాతలు వంటివి. వీటిలో ఈ సందర్భంలో ఇతిహాసపురాణాలలో ఆంజనేయ జన్మస్థల నిర్ణయ ప్రస్తావన గురించి ఉన్న సందర్భాలను ఇక్కడ నిరూపించే ప్రయత్నమే ఈ వ్యాసం.

శ్రీ వేంకటేశ్వరుడు పురాణపురుషుడు, పురాణప్రియుడు, పురాణసంకీర్తితుడు. కనుక శ్రీనివాసుని గురించి చెప్పాలంటే వేదపురాణాలకన్నా ప్రాచీనాలైన గ్రంథాలు వేరైనవి లేవు. ఈ పురాణాలలో హనుమంతులవారి పుట్టుకనుంచి ఈ హనుమజ్జన్మస్థలానికి వేంకటాద్రికి ఉండే సంబంధం గురించి, విశేషాలు లభ్యమౌతున్నాయి. ఈ విశేషాలను భౌగోళికపరంగా రెండు విధాలుగా విభజించుకోవచ్చు. ఇక్కడ భౌగోళికపరమైన ఆధారాల విశ్లేషణను ఆధునిక భూగోళ శాస్త్రవేత్తల అభిప్రాయాలతో పాటు ప్రస్తావించడం జరిగింది.

**ఆధునిక శాస్త్రవేత్తలననుసరించి ప్రపంచ భౌగోళిక వ్యవస్థలో భారతదేశపు తూరుపు కనుమలు – తిరుమలగిరులు, తూర్పుకనుమలలో తిరుమలగిరులు**

భారత ద్వీపకల్పానికి తూర్పు సముద్రతీరం వెంట విడివిడిగా విసిరేసినట్లు ఉన్న పర్వతపంక్తులకే తూర్పుకనుమలు అని పేరు. ఉత్తరాన ఒడిషా నుంచి దక్షిణంలో తమిళనాడు వరకూ ఈ పర్వత పంక్తులు వ్యాపించి ఉన్నాయి. ఇలా ఇవి ఒడిషా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మీదుగా వ్యాపించి ఉన్నాయి. ఈ పర్వతపంక్తులు విచ్ఛిన్నంగా ఉండటానికి ప్రధాన కారణాలలో ఒకటి ఈ కనుమల ద్వారా ప్రవహిస్తున్న గోదావరి, మహానది, కృష్ణ, కావేరీ, ఈ కనుమలను నిరంతరం ఒరిపిడి చేసుకుంటూ, ఈ కనుమలలోని భూభాగాన్ని నిరంతరం కోసుకుంటూ ప్రవహించడం. అలా ప్రవహించి చివరకు ఆ నదులన్నీ బంగాళాఖాతంలో కలిసి పోతున్నాయి. ప్రస్తుత ప్రపంచపటంలోని ఖండాల విభాగానికి పూర్వమే రోడినియా మహాఖండం విడివడే సమయంలో గోండ్వానా మహాఖండం ఏర్పడే సమయానికి సుమారు ఇరవై నుండి 500 మిలియన్ల సంవత్సరాల మధ్యకాలంలో భారతదేశంలోని పశ్చిమ కనుమలకన్నా పూర్వమే తూర్పు కనుమలు ఏర్పడ్డాయని భూగోళ శాస్త్రవేత్తల అభిప్రాయం.

వందల మిలియన్ల సంవత్సరాలకు పూర్వంనుంచే ఖండితాలై వ్యాపించిన ఈ పర్వతపంక్తులు బంగాళాఖాతం తీరభూమికి సమాంతరంగా వ్యాపించి ఉన్నాయి. వీటిని స్థూలంగా దక్షిణభాగం, మధ్యభాగం, ఉత్తరభాగం అని మూడు భాగాలుగా విభజించవచ్చు.

## దక్షిణభాగం

తూర్పుకనుమలకి దక్షిణంలో చిట్టచివరన ఉండే కొండలను సిరుమలై, కారంతమలై కొండలు అంటారు. ఇవి ఎత్తు తక్కువగా ఉన్న చిన్న చిన్న కొండలుగా కనబడుతాయి. కావేరీనదికి ఉత్తరాన ఉన్న ఉత్తర తమిళనాడులో కొల్లిమలై, పచ్చాయ్మలై, షెవరాఅయ్ (సర్వారాయన్), కాలరాయన్, చిత్తేరి, జావాదు, పాలమలై, మెట్టూరు హిల్స్ అనే కొండల వరుసలు ఉన్నాయి. ఇవీ తూర్పుకనుమలలో భాగాలే. కర్ణాటక రాష్ట్రంలోని చామరాజనగర్ జిల్లాలో మాలే మహాదేశ్వర ఆలయం తూర్పుకనుమలలోనే ఉంది. అలాగే కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో ఉన్న మరో ఒకే కొండ శ్రేణి కురుంబలకోట కొండ కూడా తూర్పుకనుమల్లోదే.

తూర్పుకనుమలు చార్నోకైట్లు, గ్రానైట్ రాయి, ఖోండలైట్లు, మెటామార్ఫిక్ నీస్లు, క్వార్జ్ రాతితో కూడుకుని ఉంటాయి. తూర్పు కనుమల నిర్మాణంలో థ్రస్టు, స్ట్రైక్-స్లిప్ లోపాలు ఉన్నాయి(2) తూర్పు కనుమల్లో సున్నపురాయి, బాక్సైట్. ఇనుపఖనిజం లభిస్తాయి.

## మధ్యభాగం

పాలార్ నదికి ఉత్తరాన, ఆంధ్రప్రదేశ్లో తూర్పుకనుమల యొక్క మధ్య భాగం సుమారుగా ఉత్తర-దక్షిణ దిశల్లో విస్తరించిన రెండు సమాంతర శ్రేణులు ఉన్నాయి. తూర్పున, తక్కువ ఎత్తుతో వెలికొండ శ్రేణి ఉంది. పశ్చిమాన ఎక్కువ ఎత్తైన పాలికొండ-లంకమల- నల్లమల శ్రేణులు ఉన్నాయి. ఇవి కోరమాండల్ తీరానికి సమాంతరంగా దాదాపు ఉత్తర-దక్షిణ అమరికలో కృష్ణ, పెన్నా నదుల మధ్య 430 కి.మీ. పొడవున ఉన్నాయి. వీటికి ఉత్తర సరిహద్దున చదునైన పల్నాడు బేసిన్ ఉండగా, దక్షిణాన తిరుపతి కొండలతో విలీనం అవుతాయి. చాలా పురాతనమైన ఈ కొండలు కాలక్రమంలో శీతోష్ణస్థితుల ప్రభావానికి లోనై క్షీణించాయి. నేడు వీటి సగటు ఎత్తు 520 మీ. అయితే భైరవకొండ వద్ద 1,100 మీ., గుండ్ల బ్రహ్మేశ్వర వద్ద 1,048 మీ. ఎత్తు ఉంటాయి.

**తిరుమలకొండలు తూర్పుకనుమల్లో శేషాచలం - వెలికొండ శ్రేణిలో ఉన్నాయి.** పాలార్ నది ఈ శ్రేణులను ఖండించుకుంటూ వెళుతోంది. వెలికొండ శ్రేణి చివరికి నెల్లూరు జిల్లా ఉత్తర ప్రాంతంలో తీర మైదానం వద్ద దిగుతుంది. కర్నూలులోని నల్లమల్ల శ్రేణి కృష్ణా నది వరకూ కొనసాగుతుంది.

కొండపల్లి కొండలు కృష్ణా గోదావరి నదుల మధ్య ఉన్న తక్కువ ఎత్తైన కొండల శ్రేణి. ఈ కొండలు ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాల్లో మరియు తెలంగాణాలోని ఖమ్మం జిల్లాలో ఉన్నాయి. కృష్ణానది తూర్పు కనుమలయొక్క ఈ కొండలను విభజిస్తుంది. ప్రధాన పర్వత శ్రేణి నందిగామ నుండి విజయవాడ వరకు విస్తరించి ఉంది. దీన్నే కొండపల్లి శ్రేణి అని పిలుస్తారు.

పాపికొండలు తూర్పుకనుమలలో, ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలు తెలంగాణాలోని ఖమ్మం జిల్లాల మధ్య విస్తరించి ఉన్నాయి. ఇవి రాజమహేంద్రవరం వద్ద ముగుస్తాయి.

మధురవాడ డోమ్ విశాఖపట్నానికి ఉత్తరాన ఉన్న తూర్పుకనుమల్లో ఖొండలైట్ సూట్, క్వార్ట్జ్ ఆర్కియన్ శిలలతో టెక్టోనిక్ అమరిక ద్వారా ఏర్పడింది.

**ఉత్తరభాగం**

మాలియా శ్రేణి తూర్పు కనుమల ఉత్తరభాగంలో ఉంది. మాలియాశ్రేణి సాధారణంగా 900–1200 మీ. ఎత్తున ఉంటుంది. దాని శిఖరాలు కొన్ని అంతకంటే ఎత్తే ఉంటాయి. ఈ శ్రేణిలో అత్యధిక ఎత్తున్న శిఖరం మహేంద్రగిరి (1,501 మీ.). మాదుగుల కొండలు తూర్పుకనుమల ఉత్తరభాగంలో ఉన్నాయి. 1100–1400 మీ. ఎత్తుతో ఇవి, మాలియా కొండల కంటే ఎత్తుగా ఉంటాయి. ఈ కొండలలోని ప్రముఖ శిఖరాలు తూర్పు కనుమల్లో కెల్లా ఎత్తైన శిఖరం– అర్మా కొండ (1,680 మీ.), గాలి కొండ (1,643 మీ.), సింకరం గుట్ట (1,620 మీ.).

ఒడిశా రాష్ట్రంలో కెల్లా ఎత్తైన పర్వత శిఖరం దేవమాలి (1,672 మీ.) తూర్పు కనుమల్లో, దక్షిణ ఒడిశాలోని కొరాపుట్ జిల్లాలో ఉంది. ఇది చంద్రగిరి–పొత్తంగి పర్వత వ్యవస్థలో భాగం. ఈ ప్రాంతం ఒడిశా రాష్ట్ర మొత్తం విస్తీర్ణంలో నాలుగింట మూడు వంతులుంటుంది. భౌగోళికంగా ఇది భారత ద్వీపకల్పంలో ఒక భాగం. ఇది పురాతన గోండ్వానా లాండ్ భూభాగంలో భాగం. ఒడిశాలోని ప్రధాన నదులు వాటి ఉపనదులతో లోతైన సన్నటి లోయలను ఏర్పరచాయి.

గర్జత్ శ్రేణి వాయవ్య దిక్కున తూర్పుకనుమల పొడిగింపు. ఇది తూర్పువైపున అమాంతం నిట్టనిలువుగా లేచి పడమర వైపున, మయూర్భంజ్ మల్కానగిరిల మధ్య ఉండే పీఠభూమి వరకు నిదానంగా దిగుతాయి. ఒడిశా లోని ఎత్తైన ప్రాంతాలను గర్జత్ కొండలు అని కూడా పిలుస్తారు. ఈ ప్రాంతపు సగటు ఎత్తు సముద్ర మట్టానికి సుమారు 900 మీ. ఉంటుంది. సిమిలిపాల్ మాసిఫ్ను తూర్పుకనుమలకు ఈశాన్య కొసన పొడిగింపుగా భావిస్తారు. దక్షిణభారతదేశంలోని తూర్పు తీర మైదానాలలో ప్రవహించే చాలా చిన్న, మధ్యతరహా నదులకు తూర్పుకనుమలు జన్మస్థానం.

**తూర్పుకనుమల గుండా ప్రవహించే నదులు:** గోదావరి, కావేరీ, కృష్ణ, మహానది, తుంగభద్ర . అయితే తూర్పు కనుమలలో ఉద్భవించే నదులు: ఋషికుల్య, వంశధార, పాలార్, నాగావళి, చంపావతి, గోస్తనీ, శారదా నది, తాండవ, శబరి, సీలేరు, తమ్మిలేరు, గుండ్లకమ్మ, పొన్నియార్, సువర్ణముఖి, కుందూ, వెల్లార్, పెన్నా.

ఈ విధంగా ఆధునిక భౌగోళిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం తిరుమల కొండలు, దాని సమీపంలో ప్రవహించే సువర్ణముఖీ నదీ రెండూ తూర్పు కనుమలలో మధ్యభాగంలో 13.6781837N అక్షాంశాలలో 79.352188 E రేఖాంశాలలో ఉన్నాయి.

**పురాణ భూగోళంలో తూర్పుకనుములు**

ఇక అష్టాదశపురాణాలలో భూగోళ, భువనకోశ అధ్యాయాలలో నేటి తూర్పు కనుమలకు ఉన్న పేరు, ఈ తూర్పు కనుమలలో ఉన్న ప్రాంతాలు, నదులు ఆనాడు పురాణాలలో ఉన్న వ్యవహారనామాల గురించి తెలుసుకుందాం.

ఈ తూర్పు కనుమలకు పురాణకాలంనుంచి ఈ నాటి వరకూ కూడా మహేంద్రగిరి అనే ప్రసిద్ధమైన పేరు

ఉంది. ఈ మహేంద్రగిరిలో భాగంగానే అన్ని పురాణాలలోనూ తిరుమల గిరులు వర్ణించబడ్డాయి. మహేంద్రగిరిలోనూ ఆంధ్రవిషయంలో భాగంగా తిరుమల గిరులు ప్రస్తావించబడ్డాయి.

కనుక ఇక్కడ పురాణాలతో పాటు రాజశేఖరుని కావ్యమీమాంస, కాళిదాసు రఘువంశం నుంచి మొదలు పెట్టి రాజేంద్రచోళుని నందూరు శాసనం, నారదపురాణం, రామాయణం, మహాభారతం, బృహత్సంహిత తదితర గ్రంథాలలోని ప్రమాణాలతో **మహేంద్ర గిరులు → ఆంధ్రవిషయం → ఆంధ్ర విషయంలో నదులు, పర్వతాలు→ ఆ నదులలో సువర్ణముఖీ నది, ఆ పర్వతాలలో తిరుమల గిరులు వాటి పౌరాణికాలైన పేర్లు వాటిలో అంజనాద్రి అనే పేరు, దాని ప్రాశస్త్యం** వరకూ చర్చించడం జరిగింది.

**మహేంద్రగిరి**

భారతవర్షంలోని సప్తకులాచలాల్లో ఇది ఒకటి.

**మహేంద్రో మలయః సహ్యః శుక్తిమాన్ ఋక్షపర్వతః,**
**వింధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైవాత్ర కులాచలాః.**[1]

రాజశేఖరుడు **కావ్యమీమాంసలో భరతఖండంలోని** కుమారీద్వీపం (వింధ్యపర్వత దక్షిణదిగ్భాగం)లో ఈ గిరి ఉన్నట్లు వ్రాసియున్నాడు. ఇదియే సరియైన భూగోళ స్థలనిర్ణయం.

**కుమారీద్వీపం**

**వింధ్యశ్చ పారియాత్రశ్చ శుక్తిమాన్ ఋక్షపర్వతః,**
**మహేంద్రసహ్యమలయాః సప్తైతే కులపర్వతాః.**[2]

అతడీ దక్షిణాపథంలోని పర్వత శ్రేణులనిట్లా వివరించాడు –

**వింధ్యదక్షిణపాద మహేంద్రమలయమేకలపాలమంజర సహ్యశ్రీపర్వతాదయః, పర్వతాః.**[3]

**కాళిదాసు రఘువంశంలో** చతుర్థ, షష్ఠ సర్గలలో మహేంద్ర పర్వతాన్ని వర్ణించాడు.

**స ప్రతాపం మహేంద్రస్య మూర్ధ్ని తీక్ష్ణం న్యవేశయత్.**
**అంకుశం ద్విరదస్యేవ యంతా గంభీరవేదినః,**
**ప్రతిజగ్రాహ కాళింగస్తమస్త్రైర్గజసాధనః**
**పక్షచ్ఛేదోద్యతం శక్రం శిలావర్షీవ పర్వతః.**[4]
**గృహీతప్రతిముక్తస్య స ధర్మవిజయీ నృపః,**
**శ్రియం మహేంద్రనాథస్య జహార న తు మేదినీమ్.**[5]

---

1. మార్కండేయపురాణం – 57-10.
2. కావ్యమీమాంస, పదిహేడవ అధ్యాయం – పుట 92
3. కావ్యమీమాంస, పదిహేడవ అధ్యాయం – పుట 93
4. రఘువంశం – 4-39,40
5. రఘువంశం – 4-43

**అసౌ మహేంద్రాదిసమానసారః పతిర్మహేంద్రస్య మహోదధేశ్చ,**
**యస్య క్షరత్సైన్యగజచ్ఛలేన యాత్రాసు యాతీవ పురో మహేంద్రః.**[1]

మహేంద్రపర్వతాలు కళింగదేశంతో సంబంధించినవి. కళింగనరపతులు మహేంద్రనాథులు. ఈ పర్వతాలు, భాగవతపురాణంలో గంగాసాగర సంగమం నుండి గోదావరి తీరం వరకు వ్యాపించి ఉన్నట్లు తెలుపబడ్డాయి. బలరాముని తీర్థయాత్రా సందర్భంలో –

**గయాం గత్వా పితౄనిష్ట్వా గంగాసాగరసంగమే,**
**ఉపస్పృశ్య మహేంద్రాద్రౌ రామం దృష్ట్వాభివాద్య చ,**
**సప్తగోదావరీం వేణాం పంపాం భీమరథీం తతః.**[2]

వెలనాటి రాజేంద్రచోడుని నందూరు శాసనంలో ఆంధ్రవిషయ సరిహద్దులు పేర్కొనబడిన సందర్భంలో అతడు మహేంద్రాచలం, కాళహస్తిశిఖరీ, అలపర్వతాల మధ్య ఆంధ్రవిషయం తెలుస్తోంది.

**మహేంద్రో మలయస్సహ్యో దేవతాత్మా హిమాలయః,**
**ధ్యేయో రైవతకో వింధ్యో గిరిశ్చారావళిస్తథా.**

అన్న నారదపురాణంలోని సప్త కులపర్వతాలలో ఒకటే వెయ్యి శిఖరాల పర్వతశ్రేణి మహేంద్రగిరి. అదే దక్షిణాన రామేశ్వరంనుంచి ఉత్తరాన కటక్ వరకూ వ్యాపించిన మహేంద్రగిరి పర్వతశ్రేణి. దీనికే నేడు తూర్పుకనుమలు అనే పేరు. ఈ పర్వతాలు చిన్న చిన్న ఖండాలుగా, శ్రేణులు, ఉపశ్రేణులు, ఉపోపశ్రేణులతో కూడి కనిపిస్తోన్నాయి.

ఇలా మహేంద్రపర్వతంగా కీర్తించబడిన కులపర్వతాలే నేటి తూర్పుకనుమలని గ్రహించాలి .

ఈ మహేంద్రపర్వత శ్రేణులలో ఉన్న రాజ్యాలలో ఆంధ్రదేశ ప్రస్తావన శ్రీమద్రామాయణంలో, శ్రీమన్మహాభారతంలో, మార్కండేయపురాణాదులలో కనబడుతోంది.

**ఆంధ్రలో కృష్ణా గోదావరీనదుల మధ్య ఉన్న ప్రదేశాలు –**

దాక్షిణాత్య జనపదవాసులలో ఆంధ్ర, కేరళ, కోంకణ, కర్ణాటక, కోసల, కాళింగ, కుంతల, విదర్భ దేశజులు కౌరవపక్షంలో మరియు చోళ, పాండ్య దేశ రాజులు పాండవ పక్షంలో పోరాడినట్లు భీష్మ, ద్రోణ, కర్ణ పర్వాలలో వర్ణించబడింది.

**అథాపరే జనపదాః దక్షిణాపథవాసినః,**
**పాండ్యాశ్చ కేరళాశ్చైవ చోలాః కుంత్యాస్తథైవ చ.**
**శైలూషా మూషికాశ్చైవ కుమారా వానవాసకాః,**
**మహారాష్ట్రా మాహిషికాః కళింగాశ్చైవ సర్వశః.**

1. రఘువంశం – 6–54
2. భాగవతపురాణం – 10–79–11,12

అభీరాః సహ వైశిఖ్యా అధఖ్యా శబరాశ్చ యే,
పులిందా వింధ్యమాలేయా వైదర్భా దండకైస్సహ.
పౌరికా మౌలికాశ్చైవ అశ్మకా భోగవర్ధనా: !,
నైషికాః కుంతలా ఆంధ్రా అద్భిదా వనదారకాః !.[1]

ఇక్కడ దక్షిణాపథంలోని జనపదాలలో పుండ్ర, కేరళ, గోలాంగూల, శైలూషి, మూషిక, కుసుమ, వానక, మహారాష్ట్ర, మాహిష్మ, కళింగ, అభీర, పులింద, వింధ్య, వైదర్భ, శౌరిక, మౌలిక, అశ్మక, నైశిక, కుంతలాలతో పాటు, ఆంధ్ర శబ్దం కూడా ప్రయోగించబడింది.

వాత్స్యాయనుని కామసూత్రాలకు వ్యాఖ్య రచించిన జయమంగళుడు ఆంధ్రవిషయం కర్ణాటక విషయానికి తూర్పున ఉందని చెప్పాడు.

**"“నర్మదాయా దక్షిణేన దేశో దక్షిణాపథః, తత్ర కర్ణాట విషయాత్ పూర్వేణాంధ్ర విషయః, నర్మదా కర్ణాట విషయయోర్మధ్యే మహారాష్ట్ర విషయః, కర్ణాట విషయాద్దక్షిణేన ద్రవిడ విషయః, కొంకణ విషయాత్ పూర్వేణ వనవాస విషయః.”[2]**

వెలనాటి రెండవ రాజేంద్రచోళుని నందూరుశాసనంలో తూర్పుసముద్రానికి, శ్రీశైలపర్వతానికి, మహేంద్రగిరికి, కాళహస్తి కొండలకు మధ్యగల భూభాగం ఆంధ్రవిషయమని వ్రాయబడినది. ఇక్కడ విషయమంటే ప్రదేశం అని అర్థం.

పూర్వాంభోనిధి కాళహస్తి శిఖరీ శ్రీమన్మహేంద్రాచల,
శ్రీశైలేశ్వర వలయీకృతాంధ్రవిషయం శ్రీ రాజరాజన్వయ:.[3]

**బృహత్సంహితలో కూర్మవిభాగం**

**శ్రీవరాహమిహిరాచార్యవిరచితమైన బృహత్సంహితలో భారతదేశాన్ని అంతటినీ ఒక కూర్మంతో పోలుస్తూ ఆ తాబేలుకు ఉన్న విధంగా తొమ్మిది దిక్కులలో భారతదేశంలోని వివిధ పర్వత, నగర, పట్టణాదులను స్మరించారు. వాటిలో**

**మధ్యదేశవిభాగః – (భారతదేశం ఒక కూర్మం లాగా ఉందని గ్రహిస్తే దాని ఎత్తైన మధ్యదేశంలో ఉండే గిరి, నగర, జనపదాదుల పరామర్శ ఇక్కడ చెప్పబడింది.)**

భద్రారిమేదమాండవ్యసాల్వనీపోజ్జిహానసంఖ్యాతాః,
మరువత్సఘోషయామునసారస్వతమత్స్యమాధ్యమికాః.
మాథురకోపజ్యోతిషధర్మారణ్యాని శూరసేనాశ్చ,
గౌరగ్రీవోద్దేహికపాండుగుడాశ్వత్థపాంచాలాః.

---

1. మార్కండేయపురాణం – 54-45-48
2. కామసూత్రం, వాత్స్యాయనుడు – 2-5-28,30,31- జయమంగళవ్యాఖ్య పుట 289,290
3. వెలనాటి రెండవ రాజేంద్రచోళుని నందూరుశాసనం – శ్లోకం 68.

సాకేతకంకకురుకాలకోటికుకురాశ్చ పారియాత్రనగః,

ఔదుంబరకాపిష్ఠలగజాహ్వయాశ్చేతి మధ్యమిదమ్.[1]

**పూర్వదేశవిభాగః** (ఇక్కడ తూరుపు కనుమలలోని ఆంధ్ర ప్రాంతమునకు చెందిన ప్రదేశముల నుంచి ఈశాన్య భారతం వరకు ఉన్న ప్రదేశముల వరకు స్మరించారు. ఈ క్రమంలో మొట్ట మొదట ఆంధ్రదేశం లోని అంజనగిరి, వృషభధ్వజ, పద్మగిరి, మాల్యవద్గిరులను స్మరించారు.)

అథ పూర్వస్యామంజనవృషభధ్వజపద్మమాల్యవద్గిరయః,

వ్యాఘ్రముఖసుహ్యకర్వటచాంద్రపురాః శూర్పకర్ణాశ్చ.

ఖసమగధశివిరగిరిమిథిలసమతటోడ్రాశ్వవదనదన్తురకాః,

ప్రాగ్జ్యోతిషలౌహిత్యక్షీరోదసముద్రపురుషాదాః.

ఉదయగిరిభద్రగౌడకపౌండ్రోత్కలకాశిమేకలాంబష్ఠాః,

ఏకపదతామ్రలిప్తకకోసలకా వర్ధమానాశ్చ.[2]

ఆగ్నేయదిశాయాం స్థితదేశనామాని - (అలాగే ఆగ్నేయ దిక్కున కిష్కింధను స్మరించారు)

ఆగ్నేయ్యాం దిశి కోసలకలింగవంగోపవంగజఠరాంగాః,

శౌలికవిదర్భవత్సాంధ్రచేదికాశ్చోర్ధ్వకంఠాశ్చ.

వృషనాలికేరచర్మద్వీపా విన్ధ్యాంతవాసినస్త్రిపురీ,

శ్మశ్రుధరహేమకుడ్యవ్యాలగ్రీవా మహాగ్రీవాః.

కిష్కింధకంటకస్థలనిషాదరాష్ట్రాణి పురికదాశార్ణాః,

సహ నగ్నపర్ణశబరైరాశ్లేషాద్యే త్రికే దేశాః.[3]

దక్షిణదిశాయాం స్థితదేశనామాని (దక్షిణ దిక్కున లంకాపురీ స్మరణం ఉంది. ఆ క్రమంలోనే తూర్పు తీర ప్రాంతపర్వత శ్రేణి అయిన మహేంద్ర గిరి పర్వత దక్షిణభాగ పంక్తులను కూడా స్మరించారు)

అథ దక్షిణేన లంకా కాలాజినసౌరికీర్ణతాలికటాః,

గిరినగరమలయదర్దురమహేంద్రమాలింద్యభరుకచ్ఛాః.

కంకటకంకణవనవాసిశిబికఫణికారకోంకణాభీరాః,

ఆకరవేణావర్తకదశపురగోనర్దకేరలకాః.

కర్ణాటమహాటవిచిత్రకూటనాసిక్యకోల్లగిరిచోలాః,

క్రౌంచద్వీపజటాధరకావేర్యో రిష్యమూకశ్చ.

వైదూర్యశంఖముక్తాఽత్రివారిచరధర్మపట్టనద్వీపాః,

గణరాజ్యకృష్ణవేల్లరపిశికశూర్పాద్రికుసుమనగాః.

---

1. బృహత్సంహిత - 14-2,3,4
2. బృహత్సంహిత - 14-5,6,7
3. బృహత్సంహిత - 14-8,9,10

తుంబవనకార్మణేయకయామ్యోదధితాపసాశ్రమా ఋషికాః,
కాంచీమరుచీపట్టనచేర్యార్యకసింహలా ఋషభాః.
బలదేవపట్టనం దండకావనతిమ్గిలాశనా భద్రాః,
కచ్ఛోఽథ కుంజరదరీ సతామ్రపర్ణీతి విజ్ఞేయాః.[1]

శ్రీవేంకటాచలమాహాత్మ్యం

**తిరుమల గిరుల పేర్లలో అంజనాద్రి - ఆ పేరు రావడానికి బ్రహ్మపురాణంలో చెప్పబడిన కారణం**

ఆధునికకాలంలో తిరుమల గిరులుగా ప్రసిద్ధి చెందిన శ్రీ వేంకటేశ్వరుని దివ్య క్షేత్రం అనేక కారణాల వల్ల అనేక దివ్యనామాలచేత పిలువబడుతుంది. అసలు ఈ పర్వతరాజం మేరుపర్వతంయొక్క పుత్రుడైన సుమేరు శిఖరాచలం అని పలు పురాణాలు చెబుతున్నాయి. వాటిలో బ్రహ్మపురాణంలోని శ్రీ వేంకటాచలమాహాత్మ్య ప్రసంగంలో జాంబూనదనదీ (సువర్ణముఖీనదీ) తీరాన ఉన్న ఈ క్షేత్రానికి ఉన్న వివిధ పేర్లలో వేంకటపర్వతం, నారాయణ గిరి, వృషాద్రి, వృషభగిరి, అంజనాద్రి, శేషాద్రి అనే పేర్లు ఎలా వచ్చాయి అన్న విషయం ఈ విధంగా వివరించబడింది.

శృణు రాజన్! ప్రవక్ష్యామి వేంకటాచలవైభవమ్,
తస్యాఽగతిం ప్రవక్ష్యామి దేవస్యాపి మహాత్మనః.
మేరోః పుత్రో మహాశైలో జాంబూనదనదీతటే,
యోజనత్రయవిస్తీర్ణం త్రింశద్యోజనమాయతః.
వేంకటేతి కృతం నామ పిత్రా తస్య మహాత్మనః,
అమృతస్యేందిరాయాశ్చ యతో విస్తారకారకః.
జీవానాం భారతే వర్షే తతోఽయం గుణనామకః,
నిర్దోష విష్ణోరయనం నారాయణమిమం విదుః.
వృషస్య భరణాత్పోషాద్వృషభం చాపి తం విదుః!,
ప్రసవాదంజనా దేవ్యాః విదురంజనసంజ్ఞకమ్,
సశేషాగమనశ్చాపి శేషాద్రిం ప్రాహురుత్తమాః.[2]

**ఓ రాజా ! వేంకటాచలమాహాత్మ్యాన్ని చెప్తాను. ఏకాగ్రతతో విను.** వేంకటాచలం పుట్టుక వేంకటేశుని సాన్నిధ్యం వీటిని వివరిస్తాను. సువర్ణముఖినది ఒడ్డున మూడు యోజనాల విస్తీర్ణం ముప్పై యోజనాల పొడవుగల పర్వతం ఒకటి ఉంది. అది మేరుపర్వతం యొక్క భాగం (పుత్రుడు). పర్వతరాజుగు మేరువు తన పుత్రునికి ★**వేంకటు'డు** అని నామకరణం చేసారు. ఈ పేరు సార్థకంగా ఉండేలా దాని భవిష్యత్తును ఉద్దేశించి తండ్రి తన కుమారునకాపేరు పెట్టాడనిపిస్తోంది. వేంకటశబ్దానికి ఇహపరాలని ఇచ్చేవాడనే అర్థం శబ్దశక్తి వలన ఏర్పడుతుంది. ఇందులో **"వేం"** శబ్దముచే అమృతం, **'కట'** శబ్దముచే ఐశ్వర్యమనే అర్థాలు సిద్ధిస్తోన్నాయి. భారతవర్షంలో సకల చేతనులకు

1. బృహత్సంహిత - 14-11-16
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మపురాణాంతర్గతం 1-6-10) ద్వితీయభాగం, పుట -2, తి.తి.దే. ప్రచురణ

తనయందు భగవత్సాన్నిధ్యం పరిపూర్ణంగా ఉండటంచేత ఈ పర్వతం భారత ప్రజలకు ఇహపరాలను ఇవ్వగల్గింది. తండ్రిచే చేయబడ్డ ఈ నామకరణం సార్థకమై భాసిస్తోంది. వేంకటాద్రివలె ఇతరవ్యవహారనామాలు ఎన్నో ఈ పర్వతానికి ఉన్నాయి. శ్రీమన్నారాయణుడికి నివాసస్థానమవటంచేత ఇది **నారాయణాద్రి** అనబడుతోంది. దీనిని సేవించే వారికి ధర్మబుద్ధిని కలిగించటంచేత ఆ ప్రాంతం ధర్మనిలయమవటంచేత, దీనికి **వృషాద్రి, వృషభాద్రి** అని కూడా వ్యవహారం ఉంది. **వృష-వృషభశబ్దాలకు** ధర్మమనే అర్థం ప్రసిద్ధం. **అలాగే కేసరి పుత్రియైన అంజనాదేవి ఈ పర్వతంలో రామాయణ వీరుడైన శ్రీఆంజనేయుణ్ణి కనటంచేత ఆమె పేరుతో ఈ పర్వతం ఆంజనాద్రి అనబడుతుంది.** అలాగే ఈ పర్వతం సహస్రశిరస్కుడైన ఆదిశేషునిచే చుట్టుకోబడటంవలన **శేషాద్రి** అనీ పిలువబడుతోంది.

**అంజనాద్రి గురించి వివిధ పురాణాలు**

తిరుమల గిరులకున్న పేర్లలో అంజనాద్రి అనే పేరు తొలి పేరుగా, ప్రసిద్ధమైన పేరుగా చాలా పురాణాలలో ఉన్నప్పటికీ ఉదాహరించడానికి పద్మపురాణంలోని రెండు సందర్భాలు ఉదాహరింపబడుతున్నాయి.

శ్రీ వేంకటాచలాన్ని సందర్శించుకున్న వారిలో ముందుగా చెప్పవలసిన మహర్షి శ్రీశుకులవారు. ఆయన తిరుశుకనూరు ( నేటి తిరుచానూరు)లో పద్మావతీ అమ్మవారిని సేవించుకుని అక్కడి నుండి రమ్యాతిరమ్యమైన శ్రీవేంకటాచలదివ్య క్షేత్రాన్ని చూశారు అని చెప్పిన సందర్భంలో దానిని అంజనగిరి, అంజనాచలం అని ప్రస్తావించారు. ఇది గమనించ దగిన విషయం. అలాగే నారాయణాద్రిగా వర్ణించే సందర్భంలో కూడా ఈ పర్వతాన్ని అంజనగిరి అని చెబుతూ ఈ అంజనగిరి తటంలో స్వామిపుష్కరిణి ఉందని అక్కడ స్నానమాచరించిన వారికి కలిగే ఫలాన్ని వివరించారు.

**పద్మపురాణంలో**

> **తస్య సానుమత: సోఽపి పదానాశ్రిత్య సత్వరః.**
> **నిర్ఝరేష్వాప్లవం కుర్వన్ విమలోదేష్వనన్యధీః, ...........**
> **అతంద్రితోంజనగిరిం ప్రాప్య విప్రోపవేశనమ్,**[1]

చక్కని సానువులు కల ఆ అంజనాద్రిని చేరిన ఆ ముని అక్కడ ఉన్న పవిత్రజలాలతో కూడిన సెలయేళ్లలో స్నానం చేసి సోమరితనం లేనివాడై ఆ పర్వతపాదాలలో సంచరించాడట.

**శుకపురినుంచి శుకుడు శేషశైలానికి రావటం**

> **తత్ర త్రిషవణస్నానం కృత్వా వ్యాసోరసో మునిః**
> **...**
> **ఉషిత్వా త్రిదినం తత్రోపాసకః పరాయణః**
> **ద్రష్టుకామోఽఖిలాశ్చర్యం పునరప్యంజనాచలే.**[2]

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (పద్మపురాణ క్షేత్రకాండాంతర్గతం 24-35-39) ప్రథమభాగం, పుట - 206, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (పద్మపురాణ క్షేత్రకాండాంతర్గతం 27-13-18) ప్రథమభాగం, పుట - 228, తి.తి.దే. ప్రచురణ

వ్యాసపుత్రుడైన ఆ ముని అక్కడ త్రిషవణ స్నానం చేసి మూడు రోజులు ఉండి ఉపాసనాపరుడై కాలం గడిపాడు. ఆ అంజనాచలంలో ఉన్న ఆశ్చర్యాలను చూడదలిచాడు.

**నారాయణాద్రి వర్ణనంలో**

> **ప్రాచీనే తస్య దేశస్య స్థితోంఽజనగిరేస్తటే,**
> **తరుణాదిత్య సంకాశాఽఖిలాభీష్టదా.**[1]

ప్రాచీనమైన ఆ ప్రదేశంలో అంజనగిరి తటంలో ఉదయసూర్యుని కాంతులతో సమానమైనదై స్వామిపుష్కరిణి అభీష్టప్రదాయని అవుతున్నది.

> **కుంజేంజనగిరేః స్వామిపుష్కరిణ్యప్సు యో నరః,**
> **కృతాప్లవః సకృత్ సత్యం కృతకృత్యో భవేన్నరః.**[2]

అటువంటి అంజనగిరిలో స్వామి పుష్కరిణిలో ఎవరు స్నానం చేస్తారో వారు తమ కార్యాల్లో సాఫల్యాన్ని పొందుతారు.


**స్కందపురాణంలోనూ ఈ కథే సంగ్రహంగా ఉంది.**

ఇలాగ ఈ వ్యాసంలో ప్రపంచ భౌగోళిక విజ్ఞానానుసారం నేటి తిరుమల గిరులు తూర్పుకనుమల మధ్యభాగంలో ఉన్నాయని, పురాణ, ఇతిహాస, శాస్త్రాలలోని భౌగోళిక ప్రస్తావనానుసారం ప్రాచీన కాలం నుంచి నేటి వరకూ మహేంద్రగిరులు అనేవి తూర్పుకనుమలకు ఉన్న ప్రసిద్ధ నామధేయమని, ఈ మహేంద్ర గిరులలో ఉన్న ప్రదేశాలలో ఆంధ్రవిషయం ఒకటి అని ఈ ఆంధ్రవిషయంలో ఒక భాగమే శ్రీ వేంకటాచలమని, దీనికే అంజనగిరి అనేది ఒక ప్రసిద్ధమైన పేరు అని వివరించడం జరిగింది. ఈ సందర్భంలోనే బ్రహ్మాండపురాణంలో ఉన్న శ్రీ ఆంజనేయ జన్మ వృత్తాంతాన్ని సంక్షిప్తంగా పొందుపరచడమైనది. ఇదే విషయం శ్రీ స్కందపురాణంలోనూ ఉన్నదని సూచనామాత్రంగా స్మరించడం జరిగింది. కనుక ఈ ఆధారములను బట్టి హనుమంతుని జన్మస్థలం అన్ని విధాలా తిరుమలగిరులలోని అంజనగిరే లేక అంజనాద్రియే అని చెప్పబడుతోంది.

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (పద్మపురాణ క్షేత్రకాండాంతర్గతం 32-7) ప్రథమభాగం, పుట - 257, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (పద్మపురాణ క్షేత్రకాండాంతర్గతం 32-35) ప్రథమభాగం, పుట - 260, తి.తి.దే. ప్రచురణ

అంజనాదేవి హనుమను ఎత్తుకుని లాలించుట



# 8. తిరుమల కొండలు - అంజనాద్రి - ఒక పురావస్తు పరిశోధన

శ్రీ విజయ్ కుమార్ జాదవ్, ఉప సంచాలకులు(విశ్రాంత)
రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ.

## ఉపోద్ఘాతం:

### తిరుమల కొండలు :

ప్రపంచప్రఖ్యాతి గాంచిన కలియుగదైవంగా భావింపబడే శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం పవిత్ర తిరుమలకొండలలో నెలవై ఉంది. ఈ ప్రదేశం ప్రతినిత్యం భక్తులతో అలరారుతోంది. ఈ తిరుమల కొండలు శేషాచలం, వేంకటాచలం, అంజనాచలం మొదలైన పేర్లతో సప్తగిరులుగా[1] కృత–త్రేతా–ద్వాపర–కలియుగాలలో మరియు పురాతనవాఙ్మయంలో రకరకాలుగా యుగానికి తగినట్టుగా పిలువబడుతున్నాయి. కానీ సప్తగిరులుగా పేరొందినా ఖచ్చితంగా ఇదే ఆ గిరి అని చెప్పటానికి ఎటువంటి భౌతిక ఆధారాలు లేవు.

### భౌగోళిక స్వరూప కాలనిర్ణయం:

ఈ పవిత్రమైన తిరుమల కొండలు ఒక అద్భుతమైన భౌగోళిక స్వరూపాలుగా[2] ఏర్పడి ఉన్నాయి. వీటిని భారత భూగర్భ సర్వే (GSI) పరిశోధకులు మొదట 1980 ప్రాంతంలో పరిశోధన గావించి ఇందులో రెండు ముఖ్యమైన, అరుదుగా జరిగే భూగర్భ స్వరూపాలుగా గుర్తించడం జరిగింది. అందులో.......

1. శిలాతోరణం
2. భూగర్భ శాస్త్రవేత్తల పరిభాషలో ఇది 'ఎపార్షియన్ అన్‌కన్ఫర్మిటీ'[3] గా పిలువబడుతుంది.

### శిలాతోరణం:

ప్రపంచంలో చాలా అరుదుగా సహజసిద్ధంగా ఏర్పడిన రాతితోరణం దేశంలో ఇక్కడ ఒక్కచోటనే చూడవచ్చు. భూగర్భ శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారంగా ఈ శిలాతోరణం 160 కోట్ల సంవత్సరాల క్రితం నాడు ఏర్పడినవిగా భావించడమైంది. ఈ శిలాతోరణం 8 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పుతో తిరుమల కొండలలోని పవిత్రమైన చక్రతీర్థ సమీపంలో ఏర్పడింది.

ఈ అనంతవిశ్వంలో భూమి దాదాపుగా 460 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడిందిగా భూగర్భ శాస్త్రవేత్తల అంచనా. ఈ భూమి వివిధ దశలలో, పొరలలో పరిణామం చెందుతూ ఏర్పడింది. ఈ భూస్వాభావికదశలను భూగర్భశాస్త్రవేత్తలు ముఖ్యంగా 5 దశలుగా విభజించారు.[4] అవి వరుసగా ...

---

1. (i) Tirupati Sri Venkateswara - page 10 ; (ii) Sri Venkateswara Vaibhavam – page 1
2. International Journal of Engineering Applied Sciences and Technology, 2020 Vol. 4, Issue 11, pages 224-231
3. "Eparchian Unconformity at Tirumalai – A Study
4. https://www.britannica.com/science/geologic-history-of-Earth

**1. ఆర్కియన్ యుగం** (మొదటి దశ ప్రారంభం నుండి 2500 మిలియన్ సం॥ల మధ్య)

**2. ప్రొటెరోజోయిక్ దశ** (రెండవ దశ 2500 మిలియన్ సం॥ల నుండి 570 మిలియన్ సం॥ల మధ్య)

**3. పాలియోజోయిక్ దశ** (మూడవ దశ 570 మిలియన్ సం॥ల నుండి 245 మిలియన్ సం॥ల మధ్య)

**4. మెసోజోయిక్ యుగం** (నాలుగవ దశ 245 మిలియన్ సం॥ల నుండి 66 మిలియన్ సం॥ల మధ్య)

**5. సెనోజోయిక్ యుగం** (ఐదవ దశ 66 మిలియన్ సం॥ల నుండి 0.01 మిలియన్ సం॥ల మధ్య)

తిరుమల కొండలు ముఖ్యంగా ప్రీకాంబ్రియన్ కాలానికి చెందిన అవక్షేపణ శిలల క్వార్ట్‌జైట్‌లు మరియు ఇంటర్‌కలేటెడ్ షేల్స్‌తో కూడి ఉంటాయి, వీటిని కడప్పా సూపర్‌గ్రూప్‌లో భాగమైన నగరి క్వార్ట్‌జైట్‌లుగా సూచిస్తారు. ఇది పురాణ రాతివారసత్వం యొక్క ఉపసమితి, ఇది ఆర్కియన్ శిలల పైన ఉంది. భారతదేశంలోని పురాతన శిలలు 4500 మిలియన్ సంవత్సరాల వయస్సు గలవని కనుగొనబడింది. ప్రీకాంబ్రియన్ యుగంలో (3.8 బిలియన్ నుండి 540 మిలియన్ సంవత్సరాల క్రితం) పరిధులు ఏర్పడ్డాయి.

భూగర్భశాస్త్రవేత్తలు తిరుమల ఘాట్‌ను వారి పరిభాషలో 'ఎపార్చియన్ అన్ కన్ఫర్మిటి' రూపంలో జాతీయ జియో హెరిటేజ్ స్మారక చిహ్నంగా తెలియజేసారు. ఇది స్ట్రాట్ గ్రాఫిక్ ప్రాముఖ్యం యొక్క ప్రధానమైన నిలిపివేత. ఇది భూమి క్రస్ట్‌లోని రాతి పొరలలో 500 మిలియన్ సంవత్సరాల విరామాన్ని (Gap) సూచిస్తోంది.

**తిరుపతి ఎపార్చియన్ అననుకూలత:**

- నోటిఫైడ్ నేషనల్ జియో–హెరిటేజ్ మాన్యుమెంట్ అనేది వ్యూహాత్మక ప్రాముఖ్యం యొక్క ప్రధాన నిలిపివేత.
- ఇది భూమి యొక్క భౌగోళిక చరిత్రలో అకస్మాత్తుగా చెప్పుకోదగిన ప్రశాంతత కాలాన్ని సూచిస్తుంది.
- భూమి యొక్క క్రస్ట్‌లో రాతి పొరల నిర్మాణంలో మార్పులు మరియు నిలిపివేత. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలోని తిరుపతి తిరుమల ఘాట్ రోడ్డులో నిటారుగా ఉన్న సహజ వాగులు, రహదారి మచ్చలు మరియు లోయల వద్ద కనిపిస్తుంది.
- భారతదేశం బేసిన్ యొక్క నేలమాళిగ సుమారు 2.500 మిలియన్ సంవత్సరాల పురాతనమైనది, ఇది పురాతన నిర్మాణం.
- కడప్పా బేసిన్ సుమారు 1, 700 మిలియన్ సంవత్సరాల పురాతనమైంది మరియు నెగరా క్వార్ట్‌జైట్ కొద్దిగా ఉంది.
- చిన్నవాటి వయస్సు సుమారు 1,500 మిలియన్ సంవత్సరాలు. నేలమాళిగ మరియు అవక్షేపణ మధ్య ఈ సుదీర్ఘ అంతరం.
- రాక్స్‌ని ఎపార్కియన్ అన్‌కన్‌ఫార్మిటీ అంటారు

**అంజనాద్రిని నిర్ణయించుటలో పురావస్తు ఆధారాల పరిశీలన:**

చరిత్రకారుడికి పురావస్తు శాస్త్రం ఒక ప్రాథమిక మూలం. పురావస్తు మూలాలు 'ప్రత్యక్ష' ఆధారాలు ప్రత్యక్ష వనరులు. ఎందుకంటే వాటిని మానవులు మార్చలేదు. పురావస్తు మూలాల యొక్క ప్రధాన వనరులు:

**భౌగోళిక ఉనికి, శాసనాలు** (తాటి ఆకులు, మెటల్ బిర్చ్ మరియు కాగితం), **స్మారక కట్టడాలు, నాణేలు, సాహిత్యం** (ఇతిహాసాలు, పురాణాలు), **కళాఖండాలు.**

(నిర్మాణాలు, ఇళ్లు, కుండలు, ముద్రలు, రాళ్ల లేదా గోడలపై రాతలు మరియు పెయింటింగ్‌లు, పనిముట్లు, నగలు, ఎముకలు, మిగిలిపోయినవి, లోహాల ముక్కలు)

**శేషాచలం కొండలు:**

దక్షిణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తూర్పుకనుమల కొండ శ్రేణులు ఇసుకరాయి మరియు సున్నపురాయితో షేల్ కలిగి ఉంటాయి. ఈ కొండశ్రేణులు చాలా రేఖాంశ లోయలతో చాలా విచ్ఛేదనం చెందుతాయి. అవి పశ్చిమ మరియు వాయువ్యంలో రాయలసీమ ఎగువ ప్రాంతాలు మరియు ఈశాన్యంలో పాండ్య లోయ (కుందేరు నదిచే ఏర్పడినవి) సరిహద్దులుగా ఉన్నాయి. శేషాచలం కొండలు దాదాపు 3,000 చదరపు మైళ్లు (8,000 చదరపు కి.మీ) విస్తరించి ఉన్నాయి. వాటి సాధారణ ట్రెండ్ తూర్పు-ఆగ్నేయంగా ఉంటుంది. శేషాచలం కొండలు, ఉత్తరాన ఉన్న ఎర్రమల శ్రేణితో కలిపి, 1,300 నుండి 4, 500 అడుగుల (400 నుండి 1,370 మీటర్లు) ఎత్తులో ఉంటాయి. తక్కువ వర్షపాతం కారణంగా కొండవాలులు సన్నని అటవీప్రాంతాన్ని మాత్రమే కలిగి ఉంటాయి. పెన్నేరు నది ఉపనదులు ఈ ప్రాంతంలో ప్రవహిస్తోన్నాయి.

**పురావస్తు ఆధారాలు**

కళాఖండాలు, పురాతన ఉపరితల ఆధారాల సేకరణ, చరిత్రపూర్వ ప్రదేశాల పురావస్తు ద్రవ్యకాలు, పురాతననిర్మాణాలు, దేవాలయాలు, ఇతర స్మారక చిహ్నాలు మరియు నివాసస్థలం పురాతన మట్టిదిబ్బలు వాస్తవాన్ని నిరూపించడానికి కొన్ని ముఖ్యమైన ఆధారాలు.

ఆదికావ్యం మరియు గొప్ప ఇతిహాసంగా ప్రసిద్ధి చెందిన రామాయణంలో మహాయోధుడు మరియు శ్రీరామచంద్రప్రభువుయొక్క గొప్ప భక్తుడు పురాణ పురుషుడైన హనుమంతుని జన్మస్థలాన్ని గుర్తించడం చారిత్రకపరంగాను, పురావస్తుపరంగాను పరిశీలించటం ఇక్కడ ప్రధాన సమస్య.

★ సాధారణంగా ఏదైనా ప్రామాణిక సమాచారం మరియు చారిత్రక వాస్తవాల ఆవిష్కరణను పునర్నిర్మించడానికి పురావస్తు మూలాల పాత్ర చాలా కీలక పాత్ర పోషిస్తుంది.

**తిరుమల/అంజనాద్రి పరిసరాల్లో ఆధునిక మానవుని పరిణామం:**

ఒక ప్రదేశం లేదా వ్యక్తి యొక్క ఏదైనా చరిత్రను తెలుసుకోవాలంటే అన్ని సాహిత్య మరియు పురావస్తు ఆధారాలను పరిశీలించాలి.[1] పూర్వ-సాహిత్య సాక్ష్యాల యొక్క అన్ని మానవ కార్యకలాపాలతో పాటు పురావస్తు

---

1. (i) Golden Research Thoughts Volume-4, Issue-10 (Pre and Proto Historic Evidences of Human Subsistence in the Talakona Valley)
   (ii) Early hunter, Gatherers adaptations in the Tirupati valley, 5-12 & 112.

మూలాలు మరియు పురాతన వస్తువులతో అనుసంధానించబడిన విషయాలను పరీక్షించాలి. అయితే చరిత్రకారులు తిరుమల కొండల పాదాల వద్ద మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో కొన్ని పరిశోధనా కార్యకలాపాలను నిర్వహించారు.

**ఎగువ ప్రాచీన శిలాయుగం యొక్క తొలి మానవ జాడలు:**

పురాతన శిలాయుగం నుండి తిరుమల మరియు పరిసర ప్రాంతాలలో మానవ ఉనికి -

రాళ్లకాల్వ ఎగువ పురాతన శిలాయుగం యొక్క ఆధారాలను 1968లో ప్రొఫెసర్ M.L.K. మూర్తి బ్లేడ్ మరియు బ్యూరిన్ పరిశ్రమకు చెందిన రాళ్ల కాల్వ ప్రవాహం దగ్గర కనుగొన్నారు.

**మెసోలిథిక్ పీరియడ్ రాక్ ఆర్ట్- రుద్రగలతీర్థం:**

తిరుమల కొండలు ప్రస్తుతం కూడా దట్టమైన అడవి మరియు శ్రేణి వృక్షసంపదతో కప్పబడి ఉన్నాయి, లోతైన లోయలు, ఎత్తైన కొండలు, పవిత్ర తీర్థాలు మరియు నీటి వనరులు, అనేక జాతుల జంతుజాలాలు మరియు వృక్షజాలం మొదలైనవి మానవులను ఖచ్చితంగా ఆకర్షించాయి. విశిష్ట భౌగోళిక స్వరూపం మరియు ప్రదేశాల కారణంగా ఈ ప్రాంతంలో సమగ్రమైన క్రమబద్ధమైన సర్వే నిర్వహించడం సాధ్యం కానందున, సాహసోపేతమైన మరియు ట్రెక్కింగ్ చేసే స్థానిక యువబృందాల ద్వారా చరిత్రకారులకు చాలా తక్కువ ఆధారాలు లభించాయి. ఆ బృందాలు అడవిలోకి లోతుగా ప్రయాణించి కొన్నింటిని గమనించాయి. పెట్రోగ్లిఫ్‌ల రూపంలో ఉన్న చరిత్రకు పూర్వం ఉనికిగల రాక్ ఆర్ట్ మరియు రాతి బండరాళ్ల క్రింద చెక్కబడిన కొన్ని జంతు బొమ్మల పిక్టోగ్రాఫ్‌లు ఈ ప్రాంతంలో తొలి మానవనివాస జాడలను సూచిస్తున్నాయి. చెక్కబడిన హంప్డ్ బుల్ మరియు ఇతర చిహ్నాలు మరియు జంతువులు రుద్రగలతీర్థం వద్ద తలకోన కొండపై గుర్తించబడ్డాయి, తలకోన అటవీ ప్రాంతంలోని కొన్ని నీటి వనరులకు సమీపంలో రాతి ఉపరితలాలపై గాయాలు గమనించబడ్డాయి.

**మల్లయ్యపల్లికి చెందిన మెగాలిథిక్ పిల్లర్డ్ డోల్మెన్[1] (బృహత్ శిలాయుగపు కాలం నాటి స్మారక చిహ్నాలు) :**

చంద్రగిరి కోట నుండి 3 కి.మీ దూరం నుండి ఒక చిన్న గ్రానైట్ కొండపై మెగాలిథిక్ స్మారక చిహ్నం స్తంభాలతో కూడిన డోల్మెన్ ఉంది. ఇది 4000 BCA నాటిది. భారీ క్యాప్‌స్టోన్ ఎలాంటి బైండింగ్ ఏజెంట్ లేకుండా పైన అమర్చబడిన రాతి 8 స్తంభాలపై ఉంది. ఈ స్మారక చిహ్నంయొక్క మరొక ప్రాముఖ్యం క్యాప్‌స్టోన్ క్రింద ఉన్న రాక్ ఆర్ట్. రాక్ ఆర్ట్ మిశ్రపు శిలాయుగపు కాలం నుండి **బృహత్ శిలాయుగపు కాలపు నాటి శిలావర్ణచిత్రాలు** 100 కంటే ఎక్కువ ఉన్నాయి.

**తిరుమల చారిత్రక కాలం సూచనలు - సంగం సాహిత్య సూచన[2]**

తిరుమల చరిత్ర మరియు వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మనం ఒక్కసారి పరిశీలిస్తే, సంగం యుగంలో ప్రారంభ చారిత్రక కాలంలో తమిళ రాజ్యానికి ఉత్తరాన ఉన్న ఈ ప్రదేశాన్ని వడవేంగడం అని తమిళసాహిత్యం

1. Proceedings of the A.P.History Congress,19th Session (Evidences of Megalithic Art in Chittoor District) page no, 22-24
2. The Tirumala Temple - page 202

పేర్కొంది. తమిళుల సాంప్రదాయ సాహిత్యం, సంగం రచనలు, తమిళం యొక్క ఉత్తర సరిహద్దుగా ఏర్పడిన వేంగడం గురించి కొన్ని సూచనలు ఉన్నాయి. వారి ప్రకారం ఇది ఉత్తర తమిళేతర ప్రాంతం. ప్రాచీనకాలం నాటి వేంగడం కొండలపై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి గురించి పరంబిరానార్ అని పిలువబడే గొప్ప సావంత్ తోల్కప్పియంలో ప్రస్తావించబడింది. "వేంగడం" అనే పదానికి మితిమీరిన, వెలిగించని సంపద అని అర్థం.' మరొక అర్థం ఏమిటంటే, ఈ ప్రదేశాన్ని సందర్శిస్తే మానవుని పాపాలు దహించబడతాయి. కనక్కాయనార్ కుమారుడు నక్కిరర్ అహం 27లో ఉత్తర వెంగడం మరియు పాండ్య వర్ణనలో ఏనుగుల జాతులు ఈ అడవులను ఆక్రమించడాన్ని సూచిస్తాయి.

తమిళగం ఉత్తరాన వేంగడం వద్ద జాతరలు, ఆచారాలు మరియు పండుగలను నిర్వహించే సంప్రదాయం కలదని వారి గిరిజన నాయకులు 'పుల్లి' అనే అతను నాయకత్వం వహించే విషయాన్ని తమిళ సంఘం(క్రీ.పూ 3 వ శతాబ్దం) యొక్క సాహిత్యంలో ఉంది. ఆ కాలంలో ఈ ప్రదేశాన్ని "పులికుంద్రం" అని పిలిచేవారు. చోళుల కాలంలో ఈ ప్రాంతం చోళమండలంగా 24 విభాగాలుగా విభజించబడింది మరియు వాటిలో ఒకటి "వేంగడ కొట్టం"గా పిలువబడి తరువాతి శాసనాలలో తిరుమలగా ప్రస్తావించబడింది. తిరుమల మొదటిసారిగా 1013వ సంవత్సరం తరువాత శాసనాలలో ప్రస్తావించబడింది.

### ప్రారంభ చారిత్రిక సూచన[1]

ఆళ్వార్ పాశురాలు (4 వేల ప్రబంధాలు) "నాలాయిర దివ్యప్రబంధం" (4 వేల ప్రబంధాలు) యొక్క సారం. దివ్య ప్రబంధం అనేది దక్షిణ భారతదేశంలోని 12 మంది ఆళ్వార్ల (సాధువుల) కూర్పు (5 - 8 A.D). 12 మంది ఆళ్వార్లలో పది మంది "నాళైర దివ్య ప్రబంధం" అనే గ్రంథంలో మొత్తం 202 శ్లోకాలలో వేంగడం (తిరువేంగడం) గురించి పాడారు లేదా ప్రస్తావించారు. ఇది వేంగడంతోపాటు లేదా పూర్వపు ఆళ్వార్ల పద్యాలలో తరచుగా ప్రస్తావించబడింది మరియు ఇది గొప్ప ప్రాముఖ్యం కలిగిన పుణ్యక్షేత్రంగా పరిగణించబడుతుంది. ముదల్ ఆళ్వార్లు 3 A.D. - 4 A.D. తిరువేంగడం మంగళశాసనం 8వ శతాబ్దం A.D. నాటికి తరువాతి పల్లవుల కాలంలో వర్ధిల్లిన ఆళ్వార్లు భారతదేశంలోని ప్రధాన వైష్ణవ పుణ్యక్షేత్రాలు 108 దివ్యదేశాలపై అసంఖ్యాకమైన పద్యాలను రచించారు, పాడారు. వారు వేంగడం వద్ద ఉన్న భగవంతుని చిత్రం గురించి పాటలు పాడారు కానీ ప్రత్యేకంగా ఆలయాన్ని సూచించలేదు. పాటల్లో సూచించినట్లుగా అక్కడ ఒక బహిరంగ మండపం మరియు ఒక చిన్న ఆవరణ ఉండేదని మనం భావించవచ్చు. నమ్మాళ్వార్ జనన మరణ ప్రాంతాలలో సంసారం యొక్క వ్యాధిని నయం చేయడానికి వేంకటేశ్వర స్వామిని నిజమైన ఔషధంగా కీర్తిస్తారు. పవిత్రమైన స్వామిపుష్కరిణిలో చేపగానో, చెట్టుగానో, వేంకటేశ్వరస్వామి బంగారు కొండల మీద (ఎంబెరుమాన్ పొన్మలై మేల్ ఎద్దేనుమ్) ఏదైనా ఒక చేపగా- తనకు పవిత్రమైన తిరుమల కొండల్లో అట్టడుగు జన్మ కూడా ప్రసాదించమని గొప్ప భక్తుడు కులశేఖర ఆళ్వార్లు శ్రీనివాస స్వామిని ప్రార్థిస్తారు.)

1. Tirupati Sri Venkateswara, page 113-125

**తిరుమల ఆలయం ఉనికి మరియు అభివృద్ధి :**

తిరుమలలో రాతి ఆలయనిర్మాణకార్యకలాపాలు పల్లవుల కాలం చివరిలో ప్రారంభమయ్యాయి మరియు చోళ, పాండ్య, యాదవ, విజయనగర కాలాల్లో మరియు విజయనగరం అనంతరకాలంలో కూడా కొనసాగాయి. తిరుమల ఆలయం 16 ఎకరాల స్థలంలో 2 గోపురాలు మరియు 3 ప్రాకారాలు మరియు 4 మాడ వీధులు కలిగి, ఆలయం మాత్రం 2.5 ఎకరాలు మరియు పవిత్ర పుష్కరిణి 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.

తిరుమల ఆలయపరిణామం వివిధ రాజవంశాలకు చెందిన వివిధ రాజులు మరియు పోషకుల ద్వారా పునర్నిర్మించబడింది. తిరుమల ఆలయంయొక్క పరిణామం క్రింద ఇవ్వబడింది. 2 గోపురాలు, 3 ప్రాకారాలు, అనేక మంటపాలు, స్తంభాల మందిరాలు, కల్యాణ మంటపాలు, గొల్ల మంటపాలు, 1000 స్తంభాల మంటపాలు మరియు వివిధనిర్మాణాలు మొదలైన కళలు మరియు అద్భుతమైన పురాతన నిర్మాణాలు పైన పేర్కొన్న రాజవంశాల ఆధ్వర్యంలో అభివృద్ధి చేయబడ్డాయి.

| **కాలఖండం** | **అభివృద్ధి** |
|---|---|
| సంగం | కేవలం విగ్రహం ఉంది - ఆలయనిర్మాణ పద్ధతి లేదు |
| తొండమాన్ | తాత్కాలిక నిర్మాణం |
| ప్రాచీనపల్లవులు | గర్భరాతితో గృహనిర్మాణం |
| చోళులు | ముఖమండపంతో గర్భగృహనిర్మాణం |
| పాండ్యుల సామంతులైన యాదవరాజులు | విమానగోపురం, శయనమంటపం, రాములవారి మేడ, ముక్కోటి ప్రాకారం, విమానప్రాకారం, సంపంగి ప్రాకారం, మహాగోపురం, వెండివాకిలి గోపురం. |
| విజయనగరరాజులు | తిరుమలగిరి మండపం, రంగనాయకమండపం, తిరుమలరాయమండపం, అద్దాలమండపం, విమానప్రాకారం చుట్టూ కళ్యాణమండపాలు, విమాన ప్రాకారం, ఇతర లోపలి నిర్మాణాలు, వేయిస్తంభాల మండపం. |

**శ్రీ వేంకటాచలమాహాత్మ్యం - వైకుంఠ గుహ**

**వైకుంఠగుహ**[1]

శ్రీ వేంకటాచలమాహాత్మ్యంలో త్రేతాయుగపు వైకుంఠగుహ ఘట్టం వివరించబడింది. ఇప్పుడు భౌతికంగా ఇది స్వామి పుష్కరిణికి ఈశాన్య దిశలో రెండు కిలోమీటర్ల దూరంలో కదలి వనం దగ్గర ఉంది. హనుమంతుని

1. (i) The Tirumala Temple - page no. 190
   (ii) Vaikunta Guha video https://www.youtube.com/watch?v=GU5trlW_BMo&t=661s

తల్లి అంజనాదేవి కోరికపై శేషాచలంలో ఆగిపోయిన వానరసేన రావణునితో యుద్ధానికి వెళుతున్నప్పుడు అడవిలో తిరుగుతున్న వానరులు అనుకోకుండా ఈ వైకుంఠగుహలోకి ప్రవేశించి వింత అనుభవాలను ఎదుర్కొన్నారు.

**పురావస్తు ఆధారాలు – లిఖిత మరియు పురావస్తు :**

పురావస్తు ఆధారాలు సాధారణంగా పూర్వకాలంలో మానవుడు తయారు చేసిన మరియు ఉపయోగించిన వస్తువులు.

**హనుమంతుని విగ్రహ ప్రస్తావన:**

దేశంలో క్రీ.శ 4వ-5వ శతాబ్దానికి చెందిన రాక్-కట్ ఆర్కిటెక్చర్‌లో గుప్తుల కాలంలో రాతి శిల్ప రూపంలో తొలి హనుమాన్ ఆరాధనను చూడవచ్చు. గుప్తులకాలం నాటి చక్రవర్తులు ఎక్కువ మంది వైష్ణవులు. కాబట్టి నరసింహ, విష్ణు మరియు రామాయణ కథల శిల్పాలను వీరి నిర్మాణాలలో మనం చాలా చూడవచ్చు.

తొలి ఆంజనేయశిల్పం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలోని ఉండవల్లి రాతి గుహలలో కనుగొనబడింది. ఈ గుహలు క్రీ.శ. 7వ శతాబ్దానికి చెందినవిగా చెబుతారు. ఇవి విష్ణుకుండిన రాజులకాలం నాటివి (క్రీ.శ. 420-620 CE).

తిరుమలలో ఆకాశగంగ, కుమారధారాతీర్థం, తుంబురతీర్థం మొదలైనవి ఉన్నాయి.

**ఆకాశగంగ**

వివిధ పురాణాలలో పేర్కొన్న విధంగా అంజనాదేవి తిరుమలలోని ఆకాశగంగకు అతిసమీపంలో ఉన్న ఈ ప్రదేశంలో తపస్సు చేసిందని అందుకే ఈ తిరుమల కొండను అంజనాద్రి అని పిలుస్తారు.[1]

తిరుమల శ్రీవేంకటేశ్వరాలయానికి ఉత్తర దిక్కులో మహావృక్షాలతో, లతాగుల్మాలతో నానావిధ పుష్పఫల భరితాలైన ఫలవృక్ష సమూహంతో కూడిన ఎత్తైన కొండలు ఉన్నాయి. ఆ దట్టమైన అరణ్యంలో, లోయలలో అడవి మృగాలు స్వేచ్ఛగా పూర్వం సంచరిస్తూండేవి. ఆ కొండలలో ఒక చోట సముద్ర మట్టానికి 2,700 అడుగుల ఎత్తులో ఉన్న సొరంగ మార్గం నుండి క్రిందకి నిరంతరం నీరు ప్రవహిస్తోంది. ఆ జలపాతమే ఆకాశగంగ అని పిలువబడుతోంది. ఈ జలపాతం పర్వతం లోపలి భాగం నుండి ప్రవహిస్తూ భూమికి అవతరిస్తోంది. అందువల్ల ఆకాశగంగ అనే పేరు సార్థకంగా ఉంది. ఈ తీర్థం $13^0$-$14^{0'}$ ఉత్తర అక్షాంశంపై $79^0$-$20^{0'}$ తూర్పు రేఖాంశంపై ఉంది. ఇది ముక్తిప్రదాలైన సప్తతీర్థాలలో ఒకటి. ఆకాశగంగ మిక్కిలి పవిత్రమైన తీర్థం. ఆకాశగంగాజలం శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకాదులకు వినియోగింపబడుతోంది. ఇది శ్రీవారి ఆలయానికి 5.5 కి.మీ. దూరంలో ఉంది. ఈ తీర్థానికి మేషమాసంలో చిత్తానక్షత్రంతో కూడిన పూర్ణిమాదినం పర్వదినం. అమృతపానంచేసే దేవతలకు సైతం అమృతాన్ని మరపింపచేసే మధురాతిమధురమైన తీర్థంతో "అమృత"మనే జలనామాన్ని సార్థకం చేసే శక్తితో ఈ తీర్థం ప్రవహిస్తోంది.[2]

1. Sri Venkatachala Mahatyam - page no. 198-206
2. శ్రీవేంకటేశ్వరవైభవం, పండిత వేదాంతం జగన్నాథాచార్యులు, పుట 136

**బేడి ఆంజనేయ :**

ఈ ప్రత్యేకమైన హనుమంతుని శిల్పం చేతులు కట్టుకుని నిలబడి ఉంది, ఇలాంటి విచిత్రమైన శిల్పం మరెక్కడా కనిపించదు. ఇది శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి ఎదురుగా ఉంది. ఇది సాళువ నరసింహరాయల కాలం నాటిది. పురాణాల ప్రకారం హనుమంతుడు చిన్నతనంలో మహర్షుల ద్వారా పొందిన వరాల బలంతో చాలా కొంటెపనులు చేసేవాడు. బాల హనుమాన్ కొంటె పనులను నియంత్రించటానికి అతని తల్లి అంజనాదేవి అతని చేతులను కట్టివేసి కదలకుండా ఆ ప్రదేశంలోనే ఉండమని ఆదేశించినదని స్థానిక ఐతిహ్యం. ఈ విషయం కూడా హనుమంతుని జన్మస్థానం ఈ పవిత్రప్రదేశమే అని తెలియజేస్తోంది.

**శ్రీ వ్యాసరాయలు:**[1]

విజయనగర రాజు సాళువ నరసింహుని కాలంలో పన్నెండు సంవత్సరాలు (1486-98) తిరుమలలో పరిపాలన మరియు పూజా కార్యక్రమాలను శ్రీ వ్యాసరాయరు పర్యవేక్షించారు. శ్రీ వ్యాస తీర్థులు 12 సంవత్సరాల పాటు తిరుమలలో ఉండి వేంకటేశ్వరస్వామికి పూజలు చేసినట్లుగా తెలుస్తోంది. వీరు విజయనగర సామ్రాజ్యంలోని వివిధ ప్రదేశాలలో సుమారు 700 కంటే ఎక్కువ ఆంజనేయ మూర్తులను స్థాపించడంలో ప్రసిద్ధి చెందారు.

భారతదేశంలో హనుమంతుని శిల్పాలను ఆసీన, స్థానక, యానభంగిమ వంటి మూడు ప్రతిమ రూపాలలో చూస్తాం. భారతదేశంలో హనుమ ఆరాధన బాగా ప్రాచుర్యం పొందింది. చాలా గ్రామాలలో కనీసం ఒక హనుమ శిల్పం లేదా పూజామందిరం ఉండటంలో ఆశ్చర్యం లేదు. హనుమంతుడిని సంరక్షక దేవతగా భావించడం ఇప్పటికీ ఉంది.

అనేక కోటలు మరియు రాచరిక నిర్మాణాలలో హనుమ విగ్రహం, గ్రామ నిర్మాణం యొక్క రక్షణ కోసం ముందు ప్రవేశ ద్వారంలో ఏర్పాటు చేయబడింది. ఇది చంద్రగిరి కోట, పెనుగొండ కోట మరియు ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ఇతర కోటలలో మనకు కనిపిస్తోంది.

**హనుమంతుడి నాణాలు:**[2]

పూర్వం రాజులు ఉపయోగించిన నాణేలపై వారి ఇష్ట దైవంయొక్క చిత్రాలు ఉంటాయి. విజయనగరకాలం నాటి ప్రారంభ నాణేలలో హనుమంతుని ముద్రించిన నాణేలను మనం చూడవచ్చు. విజయనగర రాజుల కాలం నాటి హరిహర-I, బుక్క-I వెంకటపతిరాయ-II అనే రాజులు ముద్రించిన నాణేలపై హనుమంతుని బొమ్మ ఉంది. ఈ నాణేలలో హనుమంతుడు సముద్ర లంఘన భంగిమలో లేదా రాక్షసులను శిక్షించడానికి చేతిని ఎత్తే భంగిమలో మనకు కనిపిస్తాడు.

1. History of Tirupati – The Tiruvengadam Temples, Vol. II, page no. 458
2. (i) Proceedings of Srikantaya Centenary Seminar Early Vijayanagara Studies in its History and Culture (*Coins of the early period of Vijayanagara empire - A.V. Narasimha Murthy*)
   (ii) International Journal of Scientific and Research Publications, Volume 9, Issue 4 (Cultural importance of the Vijaya Nagara Coins - Dr. P. Bhaskara Rao) page no. 331

**శాసనాలు:**[1]

హనుమంతుని గురించిన తొలి శాసనం క్రీ.శ. 8వ శతాబ్దికాలంలో రాయలసీమలోని కడపజిల్లా పులివెందుల మండలంలోని కాసనూరు గ్రామం నుండి లభించింది. ఆంజనేయ దేవాలయంలో భూమిని దానం చేసినట్లుగా నమోదు చేశారు.

**ముగింపు:**

తిరుమలకొండల వద్ద ఉన్న శేషాచలం శ్రేణుల్లోని అంజనాద్రిగా హనుమంతుని జన్మస్థలం వాదనకు అనేక ఆధారాలు ఉన్నాయి. అంజనాద్రి/సెహస్చలం అనేది ప్రస్తుతం ఉన్న నీటి బుగ్గలు, పవిత్ర తీర్థాలు, జలపాతాలు, భారీ కొండ శ్రేణులు, లోతైన లోయలు దట్టమైన అడవి, అరుదైన వృక్షజాలం మరియు జంతుజాలంతో కూడిన దట్టమైన అడవి.

శ్రీవేంకటాచలమాహాత్మ్యం – శ్రీరాముడు వానరసేనతో పాటు శేషాచలాన్ని, వైకుంఠ గుహను సందర్శించినట్లు ధ్రువీకరించింది. అయితే ఈ శేషాచలం ప్రాంతంలోని పురాతన నివాసాలను మనం వేరు చేయలేం. అంజనాద్రి ఉన్న శేషాచలం శ్రేణులలోని పురాతన శిలాఫలకాలు మరియు రాతిపై చెక్కిన పిక్టోగ్రాఫ్ వంటి కొన్ని గిరిజన స్థావరాలలోని రాతి కళలు చరిత్రపూర్వ స్వభావం కలిగి ఉన్నాయని ఇటీవలి పరిశోధనలు గుర్తించాయి.

ఈ ప్రాంతంలో ప్రస్తుతం దట్టమైన రిజర్వ్ ఫారెస్ట్ మరియు ర్యాంక్ వృక్షసంపదతో కప్పబడి ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలో మానవనివాసం ఉండి ఉండేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. పురావస్తు దృక్కోణంపై సూక్ష్మ స్థాయి క్రమబద్ధమైన అధ్యయనాన్ని చేయడానికి మరియు నిర్వహించడానికి ఇది అందుబాటులో లేదు. అడవి జంతువుల ఉనికి మరియు అరుదైన ఎర్రచందనం కలప స్మగ్లింగ్ కార్యకలాపాలనుంచి రక్షించడానికి అడవిలో కఠినమైన నిఘా వ్యవస్థలు చేయబడ్డాయి.

శేషాచలం కొండ శ్రేణిలోని హనుమంతుని జన్మస్థలం అనేక పురాణాలు మరియు వేంకటాచలమాహాత్మ్యంలో ధ్రువీకరించబడినందున, ఈ సాహిత్యంయొక్క సూచనను సూక్ష్మ స్థాయిలో అధ్యయనం చేసి, మన లక్ష్యాన్ని సాధించడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల సహాయంతో పురావస్తు అన్వేషణ యొక్క పరిధిని మరింతగా కొనసాగించాలి. హనుమంతుని జన్మస్థలానికి సంబంధించిన పురాణాలలో ఇప్పుడు ఇక్కడ ప్రస్తావించబడిన అంశాలను పరిశీలనల కోసం ప్రమాణీకరించబడిన లేక నమోదు చేయబడిన ఆధారాలుగా తీసుకోవచ్చు.

భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో ప్రధానంగా 5 ప్రదేశాలలో ఇతరులు హనుమంతుని జన్మస్థలంగా చూపే ఇతర స్థలాలు రామాయణానికి సంబంధించిన స్థానిక విశ్వాసాలపై మాత్రమే ఆధారపడి ఉన్నాయి.

1. Further sources of Vijaya Nagara History - Sastri Nilakanata. K.A and Venkata Ramanayya. N

సాహిత్యపరంగా లేదా పురావస్తుపరంగా నిరూపించడానికి ధ్రువీకరించబడిన లేక నమోదు చేయబడిన ఆధారాలుగా అవి లేవు.

హనుమంతుడు ఒక పురాణ పురుషుడు. కాబట్టి శాసనాలతో సహా ఏ చారిత్రక రికార్డులలో ఆయన జన్మస్థలం సూచించబడదు. హనుమంతుని జన్మస్థలం అంజనాద్రి అని విశ్వవ్యాప్తంగా అంగీకరించబడిన ప్రదేశం. పైన పేర్కొన్న అన్ని ఆధారాలు ముఖ్యంగా పౌరాణిక, వాఙ్మయ ప్రమాణాలు చివరి మధ్యయుగ శాసనాలు **తిరుమల కొండలకు "అంజనాద్రి"** అనే పేరును ధ్రువీకరించాయి. హనుమంతుని జన్మస్థలం కోసం వీటిని మనం ఆధారాలుగా పరిగణించవచ్చు.

అంజన తన పనిలో తాను నిగ్నురాలై ఉండగా
వేంకటాద్రి నుండి హనుమ పండు అనుకుని సూర్యుని వైపు ఎగురుట



# 9. శ్రీవారి భక్తి రచనలలో అంజనాద్రి

డా॥ ఆకెళ్ళ విభీషణశర్మ

ఎందరో భక్తకవులు హనుమంతుని స్తుతించారు. పదకవులు విశేషంగా క్షేత్రసంకీర్తనలు చేశారు. తెలుగువారిలో తాళ్లపాక అన్నమయ్య మరియు వారి వంశీయులు శ్రీవేంకటేశ్వర సేవాగ్రగణ్యుడిగా హనుమను, అంజనాద్రిని ప్రస్తుతించారు. తెలుగులో తాళ్లపాక పదసాహిత్యంలాగే కన్నడంలో హరిదాస సాహిత్యం ప్రసిద్ధికెక్కింది. హరిదాసులలో శ్రీపాదరాయలు మొదలు నేటిదాక కొలిచిన వారందరూ హనుమత్ప్రశంస చేసినవారే. వారికి హనుమస్వామి ప్రాణదేవరు. హరిదాసులలో పురందరదాసుల వారి కీర్తనలు నాలుగు లక్షల పై సంఖ్యలో రచించారని తెలుస్తోంది. వారి భక్తి కీర్తనల్లో కూడా అన్నమయ్యలా క్షేత్రకీర్తనలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. కర్ణాటాంధ్ర ప్రాంతాలలో 'హనుమంతరాయ' శబ్దానికి వ్యాప్తి ఎక్కువ. అన్నమయ్య భక్తికీర్తనలలో మతంగాద్రి, కలశాపుర, మంగాంబుధి, దిగువ పట్టణ విజయనగర హనుమత్ క్షేత్ర సంకీర్తనలు ప్రధానంగా గోచరిస్తున్నాయి.

**కృతే వృషాద్రిం వక్ష్యంతి త్రేతాయామంజనాచలమ్.**
**ద్వాపరే శేషశైలం చ కలౌ శ్రీవేంకటాచలమ్,**[1]

ఈ శ్లోకం ఆ కాలాల్లో తిరుమల ఎలా ప్రసిద్ధినొందుతుందో తెలియజేస్తున్నది. ఆ పేర్లు ఆయా కాలాలలో సార్థకతను పొందిన ఋషుల, దేవతల స్తోత్రాలలో యుగభేదంతో సంబంధం లేకుండా అన్ని కాలాలలో ఈ నామాలతో స్తోత్రాలు చేయడం ఈ క్షేత్రానికున్న ప్రత్యేకాంశం. ఇందుకు ఋషులకు, దేవతలకున్న త్రికాలజ్ఞతే కారణం.

అన్నమయ్య 'అంజనాపుత్రుడు' అన్న ప్రయోగానికన్నా విలక్షణంగా 'అంజనీతనయుడు' వంటి సంబోధనలు ఎక్కువగా చేశాడు.

**అంజనాచలము మీదనతడు శ్రీవేంకటేశుడంజనీతనయుడా యనిలజుడు...**[2]

అలాగే అన్నమయ్యచే హనుమతల్లి అంజనాదేవియే – అంజనీదేవిగా పేర్కొనబడింది.

**అంజనీదేవి కొడుకు హనుమంతుడు సంజీవని తెచ్చినాడు సారె హనుమంతుడు**[3]

అలాగే అన్నమయ్య అంజనాద్రిని ఎక్కువగా 'అంజనగిరి' అనే సంబోధించాడు.

**మిసిమినంజనగిరి మీద వసంతవేళను వెస కల్పవృక్షము విరులిచ్చినట్లు**[4]

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణాంతర్గతం -1-36,37) ద్వితీయభాగం, పుట-263, తి.తి.దే. ప్రచురణ
2. తాళ్ళపాక పదసాహిత్యం - 4 సంపుటం, 443 కీ.
3. తాళ్ళపాక పదసాహిత్యం - 4 సంపుటం, 272 కీ, 499 కీ.
4. తాళ్ళపాక పదసాహిత్యం - 13 సంపుటం, 107 కీ.

ఇక శ్రీవారిని అంజనగిరిరాయుడు, అంజనాద్రీశ్వరుడు - ఇలాంటి సంబోధనలతో అన్నమయ్య ప్రస్తుతించాడు.

**అంజనగిరిరాయుడు వేంకటపతి సంజీవని పరుషల కొదువగను**[1]

అలాగే - **అలిగి సాధించదగడంజనాద్రీశ్వరుని కలికి చూపులనె మది కరగగ చేసెదను**[2]

ఇక అన్నమయ్య హనుమంతుని వారి వంశంలోని పదకవులు హనుమజ్జననం, బాల్యం, విద్యాభ్యాసం వంటివి దర్శించి, కీర్తించి, తాము తరించి, మనలను తరింప చేస్తున్నారు.

**బాలహనుమంతుని రూపాన్ని జాతవర్ణుడు (4-83),**
**కనక కుండలాలతో కౌపీనము తోడ జయించినాడు (2-207)**
**పుట్టు కౌపీనము మహాద్భుత యజ్ఞోపవీతము (4-85)**
**సిరుల బంగారు కాసె చెలరేగిన సింగారము (4-413)** - అని వర్ణించారు.

హనుమ జీవనసమరానికి తొలి శంఖారావమైన బాలసూర్యుని సందర్శనం - ఫలమని భక్షించడానికి యత్నించడాన్ని చక్కగా దర్శించారు, కీర్తనల్లో ఆవిష్కరించారు.

**పుట్టిన నాడే భువనములెరగగ - పట్టితి సూర్యుని పండనుచు (3-421)**
**అందుకొనె సూర్యఫలమని హనుమంతుడు (4-155)**
**కంజాప్తఫలహస్త (3-522)**
**వో రవిగ్రహణ (4-327)**

ఇక అన్నమయ్య హనుమంతుని విద్యాభ్యాసాన్ని పలుసార్లు స్మరించిన తీరు, ఆ కీర్తనల్లోని సత్యాల సౌరు కమనీయమైనది.

**చదివె సూర్యుని వెంట సారె మొగము ద్రిప్పుచు**
**యెదుట సీతని మహిమేమని చెప్పేమయ్యా .... . (4-509)**

**ఉదయాచలము మీది నొక్క జంగ చాచుకొని**
**ఉదుటన నపరాద్రినొక్క జంగ చాచుకొని**
**తుద సూర్యమండలము తోడ మోము దిప్పుకొంటా పెదవులెత్తి చదివె... (4-470)**

**మొగి సూర్యుని చే శాస్త్రములు చదివినవాడు (4-525)**

ఏ తిరుమల క్షేత్రంలో - 'కౌసల్యా సుప్రజా రామ' అని సుప్రభాతస్తోత్రం ధ్వనిస్తుందో

1. తాళ్ళపాక పదసాహిత్యం - 1 సంపుటం, 119 కీ.
2. తాళ్ళపాక పదసాహిత్యం - 25 సంపుటం, 478 కీ.

అక్కడ 'శ్రీమదఖిలమహీమండలధరణీధరమండలాఖండలస్య' – అన్న గద్యంలో నిత్యం శేషాచల – గరుడాచల–నారాయణాచల–అంజనాచలాది.. అని కూడా ప్రతిధ్వనిస్తోంది. కన్నడ దాసభక్తశిరోమణి పురందరదాసులు శ్రీపాదరాయలు, వ్యాసరాయలు వలె ప్రసిద్ధులు. వారి కీర్తనలలో తిరుమలనే అంజనాద్రిగా కీర్తించే సంప్రదాయం స్పష్టంగా కనిపిస్తోంది.

## పురందర దాస తిరుమల కృతులలలో మొదటి కృతి

**(జీవిత సమయం – 1484-1565 AD)**

పురందరదాసులు తిరుపతి వేంకటరమణుని, తిరుమలను మనోజ్ఞంగా కీర్తించి తరించారు. అక్కడున్న బాలాంజనేయుని దర్శించారు. కనుకనే –

**కూసిన కండీరా, ముఖ్య ప్రాణన కండీరా**
**బాలన కండీరా, బలవంతన కండీరా**
**అంజనె ఉదరది, జనితిసు కూసు**
**రామర పాదక్కెరగితు కూసు**
**సీతగె ఉంగర కొట్టితు కూసు**
**లంకాపుర వను సుట్టితు కూసు**[1]

అని బాలాంజనేయుని శిశువుగా దర్శించాక పరవశించి కీర్తించారు. అలాగే ఔత్తరాహులైన మహంతులు దర్శించారు. కనుకనే, వారు హనుమ ఉపాసనతో దేశం నలుమూలలా సంచరించారు. ఈ క్షేత్రంలో హనుమ బాలస్వరూపాన్ని, తేజాన్ని దర్శించారు.

**తిరుపతి వేంకటరమణ నినగేతకె బారదు కరుణ**
**నంబిదె నిన్నయ చరణ పరిపాలిస బేకో కరుణ**

**అళగిరియిందల్లి బంద స్వామి అంజనగిరియలి నింద**
**కొళలు ధ్వనియుదో చంద నమ్మ కుణ్డలరాయ ముకుంద**

**బేడెయాడుత బంద స్వామి బెట్టద మేలె నింద**
**వీటుగార గోవింద అల్లి జేను సక్కరెయను తింద**

**మూడల గిరియలి నింద ముద్దు వేంకటపతి బలవంత**
**ఈదిల్ల నినగె శ్రీకాంత ఈరేళు లోకకనంత**

1. దాసకీర్తనలు, శ్రీ పావంజి గురురావు

ఆదిదరె స్థిరవప్పు అబద్ధగళాదలు ఒప్పు
బేడిద వరగళినిప్పు నమ్మ మూడలగిరి తిమ్మప్ప

అప్పవు అతిరస మెత్త స్వామి అసురర కాలలి ఒద్ద
సతియ కూడాడుతలిద్ద స్వామి సకల దుర్జనరను గెద్ద

బగె బగె భక్ష్య పరమాన్న నానా బగెయ సకల శాల్యన్న
బగె బగె సొబగు మోహన్న నమ్మ నగుముఖద సుప్రసన్న

కాశి  రామేశ్వరదింద అల్లి కాణికె బరువుదు చంద
దాసర కూడె గోవింద అల్లి దారి నడెవుదె చంద

ఎల్లా దేవర గణ్ణ అవ చిల్లరె దైవద మిణ్ణ
బల్లిదవరిగె ఉద్దణ్ణ షివ బిల్ల మురిద ప్రచణ్ణ

కాసు తప్పిదరె పట్టి బట్టి కాసు బిడదె కణ్ణు కట్టి
దాసనెందరె బిడ గట్టి నమ్మ కేసక్కి తిమ్మప్పసెత్తి

దాసర కణ్డరె ప్రాణ తా ధరెయొళధిక ప్రవీణ
ద్వేశియ గణ్డల కాణ నమ్మ దేవగె నిత్య కల్యాణ

మోస హెూగువనల్లయ్య ఒందు కాసిగె ఒడ్డువ కయ్య
ఏసు మహిమెగారనయ్య నమ్మ వాసుదేవ తిమ్మయ్య

చిత్తావధాన పరాకు నిన్న చిత్తద దయ ఒందే సాకు
సత్యవాహిని నిన్న వాకు నీను సకల జనరిగె బేకు

అల్లల్లి పరిశెయ గుంబు మత్తల్లల్లి తోపిన తంపు
అల్లల్లి సొగసిన సొంపు మత్తల్లల్లి పరిమళదింపు

అల్లల్లి జనగళ కూడ మత్తల్లల్లి బ్రాహ్మణరూట
అల్లల్లి పిడిద కోలాట మత్తల్లల్లి ఉఋఇగె ఓత

పాప వినాశిని స్నాన హరి పాదోదకవె పాన
కోప తాపగళ నిధాన నమ్మ పురందర విట్ఠలన ధ్యాన

ఈ సంకీర్తనలో తిరుపతి వేంకటరమణునిపై కీర్తనలో శ్రీ వేంకటేశ్వరస్వామిని అంజనగిరినాథుడని ప్రస్తుతించాడు.

**అఖిల లోకైకవంద్య హనుమంతుడా సీత –**
**శిఖామణి రామునికి చేకొని తెచ్చితివి –**

అన్న కీర్తనలో జయములకు సాకారముగ చెప్పి "ఘటన అలమేల్మంగకాంతు, శ్రీవేంకటేశుకు, తటుకున బంటువై, ధరణి నిల్చితివి" అని స్వామికి ఎదురుగా నిలిచిన బేడి హనుమను అన్నమయ్య చెప్పకుండానే చెబుతున్నాడని గ్రహించవచ్చును. తిరుమల శ్రీవారే అంజనగిరిసార్వభౌముడని చాటిచెప్పే అన్నమయ్య కీర్తనలు చాలు – తిరుమలను అమృతస్వరూపునికి నిజనివాసంగా చెబుతూ, భవరోగవైద్యుని ఇలా కీర్తించాడు.

**ఎడయక వొక కాంత యెక్కువ వుండినది**
**కదలేని యంజనాద్రి గారుడపుమందు –**

అని విశ్లేషించాడు. అలాగే – "అణరేణు పరిపూర్ణమైన రూపము" అని వేదాంతులు, యోగీంద్రులు, బ్రహ్మాదులు– దర్శించే ఆ వివిధంగా భాసించే పరబ్రహ్మ రూపము – ఇలా అంజనాద్రిపై అణిమాదిసిద్ధులకు మూలమై శోభిల్లుతోందని వివరించాడు. అలాగే– అన్నమయ్య అభిషేకకీర్తనలో – "భావించరే చెలులార పరమాత్ముని – చేవదేరి చిగురులో చేగయై యుండెను" అన్న సంకీర్తనలో – "అంచల తట్టుపుణుగు అవధరించేవేళ, యెంచనంజనాద్రిపై యేనుగై వుండెను" అని పునుగుసేవలో నల్లని ఏనుగులా ఈ అంజనాద్రిపై ఉన్నాడని ప్రస్తుతించాడు. అలాగే "కట్టెదర వైకుంఠము, కాణాచైన కొండ" అన్న సంకీర్తనలో "పూర్వపుటంజనాద్రి ఈ పొడవాటి కొండ" ఇలా తాళ్లపాకవారి దాసభక్తుల కీర్తనల్లో తిరుమలను అంజనాద్రిగా సన్నుతించి – పురాణోక్త సత్యమైన హనుమ జన్మక్షేత్రం తిరుమల అని ప్రతిపాదన చేసి తరించారు.

### శ్రీ ప్రసన్న వేంకటదాసు (క్రీ.శ. 1680–1557)

16వ శతాబ్దంలో, ఉత్తరకర్ణాటకలోని బాగల్‌కోట్ ప్రాంతానికి చెందిన శ్రీ ప్రసన్న వేంకటదాసు, సాక్షాత్తు శ్రీవారి చేతులతో తన నాలుకపై "ప్రసన్న వేంకటేశ" అన్న బీజాక్షరాలు వ్రాయించుకొన్న భాగ్యవంతుడు. ఆ భక్తావతంసుడు, నీరాజనాన్ని శ్రీవారిపై కీర్తిస్తూ "మంగళ అంజనగిరి పతిగె మంగళం" అంటూ ఏడుకొండలలో అంజనాద్రి వైభవాన్ని కీర్తించాడు. అంతేకాక ప్రాదేశిక వైభవం ఆవిష్కరిస్తూ తిరుమలను అంజనగిరిగా భక్తితో కొనియాడాడని ఆచార్య సర్వోత్తమరావు విశ్లేషించారు. (వేంకటేశ్వర వైభవం, పుట 152, ప్రచురణ తి.తి.దే., 2007)

### మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ (క్రీ.శ. 1730–1817)

శ్రీవేంకటాచలమాహాత్మ్యం ప్రథమాశ్వాసంలో వేంకటాద్రికి గల వివిధ నామాలను వర్ణిస్తూ 20 నామాలలో అంజనాద్రిని ఒక తేటగీతిలో అభివర్ణిస్తూ హనుమ జననంలో దేవతల సహకారమున్నదన్న రహస్యాన్ని మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ తెలియజేసింది.

**అంజనాద్రి**

> అంజనాదేవి తపము మున్నచటc జేసి
> పొసcగ హనుమంతుడను వరపుత్రుc గాంచె
> నపుడు దేవతలెల్ల సాహాయ్యు లగుచు
> నా గిరికి నంజనాద్రిపే రమర నిడిరి.[1]

తరిగొండ వేంగమాంబ చతుర్థాశ్వాసంలో అంచనాచలం పుత్రసంతానాన్ని ప్రసాదించే కల్పవృక్షంగా కొనియాడింది. శౌనకఋషికి సూతుడు చెప్పిన సంభాషణా రూపంలో ఈ సత్యం సాక్షాత్కరిస్తోంది.

> 'మునినాథ! వృషభాద్రి యనుదాని కంజనా
> చలమను పేరెట్లు గలిగె ?' ననిన
> నా శతానందుc డిట్లనియెc గేసరియను
> వనచరోత్తము భార్య తనకు సుతులు
> గలుగకుండcగ, మతంగఋషీశ్వరునిc జేరి
> మ్రొక్కి యిట్లనియె 'నో మునివరేణ్య!
> పుత్రహీనుల కెందుc బుణ్యగతులు గల్గ
> వను వేదపూరుషుండందువలన
> వరకుమారుండు నాకుc గావలయు నందు
> కెటు తపముc జేతు మీ రానతీయుc' డనుచు
> నంజనాదేవి ప్రార్థించి యడుగcగాను
> విని కరుణ నతc డప్పు డా వెలcది కనియె.[2]

వేంగమాంబ అంజనాదేవి తపశ్చర్యను రమణీయంగా అభివర్ణించి హనుమజ్జనన సన్నివేశాన్ని కనులకు కట్టినట్లు ఆవిష్కరించింది.

**హనుమంతుని జననం**

> దశమమాసంబు వచ్చె నత్తతి ధరిత్రి
> నంజనాదేవి గర్భమం దనఘుcడైన
> పుత్రుc డుదయింపcగాc, జూచి పుష్పవృష్టి
> సురలు గురియించి సంతోషభరితులైరి.[3]

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యము - మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ - 1-115
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యము - మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ - 4-29
3. శ్రీవేంకటాచలమాహాత్మ్యము - మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ - 4-33


అలా జన్మించిన హనుమ కమనీయ రూపాన్ని వేంగమాంబ అత్యంత సౌందర్యమహితంగా మత్తేభంలో అక్షరస్థం చేసింది.

**ఘన వజ్రాంగము, దీర్ఘవాలము, లసత్కాంతుల్, బలస్థైర్యముల్**
**మునులెల్లం గని 'యాంజనేయుడు మహాముఖ్యుండగున్ ధాత్రిపై'**
**నని దీవింపుచు మారుతాత్మజున కం దాసక్తితో నందఱున్**
**హనుమంతుండను నామధేయమిడి రత్యాహ్లాద ముప్పొంగఁగన్.**[1]

ఇలా త్రేతాయుగంలో అంజనాదేవి తపస్సు చేసి పుత్రవతి అయిన కారణంగా తిరుమల కొండ అంజనాద్రిగా ప్రసిద్ధి చెందింది.

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యము - మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ - 4-34

సూర్యునివైపుగా హనుమ ఎగురుతుండగా దూరంగా వేంకటాద్రి



# 10. వాఙ్మయప్రమాణాలు

- ఆచార్య శంకరనారాయణన్

ఏ విషయమైనా వాఙ్మయ ప్రమాణాలతో మరియు శాసన ప్రమాణాలతో నిరూపించినట్లయితే ఆ విషయానికి విలువ చేకూరుతుంది. హనుమంతుడు పుట్టిన స్థలం అంజనాద్రియని పురాణాలు ముక్తకంఠతో తెలియజేస్తున్నాయి. అందువలన వేంకటాద్రియే అంజనాద్రి అని నిరూపించటానికి తగిన ప్రమాణాలు గ్రంథాలనుండి, శాసనాలనుండి మనం చూపగలిగినట్లయితే పౌరాణిక ప్రమాణాలకు ఈ ప్రమాణాలు మరింత బలం చేకూరుస్తాయి.

## 1. వాఙ్మయప్రమాణాలు

కంబరామాయణం తమిళంలో రచింపబడిన రామాయణం. వాల్మీకి రామాయణానికి అద్భుతమైన అనువాదం. ఈ కావ్యం వరాహపురాణం చెప్పినట్లే సీతను వెతుకుతున్న వానరులు వేంకటగిరికి వచ్చారనే విషయాన్ని తెలియచేస్తోంది.

**అరుంతతిక్కు అరుకు చెన్ఱు ఆంటు అళికినుక్కు అళికు చెయ్తాళ్**
**ఇరుంత తిక్కు ఉణర్కిలాతార్, ఏకినార్, ఇటైయర్ మాతర్**
**పెరున్ తతిక్కు అరుంతేన్ మాఱుం మరకతప్ పెరుంకున్ఱు ఎయ్తి**
**ఇరుంతు అతిల్ తీర్న్ చెన్ఱార్ వేంకటత్తు ఇఱుత్త ఎల్లై**[1]

అందానికే అందమైన సీతాదేవి ఉండే చోటు ఏదో తెలియని ఆ వానరవీరులు అరుంధతిగిరి దగ్గరకు వెళ్ళి అక్కడినుండి మరకతగిరికి వెళ్ళి అటు పిమ్మట వేంకటగిరిని చేరారు.

అలాగే వేదాంతదేశికులు అని శ్రీవైష్ణవులచేత పూజింపబడే ఆచార్యులు (సామాన్య శకం 1268-1369) తమ హంసదూతమనే కావ్యంలో వేంకటాద్రియే అంజనాద్రి అని తెలిపారు.

**విష్ణోర్వాసాదవనివహనాద్భద్ధరత్నైః శిరోభిః**
**శేషస్సాక్షాదయమితి జనైస్సమ్యగున్నీయమానః,**
**అభ్రైర్యుక్తోఽ లఘుభిరచిరోన్ముక్తనిర్మోకకల్పైః**
**అగ్రే భావీ సపది నయనే రంజయన్ అంజనాద్రిః.**[2]

తన శిరస్సుపై విష్ణువు నివసించడం వల్ల మరియు రత్నాలను ధరించడం వల్ల 'ఈ కొండ ఆదిశేషుడే' అంటూ జనుల చేత కీర్తింపబడుతుంది. ఆ అంజనాద్రి మేఘాలనే కుబుసంగా కలిగిందై నయనానందకరంగా కనిపిస్తోంది.

అలాగే ఆయన వ్రాసిన దయాశతకంలో "అంజనాద్రి" అనే పేరును చాలా సార్లు ఉట్టంకించారు.

**అంజనాద్రీశ్వరదయామభిష్టౌమి నిరంజనాం**[3]

అంజనాద్రీశుడైన వేంకటేశ్వరుని నిష్కల్మషమైన దయను కీర్తిస్తున్నాను.

1. కంబరామాయణం కిష్కింధా కాండం - 4732
2. హంసదూతం - 1-21
3. దయాశతకం - 10

**సంజీవయతు దయే మామంజనగిరినాథరంజనీ భవతీ**[1]

ఓ అంజనాద్రీశుడైన వేంకటేశ్వరస్వామి దయా, నువ్వు నన్ను మళ్ళీ బ్రతికించు.

**అమృతాంశమవైమి దివ్యదేహం మృతసంజీవనమంజనాచలేందోః**[2]

అంజనాచలానికి చంద్రునివంటి శ్రీవేంకటేశ్వరస్వామి వారి మృతసంజీవని వంటి ఆ యొక్క దివ్యదేహాన్ని, సేవిస్తున్నాను.

**నిత్యాపూర్వం నిధిమివ దయే నిర్విశంత్యంజనాద్రౌ**[3]

ఓ దయా! ఎప్పుడూ గొప్పతనం కలిగిన నిధివంటి అంజనాద్రిని పుణ్యాత్ములు చేరుతున్నారు.

**అశేషమవిశేషతస్త్రిజగదంజనాద్రీశితుః**[4]

ఓ దయా! అంజనాద్రినాథుడైన శ్రీవేంకటేశ్వరుని పదపంకజములచేత నీవు ఎల్లప్పుడూ ముద్రాంకితమై ఉన్నావు.

ప్రతివాదిభయంకరం అణ్ణంగరాచార్యులు రచించిన అంజనాద్రి (సామాన్యశకం 1361) కావ్యంలో వారు "అంజనాద్రినాథస్తోత్రం" అనే పేరుతోనే వేంకటాద్రినాథుణ్ణి పాడి పరవశించారు.

తాళ్ళపాక అన్నమాచార్యులవారు (సామాన్య శకం 1408-1503) తమ షణ్ముఖప్రియ కీర్తనలో వేంకటాద్రిని అంజనాద్రియనే కీర్తించారు.

**అణురేణు పరిపూర్ణమైన రూపము**
**అణిమాదిసిరి అంజనాద్రిమీది రూపము**
**అంజనాచలము మీద నతడు శ్రీవేంకటేశు**
**దంజనీతనయుడాయ అనిలజుడు**[5]

అని 'అంజనాచలం', 'అంజనాతనయుడ'ని కీర్తించడం కూడా సరియైన ప్రమాణమే. మరియు వారే

**మిసిమి నంజనగిరిమీద వసంతవేళను**
**వెస గల్పవృక్షము విరులిచ్చినట్లు...**[6]

అంటూ అంజనగిరిని వర్ణించారు. ఇలా ఎన్నో కీర్తనలలో అంజనాద్రి, అంజనగిరి యని అన్నమాచార్యులవారు

1. దయాశతకం - 12
2. దయాశతకం - 22
3. దయాశతకం - 44
4. దయాశతకం - 85
5. తాళ్ళపాక పదసాహిత్యం - 4 సంపుటం, 443 కీ.
6. తాళ్ళపాక పదసాహిత్యం - 13 సంపుటం, 107 కీ.

స్వామిని కీర్తిస్తూ గానం చేశారు. సామాన్య శకం 1484–1565 మధ్య జీవించిన మహానుభావులు పురందరదాసులు శ్రీవేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ రచించిన కీర్తనలో

**అళగిరియిందలి బంద స్వామి అంజన గిరియలి నింద**
**కొళలనూదువ చంద నమ్మ కుండలరాయ ముకుంద**

ఆ శ్రీనివాసుని నివాసస్థలం అంజనగిరియే అని తెలియచేసారు.

**వామనభట్టాచార్యుడు**

15వ శతాబ్దికి చెందిన వేమభూపాలుడి ఆస్థాన కవియైన వామనభట్టబాణుడు తన 'హంససందేశం'లో అంజనాద్రిని ఇలా వర్ణించారు –

**శృంగాఘాతైః తపనతురగాలీఢదూర్వాప్రవాలై–**
**రంహచ్ఛేదీ తదను భవతా దృశ్యతాం అంజనాద్రిః,**
**హేలాలోలం విహరతి సదా యత్ర పోత్రీ పురాణో**
**యద్దంష్ట్రాగ్రే విహృతిమకరోత్ పుష్పధూలీవ భూమిః.**[1]

ఓ హంసా! తన శిఖరాలపై సూర్యుని అశ్వాలు తిని వదిలేసిన దూర్వా అనే గడ్డిపోచలతో నిండి ఉన్న అంజనాద్రిని నువ్వు చూడగలవు. అక్కడ సనాతనంగా వెలుగొందుతున్న వరాహమూర్తి ఉంటారు. ఆ వరాహమూర్తి దంతపుకొనపైనే పుష్పరజకణం లాగా ఈ భూమి పరిభ్రమిస్తూ ఉంటుంది.

**శ్రీ వేంకటేశ్వరదాసరు**

సా.శ 1680–లో కర్ణాటకరాజ్యంలో బాగల్కోటలో పుట్టిన శ్రీవేంకటేశ్వరదాసరు **"మంగళ అంజనగిరి పతిగే మంగళం"** అని పాడారు.

**శ్రీ రంగరామానుజాచార్యులు**

శ్రీరంగరామానుజాచార్యులు 17వ శతాబ్దంలో జీవించిన మహనీయులు. ఆ ఆచార్యులు తన కఠోపనిషద్భాష్యానికి మంగళశ్లోకంగా అంజనాద్రినాథునికి ప్రణమిల్లి ఇలా అంటున్నారు :

**అతసీగుచ్ఛసచ్ఛాయమంచితోరస్థలం శ్రియా.**
**అంజనాచలశృంగారమంజలిర్మమ గాహతాం.**[2]

అవిసిపువ్వువంటి అందంగలది, శ్రీమహాలక్ష్మీముద్రాంకితమైన అంజనాద్రికే అలంకారమైన ఆ శ్రీవేంకటేశ్వరుడు నా అంజలిని స్వీకరించుగాక !

---

1. హంససందేశము, వామనభట్టబాణుడు – 35
2. కఠోపనిషత్, శ్రీరంగరామానుజభాష్యం, తి.తి.దే. ప్రచురణలు, 1984

**బొడ్డుచెర్ల చిన తిమ్మయ**

16వ శతాబ్దానికి చెందిన బొడ్డుచెర్ల చిన తిమ్మయ తన ప్రసన్నరాఘవనాట్య ప్రబంధంలో తిరుమలేశుని తీర్థయాత్ర సందర్భంలో "అంజనాద్రీశు తీర్థయాత్ర" అని ప్రయోగించాడు.

**గురువిలాస నాభీసరోవర భవప్ర**
**భూత భువనాంబుజాతుండునై తనర్చు**
**నంజనాద్రీశు తీర్థయాత్రాను రక్తి**
**గూడె నీ పారిషదుల పెన్గూట మిచట**

**"వ॥ ఇందు నందేల తిరుమల ధరావరుండును తిరుమల కొండ నేలు జేజేస కాదు బూజించు వాడై....**[1]

అని "నంద్యాలను తిరుమలరాయలు (తిమ్మరాజు) పాలిస్తుండగా అంజనాద్రీశుడైన వేంకటేశ్వరుని దర్శించటానికి తీర్థయాత్రానురక్తితో అంజనాద్రీ పారిషదులు రాజసభలో కూడినారు" అని వర్ణించబడింది. 16వ శతాబ్దానికి చెందిన బొడ్డుచెర్ల చినతిమ్మయ తను రచించిన "ప్రసన్న రాఘవ నాట్యప్రబంధం"లో శ్రీవేంకటేశ్వరుడిని అంజనాద్రీశుడిగా అభివర్ణించాడు.

**టేకుమళ్ళ రంగశాయి**

17వ శతాబ్దానికి చెందిన టేకుమళ్ళ రంగశాయి రచించిన 'వాణీవిలాసవనమాలిక' గ్రంథంలో అంజనాద్రి ప్రస్తావన ఉంది.

**అంజనాధర గురుడాహార్య వృషశైల**
**నారాయణాద్రి కనకశిఖరులు,**
**నీలాద్రి చింతామణిగిరి వైకుంఠాద్రి**
**వారాహ వృషశైల మేరుగిరులు**
**సింహాద్రితీర్థాద్రి శేషాద్రి పుష్కరా-**
**చల వేంకటాద్రులు నెలమి శ్రీని**
**వాసాద్రి శ్రీశైల భాసుర సంజ్ఞల**
**కృతనామములు (గల్గు) కోట్లకొలంది**

**శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములు**

17 వ శతాబ్దానికి చెందిన వీరబ్రహ్మేంద్రస్వాములు తన గోవిందవాక్యాలలో అంజనాద్రిగూర్చి ఇలా వర్ణిస్తున్నారు-

1. ప్రసన్నరాఘవనాట్య ప్రబంధం - 1-5,6
2. వాణీవిలాసవనమాలిక - పుట 88

అంగనామణియైన ఆదిలక్ష్మిని గూడి
ఆనందస్వాములు వచ్చేని మా
అంగజజనకుడు ఆనందములచేత
అంజనాద్రికి వచ్చి చేరేనుమా[1]

**తరిగొండవేంగమాంబ**

18వ శతాబ్దానికి చెందిన యోగినియైన తరిగొండ వేంగమాంబ 'శ్రీవేంకటాద్రిమాహాత్మ్యా'న్ని తెలుగులో అనువదించి తరించారు. ఆ గ్రంథంలో కూడా అంజనాద్రియైన తిరుమలలో ఆంజనేయ స్వామి పుట్టిన వృత్తాంతాన్ని మనం గమనించవచ్చును.

అంజనాదేవి తపము ముందచటఁ జేసి
పొసఁగ హనుమంతుఁడను వరపుత్త్రుఁగాంచె
నపుడు దేవతలెల్ల సహాయులగుచు
నా గిరికి నంజనాద్రి పేరమరనిడిరి.[2]

**శ్రీరాముడు వేంకటాద్రికి వచ్చుట**

అంజనాదేవి శ్రీవేంకటాద్రిమీఁద
నుండి రాముఁడు బహుకపితండములను
గూడి వచ్చుట గని, పైఁడికొండ డిగ్గి
మొనసి యెదురుగఁజని రాఘవునకు మ్రొక్కి.

ఘనుఁడగు రాముఁడు విష్ణుం
డని మనమున నిశ్చయించి, యతిశయభక్తిన్
వినుతులు సేయుచు, నచ్చుట
నెన లేని మదంబు మీఱ నిట్లని పల్కెన్.

రామ ! సుకీర్తికామ ! బహురాక్షస యూథ విరామ ! సద్గుణ
స్తోమ ! దినేంద్రవంశ ఘనతోయధి సోమ ! దశాస్య భీమ ! నీ
శ్రీ మహిత ప్రభావమును శేషుఁడు సన్నుతి సేయలేఁడు, నే
నేమి నుతింప నేర్తు? జగదీశ్వర ! మ్రొక్కెద నన్నుఁ గావవే !

---

1. గోవిందవాక్యాలు – పుట 318
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, తరిగొండ వెంగమాంబ 1-115

ఈ వేంకటాద్రిపై నేను వర్తింపుదుఁ
గావున నాయందుఁ గరుణ నుంచి
వేంకటాద్రికి మీరు విచ్చేయుఁ'డన విని
శ్రీరాముఁడిట్లనె 'వీరకపుల
తోడ శీఘ్రంబైన దూరప్రయాణంబు
కలిగియున్నది, కార్యఘటనమైన
వెనుక నీవనినట్ల వేంకటాద్రికి వత్తు'
మనఁగ 'దేవర దర్శనార్థ మచటఁ

గాచియున్నారు మునివరుల్ గాన, వారిఁ
జూడ రావలె' ననుచు నా చేడె పిలుచు
సమయమున నాంజనేయుఁ డచ్చటికి వచ్చి
వినయమున మ్రొక్కి యిట్లని విన్నవించె.
'దేవ! మాతల్లి యంజనాదేవి మనవి
చేసినది మీరు మన్నించి చిత్తగింప
వలయు, నెలన్నఁ గపులెల్ల నలసినారు
గనుక శ్రీ వేంకటాద్రికిఁ జనుట యొప్పు.

శ్రీయంజనాశ్రమ సిద్ధ స్థలమునందు
ఫలసుమ వృక్షముల్ గలిగియుండుఁ
గందమూలాదులు, ఘన పుణ్యతీర్థంబు
లందుండుఁ గనుక నేఁ డచట నిల్చి

యవలఁ బోఁదగు, నంజనాద్రి దూరము గాదు
మన ప్రయాణమునకు మార్గ మదియె
యటుగాన మా తల్లియందు సత్కృప నుంచి
యటకు రావలె నివు' డనఁగ రామ

చంద్రుఁడబ్జాప్తసుతుని, లక్ష్మణునిఁ జూచి
మందహసితాస్యుఁడై 'హనుమంతుఁడనుట
వింటిరే' ! యన్న వారు భూవిభునిఁజూచి
'దేవ ! శ్రీ వేంకటాద్రికిఁ బోవవచ్చు.'

అని యిట్లు మనవి చేయఁగ
విని రాముఁడు సమ్మతించి, వేడుకగా న
య్యనిలతనూజుని నెనరునఁ
గనుఁగొని యిట్లనియెఁ జాల గౌరవ మొప్పన్.

'మారుతపుత్త్ర ! నీ మనవి మా మది కిష్టమె యయ్యె, నిప్పు డా
సారతరాంజనాఖ్య వరశైల సుమార్గమునందె పోద ; మా
దారిని వానరావళికిఁ దప్పక చూపు' మటంచుఁ బల్కన
వీరుఁడు సమ్మతించి కపివీరులఁ బిల్చి ముదంబు మీఱఁగన్.

వేంకటాద్రిమార్గ మంకితముగఁ జూపి
హరిసమూహ విభుని యనుమతమున
రామ లక్ష్మణులను రహిమీఱ భుజములం
దుంచికొని బలంబు వెంచి నడచె.[1]

తదనంతరంబున రామచంద్రుండు తత్పర్వతోత్తర మార్గంబునఁ బర్వతారోహణంబు సేయుచుండి, తన్మధ్యంబున యక్ష శాపమోక్షంబు చేసివచ్చి, కందమూల ఫలభరితంబైన యంజనాశ్రమంబునందు నాకాశ గంగ సమీపంబునఁ గపిసమూహములతోడ రామలక్ష్మణులు నిలిచి తత్తీర్థంబున స్నాన సంధ్యాది కృత్యంబులు నెఱవేర్చి ; రంజనాదేవి ఫలపుష్పంబులు సమర్పించి పూజింపఁగా, రామలక్ష్మణులు సంతుష్టులై యంజనాదేవి నాదరించి వీడ్కొని ......[2]

ప్రకాశించుచున్న నారాయణాద్రి ప్రదేశంబునందుఁ బరమపావనియై యొప్పుచున్న స్వామిపుష్కరిణికి నుత్తరంబుగాఁ గ్రోశమాత్ర దూరంబునందాకాశగంగా ప్రవాహం బున్నది. నీవందుఁజేరి త్రికాలస్నానంబు లాచరించుచు ద్వాదశాబ్దంబులు తపంబుఁజేయుచుండు, మంత సుతుండుదయించు' ననిన, మహాప్రసాదంబని మ్రొక్కి యమ్ముని యాజ్ఞాధారిణియై నారాయణాద్రిఁ జేరి స్వామిపుష్కరిణిలో స్నానంబుఁ జేసి తత్తీరాశ్వత్థవృక్షంబులకుఁ బ్రదక్షిణంబులు చేసి వరాహస్వామికి మ్రొక్కి, చని యాకాశగంగ కరిగి యందున్న మునులకు నమస్కరించి వారి యాజ్ఞవడసి, త్రికాల స్నానంబులు సేయుచు నిరాహారిణియై యొక్క సంవత్సరంబు తపంబుఁ జేయుచుండె ; నంత వాయుదేవుండు ప్రసన్నుండై ప్రతిదినంబు నొక్కొక్క మధుర ఫలంబు నిచ్చుచుండ, నది భక్షించుచు నత్తపస్విని ద్వాదశ వర్షంబులు పూర్తిగాఁ దపం బాచరించె. అంత నొక్కనాఁ డు పవనుండు సద్వీర్య గర్భితంబైన ఫలంబు నియ్యఁగా దాని భుజించి యత్తరుణీమణి గర్భంబు ధరియించె నంత.

అంజనాదేవి గర్భమం దనిలదేవుఁ
డొక్కనాఁడు ప్రవేశించుచుండినటుల

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, తరిగొండ వెంగమాంబ 1-213-221
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, తరిగొండ వెంగమాంబ 1-227

సంయమీంద్రుల కచ్చోట స్వప్నమయ్యె
నందుచే వారు నిస్సంశయాత్ములైరి.

దశమమాసంబు వచ్చె నత్తఱి ధరిత్రి
నంజనాదేవి గర్భమం దనఘుఁడైన
పుత్త్రుఁ డుదయింపఁగాఁ జూచి పుష్పవృష్టి
సురలు గురియించి సంతోషభరితులైరి.

ఘన వజ్రాంగము దీర్ఘవాలము లసత్కాంతుల్ బలస్థైర్యముల్
మునులెల్లం గని 'యాంజనేయుఁడు మహాముఖ్యుండగున్ ధాత్రిపై'
నని దీవించుచు మారుతాత్మజునకం దాసక్తితో నందఱున్
హనుమంతుండను నామధేయమిడి రత్యాహ్లాద మొప్పాంగఁగన్.

త్రేతాయుగంబునం దంజనాదేవి యివ్విధంబున దపంబుఁజేసి పుత్త్రవతియైన నిమిత్తంబుచేత నగ్గిరి యంజనాద్రియనఁ బ్రసిద్ధంబయ్యె.[1]

### స్ట్రాటన్ అనే విద్వాంసులు

స్ట్రాటన్ అనే విద్వాంసులు సామాన్య శకం 1800 లో తిరుమల గుడి గూర్చిన విషయాలను సంకలనము చేసి 'సవాల్ ఏ జవాబ్' అనే పుస్తకాన్ని రచించారు. ఆ పుస్తకంలో అంజనాద్రి అనే పదాన్ని వివరిస్తూ అంజనాదేవికి ఆంజనేయుడు పుట్టిన చోటు, అందువలన అంజనాద్రియనబడును[2] అని ఉట్టంకించారు.

ఇది మాత్రమే కాక **'అంజనాద్రిమాహాత్మ్యం'** అనే అముద్రిత గ్రంథం ఒకటి లండన్ లోని ఇండియన్ ఆఫీస్ రికార్డ్ లైబ్రరిలో భద్రపరచి ఉంది. ఆ గ్రంథంలో సైతం వేంకటాద్రిలోనే ఆంజనేయుడు పుట్టాడని ఉన్నదని న్యూ కేటలాగస్ కేటలోగారం విశదీకరిస్తోంది.

అలాగే 19శతాబ్దం నుండి వివిధ పరిశోధకులు వెలయించిన ఎన్నో చారిత్రక గ్రంథాలు శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని తెలియచేస్తూ అంజనాద్రియైన తిరుమలలోనే ఆంజనేయస్వామి పుట్టినట్లుగా ఉన్న వృత్తాంతాన్ని నొక్కి వక్కాణిస్తున్నాయి.

### 2. శాసన ప్రమాణాలు

శాసనం అంటే ఆజ్ఞ, పాలన లేదా రాజు చేసిన దానంపై రాసిచ్చిన కవులుచట్టం అనే అర్థాలున్నాయి. ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులో దీనికి Words inscribed especially on a monument, coin, stone or in a book etc., అనే అర్థం ఉంది.

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, తరిగొండ వెంగమాంబ -4-31-35
2. An English translation of Swal-E-Jawab, Page 3, V.R. Srinivasa Rao, The mythic society, Bangalore, 1950.

## 2.1. వేంకటాచలమాహాత్మ్య ప్రామాణికత

వేంకటాచలమాహాత్మ్యం అనే గ్రంథం ప్రామాణికమేనని చెప్పటానికి ఆధారంగా రెండు శిలాశాసనాలు తిరుమల ఆలయంలోనివే ఉన్నాయి. మొదటి శాసనం 1491 జూన్ 27వ తేదీకి చెందింది. ఈ శాసనం రెండవ ప్రాకారం దక్షిణ దిక్కుగాఉంది. ఈ శాసనం తమిళ భాషలో వుంది.

**"తిరువేంకటముడైయాన్ ఇంతత్ తిరువోలక్కం కంటరుళకికిఱ పోతు ఇవర్ విణ్ణప్పంచెయ్త తిరువేంకట మహాత్మ్యత్తిఱ్కు"**[1]

(శ్రీవేంకటేశ్వరస్వామి మండపంలో శ్రీవేంకటాచలమాహాత్మ్యాన్ని పారాయణ చేయటానికి ఇచ్చిన మాన్యం అని భావం.)

అనే భాగం వేంకటాద్రిమాహాత్మ్యం శ్రీవేంకటేశ్వరస్వామివారి గుడిలో పారాయణంలో ఉన్న స్థితిని తెలియచేస్తోంది. రెండవ శాసనం 1545 సంవత్సరము జూన్ 27వ తేదీకి చెందింది. సదాశివరాయల కాలానికి చెందిన ఈ శాసనం కూడా పల్లవోత్సవం జరిగేవేళ వేంకటాద్రిమాహాత్మ్యాన్ని పారాయణం చేసారనే విషయానికి ప్రమాణం చూపుతోంది.

క్రీ.శ. 16వ శతాబ్దంలో చాలామంది శ్రీవారిభక్తులు శ్రీవేంకటాచలమాహాత్మ్య పారాయణ, సేవకు ఏర్పాటు చేసినట్లుగా వరుసగా క్రీ.శ. 5-7-1545, 17-7-1546, 8-6-1547 నాటి శాసనాలు[2] తెలియజేస్తోన్నాయి. వేంకటాచలమాహాత్మ్య పారాయణసేవ తిరుమల శ్రీవారి ఆలయంలోనే గాక తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో, అచ్యుత పెరుమాళ్ ఆలయంలో తిరుచానూరు అళగియ పెరుమాళ్ (శ్రీ సుందరరాజస్వామి) దేవాలయంలో కూడ జరుగుటకు ఏర్పాట్లు చేసినట్లు 15-7-1545 నాటి శాసనం[3] తెలియజేస్తోంది. తిరుపతి నివాసి పెనుగొండశెట్టి కుమారుడు కాళత్తిశెట్టి తిరుమల శ్రీవేంకటేశ్వరాలయంలో త్రైమాసి నెలల్లో నిత్యోత్సవాలను ఏర్పాటు చేసాడు. ఇందులో భాగంగా శ్రీనివాసపురాణ పారాయణం ఏర్పాటు చేసినట్లు క్రీ.శ. 31-12-1543 నాటి శాసనం[4] వలన తెలుస్తోంది. దీని వాలన శ్రీవేంకటాలచలమాహాత్మ్యం గ్రంథానికి తిరువేంక మాహాత్మ్యం, శ్రీనివాస పురాణం అను నామాంతరాలున్నట్లు తెలుస్తుంది. తిరుమల శ్రీవారి ఆలయంలో వేంకటాచలమాహాత్మ్యపారాయణసేవ విజయనగర రాజ్యపతనానంతరం క్రీ.శ. 16వ శతాబ్ది ఉత్తరభాగం నుండి నిలిచిపోయింది. క్రీ.శ. 2002లో జరిగిన బ్రహ్మోత్సవాలలో వేంకటాచలమాహాత్మ్య పారాయణసేవ పునరుద్ధరింపబడింది. అప్పటి నుండి ఈ సేవ శ్రీవారి బ్రహ్మోత్సవాలలో జరుగుతోంది.

క్రీ.శ. 1491కి పూర్వం దేవస్థానశాసనాలలో తిరువేంకటమాహాత్మ్యం ప్రస్తావన కనిపించకున్నను శ్రీవారి సన్నిధిలో పురాణాలు పారాయణం చేసే 'పురాణభట్టరు' అను ఉద్యోగులు ఉండెడివారు అనుటకు శాసనాధారాలు

1. Tirumala Tirupati Devasthanam Inscriptions, Vol. II, Inscriptions of Saluva Narasimha's time, page 193.
2. తి.తి.దేవస్థాన శాసన సంపుటి 5-51, 5-53, 5-71, 5-92
3. తి.తి.దేవస్థాన శాసన సంపుటి 5-53
4. తి.తి.దే. శాసనసంపుటి 5-10, పుట, 30

గలవు. 2-18 (క్రీ.శ. 18-1-1464) 5-100 (క్రీ.శ. 14-11-1547) శాసనాలు పురాణభట్టరు (పురాణ పాఠకుడు) సేవలను గురించి వారి వేతనాల గురించి తెలియజేస్తోన్నాయి. ఈ పురాణభట్టరు కౌశికపురాణం, రామాయణం, భాగవతాలతోపాటు శ్రీవేంకటేశ్వరుని మహిమలను వర్ణించిన ఆయా పురాణభాగాలను కూడా పారాయణం చేశారని భావించవచ్చు.

శ్రీనివాసమంగాపురంలో శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయించి, తాళ్ళపాక చినతిరుమలాచార్యులు (అన్నమాచార్యుల మనవడు, పెదతిరుమలాచార్యుల కుమారుడు) వేయించిన క్రీ.శ. 23-3-1540 నాటి తెలుగు శాసనంలో 'స్కాందపురాణోక్తమైన శ్రీవేంకటేశమాహాత్మ్య' ప్రస్తావన ఉంది.[1] ఇట్లు వేంకటేశమాహాత్మ్య సంబంధి కథలు వివిధ పురాణాలలో ఉన్నట్లు నిరూపించే సాహిత్య, శాసనాధారాలు ఉన్నాయి.

క్రీ.శ. 1491 నుండి తిరుమల శ్రీవారి ఆలయంలో పారాయణ గ్రంథంగా గౌరవింపబడిన శ్రీవేంకటాచల-మాహాత్మ్య గ్రంథం తాళపత్రగ్రంథరూపంలో క్రీ.శ. 1884 వరకు దేశమంతటా ప్రచారంలో ఉండేది. ఈ సంస్కృత గ్రంథానికి క్రీ.శ. 16వ శతాబ్దం ఉత్తరార్థంలో తెలుగు అనువాదాలు వెలువడ్డాయి. అనువాదకులలో తెనాలి రామకృష్ణుని అల్లుడు, బహుకావ్యకర్త లింగమకుంట రామకవి (క్రీ.శ. 1520-1580) ప్రథముడుగా ఉన్నాడు. రామకవి రచించిన శ్రీవేంకటమాహాత్మ్యం లభించలేదు. విజయనగర రాజవంశీయుడు పూసపాటి కొండరాజు (క్రీ.శ. 17 శతాబ్దం పూర్వభాగం) రచించిన వేంకటాచలమాహాత్మ్యం రెండవది. ఇదీ లభించలేదు. శ్రీవేంకటాచలమాహాత్మ్య రచనలో తాళ్ళపాక అన్నమాచార్యులు చేసినటువంటి కృషిని తెలుగులో శ్రేష్ఠలూరి వేంకటాచార్యుడు చేసాడు. ఇతడు తెనాలి రామకృష్ణకవికి, సారంగుతమ్మయకు సమకాలికుడు. వేంకటార్యుడు తిరుమల వేంకటేశ్వరుని భక్తుడు. కనుక ఆ స్వామియే భక్తునికి కలలో కనిపించి బహు పురాణోక్తసంబంధం వలన గహనమై పెనగొని ఉన్న తన కథలోని చిక్కును తీర్చి, రత్నానికి మెరుగుపెట్టినట్లు కావ్యాన్ని రచింపమని కోరాడు.[2] శ్రేష్ఠలూరి వేంకటార్యుడు (క్రీ.శ. 16వ శతాబ్దం) శ్రీనివాసుని పురాణకథలలో గల పూర్వోత్తర విరోధాలను సవరించి, సమన్వయించి 'శ్రీనివాస విలాస సేవధి' అను ఆరు ఆశ్వాసాల ద్విపద కావ్యాన్ని రచించాడు. వేంకటార్యుడు వరాహ, వామన, బ్రహ్మాండ, పద్మ, గరుడ, స్కంద, మార్కండేయ పురాణాలలోని కథలను శోధించి, కసటుదేర్చి, ప్రసిద్ధకథ సంగ్రహించి, సర్వసమాధాన సరణి దీపించే విధంగా శ్రీనివాసవిలాససేవధిని రచించాడు.[3]

**2.2. తిరుమలే అంజనాద్రి అని చెప్పటానికి గల శాసనప్రమాణాలు**

శ్రీరంగంలో ఉన్న ఒక శిలాశాసనం "శ్రీరంగనాథుని ఆలయం దురాక్రమణకు గురయిందనీ, ఆ సమయంలో

1. తి.తి. దేవస్థాన శాసనసంపుటం -4, సంఖ్య 144
2. శ్రీనివాసవిలాససేవధి -అ1-121-130 పంక్తులు
3. శ్రీనివాసవిలాససేవధి -1అ-137-144 పంక్తులు

శ్రీరంగనాథుని ఉత్సవబేరాన్ని ఆలయంనుంచి తీసుకెళ్ళారనీ, మళ్ళీ గోపణార్యుడనే విజయనగరప్రతినిధియే ఈ ఉత్సవబేరాన్ని పునఃప్రతిష్ఠాపించారనీ చెబుతోంది".

**ఆనీయానీలశృంగద్యుతిరచితజగద్రంజనాదంజనాద్రేః**
**చేంచ్యామారాధ్య కంచిత్సమయమథ నిహత్యోద్ధనుష్కాన్ తులుష్కాన్.**
**లక్ష్మీక్ష్మాభ్యాముభాభ్యాం సహ నిజనిలయేస్థాపయద్రంగనాథం**
**సమ్యగ్వర్యాం సపర్యాం కురుత నిజయశోదర్పణే గోపణార్యః**[1]

ఈ శిలాశాసనం బంధుప్రియ శకాబ్దం అనగా కటపయాది సంఖ్య ప్రకారం క్రి.శ 1371-ని చెందింది. ఈ శిలాశాసనం తిరుమలయే అంజనాద్రి అని తెలియచేస్తోంది. ఈ శిలాశాసనంలో ఉన్న శ్లోకం వేదాంతదేశికులు అనే వైష్ణవాచార్యులు వ్రాసిందని'కోయిల్ ఒళుగు' అనే శ్రీవైష్ణవ గ్రంథం తెలియచేస్తోంది.

అలాగే తిరుమల ఆలయంలో ఉన్న మరొక శాసనం శ్రీవేంకటేశ్వరస్వామి పేరుని ప్రస్తావిస్తూ

**అంజనవేఱ్పన్ నాయనార్**[2]

అని చెబుతోంది. వేఱ్పు అనగా తమిళ భాషలో 'అద్రి' అని అర్థం. అంజనవేఱ్పన్ అనగా అంజనాద్రి అని అర్థం. అంజనాద్రినాథుడు అనే పేరును తమిళభాషలో అనువాదం చేసి 'అంజనవేఱ్పన్ నాయనార్'అనడం జరిగింది. ఈ ప్రమాణంతో అంజనాద్రి తిరుమలయే అని అంజనాద్రినాథుడు శ్రీవేంకటేశ్వరుడనే అని తెలియవస్తోంది.


## ఎట్టూర్ లక్ష్మీకుమార తాతాచార్య

ఇక ఎట్టూర్ లక్ష్మీకుమార తాతాచార్య అనే మహనీయులు సామాన్యశకం 16-వ శతాబ్దికి చెందినవారు. ఆయన రచించిన "హనుమద్వింశతి" అనే స్తోత్రం కాంచీపురంలో వరదరాజస్వామివారి దేవాలయంలోనూ, అలాగే తాతాచార్యులవారు కట్టించిన ఆంజనేయస్వామివారి ఆలయంలోనూ శిలాశాసనాలుగా చెక్కారు. ఆ స్తోత్రంలో ఉన్న ఒక పద్యం -

**"శ్రీశైలపూర్ణమవతి స్మ ఘటాంబుపృష్టో**
**యః పూర్వమంజనగిరౌ స పుమానిదానీం,**
**స్థిత్వా సమీరభువి పాతి రమాకుమార-**
**తాతాంబురాశిముదితో జనమైందిరేయం.."**

అని అంజనగిరి అనగా వేంకటగిరి అని తెలుపుతోంది.

1. Epigrapia Indica, Vol. VI, page 323
2. Tirumala Tirupati Devasthanam Inscriptions, Vol. I., Early inscriptions, page 205



**హనుమద్వింశతి శాసనం**

అలాగే తిరుపతిలో దొరికిన లెక్కకు మిక్కిలిగా ఉన్న శాసనాలు తిరుపతిలో శ్రీ ఆంజనేయస్వామివారికి ఉన్న విశేషమైన ఆరాధనల గురించి వివరిస్తున్నాయి. ఇలా వాఙ్మయ–శాసన ప్రమాణాలన్నీ ముక్తకంఠంతో 'అంజనాద్రియే వేంకటాద్రి' అని చెబుతూండటం వలన ఆంజనేయస్వామి పుట్టిన చోటు తిరుమలయే అని నిర్ద్వంద్వంగా తెలియవస్తోంది.

★ ★ ★

క్రిందనుంచి జనులు, ఆకాశంలో దేవతలు సూర్యుని వైపు ఎగురుతున్న
హనుమను ఆశ్చర్యంతో చూడటం



# 11. శ్రీవైష్ణవసాహిత్యంలో తిరుమల-అంజనాద్రి

ఆచార్య చక్రవర్తి రంగనాథన్

ప్రపద్యే తం గిరిం ప్రాయః శ్రీనివాసానుకంపయా,
ఇక్షుసారస్రవంత్యేవ యన్మూర్త్యా శర్కరాయితమ్.

**శ్రీవైష్ణవసాహిత్యం - 1. శ్రీవైష్ణవసాహిత్యారంభం - ఆళ్వారులు**

శ్రియఃపతియైన శ్రీమన్నారాయణుడు భూలోకవాసులను ఉద్ధరించడానికై తన పరివారాలైన అనంత, గరుడ, విష్వక్సేనాదులను ఆయుధాభరణాదులను భూలోకంలో అవతరింపచేసాడు. ఆ విధంగా అవతరించిన వారే ఆళ్వారులుగా ప్రసిద్ధిగాంచారు. **కలౌ ఖలు భవిష్యంతి నారాయణపరాయణాః**[1] మొదలగు భాగవత శ్లోకాలు ఇక్కడ ప్రామాణికాలు. ఆళ్వారులు అంటే అగాధభగవద్భక్తి సింధువులు. వారు పన్నిద్దరు. వారిని తెలియజేసే సంగ్రహశ్లోకం పరాశరభట్టర్ వారిచే రచించబడినది.

**భూతం సరశ్చ మహదాహ్వయభట్టనాథ**
**శ్రీభక్తిసార కులశేఖరయోగివాహాన్,**
**భక్తాంఘ్రిరేణు పరకాల యతీంద్రమిశ్రాన్**
**శ్రీమత్ పరాంకుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్.**[2]

పూదత్తాళ్వార్లను, పొయ్‌గై ఆళ్వార్లను, పేయాళ్వార్లను, తిరుమొళిశై ఆళ్వార్లను, కులశేఖరాళ్వార్లను, తిరుప్పాణాళ్వార్లను, తొండరడిప్పొడి ఆళ్వార్లను, తిరుమంగై ఆళ్వార్లను, యతిశ్రేష్ఠులగు ఉడైయవరులను, శ్రీరామమిశ్రులను, శ్రీ పరాంకుశులనబడు కైంకర్య శ్రీగల నమ్మాళ్వార్లను ఎల్లప్పుడూ సేవిస్తున్నాను.

**ఈ పన్నిద్దరు ఆళ్వారులు** దేవదేవునియందు దివ్యభక్తిప్రపత్తులు కలవారై శ్రీమన్నారాయణుని యొక్క స్వరూపరూపగుణవిభవాదులను స్తుతిస్తూ అగస్త్యభాషయైన సుందరమైన తమిళభాషలో నాలుగువేల పాశురాలను (పద్యాలను) రచించారు. నాలాయిర దివ్యప్రబంధం అని ఈ గ్రంథానికి పేరు. వేదసమానమైన ఈ దివ్యప్రబంధం 108 దివ్యదేశాలలో ప్రతినిత్యం అనుసంధానింపబడుతోంది. 108 దివ్యతిరుపతులలో అర్చామూర్తిగా కొలువై ఆశ్రితులను అనుగ్రహిస్తున్న స్వామివారి దివ్యగుణానుసంధానం, దివ్యమంగళవిగ్రహవర్ణనం ఈగ్రంథంయొక్క ప్రతిపాద్యవిషయం.

విష్ణుపారమ్యాన్ని ప్రధానంగా చేసుకొని ఆళ్వారుల ముఖారవిందాల నుండివెలువడిన ఈ దివ్యప్రబంధాలే శ్రీవైష్ణవసాహిత్యానికి ఆద్యాలుగా ప్రధానాలుగా విరాజిల్లుతున్నాయి. కనుక శ్రీవైష్ణవసాహిత్యానికి ఆద్యులుగా పరిగణింపబడుతున్నవారు ద్వాదశసూరులనే ఈ పన్నిద్దరు ఆళ్వారులు.

---

1. భాగవతం - 11-5-39
2. నాలాయిర దివ్యప్రబంధం - తనియన్ - 5

శ్రీరంగం మొదలుకొని పరమపదం వరకు ఉన్నటువంటి దివ్యదేశాలు 108. అందులో ముఖ్యంగా ఈ భూలోకంలో నాలుగు దివ్యదేశాలు ప్రధానం. అవి శ్రీరంగం, తిరుమల, కాంచీపురం, తిరునారాయణపురం. ఈ నాలుగు దివ్య దేశాలను సేవించుకుంటే అన్ని దివ్య దేశాలను సేవించిన ఫలం దక్కుతుందని ఆర్యోక్తి. వీటిలో మధ్యమణిగా వెలుగొందుతున్న దివ్యక్షేత్రం తిరుమల.

**ఆళ్వారుల పాశురాలలో తిరుమల –** అగాధభగవద్భక్తిసింధువులైన పన్నిద్దరు ఆళ్వారులలో మధురకవి ఆళ్వారు, తొండరడిప్పొడి ఆళ్వారులు మినహా పదిమంది ఆళ్వారులు తిరుమల క్షేత్రవైభవాన్ని, వేంకటేశుని మహిమను అత్యద్భుతంగా కీర్తించారు. వేద–పురాణ–ఆగమాదులలో ప్రస్తుతించిన శ్రీవేంకటేశవైభవం హృద్యంగా మనోజ్ఞంగా ఇందులో వర్ణింపబడినవిషయం వాచామగోచరం.

**తిరుమలపాశురాలు –** ఆళ్వారులచేత తిరుమలేశుని విషయంగా తిరుమల క్షేత్రవైభవప్రతిపాదకంగా ప్రస్తుతించబడిన పాశురాల వివరణ –

| | **ఆళ్వారులు** | | **వ్రాసిన పాశురాల సంఖ్య** |
|---|---|---|---|
| 1. | పొయ్గై ఆళ్వారులు | – | 10 |
| 2. | భూదత్తాళ్వారు | – | 11 |
| 3. | పేయాళ్వారు | – | 19 |
| 4. | తిరుమళిశై ఆళ్వారు | – | 16 |
| 5. | నమ్మాళ్వారు | – | 48 |
| 6. | కులశేఖరాళ్వారు | – | 11 |
| 7. | పెరియాళ్వారు | – | 07 |
| 8. | గోదాదేవి | – | 16 |
| 9. | తిరుప్పాణాళ్వారు | – | 02 |
| 10. | తిరుమంగై ఆళ్వారు | – | 66 |
| | మొత్తం | – | 207 |

పండితుల మధ్య 200 లేక 207 అనే పాశురాల సంఖ్యాభేదం కనిపిస్తుంటుంది. పాశురాలన్నీ శబ్దమాధుర్యాన్ని, అర్థగాంభీర్యాన్ని చక్కగా కలిగి ఉన్నాయి. అనుసంధానించే సమయంలో అనుభవైకవేద్యాలు ఈ పాశురాలు. ఇక ఆళ్వారుల ప్రబంధాలనుండి శ్రీవేంకటేశుని స్తుతించే పాశురాలను పరిశీలిద్దాం.

**1. పొయ్గై ఆళ్వారులు – సరోయోగి – దివ్యప్రబంధం పేరు – ముదల్ తిరువందాది**

మర్యాదాపురుషోత్తముడైన శ్రీరామభద్రుడు కూడ ఈ తిరుమలలో నివసించినట్లు ఈ ఆళ్వారులు స్తుతిస్తున్నారు. సీతాదేవికొరకు మాయామృగమైన మారీచుని వెంటబడి బాణాన్ని సంధించి, అతన్ని సంహరించిన రామభద్రుడు నిత్యవాసం చేసే పర్వతం కనుక ఈ క్షేత్రానికి స్త్రీలు సైతం వచ్చి ఆశ్రయించవచ్చని ఈ పాశురం ద్వారా తెలియచేస్తున్నారు.

**పడైయారుం వాట్కణ్ణార్............ మాన్ మాయ ఎయ్దాన్ వరై**[1]

ఎటువంటి తత్త్వజ్ఞానం లేనటువంటి స్త్రీలు సైతం సత్త్వోత్తరకాలం అయిన ద్వాదశతిథిలో వాడని పూవులతో కూర్చిన పూమాలికలను శ్రీవేంకటేశ్వరునికి అర్పించి తదనంతరం వారు సమర్పించిన ధూపంవల్ల ఆకాశంలో అక్కడక్కడ ప్రకాశించే నక్షత్రాలు మరుగున పడేటట్లున్న పరమభోగ్యం అయినది తిరుమలే. పూర్వం మారీచుడనే మాయావి నశించేటట్లు బాణాన్ని సంధించి, విడచిన శ్రీరాముడు అభిమానించి, సంతోషంతో నిత్యవాసం చేస్తున్న దివ్యదేశం ఇది అని పాశుర తాత్పర్యం.

**2. పూదత్తాళ్వారులు - భూతయోగి- దివ్యప్రబంధం పేరు - ఇరండాం తిరువందాది.**

శ్రీవేంకటేశ్వరుడే పర–వ్యూహ–విభవ–అంతర్యామి–అర్చాస్వరూపుడు.

**మనత్తుళ్ళాన్ వేంగడత్తాన్.............మావాయ్ పిళందమగన్.**[2]

మనత్తుళ్ళాన్ – అని అంతర్యామిరూపం మా కడలాన్ అని వ్యూహరూపం నినైప్పరియనీళ్ అరంగత్తుళ్ళాన్ అని అర్చారూపం, దేవాదిదేవన్ అని పరరూపం, మావాయ్ పిళందమగన్ అని విభవావతారం చెప్పబడుతుంది.

**తిరుమలలో అనేకాలైన వానరుల సంచారం - వానరుల భక్తి ఇక్కడ నిరూపించబడుతోంది.**

**పోద అతిన్దు వానరంగళ్.......... పేరాయ్న్దు**[3]

తన మనస్సును ఉద్దేశించి ఆళ్వారులు బోధిస్తున్నారు. "ఓ మనసా ! తిరుమలలోని పశుపక్ష్యాదులు (తిర్యక్కులు) సైతం భగవానునికి కైంకర్యం చేస్తూ తరిస్తున్నాయని నీవు ఉదాసీనంగా ఉండకుండా స్వామి కైంకర్యానికి సన్నద్ధం కమ్ము" అని పాశుర తాత్పర్యం.

"ఓ మనసా! తిరుమలకొండపై ఉండే వానరాలు కూడా బ్రహ్మముహూర్తాన్ని గుర్తిస్తున్నాయి. వెంటనే పూలతో శోభిల్లే కొండవాగులలోనికి వెళ్ళి అక్కడ పుష్పించిన పూలను కోసి తీసుకుని వచ్చి భగవంతుడిని పూజిస్తున్నాయి. నీవు కూడ వెళ్ళి స్వామిని స్తుతించు. శ్రీవారి తిరునామాలను కీర్తించు. నీలమణివంటి విగ్రహాన్ని కల శ్రీవేంకటేశ్వరస్వామి యొక్క పూలవంటి శ్రీచరణాలను పుష్పాలతో అలంకరించు" అని ఉపదేశిస్తున్నారు.

**3. పేయాళ్వార్ - మహదాహ్వాయ- దివ్యప్రబంధం పేరు- మూన్దాం తిరువందాది.**

ఏనుగులు సైతం శ్రీవారికి కైంకర్యం చేస్తూ తరిస్తున్నాయి తిరుమలలో ఎంతో చమత్కారంగా వాటి యొక్క కైంకర్యవిధానాన్ని ఈ పాశురంలో వర్ణిస్తున్నారు.

**పుగుమదత్తాల్ వాయ్................వణంగుం కళిఱు**[4]

ఏనుగులకు మదం పట్టడం సహజమే. ఆ మదజలం శిరస్సునుండి, గండస్థలాలనుండి నోటిలో పడుతుంటే ఆ జలంతో నోటిని శుద్ధి చేసుకొంటున్నాయి అనగా ఆచమనం చేస్తున్నాయి. అలాగే పై నుండి క్రిందకు ప్రవహించే కొండవాగులవలె కారుతున్న మదజలంతో కాళ్ళను కడుక్కొని, తరువాత బాగా మత్తును కల్గించే తేనెతో నిండి

1. ముదల్ తిరువందాది - 82
2. ఇరండాం తిరువందాది - 28
3. ఇరండాం తిరువందాది - 72
4. మున్దాం తిరువందాది - 7

ఉండే పూవును తన తొండంతో తీసుకొని వచ్చి ఏనుగు మహాబలశాలి అయిన శ్రీనివాసుని భక్తితో సేవించి నమస్కరిస్తుంది. ఇలా పశుపక్ష్యాదులు సైతం తిరుమలయొక్క పవిత్రతాప్రభావం వల్ల భగవానునిపై భక్తి కల్గి, ఆ స్వామిని ఆరాధించి ధన్యజీవులవుతున్నాయని ఈ పాశురార్థం.

**4. తిరుమళిశై ఆళ్వారు - భక్తిసారులు - నాన్ముగన్ తిరువందాది**

శ్రీవేంకటాచలం అందరికీ ఆశ్రయస్థానంగా వెలగొందుతోంది.

**నన్ మణి వణ్ణనూర్ .......... వీడుముడై వేంగడమ్.**[1]

శరభమృగాలను, పరాక్రమాన్ని కలిగిన సింహాలను, బంగారాన్ని, మణులను, ముత్యాలను, నిండుగా పూచిన వృక్షాలను, పలురత్నాలను, నీటిప్రవాహాలతో నిండిన అరణ్యాలను, వానరాలను, బోయవాళ్ళను కల్గిన వేంకటాచలమే ఇంద్రనీల విగ్రహుడైన భగవంతుడు నిత్యవాసం చేసే క్షేత్రం" అని పాశురార్థం.

**5. నమ్మాళ్వార్-పరాంకుశులు- 4 ప్రబంధాలు- నాలుగు వేద సారభూతాలు**

తిరువాయ్ మొళి అనే దివ్యప్రబంధంలో 1. ఒళివిల్ కాలం 2. ఉలగముండ పెరువాయా అనే రెండు దశకాలు శ్రీవేంకటేశుని వైభవాన్ని తెలియచేస్తున్నాయి.

అందులో ఒక పాశురం **వేంకడంగళ్..........అదుశుమన్దార్ కట్కే.**[2]

భగవంతుడికి ఏ ఆటంకం లేకుండా కైంకర్యాన్ని చేసే ఉపాయం ఏది అంటే శ్రీవేంకటాచలంలో నెలకొని ఉండే శ్రీనివాసునికి "నమః" అని అనడమే. ఇది పరమసులభమయిన ఉపాయం. దీనిని ప్రతి ఒక్కరూ చేయవచ్చు. ఇది మన స్వరూపానుగుణం కూడా. "నమః" అని పలికినంతనే, దీనిని సర్వేశ్వరుడు గొప్పగా భావించి, మన పూర్వకర్మలను, ఆగామికర్మలను సమూలంగా నశింపచేస్తాడు. ఇది తథ్యం అని పాశురార్థం.

**అగలగిల్లేన్................ అమర్ న్దు పుగున్దేనే.**[3]

మహాలక్ష్మీవిశిష్టుడైన శ్రీనివాసునియందు పరిపూర్ణశరణాగతిని తెలియచేసే పాశురం. ఇలాగే తిరురువిత్తం, పెరియతిరువందాది ప్రబంధాలలో తిరువేంగడమహిమ తెలియచేయబడింది.

**6. కులశేఖరాళ్వారులు-పెరుమాళ్ తిరుమొళి -** అనే దివ్యప్రబంధంలో మొత్తం పదకొండు పాశురాలతో స్వామిని కీర్తించారు. ఈనాడు మనమందరం కూడ కులశేఖరప్పడి వరకు వెళ్ళి ముఖ్యులకు ఉద్దేశించిన దర్శనం చేసుకొని వస్తున్నామే, ఆ గర్భాలయపు గడపకు "కులశేఖరప్పడి" అనే పేరు ఈ ఆళ్వారుల ప్రార్థనవలననే వచ్చింది. ఇది ఏ పురాణాలలోను కనిపించదు.

**శెడియాయవల్ విన్రైగళ్ ........... పవళవాయ్ కాణ్బేనే.**[4]

అనాదికాలంగా ఆర్జించిన పాపాలను, తత్సంబధాలను ఛేదించి తీర్చేవాడవై తిరుమలలో వేంచేసి ఉండే ఓ స్వామీ!

---

1. నాన్ముగన్ తిరువందాది - 47
2. తిరువాయ్ మొళి-3-3-6
3. తిరువాయ్ మొళి - 6-10-10
4. పెరుమాళ్ తిరుమొళి -4-9)

నీ భక్తులు, దేవతలు, దేవకన్యకలు కలిసి సంచరించేటట్లు నీ దివ్యసన్నిధి వాకిటిలో అందరూ కాలితో తొక్కే గడపగా పడి ఉండి పగడం వంటి పరమభోగ్యం అయిన నీ అధరోష్ఠాన్ని ఎల్లప్పుడూ సేవించే భాగ్యాన్ని కలవాడిని కావాలి అని పాశురార్థం.

**7. పెరియాళ్వార్లు- శ్రీవిష్ణుచిత్తః - పెరియాళ్వార్ తిరుమొళి**

**శెన్నియోంగు..... ఎన్ తిరుక్కుఱిప్పే.**[1]

ఆకాశం అంత ఎత్తున ఉన్నతంగా ఉండే శిఖరాలను గల చల్లనైన తిరుమలగిరుల్లో వేంచేసి ఉండే స్వామియొక్క అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నారు.

**8. ఆండాళ్-గోదాదేవి- నాచ్చియార్ తిరుమొళి**

**తైయొరు తింగళుం - వేంగడవర్కు ఎన్నైవిదిక్కిత్తియే**[2]

ఓ మన్మథా! నన్ను శ్రీవేంకటేశ్వరస్వామికి కైంకర్యం చేసేటట్టు సహాయం చెయ్యి.

**9. తిరుప్పాణాళ్వార్లు** - రెండు పాశురాలలో తిరువేంగడముడైయాన్లను కీర్తించారు.

మొదటి పాశురంలో- **"విరైయార్ పొళిల్ వేంగడవన్,** అని మూడవపాశురంలో **మన్దిపాయ్ వడవేజ్గడ-మామలై**[3] అనే ఈ తిరుమలగిరుల్లో ఎల్లప్పుడూ వేలాది కోతులు ఇక్కడ ఆటలాడుకుంటూ తరిస్తున్నాయని పాశురార్థం.

**10. తిరుమంగై ఆళ్వారులు-పరకాలః- 6 దివ్యప్రబంధాలు**

**పేశుమిన్ తిరునామం ............... తిరువేంగడం అడైనెంజమే.**[4]

"ఓ మనసా! అష్టాక్షరీమహామంత్రాన్ని అనుసంధానం చేస్తూ, అన్ని లోకాలకు తిలకం వంటిదిగా ప్రకాశించేదైన తిరుమలను ఆశ్రయించు." ఇలా ఆళ్వారుల ప్రబంధాలలో తిరుమల క్షేత్రవైభవం సంగ్రహంగా ఇక్కడ నిరూపించబడింది.

**ఆచార్యుల స్తోత్రప్రబంధాలలో తిరుమల**

**తిరువరంగత్తముదనార్ - శ్రీరంగామృతకవి- ఇరామానుశనూత్తందాది 1. నిన్రవణ్ కీర్తియుం (76) 2. ఇరుప్పిడం వైగున్దం (106)**

**శ్రీవేంకటనాథులు - శ్రీవేదాంతదేశికులు - అధికారసంగ్రహం కణ్ణనడియినై యెమక్కు** 43వ పాశురం.

---

1. పెరియాళ్వార్ తిరుమొళి - 5-4-1
2. నాచ్చియార్ తిరుమొళి - 1-1
3. అమలనాదిపిరాన్ - 1,3
4. పెరియ తిరుమొళి - 1-8-9

ఇలా ఆళ్వారాచార్యుల దివ్యప్రబంధాలలో తిరుమలక్షేత్రప్రాశస్త్యం, తిరుమల క్షేత్ర రమణీయకత, తిరుమల పశుపక్ష్యాదులకు సైతం నచ్చినస్థలం, తిరుమలేశుని అపారకరుణ మొదలైన విషయవిశేషాలు మనకు దృష్టిగోచరమవుతున్నాయి. సాక్షాత్తు భగవదాజ్ఞతో భగవదంశంతో అవతరించిన ఆళ్వారుల దివ్యప్రబంధాలు శ్రీవేంకటాచలప్రాశస్త్యాన్ని కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తున్నాయంటే ఇవన్నీ ఆ స్వామి మహిమలు, లీలలే కదా.

**ఆళ్వారుల పాశురాలలో అంజనీసుతుడు**

| | ప్రబంధం పేరు | కర్త | పాశురసంఖ్య |
|---|---|---|---|
| 1. | పెరుమాళ్ తిరుమొళి | కులశేఖరాళ్వారు | తనమరువు-10-6 |
| 2. | ,, | ,, | తిల్లైనగర్ -10-11 |
| 3. | పెరియతిరుమొళి | తిరుమంగై ఆళ్వారు | మున్నీర్ తూదు 2-2-3 |
| 4. | ,, | ,, | వాదమామగన్-5-8-2 |
| 5. | ,, | ,, | ఓదమాక్కదలై-10-2-6 |
| 6. | ,, | ,, | ఎమ్బిరానే- 10-3-2 |
| 7. | ,, | ,, | మాత్తమావది-10-3-7 |
| 8. | తిరుక్కుఱుం న్దాన్డగం | ,, | మునొపొలావి-15 |
| 9. | పెరియాళ్వార్ తిరుమొళి | పెరియాళ్వార్ | పడంగళ్ - 3-5-7 |
| 10 | ,, | ,, | తిక్కునిఱై - 3-10-10 |
| 11 | ,, | ,, | వారారుం - 3-10-10 |
| 12 | ,, | ,, | వెళ్ళైవిళిశంగు -4-1-7 |

మనకు మొత్తం 12 పాశురాలలో మారుతి అని, హనుమాన్ అనే పేర్లతో అంజనీసుతునియొక్క ప్రస్తావం కనిపిస్తున్నది. కొంతమంది విమర్శకులు ఆంజనేయస్వామి సీతాదేవితో చేసిన సంభాషణరూపమైన 11 పాశురాలు కూడ మారుతికి చెందినవే అని, అలాగే రామునిసన్నిధిలో లంకలో ఏమేమి జరిగాయి అని విన్నవించే 11 పాశురాలు కూడ హనుమకి సంబంధించినవే అని లెక్కించి దాదాపు34 పాశురాలుగా నిర్ధారించడం జరిగింది.

**ఆచార్యుల స్తోత్రాలలో- వేంకటాచలం- అంజనాద్రి**

**భగవద్రామానుజాచార్యులు** - తొమ్మిది గ్రంథాలు

**శ్రీభాష్యం- మంగళశ్లోకం**

**అఖిలభువనజన్మస్థేమభంగాదిలీలే, వినతవివిధభూతవ్రాతరక్షైకదీక్షే,**

**శ్రుతిశిరసి విదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే, భవతు మమ పరస్మిన్ శేముషీ భక్తిరూపా.**

1. తిరుమలక్షేత్రవైభవానికి ప్రధానకారణభూతులు శ్రీభాష్యకారులవారు వేదార్థసంగ్రహం అనే గ్రంథాన్ని తిరుమలక్షేత్రంలో బేడి ఆంజనేయస్వామిసన్నిధానంలో రచించినట్టు ఆర్యోక్తి.

2. ప్రసిద్ధ వ్యాఖ్యాతలు శ్రీరంగరామానుజమునులు అనేక ఉపనిషత్తులకు భాష్యాన్ని రచించారు. అందులో కఠోపనిషత్తుకి భాష్యాన్ని వ్రాస్తూ, మంగళ శ్లోకంగా తిరుమల శ్రీనివాసుని అంజనాద్రినాథునిగా కీర్తించారు.

**అతసీగుచ్ఛసచ్ఛాయమంచితోరఃస్థలం శ్రియా,**
**అంజనాచలశృంగారమంజలిర్మమ గాహతాం.**[1]

నల్లని అవిసెపూవు వంటి కాంతితో లక్ష్మీదేవిచేత భూషితమైన వక్షఃస్థలంలో విరాజిల్లుతున్న అంజనాద్రికి అలంకారరూపంగా ప్రకాశిస్తున్న దేవదేవుడు నా అంజలిని స్వీకరించుగాక! అని ఈ శ్లోకం యొక్క భావం.

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని ఘంటాంశంగా అవతరించిన మహనీయులు శ్రీవేదాంతదేశికులు. క్రీ.శ. 1268–1369 మధ్య కాలంలో ఒక వెలుగొందిన కవితార్కికసింహులు 120కి పైగా గ్రంథరచన గావించారు. వారి ఖండకావ్యమైన **"హంససందేశంలో"** తిరుమలను అంజనాద్రిగా అభివర్ణించారు.

**అగ్రే భావీ సపది నయనే రంజయన్ అంజనాద్రిః**[2]

"ఓ హంసా! విష్ణువుయొక్క వాసస్థానమవడం చేత, భూమిని భరించి రత్నాలను ధరించడంచేతనూ ఈ గిరి "శేషుడా ?" అని జనులు సంశయించిన ఈ పర్వతం పైన కదలాడే మేఘాలు సర్పం విడిచిన కుబుసాన్ని పోలి ఉంటాయి. అటువంటి శ్రీనివాసుని అంజనాద్రిపర్వతం నీ కంటికి ఆనందాన్ని కలిగిస్తుంది.

అభినవదేశికులుగా ప్రసిద్ధిపొందిన ఉత్తమూర్ వీరరాఘవాచార్యస్వామివారు ఈ వాక్యానికి వ్యాఖ్యానం వ్రాస్తూ– "ఓ హంసా! హనుమంతుని తల్లి అంజనాదేవి, ఈ పర్వతంలో తపస్సు చేసింది కనుక ఈ పర్వతానికి అంజనాద్రి అని పేరు వచ్చింది. హనుమ నీకు అన్నలాంటివాడు, అతని తల్లి అంజన నీకు తల్లియే. కనుక తల్లి ఇల్లైన అంజనాద్రికి నీవు వెళ్లడం నీకు ఆనందదాయకమే" అని వచించారు.

**సంకల్పసూర్యోదయం– నాటకం**

శ్రీవేదాంతదేశికుల "సంకల్పసూర్యోదయం" అనే నాటకంలో ----
**అద్యత్వే హనుమత్సమేన గురుణా ప్రఖ్యాపితార్థః పుమాన్**[3]
అని సాక్షాత్తు హనుమంతుడిని ఒక గొప్ప ఆచార్యుడిగానే కొనియాడారు.

**దయాశతకం– స్తోత్రం**

శ్రీవేదాంతదేశికుల వారి 28 స్తోత్రాలలో కలియుగ ప్రత్యక్షమైన శ్రీవేంకటేశ్వరుని దయాగుణాన్ని ఒక దయాదేవిగా నిరూపిస్తూ 108 శ్లోకాలలో పది రకాలైన ఛందస్సులతో ఒక అద్భుతమైన స్తోత్రం విరాజిల్లుతోంది,

---

1. కఠోపనిషత్ – రామానుజభాష్యం – మంగళశ్లోకం
2. హంససందేశం –21
3. సంకల్పసూర్యోదయం –1–71

అదియే దయాశతకం. దయాగుణం లేకపోతే మిగతా ఎన్ని గుణాలున్నా కూడా భగవంతునియందు శోభించవు. దయానాథుడు కనుక వేలకొలది భక్తజనులు ప్రతినిత్యం శ్రీవేంకటేశుడిని సేవించుకొని వెళ్తున్నారు. ప్రపత్తి సిద్ధాంతాన్ని ప్రధానంగా చేసుకొని ఈ స్తోత్రంలో అంజనాద్రి ప్రస్తావన కనిపిస్తుంది.

**అకించననిధిం సూతిమ్ అపవర్గత్రివర్గయోః**
**అంజనాద్రీశ్వరదయామ్ అభిష్టౌమి నిరంజనామ్.**[1]

"అకారవాచ్యుడైన భగవంతుడు అంజనాద్రిలో వేంచేసి అందరినీ అనుగ్రహిస్తున్నాడు. అకించనులకు నిధిగా ఉన్నట్టి, మోక్షానికి ధర్మార్థకామాలకు ఉత్పత్తికారణంగాను, దోషం లేకుండాను ఉన్న అంజనాపర్వతానికి అధిపతి అయిన శ్రీవేంకటేశుని దయను స్తోత్రం చేస్తున్నాను." అలాగే ఇంకొక చోట –

**"అంజనగిరినాథరంజనీ భవతి"**[2] అని ప్రస్తుతించారు.

"ఓ దయాదేవీ! అంజనపర్వతానికి అధిపతియైన శ్రీనివాసుని గుణచేష్టితాలచే రంజింపచేస్తున్న నీవు ఎన్నో పాపాలచే మూర్ఛితుడైన నన్ను ఉజ్జీవింపచేయి అని ప్రార్థిస్తున్నాను." వారే ఇంకొకచోట

**"మృతసంజీవనమంజనాచలేందోః"**[3] అని ప్రస్తుతించారు.

ఇదొక అద్భుతమైన కల్పన. "ఓ దయాదేవీ! అంజనపర్వతమనే తిరుమలయందు చంద్రుడిగా ప్రకాశిస్తున్న మరణించినవారిని సంజీవింపచేసే శ్రీనివాసునియొక్క దివ్యమంగళవిగ్రహాన్ని నీయొక్క అమృతాంశంగా తెలుసుకొంటున్నాను".

**"నిత్యాపూర్వం నిధిమివ దయే! నిర్విశంత్యంజనాద్రౌ"**[4]

అని దయాశతకంలో 44 వ శ్లోకంలో అంజనాద్రి ప్రస్తావన కనిపిస్తోంది. "అమ్మా! దయాదేవీ! సర్వకాలాలలో అపూర్వంగా ఉన్నట్టి ఆ పరమాత్మయొక్క దివ్యాత్మస్వరూపాన్ని నీ అంగీకారంవలన ఈ ప్రకృతి మండలమందే భాగ్యవంతులు నిధి వలె అంజనపర్వతమనబడే తిరుమలలో ఆనందంగా అనుభవిస్తున్నారు."

**అశేషమవిశేషతః త్రిజగత్ అంజనాద్రీశితుః**[5]

త్రివిక్రమావతారంలో దయాదేవి చేసిన మహోపకారాన్ని వర్ణిస్తూ, "అమ్మా! దయాదేవీ! అంజనాద్రిపర్వతానికి అధిపతియైన వేంకటేశునియొక్క పాదారవిందాలచే చరాచరరూపమైన త్రిలోకాలను నిశ్శేషంగా తారతమ్యం లేక ముద్రింపబడిందిగా చేసావు కదా!

ఇలా శ్రీవేదాంతదేశికులవారి స్తోత్రంలో ఐదుసార్లు అంజనాద్రి ప్రస్తావన స్పష్టంగా కనిపిస్తుండడంచేత తిరుమలక్షేత్రమే అంజనాద్రిగా ప్రసిద్ధి చెందిందని నిర్మత్సరులు గ్రహించగలరు.

---

1. దయాశతకం –10
2. దయాశతకం – 12
3. దయాశతకం – 22
4. దయాశతకం –44
5. దయాశతకం –85

**విశ్వగుణాదర్శచంపూ- వేంకటాధ్వరి- వేంకటగిరివర్ణనం**

ప్రసిద్ధ విద్వత్కవి వేంకటాధ్వరి వారి కావ్యమైన "విశ్వగుణాదర్శచంపూ"లో వేంకటగిరివర్ణనం అనే ప్రకరణంలో దాదాపు 16 శ్లోకాలద్వారా తిరుమలక్షేత్రాన్ని క్షేత్రాధీశుణ్ణి అత్యంతమనోహరంగా వర్ణించారు. అందులో-

**కిమప్యుపాదాయ దిశన్నభీష్టం కృత్స్నం జనేభ్యః పతిరంజనాద్రేః**[1]

అంజనపర్వతానికి ప్రభువైన శ్రీశ్రీనివాసుడు భక్తులనుండి కొద్దిగా తీసుకొని, వారికి అమితమైన అభీష్టసిద్ధిని కలిగిస్తున్నాడుని కుచేలుని దగ్గర కొద్దిగా తీసుకొని కృష్ణుడు కుచేలుడిని కోటీశ్వరుడిగా చేసినట్లు కలియుగప్రత్యక్షదైవం భక్తుల కొంగుబంగారంగా వెలిగిపోతున్నాడని దీని భావం.


అలాగే ప్రతివాది భయంకరం అణ్ణన్ స్వామి అంజనగిరినాథస్తోత్రం ఏడూర్ లక్ష్మీకుమార్ తాతాచార్యస్వామి వారి "హనుమద్వింశతి" మొదలైన స్తోత్రాలలో అంజనగిరి సాక్షాత్తు పురాణప్రసిద్ధమైన శేషపర్వతాలలోనే వెలసియుందని శ్రీవైష్ణవసాహిత్యంలో ఆచార్యసార్వభౌములు సుస్పష్టంగా ప్రామాణికంగా సభక్తికంగా సమర్పించారు. కనుక తిరుమలక్షేత్రమే అంజనాద్రి అని నిరూపితమైంది.

**ప్రశమితకలిదోషాం ప్రాజ్యభోగానుబంధాం**
**సముదితగుణజాతాం సమ్యగాచారయుక్తాం,**
**శ్రితజనబహుమాన్యాం శ్రేయసీం వేంకటాద్రౌ**
**శ్రియముపచిను నిత్యం శ్రీనివాస! త్వమేవ.**

★ ★ ★

1. విశ్వగుణాదర్శచంపూ - 199

## శ్రీరాముని కొలువులో అగస్త్యముని



# 12. సప్తగిరులలో అంజనాద్రి ప్రాముఖ్యం

**- అర్చకం రామకృష్ణ దీక్షితులు**

**శ్రీవేంకటాచలాధీశం శ్రియాధ్యాసితవక్షసం,**
**శ్రితచేతనమందారం శ్రీనివాసమహం భజే.**

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, వేదవేద్యుడు, శ్రీ శ్రీనివాసభగవానుడు స్వయంవ్యక్తంగా అవతరించిన పవిత్ర పుణ్యధామం తిరుమల దివ్యక్షేత్రం. శేషునికి ప్రతీకైన శేషాచలపర్వత అడవులలో శిరోభాగంలో, పవిత్రమైన తిరుమల కొండలు కొలువై ఉన్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని భక్తులు ఆర్తిగా **'ఏడుకొండల వాడా! వేంకటరమణా! గోవిందా! గోవిందా'** అని పిలుస్తూ ఉంటారు. సామాన్యులు ఏడుకొండలవాడిగా కీర్తిస్తే, మాన్యులు, అర్చకులు శ్రీవారిని 'సప్తాద్రీశుడు' అని కీర్తిస్తారు. తిరుమల శ్రీవారికి అనాది కాలంనుండి శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర విధిగా, సమస్త ఆరాధనలు జరుపబడుతున్నాయి. ఆలయంలో నిత్యం జరిగే వివిధ కైంకర్యాల సమయాలలోనూ, విశేషసందర్భాలలో జరిగే హోమక్రతువులలోనూ,

**సప్తాద్రీశాయ విద్మహే వేంకటేశాయ ధీమహి। తన్నః శ్రీనివాసః ప్రచోదయాత్ ॥** అని శ్రీనివాస గాయత్రి మంత్రంతో పూజిస్తారు. అలాగే వైఖానస ఆగమం ప్రకారం ప్రతి దేవతని చతుర్నామాలతో అర్చిస్తాం. అలా శ్రీవారి చతుర్నామాలు వేంకటేశ, భక్తవత్సల, సప్తాద్రీశ, శ్రీనివాస అని పేర్కోబడ్డాయి. అంటే వేద ప్రోక్తాలైన ఆగమాలలో సప్తాద్రీశుడిగా స్తుతింపబడిన శ్రీనివాసుడు, భక్తజన బాహుళ్యంలో ఏడుకొండలవాడిగా పిలువబడుతున్నాడు. దీనిని బట్టి, ప్రాచీనకాలం నుండి కూడా, తిరుమల కొండలు ఏడుకొండలతో కూడి ఉన్నవనే విషయం తెలుస్తోంది. మరి ఈ ఏడుకొండలు ఏవి ? అనే విషయం పరిశీలిద్దాం!

**శ్రీశేషశైల గరుడాచల వేంకటాద్రి నారాయణాద్రి వృషభాద్రి వృషాద్రి ముఖ్యాం,**
**ఆఖ్యాం త్వదీయ వసతేరనిశం వదంతి శ్రీ వేంకటాచలపతే! తవ సుప్రభాతమ్.**[1]

అని ప్రతినిత్యం స్వామివారిని సుప్రభాత సేవలో స్తుతిస్తారు. ఈ శ్లోకంలో శ్రీశైలం, శేషశైలం, గరుడాద్రి, వేంకటాద్రి, నారాయణాద్రి, వృషభాద్రి, వృషాద్రి అనే ఏడు పేర్లు, తిరుమల కొండలను ప్రస్తావిస్తాయి. ఇందులో మచ్చుకు కొన్ని పేర్లు మాత్రమే చెప్పబడ్డాయి. ఇంకా చాలాపేర్లు ఉన్నాయి అని సుప్రభాతం రచించిన, 14వ శతాబ్దానికి చెందిన శ్రీమాన్ ప్రతివాది భయంకర అణ్ణన్ స్వామి వారు తెలియజేసారు. అయితే సప్తగిరులలో అంజనాద్రి ప్రాముఖ్యాన్ని గుర్తెరిగిన అణ్ణన్ స్వామి, అంజనశైల ప్రాముఖ్యాన్ని చాటి చెప్పే విధంగా ప్రత్యేకంగా 'అంజనశైలనాథ స్తోత్రం'లో[2] శ్రీవారిని స్తుతించారు. **'వాదిభీతికరార్యేణ రచితా---'** అని ఈ స్తోత్రం చివర్లో తన పేరును పేర్కొన్నారు.

తిరుమల గురించి, శ్రీ శ్రీనివాస భగవానుడి గురించి తెలుసుకోవాలంటే మనకున్న ప్రధాన ఆధారాలలో,

1. శ్రీవేంకటేశకావ్యకలాపః - పుట 5
2. శ్రీవేంకటేశకావ్యకలాపః - పుట 49

18 పురాణాలలో, 12 పురాణాలనుండి గ్రహించబడిన శ్రీ వేంకటాచలమాహాత్మ్యం ప్రధానమైనది. ఇదొక సంకలన గ్రంథం. ఇది మొట్టమొదటిసారిగా, సామన్య శకం 1491లో శ్రీవారి ఆలయ వైఖానస అర్చకులు, శ్రీమాన్ పసిండి వేంకటత్తురైవార్ వారి ద్వారా తాళపత్రాలలో రచింపబడి, అప్పట్లో ప్రతినిత్యం శ్రీనివాసుని ప్రీతికై, శ్రీవారి కొలువు సేవలో పారాయణం చేయబడేదని ఆలయ శాసనాలు పేర్కొంటున్నాయి.

శ్రీ వేంకటాచలమాహాత్మ్యం ప్రకారం, తిరుమల కొండ సుమారు 21 పేర్లతో పిలువబడేదని తెలుస్తోంది. భవిష్యోత్తర పురాణం,

**కృతే వృషాద్రిం వక్ష్యంతి త్రేతాయాం అంజనాచలం,**
**ద్వాపరే శేషశైలేతి కలౌ శ్రీ వేంకటాచలమ్.**[1]

అని వర్ణించటం వలన, ఈ ఏడుకొండలు శేషాద్రి, వేంకటాద్రి, నారాయణాద్రి, గరుడాద్రి, వృషాద్రి, వృషభాద్రి, అంజనాద్రి అని స్పష్టమౌతున్నాయి. ఇందులో అంజనాద్రి, అంజనశైలం, అంజనాచల పర్వతంగా ప్రసిద్ధి చెందిన పర్వతం, త్రేతాయుగంలో శ్రీరామభక్తుడైన ఆంజనేయుని జన్మస్థలంగా కీర్తించబడింది.

ఆంజనేయుని గురించి తలుచుకోగానే

**గోష్పదీకృత వారాశిం మశకీకృతరాక్షసం,**
**రామాయణ మహామాలారత్నం వందే అనిలాత్మజమ్.**

అనే ఈ శ్లోకం జ్ఞప్తికి వస్తోంది. మహాసముద్రాలను గోవు అడుగుజాడ దాటినంత తేలికగా దాటినవాడూ, రాక్షసయోధులను దోమలను చంపినంత తేలికగా జయించినవాడూ, రామాయణకథ అనే మాలలో మణిలా ప్రకాశించేవాడూ అయిన హనుమంతుడికి నమస్కరిస్తున్నాను.

రామాయణ మహామాలకి రత్నం లాంటి వాడు హనుమ అని ఈ శ్లోకం చెప్తోంది. మాలమధ్యలో రత్నం ప్రకాశిస్తుంది కాబట్టి, ఉత్తరకాండతో కలిపి రామాయణం మొత్తం ఏడు కాండలు. హనుమ ప్రస్తావన తొలిగా కిష్కింధకాండలో కనిపిస్తుంది. కిష్కింధ నాలుగవ కాండ. దీనికి ముందు బాల, అయోధ్య, అరణ్య కాండలు, తర్వాత సుందర, యుద్ధ, ఉత్తర కాండలున్నాయి. కిష్కింధకాండ మధ్యలో ఉన్నందున హనుమ రామాయణ మహామాలలో రత్నం లాంటి వాడు.

ఈ శ్లోకం గురించి వినగానే దీనికి సంబంధించిన చక్కటి కథ ఒకటి గుర్తుకొస్తోంది. ఒకసారి హనుమ తనకు రామావతారంలో కలిగిన రామాయణ మహామాలారత్నం అనే బిరుదుకి పొంగిపోయి కొంత గర్వపడతాడు. దానిని కనిబెట్టిన శ్రీ రామచంద్రమూర్తి, హనుమని పరీక్షించదలిచాడు.

**అనేక రామావతారేషు తేషు ముద్రికాః,**
**చతుర్ముఖ ప్రార్థనయా సమర్పితాః.**[2]

అని హనుమకి పెట్టిన పరీక్షను ఈ శ్లోకం తెలియజేస్తోంది. 1950వ దశకంలో, సుమారు 40 ఏండ్ల

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (భవిష్యోత్తరపురాణాంతర్గతం -1-36) ద్వితీయభాగం, పుట - 263, తి.తి.దే. ప్రచురణ
2. శ్రీనివాస భక్తవిజయము, రొంపిచర్ల పార్థసారథి భట్టచార్యులు, తి.తి.దే. 1957-1958 బులెటిన్, పుట 123.

పాటూ, తి.తి.దేవస్థానంలో ఆస్థాన పండితునిగా సేవలందించిన శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారథి భట్టచార్యులవారు, ఒకానొక సందర్భంలో ఈ శ్లోకానికి అర్థాన్ని వివరించారు.

ఒకనాడు రామచంద్ర ప్రభువు, ఒక సరోవర తీరంలో విహరిస్తూ ఉండగా, తన వ్రేలికి ఉన్న రాజముద్ర గల ఉంగరం సరోవరంలో పడిపోతుంది. వెంటనే హనుమని పిలిచి, నా ఉంగరం సరస్సులో పడిపోయింది వెతికి తెమ్మని అడుగుతాడు. హనుమ వెంటనే ఆ సరస్సులో దూకి, బాగా లోతుకి వెళ్ళి, రాముడి ఉంగరం వెతకడం ప్రారంభిస్తాడు. ఈ వెతకడంలో హనుమకి అనేక వస్తువులు దొరుకుతాయి. దొరికిన వాటిన్నన్నింటినీ చేతనైనంత వరకు ప్రోగు చేసి, వెలుపలకి తెచ్చి, తీరంలో భూమిపై పోశాడు. అందులో నుండి ఆశ్చర్యకరంగా, రాములవారి ఉంగరాన్ని పోలిన అనేక ఉంగరాలు కనిపిస్తాయి. హనుమ రాములవారికి భక్తితో నమస్కరించి, ఈ ఉంగరాలలో నిజమైనది ఏది స్వామి అని అడుగుతాడు. అప్పుడు రాముల వారు, 'హనుమా! నేను దశరథుడింట అయోధ్యలో పుట్టడం ఇదే మొదటిసారి కాదు. అనేక సార్లు, ఈ భూమిపై రామునిగా అవతరించి, ప్రతిసారి అవతార కార్యాలు నెరవేర్చాను. నేను అవతరించిన ప్రతిసారి, నీ వంటి భక్తులు నాకు తోడ్పడి, సీతాన్వేషణ చేస్తూ వచ్చారు. అలా హనుమంతులను పరీక్షించడానికై, ఒక్కొక్క ఉంగరాన్ని, ఒక్కొక్కసారి ఈ సరస్సు నీటిలో పడవేస్తూ వచ్చాను. నీవు తెచ్చిన మొత్తం ఉంగరాలకంటే లెక్కకు మిక్కిలిగా ఉంగరాలింకా ఈ సరస్సులో ఉన్నాయి. నేను సర్వజ్ఞుడైనందు వల్ల, అన్ని కాలాలలో అవతారాలలో జరిగినవి నాకు గుర్తున్నాయి' అని రాముడు చెప్పగా హనుమ తన అజ్ఞానాన్ని మన్నించమని వేడుకున్నాడు.

ఇలా పరమాత్మ అవతారాలు, లీలలు అనంతమైనవి. ఈ కథ ప్రకారం, వేంకటాచలమాహాత్మ్యంలో చెప్పబడినట్లు, గడచిన త్రేతాయుగంలో, రామావతారం, తిరుమలలో అంజనాద్రిపై హనుమంతుడు అవతరించాడు.

సప్తగిరులలో అంజనాద్రి, అంజనాచలం అనే పేరుగల ఈ పర్వతానికి ఒక విశిష్టత ఉంది. శ్రీ వైష్ణవ సంప్రదాయంలో 'సిరియ తిరువడి'గా పిలువబడే హనుమంతుల వారు, ఈ పర్వతంపై జన్మించాడని శ్రీ వేంకటాచల-మాహాత్మ్యం తెలియజేస్తోంది. వేంకటాచలమాహాత్మ్యంలోని భవిష్యోత్తర, వరాహ, బ్రహ్మ, బ్రహ్మాండ పురాణాలలో అంజనాద్రి గురించి విపులంగా పేర్కొబడింది. సృష్టిలోని సమస్త ప్రాణికోటికీ ప్రాణవాయువును అందించే వాయుదేవునికి, ఈ అంజనాద్రికి ప్రత్యేక సంబంధం ఉంది. బ్రహ్మపురాణం 'అంజనాద్రి ' పదం యొక్క అర్థాన్ని ఇలా వివరించింది.

**వాయోరావేశనాచ్చైవం ప్రాహురంజనసంజ్ఞకమ్.**[1]

మేరుపర్వతపుత్రుడైన వేంకటాద్రిలో వాయుదేవుని శక్తి ప్రవేశించడం వలన, వాయుదేవుని పర్యాయ వాచక శబ్దమైన 'అంజన' అన్న పేరుతో ఈ పర్వతం పిలువబడుతోంది. అలాగే హనుమ తల్లియైన అంజనాదేవి, తిరుమలలో అంజనాద్రి పర్వత ప్రాంతంలో సంతానం కోసం తపస్సు చేసినప్పుడు, వాయుదేవుడు సంతాన

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మపురాణాంతర్గతం -1-51) ద్వితీయభాగం, పుట - 135, తి.తి.దే. ప్రచురణ

ప్రాప్తిని కలిగించే రుద్ర తేజస్సు గల ఫలాన్ని ఇస్తాడు. అందువల్ల ఈ పర్వతానికి అంజనాద్రి అన్న పేరు సార్థకంగా ఉంది.

బ్రహ్మాండపురాణం భగవంతుని క్రీడాద్రికి, అంజనాద్రి అనే పేరు కలగడాన్ని గురించి వర్ణించింది.

**అంజనే! త్వం హి శేషాద్రౌ తపస్తప్త్వా సుదారుణమ్ - - -**
**అంజనాచల ఇత్యేవ నాత్ర కార్యా విచారణా.**[1]

'అంజనా! నీవు శేషాచలంలో తీవ్రమైన తపస్సు చేసి ముల్లోకాలకు మేలు చేయడానికి సుపుత్రుని ప్రసవించావు. కావున ఈ పర్వతం నీ పేరున 'అంజనాచలం' అని ప్రసిద్ధి చెందుతుంది. నీవు ఈ విషయంలో ఆలోచించాల్సిన అవసరం లేదు, అని బ్రహ్మదేవుడు అంజనాదేవికి వరమిచ్చాడు.

అంజనాచలం అనే పేరు ఏర్పడడానికి అద్భుతమైన దివ్య గాథ బ్రహ్మాండ పురాణంలో చెప్పబడింది. ఇది త్రేతాయుగం నాటి కథ.

పూర్వం కేసరి అనే వానర రాజు, అతని భార్య అంజనాదేవి కిష్కింధా నగరంలో ఉండేవారు. వారికి చాలా కాలం సంతానం కలుగలేదు. అంజనాదేవి దు:ఖంతో తరణోపాయం చెప్పమని మతంగ మహామునిని సంతానం కొరకు మంత్రాన్ని ఉపదేశించమని ప్రార్థించింది. మతంగుడు ఆమె భక్తికి సంతోషించి, 'అంజనా! పంపానదికి తూర్పుదిక్కున, 500 యోజనాల దూరంలో నారసింహ క్షేత్రం ఉంది. దానికి దక్షిణ దిక్కున నారాయణాద్రి అనే పర్వతం ఉంది. ఆ పర్వతం మీద స్వామి తీర్థం ఉంది. ఆ తీర్థానికి ఉత్తరం వైపు కొంత దూరంలో ఆకాశగంగ అనే తీర్థం ఉంది. ఆ పుణ్యతీర్థంలో స్నానం చేసి, వాయుదేవుని గురించి 12 సంవత్సరాలు తపస్సు చేయి. వాయుదేవుని వరం వలన, నీకు మహాగుణశాలియైన సుపుత్రుడు జన్మించగలడు అని వాయుదేవుని మంత్రమైన **'మరుత: పరమాత్మ ...'** అనే మంత్రాన్ని ఉపదేశించి, ఆశీర్వదించాడు.

అంతట అంజనాదేవి, కిష్కింధ నుండి బయలుదేరి, వేంకటాచలంలోని నారాయణగిరి చేరుకుంటుంది. నారాయణగిరిలో స్వామి పుష్కరిణి స్నానం, వరాహ విష్ణుదేవుని దర్శనం చేసుకుని, ఆకాశగంగ తీర్థం చేరుకుంది. ఆకాశగంగాతీర్థంలో స్నానం చేసి, కఠోరదీక్షతో వాయుదేవుని గురించి తపస్సు చేయసాగింది. ఒక ఏడాది తర్వాత, వాయుదేవుడు ఆమె తినడానికి ప్రతిరోజు ఒక పండును ఇస్తూ ఉండేవాడు. ఇలా జరుగుతూ ఉండగా, ఒక రోజు వాయుదేవుడు రుద్ర తేజస్సుతో నిండిన పండును అంజనకు ఇచ్చాడు. రోజులాగే అది సామన్య ఫలం అనుకుని, ఆకలితో ఉన్న అంజన, యథాప్రకారం ఆ పండుని స్వీకరించింది. అనంతరం అంజనాదేవి గర్భవతి అయింది. ఆమెకు 10 నెలలు నిండిన తర్వాత శుభలగ్నంలో సుపుత్రుని ప్రసవించింది. అంజనాదేవి వ్రతం చేసి పుత్రుని పొందటం వలన ఈ పర్వతానికి 'అంజనాద్రి' అన్న ప్రసిద్ధమైన పేరు కలిగింది.

ఈ పురాణ ఇతివృత్తం, మనకు అంజనగిరి పర్వతం యొక్క ప్రభావాన్ని, మహిమను తెలుపుతోంది.

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (బ్రహ్మాండపురాణాంతర్గతం -5-64,65) ప్రథమభాగం, పుట - 333, తి.తి.దే. ప్రచురణ

మంత్రోపాసనకు, కార్యసిద్ధికి చేసే ఉపాసనలు, ఈ అంజనాద్రి పర్వతంపై తప్పక ఫలవంతమవుతాయి. ఇదే వృత్తాంతాన్ని, శ్రీవారి పరమ భక్తురాలు, శ్రీ తరిగొండ వెంగమాంబ తన వేంకటాచలమాహాత్మ్యం అనే పద్యకావ్యంలో వర్ణించింది.

**అంజనాదేవి తపము ముందచట జేసి ...**

**నాగిరికి నంజనాద్రి పేరమర నిడిరి.**[1]

సప్తగిరులలో అంజనాద్రి వైభవాన్ని, ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ, బ్రహ్మాండపురాణం అంజనాదేవి జన్మ వృత్తాంతం, రుద్రాంశ సంభూతుడైన ఆంజనేయుని గురించి, హనుమంతుడు సూర్యుని చూసి పండనుకుని ఆరగించే ప్రయత్నం చేయడం, బ్రహ్మదేవుడు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించడం, ఆంజనేయునికి దేవతలు వరాలు ఇవ్వడం మొదలైన విషయాలను వర్ణించింది.

తిరుమల శ్రీవారిని ఎందరో భక్తశిఖామణులు తపస్సుచేత, ధ్యానంచేత, అమృతతుల్యమైన తమ కీర్తనల గానంచేత ప్రసన్నం చేసుకుని తరించారు. ఇందులో వాగ్గేయకారులది ప్రత్యేక స్థానం. పదకవితా పితామహుడిగా పేరుగాంచిన శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు, శ్రీనివాస స్వామిని 32 వేల సంకీర్తనలతో గానం చేసి, స్వామివారి కటాక్షాన్ని పొందాడు. అన్నమాచార్యులవారు సప్తగిరులలో అంజనాద్రి విశిష్టతను గురించి తమ **'అణురేణు పరిపూర్ణమైన రూపము అణిమాది సిరి అంజనాద్రి మీది రూపము'**[2] కీర్తనలో ప్రస్తావించారు.

ఇలా కొన్ని వందల సంకీర్తనలలో అన్నమాచార్యులవారు, సప్తగిరులలో అంజనాద్రి ప్రాముఖ్యాన్ని ఎంతో స్పష్టంగా కీర్తించారు.

కన్నడనాట హరిదాసవాఙ్మయంలో ఎంతోమంది మహానుభావులు శ్రీవారిని కీర్తించి తరించారు. పురందరదాసు, శ్రీపాదరాయలు, వ్యాసతీర్థులు, కనకదాసు మొదలైన వారు ఈ సంప్రదాయంలో ప్రసిద్ధి చెందినవారు.

వీరిలో 16వ శతాబ్దంలో, ఉత్తర కర్ణాటకలోని బాగల్ కోట్ ప్రాంతానికి చెందిన శ్రీ ప్రసన్న వేంకట దాసు, సాక్షాత్తూ శ్రీవారి స్వహస్తాలచే, వారి నాలుకపై 'ప్రసన్నవేంకటేశ' అని వ్రాయించుకున్న మహాభక్తుడు. వీరు శ్రీవారికి చేసే నీరాజన వైభవాన్ని పాడుతూ,

**'మంగళ అంజనగిరి పతిగె మంగళం'**[3] అంటూ ఏడుకొండలలో అంజనాద్రి వైభవాన్ని కీర్తిస్తాడు.

అంజనాద్రి వైభవం మరియూ ప్రాముఖ్యం వేంకటాచలమాహాత్మ్యంలో వివరించినప్పటికీ, శ్రీనివాసుడు తృప్తి తీరలేదా అన్నట్టు, ప్రతిరోజూ మూడుమార్లు అంజనాద్రి వైభవానికి సంబంధించిన ఘట్టాలను చెవులారా వింటాడు! ఇది ఎలా అంటే ..

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం - మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ, 1-115
2. తాళ్ళపాకపదసాహిత్యం - సంపుటం 2 - 432.
3. తి.తి.దే. అమృతోత్సవసంచిక, 2008 - పుట 126.

శ్రీవారి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రతిరోజు ప్రాత:కాల ఆరాధనలో భాగంగా సుప్రభాతం, తోమాలసేవ, కొలువు అయిన తర్వాత బ్రహ్మాండపురాణాంతర్గత శ్రీ వేంకటేశ సహస్రనామావళిలోని[1] 1000 నామాలు పఠింపబడుతుండగా, తులసీదళాలతో ప్రతినిత్యం స్వామివారి దివ్యశ్రీచరణద్వయానికి, సహస్రనామార్చన జరుగుతోంది. ఈ సహస్రనామావళిలో ఆంజనేయ - అంజనాచలాన్ని కీర్తించే నామాలు 8 ఉన్నాయి:

**240. ఓం హనూమత్పరితోషితాయ నమ:** ॥

హనుమంతుని సేవలచే సంతోషాన్ని పొందిన రామునిగా అవతరించిన విష్ణుభగవానుడి అర్చారూపమైన వేంకటేశునకు నమస్కారం.

**245. ఓం కపిసంవృతాయ నమ:** ॥

సుగ్రీవ, హనుమదాది వానరులచే పరివేష్టింపబడి ఉన్న రామరూపియగు వేంకటేశునకు నమస్కారం.

**246. ఓం వాయుసూనుకృతసేవాయ నమ:** ॥

వాయుపుత్రుడైన హనుమంతునిచేత భక్తిశ్రద్ధలతో సేవింపబడిన వేంకటేశునకు నమస్కారం.

**838. ఓం తీర్థస్నాతృసౌఖ్యప్రదర్శకాయ నమ:** ॥

వేంకటాద్రిపై ఉన్న స్వామిపుష్కరిణి, ఆకాశగంగ, పాపవినాశనం మొదలైన తీర్థాలలో స్నానం చేసిన భక్తులకు, సౌఖ్యాన్ని కలిగించే వేంకటేశునకు నమస్కారం. (అంజనాదేవి ఆకాశగంగ తీర్థంలో తపస్సు చేసి పుత్రుని పొందింది.)

**845. ఓం కపిస్వామిమనోంతస్థితవిగ్రహాయ నమ:** ॥

హనుమంతుని హృదయంలో పదిలంగా ఉన్న శ్రీరాముని రూపం గల విష్ణు అర్చారూపియైన వేంకటేశునకు నమస్కారం.

**915. ఓం అంజనాకృతపూజావతే నమ:** - అంజనాదేవిచే సమర్చించబడ్డ స్వామికి నమస్కారం.

**916. ఓం ఆంజనేయకరార్చితాయ నమ:** - శ్రీ ఆంజనేయునిచే అర్చించబడ్డ స్వామికి నమస్కారం.

**917. ఓం అంజనాద్రినివాసాయ నమ:** - అంజనాద్రిలో నివసించే స్వామికి నమస్కారం.

ఉదయం సహస్రనామార్చనలో అంజనాద్రి వైభవాన్ని విన్న శ్రీవారు, అంతటితో ఆగక, మాధ్యాహ్నిక ఆరాధన, రాత్రి ఆరాధనలో భాగంగా జరిగే శ్రీ వేంకటేశ-అష్టోత్తరశతనామార్చనలో[2] కూడా, అంజనగిరి వైభవాన్ని తెలిపే నామాలను వింటారు.

---

1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం తి.తి.దే. 2014, పుట 564-583
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (వరాహపురాణ ప్రథమభాగాంతర్గతం -61-36,37) ప్రథమభాగం, పుట-125, తి.తి.దే. ప్రచురణ

**5. ఓం సదంజనగిరీశాయ శ్రీ వేంకటేశాయ నమః ॥**

ఉత్తమమైన అంజనాద్రికి అధిపతియగు శ్రీ వేంకటేశునకు నమస్కారం.

**81. ఓం అంజనాగోత్రపతయే శ్రీ వేంకటేశాయ నమః ॥**

అంజనాచలానికి అధిపతియగు శ్రీ వేంకటేశునకు నమస్కారం.

**83. ఓం అంజనాసుతదాత్రే శ్రీ వేంకటేశాయ నమః ॥**

అంజనాదేవికి పుత్రుని అనుగ్రహించిన శ్రీ వేంకటేశునకు నమస్కారం.

ఇదేగాక, ప్రతి గురువారం, శ్రీవారికి మాధ్యాహ్నిక ఆరాధనలో భాగంగా, తిరుప్పావడ సేవ జరుగుతుంది. ఈ సేవలో పఠించే శ్రీనివాసగద్యంలో కూడా, అంజనగిరిని స్తుతిస్తూ, **'అంజనాచలాది శిఖరిమాలాకులస్య'** అని చదువుతారు.

ఆంజనేయుడితో శ్రీవారి అనుబంధం కేవలం పురాణాలు, స్తోత్రాలు, అర్చనలోనే కాక మరొక విధంగా కూడా కొనసాగడం ఆంజనేయుడి వైభవాన్ని తెలియజేస్తోంది. ప్రతిరోజు అర్చకులు ఆలయప్రవేశం చేసి, మూలవిరాట్టుని స్పృశించిన తర్వాత, స్వామివారు సేద తీరేవిధంగా వింజామర సేవ చేస్తారు. ఈ వింజామరనే ఆలయ పరిభాషలో 'ఆలవట్ట' కైంకర్యం అంటారు. వింజామరని స్వామివారికి వీస్తే చల్లటి గాలి వస్తుంది. పవన నందనుడి తండ్రియైన వాయుదేవుడినే వింజామరలో ప్రతినిత్యం, **'చామరవ్యజనేషు వాయుమావాహయామి'** అని ఆవాహన చేస్తారు. అంతేగాక వింజామరను వీచే ప్రతిసారి చదివే మంత్రం కూడా, ఆంజనేయ దేవతా మంత్రమైన–

**మరుతః పరమాత్మా పరమా గతిః పరం బ్రహ్మ పరం యోగమ్**[1] అని వైఖానస ఆగమం పేర్కొంటోంది.

ఈ ఆలవట్ట కైంకర్యాన్ని, తోమాలసేవ జరిగేటప్పుడు, జీయంగార్ స్వాముల వారు చేస్తారు. అలాగే మహా రథోత్సవంలోనూ, స్నపన తిరుమంజన సమయాలలో కూడా, శ్రీ వైష్ణవపరిచారకులచే ఆలవట్ట కైంకర్యం చేయబడుతుంది.

శ్రీ వైష్ణవ సంప్రదాయంలో సిరియ తిరువడి పేరును సార్థకం చేస్తూ పవన నందనుడైన, ఆంజనేయుడు, తిరుమల శ్రీవారి ప్రతి కైంకర్యంలో సేవలందిస్తూ, సప్తగిరులలో అంజనాద్రి ప్రాముఖ్యం ఎంత ఉత్కృష్టమైనదో, శ్రీవారే ధ్రువీకరించినట్లు, పై కైంకర్యాలను బట్టి, మనం గ్రహించవచ్చు.

ఇలా సప్తగిరులలో అంజనాద్రి వైభవాన్ని గురించి, ప్రాశస్త్యం గురించి ఎంత చెప్పుకున్నా, జీవనదులలో నీరు పరవళ్ళు త్రొక్కినట్లు, ఇంకా ఇంకా ఉబికి వస్తూనే ఉంటుంది.

---


1. శ్రీమద్భగవదర్చాప్రకరణమ్ – శ్రీమాన్ నృసింహ వాజపేయయాజి – పుట 128.

"కలౌ శ్రీ వేంకటానాయకః" అని పురాణాలు ఏకకంఠంతో ఉద్ఘోషిస్తున్నాయి. కలియుగంలో పిలిస్తే పలికే మహిమ గల దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారు. ఇప్పటి వరకు మనం చెప్పుకున్న విషయాలు, వేదవ్యాసుడు రచించిన పురాణాల ద్వారా తెలుసుకున్నాం. ఇక వసిష్ఠుడు, నారదమహర్షి మధ్య జరిగిన సంవాదరూపంలో బ్రహ్మాండపురాణం నుండి శ్రీ వేంకటేశ సహస్రనామావళి గ్రహించబడింది. అదే విధంగా శ్రీ వేంకటేశ అష్టోత్తర-నామావళి, ఆదిశేషుడు కపిలమహర్షికి ఉపదేశించాడు. కపిలమహర్షి సూతుడికి ఉపదేశించాడు. సూతుడు శౌనకాది మునులకు ఉపదేశించాడు. భగవద్రామానుజుల వారు, శ్రీ వేంకటాచలమాహాత్మ్యం నుండి ప్రమాణాలను పేర్కొంటూ, అప్పట్లో శ్రీనివాసుడు, శివుడా? విష్ణువా? అన్న సంశయాన్ని 'విష్ణువే' అంటూ వారించారు. ఇక్కడ పేర్కొన్న వారందరూ దైవాంశ సంభూతులు. ఇక్కడ మనం చెప్పుకున్న ముఖ్యవిషయం 'సప్తగిరులలో అంజనాద్రి వైభవం' వారి నుండి గ్రహించినదే. అందువలన అంజనాద్రి వైభవం గురించి ఇంతకంటే గొప్ప ప్రమాణం ఇంకేముంటుంది!

ఓం నమో వేంకటేశాయ.

★ ★ ★

## హనుమ సూర్యుని మ్రింగబోవుట - దూరంగా రాహువు - ప్రక్కనే ఇంద్రుడు వజ్రాయుధంతో హనుమను కొట్టుట



# 13. హనుమంతుని జన్మస్థలవిషయంలో భిన్న భిన్న జనశ్రుతులు

భారతదేశంలో ఆంజనేయోపాసనకు ప్రాధాన్యం ఎక్కువ. ఆంజనేయుని దేవాలయం లేని పల్లెగాని, పట్టణంగాని మన దేశంలో లేదనడం అతిశయోక్తి కాదు.

హనుమంతుని జన్మస్థలవిషయంలో భారతదేశంలో భిన్న భిన్న ప్రాంతాలలో భిన్న భిన్న జనశ్రుతులు వినబడుతుంటాయి. అందులో ఈ క్రిందివి ముఖ్యమైనవి:

1. గుజరాత్‌లోని నవ్‌సారి జిల్లాలో – గుజరాత్‌లోని నవ్‌సారి జిల్లాలో డాంగ్ ప్రాంతంలో ఉన్న అంజనీ పర్వతం, అంజనీ కుండ్ మరియు అంజనీ గుహ అనే మూడు ప్రాంతాలను స్థానికులు చూపిస్తారు. ఈ ప్రదేశానికి అంజనీ గ్రామము అని జన వ్యవహారంలో ఉంది. ఇక్కడికి దగ్గరలోనే శబరీ ధామ్, పంపా సరోవరం కూడా ఉన్నాయి. ఈ డాంగ్‌ని స్థానికులు దండకారణ్యం అని వ్యవహరిస్తుంటారు. ఇక్కడ పరిశీలించ వలసిన విషయాలు చాలా ఉన్నాయి.

   (అ) ఈ ప్రాంతము అయోధ్యకు పశ్చిమంగా 1325 కిలోమీటర్లు లేదా 822 మైళ్ళ దూరంలో 20.7695° N –73.1350 E అక్షాంశ, రేఖాంశముల మధ్య ఉంది. రామాయణానుసారం అయోధ్యనుంచి రాముని మార్గం తూర్పు దిశలో ప్రారంభమై రామేశ్వరం వరకు సాగింది. రామమార్గం అంతా 78 డిగ్రీలు – 84 డిగ్రీలు రేఖాంశాల మధ్య, అలాగే 27 డిగ్రీలు – 8 డిగ్రీలు అక్షాంశాల మధ్య జరిగింది. కనుక ఇది రామాయణానికి సరిపోదు.

   (అ) పురాణములలో కాని రామాయణంలో కాని ఎక్కడా ఈ గుజరాత్ (పురాణాలలో ప్రభాస క్షేత్రం) ప్రాంతంలో శబరి ఆశ్రమం, పంపా సరస్సు ఉన్నట్లు కానీ, అంజనాద్రి ఉన్నట్టు కాని ఎక్కడా ప్రస్తావన కాన రాదు. ఇది కేవలం జనవాక్యం మాత్రమే.

   (ఇ) కర్ణాటకలో కిష్కింధ వద్ద పంపా సరస్సు ఉన్నదన్న విషయం లోక ప్రసిద్ధం. మరి గుజరాత్ నవ్‌సారి వద్ద కూడా ఒక పంపా సరోవరం ఉంటే మరి గుజరాత్‌లో కిష్కింధ ఎక్కడ? నవ్‌సారి పశ్చిమ సముద్రపు తీరానికి చాలా దగ్గరగా ఉంది. కాని అక్కడ నుంచి రామేశ్వరం రావాలంటే చాలా ప్రయాస కూడా. కనుక ఈ ప్రదేశం హనుమజ్జన్మ భూమి అనడానికి వాఙ్మయాధారములు ఏమీ లేవు. కర్ణాటకలోని కిష్కింధ నుంచి 666 కిలోమీటర్ల దూరంలో ఉన్నది ఈ ప్రదేశం.


2. రెండవ ప్రదేశం : గుమ్లా. ఇది జార్ఖండ్ నుంచి 21 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ అంజనా గ్రామము, అంజనా ధామ్ ఉన్నాయి. ఇది అయోధ్య దక్షిణ – పూర్వంగా 652 కిలోమీటర్ల దూరం లో 23.240° N డిగ్రీలు – ఉంది. గుమ్లా నుంచి కిష్కింధకు 1240 కిలోమీటర్లు దూరం ఉంది. ఈ ప్రాంతంలో ఎక్కడా శబరి నివాసమో, పంపా సరస్సో లేవు, రామాయణంలో కాని, పురాణములలో కాని దీని ప్రస్తావనా లేదు. కనుక ఇది హనుమ జన్మస్థలమని కేవలం స్థానికుల అభిప్రాయం మాత్రమే.

3. మూడవ ప్రదేశం – కైథాల్ – ఇది హర్యానా రాష్ట్రం లోనిది. అయోధ్య నుంచి 858 కిలోమీటర్లు – ఉత్తర వాయవ్యదిశలో 29,8015°N – 76. 3996–84.3230° డిగ్రీల అక్షాంశ, రేఖాంశల మధ్యలో ఉంది. కిష్కింధ నుంచి 1626 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీనికి కపిస్థల్ అనే పేరు కూడా ఉంది. ఇది హనుమంతుడు కపి కనుక అతను పుట్టిన ప్రదేశం ఇది అని స్థానికుల అభిప్రాయం. ఇక్కడ అంజనీ తిలా అనే ప్రదేశంలో అంజనాదేవి మందిరం కూడా ఉంది. అయితే ఇక్కడ కూడా జన శ్రుతిని బట్టే నిర్ధారణం కానీ పురాణేతిహాస ఆధారములు లేవు.

4. అంజనేరి – నాసిక్‌కు దగ్గరలో – ఇది మహారాష్ట్రలో ఉంది. ఇది నాసిక్ నుంచి త్రియంబక్ మార్గంలో త్ర్యంబకేశ్వరానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉంది. అయోధ్య నుండి 1379 కిలోమీటర్ల దూరంలో పశ్చిమ సముద్ర తీరంలో 19.55° N –73.34° E ల మధ్యలో ఉంది. ఇది కర్ణాటకలోని కిష్కింధకు 616 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇది అంజనాదేవి నివాస స్థానం అనీ, ఆంజనేయుని జన్మస్థలమని స్థానిక ప్రజల విశ్వాసం. దీనికీ రామాయణ పౌరాణికాధారాలు లేవు.
రామాయణ, పురాణాధారములను బట్టి శ్రీరామునికి, హనుమ సుగ్రీవాదులతో పరిచయం, హనుమ జన్మస్థల ప్రస్తావన, కిష్కింధా విశేషాలు అంజనాద్రి ఉనికి ఇవన్నీ దక్షిణ భారతదేశంలోనే కాని ఉత్తరభారతంలో కాదు కనుక నవ్‌సారి, గుమ్లా, కైథాల్ అంజనేరి లెక్కలోకి రావు.
5. కర్ణాటకలో హంపి వద్ద నున్న కిష్కింధ – ఇది కర్ణాటకలో 15.334022° N – 76.468536° E అక్షాంశ రేఖాంశల మధ్య ఉంది. ఈ కిష్కింధ కిష్కింధయే అని అందరూ ఒప్పుకుంటారు. కానీ హనుమంతుని జన్మస్థానము అన్న మాటకు మాత్రము తగిన ప్రమాణమును కిష్కింధయే హనుమంతుడు పుట్టిన చోటు అని చెప్పేవారెవ్వరూ చూపలేక పోవుచున్నారు. ఇది అయోధ్యనుంచి సాక్షాత్తు దక్షిణ దిశగా క్రిందుగా వచ్చేటప్పుడు 1699.4 కిలోమీటర్ల్లు దూరంలో ఉన్నది. ఇది కొంతకాలం వాలి అధీనంలో, మరి కొంతకాలం సుగ్రీవుని అధీనంలో, తిరిగి వాలి అధీనంలో చివరకు వాలి వధ తరువాత సుగ్రీవుని ఆధిపత్యం లోనికీ వచ్చింది. కనుక ఈ క్రమంలో హనుమంతునికి సుగ్రీవుని సచివునిగా ఇది కార్య క్షేత్రం అని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చును. రామాయణాది గ్రంథములు ఈ విషయమును సమర్థించుచున్నవి. కానీ జన్మస్థానం గా మాత్రం ప్రకటించుటకు ఆధారములు లేవు. రామాయణంలో తరచి చూస్తే కిష్కింధ, ఋష్యమూకం, అంజనాద్రి వేరు వేరు అనే చెప్పబడ్డాయి. పూర్వపు వ్యాసములలో విశదంగా నిరూపించుట జరిగింది.
6. తిరుమల అంజనాద్రి – చిత్తూరు జిల్లాలోని శేషాచలం కొండలలో ప్రధానమైన సప్తగిరుల సమాహారం తిరుమల. ఇది 13.687° N – 79.3509° E అక్షాంశ రేఖాంశల మధ్య అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీనివాసుని కలియుగ వైకుంఠమై విలసిల్లుతున్నది. ఈ తిరుమలలోని అంజనాద్రియే అంజనేయుని జన్మస్థానం అని చెప్పుటకు ఎన్నెన్నో ప్రమాణములు ఉన్నవి.
(అ) నేటికి వెయ్యి సంవత్సరాలకు పూర్వం శ్రీ ఆదిశేషాపరావతారమూర్తిగా కీర్తింపబడే శ్రీరామానుజాచార్యుల వారు ప్రమాణీకరించిన వివిధ పురాణ సంకలనమైన "శ్రీ వేంకటాచల మహాత్మ్యం" (బ్రహ్మ, బ్రహ్మాండ, పద్మ, వరాహ, గరుడ, వామన, మార్కండేయ, భవిష్యోత్తర, అదిత్యాది పురాణముల సంకలనము)
(ఆ) విడిగా స్కంద పురాణము
(ఇ) ఎన్నో వైఖానస, పాంచరాత్ర ఆగమ గ్రంథాలలో శ్రీ భగవదర్చనాక్రమంలో అష్టోత్తర, సహస్రనామార్చనాది ప్రకరణాలలో
(ఈ) శ్రీ వేదాంతదేశిక, శ్రీ వేంకటాధ్వరిన్ వంటి కవిపుంగవుల కావ్య, స్తోత్ర గ్రంథములలో
(ఉ) వివిధ రాజుల కాలములకు చెందిన వివిధ శిలాశాసనములలో
(ఊ) అన్నమయ్య, పురందర దాసు, తరిగొండ వెంగమాంబ వంటి వారి భక్తి సంకీర్తనలలో
(ఋ) తిరుమల పరిసర ప్రాంతములలోని అలయముల స్థల పురాణములలో
(ౠ) ఆళ్వార్ దివ్య ప్రబంధాది వైష్ణవ భక్తి సాహిత్యంలో

ఎన్నో ఇతర ఆధారముల సహాయము తో తిరుమల గిరులకే కల అనేక నామములలో ఒకటైన అంజనాద్రి శ్రీ హనుమంతుని జన్మస్థలమని నిరూపించబడుచున్నది. ఆ ప్రయత్నంలో భాగమే అంతర్జాతీయ అంతర్జాల సంగోష్ఠి (ఇంటర్నేషనల్ వెబినార్) వ్యాస సముదాయ పుస్తక నిర్మాణము. ఈ పుస్తకము యొక్క క్రమము ఇట్లు రచింప బడినది.

ఇంద్రునివలన గాయపడ్డ హనుమను వాయుదేవుడు తన చేతులలో ఎత్తుకొనుట



# 14. ఆంజనేయ చరితంలో కొన్ని అతిముఖ్యమైన క్షేత్రాలు

- ఆచార్య రాణి సదాశివమూర్తి

**అతులిత బలధామం స్వర్ణశైలాభదేహం**
**దనుజవన కృశానుం జ్ఞానినామగ్రగణ్యమ్**
**సకలగుణనిధానం వానరాణామధీశం**
**రఘుపతివరదూతం వాతజాతం నమామి**[1]

సాటిలేని బల నిధి, బంగారు కొండ అయిన మేరు పర్వతము వంటి మేని ఛాయ కలవాడు, రాక్షసులు అనే అడవిని దహించిన కార్చిచ్చు, జ్ఞానులలో అగ్రగణ్యుడు, అన్ని సద్గుణములకు ఆలవాలమైన వాడు, వానరశ్రేష్ఠుడు, రఘునాయకుని శ్రేష్ఠ దూత అయిన ఆ పవన కుమారుని, ఆజంనేయుని నమస్కరింతును.

శ్రీ మహావిష్ణువు పూర్ణావతారమైన శ్రీరామచంద్రుని భక్తాగ్రణి శ్రీ ఆంజనేయస్వామి. లోక ప్రసిద్ధులైన అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాసమహర్షి, హనుమంతుడు, విభీషణుడు, కృపుడు, పరశురాముడు, అనే ఏడుగురు చిరంజీవులలో మధ్యమణిగా ప్రకాశించే, అనతిక్రమణీయవైభవ, ప్రాభవముల పోత పోసిన మూర్తి శ్రీ ఆంజనేయస్వామి. ఆయన పుట్టుక నుంచి నేటి వరకు అడుగడుగునా అద్భుతాల అమృతభాండం ఆంజనేయుని వృత్తాంతం. తలచుకున్నంతనే మనోవేగంతో ఏ లోకమునకైనను క్షణకాలంలో చేరగలిగిన మహిమాన్విత మూర్తి. శ్రీ హనుమంతులవారు భూమండలమందంతటా, ఆకాశమునందునూ అన్ని లోకములలో సంచరించిన వాడైననూ కొన్ని అతి ముఖ్యమైన ప్రదేశములతో ఆయనకు ఎంతో సాన్నిహిత్యం ఉన్నది. అవి -

**అ)** జన్మక్షేత్రంగా సుమేరు శిఖరాచలమైన శేషాచలపంక్తులలోని అంజనాద్రి,

**ఆ)** విద్యాక్షేత్రంగా సూర్యుని గమన మార్గమైన నభోవీధి ముఖ్యంగా సుమేరు తటవేదిక,

**ఇ)** కార్యక్షేత్రంగా కిష్కింధ,

**ఈ)** సేవాక్షేత్రంగా తన ప్రభువైన శ్రీరామచంద్రుని జన్మస్థలమైన అయోధ్య.

**ఉ)** శ్రీరామావతార సమాప్తి నుంచి ఈ నాటి వరకు ఆంజనేయ నిత్య నివాసస్థలం గంధమాదవ పర్వతం

**ఊ)** ఇక ఆరవది భౌతికమైనది కాదు. రామభక్తుల హృదయాలన్నీ హనుమంతుని నివాస స్థానములే.

### I. హనుమంతుని జన్మక్షేత్రం

హనుమంతుని జన్మస్థల విషయంలో భిన్న భిన్న ప్రాంతాలలోని ప్రజలు హనుమంతుని పట్ల భక్తితోనో, స్థానిక విశ్వాసాలతోనో ఎందరు ఎన్ని విధాలుగా చెప్పినా, మహత్తరమైన రామాయణ, మహాభారత, పురాణ, తదితర ప్రశస్త సాహిత్య ప్రమాణములన్నీ సమర్థించే ఏకైక హనుమజ్జన్మస్థానము తిరుమలలోని అంజనాద్రి.

---

1. సూక్తి సుధాకర్, హనుమత్ సూక్తి, 37.

**అ) హనుమంతుని జన్మ గురించి శ్రీమద్రామాయణంలో**

హనుమంతుని జన్మ గురించి శ్రీమద్రామాయణంలో కిష్కింధకాండలో సముద్రలంఘన సమయంలో జాంబవంతుని మాటలలో, సుందరకాండలో హనుమంతుల వారు సీతమ్మ వారితో స్వయంగా చెప్పినప్పుడు, అలాగే ఉత్తకాండలో అగస్త్య మహర్షి మాటలలో – ఇలా మూడు చోట్ల ప్రస్తావించారు.

1. కిష్కింధకాండలో జాంబవంతుడు సముద్రం లంఘించడం కోసమై హనుమను ప్రేరేపిస్తూ అతని జన్మ వృత్తాంతాన్ని ఈ విధంగా తెలుపుతాడు.

   'ఓ హనుమ, నీ తల్లి పుంజికస్థల అను అప్సరస. శాపవశాత్తు వానర రూపమున అంజనా అను పేరుతో కేసరి అను వానర వీరునికి భార్య అయినది. ఆమె ఒకసారి పర్వతాగ్రమున ("అచరత్ పర్వతస్యాగ్రే ప్రావృడంబుదసన్నిభే' అన్నారే కాని ఏ పర్వతమో ఈ సందర్భములో చెప్పలేదు.) సంచరించుచూ వాయుదేవుని అనుగ్రహముతో–

   **"వీర్యవాన్ బుద్ధిసంపన్నస్తవ పుత్రో భవిష్యతి.**
   **మహాసత్త్వో మహాతేజా మహాబలపరాక్రమః,**
   **లంఘనే ప్లవనే చైవ భవిష్యతి మయా సమః.**
   **ఏవముక్తా తతస్తుష్టా జననీ తే మహాకపే!,**
   **గుహాయం త్వాం మహాబాహో! ప్లవగర్షభ!**[1]

   వీర్యవంతుడు, బుద్ధిమంతుడు, మహాసత్త్వ సంపన్నుడు, గొప్ప తేజశ్శాలి, అంతులేని బల పరాక్రమములు కలవాడు అయిన పుత్రుడు పుడతాడు" అని వరమును పొందినదై నిన్ను ఆ పర్వత గుహాలో కన్నది.' అని చెప్పారు కానీ ఏ పర్వత గుహాలో అన్న విషయం ఇక్కడ ప్రస్తావించలేదు.

2. సందరకాండలో తన జన్మవృత్తాంతాన్ని హనుమంతుడే స్వయంగా సీతాదేవికి తెలియజెప్పాడు. శంబసాదనుడను రాక్షసుని చంపిన కేసరియను వానరవీరునికి అతని భార్య అంజన యందు వాయుదేవుని అనుగ్రహంతో తాను జన్మించానని హనుమంతుడు తెలిపాడు.

   **మాల్యవాన్నామ వైదేహి! గిరీణా ముత్తమోగిరిః**
   **తతోగచ్ఛతి గోకర్ణం పర్వతం కేసరీ హరిః**
   **స చ దేవర్షిభిర్దిష్టః పితా మమ మహాకపిః,**
   **తీర్థే నదీపతేః పుణ్యే శంబసాదనముద్ధరన్.**
   **యస్యాహం హరిణః క్షేత్రే జాతో వాతేన మైథిలి,**
   **హనుమానితి విఖ్యాతో లోకే స్వేనైవ కర్మణా**[1]

---

1. వాల్మీకి రామాయణం, కిష్కింధకాండ, 66-19-20.

ఇక్కడ కూడా "పర్వతములలో శ్రేష్ఠమైన మాల్యవంతమనే పర్వతము నుండి కేసరి అను మహా కపివరుడు, నా తండ్రి గోకర్ణపర్వతమునకు వెళ్ళి అక్కడ ఉన్న సాగర తీర్థంలో దేవతలు, ఋషులు కోరగా శంబసాదనుడను రాక్షసుని సంహరించాడు. ఆ సమయంలో కేసరి క్షేత్రమైన (క్షేత్రమనగా భార్య అని అర్థము) నా తల్లికి నేను హనుమంతుడు అని పేరున పుట్టాను" అని చెప్పాడు. ఇక్కడ కూడా ఆయన ఏ ప్రదేశమున పుట్టారో చెప్పలేదు. అక్కడ ప్రస్తావించబడిన మాల్యవంత పర్వతము హిమాలయములకు పైన తూర్పు భాగమున మాలా కారములో ఉన్న పర్వత శ్రేణి. ఇది కేతుమాల, ఇలావృత వర్షములను వేరు చేస్తూ ఉన్న సీమా పర్వతము. నీల, నిషధ పర్వతముల వరకూ వ్యాపించి ఉన్నది (మాల్యం-మాలాకారతా విద్యతే అత్ర ఇతి మాల్యవాన్. స చ కేతుమాల-ఇలావృతవర్షయోః సీమాపర్వతః - అని భాస్కరాచార్యుని సిద్ధాంత శిరోమణి) - అని మత్స్య పురాణము, విష్ణుపురాణము, మహాభారతము, భాస్కరాచార్యుని సిద్ధాంత శిరోమణి మొదలగునవి చెపుతున్నాయి. అక్కడి నుంచి కేసరి గోకర్ణమునకు వచ్చాడు అని తెల్సుకోవాలి. అంతేకాని ఆ మాల్యవంత పర్వతము ఆంజనేయుని జన్మస్థలమనుటకు స్పష్టమైన ప్రమాణము లేదు.

3. ఇక శ్రీమద్వాల్మీకి రామాయణంలోని ఉత్తరకాండలో శ్రీరామచంద్రునికి అగస్త్యమహర్షి హనుమ వృత్తాంతమును వివరించుచూ చెప్పినపుడు మహర్షి చెప్పిన వృత్తాంతమిది.

**సూర్యదత్తవరస్స్వర్ణః సుమేరుర్నామ పర్వతః,**
**యత్రరాజ్యం ప్రశాస్త్యస్య కేసరీ నామ వై పితా.**
**తస్య భార్యా బభూవేష్టా అంజనేతి పరిశ్రుతా,**
**జనయామాస తస్యాం వై వాయురాత్మజముత్తమమ్.**[2]

సూర్యుని నుండి వరాలు పొందిన "సుమేరు" అనే పర్వతముంది. ఇది హనుమ తండ్రి అయిన కేసరి తన అతివిశాలమైన రాజ్యములో భాగమై ఉంది. అలా దీనిని కూడా ఆయన పరిపాలిస్తున్నాడు. అతనికి బాగా ఇష్టురాలైన భార్య 'అంజనా' అని ప్రఖ్యాతి కలిగినది. ఆమె యందు వాయుదేవుడు తనకనురూపుడూ ఉత్తముడూ అయిన పుత్రుని కలిగేలా వరమిచ్చి అనుగ్రహించాడు. అతడే హనుమ.

ఇక్కడ ఆసక్తిదాయకమైన విషయం శ్రీమద్వాల్మీకి రామాయణంలో వర్ణించబడిన సుమేరు పర్వతం "వేంకటాచలమే అనడానికి "శ్రీ వేంకటాచలమహాత్మ్యం లోని పలు పురాణ భాగములలో చెప్పబడి ఉంది.

శ్రీ వేంకటాచలమహాత్మ్యం లోని బ్రహ్మ పురాణ భాగములో చెప్పబడిన విధంగా ఒకానొకసారి వాయుదేవునకు, ఆదిశేషునకు వచ్చిన తగవులో భాగంగా మేరు పుత్రుడైన సుమేరువు వాయువు యొక్క ప్రభావము చేత సువర్ణముఖీ నదీతీరము వరకు ఆకాశ మార్గమున లక్ష యోజనములకు పైబడి ఎగుర కొట్టబడి తీసుకొని రాబడ్డాడు. ఈ

1. వాల్మీకి రామాయణం, సుందరకాండ, 35-81-83.
2. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ, 35-19-20.

సుమేరువునకే వేంకటుడు అనే పేరు ఉంది. అందుకే దీనికి వెంకటాద్రి, వేంకటాచలం అనికూడా పేరు వచ్చింది. ఇంతేకాక–

**అంజనాద్రిర్వృషాద్రిశ్చ శేషాద్రిర్గరుడాచలః,**
**తీర్థాద్రిః శ్రీనివాసాద్రిశ్చింతామణిగిరిస్తథా,**
**వృషభాద్రిర్వరాహాద్రిర్ జ్ఞానాద్రిః కనకాచలః,**
**ఆనందాద్రిశ్చ నీలాద్రిస్సుమేరుశిఖరాచలః...**[1]

ఇత్యాది బ్రహ్మ పురాణ భాగములోని పేర్లను బట్టి ఈ వేంకటాద్రికి సుమేరు శిఖరాచలము అని పేరు కూడా ఉన్నదని స్పష్టం అవుతోంది.

**2) ఇక మహాభారతములో**

ఇక మహాభారతములో చూస్తే వనపర్వ హనుమ భీమునితో సంభాషించే సందర్భంలో

**"అహం కేసరిణః క్షేత్రే వాయునా జగదాయుషా,**
**జాతః కమలపత్రాక్ష హనుమాన్నమ వానరః"**[2]

అని తాను వాయుదేవుని అనుగ్రహంతో కేసరి క్షేత్రమందు అనగా కేసరి భార్య అయిన అంజనకు పుత్రునిగా జన్మించినట్లు హనుమ స్వయంగా చెప్పాడు.

ఈ విధంగా శ్రీమద్వాల్మీకి రామాయణంలోగాని, వ్యాసమహాభారతం లో కాని హనుమ జననీ జనకుల గురించిన వర్ణన, వాయుదేవుని ప్రస్తావన కూడా స్పష్టంగా కనబడుతున్నాయి. కాని ఆయన జన్మస్థలం గురించి ఎక్కడా లేదు. సూచనామాత్రంగా సుమేరు శిఖరాచలము అని చెప్పబడింది. ఈ సుమేరు శిఖరమే వేంకటాద్రి అని, వేంకటాద్రికే అంజనాద్రి అనేది మరొక పేరని పైన బ్రహ్మ పురాణభాగమునుండి ఉదహరింపబడింది.

**ఇ) పురాణములలో**

తదుపరి పురాణములలో పరిశీలించినట్లైతే స్కంద పురాణంలోని వైష్ణవ ఖండంలో 39,40 అధ్యాయములు రెండింటిలో అతి విస్తృతంగా హనుమంతుని జన్మ వృత్తాంతం వర్ణింపబడింది. అది స్కంద పురాణం యొక్క ఉత్తర, దక్షిణ భారత ప్రతులన్నింటిలోనూ ఉన్నది. అక్కడ చెప్పబడిన విధంగా హనుమంతుని జన్మ ఈ వేంకటాద్రిలోనే ఆకాశగంగ వద్ద సంభవించింది. మతంగ మహర్షి సూచనపై ఈ ప్రదేశం లో అంజనాదేవి తపస్సు చేయడంవల్ల హనుమంతుడు ఇక్కడ జన్మించాడు కనుక బ్రహ్మవరం వల్ల ఈ పర్వతానికి అంజనాద్రి అనే పేరు ప్రసిద్ధిలోనికి వచ్చింది. అని ఈ పురాణం చెబుతున్నది.

---

1. శ్రీ వేంకటాచల మాహాత్మ్యం, బ్రహ్మపురాణ భాగము.
2. మహాభారతము - వనపర్వము, 147-27.

ఇక్కడ గమనించవలసిన విషయం ఒకటి ఉంది. ఈ స్కందపురాణాన్ని అనుసరించి అంజనాదేవి తండ్రి రాక్షసుడు. మహా బలపరాక్రమ శాలి. అతని పేరు కేసరి. ఆమె భర్త ఒక కపివీరుడు. అతని పేరు కూడా కేసరియే. ఈ విషయాన్ని ఈ క్రింది శ్లోకాలలో చూడవచ్చు.

**"మతంగ! మునిశార్దూల! వచనం మే శృణుష్వ హా,**
**పితా మే కేసరీ నామ రాక్షసః శివతత్పరః[1]**

ఓ మునిశ్రేష్ఠ! మతంగమహర్షీ! నా తండ్రి కేసరి అనే రాక్షసుడు. ఆయన పరమ శివభక్తుడు.

**తతఃకాలాంతరే విప్రః కేసర్యాఖ్యో మహాకపిః,**
**యయాచేమాం దదస్వేతి పితరం మే తతః పితా.**

**తస్మై మాం దత్తవాంశ్చైవ పారిబర్హం దదౌ చ సః**
**గవాం లక్షసహస్రాణి గజలక్షం మహామునాః,**

(స్కందపురాణం - శ్రీ వైష్ణవ ఖండం 39-10,11 శ్లోకాలు)

తర్వాత కేసరి అనే పేరుగల ఒక వానరవీరుడు నన్ను భార్యగా తనకిమ్మని మా నాన్నను కోరాడు. పెద్ద మనస్సుకల మానాన్న ఆ కపివరునికి నన్నిచ్చి వివాహం చేసి కానుకగా కోట్ల సంఖ్యలో ఆవులను, ఒక లక్ష ఏనుగులను అర్బుద (పదికోట్ల) సంఖ్యలో గుఱ్ఱాలను, రథాలను, అనేకాలైన వస్త్రాలను, రత్నాలను వేల సంఖ్యలో దాసదాసీజనాలను నృత్యగీతాల్లో ఆరితేరిన అంతఃపురస్త్రీలను, వేయి వస్త్రాలను ఇచ్చాడు.

ఇక్కడ చెప్పిన ప్రకారం అంజనాదేవి తండ్రి పేరు కేసరి అనే రాక్షసుడు. ఆమె భర్త పేరు కూడా కేసరియే. అయితే అతడు కపివీరుడు.

ఇదే విషయం శ్రీ వేంకటాచల మహాత్మ్యంలోని బ్రహ్మాండపురాణ భాగంలో కూడా ఉంది.

**త్రేతాయుగేఽసురః కశ్చిత్ కేసరీత్యేవ విశ్రుతః...[2]**

త్రేతాయుగంలో కేసరి అనే అసురుడు చాలా ప్రసిద్ధి చెందినవాడు ఉండేవాడు.

**తతఃకపివరఃకశ్చిత్ కేసరీతి భువి విశ్రుతః**
**అభిగమ్య యయాచే తాం కన్యాం యౌవనశాలినీమ్[3]**

రాక్షసుడగు కేసరికి శివుని వరము వల్ల పుట్టిన కుమార్తె అంజన యుక్తవయస్కురాలు అనగానే కేసరి అనే పేరు గల ఒక కపి శ్రేష్ఠుడు ఆమెను తనకిచ్చి వివాహము జరిపించవలసిందిగా ఆమె తండ్రిని అడిగాడు. ఆమె తండ్రి అంగీకారముతో వారిరువురి వివాహం జరిగింది.

---

1. స్కంద పురాణం - శ్రీ వైష్ణవ ఖండం 39-4 నుంచి 6.
2. బ్రహ్మాండ పురాణే తీర్థఖండే భృగు నారద సంవాదే 54 శ్లోకం.
3. బ్రహ్మాండ పురాణే తీర్థఖండ భృగు నారద సంవాదే 68వ శ్లోకం.

ఇలా ఈ రెండు పురాణాలలో (స్కాందం సాక్షాత్తుగా పురాణమే. బ్రహ్మాండ పురాణ భాగము శ్రీ వేంకటాచల మహాత్మ్యంలో ఉన్నదానిలో ఈ వృత్తాంతము చాలా విస్తారంగా ఉన్నది. అలాగే ఈ రెండు గ్రంథాలలో కూడా హనుమంతుడుపుట్టిన అంజనాద్రి తిరుమల గిరులైన వేంకటాద్రి యే అని చెప్పబడింది.

**అంజనే త్వం హి శేషాద్రౌ తపస్తప్త్వా సుదారుణమ్,**
**పుత్రం సూతవతీ యస్మాల్లోకత్రయహితాయ వై.**
**ప్రసిద్ధిం యాతు శైలో - యమంజనే! నామతస్తవ,**
**అంజనాచల ఇత్యేవ నాత్ర కార్యా విచారణా,**
**ఇతి తస్యై వరం దత్వా దేవా బ్రహ్మపురోగమాః,**
**స్వం స్వం స్థానం సముద్దిశ్య యథాగతమథో యయుః.**
**అంజనా పుత్రమాదాయ శ్రీవేంకటగిరేస్తటమ్,**
**పునరాగమ్య సామోదమలంచక్రే నిజాశ్రమమ్**[1]

"ఓ అంజనా! నీవు ఈ శేషాద్రి పై గొప్ప తపస్సుచేసి ఈ పుత్రుని లోకశ్రేయస్సు కోసం కన్నావు. కనుక ఈ వేంకటగిరి లేక శేషాద్రి ఇక మీదట నీ పేరుపైన అంజనాద్రి అను పేర ప్రసిద్ధిని పొందగలదు." అని చెప్పి బ్రహ్మాది దేవతలు తమ తమ లోకాలకు వెళ్ళిపోయారు. తరువాత అంజన ఆనందంతో తన కుమారునితో శ్రీ వేంకటగిరిలోని తన ఆశ్రమానికి చేరుకుంది.

ఇలా శ్రీస్కాందపురాణంలోనూ, శ్రీ వేంకటాచల మహాత్మ్యమనే గ్రంథమునందలి భాగముగానున్న బ్రహ్మాండపురాణ భాగములోనూ ఉన్న శ్రీ హనుజ్జన్మ వృత్తాతం, తిరుమలలోని అంజనాద్రియే జన్మస్థలము అన్న సందర్భ విశేషాలు - ఈ గ్రంథములోనే ఆరవది యగు పౌరాణిక ప్రమాణములు అనే వ్యాసమునందు విస్తారముగా ప్రస్తావించబడ్డాయి.

శ్రీ వేంకటాచల మహాత్మ్యంలోని వరాహ పురాణ భాగంలో (36వ అధ్యాయం లో 28,29శ్లోకాలు) కూడా కలియుగంలోని వేకంటాద్రి యే త్రేతాయుగంలో అంజనాద్రి అన్న విషయాన్ని చెప్పారు.

**కృతే వృషాద్రిం వక్ష్యంతి త్రేతాయామ్ అంజనాచలం,**
**ద్వాపరే శేషశైలేతి కలౌ శ్రీ వేంకటాచలమ్**
**అంజనా చ తపః కృత్వా హనుమంతమజీజనత్,**
**తదా దేవాస్సమాగత్య దేవసాహాయ్య కారకమ్**
**యస్మాత్ పుత్రమసుతా సాజగుః తస్మాత్ ఇమం గిరిమ్ అంజనాద్రిమ్**[2]

అని పేర్కొన్నారు. అంటే అంజన ఇక్కడ పుత్రుడికి జన్మనిచ్చినది కనుక ఈ పర్వతము అంజనాద్రి అయ్యింది.

---

1. బ్రహ్మాండ పురాణే తీర్థఖండే భృగు నారద సంవాదే 5వ అధ్యాయంలో 68 శ్లోకం.
2. శ్రీ వేంకటాచల మాహాత్మ్యం, వరాహపురాణ భాగం 36వ అధ్యాయం, 28, 29 శ్లోకాలు.

ఇలాంటి ఉదాహరణలు వివిధ ప్రాచీన ఇతిహాస, పురాణ గ్రంథాలలో ఎక్కడా మరే ఇతర ప్రాంతానికి హనుమజ్జన్మ భూమిగా సమర్థించే విధంగా కనబడవు.

కనుక పై ప్రమాణములను బట్టి హనుమంతుని జన్మక్షేత్రం వేంకటాద్రిలో ఆకాశగంగా ప్రాంత మందలి అంజనాద్రి సీమయే అని నిర్ధారించవచ్చును.

**ఊ) హనుమంతుని బాల్యం**

బ్రహ్మాండ పురాణంలో చెప్పిన విధంగా బ్రహ్మాది దేవతల హనుమంతునికి అనేక వరములను ఇచ్చి, అంజనాదేవితో ఆమె ఇక్కడ తపస్సు చేసి హనుమంతునికి జన్మనిచ్చిన కారణంగా ఈ వేంకటాద్రికి అంజనాద్రి అనే పేరుకూడా ప్రసిద్ధమౌతుంది అని చెప్పి వెళ్ళిపోయారు. ఆ తరువాత...

**అంజనా పుత్రమాదాయ శ్రీవేంకటగిరేస్తటమ్,**
**పునరాగమ్య సామోదమలంచక్రే నిజాశ్రమమ్...**[1]

అంజనాదేవి తన కుమారుని తీసుకుని ఆనందముగా శ్రీ వేంకటగిరి తటములోని తన ఆశ్రమమును చేరుకుని సుఖించెను. అని ఉన్నది.

(ఇది శ్రీ బ్రహ్మాండపురాణే తీర్థఖండే శ్రీ వేంకటాచలమహాత్మ్యే అంజనాచలభిధాన హేతుకథనే 5వ అధ్యాయః) దీనినిబట్టి ఆంజనేయుని పుట్టుక మాత్రమే కాక తన తల్లితో పాటు ఆయన ఈ పర్వతమున మరికొంత కాలము ఉన్న విషయమును గ్రహించవచ్చును.

**ఉ) వేంకటాద్రిలోని తీర్థములలో ఆంజనేయస్వామి సంబంధము**

ఈ సమయమునేనే అనగా హనుమంతుని బాల్యములోనే... బ్రహ్మ పురాణములో ప్రస్తావించిన విధంగా అక్కడ ఉన్న తీర్థములలో రెండు తీర్థములు ఆంజనేయ సంబంధము కలిగి ఉన్నవి.

**వాయవ్యాం దిశి తీర్థాని చోత్తరస్యాం తథైవ చ,**[2]
**ఋషితీర్థం మహాపుణ్యం శతానందం సుతీక్ష కం,**
**వైభాండకం మహాపుణ్యం బిల్వతీర్థమతః పరమ్**[3]
**అధస్తాద్విష్ణుతీర్థం చ పుణ్యం మారుతినిర్మితం...**[4]

వేంకటాద్రి పై ఉన్న 68 తీర్థములు భక్తి, వైరాగ్య దాయకములు, వాటిలో వాయవ్య, ఉత్తర దిక్కులలో ఉన్న ఋషి తీర్థం, శతానంద తీర్థం, సుతీక్ష, వైభాండక, బిల్వ తీర్థముల తరువాత విష్ణు తీర్థమును దానిని ఆంజనేయ స్వామివారు నిర్మించినట్లు పై ప్రమాణ వాక్యము చెప్పుచున్నది.

1. బ్రహ్మాండ పురాణం, తీర్థఖండం, వేంకటాచల మాహాత్మ్యం, అంజనాచలాభిదాన హేతుకథనం, 5వ అధ్యాయం, 68 శ్లోకం.
2. బ్రహ్మాండ పురాణం, వేంకటాచల మాహాత్మ్యం, భక్తివైరాగ్య ప్రదాష్ట షష్టితీర్థనామ వైభవకథనం, 5వ అధ్యాయం, 16 శ్లోకం.
3. బ్రహ్మపురాణం, వేంకటాచల మాహాత్మ్యం, భక్తివైరాగ్య ప్రదాష్ట షష్టితీర్థనామ వైభవకథనం, 5వ అధ్యాయం, 17 శ్లోకం.
4. బ్రహ్మపురాణం, వేంకటాచల మాహాత్మ్యం, భక్తివైరాగ్య ప్రదాష్ట షష్టితీర్థనామ వైభవకథనం, 5వ అధ్యాయం, 18 శ్లోకం.

– ఇది బ్రహ్మపురాణే శ్రీ వేంకటాచలమహాత్మ్యే భక్తి వైరాగ్య ప్రదాష్ట షష్టితీర్థ నామ వైభవ కథనే 5వ అధ్యాయే

**అస్థితీర్థం చాంజనేయం శుద్ధోదకమతః పరమ్...**[1]

– ఇది బ్రహ్మపురాణే శ్రీ వేంకటాచలమహాత్మ్యే మన్వాద్యష్టోత్తరతీర్థనామానువర్ణనే 6 అధ్యాయే అలాగే మన్వాది 108 పుణ్య దాయకములగు తీర్థములలో శ్రీ ఆంజనేయతీర్థము కూడా ఉన్నది అని తెలుస్తున్నది.

దీనిని బట్టి ఆంజనేయస్వామి పుట్టుకయే కాక, బాల్యమున కూడా అక్కడే నివసించి అక్కడ, గిరి, తీర్థ, వనాదులను సేవించటమే కాక అక్కడ భక్తి, జ్ఞాన ప్రదమగు విష్ణుతీర్థమను ఒక తీర్థమును కూడా తాను నిర్మించినట్లు తెలుస్తున్నది. అలాగే ఈ అంజనాద్రిలో ఉన్న మరి 108 పుణ్యదాయకములగు తీర్థములలో శ్రీ ఆంజనేయ తీర్థము అను తీర్థము కూడా ఉండటం గమనించదగిన విశేషము.

ఇంత స్పష్టముగా శ్రీ హనుమంతుని జన్మస్థల విషయమున భారత దేశమునందలి ఏ ఇతర ప్రసిద్ధ హనుమత్ క్షేత్రముల గురించియూ హనుమంతుని జన్మ క్షేత్రములుగా రెండు ఇతిహాసములైన రామాయణ, మహాభారతములు కానీ, ఏ పురాణములు గాని ప్రస్తావించుట లేదు.

కనుక తిరుమల అంజనాద్రియే హనుమంతుని జన్మభూమి అనుట పురాణాది సాహిత్యము చేత నిర్ద్వంద్వముగా నిరూపింపబడిన సత్యము.

## II. విద్యాక్షేత్రం

ఇక హనుమంతుని విద్యా క్షేత్రము ఏది అను కుతూహలము కలుగవచ్చు. దీనికి సమాధానము మనకు శ్రీ మద్వాల్మీకియమగు రామాయణములో ఉత్తరకాండలోని ఈ క్రింది శ్లోకములలో తెలియవచ్చుచున్నది. అక్కడ చెప్పిన విధంగా ఆయన విద్యల గురువు సాక్షాత్తూ ప్రత్యక్ష నారాయణ మూర్తి యగు సూర్య దేవుడే. ఇక విద్యా క్షేత్రము ఉదయాచలము నుండి అస్తాచలము వరకూ గల నభో మార్గమే. ఆయన విద్యను అభ్యసించిన క్రమమూ చాలా కుతూహలమును, ఆశ్చర్యమును కలుగజేయునదియే.

ఇక్కడ శ్రీమద్వాల్మీకి రామాయణం లోని 36వ సర్గ లోని కొన్నిముఖ్య విషయములు గమనించదగినవి. ఇంద్రుని వజ్రాయుధము చేత కొట్టబడి సేద దేరిన హనుమకు ప్రీతి కలిగించుటకై బ్రహ్మ ఆదేశము చేత వివిధ దేవతలు ఎన్నో విశిష్ట శక్తులను హనుమకు ఇవ్వసాగారు. వారిలో ముందు ఇంద్రుడు, ఆ వెంటనే సూర్యుడు ఇచ్చిన వరముల వైనము తెలుసుకోదగినది.

ముందుగా ఇంద్రుడు తన వజ్రాయుధపు దెబ్బకు తట్టుకున్న దృఢమైన హనువు (దవడ) కలిగినవాడగుటచేత హనుమంతుడను పేరున ప్రసిద్ధుడవుతాడాని, ఇకపై అతనిని తన వజ్రాయుధము ఏమీ చేయజాలదని వరమిచ్చాడు.

1. బ్రహ్మపురాణం, వేంకటాచల మాహాత్మ్యం, మన్వాద్యష్టోత్తర శతతీర్థనామానువర్ణనం, 6వ అధ్యాయం, 9వ శ్లోకం.

**మార్తాండస్త్వబ్రవీత్ తత్ర భగవాంస్తిమిరాపహః**
**తేజసోఽస్య మదీయస్య దదామి శతికాం కలామ్**[1]

ఆ పిమ్మట చీకటులను తొలగించు మార్తండుడు (సూర్యుడు) నా తేజస్సులో నూరవ కళను (నూరవవంతు తేజస్సును) హనుమకు ఇస్తాను.

**యదా చ శాస్త్రాణ్యధ్యేతుం శక్తిరస్య భవిష్యతి**
**తదాస్య శాస్త్రం దాస్యామి యేన వాగ్మీ భవిష్యతి**
**న చాస్య భవితా కశ్చిత్ సదృశః శాస్త్రదర్శనే**[2]

ఈ బాలునికి శాస్త్రము చదువటానికి తగిన శక్తి రాగానే అప్పుడు శాస్త్ర బోధ చేస్తాను. అప్పుడు ఇతడు గొప్ప వాక్చాతుర్యం కలవాడు అవుతాడు. శాస్త్ర పరిజ్ఞానములో ఇతడికి సాటివచ్చువాడు ఎవ్వడునూ ఉండడు." అని చెప్పాడు.

ఆ తరువాత హనుమంతుని బాల్య కపి చేష్టలకు మునులు విసిగిపోయి శాపమిచ్చారు.

**ఋషిశాపాహృతబలస్తదైవ కపిసత్తమః**
**సింహః కుఞ్జరరుద్ధో వా ఆస్థితః సహితో రణే**[3]

ఋషుల శాపము వలన తన బలమెంతో మరచిన ఈ కపివీరుడు ఆంజనేయుడు ఏనుగుచేత నిలువరింపబడిన సింహము వలె స్తబ్ధుడైనాడు.

**పరాక్రమోత్సాహమతిప్రతాప –**
**సౌశీల్య మాధుర్యనయానయైశ్చ**
**గామ్భీర్యచాతుర్యసువీర్యధైర్యైః**
**హనుమతః కోఽప్యధికోఽస్తి లోకే**[4]

పరాక్రమంలో, ఉత్సాహంలో, ప్రతాపంలో, సౌశీల్యంలో మాధుర్యంలో మంచి చెడులను నిర్ణయించుటలో, గాంభీర్యములో, చాతుర్యంలో, వీర్యధైర్యాలలో హనుమంతునికన్నా మించువాడు లోకంలో ఎవడున్నాడు?

**అసౌ పునర్వ్యాకరణం గ్రహీష్యన్**
**సూర్యోన్ముఖః ప్రష్టుమనాః కపీన్ద్రః ।**
**ఉద్యద్గిరేరస్తగిరిం జగామ**
**గ్రన్థంమహద్ధారయనప్రమేయః**[5]

---

1. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-13.
2. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-14.
3. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-43.
4. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-44.
5. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-45.

తుల లేని బుద్ధి శక్తి కలిగిన హనుమంతుడు సూర్యునకు ఎదురుగా నిల్చి పరిప్రశ్న వేయుచు ఉదయగిరినుంచి అస్తగిరి వరకు సూర్యునితో సమానముగా ఆకాశములో పయనించుచు వ్యాకరణమును అభ్యసించినాడు.

**ససూత్రవృత్త్యర్థపదం మహార్థం**

**ససంగ్రహం సిద్ధ్యతి వై కపీన్ద్రః ।**

**నాహ్యస్తి కశ్చిత్ సదృశోఽస్య శాస్త్రే**

**వైశారదే ఛన్దగతౌ తథైవ**[1]

సూత్ర, వృత్తి, అర్థము, పదం, పిండితార్థ, సంగ్రహార్థములతో శాస్త్రము పై పట్టు సాధించిన ఆ కపీంద్రునితో పాండిత్యమున కానీ, స్వేచ్ఛాగమనమున గాని సరిపోల్చదగిన వాడెవడునూ లేడు.

**సర్వాసు విద్యాసు తపోవిధానే**

**ప్రస్పర్ధతేఽయం హి గురుం సురాణామ్।**

**సోఽయం నవవ్యాకరణార్థవేత్తా**

**బ్రహ్మా భవిష్యత్యపి తే ప్రసాదాత్**[2]

అన్ని విద్యలలో, తపస్సులో దేవగురువుతో సమ ఉజ్జీ ఈ నవ వ్యాకరణవేత్త అయిన హనుమంతుడు. ఇతడు భవిష్యత్తులో కాబోయే బ్రహ్మయే.

**ప్రవీవివిక్షోరివ సాగరస్య**

**లోకాన్ దిధక్షోరివ పావకస్య ।**

**లోకక్షయేష్వేవ యథాన్తకస్య**

**హనుమాతః స్థాస్యతి కః పురస్తాత్**[3]

హనుమంతునికి ఎదురు నిలబడటం అంటే సముద్రంలో ప్రవేశించడం, లోకాలను దహించే అగ్నికి ఎదురు నిలబడటమే, లోకములను లయము చేయుచున్న యమునకు ఎదురు నిలబడటమే.

ఉదయగిరి నుంచి పశ్చిమ గిరుల వరకు అంటే తూర్పుకనుమలుగా కీర్తింపబడే మహేంద్ర గిరిలో భాగమే శ్రీ వేంకటాద్రి. కనుక వేంకటాద్రి నుంచి బయలుదేరి నభోవీథిలో సూర్యునితో భూభ్రమణ సమాన వేగంతో పరుగిడుతూ విద్యల నభ్యసించాడు ఈ మహనీయుడు అని చెప్పుకోవచ్చు. ఎంతటి అద్భుత సందర్భమిది. భూభ్రమణము వలన సూర్యుడు భూమండలమందు తూర్పు పశ్చిమ గిరుల మధ్య ఏ ఒక్క ప్రదేశంలోనూ స్థిరంగా కనబడే అవకాశం ఉండదు. కనుక భూభ్రమణ సమాన వేగంతో ఆకాశంలో పయనించుతూ సూర్యుని నుంచి

---

1. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-46.

2. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-47.

3. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-48.

విద్యలను నేర్చుకొనుట లోకోత్తరవిషయం. త్రిలోకాగ్రగ్రామి అయిన సూర్యుని చేత స్వయంగా ఎన్నుకోబడిన శిష్యుడు ఆంజనేయుడు. ఇలా నభోమండలము హనుమంతుని విద్యా క్షేత్రముగా అందరికీ పూజనీయము.

## III. కార్యక్షేత్రం

ఇక హనుమంతుని కార్యక్షేత్రము అనగానే నిర్ద్వంద్వంగా గుర్తుకు వచ్చేవి కిష్కింధ, ఋష్యమూకము. కారణం శ్రీమద్రామాయణం లోనూ, శ్రీ మహాభారతంలో సౌగంధికాహరణ సందర్భంలో భీమాంజనేయ సంవాదం లో చెప్పబడింది.

రామాయణంలో ఉత్తరకాండలో సూర్యుని దగ్గర విద్యాభ్యాసం పూర్తికాగానే సూర్యుని ఆదేశానుసారం హనుమంతుడు తన బాల్యంలోనే సూర్యపుత్రుడైన సుగ్రీవునితో అగ్నిసాక్షిగా స్నేహం చేసుకుని మంచి స్నేహితుడు, సచివుడు అయ్యాడని చెప్పబడుతున్నది.

**సుగ్రీవేణ సమం త్వస్య అద్వైధం ఛిద్రవర్జితం**
**అబాల్యం సఖ్యమభవదనిలస్యాగ్నినా యథా**[1]

సుగ్రీవునితో హనుమంతుని స్నేహం ఏవిధమై లోపములుకాని, వేరు భావనలు కానీ లేనిది. అది అగ్నికి వాయువు తోడైనట్లు ప్రకాశించునది. ఇటువంటి స్నేహమును వారిరువురి మధ్య కుదిర్చినది సూర్య భగవానుడేనని వాల్మీకి రామాయణములోని ఉత్తరకాండలో వాలిసుగ్రీవ జన్మవృత్తాంతంలో ప్రస్తావించబడింది.

## IV. వాలీసుగ్రీవ జన్మ వృత్తాంతం

పూర్వం మేరు పర్వత మధ్య శిఖరంలో బ్రహ్మ లోకంలో బ్రహ్మ సభ విరాజిల్లుతున్న సమయమిది. ఒకసారి ఆ సభలో బ్రహ్మ యోగధ్యాన తత్పరుడై ఉన్న సమయంలో ఆయన కన్నుల నుంచి దివ్యమైన బాష్ప బిందువు పుట్టింది. దాన్ని చేత బట్టి బ్రహ్మ భూమి పై ఉంచగానే అందులోంచి ఒక మహా వానరుడు ఆవిర్భవించాడు. ఆ వానరుడు దివ్యమైన బ్రహ్మలోకోద్యానవనంలో చాలా దూరం వరకు సంచరిస్తూ ఆ వనంలోని దివ్య ఫలాలను ఆరగిస్తూ, పుష్పాలలోని మధువును గ్రోలుతూ తిరిగి బ్రహ్మవద్దకు వస్తూండేవాడు. ఆ వానరుడు తెచ్చిన దివ్యపుష్పములతో బ్రహ్మ దేవదేవుని పూజిస్తూండేవాడు. ఇలాకాలం గడుస్తుండగా ఒకసారి బ్రహ్మవనంలో సంచరించే ఆ వానశ్రేష్ఠునికి బాగా దాహం వేసింది. తన దాహం తీర్చుకోవడానికి అతడు మేరు శిఖరానికి ఉత్తరభాగంలో ఉన్న ఒక సరస్సులోకి దిగాడు. దివ్యసుందరవానర స్త్రీగా మారిపోయాడు. కామరూపిణి అయిన ఆ దివ్యాంగన తేజస్సుకు దిక్కులన్నీ ప్రకాశిస్తున్నాయి. ఆ సమయంలోనే అక్కడ బ్రహ్మను అర్చించడానికి వచ్చిన దేవేంద్రుని దృష్టి ఆ వనిత పై ప్రసరించింది. ఆ సురరాజు తేజస్సు ఆమె వాలము పై పడింది. వెంటనే అక్కడ ఒక మహాబలశాలి అయిన మహా వానరుడు పుట్టాడు. వాలము పై పడ్డ ఇంద్ర తేజస్సు వల్ల ఆవిర్భవించాడు. కనుక వాలి అని నామకరణం చేశాడు. అదే సమయంలో అక్కడ సూర్య భగవానుడు కూడా వచ్చాడు. ఆ సుందరిని చూసి మోహించాడు.

1. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండం, 36-40.

ఆ సూర్యుని తేజస్సు ఆ సుందరి గ్రీవము పై పడింది. ఫలితంగా వాలితో సమానమైన రూపం, బలపరాక్రమములు గల మరొక వానరవీరుడు పుట్టాడు. గ్రీవము పై పడిన సూర్య తేజస్సు వల్ల ఆవిర్భవించాడు కనుక అతనికి సుగ్రీవుడు అని నామకరణం చేశాడు. తన పుత్రుడైన వాలి రక్షణకై దివ్యశక్తి ప్రదాయకమైన కాంచనమాలను ఇచ్చి ఇంద్రుడు స్వర్గానికి వెళ్ళిపోయాడు.

**సూర్యోఽపి స్వసుతస్యైన్యం నిరూప్య పవనాత్మజమ్**
**కృత్యేషు వ్యవసాయేషు జగామ సవితాంబరమ్**[1]

ఇంద్రుడు వాలికి కాంచనమాలను ఇవ్వడం చూసిన సూర్యుడు తన పుత్రుడైన సుగ్రీవునికి అన్ని కృత్యములలో సహాయకునిగా ఉండగల మిత్రునిగా తనవద్ద సకల విద్యలను నేర్చుకున్న పవననందనుడైన హనుమంతుని జతకలిపి తాను ఆకాశమును అలంకరించి అచటనుంచి వెళ్ళిపోయాడు. కనుకనే హనుమంతుడు సూర్యాదేశము చేత సుగ్రీవుని కొలువులో సచివునిగా కిష్కంధలో, ఋష్యమూకంలోనూ ఉండిపోయాడు.

అప్పుడు బ్రహ్మ అక్కడ జరిగిన వృత్తాంతాన్ని అంతటినీ తెలుసుకుని ఆ స్త్రీని తిరిగి పురుష వానరునిగా మార్చాడు. అతడే వాలీ సుగ్రీవుల తండ్రి ఋక్షరజస్సు. బ్రహ్మ ఆదేశానుసారం తన కుమారులైన వాలి, సుగ్రీవులతో ఋక్షరజస్సు కిష్కంధకు వచ్చి భూమండలములోని వానర వీరులందరికీ తాను రాజైనాడు. తరువాత వాలిని రాజుగాను, సుగ్రీవుని యువరాజుగాను ప్రకటించి తాను స్వర్గస్థుడైనాడు. ఆ తరువాత అన్నదమ్ముల వైషమ్యాలలో భూమండలములోని వానర రాజ్యములలో కొందరు వాలి కొలువలో, కొందరు సుగ్రీవుని కొలువులో చేరారు. అని సంగ్రహంగా రామాయణ గతార్థము.

ఈ విధంగా సూర్యుని ఆజ్ఞను అనుసరించి హనుమంతుడు సుగ్రీవునికి మిత్రుడు, సచివుడు అయినాడన్న మాట. ఈ విషయం మహాభారతంలో కూడా లభిస్తున్నది.

**మహాభారతంలో హనుమత్ సుగ్రీవ మైత్రీ సందర్భం**

ఈ విషయంలో మహాభారతంలోని సందర్భం మరికొంచెం విశదంగా ఇలాఉన్నది.

**అహం కేసరిణః క్షేత్రే వాయునా జగదాయుషా.**
**జాతః కమలపత్రాక్ష హనుమాన్నమ వానరః**[2]

నేను కేసరి క్షేత్రం (అనగా కేసరి పత్ని యగు అంజనాదేవికి) వాయుదేవుని అనుగ్రహం వల్ల జన్మించాను. నాపేరు హనుమంతుడు.

**సూర్యపుత్రం చ సుగ్రీవం శక్రపుత్రం చ వాలినమ్**
**సర్వే వానరరాజానస్తథా వానరయుథాపాః**[3]

---

1. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ 37, అధిక పారసర్గ 47.
2. మహాభారతం, వనపర్వం 147-27.
3. మహాభారతం, వనపర్వం 147-28.

**ఉపతస్థుర్మహావీర్యా మమ చామిత్రకర్షణ**[1]

ఆనాడు త్రేతాయుగంలో వానర సమూహములన్నీ సూర్యపుత్రుడైన సుగ్రీవుని ఇంద్ర పుత్రుడైన వాలిని ఆశ్రయించి ఉన్నారు.

**సుగ్రీవేణాభవత్ ప్రీతిరనిలస్యాగ్నినా యథా...**[2]

వాయువునకు అగ్నితో స్నేహము కలిగినట్లు నాకు సుగ్రీవుని యందుప్రీతి కలిగినది.

**నికృతః సతతో భ్రాత్రా కస్మింశ్చిత్ కారణాన్తరే.**[3]

ఏదో కారణం వల్ల సుగ్రీవుడు తన సోదరుడగు వాలి చేత వెడల గొట్టబడ్డాడు.

**ఋష్యమూకే మయా సార్థం సుగ్రీవో న్యవసచ్చిరమ్...**[4]

నాతోపాటు సుగ్రీవుడు ఋష్యమూక పర్వతము పైన చాలా కాలం నివసించాడు.

(ఋష్యమూకం కిష్కంధ నుంచి చాలా దూరంలో ఉన్నదన్న విషయం రామాయణంలో కిష్కింధకాండలో శ్రీరాముడు, సుగ్రీవాదులు ఋష్యమూకము నుంచి కిష్కంధకు బయల్దేరినప్పుడు వర్ణించారు.

**అథ దాశరథిర్వీరో రామో నామ మహాబలః.**
**విష్ణుర్మానుషరూపేణ చచార వసుధాతలమ్...**[5]

**స పితుః ప్రియమన్విచ్ఛన్ సహభార్యః సహానుజః**
**సధనుర్ధన్వినాం శ్రేష్ఠో దణ్డకారణ్యమాశ్రితః...**[6]

రాముడు అను పేరుగల దశరథ నందనుడు సాక్షాత్తూ మానవ రూపమున భూమిపై చరించు శ్రీమహావిష్ణువే. ఆ రామచంద్రుడు తండ్రికి మంచి చేయవలెను అను తలంపుతో తన భార్యతో, తమ్మునితో కలిసి ధనుర్ధారియై దండకారణ్యమున సంచరించెను.

**హృతదారః సహ భ్రాత్రా పత్నీం మార్గన్ స రాఘవః**
**దృష్టవాఞ్శైలశిఖరే సుగ్రీవం వానరర్షభమ్...**[7]

---

1. మహాభారతం, వనపర్వం 147-29ఎ.
2. మహాభారతం, వనపర్వం 147-29బి.
3. మహాభారతం, వనపర్వం 147-30ఎ.
4. మహాభారతం, వనపర్వం 147-30బి.
5. మహాభారతం, వనపర్వం 147-31.
6. మహాభారతం, వనపర్వం 147-32.
7. మహాభారతం, వనపర్వం 148-1.

అతని భార్య అపహరింపబడుటచేత వెదకుచూ ఈ పర్వతమున (ఋష్యమూకమున) వానర శ్రేష్ఠుడగు సుగ్రీవుని కలిసినాడు.

**తేన తస్యాభవత్ సఖ్యం రాఘవస్య మహాత్మనః**
**స హత్వా వాలినం రాజ్యే సుగ్రీవమభిషిక్తవాన్**[1]

రాఘవునకు సుగ్రీవునితో అక్కడ మైత్రి అయినది. రాముడు వాలిని సంహరించి సుగ్రీవుని వానరసామ్రాజ్యానికి రాజుగా అభిషేకించాడు.

**స రాజ్యం ప్రాప్య సుగ్రీవః (19) సీతాయాః (1/19) పరిమార్గణే.**
**వానరాన్ ప్రేషయామాస శతశోఽథ సహస్రశః...**[2]

రాముని వలన రాజ్యాన్ని పొందిన సుగ్రీవుడు వందల, వేల సంఖ్యలో వానరులను సీతాన్వేషణ కై నానా దిక్కులకు పంపాడు.

**తతో వానరకోటీభిః సహితోఽహం నరర్షభ**
**సీతాం మార్గన్మహాబాహో ప్రయాతో దక్షిణాం దిశమ్**[3]

ఆ వానర సమూహములతో నేను కూడా సీతమ్మ వారిని వెదుకుచూ దక్షిణ దిక్కున వెళ్ళాను. అని చెప్పాడు.

**కిష్కింధ, ఋష్యమూకములకన్నా అంజనాపర్వతము వేరు అనటానికి కొన్ని బలమైన కారణాలు:**

1. శ్రీమద్వాల్మీకి రామాయణములోని ఉత్తరకాండలో చెప్పబడిన వాలి, సుగ్రీవుల జన్మ వృత్తాంతములో సూర్యుని తేజస్సు వలన సుగ్రీవుడు జన్మించినది బ్రహ్మలోకమునందలి బ్రహ్మోద్యానవనములోనే కాని కిష్కంధలో కాదు.
2. బ్రహ్మోద్యానవనములో వాలి రక్షణకై ఇంద్రుడు కాంచనమాలను ఇవ్వగా, సుగ్రీవుని రక్షణకై సూర్యుడు పవనసుతుడైన హనుమంతుని జతచేశాడు. ఆ తరువాతనే బ్రహ్మ ఆ దేశమును అనుసరించి ఋక్షరజస్సు తన కుమారులగు వాలి, సుగ్రీవులను వెంటపెట్టుకుని కిష్కింధకు వెళ్ళాడు. కనుక కిష్కంధకు వెళ్ళడానికి ముందే హనుమంతునికి సుగ్రీవునికి పరిచయం అయ్యింది.
3. వాలి సుగ్రీవుల మధ్య వైరము పెరిగి వాలి సుగ్రీవుని కిష్కంధ నుంచి వెళ్ళగొట్టిన తరువాతనే హనుమంతుని ద్వారా ఋష్యమూకమునకు చేరుకున్నాడు సుగ్రీవుడు.
4. ఈ కిష్కింధ, ఋష్యమూకమూ అంజనాద్రి కన్నా వేరైనవి అన్న విషయాన్ని రామాయణంలో కిష్కింధాకాండలో 37వ సర్గలో అయిదవ శ్లోకంలో స్పష్టంగా తెలుస్తుంది. భారతవర్షమందలి అన్ని ప్రాంతములలోని వానరులను

---

1. మహాభారతం, వనపర్వం 148-2.
2. మహాభారతం, వనపర్వం 148-3.
3. మహాభారతం, వనపర్వం 148-4.

కూడగట్టుకొని సీతాన్వేషణ చేయమని ఆయా ప్రదేశములను ప్రస్తావిస్తూ, 'అంజనే పర్వతే చైవ యే వసంతి ప్లవంగమాః'[1] అంజన పర్వతమున నివసించు వానర వీరులను కూడా ఆహ్వానించండి అని చెప్పడం వల్ల అంజన గిరి కిష్కంధ, ఋష్యమూకముల కన్నా భిన్నమైనది అనియు రామాయణముననుసరించియూ అంజనాద్రి సుగ్రీవాదులకు పరిచయమేనని కూడా తెలుస్తున్నది. ఇక హనుమంతుని జన్మస్థలము అంజనాద్రి అనియు అక్కడే హనుమంతుని బాల్యము గడిచినది అని ప్రసిద్ధ విషయమే. ఈ కారణములన్నింటినీ నిశిత దృష్టితో పరిశీలించినచో హనుమంతుని జన్మస్థలము అంజనాద్రి, కార్యక్షేత్రములు ఋష్యమూకము మరియు కిష్కంధ అని శ్రీ మద్వాల్మీకి రామాయణము నుంచి కూడా ధ్రువీకరించవచ్చును.

ఇలా అంజనాద్రిలో జన్మించిన బాల్యమును కూడా అక్కడే గడిపిన హనుమ తన విద్యాభ్యాసము పూర్తి అయినప్పటి నుండి సూర్యదేవుని ఆజ్ఞానుసారం కిష్కింధ, ఋష్యమూకములలో సుగ్రీవుని కొలువును తన కార్యక్షేత్రముగా చేసుకొని రామ రావణ యుద్ధం సమాప్తమయ్యే వరకు సుగ్రీవుని మంత్రిగానే తన కర్తవ్య నిర్వహణ చేసాడు. కనుక హనుమంతుని జన్మభూమి వలెనే ఆయన కార్య క్షేత్రములైన ఋష్యమూకము, కిష్కంధ కూడా హనుమంతుని భక్తులందరికి దర్శనీయములు, ఆరాధనీయములు కూడా.

## V. సేవాక్షేత్రం

హనుమ శ్రీరాముని ఋష్యమూకమును చూచిన నాటి నుండి రాముని తన స్వామిగా తాను రాముని బంటుగానే భావించుకున్నాడు. ఆ భావన ఆయన మనస్సులో నేటికీ, ఏనాటికీ నిత్యమై, సత్యమై భాసిల్లుతుంది. అందుకే –

**దేహదృష్ట్యా తు దాసోహం జీవ దృష్ట్యా త్వదంశకః**
**వస్తుతస్తు త్వమేవాహమితి మే నిశ్చితా మతిః**[2] అని సదా శ్రీరాముని సేవించే భక్త శిరోరత్నం హనుమంతుడు.

కనుకనే రావణ సంహారానంతరం శ్రీరామచరణకమల యుగళ చంచరీకమై అయోధ్యలోనే శ్రీరామ సేవాభాగ్యాన్ని సంపాదించాడు హనుమ. వాల్మీకి రామాయణంలో ఉత్తరకాండ చివరిలో శ్రీరామ అవతార సమాప్తి వేళలో శ్రీరామ హనుమల సంభాషణం ఇలా సాగింది...

**తమేవముక్త్వా కాకుత్స్థో హనుమన్తమథాబ్రవీత్**[3]

విభీషణునికి చెప్పవలసిన హితువును చెప్పి హనుమంతునితో రాముల వారు ఇలా చెప్పారు.

**జీవిత కృతబుద్ధిస్త్వం మా ప్రతిజ్ఞాం వృథా కృథాః ।**

1. వాల్మీకి రామాయణం, కిష్కింధకాండ 37-5.
2. సూక్తిసుధాకర్, హనుమత్ సూక్తి 40.
3. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ 108-32.

**మత్కథాః ప్రచరిష్యన్తి యావల్లోకే హరీశ్వర[1]**

**తావద్ రమస్వ సుప్రీతో మద్వాక్యమనుపాలయన్[2]**

ఓ కపిరాజ! ఈ లోకం లో రామకథ ఉన్నంత వరకూ చిరంజీవిగా ఉంటానని మాటిచ్చావు. కనుక ప్రతిజ్ఞా భంగము కానీయకు. అంతవరకూ నా ఆజ్ఞను పాటిస్తూ నా కీర్తనలో ఆనందాన్ని పొందుము.

**ఏవముక్తస్తు హనుమాన్ రాఘవేణ మహాత్మనా[3]**

**వాక్యం విజ్ఞాపయామాస పరం హర్షమవాప చ ।**

**యావత్ తవ కథా లోకే విచరిష్యతి పావనీ[4]**

**తావత్ స్థాస్యామి మేదిన్యాం తవాజ్ఞామనుపాలయన్[5]**

శ్రీరాముని మాటలకు సవినయంగా సమాధానమిస్తూ ఎంతో ఆనందంతో "ఓ పరమ పావనమూర్తి, రామచంద్ర! లోకంలో నీ కథ కీర్తింపబడుచున్నంతవరకూ నేను ఈ భూమండలంలో నీ ఆజ్ఞానువర్తినై ఉంటాను" అని బదులు చెప్పాడు.

అలా రామావతారం ముగిసే వరకూ హనుమ అయోధ్యలోనే ఉన్నాడన్న విషయం శ్రీమద్వాల్మీకి రామయణంలోనే ఉత్తరకాండలో చెప్పబడింది.

శ్రీ రామావతారం ముగియగానే హనుమ అయోధ్య నుండి గంధమాదనానికి వెళ్ళాడు.

## VI. వాసక్షేత్రం

ఆ రామావతారాంత త్రేతాయుగపు శేష భాగము నుండి నేటి వరకూ గంధమాదన పర్వతం హనుమంతుని నిత్య నివాసస్థలమైనది. శ్రీమద్ భాగవతాది పురాణములలో చెప్పబడిన విధంగా ఈ గంధమాదన పర్వతం హిమాలయాలకు ఎగువన తూర్పు, రోమక నగరానికి పైన ఉత్తరంగా ఉన్నది. ఇది భద్రాశ్వ–కేతుమాల వర్షములకు సీమా పర్వతముగా ఉంది. ఇది నీల – నిషధ పర్వతములవరకూ వ్యాపించి ఉన్నదని తెలియుచున్నది. హనుమంతువారు ఇక్కడే ఉన్నారన్న విషయం మహాభారతంలో వనపర్వలో ఇలా చెప్పబడింది.

ఇది ద్వాపర యుగం. పాండవులు వనవాసం చేస్తున్న సమయం. వారు అక్కడ అక్కడ సంచారం చేస్తూ ఈ గంధమాదన పర్వత ప్రాంతానికి వచ్చారు. పాండవుల్ని ద్రౌపది ఈ పరిసరాలలోని వాయుతరంగాల మీదుగా

1. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ 108-33.
2. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ 108-34.
3. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ 108-34.
4. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ 108-35.
5. వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ 108-36.

తనను చేరిన సౌగంధికా పుష్పసౌరభాన్ని ఆస్వాదించి తనకా పుష్పం, దేవతార్చనకు కావాలని భీమసేనుని కోరింది. అవక్ర విక్రమ పరాక్రమశాలి అయిన భీమసేనుడు ఆ పుష్పం కోసం వెదుకుతూ ఇక్కడకు వచ్చాడు. ఈ ప్రదేశంలో ఆ సమయంలో ఒక కదలీవనం (అరటితోట) ఉన్నది. ఆ అరటి తోట బాటలో ఒక ముసలి కోతి కూర్చుని ఉన్నది. దానిని అదిలించి అక్కడినుండి పంపాలని భీమసేనుడు తలచాడు. కాని ఆ ముసలి కోతి అదరలేదు, బెదరలేదు. అడుగుకూడ పక్కకు జరగలేదు. "కోతుల తోకలను దాటి వెళ్ళకూడదు కనుక దారి నుంచి అడ్డుతొలగమని" భీమసేనుడు కోరాడు. అందుకు సైతం ఆ కోతి ఒప్పుకోలేదు. తను ముసలినని, చేతనైతే తనను ఎత్తుకుని దారి ప్రక్కన ఉంచి ముదుకు సాగవచ్చని భీమసేనునికి చెప్పింది ఆ కోతి. భీమసేనునికి ఈ మాటలు నచ్చలేదు. కోతిని ఎత్తి ప్రక్కకు నెట్టాలని తన యావచ్ఛక్తిని ఉపయోగించి ప్రయత్నించాడు. కాని అతని ప్రయత్నాలు ఫలించలేదు. అప్పుడు భీమసేనునికి జ్ఞానోదయమైంది. అక్కడ కోతి రూపంలో ఉన్నది శివుడో, యముడో, దేవదేవుడో లేక హనుమంత మూర్తియో కావలెనని పలికాడు. ఆంజనేయునికి ఆ మాటలు సంతోషాన్ని కలిగించాయి. తన ముదుసలి రూపాన్ని విడిచి తన నిజస్వరూపాన్ని భీమసేనునుకి చూపి రాబోయే కురుపాండవ యుద్ధంలో తాను అర్జునిని జెండాపై సజీవ చిహ్నంగా నిలుస్తానని మాట ఇచ్చాడు. భీమసేనుడు కూడా తన సోదరుని దివ్య స్వరూపమును చూచి ఆనంద పరవశుడైనాడు. అప్పుడు వారిరువురి మధ్య జరిగిన సంభాషణలో తాను ఎందుకు ఈ గంధమాదన ప్రాంతాన్ని తన నివాసానికి ఎన్నుకున్నాడో భీమునికి చెప్పాడు.

**సీతాప్రసాదాచ్చ సదా మామిహస్థమరిన్దమ.**
**ఉపతిష్ఠన్తి మే దివ్య (దివ్యాహి) భోగా భీమ యథేప్సితాః..**[1]

రాముని అనుజ్ఞతో సీతమ్మ అనుగ్రహంతో నేనీ గంధమాదన పర్వత ప్రాంతం లో నివసిస్తున్నాను. పదివేల సంవత్సరాలు అయోధ్యను పరిపాలించి శ్రీరామచంద్రుడు వైకుంఠానికి వెళ్ళిన నాటినుంచి నేను ఇక్కడనే ఉన్నాను.

కారణం వారి అనుగ్రహం చేత నాకు ఇక్కడ అన్ని దివ్య భోగములు లభిస్తున్నాయి.

**దశవర్షసహస్రాణి దశవర్షశతాని చ.**
**రాజ్యం కారితవాన్ రామస్తతః స్వభవనం గతః.**[2]

**తదిహాప్సరసస్తాత గన్ధర్వాశ్చ సదానఘ.**
**తస్య వీరస్య చరితం గాయన్తో రమయాన్తి మామ్.**[3]

ఈ గంధమాదనంలో అప్సరసలు, గంధర్వులు నిత్యం ఆ రామచంద్రుని దివ్య వీర చారితాన్ని గానం చేస్తూ నన్ను ఆనందిపచేస్తారు.

---

1. మహాభారతం, వనపర్వం 148-18.
2. మహాభారతం, వనపర్వం 148-19.
3. మహాభారతం, వనపర్వం 148-20.

**అయం చ మార్గో మర్త్యానామగమ్యః కురునన్దన**
**తతో౽హం రుద్ధవాన్మార్గం తవేమం దేవసేవితమ్.**[1]

ఈ మార్గము మానవులకు చేరుకోదగిన మార్గం కాదు. అందుచేతనే నీకు ఉపకారం చేయడానికి ఈ దేవతలు సంచరించే మార్గంలో నిన్ను అడ్డగించాను... అని ఆంజనేయస్వామి వారు భీమసేనునితో పలికిన పలుకులను బట్టి త్రేతాయుగంలో శ్రీరామావతార పరిసమాప్తి నుంచి ద్వాపర యుగాంతం లో కురుక్షేత్ర యుద్ధారంభం వరకూ హనుమంతుల వారు గంధమాదన పర్వతము పైననే నివసించినారు. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుని రథం జెండా పై తాను ఉండి తన గర్జనలతోనూ పాండవులకు విజయము సంపాదించి పెట్టి తిరిగి గంధమాదనానికి చేరుకున్నారు. అలా గంధమాదన పర్వతము హనుమంతుని శాశ్వత నివాసమైనది.

దానితోపాటు...,

**యత్ర యత్ర రఘునాథ కీర్తనం**
**తత్ర తత్ర కృమస్తకాంజలిమ్**
**బాష్పవారి పరిపూర్ణలోచనం**
**మారుతిం నమత రాక్షసాంతకమ్...** అన్న ప్రసిద్ధ మారుతి స్తోత్రంలో చెప్పిన విధంగా ఎక్కడెక్కడ శ్రీరామచంద్రుని కీర్తన ఉంటుందో అక్కడక్కడ శిరస్సు వంచి నమస్కరిస్తూ ఆనంద బాష్పధారలను కురిపిస్తూ ఉండే హనుమంతునికి నమస్సులు అర్పించండి అన్న విధంగా రామ భక్త గృహాలలో నిత్య నివాసి హనుమ. ఈ విధంగా హనుమ పుట్టిన నాటి నుండి నేటి వరకూ హనుమ దివ్య చరిత్రలో...
జన్మక్షేత్రం తిరుమలలోని అంజనాద్రి అయ్యింది.

విద్యాక్షేత్రం అంజనాద్రి నుంచి పశ్చిమ కనుమల వరకు ఆకాశ మార్గమంతయూ అయినది.

కార్యక్షేత్రం కిష్కింధ అయినది.

శ్రీరామ చంద్రుని హనుమంతుల వారు సేవించుటచేత సేవా క్షేత్రము అయోధ్య అయినది.

హనుమన్నిత్య నివాస క్షేత్రం గంధమాదన పర్వతం అయ్యింది.

ఈ అయిదింటిలో హనుమ జన్మస్థలమైన అంజనాద్రి, కార్యక్షేత్రమైన కిష్కంధ, శ్రీరామచంద్రుని హనుమ సేవించిన అయోధ్య ఈ మూడు నేటికి భక్త జనులందరికి కోరిన కోర్కెలనెల్ల తీర్చే కల్ప వృక్షములై అలరారుతున్న దివ్యక్షేత్రములుగా భాసిలుతున్నాయి. అందరూ దర్శించుకుంటున్నారు కూడా. కానీ విద్యాక్షేత్రమైన గగన మండలము, హనుమన్నిత్య నివాసక్షేత్రం గంధమాదన పర్వతమూ మానవమాత్రులెవ్వరూ చేరజాలనివి.

కనుక తిరుమల అంజనాద్రిని, కిష్కంధను, అయోధ్యను దర్శించుకుని భక్తులందరూ ధన్యులు కాగలరు గాక.

* * *

---

1. మహాభారతం, వనపర్వం 148–21.

## 15. సందేహాలు - సమాధానాలు

**1. ప్రశ్న –** కర్ణాటకలోని హంపిక్షేత్రమందున్న కొండయే 'అంజనాద్రి'గా వ్యవహరింపబడుతోంది. హనుమంతుడు ఇక్కడే జన్మించాడని అక్కడి జనుల విశ్వాసం. దీన్ని ఎలా కాదంటారు?

**సమాధానాలు** (i). వాల్మీకి రామాయణంలోని సుందరకాండలో హనుమంతుడు సీతమ్మతో తన గురించి చెబుతూ "తస్యాహం హరిణః క్షేత్రే జాతో వాతేన మైథిలి". మాల్యవాన్ అను పేరుగల పర్వతం నుండి గోకర్ణానికి వెళ్ళిన నా తండ్రి కేసరి దేవతలచే, ఋషులచే ప్రార్థింపబడినవాడై ఆ తీర్థాన్ని నాశనం చేస్తున్న శంబసాదనుడు అనే రాక్షసుణ్ణి సంహరించాడు. అలా ప్రవాసంలో ఉన్న ఆయనకు భార్య అయిన (క్షేత్రే) అంజనయందు నేను జన్మించాను" అని అంటాడు ఇక్కడ "క్షేత్రే" అనే పదానికి అర్థం భార్యయని గోవిందరాజీయ వ్యాఖ్య. అమరకోశం, మేదినీకోశం కూడా 'భార్య అనే అర్థాన్ని చెబుతున్నాయి. క్షేత్రం పత్నీశరీరయోః అని అమరకోశం చెబుతోంది. మేదినీకోశం కూడా ఈ అర్థాన్ని చెబుతోంది. కొందరు నమ్ముతున్నట్లుగా హంపిక్షేత్రం కాదు. (ii) సీతాన్వేషణకై సుగ్రీవుడు తన సచివుడైన హనుమంతునితో "అన్ని దిక్కుల నుంచి వానర వీరులను రప్పించు. అలాగే అంజన పర్వతంలో నివసించే కపి వీరులను రప్పించు[1]" అని ఆజ్ఞాపిస్తాడు. కిష్కింధారాజ్యమే అంజనపర్వతమైతే ఇలా ఆజ్ఞాపించడంలో ఔచిత్యం లేదు. కాబట్టి కిష్కింధ వేరు, అంజనపర్వతం వేరు.

(iii) కర్ణాటకలోని హంపి క్షేత్రం సమీపాన ఉన్న పర్వతప్రాంతమంతా 'కిష్కింధ' అని ప్రసిద్ధి. శ్రీమద్వాల్మీకి రామాయణం ప్రకారం హనుమంతుడు శ్రీరామలక్ష్మణులను ఇక్కడే కలిశాడు. హనుమంతుని జన్మస్థలాలుగా పైన పేర్కొన్న అన్ని ప్రదేశాలకంటే "తిరుమల"కే హంపి చాలా దగ్గరగా ఉంది. (363 కి.మీ.) కాబట్టి హనుమంతుడు తన జన్మస్థలమైన అంజనాద్రినుండి హంపికి వెళ్లాడని చెప్పడమే చాలా శాస్త్రీయం.

(iv) హంపిలోని కన్నడ విశ్వవిద్యాలయంలో ఈ విషయంలో కొంత పరిశోధన కావించిన ఆచార్యులు వాసుదేవన్ గారిని సంప్రదించాం. "హంపి క్షేత్రంలోని కొండ 'అంజనాద్రి' అని ఇక్కడి జనవాణి. దీనిని నిరూపించడానికి మాకెలాంటి ప్రమాణాలు లభించలేదు" అని వారన్నారు. వారు పరిశీలించమని చెప్పిన గ్రంథాలలో ఎక్కడా కూడా హనుమంతుని జన్మస్థలం గురించి ప్రస్తావించబడలేదు.

**2. ప్రశ్న –** ఈ క్రింది పేర్కొన్న ప్రదేశాలు హనుమంతుని జన్మ స్థలాలుగా పేర్కొనబడుతున్నాయి కదా! వీటిని ఎలా తిరస్కరిస్తారు ?

**సమాధానం –** జార్ఖండ్ రాష్ట్రంలోని గుమ్లాజిల్లాకి 21 కి.మీ. దూరంలో ఉన్న 'అంజన' అనే గ్రామంలోని గుహ విషయంలో పరిశోధనలు చేసిన విద్వాంసులు పర్యటించి హనుమంతుని జన్మస్థలం ఇక్కడేమీ కాదు. **వేంకటాచలంలోని అంజనాద్రియే** అని అక్కడ ప్రసిద్ధుడైన మహంతు స్వామి గోపాల ఆనందబాబాతో వ్రాయించుకొని అక్కడి "కైవాయసందేశ" పత్రిక (వర్షం 12, అంక 5-6 మే, జూన్ 2011)లో ప్రచురించారు.

2. గుజరాత్‌లోని నవసారి అనే ప్రాంతంలో డాంగ్ ప్రదేశం దండకారణ్యంగా ప్రసిద్ధం. ఇక్కడున్న "అంజన" పర్వతంలోని 'అంజని' గుహ.

3. 'హర్యానా' లో ఉన్న ఇప్పటి కైథల్' అనే ప్రదేశం.

4. మహారాష్ట్ర, నాసిక్ జిల్లాలోని త్ర్యంబకేశ్వరానికి 7 కి.మీ. దూరం 'అంజనేరి' అనే పర్వతప్రదేశం.

**ఈ పైన పేర్కొన్న ప్రదేశాల్లో హనుమంతుడు పుట్టాడని జనుల విశ్వాసమే కాని వీటిని జన్మస్థలాలుగా నిరూపించడానికి సరియైన ఆధారాలు కాని, ప్రమాణాలు కాని లేవు.**

(1) గుమ్లా - హంపి 1240 కి.మీ. (2) డాంగ్ - హంపి 666 కి.మీ. (3) కైథల్ - హంపి 1626 కి.మీ. (4) త్ర్యంబకేశ్వర్-హంపి 616 కి.మీ. (5) తిరుమల - హంపి 366 కి.మీ.

అంజనాదేవి చేతిలో హనుమ - బ్రహ్మాది దేవతలు వరమునిచ్చుట



# 16 (i) సవాల్ - ఎ - జవాబ్

అనుబంధం - 1

ఇది తిరుమలలోని శ్రీవేంకటేశ్వరుని దేవాలయం గురించి వ్రాసిన గ్రంథం. ఈ గ్రంథం 1801-2 ఎ.డి.లో రూపొందించబడి శ్రీ వి.ఎన్. శ్రీనివాసరావుగారి ద్వారా ఆంగ్లభాషలోకి అనువదించబడి 1950లో ముద్రించబడింది.

**INTRODUCTION**

The first Collector of North Arcot was Mr. Stratton who was then styled the Collector, Western Poliams. He made very careful and exhaustive enquiries not only about the teritory entrusted to him but also about the history, tradition and resources of this temple. He asked a series of questions on all aspects of its administration and answers were furnished by those in actual management of the affairs of the temple and the information gathered from these questions and answers is locally known as "Sawal-e-Jawab" account. The arrangements he made for the management of the temple were mostly based on these reports. He constituted the country round Tirupati into a Taluk and the Tahsildar of Tirupati was in direct management of the temple which was expressed by the term "Amani" as against the previous practice of farming out the revenues to renters annually. The following questions and answers relating to the ***Sthalapurana*** of the temple.

The manuscript under translation is in the official style of the early nineteenth century and is undbobtedly genuine. The internal evidence in it shows that it was prepared in Falsi 1213, i.e., 1801-2 A.D.

**Q3. Which is the mountain going by the name of Tirumalai-Tirupati and Seshachalam?**

**Ans.** In the middle of the earth, which is (Panchasatkoti) five hundred crores of miles in extent, there is a great mountain called the Mahumeru which is golden in colour. One of the peaks of this Kind of mountains is known as Sheshachalam, also as the son of Meru. **(Chapter 26 of Vamana Purana)**

**Q4. When and by whom was Seshachalam brought here from Mahameru ?**

**Ans.** Many years ago in Sri Vaikunta in the presence of the Lord a dispute arose between Vayu and the thousand-headed Adi Sesha as to who was more powerful. In the contest. Adi Shesha opened his thousand and grasped tightly one of the peaks of mount Meru. In his attempt to blow Adi Sesha away together with the peak, Vayu raised a terrible tempest which shook the heavens. Indra and the other Devas prayed to Adi Sesha (Ananta), who is the embodiment of satvaguna, to concede victory to the rude Vayu by releasing his hold of one of his hoods on the peak. On his doing so, a portion of the peak was blown away and falling here became Sheshachalam.

**Q5. What is the extent of his range, north to south and east to west?**

**Ans.** According to **Brahmandapurana,** this range extends five thousand miles north to south and five hundred miles east to west.

**Q6. Why is this mountain range called Seshachalam ?**

**Ans.** The Lord intending to reside here sent Adi Sesha in advance and he was asked to remain here in the form of a mountain range. As Adi Shesha himself is here in the form of a mountain, the range is called Sheshachalam. **(Chapter 3 of Brahmandapurana.)**

**Q7. How did it aquire the name of Venkatachalam ?**

**Ans.** Once a Brahmin guilty of incest with a Chandala woman consulted Rishi Vasista as to the best mode of getting rid of the sin. On his advice he came here on a pilgrimage. No sooner than he reached the top of the hill, his body burst into flame like a cracker. Soon he was found standing uninjured but with a brighter and more handsome form than before. Only his sins had been consumed away in flames. The Devas and Rishis who witnessed this miracle, named the hill **Venkatadri** or the extinguisher of sins. This is stated in **chapter 1 of the Varaha Purana.**

**Q 8. What are the various names applied to this range and under what circumstances was each of them aquired ?**

**Ans.** Several names are given to this range in Brahmapurana and in chapter 4 and 5 of Brahmandapurana. Some among them are (1) Seshachalam (2) Vrishadri (3) Vrishabhadri (4) Venkatachalam (5) Narayanadri (6) Garudadri **(7) Anjanadri** and (8) Svarnadri.

All names of adries are justyified with reasons.

***Vrishadri.*** As there are many sacred thirthams on this range it is called Vrishadri.

***Garudadri.*** As Garuda brought this hill from Sri Vaikunta for the sport of the Lord it is called Garudadri.

***Narasimhadri.*** As there is the shrine of Narasimha in the centre of this range it is known as Narasimhadri.

***Anjanadri :*** As Anjana Devi begot Anjaneya, the great general of Sri Rama, by performing penance here, it is called Anjanadri.

(Note : Explanation for Svarnadri not furnished. This peak is a part of the Golden Mountain - Mount Meru.)

**Q 22. What are the various sacred names of this Lord ? Who all worshipped the Lord and what objects had been attained by them?**

**Ans.** The most current names of this Lord are Sri Venkatesvara and Srinivasa. But His names are innumerable. Gods such as Brahma and sages such as Agastya, did great penance to Him and achieved their hearts' desires. King Dasharatha did penance for about ten thousand years and obtained sons. Anjanadevi worshipped Him and begot Anjaneya. Many Brahmins and Kings worshipped Him and attained their objects.

**Q 26. Did Sri Rama at any time visit this shrine ?**


**Ans.** In Kritayuga Sri Rama camped on this Hill for a night along with his monkey horde on his march to Ravana's kingdom. Then, Hanuman and other monkeys roaming about in

neighbourhood entered the **Vaikunta cave** and seeing the splendour of a vision of Lord Srinivasa, came out in wonder and narrated their adventure to Sri Rama. Sri Rama, thinking that it did not behove him to admit that it was all due to his own power of maya, explained to the monkeys that the wonder was all due to the mountain itself. While returning along with Sita and Lakshmana, **after killing Ravana, Rama dwelt at Tirupati for sometime.** The temple of Kodandaramasvamy at Tirupati **commemorates this visit.** In this temple Sri Rama, Sita and Lakshmana stay in the form of idols and bless their devotees fulfilling their desires. This account is found here and there in several puranas and also in **Varahapurana.**

**Q 36. What are the original sources for the Venkatachala Mahatmyam ?**

**Ans.** It is said in the Upanisads that this Lord is the all pervading Visnu present in Vaikunta, on the earth and everywhere. In the Taittiriyopanishad, in the fifth parva called 'Narayanam', it is slated that the Lord shines at the further end of the water, in the middle of this earthly region, and that He makes the other elements shine through His own light. This is quoted from the commentary of Vidyaranya on the said Upanishad. In the eighteen puranas, including the Mahabharata, the sanctity of this shrine has been recorded. It is said that the inscriptions on the temple walls also give such details.

# అంజనా తనయుని వాగ్గేయకారులు స్తుతించుట



# అనుబంధం 2 - శాసనాలు



உ ல அடைக்காயமுது ௱ இலையமுது உ௱ திருக்கொடித்திருநாள் இரண்டு[க்கு] எழாந் திருநாளில் அமுதுசெய்தருளும் அப்பப்படி உ க்கு அமுதுபடி

10 ச ½ நெய்யமுது ச ௨ சக்கரையமுது உ௱ ல மிளகமுது ௲ திருவொலக்கத்தில் ப்ரஸாதிக்கச் சந்தனம் க ல அடைக்காயமுது உ௱ இலையமுது ச௱ ஆக இந்த [1]வகைப்படியள் ஸ்ரீபண்டாரத்திலெ விட்டு அமுதுசெய்தருளக்கடவாரகவும் அமுதுசெய்தருளின ப்ரசாதத்தில் திருப்பாவாடை ப்ரசாதம் உள்ளதும் திருவொலக்க[ம்*] மூன்றிலும் விட்டவன் விழுக்காடு ப்ரஸாதம் அக்காளிப்ரஸாதம் உள்ளது ஸ்ரீபண்டாரத்திலெ சுமைகூலி இட்டு எடுப்பித்து கறிகாய் தயிர் [2]இலையளும் பாக்கு ௬ வெற்றிலை உ௬ (ச்)சந்தனம் உ௰ [3]ல-

11 மும் ஆகாசகங்கையிலெ கொண்டு பொய் ஸ்தானத்தார் முதலான எல்லாரும் பிறஸாதப்படக்கடவதாகவும் நிக்கி நின்ற அப்பப்படி எட்டிலும் கொவிந்தராஜரு அமுதுசெய்தருளின திருவொலக்கத்திலும் எழாந் திருநாளில் அப்பப்படி இரண்டிலும் விட்டவரு விழுக்காடு ப்ரஸாதம் அப்பப்ரஸாதம் உள்ளது தாமெ பெறக்கடவாரகவும் நிக்கி நின்ற ப்ரஸாதம் அப்பப்ரஸாதம் உள்ளது பூவசித்தில் அடைப்பிலெ பெறக்கடவொம்ஆகவும் திருவெங்கடமுடையான் இந்த திருவொலக்கம் கண்டருளுகிறபொது இ-

12 வர் விண்ணப்பஞ் செய்த திருவெங்கட[4]மஹாதீர்த்துக்கு அருளுப்பாடு இட்டு கெட்டருளக்கடவாரகவும் இப்படிக்கு [5]தம்மிட ஸந்தானபரம்பரை ஆசந்திரார்க்கவரை நடக்கக்கடவதாகவும் இப்படிக்கு ஸ்ரீவைஷ்ணவர்கள் பணியால் கொயிற்கணக்கு திருநின்றவூருடையாரு எழுத்து இவை ஸ்ரீவைஷ்ணவரக்ஷை ௨

**Translation**

1. May there be prosperity! On the day[*] of Uttiraṭṭādi (Uttarābhādra) combined with Monday, being the 7th lunar day of the dark fortnight of the Mithuna month in the year Virōdhikṛt, corresponding with the Śaka year 1413, the *Sthānattār* of Tirumala registered the following stone record in favour of Paśiṇḍi Vēṅkaṭatturaivār alias Jīyar Rāmānujayyan, viz.,

1–3. *narpaṇam* 2000 is (the capital) which you paid this day into the *Śrī-Bhaṇḍāram*, with the stipulation of propitiating, in your name, as your *ubhaiyam* (service), from the interest thereon,

Tiruvēṅkaṭamuḍaiyān with 1 *tiruppāvāḍai*, 2 *tiruvōlakkam* and 1 *tirukkaṇāmaḍai-tiruvōlakkam* on the day of repairing the path-way to the sacred water-fall (Ākāśagaṅgā), being the next day after the *Tiruvadhyayanam* of

1. Read வகைப்படிகள்.
2. Read இலைகளும்.
3. Read இருபது பலமும்.
4. Read—மஹாதீர்த்துக்கு.
5. Read தம்முடைய.

NOTE 6:—It corresponds to 27th June 1491 A.C.

195

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. II - 95, Inscriptions of Saluva Narasimha's Time (From 1445 A.D. to 1504 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 195 ; T.T.D. Publications, year 1998 Reprint.

200 *palam* of jaggery and
1 *uḻakku* of pepper;

for distribution during the *tiruvōlakkam*

1 *palam* of sandal-paste,
200 areca-nuts and
400 betel-leaves.

In this manner shall the articles be supplied from the *Śrī-Bhaṇḍāram* and the offerings made.

10-11. The *prasādam, akkāḷi-prasādam*, etc., forming the share of the donor, out of the offered *prasādam* including the *tiruppāvāḍai-prasādam*, etc., and the three *tiruvōlakkam*, shall be carried to the Ākāśagaṅgā, the charges for such conveyance being paid from the *Śrī-Bhaṇḍāram*, together with vegetables and curds and 1000 areca-nuts, 2000 betel-leaves and 20 *palam* of *chandanam*, and shall be partaken of by the *Sthānattār* and all others (present there).

The *prasādam, appa-prasādam*, etc., belonging to the donor, out of the remaining 8 *appa-paḍi*, out of the 1 *tiruvōlakkam* offered to Gōvindarājan and out of the 2 *appa-paḍi* offered (to the latter deity) on the seventh festival days, you (the donor) will yourself be entitled to receive.

The remaining *prasādam, appa-prasādam*, etc., we (the *Sthānattār*) shall receive (for distribution) during the forenoon *aḍaippu*.

11-12. God Tiruvēṅkaṭamuḍaiyān will, while presiding at the said *tiruvōlakkam*, be graciously pleased to hear, after an honourable announcement made therefor, the TIRUVĒṄKAṬA-MĀHĀTMYAM[1] compiled and humbly presented by him (the donor).

In this manner shall (this arrangement) continue to be in force throughout the succession of your descendants till the lasting of the moon and the sun.

12. Thus is (this record) composed by the temple-accountant *Tiru-ninṟa-ūr-uḍaiyān*, under the orders of the Śrīvaishṇavas.

May these the Śrīvaishṇavas protect!

---

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. II - Inscriptions of Saluva Narasimha's Time (From 1445 A.D. to 1504 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 198 ; T.T.D. Publications, year 1998 Reprint.

## INSCRIPTIONS OF SADASIVARAYA'S TIME

9 ......திருக்கைவழக்கத்துக்கு [பணம் ௬]...சங்கிறமத்துநாள் திருமஞ்ச-
னத்துக்கு.....நெணை ஐ சந்தனம் பலம் க ஆ செய்யும் திருமஞ்சன-
படி திருப்பொனகம் க வ்யஞ்ஜநாதிக்க அடைக்காய் ௱ இலை உ௱
சந்தனம் ௸ [உ] களபத்துக்கு சந்தனம் பலம் [௬] மெதித்த
[சாத்துப்படி பலம் ௬]......

10 திருப்பொநகம் ௫ க்கு பருப்புஅமுது.....அப்பபடி உ......வடைப்படி உ
[அவல்ஆ ௬ மாக்கால்] பொரி ௬ மாக்கால் தெங்காய் ௱......

11 சக்கரைஅமுது விசை [௬] வ்யஞ்ஜநாதிக்க சந்தனம் பலம் க அடைக்காய்-
அமுது ௱ இலைஅமுது உ௱ க்கும் பணம் உ? திருமுன்காணிக்கை
பணம் க சபையார் பணம் உ கைக்கொளர் பணம் க.....மண்டபம்
விதானிக்க கைக்கொளர் [பணம் உ]......

12 ஞனூறுக்கும்......உ௰௫ க ம்.....அலகு கூடை ௫௰ க்கு பணம் [க]
திருவெங்கடமுடையான் கொவிந்தராசன் சன்னதியில் திருமஞ்சன-
காலவெளை கட்டளையில் சதாசிவராயமஹாராயற்கும் சிரங்கராஜா-
வுக்கும்

13 புணர்மாக பொட்டிலபாடித் திம்மராஜா கட்டளையிட்ட பணம் ௫௰......
அருளப்பாடு இட்டு திருவெங்கடமுடையான் ஸந்நிதியில் ஸெவிக்கும்
வடமாமலையன் குமாரர் வெ[ங்கடத்துறைவார்]-

14 க்கு மாதம் க க்கு சிவிதம் பணம் ௬ [ஆக ௫௰ க க்கு ரெகைபொன்
௭ பணம் உ].....திருப்பதியில் கொவிந்தப்பெருமாள் சன்னதியில்
செவிக்கும்........திருவெங்கட[யன்] குமாரன் அநந்தய்யங்கார்க்கு
[மாதம் க க்கு சிவிதம் பணம் ச]......இதுவும் திருப்பதியில் தின-
வழி திருமஞ்சனம்......

15 வரக்கடவாரகவும்......[ஆ செய்தருளின வ்யஞ்ஜநத்தில்]......திருவெங்கட-
மஹாத்மம் செவிக்கும் [வெங்கடத்துறைவார்] பெறக்கடவாரகவும்......

16 தாகவும் அமுதுசெய்தருளின வ்யஞ்ஜநத்திலும்........பண்ணியாரத்திலும்
விட்டவன் விழுக்காடு முதலான.....திருநந்தவனத்திலெ......திரு-
வெங்கட[முடையான்]......

17 பாதியும் நிற்வாகத்திலெ பாதியும் பெறக்கடவொமாகவும் தினவழி திரு-
மஞ்சனகாலவெளையில் அமுதுசெய்தருளும்.....[கணக்கில்] விட்டவன்
ஞலிலொன்றும் திருவெங்கடமகாத்மம் செவிக்கும் அநந்தய்யன்
பெறக்கடவாரகவும்.....நின்றது பூற்வத்தில் சந்தி அடைப்பிலெ பெறக்-
கடவொம்ஆகவும் [இப்படிக்கு]

18 [தம்பிட சந்தானபரம்பரை சந்த்ராதித்தவரை நடக்கக்கடவதாகவும்] இப்-
படிக்கு ஸ்ரீவைஷ்ணவர்கள் பணியால் கொயில்கணக்கு திருநின்ற-
வூருடையான் எழுத்து இவை ஸ்ரீவைஷ்ணவ[ர ரக்ஷை ௨]

77

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 29, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 77 ; T.T.D. Publications, year 1998 Reprint.

INSCRIPTIONS OF SADASIVARAYA'S TIME

1 paṇam for dāsanambimār (Śāttāda Śrīvaishṇavas),
6 paṇam for flowers for the decoration of the mantapam,
1 paṇam for Śippiyar (artisan)......
6 paṇam for tirukkai-vaḷakkam...... ;

1 uḷakku of gingelly oil and 1 palam of chandanam for tirumañja-nam to be conducted for Śrī Gōvindarājan on the day of Makara-Saṅkramam, 1 tiruppōnakam to be offered as tiru-mañjana-paḍi; 100 areca-nuts, 200 betels and 1 palam of chandanam, 6 palam of chandanam for kaḷabham decoration, 6 palam of chandanam......for 5 tiruppōnakam......2 appa-paḍi ......2 vaḍai-paḍi, 6 marakkāl of flattened rice, 6 marakkāl of parched rice, 100 cocoanuts......and 6 vīśai of sugar ; 2 paṇam for 100 areca-nuts, 200 betels and 1 palam of chandanam for distribution during Āsthānam (Darbar) ; 1 paṇam for tirumun-kāṇikkai, 2 paṇam for Sabhaiyār (temple-councillors), 1 paṇam for kaikkōlar, 2 paṇam for kaikkōḷar for decorating the manṭapam,......and 1 paṇam for 50 baskets ; 50 paṇam is the capital for conducting the daily tirumañjanam (holy bath), instituted by Poṭlapāḍi Timmarājā, for the merit of Sadāśiva-rāya Mahārāyar and Śrīraṅgarāja for Tiruvēṅkaṭamuḍaiyān at Tirumalai and Śrī Gōvindarājan in Tirupati ;

6 paṇam to be paid every month to Vēṅkaṭatturaivār, son of Vaḍamāmalai Ayyan for the recital of Tiruvēṅkaṭa-Māhātmyam in the divine presence of Śrī Vēṅkaṭēśa ; at this rate 7 rēkhai-pon and 2 paṇam to be paid yearly as his jīvitam (salary) from the temple-treasury ;

4 paṇam to be paid every month to Anantayyaṅgār, son of Tiru-vēṅkaṭayyan......for the recital of Tiruvēṅkata-Māhātmyam in the divine presence of Śrī Gōvindarājan in Tirupati ;... ..

15–18. Out of the preparations offered......shall be delivered to Vēṅkaṭatturaivār who is engaged in reading the Tiruvēṅkaṭa-Māhātmyam...... the donor's quarter share of the prasādam and paṇyāram shall receive...... in flower garden.........Tiruvēṅkaṭamuḍaiyān......the first half of the prasādam shall be delivered to the 12 nirvāham of the Sthānattār and......the quarter share of the prasādam offered during tirumañjanam daily shall be delivered to Anantayyan who reads the above-said Māhātmyam......the balance of the prasādam shall be reserved for distribution during early aḍaippu.

In this manner this arrangement shall continue to be in force throughout the succession of your descendants till the lasting of the moon and the sun.

This record of charity is composed by the temple-accountant, Tiru-ninṟa-ūr-uḍaiyān under the orders of the Śrīvaishṇavas. May this the Śrīvaishṇavas protect !

---

79

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 29 Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 79 ; T.T.D. Publications, year 1998 Reprint.

திருவீதி எழுந்தருள கொடி குடை பந்தம் காளவிளக்கு பிடிக்கிற
கூலி ரெகைபொன் க எண்ணெய்மிடா ௯ க்கு ரெகைபொன் ௬ ஆக
ஞள் ௯ க்கு ரெகைபொன் ௭ ஆக ஞள் ௫ க்கு ரெகைபொன்
௯௰௫ சாத்தியருள பன்னிர்செம்பு ௫ க்கு ரெகைபொன் [௫]
தண்ணீரமுது மெநித்த கஸ்தூரி தூக்கம் க திருமுகமண்டலத்துக்கு
கற்பூரம் தூ[1] செஷாதி-

9 வ்ருத்திமைக்கு[2] தெக்ஷிணைக்கு[3] விபரம் அனுகிரம்[4] பணம் உ அங்குரா[ற்பண]த்-
துக்கு செ[ஷ]வ்ருத்திமைக்கு பணம் ௪ [5]புணஹ்ரீகதெக்ஷிணை பணம் உ
புல்லுசமுதை பணம் ௪ [மயிலிறகு] பணம் ௪ மெத்தைக்கு பணம்
௪ சற்வகெந்தம்[6] பணம் க வெண்பட்டு பச்சைவடம் க க்கு
ரெகைபொன் உ பணம் உ ஆசாரியஅலங்காரத்துக்கு பஞ்சாங்க-
பூஷணத்துக்கு ரெகைபொன் உ பணம் உ [7]ரித்துக்கள் பெர் அ க்கு
அலங்காரத்துக்கு ரெகைபொன் ௭ பணம் ௫ திருக்காப்புநுணுக்கு
ரெகைபொன் உ பணம் உ [8]எயாதிவ்ருத்திமை அ க்கு ரெகைபொன்
உ பணம் ௪ [9]ப்ருஹ்மவ்ருத்திமை க க்கு பணம் அ கெருடவ்ருத்திமை
க க்கு பணம் அ......

10 அரிதவ்ருத்திமை[10] க க்கு பணம் அ வருணவ்ருத்திமை அ க்கு ரெகைபொன்
க பணம் அ நவகிறகவ்ருத்திமை கூ ம் நக்ஷத்ரவ்ருத்திமை க ஆக
வ்ருத்திமை ௰ க்கு ரெகைபொன் க பணம் [அ] ஆசாரியர் தெக்ஷிணை
ரெகைபொன் ௬ ரித்துக்கள்[11] பெர் அ க்கு தெக்ஷிணை ரெகைபொன்
௭ பணம் ௭? [12]திறவதெரிசநத்துக்கு [13]மொபிஜைத்துக்கு ரெகை-
பொன் உ கும்பஜபத்துக்கு பெர் ௪ க்கு ரெகைபொன் க பணம் உ
நெல்லு [௪ வட்டிக்கு] ரெகைபொன் க பணம் உ? அமுதுபடி
[14]௫ ௪ க ௪ ௫ ரெகைபொன் உ பணம் அ எள்ளு உ மாக்கா-
லுக்கு ரெகைபொன் க பணம் ௫......க க்கு பணம் ௫ செலே
௯௰கூ க்கு ரெகைபொன் ௫ பணம் ௪ பாகை......அடைக்காய்அமுது
௬ா க்கு பணம் உ இலையமுது

11 தூஉா க்கு பணம் உ ஆக நம்பிமார் பெறும் வகை ரெகைபொன் ௬௰க
வெதபுராணத்துக்கு ரெகைபொன் க பணம் ௫ திருவாய்மொழிக்கு

1. Read தாக்கம் = Paṇa-weight.
2. Read பேஷாதிவ்ருத்திமைக்கு.
3. Read தக்ஷிணைக்கு.
4. Read அநுக்ரமம்.
5. Read புண்யாஹதக்ஷிணை.
6. Read ஸர்வஸுகந்தம்.
7. Read ருத்விக்குகள்.
8. Read ஜயாதிவ்ருத்திமை.
9. Read ப்ருஹவ்ருத்திமை.
10. Read ஹரிதவ்ருத்திமை.
11. Read ருத்விக்குகள்.
12. Read யாகதர்சநத்துக்கும்.
13. Read மோக்ஷதர்சநத்துக்கும்.
14. Read ஐந்துவட்டி-ஒரு-மாக்காலுக்கு.

122

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 51, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 122 ; T.T.D. Publications, year 1998 Reprint.

[illegible]

12 [illegible]

13 [illegible]

## Translation

1–2 May it be prosperous, Hail! This is the śilāśāsanam issued by the Sthānattār (trustees) of Tirumala temple in favour of Śrīmat Mahā-maṇḍalēśvara Viṭṭhalēśvara Mahārāja son of Aravīṭi Bukkarāja Rāmarāja Timmarājayyar of Ātrēya-gōtra and Āpastamba-sūtra on Sunday combined with the star Rōhiṇi being the [illegible] day of the dark fortnight of the Karkaṭaka (Āḍi) month in the year Viśvāvasu, current with the Śālivāhana Śaka year 1467 while Śrīman Mahārājādhirāja Rājaparamēśvara Śrī Vīrapratāpa Śrī Vīra Sadāśivarāya Mahārāyar was ruling the kingdom, to wit,

2–12 since you have granted three villages, viz.,

(1) Pālarangapuram situated in [illegible] yielding an annual income of 500 rekhai-poṉ (gold coins);

(2) Paranūr yielding an annual income of 25[illegible] rekhai-poṉ and

(3) Vēḍakaṭṭūr situated in [illegible], yielding an annual income of 250 rekhai-poṉ.

---

1. Read திருவேங்கட[illegible]
2. Read [illegible]
3. Read [illegible]
4. Read [illegible]

NOTE 5 – 5th July 1545 A.D. is the equivalent English date

123

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 51, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 123 ; T.T.D. Publications, year 1998 Reprint.

(artisan), 1 paṇam for Fore, 1 paṇam for the Sabhaiyār (temple-councillors) as tirumun-kāṇikkai (cash-offering), 2 paṇam for Vaishṇavakāṛ, 1 paṇam for tirumadivaḷam, 1 paṇam for Anusandhanam 1 paṇam for the Kaṇgāṇippān (supervisor). 6 rēkhai-pon for the 12 nirvāham of the Stānattār, 2 rēkhai-pon and 2 paṇam for the 4½ vagai (officials), 3 paṇam for the tiruppaṇippiḷḷai (temple repairers), 1 paṇam for Viṇṇappam-seyvār, 7 paṇam for the Tevaiyāl (temple-cooks), 7 paṇam for the Śilagamuḷai (fuel suppliers), 3 paṇam for potters, 1 rēkhai-pon for the bearers of flags, umbrellas and torches during the procession through the streets, 6 rēkhai-pon for 3 jars of oil for torches, at this rate 7 rēkhai-pon per day; altogether 35 rēkhai-pon for these 5 days; 5 rēkhai-pon for 5 rose-water vessels, 1 paṇa-weight of pure musk and 1 paṇa-weight of refined camphor,

the following is a list of dakshiṇa (presents) for Śesha and other images.

2 paṇam for blessings, 4 paṇam for Śesha images to be worshipped on the day of aṅkurārpaṇam, 1 paṇam for puṇyāha-vachanam, 4 paṇam for sacred grass and fuel, 4 paṇam for peacock feathers 4 paṇam for cushion, 1 paṇam for sarvagandham, 2 rēkhai-pon and 2 paṇam for silks and garlands, 2 rēkhai-pon and 2 paṇam for the pañchāṅga-bhūshaṇam, (ornaments) for the temple-priests 7 rēkhai pon and 5 paṇam as presents for 8 persons engaged as priests, 2 rēkhai pon and 2 paṇam for tirukkāppu-nāṇ (thread for wrist), 2 rēkhai-pon and 4 paṇam for 8 images of Jayāti, 8 paṇam for 1 image of Brahmā, 8 paṇam for 1 image of Garuḍa,... 8 paṇam for 1 image of Harita, 1 rēkhai pon and 8 paṇam for 8 images of Varuṇa, 1 rēkhai pon and 8 paṇam for 9 images of planates and 1 image of Star, 6 rēkhai-pon for priests as dikshiṇā, 7 rēkhai-pon and 7½ paṇam as presents for 8 Ritvik (high priests), 2 rēkhai-pon for dhruva-darśanam and gōpinadam, 1 rēkhai-pon and 2 paṇam for 4 persons for the recitation of Kumbha-japam, 1 rēkhai-pon and 2¼ paṇam for 4 vaṭṭi of paddy, 2 rēkhai pon and 8 paṇam for 5 vaṭṭi and 1 marakkal of rice, 1 rēkhai pon and 5 paṇam for 2 marakkal of sesame, 5 paṇam for 1......5 rēkhai-pon and 4 paṇam for 35 clothes.... for ba. of thread 2 paṇam for 600 areca nuts and 2 paṇam for 1200 betels, altogether 61 rēkhai pon shall be paid to the Nambimār (Archakas or temple-priests), 1 rēkhai pon and 5 paṇam for the recitation of the Vedas, 2 paṇam for the recitation of Tiruvāymoḻi, 4 paṇam for Anantayyan Vāṅkaṭattuṟaivar for reading the Tiruvēṅkaṭa-Māhātmiyam and 1 paṇam for Yiyuṇṇi Appan for fixing the muhūrtam, thus in total 492 rēkhai-pon for the several items of expenditure (as detailed above) for conducting the Pallavōtsavam festival as your ubhaiyam, altogether 1000 rēkhai-

126

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 51, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 126 ; T.T.D. Publications, year 1998 Reprint.

## No. 53.

(No. 350—G. T.)

[On the west wall of the second prākāra of Śrī Gōvindarājasvāmi Temple in Tirupati.]

### Text

1 ௳ ஸுபமஸ்து ஸ்வஸ்தி ஸ்ரீமஹாராஜாதிராஜ ராஜபரமேஸ்வர ஸ்ரீ-
வீரப்ரதாப ஸ்ரீஸதாசிவதேவமஹாராயர் ப்ருத்விராஜ்யம்
பண்ணியருளாநின்ற ஸகாப்தம் ௲௪௱ஙடு செல்லாநின்ற
விரோதிக்ருது வருஷத்து கற்கடகநாயற்று அபரபக்ஷத்து சத்த-
மியும் புதவாரமும் பெற்ற சித்திரைநக்ஷத்திரத்துநாள் திருமலையில்
வேங்கடத்துறைவார்க்கு ஸதாசிவதேவமஹாராயற்கும் ராமராஜய்யனுக்கும்
புண்ணியமாக ஸ்ரீபண்டா...........ராஜையன் புத்ரர் திம்மராஜய்யனுக்கு
திலகப்ரகாரம் பண்ணிக்குடுத்தபடி தர்ப்பிட்ட உபயமாக.....திருவேங்-
கடமுடையான் ஏள்வழி அமுதுசெய்தருளும் திருப்பொங்கம் ச
[கொடைதிருநாள் உடல்] அமுதுசெய்தருளும் திருப்பொங்கம் [உடல்]
.....அதிரசப்படி க.....அமுதுசெய்தருளும்..... அழகப்பிரானார் திரு-
மஞ்சனகாலத்துக்கு திம்மராஜ

2 கட்டளையிட்ட திருவேங்க...ஜராதிட் கெட்டருளிருப்பொலே திவைழி
அமுதுசெய்தருளும் பிவை குயி இலைஅமு ஈ சந்தணம் பலம் க
விளைகற்பூரம் பணவிடை உ[1] ராதி அழ[க]ப்பிரானார் திருப்ப[ள்ளி]
அறையில் திருமஞ்சனத்துக்கு பிவை குயி இலையமு ஈ சந்த-
ணம் பலம் க விளைகற்பூரம் பணவிடை[1] உ தீத்திறதகஅவசரம் அமுது-

1. Read பணவிடை = paṇa-weight.



1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 53, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 128 ; T.T.D. Publications, year 1998 Reprint.

produce raised thereby, the following supply of articles shall be made from the temple-store as detailed below :—

4 tiruppōnakam to be offered to Śrī Vēṅkaṭēśa daily in your name,

20 tiruppōnakam to be presented on the 20 days of Summer festival,......

1 atirasa-paḍi to be presented.. ......50 areca-nuts, 100 betels, 1 palam of chandanam and 2½ paṇa-weight of refined-camphor to Śrī Vēṅkaṭēśa after hearing the recital of Vēṅkaṭāchala-Māhātmyam—a function instituted by Timmarājā—during Aḻagappirānār-tirumañjanam in Tirumalai temple every day in the morning; and 50 areca-nuts, 100 betels, 1 palam of chandanam and 2½ paṇa-weight of refined camphor to be presented at night while in bed-chamber,

1 tiruppōnakam, 50 areca-nuts, 100 betels and 2½ paṇa-weight of refined camphor to be offered to Periya-Perumāḷ (Śrī Vēṅkaṭēśa) after dadhyōdana-avasaram,

......to be presented to Achyuta-Perumāḷ enshrined in Tirupati,

......for areca-nuts and betels......

1 dadhyōdanam in the name of......5 tiruppōnakam in the name of Sabhaiyār (temple-councillors),......thus in total 1,460 daily tiruvōlakka-tiruppōnakam, 365 atirasa-paḍi, 365 palam of chandanam, 91,250 areca-nuts 1,82,500 betels, and 912½ units of refined camphor ;

20 paruppuviyal (modern vaḍai-paruppu), 20 palam of chandanam, 1000 areca-nuts and 2000 betels to be offered to Tirukkoḍi-Āḻvān (Flag Garuḍa) while mounting to the top of the flag-staff during 10 Brahmōtsavam, celebrated at Tirumalai and

20 paruppuviyal, 20 palam of chandanam, 1000 areca-nuts and 200 betels to be presented to Flag-Garuḍa while descending the flag-staff, during the same Brahmōtsavam at Tirumalai ;

......to be offered to Malaikuniyaninṟa-Perumāḷ and Nāchchimār ....... thus in total 18,250 areca-nuts, 36,500 betels, 912½ paṇa-weight of refined camphor ;

30 nāyaka taḷigai to be offered to Śrī Vēṅkaṭēśa on the 30 days of Mārgaḻi month as Dhanurmāsa-pūjā,

4 dadhyōdana-taḷigai to be offered to Śrī Gōvindarājan daily,

1 atirasa-paḍi to be presented to Śrī Gōvindarājan during Ardha-jāmam worship,

1 iḍḍali-paḍi, 1 mōrkūn (pot of butter-milk) and 1 pañchāmṛita vaṭṭil in the name of Kṛishṇarāya Mahārāya during tiru-mañjanam,



1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 53, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 134 ; T.T.D. Publications, year 1998 Reprint.

TIRUPATI DEVASTHANAM INSCRIPTIONS :—VOL. V

[illegible]

10 [illegible]

11 ... [illegible]

12 [illegible]

1. Read [illegible]
2. Read [illegible]
3. Read [illegible]
4. Read [illegible]
5. Read [illegible]
6. Read [illegible]
7. Read [illegible]
8. Read [illegible]
9. Read [illegible]
10. Read [illegible]
11. Read [illegible]
12. Read [illegible]
13. Read [illegible]

182

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 71, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 182 ; T.T.D. Publications, year 1998 Reprint.

rose-water vessel; 1 nāḷi of ghee and 1 pot of pāyasa-charu-prasādam for hōmam;

4 tirumañjana-paḍi tiruppōnakam, 20 taḷigai tiruppōnakam, 10 tiruchchivikai-paḍi tiruppōnakam, 1 tirukkaṇāmaḍai, and 1 appa-paḍi to be offered along with 5 palam of chandanam, 250 areca-nuts, and 500 betels for distribution; 2 palam of chandanam, 100 areca-nuts, and 200 betels to be distributed among the Sumaṅgalis (married women);

2 paṭṭaṇam-dōśai paruppuviyal-paḍi to be offered after the night-procession while Śrī Malaikuniyaninṟa-Perumāḷ on Hamsa-vāhanam and His two consorts in palanquin seated on the 4th day of the Marriage festival;

[E. List of articles for the fifth day of Marriage festival]:—

1 uḷakku and 1 āḷākku of oil and 2 palam of chandanam for tirumañjanam to be conducted on the 5th day of the festival, 5 palam of chandanam for kaḷabham decoration, ¼ paṇa-weight of musk, ¼ paṇa-weight of refined camphor and ⅛ rose-water vessel; 1 nāḷi of ghee and 1 pot of pāyasa-charu for hōmam;

4 tirumañjana-paḍi tiruppōnakam, 20 taḷigai-tiruppōnakam, 10 palanquin-paḍi-tiruppōnakam, 1 tirukkaṇāmaḍai, and 1 appa-paḍi to be offered along with 5 palam of chandanam, 250 areca-nuts and 500 betels;

2 paṭṭaṇam-ḍōśai paruppuviyal-paḍi to be offered after the night-procession while Śrī Malaikuniyaninṟa-Perumāḷ on Ānai-nambirān (elephant vehicle) and His two consorts in palan-quin seated on the 5th day of Marriage festival;

[F. List of Sundry expenses for the Marriage festival]:—

4 rēkhai-pon and 8 paṇam to be paid to the 12 nirvāham (management) of the Sthānattār (temple trustees) and 1 rēkhai-pon and 3½ paṇam to the 4½ vagai (officials of the trustees) during these 5 days of Marriage festival, 2 paṇam for tirumaḍi-vaḷam services rendered by the residents of Tirupati, 2 paṇam for Vaishṇavakāri, 1 paṇam for Mēlnāyakam (superintendent of the Sthānattār) and 1 rēkhai-pon and 5 paṇam for tirumun-kāṇikkai (cash-offering); altogether 8 rēkhai-pon and 1¼ paṇam; 2 paṇam to Nambimār (Archakas or temple priests) for Pari-vaṭṭa-samarpaṇai, 2 paṇam for Anusandhānam, 2 paṇam for Kaṅgāṇippān, 1 paṇam for Tēvaiyāḷ (temple cooks),......1 paṇam for Viṇṇappam-śeyvār, 6 paṇam to the 12 nirvāham of the Sthānattār for conducted Sahasra-nāmārchanā (worship with 1000 appellations of God), 1 paṇam to Vēṅkaṭattuṟaivār, son of Anantayyaṅgār, engaged in reading Tiruvēṅkata-Māhātmyam, 3 paṇam for the kaikōḷar (temple servants) for the decoration of Tirumāmaṇi-maṇṭapam (where the Marriage festival takes place) 1¾ paṇam for Sippiyar (artisan), 1 paṇam for fibre, 1 rēkhai-



1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 71, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 188 ; T.T.D. Publications, year 1998 Reprint.

TIRUPATI DEVASTHANAM INSCRIPTIONS VOL. V

[illegible]

5 [illegible]

1 Read [illegible]
2. Read [illegible]
3 Read [illegible]
4 Read [illegible]
5 Read [illegible]
6. Read [illegible]
7 Read [illegible]

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 92, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 252 ; T.T.D. Publications, year 1998 Reprint.

INSCRIPTIONS OF SADASIVARAYA'S TIME

[illegible]

13 [illegible]

1. Read [illegible]
2. Read [illegible]
3. Read [illegible]
4. Read [illegible]
5. Read [illegible]
6. Read [illegible]
7. Read [illegible]
8. Read [illegible]
9. Read [illegible]

259

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 92, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 259 ; T.T.D. Publications, year 1998 Reprint.

6 paṇam of chandanam, 300 areca nuts and 600 betels to be presented while seated in bed-chamber; 3 nāḻi of oil for lights to be maintained in bed-chamber; thus in all 6¾ paṇam is the cost for this item:

11 rēkhai for 1 tiruppōnakam taligai comprising 1 tiruppōnakam taligai to be presented to Periya-Perumāḷ (Śrī Veṅkaṭēśa) on the day of Sāttumuṟai of the said Puḷḷaniṣṭsavam, 2 rēkhai and 4 paṇam for 1 periya-nāyaka taligai comprising 24 rājāna-tiruppōnaka taligai, 4 rēkhai for 6 vagaippaḍi, viz., 1 appa-paḍi, 1 atirasa-paḍi, 1 vaḍai-paḍi, 1 gōḍi paḍi, 1 iḍḍali-paḍi and 1 sukhiyan-paḍi, 1 rēkhai for 10 marakkāl of aval, 7½ paṇam for 10 marakkāl of peṟu, 1 paṇam for 1 marakkāl of green gram, 1 paṇam for 1 marakkāl of bengal gram, 1 paṇam for 1 marakkāl of sesame, 1 paṇam for 1 marakkāl of select dal, 2 paṇam for 1 viśai of refined sugar for sprinkling, 3 paṇam for 3 pots of curds, 4 paṇam for 1 marakkāl of butter, 4 paṇam for 1 marakkāl of milk, 3 paṇam for 3 pots of butter-milk, 1 rēkhai and 5 paṇam for sundry expenses for vegetables; 3 paṇam for 3 viśai of jaggery, 4½ paṇam for 5 pots of pānakam, 1 paṇam for 50 sugar-canes, 1 paṇam for 50 plantains, 1 paṇam for 20 cocoanuts, 4 paṇam for 20 palam of chandanam for distribution, 1 paṇam for 300 areca nuts and 100 piḷavu (cut-areca-nuts), 1 paṇam for 600 betels and 1 paṇam for ½ paṇa-weight of camphor,

2 rēkhai and 1 paṇam for 3 vaḍai-paḍi to be offered in front of the Ulagamuṇḍān flower-garden at Tirumala, 2 rēkhai and 4 paṇam for 3 atirasa-paḍi while seated in the maṇḍapam of Kumāra Tātayyangār, 1 rēkhai and 6 paṇam for 3 iḍḍali-paḍi to be offered while seated in front portion of the shrine of Śrī Rāmānujan at Tirumalai; 2 rēkhai and 8 paṇam for 4 jars of oil for torches, 2 rēkhai and 4 paṇam for 12 nivēdanam of Sthānattār, 2 paṇam for Vaishṇavakāri, 2 paṇam for Mēlnāyakam, 2 paṇam for Nambimār, 2 paṇam for Anusandhānam, 2 paṇam for Kaṅgāṇippan, 1 paṇam for Vīṭṭappam-officer, 1 rēkhai for Sibbaiyār for carrying the Tiruchchivi vehicle and Vaikuṇṭha-vimānam on the day of Sāttumuṟai, 1 paṇam for distributors, 3 paṇam for Sahasranāmārchana, 3 paṇam for Tevai, 6 paṇam for Śīngamugam, 1 paṇam for parimugai, 1 rēkhai for magarai-svarupam, 6 paṇam for kammara-svarūpam, 1 paṇam for maṇṭapakkottar, 2 paṇam for Veṅkaṭat-tuṟaivār, son of Anantayyan for the recital of Tiruvēṅkaṭa-Māhātmyam, 2 paṇam for Iyyuṅgi Appayyan for fixing the muhūrtam, 8 paṇam for tiruppaḷḷippaṇi for cleaning the path-way and for the erection of pandal in front of the maṇṭapam, 4 paṇam for Kaikkōlar for the decoration of the maṇṭapam, 2 paṇam for Śippiyar (artisan), 1 paṇam for fibre, 1 rēkhai and



1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 92, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 264 ; T.T.D. Publications, year 1998 Reprint.

Tīrtham on the day of Tīrthavāri festival, 5 paṇam for the servants engaged in rendering the easy running of the car, 50 rēkhai for colours and other painting materials for the 3 temple cars, 1 rēkhai for garlands to be honoured the Kaṅgāṇi officer engaged in counting the accounts during Brahmōtsavam, 70½ rēkhai for the bearers of torches, flags and umbrellas, 4 paṇam to be paid to Anantayyan Vēṅkaṭatturaivān, reciting the Vēṅkaṭāchala-Māhātmyam during the said Brahmōtsavam and 5 rēkhai for silks and garlands intended for Śrī Gōvindarājan and His consorts ; altogether 6:0 rēkhai-pon is the estimated sum for Māśi-Brahmōtsavam ;

1 rēkhai and 6 paṇam for 8 paruppuviyal-paḍi, viz., 4 paruppuviyal-paḍi to be offered to Tirukkoḍi-Āḻvān (Flag-Garuḍa or Garuḍāḻvān) while ascending the Flag-staff during Vaikāśi and Āni Brahmōtsavam and 4 paruppuviyal-paḍi to be presented to the same Garuḍāḻvān while decending from the Flag-staff during the said Vaikāśi and Āni-Brahmōtsavam in Tirupati ;

1 rēkhai and 2 paṇam for 2 iḍḍali-paḍi to be presented to Śrī Kṛishṇan in front of your house in Tirupati on the 5th festival days of Vaikāśi and Āni-Brahmōtsavam ;

16 rēkhai for 20 atirasa-paḍi, viz., 2 atirsa-paḍi on the 2 days of 6th festival during Vaikāśi and Āni Brahmōtsavam, 2 atirasa-paḍi on the 2 days of car festival during Vaikāśi and Āni-Brahmōtsavam, 2 atirasa-paḍi on the 2 days of Śēshavāhanam festival during the said 2 Brahmōtsavam, 1 atirasa-paḍi to be presented to Śrī Āṇḍāḷ (Śrī Gōdādēvī), enshrined in Tirupati temple on the day of car festival during Mārgaḻi Utsavam celebrated for Her, 12 atirasa-paḍi to be offered to Śrī Rāmānuja in front of your house on the 12 days of Adhyayanōtsavam, celebrated for Him and 1 atirasa-paḍi to be presented to Śrī Periya-Raghunādhan in front of the Gōpuram of the shrine of Śrī Tirumalai-Nambi while returning to His temple after the car-procession during Paṅguni Brahmōtsavam ; and

2 paṇam for 1 paruppuviyal-paḍi to be presented to Śrī Kṛishṇan while seated in the shrine of Hanūmān in the temple of Śrī Gōvindarājan on the same day of car-festival, celebrated for Āṇḍāḷ (Śrī Gōdādēvī).

14-16. Śrīnivāsayyaṅgār (the donor of this record) is hereby authorised to distribute the following offered prasādam and paṇyāram among the devotees and temple officials freely, thus :—

13 paruppuviyal-prasādam offered to Śrī Vēṅkaṭēśa and Śrī Rāmānuja in Tirumalai temple on the 13 day of the star Svāti, occuring in every year, being the monthly birth-star of Śrī Tirumalai-Nambi,



1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 92, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 271 ; T.T.D. Publications, year 1998 Reprint.

உபையமாக தையமாவாசை
3 [திருவெங்]கடமுடையானுக்கு தம்முடைய
வரைக்கு மாசம் ஒன்றுக்கு
பாட்டியம்ஞள் முதல் மாசிஅமாவாசை
அமுது-
ஞள் கூ௰ க்கு திருமஞ்சனகாலவெளையில் பெரியபெருமாள்
ஞள் கூ௰ க்கு இட்டலிபடி கூ௰
செய்தருளும் இட்டலிப்படி க ஆக
[இந்த இட்டலி]-
௱ரு௰ ஞள் க க்கு ஆடஆட[1] ௱ இலைஆட[2] உ௱
4 [ப்படி] கூ௰ க்கு பணம்
ஞள் கூ௰ க்கு சந்தனம் பலம் உ ஆக ஞள் கூ௰
ஞள் கூ௰ க்கு நாள் க
க்கு சந்தனம் பலம் கூ௰ [க்கும்] ரெகை [உ] ஞானப்பிரான் அமுது-
செய்தருளும் ஞள் கூ௰ க்கு பருப்புவியல் கூ௰ க்கு பணம் [௰ரு]
ஸ்ரீநிவாசபுராணம்
5 படிக்கிற ப்ராம்மணனுக்கு[3] மாதம் க க்கு [ரெகை க] திருத்வாதெசி
ஞள் தாலத்திலெ மலைகுனியநின்றபெருமாளும் நாச்சிமாரும் திருவீதி
எழுந்தருளி ஞானப்பிரான் சநிதி முன்மண்டபத்தில் எறியருளி திரு-
மஞ்சனங் கொ-
6 ண்டருள திருமஞ்சனத்துக்கு நெ௱ணை[4] ஙூ சந்தனம் பலம் [கூ] பால்
உரி தென் உரி தயிர் உரி சந்தனம் பலம் [௰] கஸ்தூரிக்காப்பு கற்-
பூரக்காப்பு நிராட [வஸ்த்ரம்] ரெகை உ திருமஞ்சனப்படிக்கு தத்தி-
யொதனம் [தளிகை] ௰உ திருவொலக்கம் கூ [வகைபடியும்]
7 [அடைக்காயமுது ௱ இலையமுது உ௱] சந்தனம் பலம் ச க்கு [பணம் உ]
......தட்டு ௱ [க்கு பணம் உ] [கெல்லை ௱ க்கு] பணம் உ அவல்
உ ⁊ க்கு பணம் க பொரி உ ⁊ க்கு பணம் உ தெங்காய் ௫௰
க்கு பணம் கூ [கரும்பு] ௫௰ க்கு பணம் [க?] வாழைப்பழம் ௱
க்கு பணம் [க?]......தொட்டப்பாய் க௦ அலகுகூடை
8 ஆக இவ்வகைக்கு திருத்திற[5] கூலிக்கு [பணம் உ] தானத்தார் [நிற்வாகம்
௰உ க்கு பணம் கூ] வகை ச ? க்கு பணம் ச ? திருமுன்காணிக்கை
பணம் க தெவையாள் பணம் உ வைஷ்ணவ[கா]ரி பணம் க அனுசந்-
தானம் பணம் க
9 கங்காணிப்பான் பணம் க விண்ணப்பஞ்செய்வான் பணம் க பூவுக்கு
பணம் உ [திருப்பணிப்பிள்ளை] பணம் க சிப்பியர் பணம் க [ஞர்]
ஞால் [முங்கல் பணம் ?] ஆக பணம் ௫௱......கொடி குடை பிடிக்க
கூலிக்கு ரெகை க......ஆக [இந்த வகையெல்லாம்]
10 [தம்மிட]பொலியூட்டாக நடப்பித்து ஸ்ரீபண்டாரத்துக்கு ஒடுக்கிந நற்
பணம் ௲அ௰௫ இப்பணம் ஆயிரத்து எண்பத்தஞ்சும் திருவிடை-
யாட்ட க்ராமங்களில் எரிகால்வாயளில் இட்டு இதில் விளைந்த முதல்
கொண்டு திருவெங்கடமுடையா-

1. Read அடைக்காயமுது.
2. Read இலையமுது.
3. Read ப்ராஹ்மணனுக்கு.
4. Read நெல்லெண்ணை இருநாழி.
5. Read திருத்துகிற.



1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 10, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 28 ; T.T.D. Publications, year 1998 Reprint.

11 னும் ஞானப்பிரானும் [அமுதுசெய்ய] ஆக இந்த வகை எல்லாம் ஸ்ரீ-
பண்டாரத்திலெ விட்டுப்பொதக்கடவதாகவும் அமுதுசெய்தருளின
ஷஸாதத்தில் இட்டலிப்படி ௩௰ பருப்புவியல் ௩௰ அடைக்கா-
யமுது [௱] இலை௨௱ [௨] சந்தனம் பலம் [௩௰] புராணம்
கெட்கிறவற்கு சிற்வ-

12 ருக்கும் தொன்மையாக ஷஸாதிக்க[க்கடவதாகவும்] விட்டுப்பொதக்கடவ-
தாகவும் விட்டவன் [நிக்கி நின்ற] பருப்புவியல் பன்னிரண்டு நிற்-
வாகத்திலும் பெறக்கடவொமாகவும் நின்றது பூற்வத்திலெ பெறக்-
கடவொமாகவும்

13 [திருத்துவாதெசி படியில் விட்டவன்]......திருப்பண்ணியாரம்......பெறக்-
கடவொமாகவும் இப்படிக்கு தம்முடைய சந்தானபரம்பரை சந்ரா-
தித்தவரை நடக்கக்கடவதாகவும் இப்படிக்கு ஸ்ரீவைஷ்ணவர்கள் பணியால்
கொயில்கணக்கு திருநின்றவூருடையான் எழுத்து இவை ஸ்ரீவை-

14 ஷ்ணவரக்ஷை உ

## Translation

1-2. Hail, Prosperity! This is the śilāśāsansm issued by the Sthānattār (trustees) of Tirumalai temple in favour of Kāḷatti-Śeṭṭi, son of Peṅgāṇḍai Śeṭṭi alias Tiruvēṅkaṭamuḍaiyān of Peṇṇakka-gōtram, one of the merchants residing in Tirupati, on Monday,[1] combined with the star Uttiraṭṭāḍi, being the 5th solar day of the bright fortnight of the Makara (Tai) month in the year Śōbhakṛit, current with the Śālivāhana Śaka year 1465 while Śrīman Mahārājadhirāja Rājaparamēśvara Śrī Vīrapratāpa Śrī Vīra Sadāśivarāya Mahārāyar was ruling the kingdom, to wit,

3-10. the money paid by you into the Śrī-Bhaṇḍāram (temple-treasury) for the following offerings to be made on the stipulated days as your ubhaiyam, is 1085 naṟ-paṇam :—

150 paṇam is the sum required for the 30 iḍḍali-paḍi to be offered to Tiruvēṅkaṭamuḍaiyān (Śrī Vēṅkaṭēśa) during tirumañjanam (holy both) on 30 days commencing from the first lunar day of the bright fortnight in the month of Tai and ending with the new-moon day, occurring in the month of Māśi, at the rate of 1 iḍḍali-pali per day; along with this, 100 areca-nuts, 200 betels and 2 palam of chandanam to be presented for distribution during these 30 days, for which 2 rēkhai-pon is the estimated sum;

15 paṇam for 30 paruppuviyal to be offered to Gnānappirān (Śrī Varāhasvāmi) on these 30 days,

1 rēkhai-pon for a Brāhmaṇan engaged in reading the Śrīnivāsa-purāṇam,

2 nāḻi of oil, 3 palam of chandanam, 1 uri of milk, 1 uri of honey and 1 uri of curds for tirumañjanam; 10 palam of

NOTE 1 :—31st December 1543 A.D. is the equivalent date of Christian era.



1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 10, Inscriptions of Sadasivarahya's Time (From 1541 A.D. to 1574 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 29 ; T.T.D. Publications, year 1998 Reprint.

## No. 144.

(No. 429—G. T.)

[On the right door-jamb wall of the entrance of Śrī Kalyāṇa Vēṅkaṭēśasvāmi Temple at Maṅgāpuram village (Near Chandragiri).]

### Text

1 స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౬౩ అగునేటి
శార్వరి చైత్ర శుద్ధ

2 ౧౫లు చిత్తానక్షత్రమందు శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాచార్య శ్రీరామానుజ
సి(ం)ద్ధాంత[స్థా]పనాచార్య

3 వేదాంతాచార్య కవితార్కికకేసరి శరణాగతవజ్రపంజరులైన శ్రీతాళ్లపాక
పెదతిరుమలయ్యంగారి

4 కొమారుండు శ్రీచిన్నతిరుమలయ్యంగారు స్కందపురాణోక్తమైన
శ్రీవేంకటేశమాహాత్మ్య[ము]-

5 లో విశల్యనదీతీరమందు శ్రీరంగమాహాత్మ్యంలోను దశాధ్యాయంలోను
దేవళతీర్థతీరమందు

6 తమ [కైంకర్యంగాను]సర్వమాన్య అగ్రహారమైన అలమేలుమంగపురమందు
జీర్ణోద్ధారణంగాను

7 శ్రీవేంకటేశ్వరులాను నాచ్చియారును అనంతగరుడవిష్వక్సేనాదు
లాను............పెరు-

8 మాళ్లను ఆళ్వారులాను వుడైయవరును పూర్వాచార్యులాను అన్నమా
చార్యులైన తమ ఆచార్య

265

1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 4, Inscriptions of Achyutaraya's Time (From 1530 A.D. to 1542 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 266 ; T.T.D. Publications, year 1998 Reprint.

9 లాను తిరుప్రతిష్ఠ చేశి ఆయాళ్వారుల సన్నిధిని ప్రొద్దుగ్రుంకి అప్పుడు నిత్యానుసంధానాలు

10 మొదలైనది అనుసంధించి ఆచార్యపురుషులు జీయ్యరు.....శ్రీవైష్ణవుల ............ప్రొ-

11 ద్దుగ్రుంకిన అప్పుడు అరగింపు............ఫలం చందనకాపు సమ-

12 ర్పించి ఇది తను పుత్రపౌత్రపరంపర ఆచంద్రార్కంగాను శ్రీ.......... శ్రీయతిరాజియ్య-

13 ంగారి చాతను వ్రాయించిన శిలాశాసనం [ ॥ * ]

## Translation

1–3. Hail ! Prosperity ! Śrī Chinna Tirumalaiyangāru, son of Tāḷḷapāka Śrī Peda Tirumalaiyaṅgāru, entitled Śrīmad-Vēdamārga pratishṭhāchārya Śrī Rāmānuja siddhānta-sthāpanāchārya Śrī Vēdāntāchārya Kavitārkika-kēsari and Śaraṇāgata-vajra-pañjara, made the following charity to be conducted as long as the moon and the sun shine, throughout the succession of his sons and grandsons, on the day of the star Chittā,[1] being the 15th lunar day of the bright fortnight in the month of Chaitram in the year Śārvari corresponding with the Śālivāhana Śaka year 1463 :—

4–8. the donor reconstructed the ruined temple and reinstalled old images of Śrī Kalyāṇa Vēṅkaṭēśvarasvāmi, Nāchchiyār (Divine consort) Ananta, Garuḍa, Vishvaksēna......Perumāḷ, Āḷvārs, Uḍaiyavar (Śrī Rāmānuja), Pūrvāchāryas (Kūrattāḷvān, Śrī Vēdāntadēśika and others) Annamāchārya (his own grandfather and preceptor) at Alamēlumaṅgāpuram,—situated (in Chandragiri) on the bank of the river Vikalyā and near Devaḷatīrtam, a holy tank the sanctity of which mentioned in 'Vēṅkaṭāchala-māhātmyam' and 'Daśādhyāya' a part of Śrī Raṅgamāhātmyam,—which was granted to the Tāḷḷapakam family by the emperors of Vijayanagara as sarvamānya-agrahāra (tax free land).

9–13. With the income derived from this village Alamēlumaṅgāpuram, daily offerings in every evening in the shrine of the 12 Āḷvārs and Āchāryas, shall be made after the recital of the Āḷvār's prabandham and prasādam, nuts and chandanam shall be distributed among the Jīyars, Āchārya-purushas, Śrīvaishṇava devotees and pilgrims as his ubhaiyam.

In this manner this deed of charity is engraved by Śrī Yatirājayyaṅgār.

---

NOTE 1 :—22nd March 1540 A.D. is the English equivalent date.



1. Tirumala Tirupati Devasthanams, Inscriptions Vol. V - 4, Inscriptions of Achyutaraya's Time (From 1530 A.D. to 1542 A.D.) Edited by V. Vijayaraghavacharya, page no. 266 ; T.T.D. Publications, year 1998 Reprint.

ఒడిలో బాలహనుమతో అంజనాదేవి - వేంకటాద్రిపై ఆకాశగంగ వద్ద గుహలో -
దూరంగా అనుగ్రహిస్తున్న స్వామి వారు, గరుడుడు



# పరిశీలితగ్రంథసూచి


**1. పురాణముల ప్రాచీనత మరియు ప్రామాణికత – ఆచార్య విరివెంటి మురళీధర శర్మ**

1. అగ్నిపురాణం, చౌఖంబా సంస్కృత ప్రతిష్ఠాన్, ఢిల్లీ, 2014.
2. కలియుగ రాజ వృత్తాంతము, శ్రీ కోట వెంకటాచలం, విజయవాడ, 1950.
3. గరుడపురాణం, నాగ్ పబ్లిషర్స్ , ఢిల్లీ 1984
4. నారదపురాణం, రాష్ట్రియ సంస్కృత సంస్థానం, నాగ్ పబ్లిషర్స్, ఢిల్లీ 2002.
5. న్యాయదర్శనం, వాత్స్యాయన భాష్యం, న్యాయాచార్య శ్రీ పద్మప్రసాద శాస్త్రి మరియు న్యాయాచార్య శ్రీ హరిరామ శుక్ల , శ్రీ నారాయణ మిశ్ర, చౌఖంబ పబ్లికేషన్స్, వారాణసి, 2007
6. పద్మపురాణం, రాష్ట్రియ సంస్కృత సంస్థానం, నాగ్ పబ్లిషర్స్ , ఢిల్లీ 1984.
7. పురాణవిమర్శ, ఆచార్య బలదేవ ఉపాధ్యాయ, చౌఖంబా విద్యా భవన్, వారాణసి 2002.
8. బృహదారణ్యకోపనిషత్తు – అనువాద శంకర భాష్యం సమేత గీతా ప్రెస్ గోంఖ్‌పూర్.
9. భవిష్యపురాణం, చౌఖంబా సంస్కృత ప్రతష్ఠాన్, ఢిల్లీ, 2017.
10. బ్రహ్మపురాణం, చౌఖంబా సంస్కృత సంస్థాన్, ఢిల్లీ, 1997.
11. మత్స్యపురాణం, ఈస్టర్న్ బుక్ లింకర్స్ (ఇంగ్లీష్ అనువాదం), ఢిల్లీ, 2009
12. మహాభారతం, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2018.
13. మార్కండేయ పురాణ్ ఏక్ సాంస్కృతిక అధ్యయన్, వాసుదేవశరణ్ అగ్రవాల్, హిందూస్థానీ అకాడమీ, ఇలహాబాద్, 1961.
14. మార్కండేయపురాణం, నాగ్ పబ్లిషర్స్, ఢిల్లీ, 2002.
15. వరాహపురాణం, శ్రీ హృషీకేశ శాస్త్రి, చౌఖంబా అమర భారతీ ప్రకాశం, వారాణసి, 1982.
16. వాయుపురాణం, శివజిత్ సింహ(వ్యాఖ్య), చౌఖంబా విద్యా భవన్, వారాణసి 2013.
17. విష్ణుపురాణం, నాగ్ పబ్లిషర్స్, ఢిల్లీ
18. విష్ణుధర్మోత్తరపురాణం, నాగ్ పబ్లిషర్స్, ఢిల్లీ, 1985.
19. శారీరిక భాష్యం, చౌఖంబా కృష్ణదాస్ అకాడమీ, వారాణసి, 2013.
20. శివపురాణం, నాగ్ పబ్లిషర్స్, ఢిల్లీ,1986
21. శ్రీమద్భాగవతం, చౌఖంబా సంస్కృత ప్రతిష్ఠాన్, ఢిల్లీ, 2013.
22. శ్రీమద్వాల్మీకి రామాయణం, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2010.
23. స్కందమహాపురాణం, నాగ్ పబ్లిషర్స్, ఢిల్లీ, Vol.2 -1986, Vol.4-1987, Vol .5-1986, Vol.7- 1987,
24. History of classical literature, డాక్టర్. యం. కృష్ణమాచార్యులు

**2. శ్రీశాంకరభాష్యంలో పురాణేతిహాసవచనాలు – ఆచార్య జానమద్ది రామకృష్ణ**

1. అమరకోశం, అమరసింహుడు, చౌఖంబా సంస్కృతప్రతిష్ఠాన్, ఢిల్లీ ,1985
2. ఈశానాది నౌ ఉపనిషద్ (శాంకరభాష్యసమేతము) (ఈశావాస్య–కేన–కఠ–ప్రశ్న–ముండక–మాండూక్య–ఐతరేయ–తైత్తిరీయ–శ్వేతాశ్వేతరోపనిషత్తులతో కూడినది) – గీతాప్రెస్, గోరఖ్ పూర్

3. కాళిదాసగ్రంథావళి (మాలవికాగ్నిమిత్రమ్), కాళిదాసు, కాశీహిందూవిశ్వవిద్యాలయం, వారణాసి. 1976
4. ఛాందోగ్యోపనిషత్ (శాంకరభాష్యసమేతము), గీతాప్రెస్, గోరఖ్ పూర్. 1995
5. బృహదారణ్యకోపనిషత్ (శాంకరభాష్యసమేతము) , గీతాప్రెస్, గోరఖ్ పూర్. 1995
6. భవిష్యపురాణం, వ్యాసమహర్షి, శ్రీ వేంకటేశ్వర స్టీమ్ ప్రెస్, ముంబాయి, 2015
7. వాయుపురాణం, వ్యాసమహర్షి, నాగ్ పబ్లిషర్స్, ఢిల్లీ.
8. విష్ణుధర్మపురాణం, వ్యాసమహర్షి , మహర్షి యూనివర్శిటీ ఆఫ్ మేనేజ్మెంట్, వేదిక్ లిటరేచర్ కలెక్షన్ (http://vedicreserve.miu.edu/upapurana/vishnudharma_purana.pdf)
9. శ్రీగరుడమహాపురాణం, వ్యాసమహర్షి, చౌఖంబా సంస్కృత సంస్థాన్, వారాణసీ, 1998.
10. శ్రీబ్రహ్మాండమహాపురాణం, వ్యాసమహర్షి , మోతీలాల్ బనారసీదాస్, ఢిల్లీ, 1973
11. శ్రీమద్భాగవతమహాపురాణం - వ్యాసమహర్షి - గీతాప్రెస్, గోరఖ్ పూర్
12. శ్రీలింగమహాపురాణం, వ్యాసమహర్షి, నాగ్ పబ్లికేషన్స్, ఢిల్లీ.
13. శ్రీవిష్ణుమహాపురాణం, వ్యాసమహర్షి, నాగ్ పబ్లికేషన్స్ , ఢిల్లీ.
14. సుభాషితత్రిశతి - భర్తృహరి - నిర్ణయసాగర్ ప్రెస్, బొంబాయి. 1957
15. హరివంశం, వ్యాసమహర్షి, గీతాప్రెస్, గోరఖ్ పూర్.
16. The Mahabharata (Critically Edited) - Vishnu S. Suktankar & S.K. Balvalkar - Bhandarkar Oriental Research Institute - Poona - 1961


**3. వేంకటాచలమాహాత్మ్యం - ప్రామాణికత - సముద్రాల రంగరామానుజాచార్యులు**


1. శ్రీమద్భాగవతమహాపురాణం, వ్యాసమహర్షి, చౌఖంబా సంస్కృత ప్రతిష్ఠాన్, ఢిల్లీ, 2013.
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ప్రథమభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1959.
3. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ద్వితీయభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1961.
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(నాలుగు భాగాలు), విద్వాన్ తె.కం. గోపాలాచార్య స్వామి వారు(పరిశోధన), టి.వి. చూడామణి (తెలుగు అనువాదం) జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సీతానగరం, 2007.
5. శ్రీవేంకటాచలేతిహాసమాల, అనంతార్యులు. ఎన్.సి.వి. నరసింహాచార్య(తెలుగు అనువాదం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2012.
6. శ్రీవేంకటాచలేతిహాసమాల, అనంతార్యులు. ఎన్.సి.వి. నరసింహాచార్య (అనువాదము), శ్రీవేంకటేశ్వర–వేదవిశ్వవిద్యాలయం, తిరుపతి, 2009.
7. సాత్త్వతసంహిత, వ్రజవల్లభ ద్వివేది, సంపూర్ణానంద సంస్కృతవిశ్వవిద్యాలయం, వారాణసీ, 1982.


**4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం - మరికొన్ని విశేషాలు - ఆచార్య విరివెంటి మురళీధరశర్మ**


1. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ప్రథమభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1959.
2. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ద్వితీయభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1961.
3. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(నాలుగు భాగాలు), విద్వాన్ తె.కం. గోపాలాచార్య స్వామి వారు(పరిశోధన), టి.వి. చూడామణి (తెలుగు అనువాదం) జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సీతానగరం, 2007.

4. శ్రీవేంకటేశ్వరవైభవం-జాతీయసదస్సు (పరిశోధన పత్ర సంకలనం ), బి.ఎస్.రెడ్డి(సం) తి.తి.దే ప్రచురణ, 2007.
5. ప్రాచీనాంధ్రసాహిత్యంలో శ్రీవేంకటేశ్వరుడు, డా.కె.వి.రాఘవాచార్య, తి.తి.దే ప్రచురణ, 2019.
6. Tirumala Tirupati Devasthanams inscriptions (volumes2,4,5), V.Vijayaraghavacharya (Ed) Tirumala Tirupati Devasthanams, Tirupati, 1998

**5. శ్రీవేంకటాచలేతిహాసమాల- శ్రీవేంకటేశ్వరతత్త్వం - ఈ.ఎ సింగరాచార్యులు**

1. ఋగ్వేదం, (దశమమండలం ఉత్తరార్ధం) లోకభారతి, ఇలహాబాద్, 2017
2. తిరువాయిమొళి, నమ్మాళ్వార్, శ్రీ శింగం శెట్టి- యతీంద్రులు చెట్టి చారిటీసు, మింటు స్ట్రీటు, చెన్నై, 2011.
3. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ప్రథమభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1959.
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ద్వితీయభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1961.
5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(నాలుగు భాగాలు), విద్వాన్ తె.కం. గోపాలాచార్య స్వామి వారు(పరిశోధన), టి.వి. చూడామణి (తెలుగు అనువాదం) జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సీతానగరం, 2007.
6. శ్రీవేంకటాచలేతిహాసమాల, అనంతార్యులు. ఎన్.సి.వి. నరసింహాచార్య (అనువాదము), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2012.
7. శ్రీవేంకటాచలేతిహాసమాల, అనంతార్యులు - శ్రీవేంకటేశ్వరవేదవిశ్వవిద్యాలయం, తిరుపతి, 2009.
8. సాత్త్వతసంహిత, వ్రజవల్లభ ద్వివేది, సంపూర్ణానంద సంస్కృతవిశ్వవిద్యాలయం, వారాణసీ, 1982.

**6. పౌరాణికప్రామాణాలు - ఆచార్య విరివెంటి మురళీధరశర్మ, ఆచార్య రాణి సదాశివమూర్తి**

1. అలంకారమణిహారః, శ్రీకృష్ణబ్రహ్మతంత్ర పరకాల సంయమీంద్ర, ఎల్. శ్రీనివాసాచార్య (సం), ప్రభుత్వ ప్రాచ్య గ్రంథాలయం, మైసూరు, 1917.
2. బ్రహ్మాండమహాపురాణం(పూర్వార్ధం), చౌఖంబా సంస్కృత సిరీస్, వారాణసీ, 2016.
3. శ్రీమద్రామాయణం (ఉత్తరకాండ), వాల్మీకి మహర్షి, సముద్రాల లక్ష్మణయ్య (పరిష్కర్త) తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2016.
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ప్రథమభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1959.
5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ద్వితీయభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1961.
6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(నాలుగు భాగాలు), విద్వాన్ తె.కం. గోపాలాచార్య స్వామి వారు(పరిశోధన), టి.వి. చూడామణి (తెలుగు అనువాదం) జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సీతానగరం, 2007.
7. శ్రీవేంకటేశ్వరవైభవం, పండిత వేదాంతం జగన్నాథాచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1999
8. శ్రీనివాసవైభవం, జూలకంటి బాలసుబ్రహ్మణ్యం, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2005
9. స్కందపురాణం, ద్వితీయభాగం(వైష్ణవఖండం), వ్యాసమహర్షి, చౌఖంబా సంస్కృత సిరీస్, వారాణసీ,
10. స్కందపురాణం, ద్వితీయభాగం(వైష్ణవఖండం), వ్యాసమహర్షి, నాగ్ పబ్లిషర్స్, ఢిల్లీ, 1986.

**7. హనుమంతుని జన్మస్థలం తిరుమలలోని అంజనాద్రి ( భూగోళప్రమాణాలతో) – ఆచార్య రాణి సదాశివమూర్తి**


1. కామసూత్రం, వాత్స్యాయనుడు. జయమంగళవ్యాఖ్య, చౌఖంబా సంస్కృత భవన్, వారాణసీ, 2003.
2. కావ్యమీమాంస, రాజశేఖరుడు. సి.డి.దలాల్, పండిట్ ఆర్. ఎ. శాస్త్రి (సం), ఓరియంటల్ ఇనిస్టిట్యూట్, బరోడా, 1934.
3. బృహత్సంహిత, వరాహమిహిరుడు. ఆచార్య రామకృష్ణ భట్ (సం), మోతీలాల్ బెనార్సీదాస్, ఢిల్లీ, 1991
4. మార్కండేయపురాణం, వ్యాసమహర్షి, జోషి. కె. ఎల్. శాస్త్రి (సం), పరిమళ్ పబ్లికేషన్స్, ఢిల్లీ, 2009.
5. రఘువంశం, కాళిదాసు. నారాయణ రామ ఆచార్య (సం), నిర్ణయసాగర్ ముద్రణాలయం, బాంబే, 1948
6. శ్రీమద్భాగవతమహాపురాణం, వ్యాసమహర్షి, చౌఖంబా సంస్కృత ప్రతిష్ఠాన్, ఢిల్లీ, 2013.
7. శ్రీవేంకటాచలమాహాత్మ్యం (రెండు భాగాలు), శ్రీవేంకటేశ్వర ప్రాచ్యపరిశోధన సంస్థ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి, 2006.
8. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, ఆకులమన్నాడు పండిత ఆర్. పార్థసారథిభట్టాచార్యులు(తెలుగు అనువాదం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2008.
9. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, హిందీ అనువాదం (రెండుభాగాలు), శ్రీ అనంతకృష్ణశ్రీ శాస్త్రి, కేసరీ కాంత్ జీ శర్మ, పండిత శ్రీ లక్ష్మీధర్ జీ పాఠక్ (సం), శ్రీ స్వామి మహంత్ ప్రయాగదాస్ జీ, 1929.


**8. తిరుమల కొండలు – అంజనాద్రి– ఒక పురావస్తు పరిశోధన – విజయ కుమార్ యాదవ్**


1. Ananda Guruge: The Society of the Ramayana, Abhinav Publications, New Delhi, 1991
2. Chatterji, Suniti Kumar, The Ramayana, Its character, Genesis, History, Expansion And Exodus; A Resume, Prajna, Calcutta, 1978
3. Subasri, R. (Chennai) The Art of Administration as depicted in Valmiki Ramayana, Proceedings of the 20th International Conference on Ramayana, 22nd – 24th August, 2004, Tirupati
4. Srimad Valmiki Ramayana- A critical edition with the commentary of Sri Govindaraja edited by T.R. Krishnamacharya of Kumbakonam
5. "Srimad Valmiki Ramayana" by Maharshi Valmiki, , Gita Press, Gorakhpur – Eight Edition 2012.
6. The Tirumala Temple by N. Ramesan. Tirumala Tirupati Davasthanams, 1981. Retrieved 20 September 2009.
7. Sadhu Subrahmanya Sastry, Tirupati Sri Venkateswara, TTD Religious Publication Series no 107. 2014.
8. Proceedings of Sri Venkateswara Vaibhavam – Jatiya Sadassu parisodana patra sankalanam, Tirumala Tirupati Devastanams;2007

9. International Journal of Engineering Applied Sciences and Technology, 2020 Vol. 4, Issue 11, ISSN No. 2455-2143
10. Golden Research Thoughts ISSN 2231-5063 Volume-4, Issue-10, April-2015
11. Proceedings of the A.P.History Congress.19th Session, Anantapur.
12. Sri Venkatachala Mahatyam, R. Partha Saradhi Bhattacharya, T.T.D., Tirupati, 2012
13. History of Tirupati - The Tiruvengadam Temples (Vol. 3), T.K.TViraraghava Acharya, T.T.D., Tirupati, 2014.
14. Proceedings of Srikantaya Centenary Seminar Early Vijayanagara Studies in its History and Culture published by BM Sri Smaraka pratistana.
15. International Journal of Scientific and Research Publications, Volume 9, Issue 4, April 2019 ; ISSN 2250-3153

**9. శ్రీవారి భక్తి రచనలలో అంజనాద్రి – డా ఆకెళ్ళ విభీషణ శర్మ**

1. తాళ్ళపాక పదసాహిత్యం – తి.తి.దే. ప్రచురణ, 1998
2. దాసకీర్తనలు, శ్రీ పావంజి గురురావు, మధ్వసిద్ధాంత గ్రంథాలయం, ఉడిపి.
3. శ్రీవేంకటాచలమాహాత్మ్యము – శ్రీ తే.కం. గోపాలాచార్యస్వామి, త్రిదండి శ్రీమన్నారాయణస్వామి ట్రస్టు ప్రచురణ, 1972
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ప్రథమభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1959.
5. శ్రీవేంకటాచలమాహాత్మ్యం(ద్వితీయభాగం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1961.
6. శ్రీవేంకటాచలమాహాత్మ్యము – మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ, తి.తి.దే. ప్రచురణ, 2004

**10. వాఙ్మయప్రమాణాలు – ఆచార్యశంకరనారయణన్**

1. కంబరామాయణము, వై.ము. గోపాలకృష్ణమాచార్య, ఉమా పబ్లికేషన్స్, 1952
2. దయాశతకము, వేదాంతదేశికులు, తిరుమల తిరుపతి దేవస్థానములు, 2016
3. ప్రాచీనాంధ్రసాహిత్యంలో శ్రీవేంకటేశ్వరుడు, డా. కే.వి. రాఘవాచార్య, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2019.
4. వాణీవిలాసవనమాలిక, టేకుమళ్ళ రంగశాయి, ప్రభుత్వప్రాచ్యలిఖిత గ్రంథాలయం, మద్రాసు, 1953.
5. వేంకటాద్రి(తిరుమల)క్షేత్ర వైభవం, డా. కే.వి. రాఘవాచార్య, శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం, తిరుపతి, 2008.
6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ, తిరుమల తిరుపతి దేవస్థానములు, 2004.
7. శ్రీవేంకటేశ్వర వైభవం – జాతీయసదస్సు, బి.యస్. రెడ్డి (సం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2007.
8. హంసదూతము, వామన భట్ట బాణ, జితేంద్ర బిమాల్ చౌధరి, 1941.

9. హంససందేశః, వేదాంతదేశికః, చౌఖమ్బా కృష్ణదాస అకాదమి, వారాణసీ, 2004
10. Epigraphia Indica, Vol VI, Archeological Survey of India, 1901
11. Tirumala Tirupati Devasthanams Inscriptions, Vol II, Inscriptions of Saluva Narasimha's time, V.Vijayaraghavacharya(Ed), Tirumala Tirupati Devasthanams, Tirupati, 1998.
12. Tirumala Tirupati Devasthanams Inscriptions, Vol I, Early inscriptions V.Vijayaraghavacharya(Ed), Tirumala Tirupati Devasthanams, Tirupati, 1998.

**11. శ్రీవైష్ణవసాహిత్యంలో తిరుమల- అంజనాద్రి - ఆచార్య చక్రవర్తి రంగనాథన్**


1. ఆళ్వారులమంగళాశాసనపాశురాలు, శ్రీమాన్ TKVN సుదర్శనాచార్యస్వామి, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ, 1956.
2. శ్రీవేంకటేశదివ్యసాహితీ, డా. సింగరాచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2008.
3. శ్రీమద్భాగవతం, గీతాప్రెస్, గోరఖ్ పూర్, 2006.
4. నాలాయిర దివ్యప్రబంధం, గిరిట్రేడర్స్, చెన్నై, 2017.
5. శ్రీభాష్యం, శ్రీ ఉ.వే. ఉత్తమూర వీరరాఘవాచార్య స్వామి సెంచురీ ట్రస్టు, చెన్నై, 2002.
6. హంససందేశం, శ్రీ ఉ.వే. ఉత్తమూర్ వీరరాఘవాచార్య స్వామి సెంచురీ ట్రస్టు, చెన్నై, 2002.
7. విశ్వగుణాదర్శచంపూ, వేంకటాద్రి, చౌఖంబా సురభారతీ ప్రకాశనం, న్యూడిల్లీ, 1992.
8. దయాశతకం, కోళియాలం శఠగోపాచార్యస్వామి, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2016.
9. కఠోపనిషత్తు, శ్రీ ఉ.వే. ఉత్తమూర్ వీరరాఘవాచార్య స్వామి సెంచురీ ట్రస్టు, చెన్నై, 2002.

**12. సప్తగిరులలో అంజనాద్రి ప్రాముఖ్యం - అర్చకం రామకృష్ణ దీక్షితులు**


1. అమృతోత్సవసంచిక, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2008.
2. శ్రీవేంకటేశకావ్యకలాపః, దేశిక తిరుమలై తాతాచార్య, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1943.
3. శ్రీనివాస భక్తవిజయము, రొంపిచర్ల పార్థసారథి భట్టాచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1957-1958 బులెటిన్.
4. శ్రీవేంకటాచలమాహాత్మ్యము, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2004.
5. తాళ్ళపాకపదసాహిత్యం, (రెండవ సంపుటం), తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1998.
6. శ్రీవేంకటాచలమాహాత్మ్యం, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2006.
7. శ్రీమద్భగవదర్చాప్రకరణమ్, శ్రీమాన్ నృసింహ వాజపేయయాజి, ద్వారకా తిరుమల దేవస్థానం ప్రచురణ.

* * *

## హనుమకు శ్రీసీతారామదర్శనం



## శ్రీరామ సుగ్రీవ మైత్రి



# కార్యక్రమ చిత్రమాలిక



ఆకాశగంగ వద్ద అంజనాదేవికి బాలహనుమకు ఆలయంలో క్షీరాభిషేకం



ఆలయంలో అభిషేకంలో ఉన్న బాలహనుమను స్తోత్రం చేస్తున్న అర్చక స్వాములు



ఆకాశగంగవద్ద నున్న జననీ అంజనాదేవి సమేత బాలహనుమ ఆలయానికి
విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతులు



శ్రీ ఆంజనేయస్వామి జన్మస్థలం - తిరుమల - జాతీయ వెబినార్‌లో ముఖ్య అతిథిగా ముగింపు సమావేశంలో
శ్రీ ఎ.వి. ధర్మారెడ్డిగారు, అదనపు కార్యనిర్వహణాధికారి, తి.తి.దే. తిరుపతి మరియు ఇతర సదస్యులు



శ్రీ ఆంజనేయస్వామి జన్మస్థలం - తిరుమల జాతీయ వెబినార్ ప్రారంభవేళ పూజలో పాల్గొన్న
శ్రీ కె.ఎస్. జవహర్ రెడ్డి గారు, శ్రీ కార్యనిర్వహణాధికారి, తి.తి.దే.



జాతీయ వెబినార్‌ను ప్రారంభిస్తున్న ఆచార్య శ్రీ వి. మురళీధరశర్మ గారు, ఉపకులపతులు
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి మరియు పండిత పరిషత్తు సదస్యులు



శ్రీరామనవమి (21.4.2021) నాదనీరాజనం వేదిక తిరుమలలో శ్రీ భన్వరీలాల్ పురోహిత్,
తమిళనాడు గవర్నర్ గారి సమక్షంలో - పాత్రికేయ సమావేశం-వేదికపై అధికారులు మరియు పండితులు



శ్రీరామనవమి (21.4.2021) నాదనీరాజనం వేదికపై ప్రాథమిక నివేదిక
"శ్రీ ఆంజనేయస్వామి జన్మస్థలం- తిరుమల"ను ఆవిష్కరించిన సభ్యులు



శ్రీరామనవమి (21.4.2021) నాడు "అంజనాద్రి" హనుమ జన్మక్షేత్రంగా ఆధారాలను వివరిస్తున్న
శ్రీ కె.ఎస్. జవహర్ రెడ్డి గారు, శ్రీ కార్యనిర్వహణాధికారి, తి.తి.దే.



రెండు రోజుల జాతీయ వెబినార్ అనంతరం జాతీయ విశ్వవిద్యాలయం, తిరుపతిలో జరిగిన
పాత్రికేయ సమావేశంలో అధ్యక్షులుగా ప్రసంగిస్తున్న ఉపకులపతులు ఆచార్య శ్రీ వి. మురళీధరశర్మ గారు